# బ్రహ్మసూత్రవివృతి

## శ్రీ విద్యాశంకర భారతీస్వామి




శ్రీ గాయత్రీ పీఠము, మచిలీపట్నం

శ్రీ

# బ్రహ్మ సూత్ర వివృతి

## బ్రహ్మ సూత్రార్థ వివరణ సహితము

## పూర్వార్థము

(ప్రథమ, ద్వితీయాధ్యాయములు)


*రచన*

**శ్రీ గాయత్రీ పీఠాధితులు**

**శ్రీ విద్యాశంకర భారతీస్వామి వారు**


*మతపరమైన గ్రంథ ముద్రణకు 'ఆర్థిక సహాయ పథకం' క్రింద తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహాయంతో ముద్రితము.*


*ప్రచురణ*

**శ్రీ గాయత్రీ పీఠం**

గొడుగుపేట, మచిలీపట్నం.

బ్రహ్మసూత్ర వివృతి
పూర్వార్థం

1000 ప్రతులు.
యువ-విజయదశమి (3 అక్టోబరు 95)

వెల : రు. 60/-

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
Acc. No. 53516
Date ..........
TIRUPATI

ప్రతులకు :
కార్యదర్శి
శ్రీ గాయత్రీ పీఠం
గొడుగుపేట, మచిలీపట్నం
PIN - 521 001

ముద్రణ :
స్పందన ప్రింటర్స్,
మచిలీపట్నం.

# పీఠిక

## ప్రపంచ గ్రంథములలో కెల్ల ఉత్కృష్ట గ్రంథము బ్రహ్మసూత్ర శంకరభాష్యమే

ప్రపంచములోని విజ్ఞానములలోకెల్ల ఉత్కృష్టమైన ఉపనిషద్విజ్ఞానము ప్రపంచ భాషలలో కెల్ల గొప్పదైన సంస్కృత భాషలో వ్యక్తము చేయబడగా, ఆ విజ్ఞానసారము వ్యాస రచిత బ్రహ్మ సూత్రములలో సూత్ర రూపముగ సమకూర్చబడినది. అట్టి బ్రహ్మ సూత్రముల మీద పరమేశ్వరావతారులగు శ్రీ శంకర భగవత్పాదులవారు ఆ దేవభాషలో రచించిన శారీరక మీమాంస అను బ్రహ్మసూత్ర భాష్యము ప్రసన్న గంభీరమైన శైలిలో వ్యాకరణ శాస్త్రాలంకార భూషితమైన భాషలో శ్రుతి సమ్మత తర్కయుక్తుల చేతను, మీమాంసాన్యాయముల చేతను సాధింపబడిన అద్వైత సిద్ధాంతములతో పునరావృత్తిరహిత మోక్షస్వరూపమును తత్సాధనములను విశదీకరించుచూ, సర్వజ్ఞత్వమును ప్రకటించుటయే కాక, సూత్రకర్తలైన వ్యాసులవారి మెప్పునుకూడ పొంది అజ్ఞానాంధకారమును పోగొట్టుచు తీక్ష్ణమైన సూర్యబింబమువలే ప్రకాశించుచూ ప్రపంచములోని గ్రంథములలో కెల్లను, సంస్కృత వాఙ్మయమంతటిలోను ఉత్తమోత్తమ గ్రంథరాజమై మూర్ధన్యస్థాన మలంకరించుచూ, అసదృశమై, ప్రపంచ మేధావులందరి ప్రశంసలను పొంది దేదీప్యమానముగ విరాజిల్లుచున్నది.

నేను పూర్వాశ్రమములో న్యాయవాది వృత్తిలో నుండగా నాచే పలువురి సహాయముతో బందరులో స్థాపింపబడిన సాంగవేద పాఠశాలలో తర్క వేదాంత సార్వభౌములై ఆంధ్రదేశ పండితోత్తములలో పండితరాజులుగ గౌరవింప బడుచున్న శ్రీ మండలీక వేంకట శాస్త్రిగారిని ప్రధానాధ్యాపకులుగ నేర్పాటుచేసి వారి యొద్ద ప్రస్థానత్రయ భాష్యములను అధ్యయనము చేసితిని. తదుపరి తురీయాశ్రమానంతరము నేను, శ్రీ శృంగేరి జగద్గురువులును బ్రహ్మవేత్తలును జీవన్ముక్తులును అగు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర భారతీ పూజ్యపాదుల యొద్దను, తత్కరకమలసంజాతులగు శ్రీ మదభినవ విద్యాతీర్థ పూజ్యపాదుల యొద్దను ప్రస్థానత్రయ భాష్యశాంతిని

చేయు భాగ్యము కలిగినది. తరువాత వారల ఆశీస్సులతో నేను భాష్య ప్రవచనము చేయునప్పుడు, బ్రహ్మసూత్ర శంకర భాష్యము యొక్క అమూల్యత్వము బాగుగ గోచరించినది. ఇంకను నేను అధ్యాస భాష్యమును, మిగతా సూత్రముల మీద భాష్యమును ఉపన్యాస రూపముగ చెప్పుచుండగా ఆంధ్రదేశ పండితులలో గొప్ప ప్రఖ్యాతిని పొంది బహు శాస్త్ర కోవిదులయిన శ్రీ కంభంపాటి రామమూర్తి శాస్త్రిగారున్ను, శ్రీ కుప్పా శ్రీఆంజనేయ శాస్త్రిగారున్ను నా ఉపన్యాసములను విని, సంస్కృత భాషాజ్ఞానము లేని జిజ్ఞాసువులకు అత్యంత క్లిష్టములగు అద్వైత వేదాంత విషయములను సులభముగ తెలియులాగున నేను బోధించుచున్నానని ఆ విధానమునకు తమ సంతోషమును వెలిబుచ్చి, ఆ పద్ధతిలో గ్రంథములను వ్రాయవలసినదిగ నన్ను ప్రోత్సహించిరి. అంతట నేను బ్రహ్మసూత్ర భాష్య సారమును విషయభేదము ననుసరించి తదనుగుణముగ విభాగము చేసి బ్రహ్మసూత్ర కౌముది అను పేరుతో మూడు భాగములుగ ఆంధ్ర భాషలో సులభ శైలిలో రచించితిని. తరువాత తర్క వ్యాకరణాది శాస్త్రజ్ఞానము లేనట్టిన్ని సంస్కృత భాషాజ్ఞానము మాత్రము కలిగినట్టిన్ని జిజ్ఞాసువులగు ముముక్షువులకు సులభముగ తెలియులాగున సులభ సంస్కృత భాషలో ప్రతి సూత్రమునకు ప్రతిపదార్థముతో శంకర భాష్యసారమును బ్రహ్మసూత్ర వివృతి అను పేరుతో నీ గ్రంథమును రచించితిని. ఇంకను సంస్కృత భాషాజ్ఞానము లేని జిజ్ఞాసువులకు సులభముగ తెలియుటకుగాను ఆంధ్రభాషలో బ్రహ్మసూత్రార్థ వివరణము అను దానిని రచించి వివృతిలో చేర్చితిని.

నే నీవిధముగ బ్రహ్మసూత్ర కౌముదిని, బ్రహ్మసూత్ర వివృతిని బ్రహ్మసూత్రార్థ వివరణమును రచించుటలో పైన చెప్పినట్లుగ పండితుల ప్రోత్సాహమటుండ, ముఖ్యకారణమేమనగా, సురేశ్వరాచార్యులవారు నైష్కర్మ్యసిద్ధిలో " స్వబోధ పరిశుద్ధ్యర్థం బ్రహ్మవి. న్నికషాశ్మను" అని నుడివినట్లు నేను శ్రీ శంకర భగవత్పాదుల అనుగ్రహము చేతను, గురువరేణ్యుల ఆశీస్సులచేతను పొందిన తత్త్వజ్ఞానము సంపూర్ణముగను నిర్దుష్టముగను ఉన్నదా, లేదా, అని నాకంటే పెద్దలగు బ్రహ్మవేత్తలు పరీక్షించుటకుగాను ఈ గ్రంథములను రచించితిని. ఈ వివృతి వివరణ

గ్రంథములను రచించిన తరువాత వీనిని వేదభాష్యమును ప్రస్థానత్రయ శంకరభాష్యములను యథావిధిగ గురువుల యొద్ద అధ్యయనము చేసి ప్రవచనము చేయుచు. ఆంధ్ర దేశములో మహార్షికల్పులుగ ఆదరించబడుచున్నట్టిన్ని, బందరు సాంగవేద పాఠశాలలో ప్రధానాధ్యాపక పదవి నలంకరించినట్టిన్ని శ్రీ కుప్పా లక్ష్మావధానిగారు చదివి సంస్కరించి అచ్చుకు సిద్ధము చేయించి బందరు విజయా ప్రెస్సులో అచ్చు వేయించిరి. ఈ విషయములో శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి గారును ప్రఖ్యాత పండితోత్తములును ఎంతయో తోడ్పడిరి.

ఈ గ్రంథమును అచ్చు వేయుటకుగాను గుంటూరులో గొప్ప ఆస్తికోత్తములుగును, దాతలుగను, భక్తశిఖామణులుగను విరాజిల్లుచున్న శ్రీపోలిసెట్టి సోమసుందర శ్రేష్ఠి (పుగాకు వ్యాపారస్థులు) గారి పుత్రరత్నమగు శ్రీ సీతారామాంజనేయులుగారితో చెప్పగా వారున్ను వారి సోదరులున్ను తమ సహజమగు ఔదార్యముతో తమ తండ్రిగారి జ్ఞాపకార్థమై సహస్ర రూప్యములను సమర్పించిరి. ఈ గ్రంథముద్రణకు ఇట్టి అమూల్య సహాయమును గావించిన శ్రీ పోలిసెట్టి సీతారామాంజనేయులు గారికిన్ని వారి సోదరులకున్ను వారందరి కుటుంబములకున్ను ఆయురారోగ్య ఐశ్వర్యములను సకల శ్రేయస్సులును కలుగుగాక అని నారాయణస్మరణపూర్వక ఆశీస్సులు.

నాకు గురువరేణ్యులును జగద్గురువులును అగు శ్రీ శృంగేరీ పీఠ మహాస్వాములవారు ఈ గ్రంథమును గురించి తమ అమోఘ ఆశీస్సులను అనుగ్రహించినందులకు నా కృతజ్ఞతాపూర్వక సాష్టాంగ నమస్కారములు.

ఇట్లు
విద్యాశంకర భారతీ స్వామి

శ్రీ గాయత్రీ పీఠము
శంకర మఠము
మచిలీపట్టణము, కృష్ణాజిల్లా
సౌమ్య సంవత్సర శంకర జయంతి
ది. 21-4-1969

# కృతజ్ఞతలు

శ్రీ గాయత్రీ పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతీస్వామి వారు (పూర్వాశ్రమంలో శ్రీ రాళ్లభండి వెంకట సీతారామ శాస్త్రి గారు) ఆర్ష విజ్ఞాన వైశిష్ట్యమును గుర్తించి. తద్విజ్ఞాన బోధన మొదలగు వేద శాస్త్రములు పరిరక్షణకై 1929లో సాంగ వేద పాఠశాలను. 1938 లో శంకర మఠంలో శ్రీ గాయత్రీ శంకర దత్తాత్రేయ మూర్తులను ప్రతిష్ఠించి. ఆంధ్ర. కర్ణాటక. రాష్ట్రములలో విశేషముగ పర్యటించి. ఆధ్యాత్మిక ప్రచారము గావించిరి. అంతేగాక. శ్రీ స్వామి వారు లౌకిక వర్గమునకు సుబోధకమగునట్లు. గహనమైన భారతీయ సంస్కృతికి మూలకందములైన శ్రీమద్భగవద్గీత. ఉపనిషత్తులు. బ్రహ్మసూత్రములను కౌముదీ రూపముగ చక్కని శైలిలో రచించిరి. అయిననూ జిజ్ఞాసువులలో మధ్యమవర్గము వారు - బ్రహ్మసూత్రములకు శ్రీ శంకర భగవత్పాదులు రచించిన శారీరక మీమాంసయను బ్రహ్మసూత్ర భాష్యమును తర్క యుక్తులతో. గంభీరమైన శైలిలో అద్వైత సిద్ధాంతమును విశదీకరించి. వ్యాసుల వారి మెప్పుబడసిన స్థాయిని అందుకొనుట కష్టతరమని భావించి. జిజ్ఞాసువులకు అర్థమగునట్లు సులభ సంస్కృత భాషలో సూత్రములకు ప్రతిపదార్థముతో శంకర భాష్యాను సారము "బ్రహ్మసూత్ర వివృతి' అను పేర నీ గ్రంథము రచించిరి. మరియు తెలుగు భాషలో వాటికి బ్రహ్మసూత్రార్థ వివరణము గూడ దానికి జోడించిరి. ఈ గ్రంథము ఉద్దండ పండితులగు 'తర్క వేదాంత సార్వభౌమ శ్రీ మండలీక వెంకటశాస్త్రిగారు 'సాంగవేద భాస్కర శ్రీ కుప్పా లక్ష్మావధాని (ప్రస్తుతం శ్రీ జనార్దనానందస్వామి) వారి ప్రశంశల నందుకొనినది. శ్రీ స్వామివారు 1973 లో సిద్ధి పొందిన తదుపరి ఈ గ్రంథము పునర్ముద్రణ మా పీఠమునకు స్థోమతకు మించినందున. శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారిని ఆశ్రయింపగా. బ్రహ్మసూత్ర వివృతి. ప్రచురించుటకు ఆర్థిక సహాయము అందించిరి. ఈ పుణ్యకార్యము నిర్వర్తించిన తిరుమల దేవస్థానం నిర్వహణాధికారి, సప్తగిరి సంపాదకులకు మా గాయత్రి పీఠం తరపున కృతజ్ఞతాభి వందనములు సమర్పించు కొనుచున్నాము.

ఇంకనూ శ్రీ విద్యాశంకర భారతీస్వామి వారి జన్మ శతాబ్ది ఉత్సవ సందర్భముగా శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ మదభినవోద్దండ విద్యా నృసింహభారతీస్వామి వారి కరకమలములమీదుగా ఆవిష్కరింపబడుట ఎంతయూ శుభావహము.

ఇట్లు,

మచిలీపట్నం — R.D.L. నరసింహమూర్తి

29-10-1995 — P.V. రామకృష్ణ శాస్త్రి

కార్యదర్శులు



శ్రీ గాయత్రీ పీఠాధిపతులు

**శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీస్వామి**

శ్రీ సద్గురు పాదుకాభ్యాం నమః

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితా

# బ్రహ్మసూత్ర వివృతిః

శ్లో॥ సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం
చంద్రశేఖర పర్యన్తాం వందే గురు పరంపరామ్ ॥

బ్రహ్మసూత్ర వివృతిః :- శ్రీమద్భగవద్వేదవ్యాస సంగ్రథితానాం పరమ గంభీరాణాం బ్రహ్మసూత్రాణా మేషా మర్థావబోధ స్సంస్కృత భాషాయాం విశేషతః పరిచయాభావేఽపి తజ్జిజ్ఞాసూనాం ముముక్షూణా మనాయాసేన తదర్థావబోధాయ సులభయా శైల్యా వాక్యరూపేణ తేషాం బ్రహ్మసూత్రాణాం భావోఽత్ర విశదీక్రియతే.

సర్వాసా ముపనిషదాం నిర్విశేషే ప్రత్యగభిన్నే బ్రహ్మణ్యేవ పరమం తాత్పర్యమితి, తాదృశం బ్రహ్మైవ సత్యం, జగన్మిథ్యా, జీవస్తు న బ్రహ్మణో భిన్నః ఇతి, పరమః పురుషార్థో మోక్షాఖ్యో జ్ఞానేనైవ లభ్యతే నాన్యేనే త్యేవ మద్వైత సిద్ధాంతో బ్రహ్మసూత్రేషు సుష్ఠు నిరూపితః

బ్రహ్మసూత్ర లక్షణోఽయం గ్రన్థః అధ్యాయ చతుష్టయాత్మకః తత్ర ప్రత్యధ్యాయం చత్వారః పాదా స్సన్తి. కృత్స్నేఽస్మిన్ గ్రన్థే పంచ పంచాశ దుత్తర పంచశతం (555) సూత్రాణి వర్తన్తే. అధికరణాని తు ద్వినవత్యుత్తర శత (192) సంఖ్యాకాని. తేషు ప్రత్యధికరణ మేతచ్ఛాస్త్రసంబన్ధీ బ్రహ్మజ్ఞానోపయోగీ ఏకైకో విషయః పక్ష ప్రతిపక్ష ప్రదర్శన పూర్వకం విచార్య నిస్సందిగ్ధ మిద మిత్థ మితి నిరూపితః. అత్రత్యో ఽద్వైత

సిద్ధాంతే సంసార లక్షణం సర్వ మప్యనర్థజాత మధ్యాస మూలక మేవేతి నిర్ణయః. స చాధ్యాసః అనాత్మసు దేహాదిష్వాత్మత్వ భ్రాంతి లక్షణః. తాదృశస్య సర్వానర్థ మూలస్య అధ్యాసస్య ప్రహాణాయ ఆత్మైకత్వ విద్యా ప్రతిపత్తయే బ్రహ్మసూత్రా ణీమాని భగవతా వేదవ్యాసేన విరచితాని. తేషాంచ శ్రీ శంకర భగవత్పూజ్య పాదై రమూల్యం భాష్యం విరచితం విజయతే. తదనుసృత్యై వాధ్యాస్మాభి స్తద్బ్రహ్మసూత్రాణా మియం వివృతిః క్రియతే.

బ్రహ్మ సూత్ర సంబంధినాం చతుర్ణా మప్యధ్యాయానాం క్రమేణ సమన్వయాధ్యాయ ఇతి, అవిరోధాధ్యాయ ఇతి, సాధనాధ్యాయ ఇతి, ఫలాధ్యాయ ఇతిచ వ్యవహారః.

తత్ర ప్రథమాధ్యాయే ప్రమాణ మూర్ధన్యానాం సర్వ వేదాంతానామ ప్యైకమత్యేన అద్వితీయే సచ్చిత్సుఖ స్వరూపే బ్రహ్మణి నిర్విశేషే ఏవ తాత్పర్యం, న సాంఖ్యాదిదర్శన సంమతేషు తత్త్వేష్వితి సమన్వయః ( తాత్పర్యం ) సమ్యక్ నిరూపిత ఆసీత్. అతోఽస్య సమన్వయాధ్యాయ ఇతి.

ప్రమాణ ప్రమితేఽస్మిన్ పరమేతత్త్వే ఇతరై ర్దార్శనికవరై రుద్భావితానాం సర్వేషాం విరోధానాం పరిహారస్య సంపాది తత్వాత్ ద్వితీయ స్యాధ్యాయస్య అవిరోధాధ్యాయ ఇతి.

ప్రమాణ ప్రమితం తత్త్వం ప్రత్యధిజిగమిషా యేషాం తేషాం తత్సాధనానాం వైరాగ్యా దీనాం ప్రదర్శనం యతోఽత్ర కృతస్తత స్తృతీయాధ్యా యస్యాస్య సాధనాధ్యాయ ఇతి.

ఫల స్వరూప ప్రదర్శన పరత్వా చ్చతుర్థాధ్యాయస్య ఫలాధ్యాయ ఇతిచ వ్యవహార స్తత దర్థానుసారే ణాభిజ్ఞైః క్రియమాణో దృశ్యతే ॥

శ్రీ సద్గురు పాదుకాభ్యాం నమో నమః

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితము

# బ్రహ్మసూత్రార్థ వివరణము

శ్లో॥ సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం
చంద్రశేఖర పర్యన్తాం వందే గురు పరంపరాం ॥

బ్రహ్మసూత్రార్థ వివరణము :- భగవత్స్వరూపులగు శ్రీ వేదవ్యాసులవారిచే కూర్చబడిన సమస్త వేద తాత్పర్య ప్రతిపాదకములును అల్పాక్షరములును పరము గంభీర భావగర్భితములును నగు బ్రహ్మసూత్రములు తర్క వ్యాకరణ పూర్వ మీమాంసాది శాస్త్రములయందు గాని సంస్కృత భాష యందు గాని విశేష పరిచయము లేకున్నను సంస్కృత భాష యందు సామాన్య పరిచయము కలిగియుండి బ్రహ్మసూత్రార్థ జిజ్ఞాసువులు, ముముక్షువులు నగువారికి (బ్రహ్మసూత్రములయందు ప్రతిపాదింపబడిన మహార్థములు) సులభముగ బోధపడుటకై సులభశైలితో వాక్య రూపమున "బ్రహ్మ సూత్ర వివృతిః" అను గ్రంథమున నా సూత్రముల యందలి భావమును విశదీకరించి యుంటిమి.

ఇపుడు సంస్కృత భాషయందు పరిచయము లేకయు ముముక్షువులై బ్రహ్మసూత్రార్థ జిజ్ఞాసువులైనవారికి తేటతెల్లముగ నా బ్రహ్మ సూత్రముల తాత్పర్యము బోధపడుటకనై యీ "బ్రహ్మ సూత్రార్థ వివరణము" అను గ్రంథము మాచే రచింపబడుచున్నది.

బ్రహ్మ సూత్రములలో ఉపనిషత్తులన్నియు ముఖ్యముగా నిర్విశేషము నిర్గుణము, ప్రత్యగభిన్నము నగు బ్రహ్మమునందే తాత్పర్యము కలిగియున్నవనియు, అట్టి బ్రహ్మమే సత్యము,

ఈ కాన్పించుచున్న ( దృశ్యమగు ) జగత్తు మిథ్యయనియు, జీవాత్మ బ్రహ్మకంటె భిన్నము కాదనియు, పరమ పురుషార్థ రూపమగు మోక్షము జ్ఞానముచేతనే లభించును గాని మరి యే యితర సాధనములచేతను లభించునది కాదనియు నిట్లు అద్వైత సిద్ధాంతము స్పష్టముగా నిరూపింపబడియెను.

బ్రహ్మ సూత్రములని పిలవబడు నీ గ్రంథమున నాలుగధ్యాయములు గలవు. అందు నొక్కొక్క అధ్యాయమున నాల్గు నాల్గు పాదములుండును. మొత్త మీగ్రంథమున నైదు వందల యేబది యైదు సూత్రములు గలవు. అవి నూట తొంబదిరెండధికరణములుగ నుండును. వానిలో ప్రత్యధికరణము నను ఈ అద్వైత శాస్త్రమునకు సంబంధించిన బ్రహ్మ జ్ఞానోప కారకమగు నొక్కొక్క విషయము పూర్వోత్తర పక్షములను ప్రదర్శించుచు విచారింపబడి నిస్సందిగ్ధముగ నిది యిట్లని స్పష్టముగ నిర్ణయింపబడి యుండును.

ఈ గ్రంథమున ప్రతిపాదింపబడిన అద్వైత సిద్ధాంతము ననుసరించి సంసార మనబడు నీ యనర్థ సముదాయమంతయు నధ్యాస మూలకమే యని నిర్ణయము. అధ్యాస యనగా అనాత్మ రూపములగు దేహేంద్రియాదులయందు ఆత్మయను భ్రాంతియే. అట్టి సర్వానర్థములకు మూలమగు అధ్యాసను సంపూర్ణముగ నశింపజేయుటకును, అద్వితీయాత్మతత్త్వ విజ్ఞానము కలుగ జేయుటకును, శ్రీ భగవత్స్వరూపులగు వేద వ్యాసులచే బ్రహ్మ సూత్రములు రచింపబడినవి. ఆ సూత్రములకు శ్రీ శంకర భగవత్పూజ్య పాద లవారిచే నమూల్యమగు భాష్యము రచింపబడి సర్వోత్కృష్టముగ విరాజిల్లుచున్నది. దాని ననుసరించియే యిప్పుడు మాచే బ్రహ్మ సూత్ర తాత్పర్యమును విశదపరచు ఈ వివరణము గావింపబడుచున్నది.

ఈ బ్రహ్మ సూత్ర గ్రంథమునకు సంబంధించిన నాల్గధ్యాయములకు వరుసగ సమన్వయాధ్యాయమని, అవిరోధాధ్యాయమని, సాధనాధ్యాయమని, ఫలాధ్యాయమని వాడుక కలదు.

ప్రథమాధ్యాయమున ప్రమాణ శ్రేష్ఠములగు సర్వ వేదాంతములకును ఐకమత్యముతో (భిన్నాభిప్రాయ మిసుమంతయు లేకుండ) అద్వితీయము, సచ్చిత్సుఖాత్మకము, నిర్విశేషమునగు బ్రహ్మతత్త్వమునందే తాత్పర్యముగాని, సాంఖ్యాది దర్శన సంమతతత్త్వములయందు తాత్పర్యము కాదని సమన్వయము (తాత్పర్యము) ప్రదర్శింపబడియుండుటతో నీ ప్రథమాధ్యాయమును సమన్వయాధ్యాయ మనియు,

సర్వ ప్రమాణ సమ్మతమగు నీ తత్త్వమునందు సాంఖ్యాది శాస్త్ర కర్తలచే చూపబడుచున్న సమస్త విరోధములును ఇచట పరిహరింపబడియుండుటచే ద్వితీయాధ్యాయమును అవిరోధాధ్యాయ మనియు,

ప్రమాణ సమ్మతమగు నా తత్త్వము నధిగమింపగోరువారికి వలయు వైరాగ్యాది సాధనములను ప్రతిపాదించుటచే తృతీయాధ్యాయమును సాధనాధ్యాయ మనియు,

ఫల స్వరూపమును ప్రతిపాదించుటచే చతుర్థాధ్యాయమును ఫలాధ్యాయ మనియు, ఆ యా అధ్యాయ ప్రతిపాద్యార్థముల ననుసరించి విజ్ఞులు వ్యవహరించుచున్నారు.

# బ్రహ్మసూత్ర వివృతిః

## ప్రథమాధ్యాయే (సమన్వయాధ్యాయే) ప్రథమః పాదః

### జిజ్ఞాసాధికరణమ్

### 1. సూత్రమ్ : అథాతో బ్రహ్మజిజ్ఞాసా

వివృతిః :- ఇదమాదిమం సూత్రమ్. అత్ర కర్తవ్యా ఇతి పద మధ్యాహృత్య వ్యాఖ్యేయ మిదం సూత్రమ్. అథ=సాధన చతుష్టయ సంపత్త్యనంతరం అతః=యతో వేద ఏవ "తద్య థేహ కర్మచితో లోకః క్షీయతే ఏవ మేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయత" ఇత్యాదినా శ్రేయస్సాధనత్వేన ప్రతిపన్నానా మగ్నిహోత్రాదీనా మనిత్యఫలత్వం దర్శయతి, "బ్రహ్మవి దాప్నోతి పర"మితి బ్రహ్మ విజ్ఞానస్య చ పరమ పురుషార్థ సాధనత్వం దర్శయతి, తతః నిత్యానిత్యవస్తు వివేకాదిపూర్వకైహికాముష్మిక ఫలభోగ విరాగాది సాధనచతుష్టయ సంపన్నత్వాత్ హేతోః బ్రహ్మజిజ్ఞాసా=బ్రహ్మణో జిజ్ఞాసా బ్రహ్మజిజ్ఞాసా—అత్ర జిజ్ఞాసా పదం లక్షణయా వృత్త్యా అవగతిపర్యంత బ్రహ్మకర్మక (బ్రహ్మ విషయక) జ్ఞానస్య సాధనభూతం విచారం బ్రూతే. సా కర్తవ్యా, తథాచ సాధన చతుష్టయ సంపత్త్యనంతరం తత్సంపత్తిమతా పురుషేణ సర్వానర్థ రూపస్య సంసార స్యావిద్యా ప్రభవత్వా దవిద్యా ప్రతిబంధ్యవగతి పర్యంత బ్రహ్మ విషయక జ్ఞాన సాధనీభూతో వేదాంతవాక్య కరణకో విచారః కర్తవ్య ఇతి సూత్రార్థ స్సంపద్యతే.

# బ్రహ్మ సూత్రార్థ వివరణము

## 1. సూత్రమ్ : అథాతో బ్రహ్మజిజ్ఞాసా

వివరణము :- ఇది బ్రహ్మ విచార శాస్త్రము నందలి మొదటి సూత్రము. ఇచట "కర్తవ్యా" అను పదమును అధ్యాహరించుకొని సూత్రార్థమును గ్రహించవలయును. అథ=సాధన చతుష్టయ సంపత్తి కలిగిన తరువాత అతః=స్వర్గాది శ్రేయస్సాధనములుగా ప్రసిద్ధములయిన అగ్నిహోత్రాది సత్కర్మలయొక్క ఫలములును అనిత్యములే యని వేదముల యందు "తద్యథేహకర్మ" ఈ లోకమున కృషి వాణిజ్యాది కర్మలచే సంపాదితములగు ధనధాన్యాదులెట్లు నశించుచున్నవో అట్లే పుణ్య కర్మ సంపాదితములగు స్వర్గాదులును నశించగలవు అని ప్రతిపాదింపబడి యుండుటచేతను, (ఐహికములగు కర్మ ఫలములు అనిత్యములని ప్రత్యక్ష ప్రమాణముచేతనే తెలియబడు చున్నది.) "బ్రహ్మవిదాప్నోతి పరం" బ్రహ్మతత్త్వాభిజ్ఞుడు ఉత్కృష్టమగు, దేశకాలాది పరిచ్ఛేదశూన్యము, నిత్యమునగు, స్వస్వరూపమును=బ్రహ్మీ భావమును పొందునని ప్రతిపాదింపబడి యున్నది గనుకను, విజ్ఞుడు నిత్యానిత్యవస్తు వివేకము ఐహికాముష్మిక ఫల భోగవిరాగము మొదలగు సాధన చతుష్టయ సంపన్నుడు కాగలడు. అట్టి యోగ్యత గల మానవశ్రేష్ఠునిచే బ్రహ్మజిజ్ఞాసా=బ్రహ్మ సంబంధి జిజ్ఞాస — జిజ్ఞాస యనగా నిచట విచారము అని యర్థము. అది కర్తవ్యా=చేయదగినది. అనగా సాధన చతుష్టయ సంపత్తి కలిగిన తరువాత ఆ సంపద కలిగినవానిచేత సర్వానర్థ రూపమగు సంసారము అవిద్యా మూలకమే గాన అవిద్యా ప్రతిబంధియగు ఫలీభూత బ్రహ్మతత్త్వాపరోక్షానుభూతికి (తన నిజ స్వరూపము నిర్గుణ పరబ్రహ్మ తత్త్వమే యను అపరోక్షానుభూతి కలుగుటకు) సాధనమగు బ్రహ్మతత్త్వ విచారము వేదాన్త వాక్యములద్వారా చేయదగినది యని సూత్రార్థము.

సాధన చతుష్టయ సంపత్తి యనగా 1. నిత్యానిత్యవస్తు వివేకము 2. ఇహాముత్రార్థ ఫలభోగ విరాగము 3. శమాది షట్క సంపత్తి (శమము-దమము-తితిక్ష-ఉపరతి-శ్రద్ధ-సమాధి యను నివి శమాదులు) 4. ముముక్షుత్వము.

జన్మాద్యధికరణమ్

## 2. సూత్రమ్ : జన్మాద్యస్య యతః

వివృతిః :- కింలక్షణం పునస్తద్బ్రహ్మేత్యత ఆహ సూత్రకారః అస్య=ప్రత్యక్షాది సన్నిధాపితస్య, విచిత్ర రచనారూపస్య, జగతః జన్మాది=సృష్టి స్థితి భంగం యతః=యస్మాత్సర్వజ్ఞాత్సర్వశక్తేః కారణా ద్భవతి తద్బ్రహ్మేతి సూత్రార్థః. ఏవం జగజ్జన్మాది కారణత్వరూపం బ్రహ్మణ స్తటస్థలక్షణ ముక్త్వా 'యత' ఇతి శబ్దేన భృగువల్ల్యాం "యతో వా ఇమాని భూతాని" ఇత్యాదినా అనిర్ధారిత స్వరూపవిశేషం యద్వస్తూపక్రాంతం బ్రహ్మరూపస్య తస్యైవ వస్తునః "ఆనందో బ్రహ్మేతి" ఇత్యుపసంహారేణ యదానందరూపత్వం నిర్ధారితం తత్ సచ్చిదానందరూపం బ్రహ్మేత్యేవం రూపం జిజ్ఞాస్యస్య బ్రహ్మణ స్స్వరూపలక్షణ మపి సూచితం సూత్రకారేణ.

## 2. సూత్రమ్ : జన్మాద్యస్య యతః

వివరణము : విచారింపదగిన బ్రహ్మయొక్క లక్షణమిటు నిరూపింపబడుచున్నది ఏ వస్తువునుండి ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరించు ఈ విచిత్ర రచనారూపమగు జగత్తు పుట్టుచున్నదో-ఏ వస్తువుమీద ఈ జగత్తుయొక్క స్థితి ఆధారపడియున్నదో——లయము పొందు సమయమున నీ జగత్తంతయు ఏ వస్తువులో లయము నొందుచున్నదో అది బ్రహ్మయని సూత్రార్థము. జగజ్జన్మాది హేతువైన బ్రహ్మ సర్వజ్ఞము, సర్వశక్తిసంపన్నము అనియును తెలిసికొనదగును. కాకున్నచో నది ఈ విచిత్ర జగద్రచనమున కెట్లు కారణము కాగల్గును.

ఇట్లు బ్రహ్మకు జగజ్జన్మాది కారణత్వ రూపమగు తటస్థ లక్షణమును ఈ సూత్రమున వివరించి భృగువల్లిలో "యతో వా ఇమాని" దేనినుండి యీ జగత్తు జనించుచున్నదో అని ఉపక్రమముచేసి పూరిత స్వరూపముగ నే బ్రహ్మవస్తువు వర్ణింపబడినదో ఆ బ్రహ్మదేవునకే "ఆనందో బ్రహ్మేతి" అను ఉపసంహార వాక్యముతో ఆ బ్రహ్మ ఆనంద స్వరూపము అని వర్ణించుచూ ఆనందము అనునది బ్రహ్మయొక్క స్వరూప లక్షణమని గూడ సూచింపబడినవి. అదియే జిజ్ఞాస్య బ్రహ్మయొక్క స్వరూప లక్షణమని ఈ సూత్రములోని "యతః" అను పదముతో సూత్రకారులు సూచించుచున్నారు.

## శాస్త్రయోనిత్వాధికరణమ్ - 3

## 3. సూత్రమ్ : శాస్త్రయోనిత్వాత్

వివృతిః :- పూర్వ సూత్రే జిజ్ఞాస్యస్య బ్రహ్మణో జగత్కారణ త్వోక్త్యా సర్వజ్ఞత్వం యత్ సూచితం తదేవ ద్రఢయతి. శాస్త్ర యోనిత్వాత్=శాస్త్రస్య యోనిః — శాస్త్రయోనిః, తస్య భావః — శాస్త్ర యోనిత్వం తస్మాత్ శాస్త్రయోనిత్వాత్. శాస్త్రస్య=ఋగ్వేదాదేః— సర్వజ్ఞకల్పస్య—సర్వార్థావద్యోతినః యోనిత్వాత్=కారణత్వాత్ సర్వజ్ఞకల్పస్య వేదస్య కర్తృత్వాద్బ్రహ్మ సర్వజ్ఞ మితి సిధ్యతి. శాస్త్రస్య యోనిః ఇతి షష్ఠీతత్పురుష మాశ్రిత్య సూత్ర మిదం వ్యాఖ్యాతమ్. బ్రహువ్రీహి మాశ్రిత్యాప్యేతత్సూత్రార్థో వివ్రియతే పూర్వోక్త లక్షణలక్షితస్య జిజ్ఞాస్యస్య బ్రహ్మణః అవగమే కిమస్తి ప్రమాణ మిత్యాశంకాయాం సూత్రమ్ — శాస్త్రయోనిత్వాత్ — శాస్త్రం యోనిః యస్యతత్ = శాస్త్రయోని, తస్యభావః = శాస్త్రయోనిత్వం, తస్మాత్=శాస్త్రయోనిత్వాత్=శాస్త్రం=ఋగ్వేదాదిః యోనిః=ప్రమాణం బ్రహ్మణ స్స్వరూపావగమే ఇతి. తథా చ ఋగ్వేదాది రూపా ద్వేదా దేవ ప్రమాణాత్సర్వజ్ఞం సర్వశక్తి జగదుత్పత్తి స్థితిలయ కారణం బ్రహ్మ అవగమ్యతే నాన్యే నేతి సిద్ధం భవతి. అస్య సూత్ర స్యాయ మేవార్థో ముఖ్యతయా గ్రాహ్యః. తతశ్చ వేదైకసమధి గమ్యత్వాత్ బ్రహ్మణో వేదాంతవచసై రేవ తద్విచారః కర్తవ్య ఇతి సూచ్యతే.

## 3. సూత్రమ్ : శాస్త్ర యోనిత్వాత్

వివరణము :- పూర్వ సూత్రమున బ్రహ్మ సర్వ జగత్కారణము అని చెప్పుటచే బ్రహ్మ సర్వజ్ఞము (చేతనము) అని సూచింపబడినది. ఆ సర్వజ్ఞత్వము నిచట ధ్రువపరచు చున్నారు.

శాస్త్రమనగా=ఋగ్యజుస్సామాది వేదరాశియని యర్థము. అది సర్వజ్ఞ కల్పము గొప్పదియగు ప్రదీపమువలె సర్వార్థావ ద్యోతకమును. యోని అను శబ్దమునకు కారణము అని అర్థము. అట్లు కాగా సర్వజ్ఞ కల్పము సర్వార్థావద్యోతకము (సర్వ ప్రపంచమున గల సర్వ విషయములను తెలియఁజేయు గలదియు) నగు వేదమునకును కారణము (కర్త) యని చెప్పుట చేత బ్రహ్మ సర్వజ్ఞమే అని యేర్పడుచున్నది. సర్వజ్ఞుడు కానివాడు ఇట్టి వేదరాశిని నిర్మించగల్గునా ? శాస్త్రయోని - అను నీ సూత్రపదము షష్ఠీ తత్పురుష సమానము ప్రకారము వ్యాఖ్యానింపబడినది. ఇప్పుడు బహువ్రీహి సమాన ప్రకారము నాశ్రయించి వ్యాఖ్యానము చేయబడుచున్నది

జగత్కారణము జిజ్ఞాస్యమునగు బ్రహ్మయొక్క స్వరూప విశేషమును తెలియజేయు ప్రమాణ మేమైన కలదాయను అశంక కలుగగా పీ సూత్రము చెప్పబడుచున్నది. శాస్త్రయోనిత్వాత్= శాస్త్రం—యోనిః - ప్రమాణం—యస్యతత్ — శాస్త్రయోని— తస్యభావః—శాస్త్రయోనిత్వం—తస్మాత్ - శాస్త్రయోనిత్వాత్. అని ఈ సూత్రమునకు సంబంధించిన బహువ్రీహి సమాసము యొక్క స్వరూపము. అనగా జగదుత్పత్తిస్థితి లయ కారణమైన, సర్వజ్ఞమైన, సర్వశక్తి సంపన్నమైన బ్రహ్మ ఋగ్వేదాది రూప శాస్త్ర ప్రమాణము చేతనే తెలిసికొనదగినదిగాని అనుమానాది ప్రమాణములచే తెలియబడునది కాదు అని అర్థము. ( ఈ

సూత్రమున కీయర్థమే ప్రధానమైనది. బ్రహ్మ స్వరూప బోధక ప్రమాణము వేదమే కాన వేదాన్త వాక్యములచేతనే బ్రహ్మ విచారము గావింపదగినది యని సూత్ర తాత్పర్యము. )

## సమన్వయాధికరణమ్ - 4

## 4. సూ : తత్తు సమన్వయాత్

వివృతిః :- సర్వజ్ఞం తద్బ్రహ్మ వేదాంతశాస్త్రా దేవ ప్రమాణా దవగమ్యత ఇతి పూర్వ త్రోద్ఘాటితం. త త్కథ ముపపద్యతే ? విధి నిషేధ పరత్వా చ్ఛాస్త్ర స్యే త్యత ఆహ— తు=సూత్రస్థః అయం తు శబ్దః సర్వే వేదాంతాః కార్య శేషభూత కర్తృదేవతాది పరాః, న తు సిద్ధ బ్రహ్మపరాః, ఇత్యాది పరపక్ష వ్యావర్తనార్థః తత్=సర్వజ్ఞం, సర్వశక్తి, జగదుత్పత్తి స్థితి లయకారణం బ్రహ్మ వేదాంతశాస్త్రా దవగమ్యత ఏవ. కుతః ? సమన్వయాత్=ఉపక్రమోపసంహారాదిభి స్సర్వేషాం వేదాంత వాక్యానాం తాత్పర్యేణ బ్రహ్మణ్యేవ సమన్వితత్వావగమాత్, సర్వేషాం వేదాంతానాం సిద్ధే బ్రహ్మ ణ్యేవ తాత్పర్యం, నతు కర్మణి, నా ప్యుపాసనే ఇతి స్ఫుట మవగమ్యతే. ఏవం బ్రహ్మణ స్సర్వవేదాంత ప్రతిపాద్యత్వోక్త్యా తద్బ్రహ్మతత్త్వానుభూతిః వేదాంతవాక్య విచార సాధ్యై వేతి, తదను భూత్యా చ సర్వానర్థ రూపస్య సంసారస్య బీజభూతా యా అవిద్యా తస్యా నివృత్తిర్భవితేతి, తతశ్చ బ్రహ్మభావలక్షణా ముక్తిరధిగంతవ్యేతి సూత్రసారాంశః.

## 4. సూ : తత్తు సమన్వయాత్

వివరణము :- సర్వజ్ఞమౌ ఆ బ్రహ్మము వేదాంత ప్రతిపాద్యము అని పూర్వ సూత్రమునుబట్టి తేలుచున్నది. అది యెట్లు కుదురును ? శాస్త్రమునకు విధి నిషేధములయందు గదా తాత్పర్యము. అట్టి శాస్త్రము విధి నిషేధములకు విషయము కాని సిద్ధరూపమగు బ్రహ్మము నెట్లు బోధింపగలదు అను ఆశంకకు సమాధాన మీ సూత్రమున చెప్పబడుచున్నది. తు=సమస్త

శాస్త్రము (వేదాంతము) లకును తాత్పర్యము కర్తవ్యములగు కర్మలయందుగాని, ఉపాసనలయందుగాని సంభవించును గాని, సిద్ధమును, హేయోపాదేయ రహితమును నగు బ్రహ్మమునందు కాదు అను పరపక్షములను ఈ సూత్రమునందలి " తు " అను శబ్దము నిరసించు చున్నది. తత్=సర్వజ్ఞము—జగజ్జన్మాది కారణమునగు ఆ సిద్ధవస్తువగు బ్రహ్మమే సర్వ వేదాన్తము (శాస్త్రము) లకు తాత్పర్య భూమి. ఏలయన? సమన్వయాత్= ఉపక్రమోప సంహారాది షడ్విధ తాత్పర్య లింగముల ననుసరించి పరిశీలింప సర్వ వేదాన్తములకు బ్రహ్మమునందే తాత్పర్యము గాని కర్మోపాసనాదులయందు కాదని స్ఫుటముగ తెలియబడు చున్నది గనుక. ఇట్లు బ్రహ్మయే సర్వవేదాన్త ప్రతిపాద్యమని చెప్పుటతో బ్రహ్మతత్త్వానుభవము వేదాన్త వాక్య విచారలభ్యమే అనియు, తదనుభవమున సర్వానర్థరూప సంసారమునకు మూల కారణమైన అవిద్య తొలగిపోగలదనియు, అంత ఆ యనుభూతి పొందిన విజ్ఞునకు తాను పరబ్రహ్మ భావముతో నుండుట యను ముక్తి లభించగల దనియు సూత్ర సారాంశము.

## ఈక్షత్యధికరణమ్ - 5

## 5. సూ : ఈక్షతే ర్నా శబ్దమ్

వివృతిః :- పూర్వత్ర య జ్జగత్కారణం తద్బ్రహ్మ సమన్వయా దిత్యుక్తం. తథాసతి సాంఖ్యైః ప్రతిపాదితం త్రిగుణాత్మకం య త్ప్రధానం తదేవ బ్రహ్మ కుతో న భవే దిత్యత ఆహ—న=ప్రధానం న జగత్కారణం భవతి కుతః? అశబ్దం=వేదే తస్య ప్రధానస్య జగత్కారణత్వే నాప్రతి పాదనాత్. వేద ప్రతి పాద్యం జగత్కారణం వస్తు ప్రధానభిన్నమ్ భవితు మర్హతి. కుతః? ఈక్షతేః = "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్ " ఇత్యత్ర సచ్ఛబ్దేన వివక్షితస్య జగత్కారణవస్తునః " త దైక్షత బహు స్యాం " ఇతి ఈక్షితృత్వ వర్ణనాత్. ఈక్షణ కర్తృత్వం చ న అచేతనస్య

ప్రధానస్య సంభవతి. ఈక్షణస్య చేతన ధర్మత్వాత్. ప్రధానభిన్నం జగత్కారణం ఇత్యుక్తే. తుల్యవిత్తి న్యాయేన ప్రధానం న జగత్కారణ మితి సిద్ధ్యతి.

వివరణము :- పూర్వ సూత్రములలో జగత్కారణ మెద్దియో అది బ్రహ్మ యని సిద్ధాంతీకరింప బడగా సాంఖ్యులు మాచే జగత్కారణముగ నిర్ణయింపబడిన త్రిగుణాత్మకమగు ప్రధాన తత్త్వమేది గలదో దానినే బ్రహ్మయని యేల అనరాదు అని ఆశంక చేయుదురు. అట్టి ఆశంకకు సమాధానముగా నీ సూత్రము చెప్పబడుచున్నది. సాంఖ్యులు ప్రతిపాదించు ప్రధానము జగత్కారణము (బ్రహ్మ) కానేరదు. వేదములో ప్రధానము జగత్కారణముగ ప్రతిపాదింపబడి యుండలేదు గనుక. "సదేవ సోమ్య" అను శ్రుతిలో సత్పదముతో సద్వస్తువును జగత్కారణ వస్తువుగ ప్రతిపాదించి, తరువాత "తదైక్షత బహు స్యాం" అను శ్రుతిలో ఆ సద్వస్తువు సృష్టికొరకై ఈక్షణము చేసెను. అనగా సంకల్పించెను. ఆలోచించెను అని వర్ణింపబడి యుండెను. సంకల్పము - ఆలోచనము అనునది అచేతన వస్తువు యొక్క ధర్మము కాదు. కాన సాంఖ్యులు చెప్పు జడమైన ప్రధానము జగత్కారణము కానేరదని యేర్పడుచున్నది.

## 6. సూ : గౌణ శ్చే న్నాత్మ శబ్దాత్

వివృతిః :- "తత్తేజ ఐక్షత" "తా ఆప ఐక్షన్త" ఇత్యత్తేజసో శ్రూయమాణం ఈక్షణం యథా గౌణం తథా సతి శ్రూయమాణ మపి గౌణం కుతో న భవే దిత్యత ఆహ-గౌణః=సతి శ్రూయమాణః ఈక్షతిః గౌణ ఏవ, న ముఖ్యః, అతః జగత్కారణవాచినా సచ్ఛబ్దేన ప్రధాన మేవ ప్రతిపాద్యతాం ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్ న=తథా వక్తుం న యుజ్యతే కుతః ? ఆత్మశబ్దాత్="అనేన జీవే నాత్మ నానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" ఇతి శ్రుతౌ "స ఆత్మా" ఇతి శ్రుతౌ చ జగత్కారణస్య సతః ఆత్మత్వనిశ్చయాత్. చైతన్యరూపే బ్రహ్మణ్యేవ

ఆత్మశబ్దప్రయోగ ఉపపద్యతే, న త్వచేతనే ప్రధానే. న హి చేతన ఆత్మా అచేతన ప్రధానాభిన్నతా మర్హతి. అత స్సతి శ్రూయమాణ ఈక్షతిః న గౌణః. కింతు ముఖ్యః. తత శ్చ జగత్కారణం సర్వజ్ఞం బ్రహ్మైవేతి సిద్ధమ్.

వివరణము :– ఛాన్దోగ్య శ్రుతిలోని “తత్తేజ ఐక్షత— తా ఆప ఐక్షన్త” (ఆ తేజస్సు సంకల్పించెను. ఆ ఉదకములు సంకల్పించినవి) అను వాక్యములలో జడములైన తేజస్సు. ఉదకము అనువానికి ఈక్షణము—ఆలోచనము – సంకల్పము వర్ణింపబడినది. జడ వస్తువులయందు వర్ణింపబడిన ఆ ఈక్షణము– ఆ యాలోచనము ముఖ్యము కానేరదు. కాన నది గౌణమైన— అముఖ్యమైన ఈక్షణమే అని చెప్పక తప్పదు. అట్లె ఈ వాక్యములకు పూర్వము పఠింపబడిన “త దైక్షత” అను వాక్యములో సద్వస్తువునందు ప్రతిపాదింపబడిన ఈ క్షణమును గౌణమే ఏల కారాదు అని ఆక్షేపము రాగా నీసూత్రము చెప్పబడుచున్నది. సద్వస్తువునందు వర్ణింపబడిన ఈక్షణము గౌణమే కాని ముఖ్యము కాదు. కాన జగత్కారణముగా వర్ణింపబడిన సద్వస్తువు ప్రధాన తత్త్వమే అని చెప్పవచ్చును అని యనుట తగదు. ఏల యన– ఆప్రకరణములోని ‘అనేక జీవే నాత్మనా’ ‘సఆత్మా’ అను వాక్యములలో జగత్కారణమైన అసద్వస్తువే ఆత్మయని నిశ్చయింపబడి యున్నది గనుక. చైతన్య స్వరూపమైన బ్రహ్మయందే ఆత్మ శబ్దమును ప్రయోగించుట యుక్తి యుక్తమగును కాని అచేతనమగు ప్రధానమునందు కాదు గదా. ఆత్మ చేతనము – ప్రధానము అచేతనము–జడము. చేతనా చేతనములగు నీ రెంటికి అభేదమెట్లు పొసగును. కాన సద్వస్తువునందు వర్ణింపబడిన ఈక్షణము గౌణము కాదనియు—ముఖ్యమే అనియు—జగత్కారణమగు ఆ సద్వస్తువు సర్వజ్ఞమగు—చేతనమగు బ్రహ్మవస్తువే అనియు సిద్ధమగుచున్నది.

## 7. సూ : తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్

వివృతిః :- ఆత్మశబ్దః న చేతనమాత్రవిషయః. "భూతాత్మా" 'ఇంద్రియాత్మా' ఇత్యాదిషు అచేతనేపి భూతాదౌ ఆత్మశబ్దప్రయోగస్య దృష్టత్వాత్. అతః ఆత్మశబ్దాత్ సతి శ్రూయమాణం ఈక్షణం ముఖ్య మేవ న గౌణ మితి కుతో నిశ్చీయతే ఇత్యత ఆహ — తన్నిష్ఠస్య= సత్పదార్థే నిష్ఠా అభేదజ్ఞానం సద్రూపం బ్రహ్మైవాహ మిత్యాకారకం యస్య తస్య మోక్షోపదేశాత్="తస్య తావదేవచిరం" ఇత్యాది వాక్యేన మోక్ష స్యోపదిష్టత్వాత్ సచ్ఛబ్దవాచ్యం బ్రహ్మైవ, న ప్రధానం. న హి కదాపి చేతనస్య మోక్షయితవ్యస్య పుంసః అచేతనప్రధాన నిష్ఠయా (అచేతన ప్రధానాభేద జ్ఞానేన) మోక్ష స్సంభవతి. అతః ఆత్మశబ్దోఽత్ర చేతనవిషయ ఏవేతి, సచ్ఛబ్దేన ప్రధానం నోచ్యత ఇతి, ఆత్మశబ్ద సంబంధాత్ సతి శ్రూయమాణం ఈక్షణం ముఖ్య మేవేతి చ నిశ్చీయతే.

వివరణము :- భూతాత్మా—ఇంద్రియాత్మా అను నిట్టి ప్రయోగములలో అచేతనములైన భూతేంద్రియాదులయందును ఆత్మ శబ్ద ప్రయోగము కానిపించుచుండుటచే ఆత్మశబ్దము చేతన వస్తువును మాత్రమే బోధించును, అచేతన వస్తువును బోధించదు, అను నియమము లేదు అని యేర్పడుచున్నది. కనుక పూర్వ సూత్రములో సూచించినట్లు ఆత్మశబ్ద సంబంధము వలన సద్వస్తువునందు వర్ణింపబడిన ఈక్షణము గౌణము కాదని యెట్లు నిశ్చయింపనగును, అని ఆక్షేపమురాగా నీ సూత్రము చెప్పబడు చున్నది. సత్పదార్థమునందు సద్రూపమైన బ్రహ్మయే నేను అను నిష్ఠ—అభేద జ్ఞానము కల పురుషునకు "తస్య తావ దేవ చిరం" అని మోక్ష ముపదేశింపబడినది. ఆ ఉపదేశమునుబట్టి సచ్ఛబ్ద వాచ్యమైన వస్తువు బ్రహ్మయే అనియు—ప్రధానము కాదనియు నిశ్చయింపదగును. మోక్షమును పొందు చేతనుడగు పురుషునకు అచేతన ప్రధానాభేద జ్ఞానమున ముక్తి లభించుననుట యుక్తము కాదు గదా! కాన నీ ప్రకరణమున వాడబడిన ఆత్మ

శబ్దము అచేతనవాచి యనవీలులేదు. చేతనవాచియే యనవలయు ననియు, అట్టి ఆత్మశబ్ద సంబన్ధము వలన సత్పదార్థమునందు వర్ణింపబడిన ఈక్షణము గౌణము కాదనియు, సచ్ఛబ్దముచేత అచేతనమగు ప్రధానము చెప్పబడనేరదనియు నిశ్చయింపబడుచున్నది.

## 8. సూ : హేయత్వావచనాచ్చ

వివృతిః :- ప్రధానస్య సచ్ఛబ్దావాచ్యత్వే హేత్వంతర ముచ్యతే—హేయత్వావచనాత్ = హేయత్వస్య—అవచనాత్=అనభిధానాత్. సాంఖ్యాస్తు హానాయైవ ప్రధానస్య జ్ఞేయత్వం వర్ణయంతి. యది ఛాందోగ్యే సచ్ఛబ్దేన అనాత్మైవ ప్రధానం వివక్షితం స్యాత్, తర్హి ముఖ్య మాత్మాన ముపదిదిక్షుణా శాస్త్రేణ తస్య సత్పదవాచ్యస్య నాయ మాత్మా ఇతి హేయత్వ మపి వక్తవ్యం స్యాత్ స్థూలారుంధతీ న్యాయేన — తథా హేయత్వావచనాత్=తథా సచ్ఛబ్దవాచ్యస్య వస్తునః హేయత్వానుక్తేః సచ్ఛబ్దవాచ్యం న ప్రధాన మితి. చ=అయం చ శబ్దః హేత్వంతర ప్రదర్శనార్థః. ప్రధానస్య సచ్ఛబ్ద వాచ్యత్వాంగీకారే ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం య త్ప్రతిజ్ఞాతం తద్వరుధ్యేత. అతోఽపి న సచ్ఛబ్దవాచ్యం ప్రధా నమితి.

వివరణము :- "స దేవ సోమ్యేద మగ్ర ఆసీత్" (ఉద్దాలక మహర్షి తన కుమారుడగు శ్వేతకేతునకు ఇట్లు చెప్పుచున్నాడు. ఓ సౌమ్యుడా! ఈ పరిదృశ్యమానమగు గిరి నదీ సముద్రాది రూపమగు సమస్త ప్రపంచము సృష్టికి పూర్వము సన్మాత్రమే అయి యుండెను. ఆ సన్మాత్రమగు వస్తువు దేశ కాల వస్తు పరిచ్ఛేదశూన్యమైనది. అని) ఈ ఛాన్దోగ్య శ్రుతిలో జగత్కారణమగు పదార్థమును బోధించు సచ్ఛబ్దముచే ప్రధానము చెప్పబడదు అని అనుటలో మరియొక యుక్తిని సూచించుచున్నారు. సాంఖ్యులు తమ శాస్త్రములో ప్రధానమును తెలిసికొనుట దానిని పరిత్యజించుటకొఱకే అని వర్ణించియుండిరి. అట్లు కాగా సత్పదముతో అనాత్మయగు ప్రధానమునే శ్రుతి చెప్ప

దలచినచో ముఖ్యాత్మ స్వరూపమును బోధింపబూనిన ఆ శాస్త్రము స్థూలారుంధతీ న్యాయానుసారము అనాత్మయగు ప్రధానమును మున్ముందుగ నాత్మ స్వరూపముగ సచ్ఛబ్దముతో బోధించి ఆ తరువాత ఇది ముఖ్యాత్మ కాదని, ఇది పరిత్యజింపదగినదని, హేయత్వమును దానికి వర్ణించవలసియుండును. అట్లు హేయత్వ మాప్రకరణములో నెచ్చటను సచ్ఛబ్దవాచ్య వస్తువునకు చెప్పబడక పోవుటతో సచ్ఛబ్దవాచ్య వస్తువు ప్రధానము కానేరదని తేలు చున్నది. ఈ సూత్రములోని "చ" అను పదము ఆ ఛాందోగ్య శ్రుతిలోని సచ్ఛబ్దవాచ్యవస్తువు ప్రధానమే యైనచో ఆ శ్రుతిలోనే వర్ణింపబడిన "ఏక విజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞ" ఉపపన్నము కాకపోవును. కాన సచ్ఛబ్దార్థము ప్రధానము కాదు అను విశేషమును గూడ సూచించుచున్నది.

## 9. సూ : స్వాప్యయాత్

వివృతిః :- స్వాప్యయాత్=స్వస్మిన్=ప్రకృతే సచ్ఛబ్దవాచ్యే స్వస్వరూపే అప్యయాత్. "సతా సౌమ్య తదా సంపన్నో భవతి. స్వగ్ం హ్యపీతో భవతి" ఇత్యాదినా సుషుప్తౌ తస్మిన్ సర్వేషాం జీవానాం లయస్య వర్ణనాత్ సచ్ఛబ్దవాచ్యం చేతనం బ్రహ్మైవ జగత్కారణం, నాచేతనం ప్రధాన మితి నిశ్చేతవ్యో భవతి. న హ్యచేతనే ప్రధానే చేతనానాం జీవానాం కదాపి లయ ఉపపద్యతే.

వివరణము :- శ్రుతిలోని సచ్ఛబ్దము ప్రధాన బోధకము కానేరదనుటలో యుక్త్యంతర మిటు ప్రదర్శింపబడుచున్నది సుషుప్తి దశయందు జీవుల స్థితిని వర్ణించుచు శ్రుతి "సతా సోమ్య తదా సంపన్నో భవతి" అను వాక్యములో జీవుడు సుషుప్తావస్థలో నా సద్వస్తువునందేకీభవించును అనుచు సచ్ఛబ్దవాచ్య వస్తువగు స్వ స్వరూపములో సర్వజీవులు లయింతురని వర్ణించినది కాన సచ్ఛబ్దవాచ్యవస్తువు చేతనమైన బ్రహ్మయే కాని అచేతనమగు ప్రధానము కానేరదని నిశ్చయింపనగును. అచేతనమగు ప్రధాన మున చేతనులగు జీవుల కెన్నడును లయము సంభవించదు కదా!

## 10. సూ : గతి సామాన్యాత్

వివృతిః :- గతి సామాన్యాత్ = గతేః = అవగతేః—సర్వ వేదాంత వాక్య జన్యస్య అవబోధస్య సామాన్యాత్=ఏ కవిధత్వాత్ "ఆత్మన స్సర్వే ప్రాణాః" "ఆత్మన ఏష ప్రాణో జాయతే" "ఆత్మన ఆకాశ స్సంభూతః" ఇత్యాదినా సర్వేషు వేదాంతేషు ఐక్యరూపేణ చేతనస్య ఆత్మన ఏవ కారణత్వ ప్రతిపాదనా దపి న సచ్ఛబ్దవాచ్యం ప్రధానం భవతీతి నిశ్చీయతే.

వివరణము :- "ఆత్మన స్సర్వే ప్రాణాః" "ఆత్మన ఏష ప్రాణో" "ఆత్మన ఆకాశ స్సంభూతః" ఇట్లనేకములగు వేదాన్త వాక్యములు ఆత్మనుండియే సర్వప్రాణములను జనించినవి యనియు, ఆత్మనుండియే యీ ప్రాణము పుట్టెననియు, ఆత్మ నుండియే ఆకాశము ఉదయించెననియు వర్ణించుచు నొకేవిధముగ చేతనమగు నాత్మయే జగత్కారణమని బోధించుచుండుట చేతను గూడ అచేతనమగు ప్రధానము జగత్కారణ పదార్థమును బోధించు సచ్ఛబ్దముచే చెప్పబడదని నిశ్చయింపబడుచున్నది.

## 11. సూ : శ్రుతత్వా చ్చ

వివృతిః :- చ=కించ—శ్రుతత్వాత్="జ్ఞః కాలకాలః" ఇతి సర్వజ్ఞం బ్రహ్మ ప్రక్రమ్య తదేవ బ్రహ్మ సర్వ జగత్కారణ మితి "స కారణం కారణ కారణాధిపో న చాస్య కశ్చి జ్జనితా" ఇత్యాదినా శ్వేతాశ్వతరోప నిషది సాక్షా దేవ సర్వజ్ఞస్య చేతనస్య బ్రహ్మణ ఏవ జగత్కారణత్వ శ్రవణాత్ సచ్ఛబ్దవాచ్యం జగత్కారణం వస్తు సర్వజ్ఞం బ్రహ్మైవ. న త్వచేతనం ప్రధాన మన్యద్వా.

వివరణము :- శ్వేతాశ్వతరోపనిషత్తులో "జ్ఞః కాలకాలః" అని సర్వజ్ఞమౌ పరమాత్మను వర్ణించుచు నాప్రకరణములో 'న కారణం కారణ కారణాధిపః' ఆ పరమాత్మయే సర్వ జగత్కారణమును, పరిపాలకుడును అని వర్ణించుచు సర్వజ్ఞుడౌ పరమాత్మయే జగత్కారణమని స్ఫుటముగ ప్రతిపాదింపబడి

యుండుటచేత సర్వజ్ఞమైన (చేతనమైన) బ్రహ్మయే జగత్కారణ మగును గాని అచేతనమగు ప్రధానముగాని—అన్యముగాని సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణ వస్తువు కానేరదని ధ్రువపడు చున్నది.

ఆనందమయాధికరణమ్ - 6

## 12. సూ : ఆనందమయోఽభ్యాసాత్

వివృతిః :- ఏతావత్పర్యంతం పూర్వసూత్రైః సర్వజ్ఞం సర్వశక్తి బ్రహ్మైవ జగజ్జన్మాదికారణం న సాంఖ్యప్రతిపాదితం ప్రధాన మన్యద్వేతి ప్రతిపాదితం. ఏకమపి తద్బ్రహ్మ నిరస్తోపాధి సంబంధం సత్ జ్ఞేయత్వేన, 'ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా' ఇతి న్యాయేన కల్పితోపాధి సంబంధం సదుపాస్యత్వేన చ వేదాంతే షూపదిశ్యత ఇతి ప్రదర్శనాయేష ఉత్తరో గ్రంథ ఆరభ్యతే — ఆనందమయః—అత్ర త్వానందమయశబ్దేన తైత్తిరీయోప నిష ద్యానందవల్ల్యాం శ్రూయమాణానందమయ వాక్యాంతర్గత 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' ఇతి వాక్యఘటకీభూతం బ్రహ్మోచ్యతే. తత్ బ్రహ్మ ఆనందమయ స్యావయవత్వేన వివక్ష్యతేవా, స్వప్రాధా న్యేన వివక్ష్యతేవా ? ఇతి సందేహే, అవయవత్వే నాత్ర బ్రహ్మ నోపదిశ్యతే. కింతు స్వప్రాధాన్యే నైవేతి నిర్ణీయతే. కుతః ? అభ్యాసాత్—"అసన్నేవ స భవతి" ఇత్యానందమయ కోశనిగమన శ్లోకే 'అస్తి బ్రహ్మేతి చే ద్వేద' ఇత్యాదినా కేవలస్య బ్రహ్మణ ఏవాసకృ దుక్తత్వాత్.

వివరణము :- ఇంతవరకు గడచిన గ్రంథములవల్ల సర్వజ్ఞము, సర్వశక్తిమంతము నగు బ్రహ్మమే జగజ్జన్మాది కారణము గాని సాంఖ్యదర్శనాది సిద్ధ ప్రధానాదులు కాదని నిరూపింపబడినది. అట్టి అద్వితీయమగు ఆ బ్రహ్మ వస్తువే ఉపాధి సంబంధ విరహితమగుచు జ్ఞేయముగను, 'ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా' అను వాక్యానుసారము కల్పిత నామ రూపాద్యుపాధి సంబంధము కలది యగుచు నుపాస్యముగాను

ఇట్లు రెండు విధములుగ వేదాంతములయందు (ఉపనిషత్తుల యందు) ప్రతిపాదింపబడుచున్నది యని నిరూపించుటకై యీ పై గ్రంథము ప్రారంభింపబడుచున్నది.

ఈ సూత్రములోని ఆనందమయ శబ్దమునకు తైత్తిరీయోపనిషత్తునందలి బ్రహ్మవల్లిలోని ఆనందమయ ప్రకరణాన్తర్గత "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అను వాక్యమునందు ప్రతిపాదింపబడుచున్న బ్రహ్మ వస్తువు అని యర్థము. ఆ బ్రహ్మ వస్తువు ఆనందమయున కవయవమగు పుచ్ఛముగ నిచట ప్రతిపాదింపబడుచున్నదా? లేక స్వప్రధానముగనే ప్రతిపాదింపబడుచున్నదా? యని సందేహము. అనగా ఈ గ్రంథములో ఆనందమయ వస్తువును ప్రతిపాదింపదలచి బ్రహ్మ ఏ వస్తువునకు పుచ్ఛము=తోక అను అవయవము అగుచున్నదో అది ఆనందమయము అని నిరూపింపబడుచున్నదా? లేక బ్రహ్మ వస్తువునే ప్రతిపాదింపదలచి అన్నమయాద్యానందమయాంత కోశములకు పుచ్ఛము=పుచ్ఛ భాగమువలె ఆధారమైన వస్తు (సర్వాధారవస్తు) వెద్దియో అది బ్రహ్మ వస్తువని నిరూపింపబడుచున్నదా? అను సందేహము కలుగగా స్వప్రాధాన్యముతో=బ్రహ్మ వస్తువును నిరూపించుట కొఱకే "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అని యిటు వర్ణింపబడుచున్నది గాని మరియొకదాని (ఆనందమయ వస్తువు యొక్క) అవయవము (పుచ్ఛము=తోక) గ బ్రహ్మ ఇచట ప్రతిపాదింపబడుట లేదని నిర్ణయము. ఏల యన? 'అసన్నేవ స భవతి। అసద్బ్రహ్మేతి' అని ఆనందమయ కోశమునకు సంబంధించిన నిగమన శ్లోకములోను, ఆ పై గ్రంథమునను బ్రహ్మమే అభ్యసింపబడుచున్నది. (అనేక పర్యాయములు చెప్పబడుచున్నది) గాని ఆనందమయుడట్లు చెప్పబడుట లేదు కనుక "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అను వాక్యమునందు వర్ణింపబడిన బ్రహ్మ స్వప్రాధాన్యముతో (బ్రహ్మ స్వరూప నిరూప

TIRUPATI



ణార్థమే) ఇటు వర్ణింపబడిన దనియు — ఆనందమయము అట్లు అభ్యసింపబడలేదు (పునః పునః చెప్పబడలేదు) గాన ఆనందమయ వస్తు స్వరూప నిరూపణార్థము కాదనియు నిర్ణయింపదగి యున్నది.

## 13. సూ : వికారశబ్దా న్నేతి చే న్న ప్రాచుర్యాత్

వివృతిః :- 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' ఇత్యత్రావయవ వాచి పుచ్ఛ శబ్ద సామానాధికరణ్యాత్ బ్రహ్మ శబ్దస్యావయవపరత్వం కుతో న స్యా దిత్యాశంకాయా మిదం సూత్రమ్ — వికారశబ్దాత్= అవయవవాచి పుచ్ఛశబ్ద సామానాధి కరణ్యాత్ — నేతిచేత్=బ్రహ్మశబ్దో న స్వప్రధాన బ్రహ్మపరః. కింతు ఆనందమయ స్యావయవపర ఏవే త్యుచ్యతే చేత్ — న=న ఇత్యనేన పూర్వోక్తః పక్షః ప్రతిషిద్ధ్యతే- ఉక్తోక్తిర్న యుక్తేత్యర్థః—కుతః ? ప్రాచుర్యాత్=అవయవప్రాయ ప్రయోగాత్ బ్రహ్మపుచ్ఛ మిత్యుచ్యతే, న అవయవ వివక్షయేతి వక్తవ్యం — పూర్వ త్రాన్నమయాదీనాం హి శిర ఆదిషు పుచ్ఛాంతే ష్వవయవేషూక్తేషు తా మేవ మర్యాదా మనుసృత్య ఆనందమయ స్యాపి శిర ఆదీ న్యవయవాంతరా ణ్యుక్త్వా అవయవ ప్రాయాపత్త్యా 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' ఇతి అత్రా ప్యుచ్యతే, నావయవ వివక్షయా. యదేతత్ స్వప్రాధాన్యే నైవాత్ర బ్రహ్మ ప్రతిపాదిత మితి, తదేతత్ అభ్యాసా దితి హేతూక్త్యా సమర్థితం పూర్వసూత్రే. అతః పుచ్ఛ మిత్యస్య పుచ్ఛవ దాధార ఇత్యర్థో వర్ణనీయః. కించ ప్రతిష్ఠాపద సమభివ్యాహారా చ్చ పుచ్ఛశబ్ద స్యాధారపరత్వ ముపపద్యతే. అతో౽త్ర స్వప్రాధాన్యే నైవ బ్రహ్మోచ్యతే నావయవ వివక్షయేతి నిశ్చీయతే.

వివరణము :- "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అను నీ వాక్యమున అవయవ విశేషమును బోధించు పుచ్ఛ శబ్దముతోసహా "బ్రహ్మ పుచ్ఛం" అని సమానాధికరణముగ బ్రహ్మ వర్ణింపబడి యున్నది గాన బ్రహ్మ ఆనందమయుని పుచ్ఛము—అవయవము గానే వర్ణింపబడినదని యేల అనరాదు. అను నాశంకకు ఈ సూత్రములో సమాధానము చెప్పబడుచున్నది.

ఇచట బ్రహ్మశబ్దము పుచ్ఛమను అవయవమును బోధించు పుచ్ఛశబ్దముతో సమానమగు (ఒకే) విభక్తి కలిగియున్నది గాన స్వప్రధానముగ బ్రహ్మను బోధించును అని యనుటకు వీలులేదు. ఏల యన ? ప్రాచుర్యాత్=అవయవప్రాయ పాఠమువలన — పూర్వగ్రస్థములో అన్నమాయాది కోశములకు శిరస్సు-పక్షము-ఆత్మ-పుచ్ఛము—అను అవయవములను వర్ణించుచు ఆప్రకరణ ప్రవాహములో నదేరీతిని ఆనందమయ కోశమునకు గూడ నట్లే అవయవములను కల్పించి "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అని వర్ణింపబడినదే గాని, ఆనందమయుని అవయవమును బోధించుటకై కాదు. కనుక నిచట బ్రహ్మ స్వప్రధానముగనే వర్ణింపబడు చున్నది యని తెలుచున్నది. బాగుగ విచారించి చూడ అన్నమయాది కోశములకు వర్ణింపబడిన శిరః పక్షా ద్యవయవ ములున్నూ కల్పితములే కాని వాస్తవములు కావు ప్రాణాదులకు శిరఃపక్షపుచ్ఛాదులు సంభవించవు కదా ! కాన నిచటి అవయవ బోధక శిరః పక్షాత్మ పుచ్ఛ శబ్దములు అవయవ వివక్షయా ప్రయోగింపబడినవి కావు అని తెలియదగును. ఈ యంశము పూర్వ సూత్రమున "అభ్యాసాత్" అను హేతూపన్యాసముతో సమర్థింపబడినది. కాన నిచటి పుచ్ఛ పదమునకు పుచ్ఛమువలె ఆధారమగు వస్తువు అను అర్థము చెప్పదగును మఱియు స్థితి హేతువు అను అర్థమును బోధించు ప్రతిష్ఠా అను పదముతో కూడియున్నది గాన నీ పుచ్ఛ శబ్దమునకు ఆధారము అను అర్థము నందే తాత్పర్యము అని స్పష్టముగ చున్నది. కాన సర్వాధారమగు బ్రహ్మ యిచట వర్ణింపబడుచున్నదని, అన్యావయవముగ నిచట బ్రహ్మ వర్ణింపబడుట లేదని నిశ్చయింపదగును.

## 14. సూ : తద్ధేతు వ్యపదేశాచ్చ

వివృతిః :- చ=కించ—తద్ధేతువ్యపదేశాత్=తస్య సర్వస్య సానందమయస్య వికార జాతస్య హేతుత్వ వ్యపదేశాత్=హేతుత్వేన

"ఇదగ్ం సర్వ మసృజత" ఇతి వాక్యే ఉక్తత్వాత్. తథా చ సర్వ కారణం తద్బ్రహ్మ స్వవికార స్యానందమయ స్యావయవ ఇతి వక్తుం నోపపద్యతే. న హి కారణం కార్య స్యావయవో భవితు మర్హతి.

వివరణము :- "ఇదగ్ం సర్వ మసృజత। యదిదం కించ" అను వాక్యముతో ఆనందమయ కోశముతోసహా ఈ దృశ్యమానమగు కార్యమగు నీ సమస్త ప్రపంచమునకు కారణమైనది బ్రహ్మయని వర్ణింపబడియున్నది గానను బ్రహ్మ ఆనందమయావయవ మనుటకు వలను పడదు. కార్యమునకు పూర్వమే సిద్ధమై యుండి ఆ కార్యము నుత్పాదనజేయు కారణము కార్యముయొక్క అవయవమని యనుట యుక్తియుక్తము కానేరదు.

## 15. సూ : మాంత్రవర్ణిక మేవ చ గీయతే

వివృతిః :- చ=కించ మాంత్రవర్ణిక మేవ "బ్రహ్మవిదాప్నోతి పరం" ఇతి వాక్యే యస్య జ్ఞానా న్ముక్తి రుక్తా, యచ్చ "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" ఇతి మంత్రే వర్ణితం, యచ్చ తత్ర స్వప్రధానతయైవ నిర్దిష్టం తదేతద్బ్రహ్మ మాంత్రవర్ణిక మిత్యుచ్యతే మంత్రేణ వర్ణిత మితి హేతోః. గీయతే=తదేవాత్ర బ్రాహ్మణవాక్యే "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" ఇతి ప్రతిపాద్యతే— నియతం హి మంత్రబ్రాహ్మణయో రేకార్థకత్వం. అతః అత్ర పుచ్ఛవాక్య ప్రతిపాదిత మపి బ్రహ్మ నాన్య స్యావయవో భవితు మర్హతి. కింతు స్వప్రధాన మేవేతి వక్తవ్యమ్.

వివరణము :- మాంత్ర వర్ణికం="బ్రహ్మవిదాప్నోతి పరం" అను బ్రహ్మవల్లి (తైత్తిరీయోపనిషత్తు) యొక్క ఉపక్రమ వాక్యములో ఏ బ్రహ్మయొక్క విజ్ఞానము ముక్తి హేతువుగ నిర్దేశింపబడినదో ఆ బ్రహ్మమే 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ' అను మన్త్రములో ప్రధాన జ్ఞేయముగ-సత్యం=త్రికాలాబాధ్యము అనియు, జ్ఞానం=జ్ఞాన (జ్ఞప్తి) మాత్ర స్వరూపము అనియు అనన్తం=త్రివిధ (దేశ, కాల, వస్తు) పరిచ్ఛేద రహితమనియు

వర్ణింపబడియున్నది. ఇట్లు మన్త్ర ప్రతిపాదితమైన బ్రహ్మ వస్తువునకే మాంత్రవర్ణికమని పేరు. ఆ బ్రహ్మయే "బ్రహ్మ పుచ్ఛం" అని బ్రాహ్మణ వాక్యములో వర్ణింపబడినది. కనుక నం బ్రహ్మము మరియొకదాని అవయవము అని యనుట యుక్తము కాదు. మన్త్రవాక్య బ్రహ్మణ వాక్యము లేకార్థకములు గనే యుండవలయునని గదా శాస్త్రవిదుల నిర్ణయము. (బ్రాహ్మణ వాక్యములు మన్త్ర వాక్య వ్యాఖ్యాన రూపములు గాన మన్త్ర బ్రాహ్మణము లేకార్థకములుగానే యుండవలయును.) కనుక పుచ్ఛ వాక్యములో ప్రతిపాదింపబడిన బ్రహ్మ స్వప్రధానమే గాని అన్యావయవము కానేరదు.

## 16. సూ : నేతరోఽనుపపత్తేః

వివృతిః :- ఆనందమయ కోశ గ్రంథస్థ "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" ఇతి వాక్యే ఉపాసనార్థ మానందమయస్య జీవస్య పుచ్ఛ రూపావయవత్వే నైవ బ్రహ్మ నిర్దిష్టమ్. న స్వప్రాధాన్యే నే త్యాశంకాయా మిద ముచ్యతే. ఇతరః న=బ్రహ్మణః ఇతరః జీవః ఆనందమయరూపః అత్ర గ్రంథే ఉపాస్యత్వేన న ప్రతిపాద్యతే. కుతః ? అనుపపత్తేః=ఉపక్ర మోపసంహారాదిభిః అస్య ప్రకరణస్య జ్ఞేయ బ్రహ్మ పరత్వస్య నిశ్చితత్వా ద్ధేతో రత్ర ప్రకరణే ఉపాసనా ప్రసంగో నోపపద్యతే. అతః పుచ్ఛవాక్యే బ్రహ్మ స్వప్రధానత యైవ నిర్దిష్టం, నాన్యావయవత్వే నేత్యుచ్యతే.

వివరణము :- ఆనందమయ కోశమునందలి 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' అను వాక్యములో ఉపాసన కొఱకు ఆనంద మయుని (ఒకానొక జీవుని) యొక్క పుచ్ఛము అను అవయవ ముగ బ్రహ్మ నిర్దేశింపబడినదిగాని స్వప్రాధాన్యముతో బ్రహ్మ యిచట వర్ణింపబడలేదు. అను నాశంకకు సమాధాన మిచట చెప్పబడుచున్నది.

పరమాత్మకంటె ఇతరుడైన ఆనందమయుడు (ఒకానొక జీవుడు) ఇచట నుపాస్యముగ ప్రతిపాదింపబడుచున్నాడు అని

యనుట పొసగదు. ఏల యన ? అనుపపత్తేః=ఉపక్రమోప సంహారాది తాత్పర్య నిర్ణాయక ప్రమాణములచేత నీ ప్రకరణ మంతయు జ్ఞేయమగు పరబ్రహ్మమునందే తాత్పర్యము కలది యని నిర్ణయింపదగి యుండుటచే నీ ప్రకరణములో నుపాసనా ప్రసంగమును దెచ్చుట అనుపపన్నము. కాన పుచ్ఛ వాక్యములో బ్రహ్మ స్వప్రధానముగనే నిర్దేశింపబడినదిగాని ఆనందమయావ యవముగ నిర్దేశింపబడలేదని నిశ్చయింపనగును.

## 17. సూ : భేదవ్యపదేశాచ్చ

వివృతిః :- చ=కించ — భేదవ్యపదేశాత్=భేదేన వ్యపదేశః= భేదవ్యపదేశః, తస్మాత్ — భేదేన=అన్నమయాది పర్యాయ చతుష్టయా పేక్షయా ఆనందమయస్య ఫలానిర్దేశరూప వైలక్షణ్యేన-వ్యపదేశాత్= నిర్దేశాత్. నానందమయ స్యోపాసన మంత్ర వివక్షిత మితి వక్తుం శక్యతే. అతోఽత్ర బ్రహ్మస్వప్రాధాన్యే నైవ నిర్దిష్ట మితి నిశ్చీయతే.

వివరణము :- అన్నమయాది కోశములను వర్ణించుచు "సర్వం వై తేఽన్నమాప్నువన్తి" ఇత్యాది వాక్యములలో అన్నమయోపాసన చేయువారు సర్వవిధమైన అన్నసమృద్ధిని పొందుదురు అని యిట్లు అన్నమయాది కోశ చతుష్టయమునకు సంబంధించిన ఉపాసనాఫలములు నిర్దేశింపబడియున్నవి. ఆనంద మయోపాసనము కూడ. శ్రుతికి వివక్షితమగుచో ఆనందమయో పాసనముయొక్క ఫలముగూడ నిచట ప్రతిపాదింపబడియుండెడిది. అట్లు ఫలము ప్రతిపాదింపబడియుండలేదు. ఇట్లు ఫలనిర్దేశము లేకుండుట యను భేదముతో (వైలక్షణ్యముతో) ఆనందమయ కోశము వర్ణింపబడియున్నది గాన పుచ్ఛ వాక్యములో ఉపాస నార్థము ఆనందమయావయవముగ బ్రహ్మ ప్రతిపాదింపబడినది యనుట యుక్తము కాదనిన్నీ, స్వప్రధానముగనే ప్రతిపాదింప బడియున్నదనిన్నీ నిశ్చయింపదగును.

## 18. సూ : కామాచ్చ నానుమానాపేక్షా

వివృతిః :_ పంచమ స్థాన సంబన్ధ మాశ్రిత్యానందమయస్య బ్రహ్మత్వం కుతో న స్యా దిత్యా శంకాయా మిద ముచ్యతే — చ= అపి చ — కామాత్=కామ్యత ఇతి కామః=ఆనందః—ఆనందరూపం చ బ్రహ్మ, తస్య భృగువల్ల్యాం "ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్" ఇతి పంచమస్థానే నిర్దిష్టత్వాత్ అతఃనానుమా నాపేక్షా=బ్రహ్మవల్ల్యాం పంచమస్థానే నిర్దిష్ట స్యానందమయ స్యాపి బ్రహ్మత్వ మనుమీయతే స్థానసంబంధా దిత్యనుమా నాపేక్షా న కర్తవ్యా–కుతః ? ఆనందమయ శబ్ద ఘటకీభూత వికారార్థక మయట్ఛబ్ద విరోధాత్—న హి వస్తు స్వస్వరూప మనపేక్ష్య తత్స్థానసంబన్ధ మాత్ర మాశ్రిత్య తదేవ భవతి. న హ్యశ్వస్థానే బద్ధా గౌ రశ్వో భవతి—అతః ఆనందమయో న బ్రహ్మ.

వివరణము :_ ఆనందమయునికి పంచమస్థాన సంబంధము ననుసరించి బ్రహ్మత్వము ఏల సిద్ధించను అను శంక కిటు సమాధానము చెప్పబడుచున్నది.

కామ్యత ఇతి కామః=విశేషముగ కోరబడునది. ఈ వ్యుత్పత్తి ననుసరించి కామము అనగా ఆనందము అని యర్థము_ ఆనందరూపము బ్రహ్మయని సర్వ వేదాన్త సిద్ధాంతము. భృగువల్లిలో "ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్" బ్రహ్మము ఆనంద స్వరూపము అని వరుణ పుత్రుడు భృగువు తెలిసికొనియెను అని వర్ణింపబడియుండెను. అన్నమునుండి ఐదవ స్థానములో నానంద రూపము బ్రహ్మయని వర్ణింపబడియున్నట్లే ఈ బ్రహ్మవల్లిలో గూడ (అన్నమయ కోశమునుండి) ఐదవ స్థానమున వర్ణింపబడిన ఆనందమయుడును స్థానసామ్యమును పుచ్చుకొని బ్రహ్మయే యని నిశ్చయింప వచ్చును. ఏల యన ? పంచమస్థాన స్థితము గనుక అని అనుమానము నిచట వాడగూడదు. కారణ మేమన ? ఆనందమయ శబ్దము వికారార్థక మయట్ఛబ్దముతో

గూడుకొని యున్నది కనుక. ఏ వస్తువైనను తాను మరియొక వస్తువుయొక్క స్థానమును చేరినంత మాత్రమున తన స్వరూపమును కోల్పోయి ఆ వస్తువే తాను కానేరదు — గుర్రమును కట్టుచోటున ఆవును కట్టినచో ఆ ఆవు తాను గుర్రమగునా ? కాన స్థాన సామ్యమును పుచ్చుకొని ఆనందమయుడు బ్రహ్మయని తలంచుట యుక్తము కాదు.

## 19. సూ : అస్మి న్నస్య చ తద్యోగం శాస్తి

వివృతిః :- చ=కించ— అస్మిన్=పుచ్ఛవాక్యోక్తే బ్రహ్మణి అస్య=అహ మేవ బ్రహ్మేతి ప్రబోధవతః, అ స్యానందమయస్య (జీవస్య) తద్యోగం=బ్రహ్మభావం_శాస్తి="యదా హ్యేవైష ఏతస్మి న్నదృశ్యే" ఇత్యాది శాస్త్రం నిరూపయతి, తదేత ద్బ్రహ్మావాప్తి లక్షణం ఫలం "బ్రహ్మవిదాప్నోతి పరం" ఇత్యాది నోపక్రాంతం. తచ్చ బ్రహ్మత్మ నావస్థాన లక్షణం ఫలం నిర్విశేష స్వతంత్ర బ్రహ్మావబోధా దేవ భవతి. నానందమయ స్యోపాసనా ద్వా, నాప్యానందమ యాంగ బ్రహ్మవిజ్ఞానా ద్వా సంభవ తీతి, పుచ్ఛ వాక్యోక్తం బ్రహ్మ స్వప్రధాన మేవేతి నిర్ణయమ్. కృత్స్నయం బ్రహ్మవల్లీ నిర్విశేష బ్రహ్మతత్త్వ ప్రతిపాదన పరై వేతి నిర్ధారయితు మేవాయం విచారః ప్రవర్తితః.

వివరణము :- పుచ్ఛవాక్యమందలి బ్రహ్మ స్వప్రధానమే యనుటలో హేత్వంతరము సూచింపబడుచున్నది. "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా" అను నీ వాక్యమునందు ప్రతిపాదింపబడిన బ్రహ్మమునందు నేనే ఆ సర్వాధార బ్రహ్మ స్వరూపుడ నను సాక్షాత్కారముగల విజ్ఞుడగు నానందమయునకు (జీవునకు) "యదా హ్యేవైష ఏతస్మిన్" అను శాస్త్ర (శ్రుతి) వాక్యము బ్రహ్మ భావమును వర్ణించుచున్నది. బ్రహ్మభావాప్తి లక్షణమైన ఆ ఫలమునే "బ్రహ్మవిదాప్నోతి పరం" అని గ్రంథారంభమున శ్రుతి యుపక్రమించి యున్నది. బ్రహ్మ భావ రూపమగు

నీ ఫలము స్వతంత్ర, నిర్విశేష బ్రహ్మతత్త్వ జ్ఞానము వలననే సంభవించునుగాని ఆనందమయోపాసన వలనగాని, ఆనంద మయావయవ బ్రహ్మ విజ్ఞానము వలనగాని సంభవించదు. కాన పుచ్ఛవాక్యోక్త బ్రహ్మము స్వప్రధానమైనదే కాని యన్యథా కాదని సిద్ధమగుచున్నది. ఈ తైత్తిరీయ శాఖాంతర్గత బ్రహ్మవల్లి యంతయు నిర్విశేష స్వతంత్ర పరబ్రహ్మతత్త్వ ప్రతిపాదన పరమే అని నిర్ధరించుటకే ఈ ఆనందమయాధికరణ రూపవిచార మిటు ప్రదర్శింపబడినది.

అంతరధికరణమ్ - 7

## 20. సూ : అంత స్తద్ధర్మోప దేశాత్

వివృతిః :- ఛాన్దోగ్యే శ్రూయతే "అథ య ఏషోఽన్త రాదిత్యే హిరణ్మయః పురుషః" ఇత్యాది, "య ఏషోఽన్తరక్షిణి పురుషః" ఇత్యాది చ — అంతః= అత్ర ఆదిత్యాంతరే, చక్షురంతరే చ శ్రూయ మాణః పురుషః పరమేశ్వర ఏవ—న విద్యాకర్మాతిశయవశా ల్లబ్ధోత్కర్ష స్సంసారీ. కుతః ? తద్ధర్మోపదేశాత్= తస్య పరమేశ్వరస్య యే ధర్మాః అపహతపాప్మత్వాదయస్తేషా మిహాదిత్య పురుషే, చక్షుః పురుషే చ వర్ణనాత్ —

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తునందలి "అథ య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషః" య ఏషోఽన్తరక్షిణి పురుషః" ఇత్యాది వాక్యములలో అధిదైవాధ్యాత్మ భేదముతో నాదిత్యునియందును, నేత్రమునందును ఒక హిరణ్మయ పురుషు డున్నట్లు వర్ణింపబడుచున్నాడు. ఆ పురుషుడు పరమేశ్వరుడె కాని —(ఉత్కృష్ట పుణ్య కర్మతపోనుష్ఠాన బలమున లబ్ధమైన మహా మహిమతో గూడికొనియున్న) జీవుడు కాదు. ఏల యన ? ఆ హిరణ్మయ పురుషునియందు పరమేశ్వరునకు సంబంధించిన అపహతపాప్మత్వాది ధర్మములు వర్ణింపబడియున్నవి. ఆ అపహత పాప్మత్వాది ధర్మములు (పాప సంబంధ మేమియు లేకుండుట

మొదలగు ధర్మములు) జీవుని యందుండుట అసంభవము. కనుక నా పురుషుడు పరమేశ్వరుడేనని నిర్ణయింపదగును.

## 21. సూ : భేద వ్యపదేశా చ్చాన్యః

**వివృతిః :- చ=కించ-అన్యః=అక్ష్యాదిత్యయో రన్త శ్శ్రూయ మాణః ఆదిత్యాదిశరీరాభిమానినో జీవా దన్యః. కుతః ? భేదవ్యప** దేశాత్=అంతర్యామి బ్రాహ్మణే "య ఆదిత్యే తిష్ఠన్" ఇత్యాదినా ఆదిత్య పురుష తదంతర్యామిణో ర్భేదేన నిర్దేశాత్ ఆదిత్యపురుషా దన్యఏ వాయ మక్ష్యా దిత్యయో రంత శ్శ్రూయమాణః పురుషః, స చ పరమేశ్వర ఏవ.

వివరణము :- ఆదిత్యునియందును, పురుషుని నేత్రము నందును, నున్నట్లు వర్ణింపబడిన ఆ హిరణ్మయ పురుషుడు ఆదిత్యాది శరీరాభిమానియగు జీవునికంటె నన్యుడే. ఎందుచేత ననగా ? బృహదారణ్యకోపనిషత్తులోని యన్తర్యామి బ్రాహ్మణ ములో "య ఆదిత్యే తిష్ఠన్" ఎవ్వడు ఆదిత్యుని లోపలనుండి ఆదిత్యునిచే నెరుగబడకయే ఆ ఆదిత్యుని కార్యములయందు నియమించుచున్నాడో అతడే పరమాత్మయని చెప్పుచు నియమింప బడు ఆదిత్య పురుషునికంటె నియామకుడగు తదన్తర్యామికి భేద మున్నట్లు వర్ణింపబడినది. కనుక నా పురుషుడు జీవభిన్నుడౌ పరమాత్మయేగాని జీవుడు కాదని నిర్ణయింపదగును.

ఆకాశాధికరణమ్ - 8

## 22. సూ : ఆకాశ స్తల్లింగాత్

వివృతిః :- ఆకాశః=ఛాన్దోగ్యోపనిషది శ్రూయతే "అస్య లోకస్య కా గతి రితి। ఆకాశ ఇతిహో వాచ" ఇతి అత్రోక్త ఆకాశః పరమేశ్వర ఏవ, న భూతాకాశః. కుతః ? తల్లింగాత్=తస్య పరమేశ్వరస్య యల్లింగం సమస్త మహాభూతాది సృష్ట్యాదికం - తస్య "**సర్వాణి హ వా ఇమాని భూతా** న్యాకాశా దేవ సముత్పద్యంతే। ఆకాశం ప్రత్యస్తం యన్తి" ఇత్యాది వాక్యే దృష్టత్వాత్.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తునందలి "అస్య లోకస్య కా గతి రితి। ఆకాశ ఇతిహోవాచ" ఈ లోకమునకు గన్తవ్యమైన మూలపదార్థమేది యను ప్రశ్నకు ఆకాశమే ఆ మూలపదార్థము అను సమాధానము నిచ్చు వాక్యములోని ఆకాశ పదముచేత పరమేశ్వరుడే వర్ణింపబడుచున్నాడు కాని భూతాకాశము వర్ణింపబడుటలేదు. ఏల యన ? "సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశా దేవ సముత్పద్యన్తే" ఈ పరిదృశ్య మానములగు సమస్త భూతములును ఆకాశమునుండియే సముత్పన్నములగు చున్నవి. అని ఆప్రకరణములోని వాక్యాన్తరమున పరమేశ్వర లింగ (సూచక) మగు సర్వభూత సృష్టికర్తృత్వాది రూపమగు ధర్మము వర్ణింపబడియున్నది. పంచభూతములలో చేరిన భూతాకాశమునకు సర్వభూత స్రష్టృత్వము సంభవించదు. గనుక (ఆకాశము స్వేతర భూతములను సృజించిన సృజింపవచ్చునుగాని భూతములలో నొకటి యగు తనను తాను సృజించుకొనునా ? తనను తాను సృజించుకొనుట యనునది సర్వథా అసంగతము గదా !) కాన నిట ఆకాశము అనగా పరమాత్మ యనియే నిర్ణయింపవలయును. ఆ=సమన్తాత్ - కాశతే=ప్రకాశతే—ఇత్యాకాశః అను వ్యుత్పత్తి ననుసరించి ఆకాశ శబ్దమునకు సర్వత్ర ప్రకాశించుచున్న వస్తువు అని అర్థము. అట్టి వస్తువు పరమాత్మయే.

## ప్రాణాధికరణమ్ - 9

## 23. సూ : అత ఏవ ప్రాణః

**వివృతిః :-** ప్రాణః=ఛాన్దోగ్యే ఉద్గీథప్రకరణే శ్రూయతే "కతమా సా దేవతా—ప్రాణ ఇతి హోవాచ" ఇతి—అత్ర శ్రూయమాణః ప్రాణశబ్దో బ్రహ్మైవాభిధత్తే, న పంచవృత్తిమంతం ప్రాణమ్—కుతః ? అత ఏవ=తల్లింగాదేవ—తస్య బ్రహ్మణో యల్లింగం తస్య సర్వభూత సంవేశనాది రూపస్య "ప్రాణ మేవాభి సంవిశంతి" ఇత్యాది వాక్యే దృష్టత్వాత్.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తులోని ఉద్గీథ ప్రకరణము నందు "కతమా సా దేవతా — ప్రాణ ఇతి హోవాచ" యాగముల యందు గానము చేయబడు సామాంశములయందలి ప్రస్తావ భాగమున ధ్యానముచేయుట కొఱకు తెలిసికొనదగిన దేవత యెవరు? అను ప్రశ్నకు 'ప్రాణము' అను సమాధానము నిచ్చు ఈ వాక్యములోని ప్రాణశబ్దము పరబ్రహ్మ బోధకమగును గాని ప్రాణవాయు బోధకము కాదు. ఎందు కనగా? పూర్వ సూత్రమునందు చెప్పబడినట్లు సర్వభూతోత్పత్తి ప్రళయ కారణత్వ రూపమగు పరమేశ్వర లింగము లాప్రకరణములోని "ప్రాణ మేవాభి సంవిశన్తి" (సర్వభూతములును ప్రాణమునందే లయించుచున్నవి) అను నిట్టి వాక్యములలో వర్ణింపబడియుండుట వలన—పంచభూతాంతర్గతము వాయువు. ఆ వాయు విశేషము ప్రాణము. అట్టి ప్రాణము సర్వ భూత కారణమగుట సంభవించదు గదా.

జ్యోతిరధికరణమ్ - 10

## 24. సూ : జ్యోతి శ్చరణాభిధానాత్

వివృతిః :- జ్యోతిః—ఛాన్దోగ్యే శ్రూయతే "అథ యదతః పరోదివో జ్యోతి ర్దీప్యతే" ఇతి. అత్ర జ్యోతిశ్శబ్దో బ్రహ్మపర ఏవ— నాదిత్యాది తేజఃపరః. కుతః? చరణాభిధానాత్—జ్యోతిరాఖ్యా త్పూర్వవాక్యే "పాదోఽస్య సర్వా భూతాని। త్రిపా దస్యామృతం దివి" ఇతి చతుష్పాత్త్వాభిధానాత్. అతో జ్యోతిశ్శబ్దేన పరం బ్రహ్మైవాభిధీయతే. న హి భౌతి కస్య తేజస స్సర్వాణి భూతాని పాదతా ముపగచ్ఛన్తి.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తునందలి "అథ యదతః పరోదివో జ్యోతి ర్దీప్యతే" అను వాక్యములోని "జ్యోతిః" అను శబ్దము బ్రహ్మపరమేకాని. ఆదిత్యాది భౌతికతేజః పరముకాదు— ఎందుకనగా? ఈ వాక్యమునకు పూర్వపు వాక్యములో

"పాదోఽస్య సర్వా భూతాని" అని ఆ జ్యోతిస్సునకు నాలుగు పాదములు గలిగి యున్నట్లును, అందు సర్వ భూతములును ఒక్క పాదమనియు వర్ణింపబడియున్నది. కాన నిచటి "జ్యోతిః" అను శబ్దముతో పరబ్రహ్మయే చెప్పబడుచున్నదని తెలియనగును. భౌతిక జ్యోతిస్సునకు సర్వభూతములను ఒక పాదమనియనుట సంభవించదు గదా !

## 25. సూ : ఛన్దోభిధానా న్నేతి చేన్న తథా చేతోర్పణ నిగదా త్తథా హి దర్శనమ్

వివృతిః :- ఛందోభిధానాత్='గాయత్రీ వా ఇదగ్ంం సర్వం' ఇతి పూర్వవాక్యే గాయత్ర్యాఖ్యస్య ఛందస ఏవాభిధానాత్ — న= నాత్ర బ్రహ్మాభిహితమ్—ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్—స=న తథా వక్తుం శక్యతే — చేతోర్పణనిగదాత్=తథా గాయత్ర్యాఖ్య ఛన్దోద్వారా చేతోర్పణస్య గాయత్ర్యనుగతే బ్రహ్మణి చిత్తసమాధానస్య వర్ణితత్వాత్, జ్యోతిశ్శబ్దో బ్రహ్మపర ఏవ. హి=యతః తథా=ఏవ మన్యత్రాపి వికారద్వారేణ 'ఏతం హ్యేవ బహ్వృచా మహత్యుక్థే మీమాంసంతే (ఏతం — ఆత్మాన మేవ) మహత్యుక్థే — ప్రధానశస్త్రే తదనుగతం బ్రహ్మోపాసతే హోతారః ఇతి బ్రహ్మ వికార భూత శస్త్ర ద్వారేణ బ్రహ్మణ ఏవోపాసనమ్. దర్శనమ్=దృష్టం — అతో హేతోః పూర్వవాక్యే బ్రహ్మైవ నిర్దిష్టం న గాయత్ర్యాఖ్యం ఛంద ఇతి సిద్ధమ్.

వివరణము :- జ్యోతిర్వాక్యమునకు పూర్వ వాక్యములో "గాయత్రీ వా ఇదగ్ంం సర్వం" అని గాయత్రియను పేరుగల ఛందస్సు వర్ణింపబడియుండుటచేత నీప్రకరణము బ్రహ్మ ప్రతిపాదకమని యనుట యుక్తము కానేరదని యనుటకు వీలు లేదు. కారణమేమి యన ? ఇచట గాయత్రీ ఛన్దస్సుద్వారా ఆ ఛన్దస్సునందు అనుగతమైయుండు బ్రహ్మతత్త్వమునందు చిత్తైకాగ్ర్యమును (చిత్త సమాధానమును) ఉపపాదించుటకొఱకై అట్లు వర్ణింపబడియున్నదిగాని ఛందస్సును వర్ణించుటకు గాదు.

(ఈ జగత్తంతయు బ్రహ్మనుండి ప్రభవించుచున్నది. కాన ఈ పరిదృశ్య మానమగు వస్తుజాల మంతయు కార్యము, బ్రహ్మ దానికి కారణము అని యనదగి యున్నది. మరియు కారణము కార్య వస్తువునం దంటను అనుగతమై యుండును. ఘటమును గూర్చి కారణమైన మృత్తు (మట్టి) తననుండి ప్రభవించుచున్న (పట్టుచున్న) ఘటమను (కుండ) యను కార్యమునందు అనుగతమై (అంతటను వ్యాపించి) యున్నట్లు. ఇట్లే బ్రహ్మ నుండి ప్రభవించు జగత్తులో చేరియున్న (బ్రహ్మ సృష్ట్యన్తర్గతమై యున్న) గాయత్రీ ఛందస్సునందు తత్కారణమగు బ్రహ్మ వస్తువు అనుగతమై యుండును. ఇచట గాయత్రీ ఛందస్సునం దనుగతమైయున్న ఆ బ్రహ్మతత్త్వము నుపాసించుటకుగాను గాయత్రి చెప్పబడినదేగాని ఛందస్సును వర్ణించుటకు కాదు) ఇట్లె మరియొకచోట "ఏతం హ్యేవ బహ్వృచా మహ త్యుక్థే మీమాంసంతే" యజ్ఞాంగ భూతమగు ఒకానొక ప్రధానమైన శస్త్రమునందు ఆ శస్త్రానుగతమగు నాత్మతత్త్వమును హోత లుపాసింతురు. అను వాక్యములోగూడ బ్రహ్మ వికారమగు (బ్రహ్మ కార్యమగు=బ్రహ్మ సృష్టమగు) శస్త్రమును (శస్త్రమనగా యజ్ఞములయందు వేద వాక్యములతో చేయబడు ఒకవిధమైన దేవతా స్తోత్రము.) ద్వారముగ జేసికొని తదనుగత బ్రహ్మ వస్తువునే ఉపాసింతురని వర్ణింపబడియున్నది. కాన పూర్వ వాక్యమునను అట్లె గాయత్ర్యనుగత బ్రహ్మవస్తువే నిర్దేశింప బడినదని గాయత్రీ ఛన్దస్సు మాత్రము నిర్దేశింపబడలేదని తెలియదగును.

## 26. సూ : భూతాది పాద వ్యపదేశోపపత్తే శ్చైవమ్

**వివృతిః :-** చ-కించ భూతాది పాద వ్యపదేశోపపత్తేః— **ఏవం-"సైషా చతుష్పదా" ఇతి వాక్యే** యో భూత, పృథివీ, శరీర, హృదయై శ్చతుష్పదా గాయత్రీతి వ్యపదేశః కృతః, తస్య బ్రహ్మ

జ్యేవోపపన్నత్వాత్, గాయత్రీవాక్యే బ్రహ్మైవ ప్రతిపాద్య మితి సిద్ధమ్. న హి పరిమితాక్షర సన్నివేశరూపస్య ఛన్దసో గాయత్ర్యాఖ్యస్య భూతాదయః పాదా భవంతి. తదేతత్ పూర్వ ప్రకృతం బ్రహ్మైవ జ్యోతిర్వాక్యేపి ద్యుసంబన్ధాత్ప్రత్యభి జ్ఞాయతే ఇతి నిశ్చీయతే.

వివరణము :- మరియు జ్యోతిర్వాక్యమునకు పూర్వ వాక్యములో "సైషా చతుష్పదా" అని ఆ గాయత్రి భూత— పృథివీ—శరీర – హృదయములు అను నాలుగు పాదములు గల్గియున్నదని వర్ణింపబడియున్నది. ఇట్లు భూతములు మొదలగునవి తన పాదములగుట పరిమితములగు అక్షరముల సన్నివేశరూపమగు ఛన్దస్సునకు సంభవించుట అసంభవము గాన గాయత్రీ వాక్యములో బ్రహ్మయే ప్రతిపాదింపబడినదని తేలుచున్నది. ఆ బ్రహ్మయే తదనంతర వాక్యమగు జ్యోతిర్వాక్య మునందు గూడ వర్ణింపబడినదని ద్యుసంబంధమునుబట్టి తెలియ జేయబడినది యగుచు పరామర్శింపబడుచున్నదని నిశ్చయింప నగును.

## 27. సూ : ఉపదేశభేదా న్నేతి చే న్నోభయస్మి న్న ప్యవిరోధాత్

వివృతిః :- ఉపదేశభేదాత్=పూర్వవాక్యే "త్రిపా దస్యా మృతం దివి" ఇతి సప్తమీ విభక్త్యా ద్యులోక స్యాధారత్వే నోపదేశః కృతః, తతః "అథ యదతః పరో దివో జ్యోతిః" ఇతి వాక్యే పంచమీ విభక్త్యా ద్యులోక స్యావధిత్వే నోపదేశః కృతః. ఏవ ముపదేశ భేదస్య దృశ్యమానత్వాత్ న=గాయత్రీ వాక్యోక్తస్య బ్రహ్మణోఽత్ర జ్యోతిర్వాక్యే ప్రత్యభిజ్ఞానం న సంభవతి. ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్ – న=నతథాయుజ్యతే వక్తుం – ఉభయస్మిన్—అపి=ఉభయ విధే–పంచమ్యంత సప్తమ్యంతరూపోపదేశభేదే సత్యపి. అవిరోధాత్= ప్రత్యభిజ్ఞాయా విరోధాభావాత్. వృక్షాగ్రే శ్యేనః—వృక్షా త్పరత శ్యేనః ఇత్యాది లౌకికవ్యవదేశే ష్వపి స ఏవ శ్యేన ఇతి ప్రత్యభిజ్ఞా దృశ్యత ఏవ—అతః ప్రకృత త్రిపాద్బ్రహ్మ పరామర్శి యచ్ఛబ్దాను

బంధాచ్చ పరం బ్రహ్మైవ జ్యోతిర్వాక్యేఽపి జ్యోతిశ్శబ్దే నోపాస్యత్వేన నిర్దిశ్యత ఇతి సిద్ధమ్.

వివరణము :- పూర్వ వాక్యములో "త్రిపాదస్యామృతం దివి" అను వాక్యములో "దివి" అని సప్తమీ విభక్తితో ఉపాస్యమగు ప్రకృత వస్తువునకు ద్యులోకమును ఆధారముగను, "అథ యదతః పరో దివో జ్యోతిః" అను నీ వాక్యములో "దివః" అని పంచమీ విభక్తితో ఉపాస్య వస్తువునకు ద్యులోకమును అవధిగను - వర్ణింపబడియుండుట కానవచ్చుచున్నది. ఇట్లు ఉపదేశ భేదము కానవచ్చుచున్నవి కనుక గాయత్రీ వాక్యమున ప్రతిపాదింపబడిన బ్రహ్మ వస్తువే ఇచటను గూడ వర్ణింపబడి యున్నది. అన్యము కాదు అని అనవలనుపడదు. అను పూర్వ పక్షమున కిట్లు సమాధానము చెప్పబడుచున్నది.

పూర్వోత్తర వాక్యములలో సప్తమ్యన్త—పంచమ్యంత రూపమగు ఉపదేశ భేదమున్నను ఆ వాక్యములయం దుపదేష్టవ్య మగు వస్తువు భిన్నము (వేరైనది) కావలయునను నియమము లేదు. కాన పూర్వవాక్య ప్రతిపాద్యమౌ బ్రహ్మయే ప్రకృత జ్యోతిర్వాక్యమునను గూడ వర్ణింపబడుచున్నదనుటలో విరోధ మేమియు లేదు. లౌకిక వ్యవహారములలో గూడ చెట్టుకొనపైన డేగ కలదు అని చెప్పవలసి వచ్చినప్పుడు "వృక్షాగ్రేశ్యేనః" (చెట్టు కొనయందు డేగ కలదు) అని సప్తమీ విభక్తితోను— "వృక్షాగ్రాత్పరతః శ్యేనః" (చెట్టు కొననుండిపైగా డేగ కలదు) అని పంచమీ విభక్తితోను—ఇట్లు రెండు విధములుగను ఒకే వస్తువును వర్ణించుట కలదు. కనుక ఉపదేశ భేదమున్నను ఆ వాక్యములో నుపదేశింపబడిన వస్తువే యిచటను ఉపదేశింప బడుచున్నది, అన్యము కాదని ప్రత్యభిజ్ఞ కలుగుచున్నదనుటలో విరోధమేమియు లేదు, మఱియు "అథ యదతః" అను జ్యోతిర్వాక్యమునందలి పూర్వవాక్య ప్రకృతమగు త్రిపాద్బ్రహ్మను

పరామర్శించు యచ్ఛబ్దమునుబట్టియు పరబ్రహ్మయే జ్యోతిర్వాక్య మున గూడ జ్యోతిశ్శబ్దముచేత నుపాస్యముగ నిర్దేశింపబడు చున్నదని నిశ్చయింపబడుచున్నది.

ప్రతర్దనాధికరణమ్ - 11

## 28. సూ : ప్రాణ స్తథానుగమాత్

వివృతిః :- ప్రాణః—కౌషీతక్యుపనిషదీన్ద్రప్రతర్దనాఖ్యాయి కాయాం ప్రతర్దనం ప్రతీన్ద్రవాక్య మేవం శ్రూయతే "ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మా మాయు రమృత ముపాస్వ" ఇతి. అత్ర ప్రాణశబ్దేన పరం బ్రహ్మైవ వివక్ష్యతే. న వాయుమాత్రం. న వేంద్రరూపా దేవతా—నాపి జీవః కశ్చన—కుతః? తథా—అనుగమాత్—హితతమత్వ — సర్వకర్మక్షయ — ఆనంద—అజరత్వాది ధర్మ ప్రతి పాదకానాం "యం త్వం మర్త్యాయ హితతమం మన్యసే" ఇత్యా ద్యేతత్ప్రకరణస్థ వాక్యానాం బ్రహ్మపరత్వే నైవ సమన్వితత్వాత్.

వివరణము :- కౌషీతక్యుపనిషత్తునందలి యింద్ర ప్రతర్ద నాఖ్యాయికలో దివోదాసుని కుమారుడగు ప్రతర్దనునికి యింద్రుడు చేసిన "ప్రాణోస్మి ప్రజ్ఞాత్మా తం మా మాయు రమృత ముపాస్స్వ" ప్రాణ స్వరూపుడను, చిదాత్మకుడను, ఆయుస్స్వరూపుడను, నాశరహితుడను, నన్నుపాసింపుము అను నీ యుపదేశ వాక్యము లోని ప్రాణశబ్దము పరబ్రహ్మ పరమే యగును కాని — వాయు పరముకాని, ఇంద్ర దేవతాపరముకాని, జీవపరముకాని, కాదు. ఏల యన ? ఇంద్రుని ప్రతర్దనుడు "యం త్వం మర్త్యాయ" అను వాక్యములో మర్త్యుడౌ (మరణించు స్వభావము గల) మనుజునకేదిహితతమమో దానిని నీవే ఆలోచించి నాకు బోధింపు మని కోరెను. అంత యింద్రుడతనికి పైన చెప్పిన విధముగ నుపదేశించెను. ఆ ప్రకరణములోని పై వాక్యములలో హితత మత్వ—అజరామరత్వాది రూప ధర్మములు ప్రతిపాదింపబడి యున్నవి. ఆ ధర్మము లన్నియు బ్రహ్మయందే సమన్వితము

లగును గాని అన్య వస్తువునందు సమన్వయమును పొందనేరవు. కాన నా ప్రాణశబ్దము పరబ్రహ్మపరమే అని నిశ్చయింపదగును.

## 29. సూ : న వక్తు రాత్మోపదేశా దితి చే దధ్యాత్మ సంబన్ధభూమా హ్యస్మిన్

వివృతిః :- వక్తుః=ఇంద్రస్య — దేవతావిశేషస్య—ఆత్మోపదేశాత్="మామేవ విజానీ హీతి" ఇత్యుపక్రమ్య "ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా" ఇతి వాక్యే ఆత్మన ఏవ జ్ఞేయత్వే నోపదేశశ్రవణాత్ — న=న ప్రాణో బ్రహ్మ — కిం త్వింద్ర ఏవ—ఇతిచేత్=ఇత్యుక్తంచేత్—అత్రోచ్యతే. హి=యస్మాత్ అస్మిన్=అస్మి న్నధ్యాయే—అధ్యాత్మ సంబన్ధ భూమా="యావ ద్ధ్యస్మిన్ శరీరే ప్రాణో వసతి తావ దాయుః। స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మానందోఽజరోఽమృతః" ఇత్యా ద్యధ్యాత్మ సంబన్ధస్య=ప్రత్యగాత్మ సంబన్ధస్య — భూమా= బాహుళ్యం దృశ్యతే — తస్మా త్ప్రాణాత్మక బ్రహ్మోపదేశ ఏవాయం, న దేవతావిశేషోపదేశ ఇతి సిద్ధమ్.

వివరణము :- వక్తయైన ఇంద్రుడు "మా మేవ విజానీహి" అని ఆరంభించి చేసిన ఉపదేశములో "మా మేవ" నన్నే తెలిసికొనుము "మా మాయు రుపాస్వ" నన్నుపాసించుము అని తనను గురించియే ఉపదేశించినట్లున్నది గనుక "ప్రాణోఽస్మి" అను వాక్యములోని ప్రాణశబ్దము బ్రహ్మ పరమనుట యుక్తముకాదు. వక్తయగు ఇంద్రపరమే యనుట యుక్తము అని అనదగదు. ఏల యన ? ఆ ప్రకరణములో "స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా" ఇత్యాది వాక్యములలో ప్రత్యగాత్మకు సంబంధించిన అజరామరత్వాది ధర్మములు బహుళముగా కానుపించుచున్నవి గనుక. కాన ప్రతర్దనునికి యింద్రుడు చేసిన ఉపదేశము ప్రాణరూపమగు బ్రహ్మోపదేశమే **కాని** ఇంద్రదేవతా విషయకోపదేశము కానేరదు.

## 30. సూ : శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్

వివృతిః :- కథం తర్హి వక్తు రాత్మోపదేశః ? తత్రాహ— ఉపదేశః — తు=వక్తు రింద్రస్య "మామేవ విజానీహి" ఇత్యుపదేశస్తు— శాస్త్రదృష్ట్యా=తత్త్వమ సీతి మహావాక్యరూప శాస్త్ర శ్రవణజని తాహం బ్రహ్మాస్మీ త్యపరోక్ష జ్ఞానేన ప్రవృత్తః—వామదేవవత్=యథా వామదేవో నామా ఋషిస్స్వాత్మానం పరంబ్రహ్మ జ్ఞాత్వా "అహం మను రభవం సూర్యశ్చ" ఇత్యా ద్యుపదిదేశ, తద్వత్ — అతః పరబ్రహ్మపర మేవైత ద్వాక్య మితి సిద్ధమ్.

వివరణము :- ఈ ఉపదేశము బ్రహ్మపరమే అని యన్నచో "మా మేవ విజానీహి" నన్నే తెలిసికొమ్ము అని వక్త యగు ఇంద్రుడు చేసిన ఉపదేశ మెట్లు పొసగును, అను నాశంకకు సమాధానము నిటు చెప్పుచున్నారు వక్తయైన ఇంద్రుడు "మా మేవ విజానీహి" నన్నే తెలిసికొమ్ము అని యుపదేశించుట 'తత్త్వ మసి' మొదలగు మహా వాక్యరూప శాస్త్ర శ్రవణము వలన లభించిన అరోక్ష బ్రహ్మాత్మైక్యానుభూతిచేత చేయబడినదిగ ని అవిద్యా కార్యములగు దేహాదుల యందలి తాదాత్మ్య ధ్యాసతో (భ్రాంతి చేత) కాదని తెలియదగును. వామదేవ మహర్షి సర్వాత్మక బ్రహ్మాత్మైక్య సాక్షాత్కారము కలవాడై "అహం మను రభవం సూర్య శ్చ" నేను మనువునై యుంటిని, సూర్యుడనై యుంటిని, అని యీ విధముగనే తత్త్వసాక్షాత్కార ప్రయుక్తమైన తన సర్వాత్మత్వ ప్రతిపత్తిని ప్రకటించెను. ఈ యుపదేశమును నట్టిదే కాన "ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా" అను నీ వాక్యము నందలి ప్రాణశబ్దము బ్రహ్మపరమే యగునని నిశ్చయింపనగును.

## 31. సూ : జీవ ముఖ్యప్రాణ లింగా న్నేతిచే న్నోపాసా త్రైవిధ్యా దాశ్రితత్వా దిహ తద్యోగాత్

వివృతిః :- జీవ ముఖ్య ప్రాణలింగాత్=అత్ర ప్రకరణే "వక్తారం విద్యాత్" ఇతి జీవలింగస్య "ఇదం శరీరం పరిగృహ్యోత్థా

పయతి" ఇతి ముఖ్య ప్రాణలింగస్య చ దర్శనాత్ 'ప్రాణోఽస్మీతి' వాక్యం తదు భయపర మపి భవతీ త్యతో హేతోః - న=తద్వాక్యం న బ్రహ్మపరం భవతి - ఇతి-చేత్=ఇత్యుక్తం చేత్-న=తత్ప్రాణ వాక్యం తథా జీవపరం వా ముఖ్యప్రాణపరం వా భవితుం నార్హతి, కింతు బ్రహ్మపర మేవ. కుతః ? ఉపాసాత్రైవిధ్యాత్=తథాసతి జీవోపాసనం-ముఖ్యప్రాణోపాసనం-బ్రహ్మోపాసనం చేతి త్రివిధ ముపాసన మత్ర ప్రసజ్యేత-నచైత దేకస్మిన్నేవ వాక్యేయుక్త ముత్పపగన్తుమ్. 'మామేవ విజానీహి' ఇత్యుక్త్వా-అంతే ఉపసంహరతి "ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా" ఇత్యాది. ఏవ ముపక్ర మోప సంహారాభ్యాం వాక్యైక వాక్యత్వ మవగమ్యతే-అతః బ్రహ్మమాత్ర విషయ ఏవాయ ముపదేశ ఇత్యవగంతవ్య మితి గమ్యతే-కించ-ఆశ్రితత్వాత్=ఏవ మన్యత్రాపి బ్రహ్మలింగవశా త్ప్రాణశబ్దస్య బ్రహ్మణి వృత్తేరాశ్రితత్వాత్=అంగీకృతత్వాత్-ఇహ-తద్యోగాత్=ఇహాపి హితతమత్వా ద్యసాధారణ బ్రహ్మలింగయోగాత్ బ్రహ్మోపదేశ ఏవాయ మితి గమ్యతే.

ఇతి శ్రీగాయత్రీ పీఠాధీశ్వర శ్రీవిద్యాశంకర భారతీ యతివర విరచితాయాం బ్రహ్మసూత్ర వివృతౌ ప్రథమాధ్యాయస్య ప్రథమః పాదః.

వివరణము :- ఈ ప్రకరణములోని 'వక్తారం విద్యాత్' వక్తనగు నన్ను తెలిసికొమ్ము అని యింద్రుడు పలికిన వాక్యములో వక్తయగు జీవునికి (ఇంద్రునికి) సంబంధించిన లింగము (చిహ్నము=గుర్తు)న్ను - 'ఇదం శరీరం పరిగృహ్యోత్థాపయతి' ఈ శరీరమును పట్టి లేవనెత్తుచున్నది యను వాక్యములో ముఖ్య ప్రాణమునకు సంబంధించిన లింగమున్ను కానుపించుచున్నవి గనుక "ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా" అను వాక్యము జీవపరమును, ముఖ్య ప్రాణపరమును కూడ కాదగును. బ్రహ్మపరము మాత్రమేయని యనుట యెట్లు పొసగును అని అనరాదు. ఏల యన ? అట్లు చెప్పినచో ఈ ప్రకరణములో గల వాక్యముల

లోని లింగములనుబట్టి యిచట జీవోపాసనము_ప్రాణోపాసనము_బ్రహ్మోపాసనము అను మూడు విధములైన ఉపాసనములు విధింపబడుచున్నవి యని చెప్పవలసి వచ్చును. అట్లు చెప్పినచో ఏక ప్రకరణస్థములగు ఈ వాక్యములకు ఏకవాక్యత లేకపోవును. ఉపక్రమోప సంహారములనుబట్టి చూచిన 'మా మేవ విజానీహి' అని యారంభించి "ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా" అను వరకు గల వాక్యములకు ఏకవాక్యత్వము కలదని తెలియబడుచున్నది. ఒక వాక్యములో ఒక్క విషయమే విధింపబడవలయును గాని అనేక విషయములు విధింపబడరాదు అని శాస్త్రజ్ఞుల నిర్ణయము. కాన అనేక (మూడు) విషయము లీప్రకరణములో విధింపబడు చున్నవనుట యుక్తము కాదు. ఇట్లె మరియొక స్థలమున (పాణాధికరణమున) ప్రాణశబ్దమునకు బ్రహ్మ లింగ సంబంధమును బట్టి బ్రహ్మపరత్వ మంగీకరింపబడియున్నది. కనుక నున్నూ ఈ ప్రకరణములో గూడ హితతమత్వాది బ్రహ్మ ధర్మముల సంబంధము కానుపించుచున్నది గనుకనున్నూ ఇంద్రుడు ప్రతర్దనునికి చేసిన ఉపదేశము బ్రహ్మ విషయకమగు ఉపదేశమే కాని యన్య విషయకము కాదని నిశ్చయింపనగును.

ఇట్లు శ్రీగాయత్రీ పీఠాధీశ్వర శ్రీవిద్యాశంకర భారతీ యతివర
విరచితమగు బ్రహ్మ సూత్రార్థ వివరణమున
ప్రథమాధ్యాయమున - ప్రథమ పాదము ముగిసెను.

# ప్రథమాధ్యాయస్య - ద్వితీయః పాదః

## సర్వత్ర ప్రసిద్ధ్యధికరణమ్

### 1. సూ : సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్

**వివృతిః :-** పూర్వస్మిన్ పాదే స్పష్టబ్రహ్మలింగానాం వేదాంత వాక్యానాం బ్రహ్మణి సమన్వయ స్సాధితః. అధునా ద్వితీయ తృతీయయోః పాదయో రస్పష్ట బ్రహ్మలింగానాం వేదాంత వాక్యానాం సమన్వయః ప్రదర్శ్యతే.

ఛాందోగ్యే శాండిల్యవిద్యాయా మిద మామ్నాయతే "స క్రతుం కుర్వీత । మనోమయః ప్రాణశరీరో భారూప స్సత్యకామః" ఇత్యాది. తత్ర మనోమయత్వాది గుణకః పర ఏవోపాస్యత్వేన నిర్దిశ్యతే. న తు శారీర ఇతి వక్తవ్యం. కుతః ? సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్- సర్వేషు వేదాంతేషు య జ్జగత్కారణత్వేన ప్రసిద్ధం బ్రహ్మ తస్యై వాత్ర "సర్వం ఖల్విదం బ్రహ్మ। తజ్జలా నితి శాన్త ఉపాసీత" ఇత్యాది నోపదిష్టత్వాత్.

వివరణము :- గడచిన మొదటి పాదములో బ్రహ్మను స్పష్టముగా సూచించు వేదాంత వాక్యములలో వానియందు సాక్షాత్తుగ బ్రహ్మ శబ్దము కానుపించకుండుటచే నీ వాక్యములకు బ్రహ్మయందు తాత్పర్యము కలదా, లేదా అని సందేహము రాగా ఆ వాక్యములలో వర్ణింపబడిన లింగములను (ధర్మములను) బట్టి ఆ ధర్మములు బ్రహ్మ భిన్న జీవాదులయందు వర్తింప నేరవు గాన—బ్రహ్మకుమాత్రమే సంబంధించినవి గాననూ ఆ వాక్యము లకు బ్రహ్మయందు సమన్వయము కలదని నిరూపింపబడినది. ఇప్పుడీ ద్వితీయ, తృతీయ పాదములలో అస్పష్ట బ్రహ్మలింగక వేదాన్త వాక్యములకు బ్రహ్మయందు సమన్వయము ప్రదర్శింప బడుచున్నది.

చాన్దోగ్యములోని శాండిల్యవిద్యా ప్రకరణమునందు "స క్రతుం కుర్వీత। మనోమయః ప్రాణశరీరో భా రూపః" అను

వాక్యము కలదు. ఇచట వర్ణింపబడిన మనోమయత్వాది గుణములు గలవాడు పరబ్రహ్మయే గాని జీవాత్మ కాదు. ఏల యన? సమస్త వేదాంతములయందు (సర్వోపనిషత్తులయందును) జగత్కారణముగ ప్రసిద్ధమైన వస్తువు బ్రహ్మవస్తువే కదా. ఆ బ్రహ్మవస్తువే ఈప్రకరణములో గూడ "సర్వం ఖల్విదం బ్రహ్మ। తజ్జలానితి శాన్త ఉపాసీత" ఈ పరిదృశ్యమానమగు సమస్త ప్రపంచమును బ్రహ్మయే. బ్రహ్మకంటె వేరుగ నీప్రపంచము లేదు. (అవిద్యావశమున బ్రహ్మయే ఇట్లు ప్రతిభాసించుచున్నదని యర్థము) కారణమేమి యన ఈప్రపంచము తజ్జము—తల్లము—తదనము (అనగా ఆ బ్రహ్మనుండి పుట్టునది. దానియందే లయించునది. దానియందే ప్రతిష్ఠింపబడి జీవించుచు వ్యవహరింపబడుచు నున్నది) కాన ద్వైతబుద్ధిని విడనాడి శాంతుడవై ఆ తత్త్వము నుపాసింపుము అని వర్ణింపబడినది. కాన నీ మనోమయ వాక్యమును ఈ ప్రకరణమునందలి బ్రహ్మ ప్రతిపాదక వాక్యము ననుసరించి బ్రహ్మపరమే. ఆబ్రహ్మయే (పరమేశ్వరుడే) ఇచట మనోమయత్వాది గుణములతో నుపాసింప దగినవాడుగ నిర్దేశింపబడె నని తెలియదగును.

## 2. సూ : వివక్షిత గుణోపపత్తేశ్చ

వివృతిః :— చ=కించ — వివక్షితగుణోపపత్తేః=వివక్షితాః — గుణాః=వివక్షిత గుణాః — తేషాం ఉపపత్తేః—వివక్షితగుణాః=ఉపదిష్టాః స్సత్యసంకల్పత్వాదయో గుణాః—తేషాం బ్రహ్మణ్యేవ — ఉపపత్తేః=సంభవాత్ — మనోమయత్వాది గుణకః పరమేశ్వర ఏవేతి వక్తవ్యమ్.

వివరణము :— మఱియు—ఈ ప్రకరణములోని వాక్యములలో వర్ణింపబడిన సత్యసంకల్పత్వాది గుణములు బ్రహ్మయందే సమన్వితములు కాగలవు గాన మనోమయ వాక్యము బ్రహ్మపరమే అని నిర్ణయింపదగును.

### 3. సూ : అనుపపత్తేస్తు న శారీరః

వివృతిః :- శారీరః-తు=జీవస్తు-మనోమయత్వాది గుణకః-న=న భవతి—కుతః ? అనుపపత్తేః=ఏతత్ప్రకరణగతానాం "సత్య సంకల్ప ఆకాశాత్మాఽవా క్యనాదర" ఇత్యాది వాక్యోక్తానాం సత్య సంకల్పత్వాదీనాం గుణానాం తత్ర జీవే అసంభవాత్, మనోమయ త్వాదిగుణకో బ్రహ్మైవ న శారీరః.

వివరణము :- ఈ ప్రకరణములో "సత్యసంకల్ప ఆకాశాత్మా వాక్యనాదరః" అమోఘమగు సంకల్పము కలవాడు— ఆకాశమువలె అమూర్తమగు, వ్యాపకమగు స్వరూపము కలవాడు- వాగాదింద్రియములు లేనివాడు — కోరికలు లేనివాడు అని సత్య సంకల్పత్వాది గుణములు వర్ణింపబడినవి. ఈ గుణములు శారీరుని (జీవుని) యందు సంభవించనేరవు గాన మనోమయ వాక్యములో వర్ణింపబడిన మనోమయత్వాది గుణములతో నుపాసింపదగినవాడు బ్రహ్మయేగాని జీవుడు కాదు.

### 4. సూ : కర్మ కర్తృ వ్యపదేశాచ్చ

వివృతిః :- చ=అపిచ—కర్మకర్తృవ్యపదేశాత్="ఏత మితః ప్రేత్యాభి సంభవి తాస్మి" ఇత్యత్ర "ఏతం" ఇతి ప్రకృతస్య మనోమయత్వాదిగుణక స్యోపాస్యస్య కర్మత్వేన (ప్రాప్యత్వేన) "అభిసంభవితాస్మి" ఇతి శారీర స్యోపాసకస్య కర్తృత్వేన (ప్రాప్తృ త్వేన) చ వర్ణనా చ్చ హేతోః మనోమయత్వాదిగుణకో న జీవః.

వివరణము :- మఱియు "ఏత మితః ప్రేత్యాభి సంభవి తాస్మి" ఈ దేహమును వీడి ఇతనిని పొందుదును అని ఈ వాక్యములోని ఏతం=ఇతనిని అని ప్రకృతమగు మనోమయ వాక్యములో చెప్పబడిన ఉపాస్యుడౌ పురుషుని=బ్రహ్మను ప్రాప్యునిగాను, (పొందదగిన వానినిగాను) అభిసంభవి తాస్మి= పొందుదును అని ఉపాసకుడౌ జీవుని ప్రాప్తనుగాను (పొందు

వానిని గాను) ఇట్లు బ్రహ్మ జీవులను ఉపాస్యోపాసకులుగా — ప్రాప్యప్రాప్తలుగా అనగా ఉపాసనా కర్మగా బ్రహ్మను— ఉపాసనాకర్తగా జీవుని—అట్లే ప్రాప్తి క్రియాకర్మగా బ్రహ్మను ప్రాప్తి క్రియాకర్తగా జీవుని వేరుగా వర్ణించుటచేతను గూడ మనోమయత్వాది గుణములతో నుపాసింపదగినవాడు బ్రహ్మయే గాని జీవుడు కాదని నిర్ణయింపదగును.

## 5. సూ : శబ్ద విశేషాత్

వివృతిః :- శబ్దవిశేషాత్=శబ్దయోర్విశేషః—తస్మాత్ = శబ్ద భేదాత్=విభక్తిభేదాదిత్యర్థః "యథా వ్రీహి ర్వా, యవో వా, శ్యామాకో వా ఏవ మయమంతరాత్మన్ పురుషో హిరణ్మయ" ఇతి వాక్యే "అంత రాత్మన్" ఇత్యుపాసకాభిధాయకస్య శబ్దస్య సప్తమ్యన్తస్య 'పురుషః' ఇత్యుపాస్య వాచకస్య శబ్దస్య ప్రథమాంతస్య చ విశిష్యాభిధానా దుపాస్యోపాసకయోర్భేదోఽవగమ్యతే. తస్మా చ్ఛారీరా దుపాసకా దన్యో మనోమయత్వాది గుణక ఉపాస్యః పరమేశ్వరః.

వివరణము :- శబ్ద విశేషము అనగా నిచట విభక్తి భేదము అని యర్థము. "యథా వ్రీహి ర్వా, యవో వా, శ్యామాకో వా, ఏవ మయ మన్తరాత్మన్ పురుషః" (శరీరముయొక్క లోపలి భాగమునందు అత్యన్త సూక్ష్మరూపుడగు పురుష డుపాసింపదగిన వాడు) ఈ శ్రుతి వాక్యములో "అంతరాత్మన్" అను ఉపాసకుని బోధించు సప్తమ్యన్త శబ్దమునకు 'పురుషః' అను ఉపాస్య వస్తువును బోధించు ప్రథమాన్త శబ్దమునకును భేదము కానవచ్చుచున్నది. శబ్దములకు భేదము కలదు గాన తదర్థములకును భేద మవశ్య మంగీకరింపవలయును. ఆ కారణము వలన ఉపాసకుడగు శారీరుని (జీవుని) కంటె అన్యమైనవాడు మనోమయత్వాది గుణములతో నుపాసింపదగినవాడు పరమేశ్వరుడే అని నిర్ణయింప దగును.

## 6. సూ : స్మృతేశ్చ

వివృతిః :- చ=కించ - స్మృతేః "ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి" ఇతి శ్రీమద్భగవద్గీతాఖ్యస్మృతేశ్చ శారీర పరమేశ్వరయో ర్భేదోఽవగమ్యతే. అతోఽత్ర మనోమయత్వాది గుణకః **పరమేశ్వర ఏవోపాస్యః, న శారీరః.**

వివరణము :- 'ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి' (ఓ అర్జునా! సమస్త ప్రాణులయొక్క హృదయ దేశము నందును అన్తర్యామియగు పరమేశ్వరుడుండును.) అను శ్రీమద్భగవద్గీతా రూపమగు స్మృతియందును జీవులకును వారి యందుండు పరమేశ్వరునకును భేదము స్పష్టముగా సూచింప బడినది. కానను మనోమయ వాక్యములో ఉపాస్యుడుగా వర్ణింప బడినవాడు పరమాత్మయె కాని శారీరుడు కాదని నిర్ణయింప దగును.

## 7. సూ : అర్భకౌకస్త్వా త్తద్వ్యపదేశా చ్చ నేతిచే న్న నిచాయ్యత్వా దేవం వ్యోమవ చ్చ

**వివృతిః :- అర్భకౌకస్త్వాత్="ఏష మ ఆత్మా న్తర్హృదయ" ఇతి మనోమయత్వాది గుణకస్య పరిచ్ఛిన్నాయతనత్వ వ్యపదేశాత్, తద్వ్యపదేశాత్ — చ=తస్య అణీయ స్త్వస్య=అల్పత్వస్య-స్వశబ్దేనైవ "అణీయాన్ వ్రీహేః" ఇతి వ్యపదేశాత్=వర్ణితత్వాత్ — ఆరాగ్రమాత్ర శ్శారీర ఏవాత్రోపదిశ్యతే — న=విభుః పరమా త్మేహ నోపదిశ్యతే — ఇతి — చేత్=ఇత్యుక్తం చేచ్ — న=న తథా వక్తుం శక్యతే విభో రపి సతః పరమేశ్వరస్య అర్భకౌక స్త్వాణీయస్త్వాది గుణవిశిష్టత్వేన హృదయపుండరీకే నిచాయ్యత్వాత్=ఉపాస్య త్వాత్ — ఏవం= అల్పాయతనత్వాదినా నిర్దేశః అత్ర క్రియతే — న తావతా పరమేశ్వ రస్య సర్వగతత్వహానిః — తత్ర దృష్టాంతః-వ్యోమవత్-చ=యథా వ్యోమ సర్వగత మపి సూచీపాశాద్యపేక్షయా అర్భకౌకః — అణీయ శ్చ వ్యపదిశ్యతే — ఏవం బ్రహ్మాపి త్యర్థః.**

వివరణము :- "ఏష మ ఆత్మాన్తర్హృదయే" అను వాక్యములో ఉపాస్యమైన మనోమయత్వాది గుణకమగు వస్తువునకు పరిచ్ఛిన్నమైన=అల్పమైన హృదయము అయతనముగా (స్థానముగా) వర్ణింపబడినది గనుకనున్నూ "అణీయాన్ వ్రీహేః" వడ్లగింజకంటె చిన్నవాడు—అణుపరిమాణము కలవాడు అని ఉపాస్యుని శ్రుతి స్వయముగ వర్ణించియున్నది గనుకనున్నూ— ఇచట ఉపాస్యముగా నిర్దేశింపబడిన వస్తువు బ్రహ్మయే అని యనుట తగదు. ఏల యన ? బ్రహ్మ సర్వవ్యాపకము గదా ! సర్వగతమౌ బ్రహ్మవస్తువు అల్పమగు హృదయమను ఆయతనమున నెట్లుండ గల్గును ? అణుపరిమాణము కలవాడని యనుట యెట్లు పొసగును ? కాన మనోమయ వాక్యములో నుపాస్యముగా చెప్పబడిన వస్తువు శారీరుడే=జీవుడే అని అనవలయును అని అనుటయు యుక్తము కాదు. కారణమేమన ? పరమాత్మ సర్వవ్యాపకుడే ఐనను అల్ప పరిమాణము గల హృదయ పుండరీకము అను స్థానములో నుపాసింపదగినవాడు గనుక ఆ స్థానమును బట్టి ఆయన స్వల్పమగు ఆయతనము=స్థానమున నున్నాడనియు, అణు పరిమాణము కలవాడనియు నిర్దేశింపబడినది. అంత మాత్రముచేత నా పరమేశ్వరుని సర్వగతత్వమునకు=సర్వవ్యాపకత్వమునకు భంగము లేదు. ఆకాశము సర్వగతమే ఐనను మఠములోను, ఘటములోను—సూది బెజ్జములోను, త్రాడులోను, కానుపించుచున్నప్పుడు మఠాకాశము—ఘటాకాశము—సూచ్యాకాశము — పాశాకాశము అని అల్పస్థానము కలదిగను, చిన్నదిగను, వ్యవహరింపబడుచుండుట లోకమున ప్రసిద్ధమే కదా ? అట్లే బ్రహ్మము కూడ నిచట నుపాసనకొఱకైన హృదయము అను స్థానమునుబట్టి అల్పపరిమాణము గలదిగ=చిన్నదిగ నుపదేశింపబడుచున్నది. కాన పరమాత్మయే మనోమయ

వాక్యములో నుపాస్యముగ వర్ణింపబడెను అని యనుటలో విరోధమేమియు లేదని నిశ్చయింపదగును.

### 8. సూ : సంభోగప్రాప్తి రితి చే న్న వైశేష్యాత్

**వివృతిః :-** **సంభోగ ప్రాప్తిః**=వ్యోమవ త్సర్వగతస్య బ్రహ్మణ స్సర్వప్రాణిహృదయ సంబంధాత్—చిద్రూపతయా చ బ్రహ్మణ శ్శారీరేణావిశిష్టత్వాత్. సుఖదుఃఖాది సంభోగ స్యావిశేషేణ ప్రాప్తి స్స్యాత్ ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్—న=న తత్ప్రాప్తి స్సంభవతి-కుతః ? వైశేష్యాత్=కర్తృ త్వాకర్తృత్వ-భోక్తృత్వా భోక్తృత్వాది రూపవిశేషస్య=భేదస్య సద్భావాత్-యద్వా-సంభోగ ప్రాప్తిః="నాన్యోతోఽస్తి ద్రష్టా....నాన్యోతోఽస్తి విజ్ఞాతా" ఇత్యాది శ్రుతిభ్య శ్శారీరపరమేశ్వరయో రేకత్వావగమాత్, శారీరస్య సంభోగే=సుఖదుఃఖానుభవరూపే సతి పరమేశ్వర స్యాపి తత్సుఖ దుఃఖానుభవరూప స్సంభోగో భవే దేవ—ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్—న=ఏక త్వేపి శారీర స్యోపభోగేన న బ్రహ్మణ ఉపభోగ ప్రసంగః—కుతః ? వైశేష్యాత్=విశేషో హి భవతి సమ్యగ్జ్ఞాన మిథ్యాజ్ఞానయోః—మిథ్యాజ్ఞానకల్పిత ఉపభోగః-సమ్యగ్జ్ఞానదృష్ట మేకత్వం. న చ మిథ్యాజ్ఞాన కల్పితే నోపభోగేన సమ్యగ్జ్ఞానదృష్ట మేకత్వం వస్తు సంస్పృశ్యతే. తస్మా న్నోపభోగగంధోఽపి శక్య ఈశ్వరస్య కల్పయితుమ్.

**వివరణము :-** బ్రహ్మ ఆకాశమువలె సర్వగతము కనుక బ్రహ్మవస్తువునకు సమస్తప్రాణి సంబన్ధము సంభవించును. కనుకనున్నూ-చిద్రూపము గనుక జీవునికిని – పరమాత్మకును భేదము లేక ఏకత్వము సిద్ధించుచున్నది గనుకనున్నూ జీవునికి సంబంధించిన సుఖదుఃఖాది సంభోగము ( సుఖదుఃఖాద్యను భవము=సంసారము) పరమాత్మకును సంభవించును అని యనుట యుక్తము కాదు. ఏల యన ? జీవ బ్రహ్మలకు కర్త—అకర్త యనియు, **భోక్త—అభోక్త** యనియు, నిట్లు స్పష్టముగ భేదము = విశేషము కలదు. కనుక కర్తయగు జీవునికి

సంబంధించిన సుఖదుఃఖాద్యనుభవముచేత అకర్తయగు పరమాత్మకు ఆ సుఖదుఃఖాద్యనుభవము = సంసారము ఏ మాత్రమును సంభవించదు.

ఈ సూత్రమునకు మరియొక విధమగు వ్యాఖ్యానము :- "నాన్యోఽతోఽస్తి ద్రష్టా—నాన్యోఽతోఽస్తి శ్రోతా—నాన్యోఽతోఽస్తి విజ్ఞాతా" అను శ్రుతి పరమాత్మకంటె భిన్నమైన = వేరైన మరియొక ద్రష్టా = చూచువాడు లేడు—పరమాత్మకంటె భిన్నమైన—వేరైన మరియొక శ్రోతా—వినువాడు లేడు—పరమాత్మకంటె భిన్నమైన—వేరైన విజ్ఞాతా—తెలిసికొనువాడు లేడు—అని వర్ణించుచు జీవాత్మ పరమాత్మలకు అభేదమును బోధించుచున్నది. కాన శారీరుడగు జీవుని సుఖదుఃఖాద్యనుభవము — సంసారము పరమాత్మకును సంబంధించును అని యనుట తగదు.

ఎందువలన ననగా ? వైశేష్యాత్ — భేదము కలదు గనుక. అనగా మిథ్యాజ్ఞాన సమ్యగ్ జ్ఞానములకు భేదము కలదు గాన అని యర్థము. జీవునకు సుఖదుఃఖాద్యనుభవరూప సంభోగము—సంసారము మిథ్యాజ్ఞాన కల్పితము (అనాత్మలగు స్థూల సూక్ష్మ దేహాదులయందు ఆత్మత్వజ్ఞానము మిథ్యాజ్ఞానము అనగా భ్రాంతి. తత్ప్రయుక్తము జీవునకు సంసారము.) సమ్యగ్ జ్ఞాన దృష్టము జీవాత్మ పరమాత్మలకు గల ఏకత్వము (వేదాన్త వాక్య విచారము వలన యథార్థమగు (తత్త్వ) జ్ఞానము లభించును. అదియే సమ్యగ్ జ్ఞానము. దానివలన జీవ పరైక్య సాక్షాత్కారము లభించును.) మిథ్యాజ్ఞాన కల్పితమగు ఆ జీవాత్మ గత భోగము—సంసారము సమ్యగ్ జ్ఞాన దృష్టమగు ఏకత్వమును అనగా పరమాత్మ వస్తువును స్పృశింపజాలదు. (సమ్యగ్ జ్ఞానము లబ్ధముకాగా — బ్రహ్మాత్మైకత్వము తెలియబడగా

భోగమునకు = సంసారమునకు ప్రసక్తియే వుండదు.) కాన బ్రహ్మవస్తువునకు యథార్థముగ సుఖదుఃఖాద్యనుభవము నాపాదింప శక్యము కాదు. కనుక నీ ప్రకరణములో మనోమయత్వాది గుణములతో నుపాసింపదగిన వస్తువుగ వర్ణింపబడినది పరమాత్మయే గాని జీవుడు కాదు అని నిశ్చయింపదగును.

## అత్త్రధికరణమ్ - 2

## 9. సూ : అత్తా చరాచరగ్రహణాత్

**వివృతిః :-** అత్తా=కఠోపనిషది శ్రూయతే "యస్య బ్రహ్మ చ క్షత్రం చోభే భవత ఓదనః। మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః" ఇతి. అత్ర బ్రహ్మక్షత్రియయో ర్భక్షకత్వేన వర్ణితః అత్తా=భక్షకః పరమేశ్వర ఏవ నాగ్ని ర్నాపి జీవః. కుతః? చరాచర గ్రహణాత్=బ్రహ్మక్షత్ర శబ్దాభ్యాం (మృత్యూపసేచనోపేతాభ్యాం) స్థావర జంగమాత్మక సర్వ ప్రపంచస్య గ్రహణాత్. తద్భక్షకత్వం బ్రహ్మణ ఏవ సంభవతి నాన్యస్యేతి.

వివరణము :- అత్తా అనగా భక్షకుడు. కఠోపనిషత్తులోని "యస్య బ్రహ్మ చ క్షత్రం చ....యత్ర సః" అను మన్త్రములో బ్రాహ్మణ క్షత్రియ జాతులను ఆహారముగాను, మృత్యువును ఉపసేచనముగాను (నంజుడు వస్తువునుగాను) కలవాడు అని ఎవడు వర్ణింపబడినాడో ఆతడు పరమాత్మయే యగును. కాని— జీవుడుగాని - అగ్నిగాని కాదు. ఏల యన ? మన్త్రములోని బ్రహ్మ క్షత్ర పదములచే సూచింపబడిన స్థావర జంగమాత్మకమైన సర్వజగత్తును, మృత్యుదేవతను గూడ ఆహారముగను, ఉపసేచనద్రవ్యముగను భుజించువాడు పరమాత్మ కాక మరియొకడెట్లు కాగలడు ?

## 10. సూ : ప్రకరణాచ్చ

**వివృతిః :- చ=కించ ప్రకరణాత్="న జాయతే మ్రియతే వా" ఇత్యాదినా పరమాత్మన ఏవ ప్రకృతత్వాత్-తత్ప్రకరణస్థోఽయ మత్తా=భక్షకః పరమాత్మైవ నాన్యః.**

వివరణము :- మరియు "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" పుట్టునది గాని, మరణించునది గాని కాదు సర్వజ్ఞము అని వర్ణించుచు పరమాత్మ తత్త్వము నధికరించుకొనియే ఈ ప్రకరణము ఆరంభింపబడినది. ఆ ప్రకరణములోని యీ "యస్య బ్రహ్మ చ క్షత్రం చ" అను మంత్రములో వర్ణింపబడిన అత్త=భక్షకుడును బ్రహ్మయే అని చెప్పవలయును. అట్లు చెప్పకున్న ప్రకరణ విరోధ మేర్పడును గదా !

### గుహాంప్రవిష్టాధికరణమ్ - ౩

## 11. సూ : గుహాం ప్రవిష్టా వాత్మానౌ హి తద్దర్శనాత్

వివృతిః :- గుహాం-ప్రవిష్టౌ=కఠవల్లీషు శ్రూయతే "ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధ్యే" ఇతి- అత్ర గుహాం ప్రవిష్టావితి వర్ణితౌ జీవాత్మ పరమాత్మానా వేవ—న బుద్ధిజీవౌ—కుతః ? హి=యస్మాత్. ఆత్మానౌ=చేతనౌ=చిద్రూప త్వేన సమానస్వభావౌ "ఋతం పిబన్తావితి" మంత్రే ఉభయోః కర్మ ఫలభోగస్య శ్రుతత్వాత్. యథాకర్మ ఫలభోగ శ్రవణే చైకస్యా త్మత్వ చేతనత్వే చ నిశ్చితే—తథాద్వితీయస్యా ప్యాత్మత్వం చేత నత్వం చావశ్య మభ్యుపగన్తవ్యం. కుతః ? తద్దర్శనాత్=లోకే చ అస్య గోర్ద్వితీయోఽ న్వేష్టవ్య ఇత్యాదిషు ప్రయోగేషు సంఖ్యాశ్రవణే సంఖ్యావతో స్సమానస్వభావయో రేవ ప్రతీతే ర్దర్శనాత్.

వివరణము :- కఠోపనిషతులో—"ఋతం పిబన్తౌ.... గుహాం ప్రవిష్టౌ...." అను మంత్రములో ఋతం పిబన్తౌ=కర్మ ఫలము ననుభవించుచు—గుహాం ప్రవిష్టౌ=హృదయ గుహను ప్రవేశించియున్నవారు అని యిట్లు వర్ణింపబడిన వారిద్దరు జీవాత్మ పరమాత్మలేకాని బుద్ధిజీవులు కారు_ఎందుచేతననగా_ ఆ మన్త్రములో "ఋతం పిబన్తౌ" అని ద్వివచనాంత శబ్దముతో ఇద్దరు వ్యక్తులు చెప్పబడుచున్నారు. అందు ఒకనికి కర్మఫల భోక్తృత్వము కలదని వెనుక చెప్పబడియుండుటచేత ఆతడు

TIRUPATI.
5355

ఆత్మయని చేతనుడని, నిర్ణయింపబడుచున్నది. అచేతనుడు—అనాత్మయగువాడు ఎట్లు భోక్త కాగలడు. ఒకడు ఆత్మయని చేతనుడని నిర్ణయము కాగా—ఆతనితో కలసి రెండవవాడుగా వర్ణింపబడిన రెండవ వ్యక్తియును, ఆత్మయు, చేతనుడును—అయియుండుట న్యాయసమ్మతము. లోకములో కూడ ఈ వృషభమునకు జత (రెండవది) కావలయునని యన్నచో మొదటి దానితో సమానమగు జాతి—స్వభావము గల వృషభమే అపేక్షింపబడుచున్నదని విజ్ఞులు గ్రహింతురుగాని భిన్న జాతీయమైన—భిన్న స్వభావము గల అశ్వాదు లపేక్షింపబడినవని గ్రహింపరు గదా! కాన నీ మంత్రములో "గుహాం ప్రవిష్టౌ" అని వర్ణింపబడిన వారిద్దరు చేతనులగు జీవాత్మ పరమాత్మలే గాని—అచేతనమగు బుద్ధిజీవులు కారని నిర్ణయింపదగును.

## 12. సూ : విశేషణాచ్చ

వివృతిః :- చ—కించ—విశేషణాత్—అస్మిన్నేవ ప్రకరణే "ఆత్మానం రథినం విద్ధి" ఇత్యాదినా జీవస్య రథికస్య సంసార మోక్షయోర్గంతృత్వేన విశేషితత్వాత్, "సోఽధ్వనః పరమాప్నోతి" ఇతి పరమాత్మనో గంతవ్యత్వేన చ విశేషితత్వాత్ గుహాం ప్రవిష్టౌ జీవాత్మ పరమాత్మానా వేవ న బుద్ధిజీవా వితి నిశ్చీయతే.

వివరణము :- ఈ ప్రకరణముననే "ఆత్మానం రథినం విద్ధి" అను మన్త్రములో జీవుని రథికునిగా తెలిసికొనుము అని చెప్పుచు జీవాత్మను సంసార మోక్ష స్థానములను గూర్చి ప్రయాణముచేయు వానినిగ నిరూపించి యుండుట చేతను—అట్లే "సోఽధ్వనః పర మాప్నోతి" అను మంత్రములో ఆ జీవుడు (రథికుడు) ఆ మార్గముయొక్క అవతలి ఒడ్డు అగు పరమాత్మను పొందును అని ప్రతిపాదించుచు. పరమాత్మను జీవునకు గన్తవ్యమునుగా (పొందదగిన వానినిగా) నిరూపించియుండుటచేతను

వెనుక చెప్పినట్లు గుహా ప్రవిష్టులు జీవాత్మ పరమాత్మలే అని చెప్పవలయును గాని బుద్ధిజీవులని చెప్పరాదు.

అంతరధికరణమ్ - 4

## 13. అంతర ఉపపత్తేః

**వివృతిః :-** అంతరః=ఛాన్దోగ్యోపనిషది ఉపకోసలవిద్యాయాం శ్రూయతే 'య ఏషోఽక్షిణి పురుషో దృశ్యతే ఏష ఆత్మేతిహోవాచైత దమృత మేత దభయ మేత ద్బ్రహ్మ' ఇతి. అత్ర అక్షిణ్యంత రుపదిశ్యమానః అంతరః పురుషః పరమాత్మైవ-న ప్రతిబింబాత్మా-నాపిదేవతాత్మా-నవాజీవః. కుతః ? ఉపపత్తేః=అత్ర ప్రకరణో క్తానాం ఆత్మత్వ—అమృతత్వ—అభయత్వాదీనాం ధర్మాణాం పరమాత్మ న్యేవోపపద్య మానత్వాత్.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తులోని ఉపకోసల విద్యా ప్రకరణములోని 'య ఏషోఽక్షిణి పురుషో దృశ్యతే—ఏష ఆత్మేతి హోవాచ' నేత్రములో ఏ పురుషుడు చూడబడుచున్నాడో ఆ పురుషుడు నీ ఆత్మ యని చెప్పు ఈ వాక్యములో అక్షిణి= నేత్రములోపల నున్నట్లు వర్ణింపబడిన ఆ పురుషుడు పరమాత్మయే అని నిర్ణయింపదగును. అంతియే కాని ఆతడు నేత్రములోని ప్రతిబింబ స్వరూపుడని కాని, జీవుడనిగాని, చక్షురింద్రి యాధి ష్ఠాతృ దేవత యని గాని చెప్పవలను పడదు. ఏల యన ? ఈ వాక్యములో ప్రతిపాదింపబడిన ఆత్మత్వ — అమృతత్వ— అభయత్వాది ధర్మములు పరమాత్మయందే ఉపపన్నములు కాగలవు గాని తదితరములయందు ఉపపన్నములు కానేరవు గనుక.

## 14. సూ : స్థానాది వ్యపదేశాచ్చ

**వివృతిః :-** చ=కించ స్థానాదివ్యపదేశాత్-'యః పృథివ్యాం తిష్ఠన్' 'య శ్చక్షుషి తిష్ఠన్' ఇత్యాదినా స్థానవ్యపదేశః—'తస్యో

దితి నామ' ఇత్యాదినా నామవ్యపదేశః–'హిరణ్యశ్మశ్రుః' ఇత్యాదినా రూపవ్యపదేశ శ్చోపాసనార్థం బ్రహ్మాదీ తత్ర తత్ర క్రియతే. తథాఽత్రాపి బ్రహ్మణ్యుపాసనార్థం 'య ఏషోక్షిణి పురుషః' ఇత్యక్షి స్థాన వ్యపదేశః కృత స్సన్నపి నానుపపన్నో భవతి. అతోఽక్షిణ్యన్త రుపదిశ్యమానః పురుషః పరమాత్మైవ.

వివరణము :– స్థానాది అనుచోట గల ఆదిపదముచేత– నామము—రూపము గూడ గ్రహింపబడుచున్నవి. "యః పృథివ్యాం తిష్ఠన్" అను వాక్యములో పృథివియందున్న వాడగుచు పృథివిని నియమించువాడెవడో ఆతడే పరమాత్మయని వర్ణించుచు పరమాత్మకు స్థానము వర్ణింపబడినది. 'తస్యో దితి నామ' యను వాక్యములో ఆ పరమాత్మకు 'ఉత్' అను నామము కలదని నామము వర్ణింపబడినది. 'హిరణ్యశ్మశ్రుః' ఇత్యాది వాక్యములో హిరణ్మయములగు సర్వావయవములు కలవాడు అని వర్ణించుచు పరమాత్మకు రూపము వర్ణింపబడినది. ఇట్లు నామాది విరహితుడగు పరమాత్మకు ఉపాసనార్థము వేదాంతములలో నచ్చటచ్చట స్థానాదికమును వర్ణించుచుండుట గలదు. అట్లే యిచటను "యఏషోఽక్షిణి" అని పరమాత్మకు నేత్రము స్థానముగ వర్ణింపబడినది. అంతియెకాని నేత్రము అను స్థానమున మాత్ర ముండువాడు అని నిర్దేశించుటకు కాదు. కాన నుపాసనార్థము చేయబడిన స్థానాది వ్యపదేశము=స్థానాదుల వర్ణనము పరమాత్మ యందనుపపన్నము కాదు. కనుక నాంతర పురుషుడు పరమాత్మయే—(ఇచట సర్వవ్యాపకుడు గాన పరమాత్మకు పరిమితమగు నేత్రమను స్థానమున నుండువాడు అని వర్ణించుట ఉచితము కాదు, కాన అక్షిలోపల నున్నట్లు వర్ణింపబడిన ఆ పురుషుడు పరమాత్మ కాకూడదని పూర్వపక్షుల ఆశయము— నేత్రస్థాన సంబంధము ఉపాసనకొఱకు వర్ణింపబడినది కాని నేత్రమునందుమాత్ర ముండువాడు – అన్యత్ర లేనివాడు ఆ

పురుషుడు అని నిరూపించుట ఆ వాక్యముయొక్క తాత్పర్యము కాదు గాన అంతర పురుషుడు పరమాత్మయే యనుటలో ఏవిధమగు విరోధమును లేదని సిద్ధాంతుల ఆశయము.)

## 15. సూ : సుఖ విశిష్టాభిధానా దేవ చ

**వివృతిః :–** చ=అపిచ—సుఖవిశిష్టాభిధానాత్ = 'ప్రాణో బ్రహ్మ – కం బ్రహ్మ—ఖం బ్రహ్మ' ఇతి వాక్యోపక్రమే యత్సుఖ విశిష్టం బ్రహ్మోపక్రాంతం తస్యైవాక్షివాక్యేపి "ఏషః" ఇతి ప్రకృత పరామర్శినా శబ్దేనాభిధానా దేవ చాక్ష్యన్తరః పురుషః పరమాత్మైవ.

వివరణము :– ఈ ప్రకరణములోనే ఆరంభమున 'ప్రాణం బ్రహ్మ—కం బ్రహ్మ—ఖం బ్రహ్మ' అను వాక్యములలో సుఖ విశిష్టమైన బ్రహ్మవస్తువు వర్ణింపబడినది. ఆ బ్రహ్మవస్తువే "య ఏషోఽక్షిణి" అను వాక్యములోని పూర్వ ప్రకృత పదార్థమును పరామర్శించు "ఏషః" అను పదముచే పరామర్శింపబడు చున్నది. కానను—అక్ష్యంతర పురుషుడు పరమాత్మయే అని తెలుచున్నది.

## 16. సూ : శ్రుతో పనిషత్క గత్యభిధానా చ్చ

**వివృతిః :–** చ=అపిచ—శ్రుతోపనిషత్క గత్యభిధానాత్= శ్రుతోపనిషత్కస్య శ్రుత రహస్య విజ్ఞానస్య బ్రహ్మవిదో యాగతి ర్దేవయానాఖ్యా శ్రుతౌ స్మృతౌ చ ప్రసిద్ధా తస్యా ఏవ గతే రిహావ్యక్ష్యన్తరపురుషవిదః " తేర్చిష మభిసంభవన్తి " ఇత్యాదినా భిదానా దవ్యక్ష్యన్తరః పురుషః పరమాత్మైవ.

వివరణము :– మఱియు—వేదాన్త వాక్య విచారాదుల నలపి తద్రహస్యముల నవగత మొనరించుకొనిన బ్రహ్మ నకు శ్రుతిస్మృతులయందు ఏ దేవయాన మార్గము వర్ణింపబడి ప్రసిద్ధమై యున్నదో ఆ మార్గమె యిచటను గూడ అక్ష్యంతర పురుషోపాసకునకు వర్ణింపబడియున్నది కావునను అక్ష్యంతర పురుషుడు పరమాత్మయె అని నిశ్చయింపదగును.

## 17. సూ : అనవస్థితే రసంభవాచ్చ నేతరః

వివృతిః :- ఇతరః=ప్రతిబింబాత్మా వా - దేవతాత్మా వా - శారీరో వా న=అక్ష్యన్తరః పురుషో న భవతి. కుతః ? అనవస్థితేః= చక్షుషి తేషాం నియమే నావస్థానాభావాత్. అంభవాత్ - చ=అమృతత్వాది ధర్మాణాం తేషు ప్రతిబింబాది ష్వసంభవా చ్చాక్ష్యన్తరః పురుషః పరమాత్మైవ - నాన్యః ఇతి సిద్ధ్యతి.

వివరణము :- నేత్రమున ప్రతిబింబించి కానవచ్చు ప్రతిబింబాత్మ గాని—నేత్రము నధిష్ఠించి తత్కార్య నిర్వహణమునకు సహకారియగుచు నుండు ఆదిత్యరూప దేవతాత్మగాని—ద్రష్టయగు జీవాత్మగాని అక్ష్యంతర పురుషుడు కారాదా ? అని యనుట తగదు—ఏల యన ? నేత్రమునందు వారెవరికిని నియతమగు అవస్థానము (ఉనికి) సంభవించదు గనుకనున్నూ, ఆ వాక్యములో వర్ణింపబడిన అమృతత్వ - అభయత్వాది ధర్మములు వారియందు సంభవించవు కనుకనున్నూ అక్ష్యంతర పురుషుడు పరమాత్మయే కాని తదితరు లెవరున్నూ కాదని తెలుచున్నది.

### అన్తర్యామ్యధికరణమ్ - 5

## 18. సూ : అన్తర్యా మ్యధిదైవాదిషు తద్ధర్మ వ్యపదేశాత్

వివృతిః :- అధిదైవాదిషు = బృహదారణ్యకోపనిషదన్తర్గతాంతర్యామి బ్రాహ్మణే శ్రూయతే "యః పృథివ్యాం తిష్ఠన్ పృథివీ మన్తరో యమయ త్యేష త ఆత్మా న్తర్యా మ్యమృతః ఇతి. అత్రోక్త దైవతేషు లోకాదిషు చ అన్తర్యామీ=అన్త రవస్థాయ తత్తద్దేవ తాదికం నియమయ తీతి తద్బ్రాహ్మణే వర్ణ్యమానః అన్తర్యామీ పరం బ్రహ్మైవ—నతు దైవతాద్యభి మానీ దేవతాత్మా—నవా యోగసిద్ధః కశ్చన జీవః—కుతః ? తద్ధర్మవ్యపదేశాత్ = తస్యపరమాత్మనః, అసాధారణాః యే సర్వాన్తర్యామిత్వ—ఆత్మత్వ-అమృతత్వాదయో ధర్మాస్తేషా మత్ర నిర్దేశాత్ - అన్తర్యామీ పరమాత్మేతి సిద్ధమ్.

వివరణము :- బృహదారణ్యకములోని అంతర్యామి బ్రాహ్మణములో "యః పృథివ్యాం తిష్ఠన్ పృథివీమంతరో.... మ్యమృతః" ఇత్యాది వాక్యములలో పృథివ్యాది లోకములు— దేవతలు—ఆత్మ మొదలగు పదార్థములయందు వారిచే తెలియ బడకయే వానిలోపల నుండుచు వానిని నియమించుచుండు నంతర్యామియైన వాడెవ్వడో అతడు నీయాత్మయని వర్ణింపబడి యున్నది. అచట వర్ణింపబడిన ఆ అంతర్యామి పరబ్రహ్మయే యని చెప్పవలయును గాని – అతడు తత్తత్పదార్థాభిమాని యగు దేవతా విశేషము అని కాని, అణిమాది యోగసిద్ధులను పొందిన ఒకానొక జీవుడు అని కాని, చెప్పుటకు వలను పడదు. ఏల యన ? ఆ వాక్యములలో వర్ణింపబడిన సర్వాన్తర్యామిత్వము— ఆత్మత్వము–అమృతత్వము–మొదలగు ధర్మములు పరమాత్మ యందు మాత్రమే వర్తించునవిగాని తదితర పదార్థములయందు వర్తించునవి కాదు గనుక – ఆ కారణమున నంతర్యామి పరమాత్మయే అని నిశ్చయింపదగును.

## 19. సూ : నచ స్మార్తమతద్ధర్మాభిలాపాత్

వివృతిః :- స్మార్తం చ=సాంఖ్యస్మృత్యుక్తం ప్రధానమపి న=అన్తర్యామీ న భవతి. కుతః ? అతద్ధర్మాభిలాపాత్=తత్= అచేతనం ప్రధానం, న తత్=అతత్=ప్రధానభిన్నం=చేతనం. తత్సంబన్ధి ధర్మాణాం "అదృష్టో ద్రష్టా" ఇత్యాదినా అభిలాపాత్= అత్రోక్తత్వాత్.

వివరణము :- సాంఖ్యస్మృతి ప్రతిపాదితమైన ప్రధాన మును గూడ ఆ అంతర్యామి వస్తువు అని అనుటకు వీలులేదు. ఏల యన ? అంతర్యామిని వర్ణించు ప్రకరణములోని "అదృష్టో ద్రష్టా- " ఇత్యాది వాక్యములలో అచేతనమగు ప్రధానమునకు సంబంధించనివియు – చేతనుడగు పరమాత్మకు మాత్రమే సంబంధించునవియు నగు ద్రష్టృత్వాది (ద్రష్టుత్వము మొదలగు) ధర్మములు వర్ణింపబడియున్నవి గనుక.

**20. సూ : శారీర శ్చోభయే పి హి భేదేనైన మధీయతే**

వివృతిః :- శారీరః—చ = జీవోపి నాన్తర్యామీ, కింతు పరమాత్మైవ. కుతః ? హి=యస్మాత్ ఉభయే — అపి=కాణ్వమాధ్యం దినశాఖినః ఉభయేఽపి ఏనం=శారీరం (జీవం) భేదేన=అంతర్యామి ణః=పరమాత్మనః పృథక్త్వేన 'యో విజ్ఞానే తిష్ఠన్' 'య ఆత్మని తిష్ఠన్' ఇతిచ అధీయతే=పఠన్తి=వర్ణయన్తి=ప్రతిపాదయన్తీత్యర్థః. అతోఽన్తర్యామీ పరమాత్మైవ న శారీరః.

వివరణము :- జీవుడు అన్తర్యామి కానేరడు. ఏల యన ? కాణ్వమాధ్వందిన శాఖలవా రుభయులును "యో విజ్ఞానే తిష్ఠన్" అను వాక్యములోను, "య ఆత్మని తిష్ఠన్...." అను వాక్యములోను గూడ జీవుని అన్తర్యామి కంటె భిన్నునిగ ప్రతిపాదించుచున్నారు గనుక — కాన నన్తర్యామి జీవుడు కాదని పరమాత్మయేయని తెలియదగును.

అదృశ్యత్వాధికరణమ్ - 6

**21. సూ : అదృశ్యత్వాది గుణకో ధర్మోక్తేః**

వివృతిః :- అదృశ్యత్వాదిగుణకః = "ముండకోపనిషది శ్రూయతే 'యత్త దద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షు శ్శ్రోత్రం తదపాణిపాదం నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యత్ భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః' ఇతి. అత్రోక్తః అదృశ్యత్వాదిగుణకః భూతయోనిః పరమేశ్వర ఏవ, న ప్రధానం, న వా జీవః — కుతః ? ధర్మోక్తేః="యస్సర్వజ్ఞ స్సర్వవిత్" ఇతి సర్వజ్ఞత్వాది ధర్మాణాం పారమేశ్వరాణాం ఇహోక్తత్వాత్— పరమాత్మైవ భూతయోని ర్నాన్యః.

వివరణము :- ముండకోపనిషత్తులోని 'యత్త దద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షుః....యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః' అను వాక్యములో ఇది యిట్టిది అని నిర్దేశింప నలవి గాని—ఏ సాధనములచేతను గ్రహింపబడని—గోత్ర

వర్ణేంద్రియాది విరహితమగు సమస్త భూతములకు యోని యగు (మూలకారణమగు) వస్తువును విజ్ఞాన సంపన్నులు ప్రత్యక్షముగ సర్వత్ర దర్శింతురు అని వర్ణింపబడియున్నది. ఆ వాక్యములో అద్రేశ్యమని—అగ్రాహ్యమని యిట్లు వర్ణింపబడిన భూతయోని పరమాత్మయే 'ని—ప్రధానము కాని, జీవుడు కాని కాదు. ఏల యన ? ఆ ప్రకరణములోని "యస్సర్వజ్ఞ స్సర్వవిత్" అని పరమాత్మకే సంబంధించు సర్వజ్ఞత్వము మొదలగు ధర్మములు వర్ణింపబడినవి గనుక—జడమగు ప్రధానమునకు గాని, కించిద్జ్ఞుడగు జీవునకుగాని సర్వజ్ఞత్వాది ధర్మములు సంభవించవు. కాన భూతయోని వస్తువు పరమాత్మయే.

## 22. సూ : విశేషణ భేద వ్యపదేశాభ్యాం చ నేతరౌ

వివృతిః :– ఇతరౌ=జీవో వా-ప్రధానం వా, న=భూతయోని ర్న భవతః—కుతః ? విశేషణ భేదవ్యపదేశాభ్యాం—చ="దివ్యోహ్య మూర్తః పురుష స్సబాహ్యాభ్యన్తరో హ్యజో౽ప్రాణో హ్యమనా శ్శుభ్రః" ఇతి వాక్యే దివ్యత్వాది విశేషణవ్యపదేశాత్ జీవో న భూత యోనిః. ఏవం "అక్షరా త్పరతః పరః" ఇతి వాక్యే అక్షర శబ్ద వాచినః ప్రధానాత్ భేదేన వ్యపదేశాచ్చ న ప్రధానం భూతయోనిః. కిం తు పరమాత్మై వేతి నిశ్చీయతే.

వివరణము :– ఈ ప్రకరణములోనున్న "దివ్యోహ్యమూర్తః పురుషః" అను వాక్యములో దివ్యత్వాది విశేషణములు వర్ణింపబడియున్నవి. ఆ విశేషణములు అవిద్యాకల్పిత శరీరాద్యుపాధి పరిచ్ఛిన్నుడగు జీవునియందు సంభవించనేరవు గాన భూతయోని జీవుడు కాదు. అట్లే "అక్షరా త్పరతః పరః" అను వాక్యములో సర్వోత్కృష్టమగు అక్షరశబ్ద వాచ్యమైన ప్రధానము కంటె పరుడు=ఉత్కృష్టుడు అని ప్రధానభిన్నముగ భూతయోని వస్తువు వర్ణింపబడియున్నది. కాన భూతయోని ప్రధానము కాదనియు పరమాత్మయే అనియు తెలియదగును.

## 23. సూ : రూపోపన్యాసాచ్చ

వివృతిః :- అగ్ని ర్మూర్ధా చక్షుషీ చన్ద్రసూర్యౌ ఇత్యాదినా భూతయోనే ర్న్యక్షరస్య త్రైలోక్యాత్మక రూపప్రతిపాదనా దపి అదృశ్యత్వాది గుణకో భూతయోనిః పరమాత్మైవేతి నిశ్చీయతే - యద్వా - 'పురుష ఏవేదం విశ్వం కర్మ తపో మృతం' ఇతి సర్వాత్మకత్వ రూపోపన్యాసా దపి భూతయోనిః పరమాత్మైవేతి నిశ్చీయతే.

వివరణము :- మరియు నీ ప్రకరణములో 'అగ్ని ర్మూర్ధా చక్షుషీ చన్ద్రసూర్యౌ....' అను వాక్యములో ఆ అక్షరమగు భూతయోని వస్తువునకు అగ్ని ఉత్తమాంగము=శిరస్సు—చంద్ర సూర్యులు నేత్రములు అని యిట్లు ముల్లోకములను ఆతని స్వరూపము (అవయవములు) అని వర్ణింపబడియున్నది. ముల్లోకములను తనకు స్వరూపమే యగుట పరమాత్మకే సంభవించును. కనుక భూతయోని శబ్దముచే చెప్పబడినది పరమాత్మయే అని నిశ్చయింపబడుచున్నది. (ఈ సూత్రమునకు మరియొక విధమగు వ్యాఖ్యానము.)

మరియు నీ ప్రకరణములో "పురుష ఏవేదం విశ్వం...." అను నీ వాక్యములో పరిపూర్ణుడు—ఈ కన్పట్టు (పరిదృశ్యమానమగు) చరాచరాత్మకమగు నిఖిల ప్రపంచ స్వరూపుడు అని యిట్లు అక్షరమగు భూతయోని వస్తువు వర్ణింపబడియున్నది. సర్వ ప్రపంచ స్వరూపత్వము అనునది పరమాత్మకు దక్క నన్యపదార్థమునకు సంభవించదు కనుకనున్నూ—ఈ ప్రకరణములో వర్ణింపబడిన భూతయోని వస్తువు పరమాత్మయే అని నిశ్చయింపదగును.

### వైశ్వానరాధికరణమ్ - 7

## 24. సూ : వైశ్వానర స్సాధారణశబ్దవిశేషాత్

**వివృతిః :-** ఛాందోగ్యోపనిషది వైశ్వానరవిద్యాయాం శ్రూయతే 'కో న ఆత్మా—కిం బ్రహ్మ' ఇతి. "ఆత్మాన మేవేమం

వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహి” ఇత్యాది–వైశ్వానరః= అత్ర శ్రూయమాణః వైశ్వానరః పరమాత్మైవ. న జఠరాగ్నిః—న భూతాగ్నిః—నాప్యగ్ని దేవతా—నవా జీవః—కుతః ? సాధారణ శబ్దవిశేషాత్=సాధారణయోః వైశ్వానర–ఆత్మ శబ్దయోః విశేషాత్– వైశ్వానరశబ్దః—జఠరాగ్నౌ, భూతాగ్నౌ, అగ్నిదేవతాయాం చ సాధారణః శబ్దః–ఆత్మశబ్దస్తు జీవే–పరమాత్మని చ సాధారణః శబ్దః—ఉభయత్ర సాధారణయో శ్శబ్దయో స్సతో రపి తయో శ్శబ్దయోః పరమాత్మపరత్వే ఏవ విశేషః అవగమ్యతే. “తస్య హ వా ఏతస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాః” ఇత్యాదినా త్రైలోక్య శరీరత్వేన పరమేశ్వరాసాధారణ ధర్మేణ విశేషితత్వాత్— కించ “ఏవగ్‌హ వా అస్య సర్వే పాప్మనః ప్రదూయన్తే” ఇతి తద్విదః సర్వపాప దహనశ్రవణం, ఆత్మశబ్ద బ్రహ్మశబ్దాభ్యా ముప క్రమణ మిత్యాదీని చ లింగాని వైశ్వానరం పరమాత్మాన మేవ గమయన్తి నాన్యమ్.

వివరణము :– ఛాన్దోగ్యోపనిషత్తునందలి వైశ్వానర విద్యాప్రకరణమున “కో న ఆత్మా....కిం బ్రహ్మ”—“ఆత్మాన మేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి త మేవ నో బ్రూహి” యను నిట్టి వాక్యములు గలవు. వానిలోని వృత్తాంతమిది. ప్రాచీనశాలుడు మొదలగు మహాత్ములు కొందరు ఆత్మ—బ్రహ్మలయొక్క తత్త్వమును గూర్చి విచారణ సల్పి తన్నిశ్చ యార్థము ఉద్దాలకుని యొద్దకు వెళ్ళిరి. అతని వలన గూడ నిర్ణయము తేలకపోవుటతో ఆ ఉద్దాలకుడును వెనుకటివారును కలసి కేకయ దేశాధి నేతయగు అశ్వపతి యను రాజర్షిని జేరి యిట్లనిరి. ఓ రాజా ! వైశ్వానర స్వరూపమగు ఆత్మను నీవిపుడు స్మరించుచుంటివి (తెలిసికొని యుంటివి) గదా. ఆ తత్త్వమును గూర్చి మాకు తెలియజెప్పుము అని అడిగిరి. ఈ వాక్యములలో వర్ణింపబడిన వైశ్వానరుడు జాఠరాగ్నియనిగాని–భూతాగ్నియని గాని – అగ్నిదేవతయని గాని – జీవుడని గాని యనుటకు వలను

పడదు. ఆ వైశ్వానరుడు పరమాత్మయే అని నిశ్చయింపదగును. ఏల యన ? పై వాక్యములలో—వైశ్వానరః అనియు, ఆత్మా అనియు రెండు శబ్దములు కానుపించుచున్నవి. వానిలో వైశ్వానర శబ్దము జాఠరాగ్ని—భూతాగ్ని (పంచభూతములలో నొకటి యగు అగ్నిభూతము) అగ్నిదేవుడు—అను మూడు పదార్థములను బోధింపగల సాధారణ శబ్దము. అట్లే ఆత్మ శబ్దము జీవాత్మ - పరమాత్మ యను నీ రెండు వస్తువులను బోధించు సాధారణ శబ్దము. ఈ వాక్యములలో కానుపించు ఈ రెండు శబ్దములచేత ఈ ప్రకరణమున వెనుక చెప్పిన ఐదు పదార్థములకు ప్రసక్తి కలదని చెప్పుట కవకాశము కానుపించు చున్నది. అయినను ఈ వాక్యములు పరమాత్మను బోధించుటకై ప్రవృత్తములు కాని యన్యథా కాదని చెప్పుటకు తగిన విశేష హేతువు కలదు. అది యేది యనిన ఈ ప్రకరణములోని "తస్య హ వా ఏత స్యాత్మనో మూర్ధైవ సుతేజాః...." అను వాక్యములో ఆత్మస్వరూపుడగు వైశ్వానరునకు ద్యులోకము శిరస్సు—అని.... పాదములు పృథివి యని యిట్లు త్రైలోక్యమును ఆయనకు శరీర ముగ వర్ణింపబడియున్నది. త్రైలోక్య శరీరత్వము (ముల్లోకము లును తనకు శరీరమగుట) పరమేశ్వరునకు దక్క అన్యులకు సంభవించదు గనుక వైశ్వానరుడు పరమాత్మయే యని చెప్పదగును.

మఱియు "ఏవగ్ం హ వా అస్య సర్వే పాప్మనః ప్రదూ యన్తే" అను వాక్యములో వైశ్వానర విద్యాభిజ్ఞునకు సమస్త పాపములును దగ్ధములు కాగలవని ఫలము వర్ణింపబడినది. ఇట్టి ఫలము వైశ్వానరుడు పరమాత్మ యనిననే ఉపపన్నమగునుగాని మరియొక విధముగ ఉపపన్నము కానేరదు. కాన నీ ఫలబోధక వాక్యమును వైశ్వానరుడు పరమాత్మయే యని సూచించు

చున్నది. మఱియు నీ ప్రకరణము ఆత్మశబ్ద — బ్రహ్మశబ్దములతో నారంభమైనది. ఆ ప్రకరణములోనిదే ఈ వైశ్వానర వాక్యము. కాన నిట వర్ణింపబడిన వైశ్వానరుడును ఉపక్రమము ననుసరించి ఆత్మాభిన్న బ్రహ్మ వస్తువే అని యనుట ఉచితము.

## 25. సూ : స్మర్యమాణ మనుమానం స్యా దితి

వివృతిః :- స్మర్యమాణం="యస్యాగ్ని రాస్యం—ద్యౌ ర్మూర్ధా—ఖం నాభిః—చరణౌ క్షితిః—" ఇతి విష్ణుపురాణోక్త శ్లోకేన పరమేశ్వర స్యైవ త్రైలోక్యాత్మకం రూపం—స్మర్యమాణం సత్— అనుమానం-స్యాత్=మూలభూతాయా శ్శ్రుతేః అనుమానం-ద్యోతకం స్యాత్ — ఇతి=ఇత్యేత స్మాద్ధేతోః వైశ్వానరః పరమాత్మైవ.

వివరణము :- "యస్యాగ్నే రాస్యం ద్యౌ ర్మూర్ధా ఖం నాభి శ్చరణౌ క్షితిః" అను విష్ణుపురాణములోని యీ శ్లోకము అగ్నిముఖమని—ద్యులోకము శిరస్సని—ఆకాశము నాభియని— పృథివి పాదములని యిట్లు సర్వప్రపంచాత్మకునిగా పరమేశ్వరుని వర్ణించుచున్నది. స్మృతిరూపమైన విష్ణుపురాణగతమగు నీ శ్లోకము తనకు మూలభూతమగు 'తస్య హ వా ఏత స్యాత్మనో" అను శ్రుతివాక్యమునందు త్రైలోక్య శరీరుడుగ వర్ణింపబడిన వైశ్వానరుడును పరమేశ్వరుడే అని సూచించుచున్నది. కాన వైశ్వానరు డనిన నిచట పరమాత్మయే అని నిర్ణయింపనగును

## 26. సూ : శబ్దాది భ్యో న్తః ప్రతిష్ఠానా న్నేతి చేన్న తథా దృష్ట్యుపదేశా దసంభవా త్పురుష మపి చైన మధీయతే

వివృతిః :- శబ్దాదిభ్యః=శబ్దాదిహేతుభ్యః—వైశ్వానరశబ్దః జాఠరాగ్నిపర ఏవ. న పరమాత్మపరః — శబ్దః=వైశ్వానరశబ్దః— స హి జాఠరాగ్నౌ రూఢః. ఏవం—అగ్నిత్రేతాకల్పనం="హృదయం గార్హపత్యః" ఇత్యాదినా అగ్నిత్రేతాకల్పనం — ఆహుత్యాధారతా

కల్పనం="త ద్యద్భక్తం ప్రథమ మాగచ్ఛే త్తద్ధోమీయం" ఇత్యాదినా ప్రాణాహుత్యాధారతా కల్పనం (ఏతేభ్యో హేతుభ్యః)—అంతః ప్రతిష్ఠానాత్="పురుషే అన్తః ప్రతిష్ఠితత్వం వేద" ఇత్యాదినా అంతః ప్రతిష్ఠితత్వోక్తేశ్చ. ఇత్యేతేభ్యో హేతుభ్యో జాఠర ఏవ వైశ్వానరః— న=న పరమేశ్వరః ఇతి — చేత్=ఇత్యుక్తం చేత్ న=వైశ్వానరః పరమేశ్వరో న భవతీతి వక్తుం న శక్యతే. కుతః? తథా దృష్ట్యుప దేశాత్=జాఠరాగ్ని రూపేణ పరమేశ్వరస్య దృష్టి రూపాస్తే రుపదేశాత్- అథవా తస్మిన్ జఠరాగ్నౌ పరమేశ్వరదృష్టే రుపదేశాత్, వైశ్వానర శబ్దః పరమాత్మపర ఏవ. అసంభవాత్=వైశ్వానర శబ్దస్య జాఠరాగ్ని పరత్వే "మూర్ధైవ సుతేజాః" ఇత్యుపదేశస్య అసంభవః అసంగతత్వం స్యాత్—తస్మాత్ వైశ్వానరశబ్దః పరమాత్మపర ఏవ. పురుషం— అపి — చ—ఏనం — అధీయతే = ఏనం వైశ్వానరం—వాజసనేయ శాఖినః పురుష మపి = 'ఏతమగ్నిం వైశ్వానరం పురుషవిధం పురుషేఽన్తః ప్రతిష్ఠితం వేద' ఇత్యాదినా పురుషవిధం పఠయన్తి— పురుషవిధత్వం నామ దేహాకారత్వం-పరమేశ్వరస్య సర్వాత్మకత్వా త్పురుషవిధత్వా ద్యుపపద్యతే-జాఠరస్య తు తన్న కథమ ప్యుప పద్యతే. అతో వైశ్వానరః పరమాత్మైవ.

వివరణము :- వైశ్వానర శబ్దము జాఠరాగ్నియందు రూఢము. (జఠరాగ్నిని బోధించు ప్రసిద్ధ శబ్దము) రూఢి నతిక్రమించుట యుక్తము కాదు. కాన నిచట శబ్దమునుబట్టి వైశ్వానరుడు అనగా జఠరాగ్ని యనుటయే ఉచితము. ఇట్లే మరికొన్ని హేతువులును వైశ్వానరుడు జఠరాగ్నియే యనుటకు తగినవి కలవు. అవి యేవి యన ? ఈ వైశ్వానర ప్రకరణమున గల నా యా వాక్యములలో వర్ణింపబడిన అగ్నిత్రేతాకల్పనము మొదలగునవి. అగ్ని త్రేతాకల్పనము :- "హృదయం గార్హ పత్యః" ఇత్యాది వాక్యములలో ఆ వైశ్వానరునకు గార్హపత్యము- హృదయము అని చెప్పుచు ఆహవనీయాగ్ని —గార్హపత్యాగ్ని— దక్షిణాగ్ని యనునవి వైశ్వానరుని యవయవములని వర్ణించుచు

త్రేతాగ్ని రూపత్వము కల్పించి వర్ణింపబడియున్నది. ఇట్లే— ప్రాణాహుత్యాధారత్వ కల్పనము :- 'తద్యద్భక్తం ప్రథమ మాగచ్ఛేత్తద్ధోమీయం' అను నీ వాక్యములో భుజించుటకై మొదటిదిగా లభించిన భోజ్యద్రవ్యము ప్రాణాదులకు హోమము చేయదగినది (భుక్తికై లబమైన ద్రవ్యమున కొంత భాగమును ముందుగ హోమముచేసి మిగిలిన ఆ హోమశిష్టమును భుజింప వలయునని శ్రుతి శాసనము) యని ప్రతిపాదించుచు ఆ హోమము నకు ఆధారముగ వైశ్వానరుడు వర్ణింపబడి యున్నాడు.

ఇట్లే అంతః ప్రతిష్ఠితత్వము :- "పురుషే అంతః ప్రతిష్ఠితం వేదం...." ఇత్యాది వాక్యములో ఆ వైశ్వానరునకు పురుషుని లోపల యునికి వర్ణింపబడినది. ఈ ప్రకరణమునగల వాక్యము లలో కానుపించు వైశ్వానర శబ్దము—అగ్ని త్రేతా కల్పనము— భోజ్యద్రవ్యాహుత్యాధారత్వము — పురుషాన్తః ప్రతిష్ఠితత్వము అను నీ ధర్మములు జాఠరాగ్నియందు సంభవించునవియే గాన వైశ్వానరుడనగా జఠరాగ్నియే యగును గాని పరమాత్మ కాదు అని పూర్వపక్షము రాగా అది సరిగాదని నిరూపింపబడుచున్నది. ఏల యన ఈ ప్రకరణములో జఠరాగ్ని రూపముగ పరమేశ్వ రోపాసనము గాని జాఠరాగ్నియందు పరమేశ్వర దృష్టిగాని యుపదేశింపబడియున్నది గాని జాఠరాగ్ని ప్రధానముగ వర్ణింప బడి యుండలేదు. ఇంతియేగాక వైశ్వానరుడు జాఠరాగ్నియే యన్నచో 'తస్య మూర్ధైవ సుతేజాః...." అను వాక్యములో వర్ణింపబడిన త్రైలోక్య దేహత్వము జాఠరాగ్నియందు సంభవించనేరదు. కాన వైశ్వానరుడనగా పరమాత్మయే అని అనదగును.

మరియు శుక్ల యజుర్వేదాన్తర్గత వాజసనేయిశాఖవారు 'ఏత మగ్నిం వైశ్వానరం పురుషవిధం....' అను వాక్యములో

వైశ్వానరునకు పురుష విధత్వమును వర్ణించుచున్నారు. పురుష విధత్వము అనగా పురుష దేహాకారత్వము అని యర్థము. పరమేశ్వరుడు సర్వాత్మకుడు గనుక ఆయనకు పురుష దేహాకారత్వ ముపపన్నమగును. జాఠరాగ్నియే వైశ్వానరుడన్నచో ఈ వర్ణింపబడిన పురుషవిధత్వ మాతనియందు సంభవించదు. కాన వైశ్వానరుడు పరమాత్మయే అని నిర్ధారింపదగును.

## 27. సూ : అత ఏవ న దేవతా భూతం చ

వివృతిః :- అతః-ఏవ=పూర్వోక్తేభ్యః స్త్రైలోక్యశరీరత్వాదిభ్యో హేతుభ్య ఏవ—న – దేవతా=అగ్నిదేవతాపి వైశ్వానరో న భవతి— న – భూతం – చ=భూతాగ్నిరపిః వైశ్వానరో న భవతి, కింతు పరమాత్మైవ.

వివరణము :- అత ఏవ = పూర్వ ముదాహరించిన త్రైలోక్య శరీరత్వము – మొదలుగాగల హేతువుల వలననే వైశ్వానరుడు అగ్ని దేవత యని గాని, పంచభూతములలో నొకటి యగు అగ్నిభూతము అని గాని చెప్ప వలనుపడదు. ముల్లోకములును తనకు శరీరమగుట పరిచ్ఛిన్న=పరిమిత శక్తి సంపన్నమగు ఒక అగ్ని నామకమగు దేవతలకుగాని, అగ్ని భూతమునకుగాని సంభవింపదు గదా—కాన వైశ్వానరుడు పరమాత్మయే యని నిశ్చయింపదగును.

## 28. సూ : సాక్షాద ప్యవిరోధం జైమినిః

వివృతిః :- సాక్షాత్—అపి=వైశ్వానరవాక్యే ప్రతీకోపాధి కల్పనాభ్యాం వినైవ సాక్షా త్పరమేశ్వరోపాసన పరిగ్రహేపి— అవిరోధం=విరోధాభావం—జైమినిః=జైమిని రాచార్యో మన్యతే— **విశ్వ శ్చాసౌ నరశ్చేతి=విశ్వానరః=సర్వాత్మకః—విశ్వానర ఏవ** వైశ్వానరః ఇతి యోగేన వైశ్వానరాదిశబ్దానాం బ్రహ్మణ్యేవ వృత్తేః,

అంతః ప్రతిష్ఠానాదీనాం ధర్మాణాం చ బ్రహ్మణ్యేవ ముఖ్యత్వాత్. అగ్నిత్రేతాకల్పనస్య చ సర్వాధిష్ఠానే బ్రహ్మణ్యవిరుద్ధత్వాచ్చే త్యాదిహేతుభ్యః వైశ్వానరశబ్దస్య బ్రహ్మపరత్వే "యస్త్వేతం ప్రాదేశమాత్ర మభివిమాన మాత్మానం" ఇతి ప్రాదేశమాత్ర శ్రుతిః కథ ముపపద్యతే ఇత్యత్రోచ్యతే.

వివరణము :- వైశ్వానర వాక్యములో జఠరాగ్న్యుపాధిక పరబ్రహ్మోపాసనముగాని, జఠరాగ్ని యను ప్రతీకమునందు పరబ్రహ్మోపాసనము గాని యభిహితమైనది యని వెనుక చెప్పబడినది. అట్లు కాక సాక్షాత్తుగ పరమాత్మోపాసనమే యిచట ప్రతిపాదింపబడినదని యనినను దోషము లేదని ఆచార్యులు శ్రీ జైమిని మహర్షి యభిప్రాయపడుచున్నారు.

వైశ్వానర శబ్దమునకు ఆ శబ్దము నందలి అవయవముల అర్థము ననుసరించి విచారించిన (విశ్వశ్చాసౌ నరశ్చ అను వ్యుత్పత్తి ననుసరించి విచారించిన) సర్వాత్మకుడగు పరమాత్మ యను అర్థము లభించును కనుకనున్నూ—పూర్వము ఉదాహరించిన అగ్నిత్రేతా కల్పనము. అన్తః ప్రతిష్ఠితత్వము మొదలగు ధర్మము లన్నియు సర్వాధిష్ఠానము. సర్వాత్మకము నగు బ్రహ్మము నందు విరోధమేమియు లేక సమన్వితములు కాగలవు కనుక నున్నూ ఇట్లు చెప్పుట యుక్తమని వారి భావము.

## 29. సూ : అభివ్యక్తే రిత్యాశ్మరథ్యః

వివృతిః :- సర్వవ్యాపకస్యాపి పరమేశ్వరస్య ప్రాదేశ మాత్రత్వ ముపపద్యత ఏవ—కుతః ? అభివ్యక్తేః-ఉపాసకానుగ్రహాయ పరమేశ్వరః ప్రాదేశా ద్యల్పపరిమాణేషు హృదయాది స్థానేషు ప్రాదేశమాత్రః అభివ్యజ్యతే—అతః అభివ్యక్త్యాధార స్థానాపేక్షయా పరమేశ్వరస్య ప్రాదేశ మాత్రత్వ ముపపద్యత ఇతి- ఆశ్మరథ్యః=ఆశ్మరథ్యాచార్యో మన్యతే.

వివరణము :- వైశ్వానర శబ్దము పరమాత్మ పరము. తద్ఘటితమగు (వైశ్వానరపదముతో గూడిన) ఆ వైశ్వానర

వాక్యము పరమాత్మోపాసనా పరము అని యగుట తగదు. ఆ ప్రకరణములోని "యస్త్వేత మేవం ప్రాదేశ మాత్ర మభి విమాన మాత్మానం వైశ్వానర ముపాస్తే" అను నీ వాక్యము ఎవడు ప్రాదేశ పరిమితమగు, సర్వజ్ఞమగు, ఆత్మాభిన్నమగు, వైశ్వానరు నుపాసించునో అని చెప్పుచు వైశ్వానరునకు ప్రాదేశ మాత్రత్వమును వర్ణించినది. (ప్రాదేశము అనగా లొడితెడు అని ముఖ్యార్థము. ప్రాదేశ పరిమితము అనగా స్వల్పపరిమాణము కలది యని భావము) వైశ్వానర శబ్దము పరమాత్మ పరమే యగుచో సర్వవ్యాపకుడగు పరమాత్మకు ఈ స్వల్ప పరిమాణత్వ వర్ణనము ఎట్లు కుదురును అను ఆక్షేపము రాగా సమాధానము నిట్లు ఆశ్మరథ్యాచార్యులు చెప్పుచున్నారు.

పరమేశ్వరు డుపాసకుల ననుగ్రహించుటకై హృదయాది స్థానములలో నభివ్యక్తమగుచున్నాడు. కనుక ఆతని యభివ్యక్తికి ఆధారమగు స్థానమునుబట్టి ప్రాదేశ పరిణామము కలవాడని పరమేశ్వరుని వర్ణించుట ఉపపన్నము (యుక్తి యుక్తము) విరోధమేమియు లేదని వారి యాశయము.

## 30. సూ : అనుస్మృతే ర్బాదరిః

**వివృతిః :-** అనుస్మృతేః=ప్రాదేశమాత్ర హృదయ ప్రతిష్ఠితేన మనసా ధ్యానాత్—ప్రాదేశమాత్ర ఇత్యుపచర్యత ఇతి. బాదరిః=ఆచార్యో బాదరి ర్మన్యతే.

వివరణము :- సర్వవ్యాపకుడగు పరమేశ్వరునకు ప్రాదేశమాత్రత్వ వర్ణన మనుచితమను వెనుకటి యాక్షేపమునకు బాదరాయాచార్యుల సమాధానము. ప్రాదేశ మాత్రమగు= స్వల్ప పరిమాణము గల హృదయ పుండరీకమున సమ్యక్ ప్రతిష్ఠితమైన మనస్సుతో ధ్యానింపబడుచున్నాడు గనుక ఆ స్థానమునుబట్టి ఆ వాక్యము వైశ్వానరునకు=పరమాత్మకు

ప్రాదేశ మాత్రత్వమును వర్ణించినదిగాని వాస్తవముగ పరమాత్మకు పరిమాణము కలదని వర్ణించుట కాదు అని వారి యాశయము.

## ౩1. సూ : సంపత్తే రితి జైమిని స్తథా హి దర్శయతి

వివృతిః :- సంపత్తేః = త్రైలోక్యాత్మనః వైశ్వానరస్య మూర్ధాద్యవయవానాం-ఉపాసకస్య మూర్ధాది చుబుకాంతావయవేషు ప్రాదేశమాత్ర పరిమితే దేశే వర్తమానేషు సంపాదనాత్ – ప్రాదేశ మాత్రత్వోక్తిః వైశ్వానర స్యోపపద్యతే—ఇతి – జైమినిః=ఏవం జైమిని రాచార్యో మన్యతే – తత్ర=స్వాభిప్రాయే శ్రుతిసమ్మతి మపి దర్శయతి—తథా – హి – దర్శయతి = ఉపాసకస్య మూరాదిచుని కాంతే ప్రాదేశమాత్రే దేశే వైశ్వానర మూర్ధాద్యవయవానాం సంపత్తిం=సంపాదనం వాజసనేయిశ్రుతిః "ప్రాదేశమాత్ర మివ హ వై దేవా స్సువిదితా అభిసంపన్నా" ఇత్యాదినా ప్రతిపాదయతి ఇతి.

వివరణము :- సర్వవ్యాపకుడగు పరమాత్మకు ప్రాదేశ మాత్రత్వ వర్ణన మను పపన్నమను అక్షేపమునకు జైమిన్యాచార్యులవారి సమాధానము.

త్రైలోక్యాత్మకు డగు వైశ్వానరునియొక్క "తస్య మూర్ధైవ సుతేజాః...." ఇత్యాది వాక్యములలో వర్ణింపబడిన మూర్ధాది (శిరస్సు మొదలుగా గల) అవయవములకు సంబంధించిన— ప్రాదేశ పరిమిత (లొడితెడు) ప్రదేశములో నుండు ఉపాసకని శిరస్సు మొదలు గడ్డము వరకును గల అవయవములలో చేయు దగిన ఉపాసనము కొరకైన సంపాదనము=సంపదుపాసనము విధింపబడినది గాన వైశ్వానరునకు ప్రాదేశ మాత్రత్వ వర్ణనము ఉపాసనార్థ ప్రదేశమునుబట్టి నిర్దేశింపబడినది. కాన విరోధము లేదు.

[ సంపత్=సంపత్తిః = సంపాదనము అనగా స్వల్ప వస్తువులయందు అధికత్వ దృష్టిని ఉంచుట = ఉత్కృష్టత్వ

భావన చేయుట యని యర్థము. ప్రకృతము :- పరిమిత ప్రదేశములోనున్న పరిమితములైన = అల్పములైన ఉపాసకుని మూర్ధాది చుబుకాద్యవయవములయందు (మూర్ధము = శిరస్సు- చుబుకము = గడ్డము) ఉత్కృష్టములైన ద్యులోకాది రూపములైన వైశ్వానరునియొక్క **అవయవములు అను** దృష్టితో = భావముతో ధ్యానము చేయుటయే సంపాదనము. ఇట్టి ఉపాసనమును సంపదుపాసనము అని అందురు ]

ఇట్లే వాజసనేయి బ్రాహ్మణము నందలి "ప్రాదేశమాత్ర మివహ వై దేవా స్సువిదితా అభిసంపన్నా స్తథా తు వ ఏతాన్ వక్ష్యామి యథా ప్రాదేశ మాత్రమేవాభి సంపాదయిష్యామీతి.... ప్రతిష్ఠా వైశ్వానరః" పరమేశ్వరుడు అపరిచ్ఛిన్నుడే=సర్వ వ్యాపకుడే ఐనను అతనిని సంపదుపాసనా ప్రక్రియతో ప్రాదేశ పరిమితునిగ కల్పించి బాగుగ నుపాసించి పూర్వము దేవతలు ఆ పరమేశ్వరుని తమ ప్రత్యగాత్మ స్వరూపునిగ పొందిన (సాక్షాత్కరించుకొనిన) వారైరి ఆ వివరమును మీకిపుడు నేను బోధింతును అను నీ వాక్యము గూడ ఉపాసకుని మూర్ధాది చుబుకాంతావయవములయందు వైశ్వానరావయవ సంపత్తిని చెప్పుచు వైశ్వానరునకు=పరమాత్మకు ప్రాదేశ పరిమితత్వమును నిరూపించుచున్నది. కాన వైశ్వానరుడు పరమాత్మయే యనుటలో ప్రాదేశ మాత్రత్వ వర్ణనము విరోధించదని తేలుచున్నది.

[ ఉపాసకుడు తన శిరస్సునందు వైశ్వానరుని శిరస్థానీయమగు ద్యులోకదృష్టినుంచి ధ్యానము చేయవలయును. (ఉపాసకుడు స్వావయవములను వైశ్వానరావయవా భేదదృష్టితో ధ్యానించవలయును) అట్లే తన నేత్రములయందు వైశ్వానర నేత్రస్థానీ యాదిత్య దృష్టిని—తన ప్రాణవాయువునందు వైశ్వానర **ప్రాణస్థానీయ వాయుదృష్టిని** - తన ముఖద్వారము నందలి ఆకాశమునందు వైశ్వానర దేహమధ్య స్థానీయాకాశ

దృష్టిని—తన ముఖమునందలి లాలాజలములయందు వైశ్వానర వస్తిస్థానీయోదకదృష్టిని. తన చుబుకమునందు వైశ్వానర పాదస్థానీయ పృథివీదృష్టిని పుంచి వైశ్వానరోపాసనము గావించవలయును. ఈ యుపాసనము పరమాత్మోపాసనము. ఇది పశ్యకత్వ ప్రతిపత్తి సాధనము అని వైశ్వానరవాక్య సారాంశము ]

## 32. సూ : ఆమనన్తి చైన మస్మిన్

వివృతిః :- చ=కించ జాబాలాః—"య ఏషోఽనన్తోఽవ్యక్త ఆత్మా సోఽవిముక్తే ప్రతిష్ఠితః" ఇత్యాదినా (అవిముక్తే=కామాదిభి ర్బద్ధజీవే) అస్మిన్=ప్రాదేశమాత్రే మూర్ధాదిచుబుకాంతరాళే. దేశే-ఏనం=పరమేశ్వరం ఉపాస్యత్వేన ప్రతిష్ఠితం. ఆమనన్తి=పఠన్తి. అతః ప్రాదేశమాత్రశ్రుతి రుపపన్నైవేత్యర్థః. తస్మాత్ వైశ్వానర వాక్యే వైశ్వానరశబ్దేన సర్వాత్మకః పరమాత్మైవోపాస్యత్వేన వివక్షిత ఇతి సిద్ధమ్.

ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితాయాం బ్రహ్మసూత్రవివృతౌ ప్రథమధ్యాయస్య ద్వితీయః పాదః

వివరణము :- సర్వగతుడగు పరమాత్మకు ప్రాదేశ మాత్రత్వ వర్ణనము సంపత్తి ప్రయుక్తము అను జైమిని మతము నందు శ్రుతి సమ్మతి కలదని సూత్రకారులు నిరూపించు చున్నారు. జాబాల శాఖవారు "య ఏషోఽనన్తోఽవ్యక్త ఆత్మా సోఽవిముక్తే ప్రతిష్ఠితః" అపరిచ్ఛిన్నుడు—దుర్విజ్ఞేయ స్వభావుడు నగు నా పరమాత్మను ఎట్లు తెలిసికొన (ఉపాసింప) వలయును అను అత్రిమహర్షి ప్రశ్నకు యాజ్ఞవల్క్య మహర్షి అతడు అవిముక్తే=కామాదిభి ర్బద్ధజీవే=కామ క్రోధాది దోషము లతో గూడికొని సంసారమున బద్ధుడగు జీవునియందున్నట్లు భేద కల్పనమును జేసి ఉపాసింపదగినవాడు అని సమాధానమిచ్చెను.

అంతట అత్రి ఆ జీవుడెచట నున్నాడని ప్రశ్నించగా— యాజ్ఞవల్క్యుడు "వరణాయాం నాస్యాం చ మధ్యే ప్రతిష్ఠితః" ఇత్యాదినా ప్రత్యుత్తరించుచు "....భ్రువోః ఘ్రాణస్య చ య స్సన్ధిః...." అని ప్రాదేశపరిమిత=అల్పపరిమాణము గల భ్రూ స్థాన నాసికాస్థానాంతరాళము జీవస్థానమనియు నట జీవద్వారా ఈశ్వర ధ్యానము చేయుట పాపనివారకమనియు నిరూపించెను. ఈ శ్రుతినిబట్టియు ప్రాదేశమాత్రత్వ శ్రుతి ఉపపన్నమె యగును. కాన వైశ్వానర వాక్యము నందలి వైశ్వానర శబ్దము పరమాత్మ పరమనియు, ఆ వాక్యము పరమాత్మోపాసనా పరమనియు సిద్ధించుచున్నది.

ఇట్లు శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితమగు బ్రహ్మసూత్రార్థ వివరణమున ప్రథమాధ్యాయమున ద్వితీయ పాదము ముగిసెను.

## ప్రథమాధ్యాయస్య—తృతీయః పాదః

పూర్వస్మిన్ పాదే ప్రాయశః ఉపాస్య బ్రహ్మవిషయ కాణా మస్పష్ట లింగానాం వాక్యానాం సమన్వయః ప్రతిపాదితః. అధునా జ్ఞేయబ్రహ్మవిషకాణాం తాదృశాస్పష్టలింగానా మేవ వాక్యానాం ప్రాయశ స్సమన్వయం ప్రతిపాదయితు మయం తృతీయ పాద ఆరభ్యతే.

ద్యుభ్వాద్యధికరణమ్ - 1

### 1. సూ : ద్యుభ్వాద్యాయతనం స్వశబ్దాత్

**వివృతిః :-** ముండకోపనిషది శ్రూయతే—"యస్మిన్ ద్యౌః పృథివీ చాన్తరిక్ష మోతం మన స్సహ ప్రాణై శ్చ సర్వై స్త మేవైకం

జానథ ఆత్మాన మన్యా వాచో విముంచథ అమృత స్యైష సేతుః” ఇతి – ద్యుభ్వాద్యాయతనం=అస్మిన్ వాక్యే శ్రూయమాణం ద్యుభూమ్యాదీనాం ఆయతనం=అధిష్ఠానం పరం బ్రహ్మైవ – న ప్రధానం– న వాయుః—నాపి జీవః – కుతః ? స్వశబ్దాత్=స్వస్య పరబ్రహ్మణో వాచకో యః ఆత్మశబ్దః “త మేవైకం జానథ ఆత్మానం” ఇతి వాక్యే శ్రుతః – తస్మాత్ = నిరుపచరితా త్తాదృశాత్మశబ్దప్రయోగాత్ — తద్బ్రహ్మేతి ప్రతిపత్తవ్యం.

గడచిన రెండవపాదమునందు బహుళముగ=తరచుగ ఉపాస్య బ్రహ్మ విషయకములును, అస్పష్ట బ్రహ్మలింగకములును నగు వాక్యములయొక్క సమన్వయము ప్రతిపాదింపబడినది. ఇప్పుడు జ్ఞేయమగు బ్రహ్మ తత్త్వమునకు సంబంధించిన అస్పష్ట బ్రహ్మ లింగకము లగు (బ్రహ్మ బోధకములగు చిహ్నములు స్ఫుటతరముగ లేని) వాక్యములయొక్క సమన్వయమును ప్రదర్శింప నీ మూడవ పాదము ఆరంభింపబడుచున్నది.

వివరణము :- ముండకోపనిషత్తులో “యస్మిన్ ద్యౌః పృథివీ చాన్తరిక్షం మోతం మన స్సహ ప్రాణై శ్చ సర్వైః తమే వైకం జానథ ఆత్మాన మన్యా వాచో విముంచథ” ఏ వస్తువు నందు – పృథివ్యాది లోకత్రయాత్మమగు విరాట్పురుషుడున్నూ అవ్యాకృతమగు కారణతత్త్వమున్నూ కల్పింపబడి పడుగు పేకగ ప్రతిష్ఠించబడియుండెనో ఆ సర్వాధిష్ఠానభూతమగు ప్రత్యగభిన్న పదార్థమును మహావాక్యార్థ విచారలక్షణమగు శ్రవణాద్యుపాయములతో చక్కగ గ్రహించుడు. అనాత్మవిషయకములగు వాక్కులను పరిత్యజించుడు. ఇట్లు అనాత్మ వాగ్విసర్గపూర్వ కాత్మ సాక్షాత్కారము మోక్షమును అనగా అంతవిధురమై దుస్తరమగు సంసార సముద్రముయొక్క అవతలియొడ్డును పొందుటకు సుఖతరణ సాధనమగు సేతువు వంటిది అను నర్థము నిచ్చు వాక్యము కానవచ్చుచున్నది. ఈ వాక్యములో ద్యుభూమ్యాదులకు ఆయతనము=అధిష్ఠానముగా ప్రతిపాదింపబడిన వస్తువు

పరబ్రహ్మ వస్తువే అని నిశ్చయింపదగును కాని ప్రధానము అని గాని—వాయువు అని గాని—జీవుడు అని గాని నిశ్చయింప దగదు. ఏల యన ? ఈ వాక్యముననే "త మే వైకం జానథ ఆత్మానం...." అని సాక్షాత్తుగ పరబ్రహ్మను బోధించు ఆత్మశబ్దము కానవచ్చుచున్నది. ఇట్టి ప్రధానముగ చేతనమగు బ్రహ్మ వస్తువును బోధించు ఈ ఆత్మశబ్దమునుబట్టి ఆ ఆయతన వస్తువు బ్రహ్మయే యని తెలిసికొనదగును.

## 2. సూ : ముక్తోపసృప్య వ్యపదేశాత్

వివృతిః :- ముక్తోపసృప్య వ్యపదేశాత్=ముక్తైః — ఉప సృప్యం=ప్రాప్యం ముక్తోపసృప్యం—ముక్తోపసృప్యత్వ మిత్యర్థః- తస్య ముక్తోప సృప్యత్వస్య "తథా విద్వా న్నామరూపా ద్విముక్తః పరాత్పరం పురుష ముపైతి దివ్యం" ఇతి శ్రుత్యా నిర్దేశా దపి ద్యుభూమ్యాద్యాయతనం పరం బ్రహ్మైవ.

వివరణము :- ముక్తోపసృప్యము అనగా—ముక్తాత్మ లచే పొందదగినది యని యర్థము. ఈ ప్రకరణమునందే పైవాక్యములో "తథా విద్వా న్నామరూపా ద్విముక్తః పరాత్పరం పురుష ముపైతి దివ్యం" దూర దూర దేశములనుండి ప్రవహించి వచ్చిన గంగాయమునాది నదులు సముద్రమును చేరి తమ తమ నామరూపాదుల పరిత్యజించి సముద్ర భావమునే యెట్లు పొందు చున్నవో అట్లె బ్రహ్మాత్మైక్య విజ్ఞానముగల విద్వాంసుడు నామ రూపాది విశేషములనుండి విముక్తుడై సర్వకారణమగు అవ్యక్తము కంటె పరుడైన — పరిపూర్ణుడైన — స్వయం జ్యోతిస్వరూపుడైన— ఆనందస్వరూపుడైన పరమాత్మను ప్రత్యగాత్మగా పొంది (నిశ్చయించుకొని) యుండును. అని చెప్పుచు ఆ ఆయతన వస్తువునకు ముక్త పురుష ప్రాప్యత్వమును వర్ణించెను. కాన ద్యు భూమ్యాద్యాయతన వస్తువు పరబ్రహ్మయే.

## 3. సూ : నానుమాన మతచ్ఛబ్దాత్

వివృతిః :- అనుమానం=సాంఖ్యస్మృతి పరికల్పితం ప్రధానం న=ద్యుభూమ్యాద్యాయతనం భవితుం నార్హతి-కుతః ? అతచ్ఛబ్దాత్=తస్య=అచేతనస్య ప్రధానస్య ప్రతిపాదక శ్శబ్దః=తచ్ఛబ్దః న తచ్ఛబ్దః=అతచ్ఛబ్దః=ప్రధానవిరోధీ చేతనవాచీ శబ్దః "యస్సర్వజ్ఞ స్సర్వవిదిత్యాదిః - తస్మాత్ — ప్రధానబోధక శబ్దస్యాశ్రవణాత్ - ప్రత్యుత చేతనవాచినః ఇహ శ్రవణా చ్చ తదాయతనం న ప్రధానం కింతు బ్రహ్మైవేతి.

వివరణము :- అనుమానము అనగా సాంఖ్యశాస్త్ర ప్రసిద్ధమగు ప్రధానము - ఆ ప్రధానము ద్యు భూమ్యాద్యాయ తనము అని యనుటకు వీలులేదు—ఏల యన ? అతచ్ఛబ్దాత్= అనగా అచేతనమగు ప్రధానమును బోధించు శబ్దము=తచ్ఛబ్దము. అట్టిది కాని శబ్దము అతచ్ఛబ్దము. అనగా ప్రధాన విరోధియగు చేతన వాచి=చేతన వస్తుబోధకమగు శబ్దము "య సర్వజ్ఞ స్సర్వ విత్" సర్వజ్ఞము—సర్వవేత్త యను శబ్దము ఆ ప్రకరణములో గలదు. మరియు ప్రధానమును బోధించు శబ్దము కానవచ్చుట లేదు. కాన ఆ ఆయతన వస్తువు ప్రధానము అని అన వలను పడదు. చేతనమగు బ్రహ్మవస్తువే అని చెప్పవలయును.

## 4. సూ : ప్రాణభృచ్చ

వివృతిః :- ప్రాణభృత్ - చ=జీవోపి—న ద్యుభ్వాద్యాయ తనం-కుతః ? అంతఃకరణా ద్యుపాధిపరిచ్ఛిన్నస్య తస్య సర్వజ్ఞత్వా ద్య సంభవాత్.

వివరణము :- ప్రాణభృత్ = అనగా జీవుడు. ద్యు భూమ్యాధ్యాయతనము జీవుడు అని యనుటయు కుదురదు. ఏల యన ? అంతఃకరణా ద్యుపాధులతోగూడి పరిచ్ఛిన్న= పరిమితజ్ఞానశక్తితో విలసిల్లు జీవునకు ఆ ప్రకరణములో వర్ణింప

బడిన సర్వజ్ఞత్వ—సర్వవిత్త్వాదులు సంభవించవు. కనుక ద్యుభూమ్యాద్యాయతనము పరమాత్మయే

## 5. సూ : భేదవ్యపదేశాచ్చ

**వివృతిః :-** **ఇతించ**—భేదవ్యపదేశాత్=భేదేన భేదేస్య వా-వ్యపదేశః భేదవ్యపదేశః-తస్మాత్—"తమేవైకం జానథ ఆత్మానం" ఇతి పరమాత్మ శారీరయోః జ్ఞేయ జ్ఞాతృభావేన భేదస్య వ్యపదిష్టత్వా దపి ద్యుభ్వాద్యాయతనం న శారీరః—కింతు పరం బ్రహ్మైవ.

వివరణము :- మరియు భేదవ్యపదేశము అనగా వేరుగా వర్ణించుట యని యర్థము. ఆ వాక్యములో "....తమేవైకం జానథ ఆత్మానం...." ఆ అద్వితీయమైన పరమాత్మను తెలిసి కొనుడు అని బోధించుచు పరమాత్మను జ్ఞేయము=తెలిసికొనదగిన పదార్థముగాను—జీవుని తెలిసుకొనువానినిగాను ఇట్లు వేరుగ వర్ణింపబడియుండుట వలనను గూడ ద్యుభూమ్యాద్యాయతన వస్తువు జీవుడు కాదనియు—పరమాత్మయే అనియు—నిశ్చయింప దగును.

## 6. సూ : ప్రకరణాత్

**వివృతిః :-** ప్రకరణాత్="కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వ మిదం విజ్ఞాతం భవతి" ఇత్యేకవిజ్ఞానేన సర్వవిజ్ఞానోపక్రమా దిదం ప్రకరణం పరబ్రహ్మణ ఏవేతి గమ్యతే—న హి శారీరస్య విజ్ఞానాత్ సర్వవిజ్ఞానం సంభవతి. బ్రహ్మణస్తు సర్వకారణత్వాత్తత్ జ్ఞానాత్సర్వ విజ్ఞానం సంభవతి. తస్మాత్ ప్రకరణా దపి ద్యుభ్వాద్యాయ తనం న శారీరః.

వివరణము :- ప్రకరణ పర్యాలోచనము చేసి చూచినను ద్యుభూమ్యాద్యాయతనము జీవుడు అని యనుటకు వీలు కలుగదు. ఈ ప్రకరణము "కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వ మిదం విజ్ఞాతం భవతి"—ఏ ఒక్క వస్తువు తెలిసిన ఈ సమస్త

దృశ్యమును నిరవశేషముగ విజ్ఞాతము (తెలియబడినదియై) కాగలదు అని ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రస్తావముతో ఆరంభింపబడినది. సర్వ విజ్ఞాన సాధనమగు అవిజ్ఞానము అద్వితీయమగు పరబ్రహ్మయొక్క (బ్రహ్మను గూర్చిన) విజ్ఞానమే అనదగును గాని జీవాత్మయొక్క (జీవాత్మను గురించిన) విజ్ఞానము అనియనుటకు వీలులేదు. పరబ్రహ్మ వస్తువు సర్వకారణము గనుక తద్విజ్ఞానము సర్వవిజ్ఞాన హేతువు కాగలదు. మృద్వస్తు విజ్ఞానము మృత్కార్యములగు ఘటములయొక్క విజ్ఞానమునకు హేతువైన యట్లు. కాన నిట్టి యుపక్రమము (ఆరంభము)ను బట్టియు ద్యు భూమ్యాద్యాయతన వస్తువు పరమాత్మయే కాని జీవుడు కాదని తేలుచున్నది.

## ౭. సూ : స్థిత్యదనాభ్యాం చ

**వివృతిః :-** చ=అపిచ స్థిత్యదనాభ్యాం=ద్యుభ్వాద్యాయతనం ప్రకృత్య "ద్వా సువర్ణా సయుజా సఖాయా" ఇత్యత్ర స్థిత్యదనే నిర్దిశ్యేతే–"తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి "ఇతి కర్మఫలాదన ముచ్యతే 'అనశ్నన్నన్యో అభిచాకశీతి' ఇత్యౌదాసీన్యేన స్థితి రుచ్యతే—తాభ్యాం చ స్థిత్యదనాభ్యా మీశ్వరక్షేత్రజ్ఞౌ గృహ్యేతే–తథా చ కర్తృత్వేన భోక్తృత్వేన చ సర్వత్ర లోకే ప్రసిద్ధా జ్జీవాత్మనః పృథక్త్వేనాత్ర మన్త్రే ఈశ్వరస్య ప్రతిపాదనం యత్ క్రియతే తదేతత్ ద్యుభ్వాద్యాయతనత్వేన పరమాత్మనః ప్రకృతత్వే ఏవోపపద్యతే—అన్యథాత్ర క్షేత్రజ్ఞత్పరమాత్మనః పృథక్త్వకథన మప్రకృత మాకస్మికం చ స్యాత్ – అతో ద్యుభ్వాద్యాయతనం న శారీరః—కింతు పరం బ్రహ్మైవేతి సిద్ధం.

వివరణము :- మరియు — ద్యుభూమ్యాద్యాయతన వస్తువును గూర్చి ప్రస్తావనచేసి ఆ గ్రంథములో ఆ తరువాత "ద్వా సుపర్ణా సయుజా సఖాయా" అను మంత్రములో ఈశ్వరుని, క్షేత్రజ్ఞుడగు జీవాత్మను దేహమను వృక్షము

నాశ్రయించియున్న రెండు పక్షులుగా కల్పించి వర్ణించుచు "తయో రన్యః పిప్పలం స్వాద్వత్తి, అనశ్న న్నన్యో అభిచాకశీతి" అనుచు వారిలో నొకరు అనగా క్షేత్రజ్ఞుడగు జీవుడు కర్మఫలమును భుజించుచు నున్నాడని, మరియొకడగు ఈశ్వరుడు_ ఉదాసీన భావముతో నచటనుండెనని ఈశ్వర క్షేత్రజ్ఞులకు స్థితి= ఔదాసన్య స్థితియు_అదనము = కర్మఫలానుభవమును ప్రతిపాదింపబడి యుండెను. కర్తగా_భోక్తగా_సర్వత్ర ప్రసిద్ధమై యుండిన జీవాత్మకంటె వేరుగ నిచట ఈ ప్రకరణములోని మంత్రములో ఈశ్వరుని ప్రతిపాదించుట యనునది ద్యుభూమ్యాద్యాయతనముగ ప్రారంభములో వర్ణింపబడిన ఆ వస్తువు ఈశ్వరుడే అని బోధించుటకే అని చెప్పదగును. లేకున్న క్షేత్రజ్ఞునికంటె పరమాత్మను వేరుగ నిచట ఈ ద్యుభూమ్యాద్యాయతన వస్తువును ప్రతిపాదించు ప్రకరణములో వర్ణించుట అప్రకృతమును - ఆకస్మికమును కాగలదు. కాన ద్యుభూమ్యాద్యాయతన వస్తువు జీవుడు కాదనియు, పరమాత్మయే అనియు నిర్ణయింపదగును.

## భూమాధికరణమ్ - 2

### 8. సూ : భూమా సంప్రసాదా దధ్యుపదేశాత్

వివృతిః :- ఛాన్దోగ్యోపనిషది నారదసనత్కుమార సంవాదే శ్రూయతే—"భూమాత్వేవ విజిజ్ఞాసితవ్యః" ఇతి—"యత్ర నాన్య త్పశ్యతి....నాన్య ద్విజానాతి—స భూమా" ఇతి చ – భూమా= పూర్వోదాహృత వాక్యయో శ్శ్రూయమాణః యో భూమశబ్ద స్తత్ప్రతిపాద్యార్థః—పరమాత్మైవ—న ప్రాణః – భూమ శబ్దేన పరమాత్మైవోచ్యతే, న ప్రాణ ఇత్యర్థః – కుతః ? సంప్రసాదాత్=ప్రాణాత్= ప్రాణ స్యోపదేశాత్ అధి=అనన్తరం=ఊర్ధ్వం—ఉపదేశాత్="ఏష తు వా అతివదతి య స్సత్యే నాతివదతి" ఇతి సత్యశబ్దవాచ్యస్య పరమాత్మన ఉపదిశ్యమానత్వాత్.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తులో నారద సనత్కుమార సంవాద గ్రంథములో "భూమా త్వేవ విజిజ్ఞాసితవ్యః" అత్యంత విపులమైన సర్వోత్కృష్టమైన వస్తువేద్దియో అది విచారింపదగినది. బాగుగా తెలిసికొనదగినది. అని నారదమహర్షికి సనత్కుమారు లుపదేశించిరి. మరియు "యత్ర నాన్య త్పశ్యతి—నాన్య చ్ఛృణోతి—నాన్య ద్విజానాతి స భూమా" అను నీవాక్యములో అద్వితీయత్వమే ఆ భూమ వస్తువుయొక్క లక్షణము అనియు వివరించిరి. ఈ వాక్యములలో వినవచ్చుచున్న భూమశబ్ద ప్రతిపాద్యార్థము పరమాత్మయే అని చెప్పదగును కాని ప్రాణము అని చెప్ప వలనుపడదు. ఏల యన ? ఈ ప్రకరణములో నుత్కృష్ట వస్తువును ప్రతిపాదింపబూని నామము, వాక్కు, మనస్సు మొదలుకొని ప్రాణము వరకు కొన్ని పదార్థములను ఒకదానికంటె నొకటి యుత్కృష్ట వస్తువుగా చెప్పుచు ప్రాణ పదార్థమును చెప్పిన తరువాత "ఏష తు వా అతివదతి" అను వాక్యములో ఎవడు సత్యశబ్దవాచ్య పరమాత్మ వాదము (సత్య వస్తువే సర్వోత్కృష్టమని తెలిసి పలకనో) చేయునో వాడే అతివాది (ఉత్తముడు) అనియు (ప్రాణోపాసకు డట్లుకాదనియు) ఇట్లు పరమాత్మయొక్క ఉపదేశము చేయబడుచున్నది గనుక భూమ శబ్దార్థము ప్రాణమే అని యనుటకు వీలులేదు. పరమాత్మయే అని చెప్పవలయును.

[ఈ సూత్రములోని సంప్రసాద శబ్దమునకు—ప్రాణము అని అర్థమును గ్రహింపవలయును. సంప్రసాద శబ్దమునకు ముఖ్యార్థము సుషుప్తియని. సుషుప్తియందు ప్రాణము ఒక్కటియే జాగరూకమై వ్యాపారము చేయుచుండును. (తద్భిన్నములగు ఇంద్రియములు వగైరా అన్నియు వ్యాపార శూన్యములగును) కాన సంప్రసాద శబ్దముచేత నిచట ప్రాణము అను అర్థము లక్షణామర్యాదతో స్వీకరింపబడినది.]

## 9. సూ : ధర్మోపపత్తేశ్చ

వివృతిః :- చ=కించ ధర్మోపపత్తేః="యత్ర నాన్య త్పశ్య తి" ఇతి. "యో వై భూమా—తదమృతం" ఇత్యాదినా చ భూమ్ని శ్రూయమాణానాం సర్వవ్యవహారాభావ, అమృతత్వ—సత్యత్వ—సర్వగతత్వ-స్వమహిమప్రతిష్ఠితత్వ-సర్వాత్మకత్వాదీనాం ధర్మాణాం పరమాత్మన్యే వోపపద్యమానత్వా చ్చ భూమశబ్దోదితః పరమాత్మైవ, న ప్రాణ ఇత్యుచ్యతే.

వివరణము :- మరియు—భూమ పదార్థముయొక్క లక్షణ మును వివరించు "యత్ర నాన్య త్పశ్యతి నాన్య చ్ఛృణోతి...." అను వాక్యములో భూమ పదార్థమునందు దర్శన శ్రవణాది వ్యవహారము లేవియు నుండవని సర్వవిధ వ్యవహారాభావము వర్ణింపబడినది. ఇట్లే—"యో వై భూమా తదమృతం" అను వాక్యములో ఎయ్యది సర్వోత్కృష్ట—అద్వితీయ వస్తువో అయ్యది అమృతస్వరూపము అని అమృతత్వము వర్ణింపబడినది. ఇట్లే ఆ ప్రకరణములోని ఆ యా వాక్యములలో ఆ భూమ వస్తువు—సత్యమని—సర్వగతమని-స్వమహిమ ప్రతిష్ఠితమని (తనయందే తాను ప్రతిష్ఠింపబడి యున్నది గాని దానికి మరియొకటి ఆధార వస్తువుగ లేదని యర్థము) సర్వాత్మకమనియు వర్ణింపబడి యున్నది. ఇటు వర్ణింపబడిన సర్వవ్యవహారా భావ-సత్యత్వ-సర్వగతత్వ—స్వప్రతిష్ఠితత్వ—సర్వాత్మకత్వ రూపధర్మములు పరమాత్మయందే సంభవించునవి గనుక భూమ శబ్దార్థము పరమాత్మయే యని నిశ్చయింపబడుచున్నది. ప్రాణమునం దీ ధర్మములు సమన్వితములు కానేరవు.

### అక్షరాధికరణమ్ - 3

## 10. సూ : అక్షర మంబరాంతధృతేః

వివృతిః :- బృహదారణ్యకోపనిషది—గార్గి : యాజ్ఞవల్క్య సంవాదే శ్రూయతే—"ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్త్య

స్థూల మనణు" ఇత్యాది. తత్ర త్యాక్షరశబ్దా ర్థోత్ర విప్రియతే— అక్షరం=అత్ర త్యాక్షర శబ్దః పరం బ్రహ్మై వాభిధత్తే—న తు ప్రణవాత్మకం వర్ణ మితి— కుతః? అంబరాంతధృతేః=‘ఏతస్మి న్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ ప్రోత శ్చ’ ఇత్యాది నోపపాదిత పృధివ్యా ద్యాకాశాంత వికారజాత ధారణస్య పరబ్రహ్మ ణ్యేవ సంభవాత్.

వివరణము :- బృహదారణ్యకములోని గార్గియాజ్ఞవల్క్య సంవాదములో "ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివద న్త్యస్థూల మనణు" అను నీ వాక్యము భూత భవిష్య ద్వర్తమానము లను మూడు కాలముల యందును నుండు సమస్త ప్రపంచము నకు ఆధారమగు వస్తువెయ్యది యని గార్గి అడుగ యాజ్ఞవల్క్యుడు అవ్యాకృతాకాశము అని బదులు చెప్పెను. ఆ యాకాశమునకు గూడ ఆధారమైన దెద్దియని తిరిగి గార్గి ప్రశ్నింప యాజ్ఞవల్క్య నిచే చెప్పబడినది. స్థూలము కాక సూక్ష్మమును కాకయుండు ఆ అక్షరము సర్వప్రపంచాధార వస్తువు అని ఆ వాక్యముయొక్క అర్థము. ఈ వాక్యములో కానవచ్చు అక్షర శబ్దముచే పరబ్రహ్మయే చెప్పబడును గాని—ప్రణవాత్మకమగు వర్ణము చెప్పబడదు— ఏల యన? "ఏతస్మి న్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓత శ్చ ప్రోతశ్చ" ఓ గార్గి ఈ అక్షరమునందు సర్వ జగదాధార భూత మగు ఆకాశము ఓతప్రోతభావముతో (పడుగు పేకగ) ప్రతిష్ఠింప బడి యుండెను అని చెప్పుచు ఆ ప్రకరణములోని పైవాక్యము అక్షరవస్తువు పృథివి మొదలుకొని ఆకాశాంతము వరకు గల సమస్త కార్య జాతమును ధరించునది యని నిరూపించెను. అట్టి సర్వ జగద్ధారకత్వము పర బ్రహ్మయందే సంగతమగును కాన అక్షర శబ్దము బ్రహ్మబోధకమే యగును

## 11. సూ : సా చ ప్రశాసనాత్

**వివృతిః :- అంబరాన్తధారణం ప్రధాన స్యాపి సంభవే** దిత్యత ఆహ—సా—చ=సా=పూర్వోక్తాఅంబరాంతధృతిః—పరమేశ్వర

స్యైవ కర్మ—న ప్రధానస్య—కుతః— ప్రశాసనాత్="ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః" ఇత్యాదినా అక్షరస్య ప్రశాసన శ్రవణాత్–న హ్యచేతనం ప్రధానం కస్యాపి శాసితృ భవితు మర్హతి–అతః అక్షర మిహ పరమేశ్వర ఏవ, న ప్రధానం.

వివరణము :- వెనుక చెప్పబడిన ఆకాశాంత సర్వ జగద్ధారకత్వము ప్రధానమునకు సంభవించును గదా. కాన అక్షరశబ్దముచే ప్రధానము చెప్పబడరాదా అనగా సమాధానము చెప్పబడుచున్నది. ఆ చెప్పబడిన సర్వజగద్ధారకత్వము పరమాత్మకు సంబంధించిన కర్మయే. అన్యసంబన్ధి కర్మ కాదు. ఏల యన ? "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యా చంద్ర మసౌ విధృతౌ తిష్ఠతః" ఈ యక్షరముయొక్క శాసనము ననే సూర్య చంద్రులు ధరింపబడి యున్నారు. అను నీ వాక్యములో అక్షరమునకు శాసనము (అజ్ఞ) వర్ణింపబడినది. ప్రధానము జడము కాన నయ్యది దేనిని శాసింపజాలదు. కాన నిచట అక్షరమనగా చేతనుడగు పరమాత్మయే గాని ప్రధానము కానేరదు.

## 12. సూ : అన్యభావ వ్యావృత్తే శ్చ

వివృతిః :- చ = అపి చ అన్యభావవ్యావృత్తేః–అన్యస్య భావః = అన్యభావః - అన్యభావాత్ = వ్యావృత్తిః = అన్యభావ వ్యావృత్తిః. తతః=అన్యస్య = బ్రహ్మణో భిన్నస్య ప్రధానాదేః భావః=ధర్మః=స్వభావః=అచేతనత్వం–తస్మా దక్షరశబ్దవాచ్యస్య–వ్యావృత్తేః='తద్వా ఏత దక్షరం గార్గ్యదృష్టం ద్రష్టృ' ఇత్యాదినా వైలక్షణ్య ప్రతిపాదనాత్–అక్షరం ప్రధానం భవితుంనార్హతి–కింతు బ్రహ్మైవ.

వివరణము :- మరియు — 'తద్వా ఏత దక్షరం గార్గ్య దృష్టం ద్రష్టృ' ఓ గార్గి ! ఆ అక్షరము దేనిచేతను చూడ బడునది కాదు. కాని సర్వమును చూచునది. అను నిట్టి ఈ ప్రకరణము లోని వాక్యములలో అక్షర పదార్థమునకు బ్రహ్మ భిన్న పదార్థము

లగు ప్రధానాదులయందు గల అచేతనత్వమును తొలగించి తద్వైలక్షణ్యము ప్రతిపాదింపబడుచున్నది. కాన అక్షరశబ్దముచే ప్రధానము చెప్పబడుచున్నది యనుట యుక్తము కాదు. ద్రష్టృత్వము చూచుట యనునది అచేతనమగు ప్రధానమునకు సంభవించదు కదా. కాన అక్షరశబ్దము పరబ్రహ్మపరమే అని చెప్పవలయును.

## ఈక్షతి కర్మాధికరణమ్ - 4

## 13. సూ : ఈక్షతికర్మ వ్యపదేశా త్సః

వివృతిః :- ప్రశ్నోపనిషది శ్రూయతే—"యః పున రేతం త్రిమాత్రేణోమి త్యేతే నైవాక్షరేణ పరం పురుష మభిధ్యాయీత" ఇతి—సః=అత్ర వాక్యే అభిధ్యాతవ్యత్వే నోపదిష్ట స్స పరః పురుషః పరం బ్రహ్మైవ. న అపరం బ్రహ్మ హిరణ్యగర్భాఖ్యం. కుతః ? ఈక్షతికర్మవ్యపదేశాత్="స ఏతస్మా జ్జీవఘనా త్పరాత్పరం పురిశయం పురుష మీక్షతే" ఇతి వాక్య శేషే అభిధ్యాతవ్యస్య పుంసః ఈక్షతి కర్మత్వేన=దర్శన కర్మత్వేన వ్యపదేశస్య దర్శనాత్_ధ్యానేక్షణయో రేకవిషయత్వనియమా చ్చ. అతః క్రమముక్త్యర్థ మోంకారాలంబ నేన ధ్యాతవ్యః పురుషః పరమాత్మైవ నాన్య ఇతి సిద్ధమ్.

వివరణము :- ప్రశ్నోపనిషత్తులోని "యః పున రేతం త్రిమాత్రేణోమిత్యనే నైవాక్షరేణ పరం పురుష మభిధ్యాయీత" అను నీవాక్యములో ఎవడు—త్రిమాత్రమగు ఓంకార రూపమగు ప్రణవాక్షరముతో పరమగు ( ఉత్కృష్టమగు ) పురుషుని ధ్యానించునో అను ఒక ప్రసంగము చేయబడినది. ఇచట ధ్యాతవ్యముగా వర్ణింపబడిన పురుషుడు పరబ్రహ్మమేగాని హిరణ్యగర్భ రూపుడగు అపర బ్రహ్మయని యనుటకు వీలులేదు. ఏల యన ? ఆ ప్రకరణములోని యీ పైవాక్యములో " స ఏతస్మా జ్జీవఘనాత్పరాత్పరం పురిశయం పురుష మీక్షతే " ధ్యాతయగు నాతడు ఉత్కృష్టుడగు నిఖిల జీవ సమష్టిభూతుడగు

హిరణ్యగర్భునికంటె పరుడగు సమస్త ప్రాణి హృదయముల యందుండు వాడగు పురుషుని=పరబ్రహ్మను దర్శించును అని చెప్పబడి యుండెను. అభిధ్యాతవ్యముగా చెప్పబడిన పురుషుని ఇచట ఈక్షతికర్మగా=దర్శన కర్మగా అనగా సాక్షాత్కార విషయముగా వర్ణించియుండెను గనుక - ధ్యానము చేయబడిన వస్తువుయొక్క సాక్షాత్కారమే ధ్యానప్రయోగములలో నియమముగ సంభవించును గాని ధ్యానవిషయము ఒకటి సాక్షాత్కార విషయము మరియొకటి యగుట ఎన్నడును సంభవించదు. కాన నిచట క్రమముక్తికొఱకై ఓంకారావలంబనము (ప్రణవోపాసనము) ద్వారా ధ్యాతవ్యమైన వస్తువు పరమాత్మయే అని నిశ్చయింపదగును.

దహరాధికరణమ్ - 5

## 14. సూ : దహర ఉత్తరేభ్యః

**వివృతిః :-** ఛాన్దోగ్యోపనిషది "అథ యదిద మస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మి న్నంతరాకాశ స్తస్మిన్ యదంత స్తదన్వేష్టవ్యం తద్వావ విజిజ్ఞాసితవ్యం" ఇతి శ్రూయతే - దహరః=తత్ర దహరపుండరీకే యో దహరాకాశ శ్శ్రుత స్స పరమేశ్వర ఏవ. న భూతాకాశః-న వా జీవః - కుతః ? ఉత్తరేభ్యః= "యావాన్వా అయ మాకాశ స్తావా నేషోఽన్తర్హృదయే ఆకాశ ఉభే అస్మిన్ ద్యావాపృథివీ అంతరేవ సమాహితే-ఏష ఆత్మాఽపహత పాప్మా" ఇత్యాది నోత్తరత్ర శ్రూయమాణ వాక్య శేషగతేభ్యః- ప్రసిద్ధాకాశౌపమ్య - ద్యావాపృథి వ్యాధారత్వ-ఆత్మత్వ-అపహత పాప్మత్వాది రూపేభ్యో హేతుభ్యః.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తులోని "అథ యదిద మస్మిన్ బ్రహ్మపురే.... తద్వావ విజిజ్ఞాసితవ్యం" బ్రహ్మతత్త్వాభివ్యక్తి స్థానముగాన శరీరము బ్రహ్మపురము అని చెప్పబడును. అందుండు సర్వజన ప్రసిద్ధమగు దహరము=అల్ప పరిమాణము

గల హృదయ పద్మములోపల గల దహరాకాశము ముముక్షువు లగు వారిచే నన్వేషింపదగినది. విచారించి స్పష్టముగా తెలిసికొన దగినది యను నర్థము నిచ్చు వాక్యములో గల దహర శబ్దము అనగా దహరాకాశ శబ్దము పరబ్రహ్మ వస్తుబోధకమే. కాని భూతాకాశమును గాని జీవాత్మను గాని బోధించునది కాదు. ఏల యన ? ఉత్తర గ్రంథములోని "యావాన్ వా అయ మాకాశ స్తావా నేషోఽన్తర్హృదయే ఆకాశ....ఆత్మా అపహతపాప్మా" యీ వాక్యములో ఈ బాహ్యమగు ఆకాశమెంత పరిమాణము కలదియో హృదయ పుండరీకాన్తర్గత దహరాకాశమును అంత పరిమాణము కలదియే. ఈ ద్యులోకపృథివీ లోకములు రెండును దీనియందు ఇమిడియున్నవి. ఇది సర్వపాప విదూరమగు ఆత్మ వస్తువు—అని వర్ణింపబడినది. ఇచట వర్ణింపబడిన ప్రసిద్ధాకాశౌప మ్యము, (ఆకాశముతో పోల్చబడుట) ఉభయలోకాధారత్వము, ఆత్మత్వము, అపహత పాప్మత్వము (సర్వపాప విదూరత్వము) ఈ మొదలగు హేతువులనుబట్టి దహరాకాశ శబ్దము పరబ్రహ్మ పరమే అని నిశ్చయింపబడుచున్నది. భూతాకాశమునందును— జీవాత్మయందును ఈ ధర్మములు సంగతములు కావు గదా !

## 15. సూ : గతిశబ్దాభ్యాం తథా హి దృష్టం లింగం చ

వివృతిః :— గతిశబ్దాభ్యాం=గతిశ్చ—శబ్దశ్చ — గతిశబ్దౌ— తాభ్యాం — గతిశబ్దాభ్యాం—గతిః="ఇమాః సర్వాః ప్రజా అహరహర్గ చ్ఛన్త్య ఏతం బ్రహ్మలోకం న విందంతి." ఇత్యత్ర ప్రకృతం దహరం బ్రహ్మలోక శబ్దే నాభిధాయ సర్వేషాం జీవానాం ప్రత్యహం తద్విషయా గతి రుక్తా—తథా — శబ్దః=ప్రకృతే దహరే ప్రయుజ్య మానః జీవ — భూతాకాశావిషయకః బ్రహ్మలోకశబ్ద శ్చ—తాభ్యాం గతిశబ్దాభ్యాం దహరాకాశః పరం బ్రహ్మైవే త్యవగమ్యతే—హి= యస్మాత్ — తథా — దృష్టం=శ్రుత్యన్తరే ఛాన్దోగ్యేపి "సతా సోమ్య తదా సంపన్నో భవతి" ఇతి జీవస్య అహరహః బ్రహ్మలోకగమనం

దృష్టం=వర్ణితం దృశ్యతే - లింగం - చ=బ్రహ్మలోకశబ్దస్య బ్రహ్మైవ లోకః ఇతి వ్యుత్పత్తి పరిగ్రహే జీవానాం ప్రత్యహం తత్ర గమనం యుజ్యత ఏవ. జీవానాం ప్రత్యహం సుషుప్తౌ ఉపాధ్యపగమె బ్రహ్మప్రత్యేవ గమన ముపపద్యతే సర్వేషామపి జీవానాం స్వరూప భూతత్వా ద్బ్రహ్మణః - బ్రహ్మణో లోకః బ్రహ్మలోకః ఇతి వ్యుత్పత్తి మాశ్రిత్య బ్రహ్మలోకశబ్దస్య హిరణ్యగర్భలోకః ఇత్యర్థ కథనం తు నోప పద్యతే - జీవానాం ప్రత్యహం సమష్ట్యుపాధిక హిరణ్యగర్భ లోకం ప్రతి గమనే మాగమనం వా సర్వథా న సంభవతి తతశ్చ జీవానా మనుదిన గమనరూపా ల్లింగా చ్చ దహరాకాశః పరమా త్మైవేతి.

వివరణము :- ఈ దహరవిద్యా ప్రకరణములోని పై గ్రంథములోని "ఇమా స్సర్వాః ప్రజా అహరహ ర్గచ్ఛ న్త్య ఏతం బ్రహ్మలోకం న విందన్తి" యీ వాక్యము ప్రకృతమగు దహరా కాశమును బ్రహ్మలోక శబ్దముతో ననువదించి చెప్పి ఈ సమస్త ప్రజలును (ప్రాణులును) దిన దినమును సుషుప్త్యవస్థయంటు దీనిని చేరుచున్న వారగుచున్నను దీనినిగూర్చి తెలిసికొనలే కున్నారు. అని చెప్పుచు సమస్త జీవాత్మలకు దహరాకాశమును గూర్చిన గతిని (గమనమును) వర్ణించుచున్నది. ఇట్టి గతియు, జీవాత్మనుగాని—భూతాకాశమును గాని బోధింపజాలని పై వాక్యములోని బ్రహ్మలోక శబ్దమున్నూ దహరాకాశ శబ్దము పరబ్రహ్మపరమే అని సూచించుచున్నవి ఛాన్దోగ్య శ్రుతియందు గూడ "సతా సోమ్య తదా సంపన్నో భవతి" అను వాక్యము తదా=సుషుప్తి సమయమున జీవుడు సద్రూపమగు బ్రహ్మతో నేకీభావము నొందుచున్నాడు అని చెప్పుచు జీవులకు దినదినము బ్రహ్మలోక గమనమును వర్ణించుచున్నది. బ్రహ్మలోక శబ్దము నకు "బ్రహ్మైవ లోకః" బ్రహ్మలోకః అను వ్యుత్పత్తి ననుసరించిన బ్రహ్మయనియె అర్థము లభించుచున్నది బ్రహ్మ వస్తువునుగూర్చి జీవులకు ప్రత్యహము సుషుప్తియందు గమనము యుక్తమే

యగును. సుషుప్తి కాలమునందు జీవులకు స్థూల సూక్ష్మోపాధు లవగతములు కాగా (స్థూల సూక్ష్మ దేహములయందలి తాదాత్మ్యాభిమానము విస్మృతము కాగా) బ్రహ్మవస్తువు సమస్త జీవులకును స్వరూపమే గనుక బ్రహ్మనుగూర్చి గమనము యుక్తమే యగును. బ్రహ్మలోక శబ్దమునకు "బ్రహ్మణో లోకః" బ్రహ్మలోకః అను వ్యుత్పత్తి చెప్పినచో బ్రహ్మయొక్క లోకము హిరణ్య గర్భలోకము అని అర్థ మేర్పడును. ఆ అర్థము నిట స్వీకరింపరాదు. జీవులకు సమష్ట్యుపాధికుడగు హిరణ్యగర్భుని లోకమును గూర్చి దినదినమును గమనా గమనములు సంభవించవు గదా! పై వాక్యములో వర్ణింపబడిన జీవులయొక్క అనుదిన గమనా గమనములను లింగము (చిహ్నము) ను బట్టియు దహరాకాశము పరబ్రహ్మపరమే అని నిర్ణయింపదగును.

## 16. సూ : ధృతేశ్చ మహిమ్నోఽస్యాస్మిన్నుపలబ్ధేః

వివృతిః :- చ=కించ — ధృతేః="అథ య ఆత్మా స సేతు ర్విధృతిః" ఇతి వాక్యే శ్రుతా యా విధృతిః=సర్వజగద్ధారణం — తస్యా ర్ధారకః పరమేశ్వర ఏవేతి వక్తవ్యం—అస్య—మహిమ్నః= అత్ర శ్రుతస్య సర్వజగద్ధారణ లక్షణస్య మహిమ్నః=సామర్థ్యస్య— అస్మిన్=పరమాత్మ న్యేవ — ఉపలబ్ధేః="ఏష భూతపాల ఏష సేతు ర్విధరణః" ఇతి శ్రుత్యన్తరే ప్యుపలబ్ధే రపి—దహరాకాశః పరమాత్మైవ.

వివరణము :- మరియు ఈ ప్రకరణములో "అథ య ఆత్మా స సేతు ర్విధృతిః" ఆత్మరూపమగు నీ దహరాకాశము సమస్త లోకములను, వర్ణాశ్రమాది ధర్మములను సాంకర్యము పొందనీయక ధరించి కాపాడుచున్నది అని దహరాకాశముయొక్క మహాత్మ్యము వర్ణింపబడినది. ఇటు వర్ణింపబడిన ఈ సర్వ జగద్ధారణ రూపమగు మహాత్మ్యము పరమాత్మ యందుండునని "ఏష భూతపాల ఏష సేతు ర్విధరణః" అని శ్రుత్యంతరమునను

కాన వచ్చు చున్నది. కానను దహరాకాశ శబ్దము పరమాత్మ పరమే యని నిశ్చయింపదగును.

## 17. సూ : ప్రసిద్ధేశ్చ

**వివృతిః :-** చ=అపిచ - ప్రసిద్ధేః="ఆకాశో హ వై నామ రూపయో ర్నిర్వహితా" - "సర్వాణి హ వా ఇమాని భూతా న్యాకాశా దేవ సముత్పద్యన్తే" ఇత్యాదిశ్రుతి ష్వాకాశశబ్దస్య పరమేశ్వరే ప్రసిద్ధిదర్శనా చ్చ—దహరాకాశః పరమాత్మైవ.

వివరణము :- మరియు ఆకాశ శబ్దము భూతాకాశము నందు రూఢమైనను—"ఆకాశో హ వై నామరూపయో ర్నిర్వహితా" నామరూపాత్మక నిఖిల ప్రపంచ నిర్వహణకర్త ఆకాశమే కదా అను చెప్పు ఈ శ్రుతివాక్యములోను - "సర్వాణి హ వా ఇమాని భూతా న్యాకాశా దేవ సముత్పద్యన్తే" ఈ సమస్త భూతములును (ఆకాశ వాయ్వాదులు) ఆకాశమునుండియే ఉత్పన్నములగుచున్నవి యని చెప్పు ఈ శ్రుతివాక్యములోను—ఆకాశ శబ్దము పరమాత్మయను నర్థములో వాడబడియుండుట ప్రసిద్ధము. కాన దహరాకాశ మనగా పరమాత్మయే.

## 18. సూ : ఇతరపరామర్శా త్స ఇతి చేన్నాసంభవాత్

**వివృతిః :-** ఇతరపరామర్శాత్="అథ య ఏష సంప్రసాదో஽స్మా చ్ఛరీరా త్సముత్థాయ పరం జ్యోతి రుపసంపద్య స్వేన రూపే ణాభి నిష్పద్యతే" ఇతి దహరవాక్యశేషే సంప్రసాదశబ్దేన— ఇతరస్య=జీవస్య—పరామర్శాత్=పరామర్శస్య దర్శనాత్—సః= దహరః జీవ ఏవ - ఇతి—చేత్,= ఇత్యుచ్యతే చేత్—న = తన్నోపపద్యతే—దహరో న జీవ ఇత్యర్థః—కుతః? అసంభవాత్ = ప్రసిద్ధాకాశౌపమ్య - అపహత పాప్మత్వాదీనాం ధర్మాణాం వాక్యశేషగతానా ముపాధిపరిచ్ఛిన్నే జీవే అసంగతత్వా ద్దహరాకాశః పరమాత్మైవ.

**వివరణము :-** ఉత్తర ప్రకరణములోని "అథ య ఏష సంప్రసాదో஽స్మా చ్ఛరీరాత్సముత్థాయ" అను నీ వాక్యములో

సంప్రసాద శబ్దముతో పరమాత్మకంటె నితరుడగు జీవాత్మను పరామర్శించి అతడు ఈ శరీరమునుండి సముత్థానమును పొంది= స్థూల సూక్ష్మకారణ దేహములనుండి వివేచనముచేసి తనను వేరుపరచుకొని ఆ వివేచన చేయబడిన ఆత్మను=తనను తనకు నిజస్వరూపమైన బ్రహ్మ స్వరూపునిగా నిశ్చయించుకొని= సాక్షాత్కరించుకొని ఆ ప్రత్యగభిన్న పరంజ్యోతిని పొందును అని వర్ణింపబడినది. ఈ వాక్యములో జీవ పరామర్శము కలదు గాన దహరాకాశ మనగా జీవుడే అని యనుట కుదురదు. ఏల యన ? ఈ ప్రకరణములోని వాక్యశేషములలో ప్రతిపాదింపబడిన ప్రసిద్ధాకాశౌపమ్య – అపహతపాప్మత్వాది ధర్మములు ఉపాధి పరిచ్ఛిన్నుడైన జీవునియందు సంభవించ నేరవు గనుక – కాన దహరాకాశమనగా పరమాత్మయే.

## 19. సూ : ఉత్తరా చ్చే దావిర్భూత స్వరూప స్తు

వివృతిః :– అపహతపాప్మత్వాది ధర్మాణాం జీవే సంభవ మాశంక్య పరిహరతి – ఉత్తరాత్=దహరవిద్యాయా ఉత్తరస్మాత్ ప్రజాపతివిద్యాగతాత్ “య ఏషోఽక్షిణి పురుషో దృశ్యతే ఏష ఆత్మేతి హోవాచ” – ఇత్యాదినా జీవవిషయతయా నిశ్చితాత్ “య ఆత్మాఽపహతపాప్మా” ఇత్యాదేః ప్రాజాపత్యవాక్యాత్ జాగ్రదా ద్యవస్థాపన్నే జీవే అపహతపాప్మత్వాదీనాం సంభవాత్ – దహరాకాశో జీవ ఏవ – చేత్=ఇత్యుచ్యతేచేత్ – ఆవిర్భూత స్వరూపః – తు=తత్రాపి ప్రాజాపత్యవాక్యే వ జై వేన రూపేణ జీవో వివక్షితః. కింతు–ఆవిర్భూతం= పారమార్థికం రూప మస్యేతి ఆవిర్భూత స్వరూపః – నిరస్తోపాధి సంబద్ధ ఇత్యర్థః – తత్త్వమస్యాది వాక్యజన్యా పరోక్ష జ్ఞానేన నిరస్త నిఖిలాజ్ఞాన తత్కార్య శ్శుద్ధచిన్మాత్ర ఏవ జీవో వివక్షితః – స తు బ్రహ్మైవ. తస్యతు భూతపూర్వగత్యా జీవ ఇతి వ్యవహారః. పరమార్థత స్తు సః అవ్యవహార్యం బ్రహ్మైవ. తస్మా ద్దహరవాక్యే జీవ శంకా న కర్తవ్యా.

వివరణము :- దహర విద్యాప్రకరణము తరువాతిది యగు ప్రాజాపత్య విద్యాప్రకరణ గతమగు "య ఏషోఽక్షిణి పురుషో దృశ్యతే ఏష ఆత్మేతి హోవాచ" నేత్రమునందు గోచరించు ఈ పురుషుడు ఆత్మ యని చెప్పుచు స్పష్టముగా జీవ స్వరూపమును వర్ణించుచున్న ఈ వాక్యములలో జాగ్రదాద్యవస్థాపన్న జీవునకు అపహత పాప్మత్వాది (సర్వ పాప సంబన్ధ విధురత్వాది) ధర్మములు వర్ణింపబడియున్నవి కనుక దహరాకాశమనగా జీవుడే అని యనుట యుక్తము కాదు. కారణమేమి యన — ఆ ప్రాజాపత్య వాక్యములో జీవుడు జీవసంబంధమైన (జైవ) రూపముతో వర్ణింపబడి యుండలేదు. అచట ఆవిర్భూత స్వరూపుడగు జీవుడు వర్ణింపబడియున్నాడు. ఆవిర్భూతస్వరూపుడు అనగా అవిద్యకములగు స్థూల సూక్ష్మకారణ రూపోపాధులతో సంబంధమును తొలగించుకొని వివేచన చేయబడి సాక్షాత్కరించు కొనబడిన పారమార్థిక బ్రహ్మస్వరూపము గల జీవుడని యర్థము. తత్త్వమస్యాది మహా వాక్యార్థ విచారజన్యాపరోక్ష సాక్షాత్కారము చేత నిరసింపబడిన (తొలగిపోయిన) అజ్ఞానము, ఆ అజ్ఞాన కార్యమగు ద్వైతప్రపంచము గలవాడై శుద్ధ చిన్మాత్రుడగు జీవుడే అచట ఆ ప్రాజాపత్య వాక్యములో వర్ణింపబడుచున్నవాడు. అతడు బ్రహ్మయే, కాని అతనికి జీవపదముతో వ్యవహారము "భూతపూర్వగత్యా" (వెనుకటి వాడుకనుబట్టి) అని చెప్ప వలయును. యథార్థస్థితిలో అతడు ఆ వ్యవహార్యమగు (ఏవిధమైన వ్యవహారమునకు సంబంధించని) పరబ్రహ్మయే. కాన దహర వాక్యమున జీవుడు చెప్పబడుచున్నాడనుట యుక్తము కాదు.

## 20. సూ : అన్యార్థ శ్చ పరామర్శః

**వివృతిః :-** పరామర్శః "అథ య ఏష సంప్రసాదః" ఇతి దహర వాక్యశేషే యో జీవపరామర్శః కృత స్సః — అన్యార్థః — చ=

పరమేశ్వర ప్రతిపాదనార్థః—జాగ్రత్స్వప్నయో ర్శ్రాంతస్య జీవస్య యదుపసంపత్త్యా స్వరూపసుఖావిర్భావో భవతి—యద్విజ్ఞానా చ్చ సకలానర్థ నివృత్తి పూర్వక పరమానందలక్షణ మోక్షప్రాప్తి శ్చ భవతి—స పరమేశ్వర ఇత్యుపపాదనార్థ ఇతి యావత్

వివరణము :- దహర విద్యాప్రకరణములోని "అథ య ఏష సంప్రసాదః....." అను నీవాక్యములో సంప్రసాద శబ్దముతో జీవాత్మ పరామర్శ చేయబడినది గదా! దహరాకాశ శబ్దము పరమాత్మ పరమే యన్నచో ఈప్రకరణములో జీవ పరామర్శ యేల చేయబడినది యను శంకకు సమాధాన మిందు ప్రతిపాదింప బడుచున్నది. ఆ పరామర్శము అన్యార్థము. అనగా పరమేశ్వర ప్రతిపాదనార్థమే. అనగా జాగ్రత్స్వప్నావస్థలయందు అలసి పోయిన జీవునకు ఏ వస్తువుతో నేకీభావము లభింపగా తనకు సహజ స్వరూపమేయగు సుఖాభివ్యక్తి లభించునో—ఏ వస్తువు యొక్క విజ్ఞానమువలన సంసారరూప సకలానర్థ నివృత్తిపూర్వక పరమానంద స్వరూపమగు మోక్షసామ్రాజ్యము లభించునో ఆ వస్తువు పరమాత్మయే అని ఉపపాదనము చేయుటకు అని భావము.

## 21. సూ : అల్పశ్రుతే రితి చే త్తదుక్తమ్

వివృతిః :- అల్పశ్రుతేః="దహరోస్మి న్నంతరాకాశ" ఇతి ఆకాశ స్యాల్పత్వ శ్రవణా న్న దహరాకాశస్య పరమాత్మత్వం—కింతు జీవత్వ మేవ—ఇతి—చేత్=ఇత్యుచ్యతే చేత్—తదుక్తమ్=తత్ర సమాధాన ముక్తం—"అర్భకౌకస్త్వాత్" ఇత్యత్ర ధ్యానార్థం విభో రపి బ్రహ్మణః అల్పత్వ వ్యపదేశోఽవకల్పత ఇతి. తస్మా ద్దహరః పరమాత్మైవ.

వివరణము :- "దహరోస్మి న్నన్త రాకాశ" అను ఈ దహర వాక్యములోని దహర శబ్దమునకు అల్పము అని అర్థము—కాగా దహరాకాశము అనగా అల్పమైన ఆకాశము అని అర్థము ఏర్పడుచున్నది. ఆకాశ శబ్దమునకు ఆ—కాశతే=అంతటను

ప్రకాశించునది అను వ్యుత్పత్తి మొదలగు హేతువుల ననుసరించి పరమాత్మ పరత్వము నంగీకరించిన సర్వవ్యాపకుడగు పరమాత్మ అని అర్థము వచ్చును. అతనికి అల్పత్వవర్ణనము ఉపపన్నము కాదు. కాన దహరాకాశమనగా జీవుడనుట యుక్తము అని యనినచో దానికి "అర్భకౌకస్త్వాత్...." అను సూత్రములో ధ్యానము కొఱకై సర్వవ్యాపకుడైన పరమాత్మకు అల్పత్వ వర్ణనము యుక్తమే యగునని సమాధానము చెప్పబడెను. కాన దహరాకాశ మనగా పరమాత్మయే అనుట యుక్తము.

## అనుకృత్యధికరణమ్ - 6

## 22. సూ : అనుకృతే స్తస్య చ

వివృతిః :- ముండకోపనిషది శ్రూయతే—"న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతో భాంతి కుతోఽయ మగ్నిః । తమేవ భాంత మనుభాతి సర్వం తస్య భాసా సర్వ మిదం విభాతి" ఇతి. తత్ర సర్వజగద్భాసకతయా ప్రతీయమానం వస్తు బ్రహ్మైవ. నతుకశ్చి త్తేజో విశేషః—కుతః — అనుకృతేః—అనుకరణాత్—అను భావాత్—"తమేవ భా న్త మనుభాతి సర్వం" ఇత్యుక్తాత్ — సర్వస్య తదనుసారి ప్రకాశాత్—తస్య—చ—"తస్య భాసా సర్వ మిదం విభాతి" ఇతి సూర్యాదే స్తద్ధేతుక ప్రకాశోక్తే శ్చ సర్వజగదవ భాసకం తద్వస్తు బ్రహ్మైవ.

వివరణము :- ముండకోపనిషత్తులో "నతత్ర సూర్యో భాతి న....సర్వ మిదంవిభాతి" అను వాక్యము కలదు. అందు ఒకానొక వస్తువును తచ్ఛబ్దముతో పరామర్శించి ఆ వస్తువును సర్వార్థావభాసకులుగ ప్రసిద్ధినొందియున్న సూర్య చన్ద్ర నక్షత్రాదులుగాని, అగ్నిగాని ప్రకాశింపజేయలేరనియు ఆ వస్తువు తాను స్వయముగ ప్రకాశించుచుండ దాని ననుసరించి ఈ సూర్య చన్ద్రాది సర్వ పదార్థములును భాసించుచున్నవనియు—దాని యొక్క ప్రకాశముచేతనే ఈ సమస్తదృశ్య ప్రపంచమును

ప్రకాశించుచున్నదనిన్నీ వర్ణింపబడియున్నది. ఇటు వర్ణింపబడిన సర్వజగద్భాసక వస్తువు పరబ్రహ్మయే గాని ఒక భౌతికతేజః పదార్థము కాదు. ఏల యన ? "త మేవ భాన్త మనుభాతి సర్వం" అని అది స్వయముగ భాసించుచుండ దాని ననుసరించి సూర్య చన్ద్రాదులు భాసించుచున్నారనే సూర్య చంద్రాదులకు అనుభానము—ఆ వస్తువు ననుసరించి భాసించుటయేదుట వర్ణింపబడినది. మరియు " తస్య భాసా సర్వ మిదం విభాతి " అని సర్వ ప్రపంచమును ఆ వస్తువుయొక్క ప్రకాశమునవనే ప్రకాశించుచున్నది అని వర్ణింపబడినది. ఇట్టి సర్వ జగదవభాసకముగ వర్ణింపబడిన ఆ వస్తువు పరబ్రహ్మయే గాని భౌతిక తేజః పదార్థము కాదు.

## 23. సూ : అపి చ స్మర్యతే

**వివృతిః :—** అత్రార్థే స్మృతి సంవాదం దర్శయతి—అపి-చ—కించ స్మర్యతే—అయమేవార్థః 'నతద్భాసయతే సూర్యో నశశాంకో నపావకః । యద్గత్వా న నివర్తన్తే తద్ధామ పరమం మమ'— ' యదాదిత్యగతం తేజో జగ ద్భాసయతేఽఖిలం య చ్చన్ద్రమసి య చ్చాగ్నౌ త త్తేజో విద్ధి మామకం" ఇత్యాదినా భగవద్గీతాసు స్మర్యతే—ప్రతిపాద్యతే. అత స్సర్వావభాసకం తద్వస్తు బ్రహ్మైవ.

వివరణము :— ఈ సూత్రములోని విషయముపట్ల స్మృతి సమ్మతి ప్రదర్శింపబడుచున్నది. "న తద్భాసయతే సూర్యో.... పరమం మమ"—"యదాదిత్యగతం తేజో....విద్ధి మామకం" ఈ భగవద్గీతా వాక్యములలో ఆ పరమాత్మ వస్తువును సూర్య చంద్రాదులు ప్రకాశింపజేయలేరని చెప్పుచు పరమాత్మ వస్తువు అన్యభాస్యము కాదనియు—సూర్య చంద్రాదులయందు గల సర్వజగదవభాసక తేజస్సు పరమాత్మ తేజస్సే గాని యన్యము కాదనిన్నీ వివరింపబడినది. కాన ఆ సర్వావభాసక వస్తువు పరమాత్మయే గాని యన్యము కానేరదు.

## ప్రమితాధికరణమ్ - 7

### 24. సూ : శబ్దా దేవ ప్రమితః

వివృతిః :- కఠల్లీషు శ్రూయతే—అంగుష్ఠమాత్రః పురుషో మధ్యే ఆత్మని తిష్ఠతి" ఇతి. ప్రమితః—ఏత ద్వాక్యోక్తః అంగుష్ఠ మాత్రః పురుషః ప్రత్యగభిన్నః పరమాత్మైవ — న జీవః—కుతః ? శబ్దాత్—ఏవ—"ఈశానో భూతభవ్యస్య" ఇతి భూత, భవ్య సర్వ విషయక నిరంకు శేశితృత్వ ప్రతిపాదకా చ్ఛబ్దాత్—శ్రుతివాక్యాదేవ— న చాస్య పురుషస్య పరమాత్మ త్వే అంగుష్ఠ మాత్రత్వం విరుధ్యతే ఇతి వ క్తవ్యం — అంగుష్ఠమాత్ర జీవానువాదేవ తస్య జీవస్య బ్రహ్మ భేదబోధనపరత్వా దస్య వాక్యస్య.

వివరణము :- కఠవల్లియందు "అంగుష్ఠమాత్రః పురుషో మధ్యే ఆత్మని తిష్ఠతి" పురుషః=పరిపూర్ణుడైన ఆ పురుషుడు అంగుష్ఠ పరిమాణము గలవాడై దేహమధ్యమునందు (అంగుష్ఠము అనగా బొటనవ్రేలు — అంత పరిమాణముగల హృదయ ప్రదేశమున) ఉండెను. అను నొక వాక్యము గలదు. ఈ వాక్యమున అంగుష్ఠ మాత్రుడుగ వర్ణింపబడిన పురుషుడు పరమాత్మయే అని చెప్ప వలయునుగాని జీవుడు అని చెప్పవలను పడదు. ఏల యన ? "ఈశానో భూతభవ్యస్య" అను ఈ ప్రకరణములోని పైవాక్యములో భూతాది కాలత్రయమునందుగల సర్వప్రపంచమును నియమించు వాడాతడు అని సర్వలోక నియామకత్వము వర్ణింపబడినది. అట్టి ఆ పురుషుడు పరమాత్మయే అని నిర్ణయింపబడుచున్నది.

ఆ పురుషుడు పరమాత్మయే యగుచో అంగుష్ఠమాత్రుడు అని చెప్పుట యెట్లు పొసగును. పరమాత్మ సర్వవ్యాపకుడు గదా ! అనినచో—అది దోషము కాదు. అంగుష్ఠమాత్రుడగు జీవుని అంగుష్ఠమాత్ర పదముతో ననువదించి యా జీవునకు బ్రహ్మాభిన్నత్వమును బోధించుటయందే ఈ వాక్యమునకు తాత్పర్యము గాన నిట్లు చెప్పబడినది. కనుక దోషము లేదు.

**25. సూ : హృద్యపేక్షయా తు మనుష్యాధికారత్వాత్**

వివృతిః :– హృది–అపేక్షయా=సర్వగతస్యాపి పరమాత్మనః హృదయే అవస్థానం అపేక్ష్య అంగుష్ఠమాత్రత్వ ముచ్యతే–వంశపర్వాపేక్షయా ఆకాశ స్యారత్నిమాత్రతోక్తి రివ–ప్రతిప్రాణిభేదం తద్ధృదయ పరిమాణానా మనవస్థితత్వా త్కథం హృదయస్థిత్యపేక్షయా ప్యంగుష్ఠ మాత్రత్వ ముచ్యత ఇతి చేత్—మనుష్యాధికారత్వాత్–శాస్త్రస్య—అర్థిత్వా దిభి ర్మనుష్యా నేవాధికృత్య శాస్త్రస్య ప్రవృత్తత్వాత్–మనుష్యాణాం చ నియత పరిమాణః కాయః–వ చ వర్తిత స్తి పరిమితః స్వహస్తమానేన–నియతపరిమాణ మేవ చైషాం హృదయం అంగుష్ఠపరిమితం—అతోమనుష్యాధికారత్వా చ్ఛాస్త్రస్య హృదయావస్థానాపేక్షయా అంగుష్ఠమాత్రత్వ ముపపన్నం పరమాత్మనః.

వివరణము :– పరమాత్మ సర్వగతుడైనను హృదయ స్థానమునందలి అతని యునికినిబట్టి పరమాత్మకు అంగుష్ఠమాత్రుడను వ్యవహార మిచట చేయబడుచున్నది. సర్వగతమగు ఆకాశమును ఒక వెదురుబొంగుయొక్క ఒక కణుపులోని ఉనికిని బట్టి ఆకాశము అరత్ని మాత్రము (మూరెడు పొడవైనది) అని చెప్పుచున్నట్లు—మనుష్య పశ్వాది ప్రాణులలో ప్రాణిభేదము ననుసరించి వారి వారి హృదయముల పరిమాణములు (కొలతలు) అవ్యవస్థితములుగ (హెచ్చు తగ్గులుగ) నుండును గదా హృదయము నందుండుటనుబట్టి అంగుష్ఠమాత్రుడు అని యనుట మాత్ర మెట్లు పొసగును అని యనినచో–ఆ ప్రశ్నకు మనుష్యాధి కారత్వాత్ అని సమాధానము సూత్రములో చెప్పబడినది అనగా విధినిషేధాది రూపమగు శాస్త్రమునందు మానవులకే అధికారము గాని తదితర ప్రాణులకు లేదు గనుక అని. శాస్త్రోక్త కార్యముల నాచరింపదగు సామర్థ్యము, తత్ఫలాభి కాంక్ష మొదలగు అధికార కారణములు మనుజులకే సంభవించును గనుక శాస్త్రమునందు మానవులకే అధికారము. మానవుల దేహము వారి వారి కొలతల

ననుసరించి సప్తవితస్తి పరిమితముగ నుండును. (అనగా వారి వారి జానతో ఏడు జానల పొడవుగల్గి మానవ దేహము నియత పరిమాణము కలదియై యుండును.) అట్లె వారి వారి హృదయము లును నియతముగ తత్తదంగుష్ఠ పరిమితముగనే యుండును. ఆ కారణమున శాస్త్రమునందు మానవులే అధికృతులు గాన వారి హృదయ పరిమాణానుసార మచటనుండెడు పరమాత్మకు అంగుష్ఠ మాత్రత్వ వర్ణన ముపపన్నమే యగును.

## దేవతాధికరణమ్ - 8

## 26. సూ : తదుపర్యపి బాదరాయణః "స్సంభవాత్"

వివృతిః :- శాస్త్రస్య మనుష్యాధికారత్వోక్త్యా దేవాదీనాం నాస్తి బ్రహ్మవిద్యాయా మధికార ఇత్యాయాతి—తత ఉచ్యతే— తదుపరి—అపి—తేషాం మనుష్యాణా ముపరి యే దేవాదయ స్తా నప్యధికరోతి శాస్త్రం బ్రహ్మవిద్యా విషయం న మనుష్యా వేవేతి నియమః - ఇతి బాదరాయణః—బాదరాయణ ఆచార్యో మన్యతే— కుతః ? సంభవాత్—య దధికారే కారణం ఫలార్థిత్వం—విగ్రహాది మత్త్వం—శాస్త్రార్థ జ్ఞానవత్త్వాది—విద్యా—అనుష్ఠానసామర్థ్యం— అప్రతిషేధ శ్చ—ఇత్యేతద్యదేవాది ష్వపి సంభవాత్—దేవానా మప్యస్తి తత్రాధికారి తేతి సిద్ధం.

వివరణము :- శాస్త్రము మనుష్యాధికారికము అని చెప్పుటతో దేవాదులకు బ్రహ్మ విద్యయం దధికారము లేదు అని యేర్పడుచున్నది. కాన నీ సూత్రమును చెప్పుచున్నారు. మనుష్యులకంటె పైవారగు దేవతలు మొదలగు వారికిని బ్రహ్మ విద్యారూప శాస్త్రమునం దధికారము కలదు. మనుష్యులకు మాత్రమే అను నియమము లేదు అని బాదరాయణాచార్యుల వారు తలంచుచున్నారు. కారణమేమి యనగ? విద్యా ఫలార్థిత్వము (విద్యాఫలాభికాంక్ష) [illegible] దేహాది (విగ్రహాది) మత్త్వము — శాస్త్రార్థజ్ఞానవత్త్వాది — విద్యా—

అనుష్ఠాన సామర్థ్యము—నిషేధము లేకుండుట యను అధికారి కారణములుగా నిర్ణయింపబడిన ధర్మములన్నియు దేవాదులకును సంభవించును గాన దేవాదులకు గూడ బ్రహ్మవిద్యారూప శాస్త్రము నందధికారము కలదని యేర్పడుచున్నది.

## 27. సూ : విరోధః కర్మణీతిచే న్నానేకప్రతిపత్తే ర్దర్శనాత్

**వివృతిః :—** దేవాదీనాం విగ్రహవత్త్వా ద్యభ్యుపగమ్య విద్యాయామధికారోస్తీతి యదుచ్యేత—తర్హి – కర్మణి=యాగాదౌ – విరోధః=దేవతాభావరూపో విరోధః స్యాత్ – బహుషు యుగప దనుష్ఠీయమానేషు యాగే ష్వేకస్యా ఏవ దేవతాయా స్వం ప్రదాన కారక భూతాయా ఋత్విగా దివత్ స్వరూపేణ సన్నిధానానుపపత్తేః–ఇతి – చేత్=ఇత్యుచ్యతే చేత్ – న=న తథా వక్తుం శక్యతే – ఉక్తో విరోధో న సంభవతీత్యర్థః – కుతః ? అనేక ప్రతిపత్తేః=ఏకస్యా ఏవ ఆజాన సిద్ధాయా దేవతాయా యుగప దనేక శరీర ప్రతిపత్తేః – అనేకదేహ పరిగ్రహణ సామర్థ్యస్య సంభవాత్ – దర్శనాత్=తదేత దేకస్యా ఏవ దేవతాయా యుగప దనేకదేహ పరిగ్రహణ సామర్థ్యం "స ఏకధా భవతి – త్రిధా భవతి" ఇత్యాది ష్వేకస్యా దేవతాయా అనేకదాభావస్య దర్శితత్వా దవగమ్యతే.

వివరణము :— దేవాదులకు విగ్రహము=దేహము కలదని యంగీకరించి వారికి బ్రహ్మవిద్యయందధికారము కలదని నిర్ణయింపబడినది పూర్వ సూత్రములో – అట్లగుచో— యాగానుష్ఠాతలచే ననుష్ఠింపబడు యాగాదులయందు దేవత లేకపోవుట యను విరోధము సంభవించును. ఎట్లన బహుమంది యజమానులచే భిన్న భిన్న ప్రదేశములలో ఏక కాలమున చేయబడు యాగములయందు ఒకే దేవతనుద్దేశించి హవిర్గ్రహణము కొరకై ఆ దేవతను ఆహ్వానింప ఆ దేవత వచ్చి ఋత్విక్కులు మొదలగు వారివలె వచ్చి సాన్నిధ్యము నిచ్చుట సంభవించదు. అనేక

స్థలములలో ఒకే సమయమున తన శరీరముతో ఆ దేవత తాను సన్నిహితమై యుండుట అసంభవము గదా. కాన దేవతలకు విగ్రహము=శరీరము కలదనుట యుక్తము కాదు అని యన రాదు—అట్టి విరోధము సంభవించదు. ఏల యన ? దేవత **ఒక్కటియే యైనను** (దేవతావ్యక్తి ఏకమే ఐనను) ఆజానసిద్ధులగు **ఆ అగ్న్యాది** దేవతలకు (ఆ జానసిద్ధదేవతలనగా సృష్ట్యారంభ **కాలముననే** ద్యులోకమున దేవతలుగా పుట్టి యటు నివసించు **చుండువారు అని అర్థము**) ఒకే పర్యాయము ఒకే కాలమునందు **అనేక** దేహములను ధరింపగల్గు సామర్థ్యము కలదు గాన పూర్వోక్త విరోధమేమియును సంభవించదు. ఒకే దేవత అనేక దేహములను ఒక సమయముననే గ్రహించు సామర్థ్యము కల్గియుండును అను నంశము "స ఏకధా భవతి త్రిధా భవతి" ఆ దేవుడు ఒకటిగా—మూడుగా—ఇట్లు అనేకధా అగుచున్నాడు. అని శ్రుతి వాక్యములలో కన్పట్టుచున్నది. కాన దేవతలకు విగ్రహము కలదన్నచో విరోధమేమియు లేదు.

## 28. సూ : శబ్ద ఇతి చేన్నాతః ప్రభవా త్ప్రత్యక్షాను మానాభ్యాం

వివృతిః :- దేవాదీనాం విగ్రహ ద్యభ్యుపగమే కర్మణి **విరోధాభావేపి**—శబ్దే=వైదికే శబ్దే—విరోధః—స్యాత్—కథ మితి **చేత్.** ఔత్పత్తిక సూత్రే శబ్దార్థయో రనాద్యో స్సంబన్ధ స్యావ్యవా ఉక్త్వా ద్వే దస్య స్వార్థేమానాంత రానపేక్షత్వేన ప్రామాణ్య ముక్తం- ఇదానీం దేవానా మ ప్యస్మదాదివ జ్జననమరణవతీ అనిత్యా విగ్రహ వ్యక్తి రస్తీత్యంగికారే తత్సంబన్ధ స్యాప్యనిత్యత్వాత్, మానాంతరేణ వ్యక్తిం జ్ఞాత్వా శబ్దస్య సంకేతః పుంసా కర్తవ్య ఇతి ప్రమాణాంత రాపేక్షా—నంకేతకరణా యావశ్యం భావినీస్యాత్—తథా మానాంత **రాపేక్షాయాం వత్యాం** అనపేక్షత్వేన హేతునా స్థాపితం ప్రామాణ్యం భజ్యేత—అపి చ దేవాదివ్యక్తినాశే తద్బోధక శబ్దస్య వాచకత్వ మపి

భవేత్ — ఇత్యేవం ప్రామాణ్య భంగరూపో విరోధః ప్రసజ్యేతే— ఇతి—చేత్ — న = శబ్దే విరోధో న సంభవతి—కుతః ? అతః ప్రభవాత్=అస్మా దేవ వైదిక చ్ఛబ్దాద్దేవాది జగత్ప్రభవ స్యాభ్యుపగతత్వాత్—కథం తత్ప్రభవత్వం దేవాదే ర్జగతః అవగమ్యత ఇతి చేత్—ప్రత్యక్షానుమానాభ్యాం = ప్రత్యక్షం=శ్రుతిః — అనుమానం= స్మృతిః—తాభ్యాం—శ్రుతిః—ఏత ఇతి వై ప్రజాపతి ర్దేవా "నసృజత"— స భూరితి వ్యాహరత్ । స భూమి మసృజత—"రశ్మి రిత్యేవాదిత్య మసృజత" — ఇత్యాదికా శ్రుతయః—స్మృతిః "అనాదినిధనా నిత్యా వాగుత్సృష్టా స్వయంభువా । ఆదౌ వేదమయీ దివ్యా యతస్సర్వాః ప్రవృత్తయః"—నామరూపే చ భూతానాం కర్మణాం చ ప్రవర్తనం । వేదశబ్దేభ్య ఏవాదౌ నిర్మమే స మహేశ్వరః" 'సర్వేషాం చ స నామాని కర్మాణి చ పృథక్ పృథక్ వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్ సంస్థాశ్చ నిర్మమే' ఇత్యాదికా స్మృతిః—తాభ్యాం=శ్రుతిస్మృతిభ్యాం నిత్యశబ్ద ప్రభవత్వం దేవాదే ర్జగతః అవగమ్యతే. ఏవంచ శబ్దా ద్దేవాది వ్యక్త్యుత్పత్తావపి తన్నిష్ఠాయా జాతేః=ఆకృతే ర్నిత్యత్వాన్నిత్యాభి స్తాభిరాకృతిభి ర్నిత్యానాం వైదికానాం శబ్దానాం యస్సంబన్ధ స్తస్యాపి నిత్యత్వేన అనపేక్షత్వేన హేతునా వైదికశబ్దే ప్రామాణ్యం యదభ్యుపగతం న తస్య భంగో భవతీత్యర్థః దేవానా మప్యత్రాధికార ఇతి సిద్ధమ్.

వివరణము :— దేవాదులకు విగ్రహాదులు కలవని యంగీకరించిన పక్షములో కర్మయందు విరోధము చూపబడినది. దానికి పరిహారమును పై సూత్రములో నిరూపింపబడినది. కర్మ యందు విరోధము లేకున్నను శబ్దమునందు (వేదగతములగు= వైదికములగు శబ్దములయందు) విరోధము తప్పదు—ఎట్లనిన ? జైమిని మహర్షి ప్రణీతమైన పూర్వమీమాంసా శాస్త్రము నందలి "ఔత్పత్తిక స్తు శబ్దస్యార్థేన సంబన్ధః...." అను సూత్రములో శబ్దము తద్బోధ్యమగు అర్థమును అనాది సిద్ధములనియు—వాచ్య వాచకములగు=బోధ్య బోధకములగు ఆ శబ్దార్థములకు గల వాచ్య వాచక భావ సంబంధము గూడ అనాదిసిద్ధమనియు చెప్ప కనుక వేదమునందలి శబ్దములు తమ తమ అర్థములను బోధించు

సందర్భములో అటువంటి స్థితిగ సంబంధము ననుసరించి అనాది సిద్ధములగు చుండు అనాది సిద్ధములగు శబ్దార్థములయొక్క బోధముచు=జ్ఞానమును ఈ శబ్దమునకు ఈ యర్థమును బోధింపగల వాచ్యవాచక సంబంధము కలదని నూతనముగ అర్వాచీన పురుషులు వచ్చి బోధింపవలసిన అపేక్ష లేకుండగనే కలిగించుచున్నవి గనుక (స్వార్థబోధకములగు చున్నవి గనుక) వేదమునకు స్వార్థమునందు ప్రామాణ్యము కలదని ప్రతిపాదింపబడి యుండెను. ఇప్పుడు దేవాదులకు గూడ మనకు వలెనే జనన మరణములు గల్గిన అనిత్యమగు విగ్రహము కలదని యంగీకరించినచో (విగ్రహములు మారుచుండును గనుక) ఆ విగ్రహములకును తద్బోధక శబ్దములకును గల సంబన్ధమును అనిత్యమే యగును గాన (అనాది సిద్ధ సంబన్ధము లేదు గాన) ప్రమాణాంతరముచే దేవతా విగ్రహ వ్యక్తిని గ్రహించి యీ శబ్దమునకు ఈ యర్థమును బోధింపగల సామర్థ్యము (సంబన్ధము) కలదని ఎవని చేతనో ఒక పురుషునిచేత సంకేతము చేయవలసి వచ్చును.

ఈ సంకేతమును కల్పించుటకు వ్యక్తిగ్రహణాది కార్యములయందు ప్రమాణాంతరాపేక్ష యావశ్యకమగును. ప్రమాణాంతరాపేక్ష యేర్పడినచో పూర్వము వేదములకు ఇతర ప్రమాణాంతరాపేక్ష లేకుండగనే అనాది సిద్ధ సంబన్ధద్వారమున స్వార్థబోధన సామర్థ్యము కలదు గాన ప్రామాణ్యము సిద్ధము అని యే ప్రామాణ్యము ప్రతిపాదింపబడెనో దానికి భంగము వాటిల్లును. మరియు దేవాది విగ్రహవ్యక్తి అనిత్యము గనుక ఆవిగ్రహము నశించిన తద్బోధక శబ్దమునకు వాచ్యమగు అర్థము లోపించును గనుక శబ్దమునకు వాచకత్వము గూడ లోపించును. అంత అబోధకము గనుక వేద శబ్దమున కప్రామాణ్యము సంభవించును. ఇట్లు దేవతలకు విగ్రహము కలదని యంగీకరించినచో శబ్దము విషయమున విరోధము తప్పనిది యగును,

అని యనుట తగదు. ఏల యన? ఈ వేదసిద్ధ వైదిక శబ్దముల నుండియే దేవాదికమగు సమస్త ప్రపంచమును ప్రభవించు చున్నదని యంగీకరింపబడి యున్నది గనుక. వేదశబ్ద ప్రభవము సమస్త ప్రపంచము అను అంశము శ్రుతి స్మృతులనుబట్టి యేర్పడుచున్నది.

"ఏత ఇతి వై ప్రజాపతి ర్దేవా నసృజత" "ఏతే" అను పదముతో ప్రజాపతి దేవతలను సృజించెను—"స భూ రితి వ్యాహరత్ । స భూమి మసృజత"—"భూః" అను పదము నుచ్చరించి తదర్థమగు భూమిని ప్రజాపతి సృజించెను—"రశ్మి రిత్యే హాదిత్య మసృజత" "రశ్మిః" అను పదముతో ఆదిత్యుని సృజించెను ఇత్యాది శ్రుతులను బట్టియు, "అనాది నిధనా నిత్యా....నిర్మమే" (వేదశబ్దముల నుండియే మహేశ్వరుడగు పరమాత్మ సర్వమును నిర్మించెను.) ఇత్యాది స్మృతులను బట్టియు అనాది నిధనములు నిత్యములునగు వేదశబ్దములనుండి దేవాదికమగు సర్వ ప్రపంచమును ప్రభవించినట్లు తెలియబడుచున్నది. ఇట్లు వైదిక శబ్దమునుండి దేవాది వ్యక్తు లుత్పన్నమైనవని యేర్పడినప్పటికిని ఆ దేవతా వ్యక్తుల యందున్నట్టియు నుండు జాతి—ఆకృతి నిత్యము గాన నిత్యములగు ఆ ఆకృతులకును—నిత్యములగు వేదసిద్ధములగు ఆ యా వైదిక శబ్దములకు గల యే సంబంధము గలదో అదియు నిత్యమే కాన వేదశబ్దములకు స్వార్థ బోధనము పట్టున ప్రమాణాంతరాపేక్ష లేకయే బోధకత్వ మేర్పడును గాన అనపేక్షత్వ హేతువుచే వైదికశబ్దమునందు స్థాపింపబడిన ప్రామాణ్యమునకు ఏమాత్రమును భంగము—విరోధము లేదు. కాన దేవతలకును బ్రహ్మవిద్యా రూప శాస్త్రమునం దధికారము కలదనుట సిద్ధమగుచున్నది.

( ఇచట పదములకు జాతియందు శక్తిగాని వ్యక్తియందు కాదను మతము స్వీకరింపబడినది. )

## 29. సూ : అత ఏవ చ నిత్యత్వం

**వివృతిః :–** అతః—ఏవ—చ—నియతాకృతే ర్దేవాదే ర్జగతో వేద శబ్దప్రభవత్వా దేవ హేతోః—నిత్యత్వం—వేదశబ్దానా మపి నిత్యత్వం ప్రత్యేతవ్యం—కర్తు రస్మరణేన సిద్ధమేవ వేద నిత్యత్వ । దృఢీకృత మితి బోధ్యం—"యజ్ఞేన వాచః పదవీయ మాయన్ తా మన్వవిందన్ ఋషిషు ప్రవిష్టాం" ఇతి మన్త్రవర్ణోపి ఋషిషు స్థితా మేవ వాచం లబ్ధ వన్త ఇతి బోధయన్ వేదస్య నిత్యత్వం బోధయతి, వేదవ్యాస శ్చైవం స్మరతి "యుగాన్తేఽన్తర్హితాన్ వేదాన్ సేతిహాసాన్ మహర్షయః । లేభిరే తపసా పూర్వ మనుజ్ఞాతా స్స్వయం భువా ।" ఇతి మహాభారతేపి—అత్రోక్తం వేద గతం నిత్యత్వం వ్యావహారిక నిత్యత్వ మేవ, న పారమార్థిక మిత్య వధేయమ్.

**వివరణము :–** నిత్యములగు తత్తద్వ్యక్తినిష్ఠ జాతులతో గూడిన దేవాదికమగు సమస్త ప్రపంచమును వేదశబ్దములనుండి ప్రభవించుచున్నది యని చెప్పుటవలన వేదశబ్దములు ( అనగా వేదరూప శబ్దరాశి) నిత్యమని తెలియదగును. వేదములకు కర్త యీతడని అనాదికాలమునుండి యీనాటివరకు ఎవరికిని తెలియ బడమిచే వేదములు నిత్యములని గ్రంథాంతరములయందు నిర్ణయింపబడి యున్నది. ఆ యంశమే యిచట మరల ధ్రువ పరుపబడినది. వేదనిత్యత్వము " యజ్ఞేన వాచః....ప్రవిష్టాం " యాజ్ఞికు (యజ్ఞకర్మ నిర్వహణ సమర్థు) లగు మహాత్ములు పూర్వార్జిత సుకృత బలమున యోగ్యతను సంపాదించుకొనిన వారగుచు ఋషులయందు నిగూఢమైయున్న వేదవాక్కులను పొందినవారైరి. అని చెప్పు ఈ మన్త్రమును—నూతనముగ వేదమును నిర్మించి యుండలేదని ఋషులయందున్న దానిని పొందిరని చెప్పుచు వేద నిత్యత్వమును ధ్రువపరచుచున్నది. ఇట్లే మహాభారతమున శ్రీ వేదవ్యాస మహర్షియు "యుగాన్తేఽన్తర్హితాన్....స్స్వయంభువా" పూర్వయుగాన్తమునందు శబ్దోచ్చా

రణ కర్తలగు వ్యక్తులు లేకపోయినప్పటికిని ప్రసిద్ధములైన వేదములను ప్రజాపతి యొక్క సృష్టి ప్రారంభమైన పూర్వకాలమున యుగాది యందు మహర్షులు సంపాదించిరి అని చెప్పుచు వేదములు నూతనముగ నిర్మింపబడలేదనియు, వేదములు నిత్యములే అనియు నిరూపించెను. (వేదములు నిత్యములు అనగా వ్యావహారిక నిత్యములు అని గ్రహింపదగును గాని పారమార్థిక నిత్యములు అని గ్రహింపరాదు.)

## 30. సూ : సమాన నామరూపత్వాచ్చావృత్తా వప్యవిరోధో దర్శనాత్ స్మృతేశ్చ.

వివృతిః :- మహాప్రళయే సకలమపి త్రైలోక్యం పరిత్యక్త నామరూపం నిర్లేపం ప్రవిలీయతే—ప్రభవతి చాభినవం జగత్పునస్సర్గే ఇతి శ్రుతిస్మృత్యోః ప్రతిపాద్యతే—తతశ్చ మహాప్రళయే ఆకృతీనా (జాతీనా) మపి నాశో వక్తవ్యః—తతశ్చ తదసత్వాచ్ఛబ్దార్థ సంబన్ధస్యాప్యనిత్యత్వ మాపద్యేత—తతశ్చ శబ్దే విరోధస్తదవస్థ ఏవ స్యాదిత్యాశంకాయాం జాతాయా మిదం సూత్రమారభ్యతే—ఆవృత్తౌ—అపి=సృష్టిప్రళయయోరావృత్తా వపి—సమాననామరూపత్వాత్=ఇంద్రాదేర్జగతః—వర్షాపాయే ప్రాప్త మృద్భావానాం మండూకశరీరాణా మివ పూర్వకల్పీయ సమాన నామరూపోపేతత్వే నోత్పద్యమానత్వాన్మహాప్రళయేపి జగతో న నిరవశేషం (నిర్లేపం) విలయః—కింతు సావశేషమేవ—(వాసనావశేషమేవ) విలయ ఇతి నిశ్చీయతే. సంస్కారాత్మనా అవిద్యయా మవస్థానాభావే పునస్సృష్టౌ పూర్వకల్పీయ ప్రపంచసమాననామరూపత్వం ప్రపంచస్య న స్యాత్—అత శ్శబ్దార్థయో స్సంబన్ధః ప్రళయే ప్యస్తీత్యభ్యుపగన్తవ్యం—అతో నాస్తి శబ్దేపి కశ్చిద్విరోధః—కథం సమాన నామరూపత్వం నిశ్చీయత ఇతి చేత్—దర్శనాత్=శ్రుతౌ తథా దర్శనాత్—"సూర్యాచన్ద్రమసౌ ధాతా యథా పూర్వ మకల్పయత్। దివం చ పృథివీం చాన్తరిక్ష మథో సువః" ఇత్యాదినా—స్మృతేః—చ="ఋషీణాం నామధేయాని యా

వేదేషు దృష్టయః। శర్వర్యన్తే ప్రసూతానాం తాన్యేవైభ్యో దదాత్యజః" - యథర్తా వృతులింగాని నానారూపాణి పర్యయే దృశ్యన్తే తాని, తాన్యేవ తథాభావా యుగాదిషు - ఇత్యాది స్మృతేశ్చ - అతశ్చ సర్వకల్పానాం తుల్య వ్యవహారత్వాత్ - కల్పాంతర వ్యవహారానుసంధానక్షమత్వాచ్చేశ్వరాణాం సమాన నామరూపా ఏవ ప్రతిసర్గం విశేషాః ప్రాదుర్భవన్తి - తస్మాజ్జన్మనాశవ ద్విగ్రహాంగీకారేపి కర్మవినాశే చ విరోధాభావా ద్దేవానా మప్యస్తి విద్యాయా మధికార ఇతి సిద్ధమ్.

వివరణము :- మహా ప్రళయమున నీ ముల్లోకములును నామరూపముల నన్నిటిని కోల్పోయి నిరవశేషముగ నశించును. సృష్ట్యారంభ కాలమున తిరిగి నూతనమగు జగత్తు ప్రభవించును, అని శ్రుతి స్మృతులలో ప్రతిపాదింపబడుచున్నది. కాన మహా ప్రళయ కాలమున ఆకృతుల (జాతుల) కును నాశము కలదని చెప్పవలయును. కాన ఆ కాలమున శబ్దముల కర్థములగు జాతులను నశించిపోయెను గాన శబ్దార్థములకు గల వాచ్యవాచక భావరూప సంబన్ధమును అనిత్యమే అని చెప్పవలసి వచ్చును. అందువలన పూర్వము ప్రతిపాదించిన శబ్దమునందు (వేదమునందు) ప్రామాణ్యభంగ రూప విరోధము సంభవించును అని చెప్పిన ఆక్షేపము పరిహరింపబడలేదు అను ఆశంకకు సమాధానముగా నీ సూత్ర మారంభింపబడుచున్నది.

సృష్టి ప్రళయము లెన్నిమారులు తిరిగి తిరిగి ఆవృత్తములగుచున్నను వర్షములు గడచిపోయి తటాకాదులయందలి జలము లింకిపోయినప్పుడు తద్గతములగు మండూక శరీరములు మృద్భావమును పొంది తిరిగి వర్ష ప్రాదుర్భావము కాగా వెనుకటివలెనే సమాన రూపములతో నటు విలసిల్లు మట్లుగా సృష్ట్యారంభ కాలమున ఇంద్రాద్యాది సమస్త ప్రపంచమును పూర్వకల్పీయ సమాన నామ రూపములతో నుత్పన్నమగుచుండుటచేత మహా

ప్రళయమునందు ప్రపంచమునకు నిరవశేషముగ ప్రళయము-నాశము కలదనుట సమంజసము కాదు. ప్రళయము సావశేష మనియే నిశ్చయింపవలయును. మహా ప్రళయ కాలమున సంస్కార రూపమున నవిద్యయందు ప్రపంచము లేకున్నచో తిరిగి సృష్ట్యారంభ కాలమున నుత్పన్నమగు ప్రపంచమునకు పూర్వ కల్పమునందలి ప్రపంచముయొక్క నామ రూపములతో సమానములగు నామ రూపములు కల్గుట సంభవింపకపోవును. కాన శబ్దార్థములయొక్క సంబన్ధము ప్రళయముననుు శేషించి యుండునని యంగీకరింపవలయును. కాన దేవతలకు విగ్రహము కలదని నిశ్చయించిన శబ్దము విషయములో విరోధము సంభవించునను దోషమున కిప్పుడు అవకాశము లేదు. పునస్సృష్టియందు ప్రపంచమునకు పూర్వ కల్పీయ ప్రపంచ సమాన నామ రూపత్వ మెట్లు నిశ్చయింపబడినది యనగా శ్రుతి యందట్లు కానవచ్చుచుండుటచేతను, స్మృతి వాక్యములను బట్టియును నిట్లు నిశ్చయింపబడుచున్నది.

" సూర్యాచన్ద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్ । దివం చ పృథివీం చాన్తరిక్ష మథోసువః " సృష్టికర్తయగు బ్రహ్మ యథాపూర్వముగ=పూర్వ కల్పమునందలి క్రమము నతిక్రమింపకయె సూర్య చంద్రులను భూర్భువస్సుర్లోకములను నిర్మించెను అని శ్రుతియందు కానవచ్చుచున్నది. అట్లె "ఋషీణాం నామ ధేయాని....భావా యుగాదిషు" ప్రళయానన్తరమున నుద్భవించిన ఋషులయొక్క నామధేయములను—వేదముల విషయమున గల వారి దర్శనములను—వసన్తాదికములగు ఋతువులయొక్క చెట్లు చిగర్చుట మొదలగు ఆ యా అసాధారణ చిహ్నములను, సమస్త పదార్థములను సృష్టికర్తయగు విధాత ఘటీయన్త్రమునందువలె సృష్టి ప్రళయముల పునఃపునరావృత్తియందు తుల్యములుగనే కల్పించెను అని స్మృతియందును కానవచ్చుచున్నది. కాన

జనన మరణవత్తగు విగ్రహము నంగీకరించినను కర్మయందు గాని, శబ్దమునందు గాని విరోధమేమియు లేదు. కాన దేవతలకు బ్రహ్మ విద్యారూప శాస్త్రమునందధికారము కలదని సిద్ధమగు చున్నది—

**31. సూ : మధ్వాదిష్వసంభవా దనధికారం జైమినిః**

**వివృతిః :-** మధ్వాదిషు=వసురుద్రాదిత్యాది దేవా యాసు ధ్యేయతయా శ్రూయన్తె తాసు మధువిద్యాదిషు అసంభవాత్=వసు రుద్రాదిత్యాదీనాం దేవానా మధికారో న సంభవతి. న హి ధ్యేయ ఏవ ధ్యాతా భవితు మర్హతి-తస్మాత్-అనధికారం=బ్రహ్మవిద్యాయా మధికారాభావం జైమినిః=జైమిని రాచార్యో మన్యతే-

వివరణము :- ఉపనిషత్తులలో మధువిద్యయను పేరుతో ఆదిత్యుని దేవతలచే ఆస్వాదింపదగిన మధువు (తేనె) గా వర్ణించుచు నొక విద్య వర్ణింపబడియున్నది. ఆ విద్యయందు వసురుద్రాదిత్యాది దేవతలు ధ్యేయ వస్తువులుగా ప్రతిపాదింపబడి యుండిరి. ఇటువంటి విద్యలయందు వసురుద్రాదిత్యాది దేవతలకు అధికారము సంభవించదు. దేవతలిచట ధ్యాతవ్యులు గాన (ధ్యానము చేయదగినవారు గాన) అట్టి ధ్యానమున తామే ధ్యాతలుగ (ధ్యానము చేయువారుగ) నుండుట అసంభవము. ధ్యాత, ధ్యేయము ఒకరే యెట్లు కాగలరు ? కాన బ్రహ్మవిద్యయం దధికారము దేవతలకు కలదనుట యుక్తము కాదని జైమిని మహర్షి తలంచుచున్నారు.

**32. సూ : జ్యోతిషి భావా చ్చ**

వివృతిః :- నాస్తి బ్రహ్మవిద్యాయాం దేవానా మధికార ఇత్యత్ర హేత్వన్తర ముచ్యతే—జ్యోతిషి=అచేతనత్వే నాభిమతే జ్యోతిర్మండలే భావాత్—చ=ఆదిత్యాది శబ్దానాం లోకే ప్రయోగ సద్భావాత్—న చేతనా దేవా ఇతి వక్తుం శక్యతే—తస్మా న్నా స్త్యాదిత్యాదీనాం దేవానా మధికారో బ్రహ్మవిద్యాయాం.

వివరణము :- బ్రహ్మ విద్యయందు దేవతల కధికారము లేదనుటలో హేత్వంతరము ప్రదర్శింపబడుచున్నది. ఆదిత్యాది పదములకు అచేతనముగ ప్రసిద్ధమైన జ్యోతిర్మండలము (తేజో మండలము) నందు ప్రయోగము లోకమున కానవచ్చుచున్నది గనుక దేవతలు చేతనులు (చైతన్యము కలవారు) అని యనుటకు వీలులేదు. కాన ఆదిత్యాది దేవతలకు బ్రహ్మ విద్యయం దధికారము లేదనుట యుక్తము.

## ౩౩. సూ : భావం తు బాదరాయణోఽస్తి హి

వివృతిః :- తు=అయం తు శబ్దః పూర్వోక్త జైమినిమత నిరాసార్థః—భావం=దేవాదీనాం విగ్రహాదిమత్త్వేన బ్రహ్మవిద్యాయా మధికారస్య భావం—బాదరాయణః=బాదరాయణాచార్యో మన్యతే—హి=యస్మాత్—అస్తి=అస్తి దేవాదీనా మర్థవాదాది ప్రామాణ్యా ద్విగ్రహాది మత్త్వం—అర్థిత్వాద్యధికారకారణం—అప్రతిషేధ శ్చ. యద్యపి దేవాది మిశ్రాసు విద్యాసు దేవానా మధికారో నాస్తి—అనుపపన్నత్వాత్—తథాపి శుద్ధబ్రహ్మ విద్యాయా మధికారః అస్త్యేవే త్యవగన్తవ్యం—అనుపపత్తేః తస్యా అభావాత్—న హి క్వచి దధికారో నాస్తీతి సర్వత్రా నధికారో వక్తవ్యః—అస్తి హి బ్రాహ్మణస్య రాజసూయేఽనధికృతస్యాపి వాజపేయ బృహస్పతిసవాదా వధికారః.

వివరణము :- పూర్వోక్త పక్షము యుక్తము కాదనియు—దేవతలకు విగ్రహము మొదలగు అధికార కారణములు కలవనియు—దేవతలు చేతనులే అనియు—కాన బ్రహ్మవిద్యయం దధికారము వారలకు కలదనియు—బాదరాయణాచార్యులు తలంచుచున్నారు. కారణమేమి యన? దేవతలకు విగ్రహాదులు కలవనియు—బ్రహ్మ విద్యా ఫలాభికాంక్ష మొదలగు అధికార కారణ సామగ్రి కలదనియు—అర్థవాదములు మొదలగు వేద—భాగములనుబట్టి తెలియవచ్చుచున్నది యనుచున్నారు—దేవతల కధికారమును నిషేధించు ప్రమాణ వాక్యము కానవచ్చుటలేదు

గనుకనున్నా. విశేషమేమియన దేవతలు ధ్యేయవస్తువులుగా నిరూపింపబడియున్న మధ్వాధి విద్యలలో అనుపపన్నము గనుక ఆ దేవతల కధికారము లేకపోయినను, శుద్ధ బ్రహ్మ విద్యయందు దేవతల కధికారము కలదనియే చెప్పవలయును. అనుపపత్తి (విరోధము) లేదు గనుక. మధువిద్యయం దధికారము లేదన్నంత మాత్రమున ఏ విద్యయందును అధికారము లేదని యనరాదు. బ్రాహ్మణునకు రాజసూయ యాగమున నధికారము లేకున్నను వాజపేయ బృహస్పతి సవాది యాగములయం దధికారము కలదు కదా! అట్లె దేవతలకు శుద్ధబ్రహ్మవిద్యలయందధికారము కలదనుట యుక్తమని బాదరాయణాచార్య మతము.

**34. సూ : శుగస్య తదనాదరశ్రవణా త్తదాద్రవణా త్సూచ్యతే హి**

**వివృతిః** :- యథా మనుష్యాధికార నియమ మపోద్య దేవాదీనా మపి విద్యా స్వధికార ఉక్త స్తథైవ ద్విజాతి నియమాపవాదేన శూద్రస్యాప్యధికార స్స్యాదిత్యేవ మాశంకాం నివర్తయితు మిద మధికరణ మారభ్యతే—శూద్రాణాం బ్రహ్మవిద్యాయా మధికారోస్తి. అధికారకారణస్య తదర్థిత్వాదే స్తత్ర సత్వా దితి పూర్వపక్షిణా మాశయః. సిద్ధాన్తిన స్తు సత్యేవ్యర్థిత్వే వేదాధ్యయన తదర్థజ్ఞానరూప సామర్థ్య స్యాభావాత్—తేషాం నాధికారో బ్రహ్మవిద్యాయా మిత్యుపపాదయన్తి ఛాందోగ్యే సంవర్గ విద్యాప్రకరణే—"అహ హారే త్వా శూద్రతవైవ సహగోభి రస్తు" ఇతివాక్యే శ్రుతశ్శూద్రశబ్దస్తు న జాతి శూద్ర పర ఇత్యపి వర్ణయన్తి—తస్య శూద్రశబ్దస్యజాతి శూద్రపరత్వ తదభావా వత్ర విప్రియేతే (సూత్రార్థస్తు) అస్య జానశ్రుతేః క్షత్రియస్య-తదనాదరశ్రవణాత్-తేషాం హంసరూపాణాం మునీనాం పుణ్య కర్మాణం జానశ్రుతిం "క మప్యేనం సరాకం విద్యాహీనం సయుగ్వానం రైక్వ మివాత్థ...." ఇత్యాది వాక్యేన బోధయితుం కృత స్యానాదరస్య శ్రవణాత్—శుక్-యశశ్శోక ఉత్పన్నః—తదా ద్రవణాత్—తయా శుచా ఆద్రవణం—జానశ్రుతేః రైక్వం ప్రతి

గమనం. తస్మాత్ శుచా దుద్రావేతి వ్యుత్పత్తి మభిప్రేత్య శూద్ర శబ్దః క్షత్రియే జానశ్రుతౌ రైక్వేణ ప్రయుక్తః—హి = యస్మాత్—సూచ్యతే—జానశ్రుతేః రాజ్ఞ శ్శుగుత్పన్నా—తయాచాసౌ వక్త్రాగత ఇత్యయ మర్థః క్షత్రియే రైక్వేణ మునినా ప్రయుక్తేన శూద్రశబ్దేన సూచ్యతే స్వస్య సర్వజ్ఞత్వఖ్యాపనాయ. అతోఽత్రత్య శూద్రశబ్దో న జాతిశూద్రపర ఇతి. తతశ్చ శూద్రస్య బ్రహ్మవిద్యాయా మధికారోఽస్తీతి న యుజ్యతే వక్తు మితి సిద్ధమ్.

వివరణము :- మనుష్యులకే బ్రహ్మవిద్యాది రూపమగు శాస్త్రము నందధికారము అను నియమము లేదని, ఆ నియమము నతిక్రమించి దేవాదులకును విద్యలయం దధికారము కలదని యెట్లు నిరూపింపబడెనో అట్లే ద్విజులగు వారికే ఆ అధికారము అను నియమమును తొలగించి శూద్రునకు గూడ బ్రహ్మవిద్య యందధికారము కలదని చెప్పవచ్చునా ? అను నాశంకను నివర్తింపజేయుటకే ఈ యధికరణమారంభింపబడుచున్నది. శూద్రులకు బ్రహ్మవిద్యయందధికారము కలదు. అధికారి కారణమగు—బ్రహ్మవిద్యార్థిత్వ తత్ఫలార్థిత్వము లాతనియందు కలవు గనుక అని పూర్వపక్షుల ఆశయము సిద్ధాంతపక్షమువారిట్లనుచున్నారు వారికి బ్రహ్మ విద్యార్థిత్వమున్నను వేదాధ్యయనము — తదర్థాభిజ్ఞత్వము అను సామర్థ్యము లేదు గనుక బ్రహ్మ విద్యయం దధికారము లేదని ప్రతిపాదించుచు—చాన్దోగ్యము నందలి సంవర్గ విద్యా ప్రకరణములోని "అహ హారేత్వా శూద్ర తవైవ సహగోభిరస్తు" ఈవాక్యములో రైక్వమహర్షి బ్రహ్మ విద్యార్థియగు జానశ్రుతిని శూద్ర అని సంబోధించి—ఓ శూద్ర హారముతో=నిష్కముతోగూడిన ఈ రథము గోవులతోసహా నీకే అగుగాక అని పల్కెను. ( ఈవాక్యములోని అహ అను పదము ఖేదార్థకమగు నిపాతము—అయ్యో! అని దాని కర్థము చెప్ప వలయును) ఈవాక్యములోని శూద్ర శబ్దము జాతి శూద్రుని బోధించునది కాదు అని. (జానశ్రుతి యను మహారాజు సౌధోపరి

భాగమున నుండ నొకనాడు మాలారూపముగా నాపై ప్రయాణించుచున్న హంసలలో నొక హంస మరియొక దానితో నిట్లనియెను.

ఓయీ చూచితివా ఆ మహాభాగుని జానశ్రుతి మహారాజును అని. అంత రెండవ హంస మొదటిదానితో - ఇతడేమి లెక్క— గ్రుడ్డిగవ్వవంటివాడు? ఇంతకంటె నెంతయో నుత్కృష్టమైన వాడు ఆ రైక్వుడు అని బదులు పల్కెను. ఈ ప్రసంగమును విని తన నికృష్టత్వమునకు శోకమునంది జానశ్రుతి మహారాజు గోసహస్రమును, నిష్కముతో గూడిన రథమును ఉపాయనము= కానుకగా తీసికొని మహాత్ముడగు రైక్వుని సమీపమునకు వెళ్ళి బ్రహ్మవిద్య నుపదేశించి యనుగ్రహింపుమని వేడుకొనెను. అప్పుడు రైక్వుడిట్లనెను. "అహ హారే త్వా శూద్ర...." అని. (ఇది ఉపనిషద్గ్రంథమునందలి ఆఖ్యాయిక.)

సూత్రార్థము :- జానశ్రుతి మహారాజునకు హంస రూపమున వచ్చిన మహర్షులు పుణ్యాత్మకుడగు ఆ రాజునకు జ్ఞానమును కలుగజేయుటకై "కమప్యేనం వరాకం విద్యాహీనం సయుగ్వానం రైక్వ మివాత్థ" ఒక హంసతో "విద్యాహీనుడు, గ్రుడ్డి గవ్వవంటి వాడునగు నీతనిని మహాత్ముడగు రైక్వునివలె వర్ణించు చున్నావేమి ?" అని చెప్పుచు చేసిన ప్రసంగములోని తనకు సంబంధించిన అనాదరణమును వినుటవలన రాజునకు శోకము కలిగెను. అంతటా శోకముతో ఆ రాజు బ్రహ్మవిద్యాభిలాష గలవాడై రైక్వ మహర్షినిగూర్చి వెళ్ళెను. ఆ సంగతిని గుర్తించి తనకు గల సర్వజ్ఞత్వమును ఖ్యాపన చేయుటకై రైక్వమహర్షి క్షత్రియుడగు జానశ్రుతియందు శూద్ర అను శబ్దమును ప్రయోగించెను. శుచా—దుద్రావ—ఇతి=శూద్రః—శోకము కలిగి వచ్చెను అను అర్థము "శూద్ర" అను శబ్దముచే సూచింపబడు చున్నది. కాన నిచట వాడబడిన శూద్రపదము జాతి శూద్ర

పరము కాదు. కనుక శూద్రునకు బ్రహ్మవిద్య యందధికారము లేదని సిద్ధమగుచున్నది.

**35. సూ : క్షత్రియత్వగతే శ్చోత్తరత్ర చైత్రరథేన లింగాత్**

**వివృతిః :-** జానశ్రుతి ర్న జాతిశూద్ర ఇత్యత్ర యుక్త్యంతర ముచ్యతే - చ=కించ ఉత్తరత్ర=సంవర్గవిద్యా వాక్యశేషే - చైత్ర రథేన=ప్రసిద్ధక్షత్రియేణ - అభిప్రతారిణా సహ - లింగాత్=సమభి వ్యాహారాత్మకాల్లింగాత్ (సమానజాతీయానా మేవ ప్రాయేణ సమభి వ్యాహారాః=సహావస్థానాదిని సంభవన్తీతి భావః) క్షత్రియత్వగతేః= క్షత్రియత్వస్య అవగమాత్ - న జానశ్రుతి ర్జాతిశూద్రః.

వివరణము :- జానశ్రుతి జాతిశూద్రుడు కాదనుటలో మరియొక యుక్తి చెప్పబడుచున్నది. సంవర్గ విద్యాప్రకరణము లోని పైగ్రంథములో ప్రసిద్ధ క్షత్రియ జాతీయుడగు చైత్రరథు డగు ప్రతారితో కలసి వ్యవహరించుట వర్ణింపబడినది. ఆ కారణము వలన జానశ్రుతియు క్షత్రియుడే అని తెలియబడుచున్నది గనుక జానశ్రుతి జాతి శూద్రుడు కాదు. (లోకములో తరచుగ సమాన జాతీయులగు వారలే కలసి వ్యవహరించుచుండుట ప్రసిద్ధము).

**36. సూ : సంస్కారపరామర్శా త్తదభావాభిలాపా చ్చ**

**వివృతిః :-** చ=అపిచ - శూద్రస్య నాస్త్యధికారో బ్రహ్మ విద్యాయా మిత్యత్ర కారణాంతర ముచ్యతే-సంస్కారపరామర్శాత్= విద్యాప్రదేశేషు ఉపనయనాదయ స్సంస్కారాః "తం హోపనిన్యే" ఇత్యాదినా పరామృశ్యన్తే - తస్మాత్ - తదభావాభిలాపాత్=శూద్ర శ్చతుర్థోవర్ణ ఏకజాతిః - ఇత్యేకజాతిత్వ స్మరణేన - "న శూద్రే పాతకం కించి న్న చ సంస్కార మర్హతి" ఇత్యాదినా సంస్కార భావాభిధానా చ్చ నాస్తి బ్రహ్మవిద్యాయాం శూద్రస్యాధికారః.

వివరణము :- శూద్రునకు బ్రహ్మవిద్యయం దధికారము లేదనుటలో మరియొక యుక్తిని ప్రదర్శించుచున్నారు. విద్యా

ప్రకరణములలో ఉపనయనాది సంస్కారములు "తం హోపనిన్యే" ఆ విద్యార్థిని ఉపనయన సంస్కారముతో సంస్కరించెను" అనునిట్టి వాక్యములలో పరామర్శింపబడుచున్నవి కానను, "శూద్రశ్చతుర్థో వర్ణ ఏకజాతిః" "న శూద్రే పాతకం కించి న్న చ సంస్కార మర్హతి" ఇత్యాది గ్రంథములలో శూద్రునకు సంస్కారములు లేవని చెప్పబడియుండుటచేతను శూద్రునకు బ్రహ్మ విద్యయందధికారము లేదని నిర్ణయింపబడుచున్నది.

## 37. సూ : తదభావనిర్ధారణే చ ప్రవృత్తేః

వివృతిః :- చ=అపిచ-తదభావనిర్ధారణే-"నైత దబ్రాహ్మణో వక్తు మర్హతి" ఇత్యాదినా సత్యకామస్య సత్యవచనేన శూద్రత్వాభావ నిర్ధారణే సంపన్నే పత్యేవ పశ్చాత్ - ప్రవృత్తేః=గౌతమస్య తదుపనయన, అనుశాసనయోః ప్రవృత్తత్వా చ్చ న శూద్రస్యాధికారః.

వివరణము :- మరియు జాబాలుడు సత్యకాముడను బాలుడు సత్యమును పల్కుటతో అతడు శూద్రుడు కాదని నిర్ధారణము జేసికొని యా తరువాతనే గౌతమమహర్షి - ఆతనికి ఉపనయనసంస్కారము చేయుటకును, విద్యోపదేశము చేయుటకును ప్రవర్తించెను. కానను శూద్రునకు బ్రహ్మవిద్యయందధికారము లేదని తెలుచున్నది.

## 38. సూ : శ్రవణాధ్యయనార్థ ప్రతిషేధాత్ స్మృతేశ్చ

వివృతిః :- చ=అపిచ-స్మృతేః="అథ హాస్య వేద ముపశృణ్వత స్త్రపుజతుభ్యాం శ్రోత్రప్రతిపూరణం" "పద్యు హ వా ఏతత్ శ్మశానం—యచ్ఛూద్రః—తస్మా చ్ఛూద్రసమీపే నాధ్యేతవ్యం" — "న శూద్రాయ మతిం దద్యాత్—ఇత్యాదిస్మృతేః—శ్రవణాధ్యయనార్థప్రతిషేధాత్ = వేదశ్రవణస్య—తదధ్యయనస్య—తదర్థయో రర్థజ్ఞానతదనుష్ఠానయోశ్చ ప్రతిషిద్ధత్వాత్ —శూద్రాణాం విద్యాసాధనేష్వే వాధికారాభావా ద్విద్యా స్వపి నా స్త్యధికార ఇతి—'శ్రావయే

చ్చతురో వర్ణాన్' ఇతి స్మృత్యనుసారే దే తిహాస పురాణాధిగమే చాతుర్వర్ణ్యా ధికార స్మరణాత్ వేదపూర్వక స్త్వధికారో నాస్తి శూద్రాదా మితి స్థితం.

వివరణము :- మరియు "అథ హాస్య....ప్రతిపూరణం"- "పద్యు హ వా....నాధ్యేతవ్యం"—నశూద్రాయ **మతిం** దద్యాత్ ఇత్యాది స్మృతులలో వేదశ్రవణ—**తదధ్యయన**—**తదర్థజ్ఞాన**-**తదనుష్ఠానములు** ప్రతిషిద్ధములై **యుండుటవలన** శూద్రులకు విద్యా సాధనములయందే **అధికారము** లేకపోవుట వలన— బ్రహ్మ విద్యలయందును అధికారము లేదనియు "శ్రావయే చ్చతురో వర్ణాన్" నాలుగు వర్ణముల వారికిని వినిపించవలయును అను స్మృతి వాక్య ప్రామాణ్యము ననుసరించి ఇతిహాస పురాణాదులద్వారా జ్ఞానము నార్జించుటలో నాలుగు వర్ణముల వారికిని అధికారము కలదనియు నేర్పడుచున్నది. వేద పూర్వక మగు అధికారము లేదని మాత్రము నిర్ణయము.

## కంపనాధికరణమ్ - 10

## 39. సూ : కంపనాత్

**వివృతిః** :- ప్రాసంగికః అధికారవిచార స్సమాపితః— ఇదానీం పరమప్రకృతో వాక్యార్థవిచార అనువర్తయిష్యతే-కఠవల్లీషు శ్రూయతే—"యదిదం కించ జగత్సర్వం ప్రాణ ఏజతి నిస్సృతం" ఇతి. అత్ర మన్త్రే శ్రూయమాణః ప్రాణశబ్దః-వాయురూపప్రాణ పరో వా ? పరమాత్మపరో వేతి సంశయే పరమాత్మ పర ఏవేతి నిర్ణీయతే. కుతః ? కంపనాత్ = 'జగ త్సర్వం ప్రాణ ఏజతి' ఇతి [illegible]స్య జగతః సర్వస్య జీవనాది చేష్టాహేతుత్వవర్ణనాత్- ప[illegible]నో జీవనాది చేష్టాహేతు[illegible]ం చ 'న ప్రాణేన నాపానేన [illegible] శ్చన-ఇ[illegible]రే[illegible] తు జీవంతి యస్మిన్నేతా వుపాశ్రితౌ' ఇత్యాది శ్రుతిషు ప్రసిద్ధం - అతోఽత్రత్యః ప్రాణశబ్దః పరమాత్మ పర ఏవ.

వివరణము :- ప్రసంగాగతమైన విద్యాధికారమును గూర్చిన విచారము సమాప్తమైనది. ఇక ప్రకృతమగు వాక్యార్థ విచారము చేయబోవుచున్నారు. కఠోపనిషత్తునందు "యదిదం కించ జగ త్సర్వం ప్రాణ ఏజతి నిస్సృతం" ప్రాణాఖ్యమగు బ్రహ్మనుండి ఉత్పన్నమైన ఈ సర్వ ప్రపంచమును, చిదాత్మక మగు ప్రాణము ప్రేరకమగుచు నుండగ తాను (ఏజతి=చేష్టతే) జీవనాది వ్యాపారము కలదియగుచున్నది. అను నొక మంత్రము కలదు. ఈ మంత్రములో వినవచ్చుచున్న ప్రాణశబ్దము వాయు రూప ప్రాణపరమా ? లేక పరమాత్మ పరమా అని సంశయము రాగా పరమాత్మ పరమే అని నిర్ణయింపబడుచున్నది. ఏల యన ? "జగత్సర్వం ప్రాణ ఏజతి" అను వాక్యములో వాయువుతో సహ సర్వ జగత్తునకున్నూ జీవనాది చేష్టాహేతుత్వము ప్రాణ పదార్థము నకు వర్ణింపబడినది. జీవనాది చేష్టాహేతుత్వము పరమాత్మకు సంబంధించినదియే గాని వాయురూప ప్రాణాదులకు సంబంధించి నది కాదని "న ప్రాణేన నాపానేన....వుపాశ్రితౌ" మానవులు— ప్రాణాపానాదివాయు సహాయమున గాదు జీవించుట—ఈ ప్రాణా పానాదులు దేనియందు ఉపాశ్రితములై యుండెనో అట్టి ప్రాణా పాన విలక్షణమగు పరమాత్మ వస్తువు చేతనే జీవించుచున్నారు. అను నిట్టి శ్రుతి వాక్యములలో ప్రసిద్ధమై యుండెను. కాన నీ మన్త్రములోని ప్రాణ శబ్దము పరమాత్మ పరమే యగును.

## జ్యోతిరధికరణమ్ - 11

## 40. సూ : జ్యోతి ర్దర్శనాత్

**వివృతిః :-** జ్యోతిః=ఛాన్దోగ్యే ప్రజాపతివిద్యాయాం "స ఏష సంప్రసాదోఽస్మా చ్ఛరీరా త్సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్య స్వేవరూపే ణాభినిష్పద్యతే" ఇత్యత్ర శ్రూయమాణః జ్యోతి శ్శబ్దో నాదిత్యాది తేజోవిషయకః కింతు పరబ్రహ్మ విషయక ఏవ. కుతః ?

దర్శనాత్—"య ఆత్మా౽పహతపాప్మా" ఇత్యుపక్రమ పర్యాలోచనేన బ్రహ్మణ ఏవాత్ర ప్రతిపాద్యతయా౽నువృత్తే ర్దర్శనా దితి.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తు నందలి ప్రాజాపత్య విద్యాప్రకరణమున గల "స ఏష సంప్రసాదో....భినిష్పద్యతే" అను నీ వాక్యములోని "జ్యోతిః" అను శబ్దము ఆదిత్యాది తేజస్సులను బోధించునది కాదు. పరబ్రహ్మ వస్తువును బోధించు నదియే. ఏల యన ? "య ఆత్మా౽పహతపాప్మా అను పరమాత్మను బోధించు వాక్యముతో నీ ప్రకరణ మారంభింప బడినది. ఇట్టి ఉపక్రమము (ప్రారంభము) ను బట్టి యాలోచించిన పరబ్రహ్మయే ఈ వాక్యమునను ప్రతిపాద్యముగ ననువర్తించి యున్నట్లు స్పష్టముగా తెలియబడుచున్నది. కనుక ఆదిత్యాది భౌతిక తేజస్సిచట ప్రతిపాదింపబడుచున్నది యని అనుట యుక్తము కాజాలదు. కాన నిచటి జ్యోతిః పదము పరబ్రహ్మ పరమే.

అర్థాన్తరత్వాదివ్యపదేశాధికరణమ్ - 12

## 41. సూ : ఆకాశో౽ర్థాన్తరత్వాది వ్యపదేశాత్

**వివృతిః** :- ఆకాశః—ఛాన్దోగ్యే "ఆకాశో హవై నామ నామ రూపయో ర్నిర్వహితా" ఇత్యత్ర శ్రూయమాణ ఆకాశశబ్దః—న భూతాకాశపరః—కింతు పరమాత్మపర ఏవ—కుతః ? అర్థాంతరత్వాది వ్యపదేశాత్—" తే యదన్తరా తద్బ్రహ్మ" ఇతి వాక్యేనోక్తస్య నామ రూపాభ్యా మర్థాన్తరత్వస్య, తన్నిర్వాహకత్వస్య చాకాశే వ్యపదేశ దర్శనాత్—నహి ప్రసిద్ధాకాశే నామరూపాభ్యామన్యత్వం— తన్ని ర్వాహకత్వంచ సంభవతి— ఆదిశబ్దేన వాక్యశేషస్థ "తద్బ్రహ్మ— తదమృతం—స ఆత్మా—ఇత్యాది వ్యపదేశోపి గ్రాహ్యః— నహి భూతాకాశే బ్రహ్మత్వ అమృతత్వా ద్యుపపద్యతే. అతో౽త్రాకాశః పరమాత్మైవ—ఇతి.

వివరణము :- ఛాన్దోగ్యోపనిషత్తు నందలి "ఆకాశో హవై నామ నామరూపయో ర్నిర్వహితా" అను నీ వాక్యములోని

" ఆకాశః " అను శబ్దము పంచభూతములలో నొకటియగు భూతాకాశమును బోధించునది కాదు. పరమాత్మను బోధించునదియే. ఏల యన ? ప్రకృతమగు ఆకాశశబ్దముచే ప్రతిపాదింపబడు వస్తువును గూర్చి వివరించు ఆ ప్రకరణములోని " తే యదన్తరా తద్బ్రహ్మ" అను వాక్యము నామరూపములు దేని యందు కల్పితములై యుండెనో—అది బ్రహ్మ అని ప్రతిపాదించుచు ఆకాశశబ్దార్థమైన వస్తువు నామరూప విలక్షణమైన పదార్థమని నిరూపించెను. పై వాక్యములో ప్రతిపాదింపబడిన నామరూప నిర్వాహకత్వము, ఈ వాక్యములో చెప్పబడిన నామరూప విలక్షణత్వము ప్రసిద్ధమగు భూతాకాశమునందు సంభవించవు. భూతాకాశము నామరూపాత్మక ప్రపంచాంతర్గతమైనదియే గదా— ఇట్లే ఆ ప్రకరణములోని " తద్బ్రహ్మ—తదమృతం—స ఆత్మా " ఇత్యాది వాక్యములలో వర్ణింపబడిన బ్రహ్మత్వ—అమృతత్వ—ఆత్మత్వములును భూతాకాశమునందు సంభవించ నేరవు. కాన నిట్లు కానవచ్చు ఆకాశశబ్దము పరమాత్మ వస్తువును బోధించునదియే యగును.

## సుషుప్త్యుత్క్రాన్త్యధికరణమ్ - 13

## 42. సూ : సుషుప్త్యుత్క్రాన్త్యో ర్భేదేన

**వివృతిః :-** బృహదారణ్యకే శ్రూయతే—' కతమ ఆత్మేతి యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్త ర్జ్యోతిః పురుషః " ఇత్యాది — తదిదం వాక్యం సంసారిణో జీవస్య స్వరూపం ప్రతిపిపాదయిషతి—ఉత సంసారి స్వరూపానువాదే నాసంసారిణో బ్రహ్మణ స్స్వరూపం ప్రతిపిపాదయిష తీతి సందేహే—న జీవస్వరూప ప్రతిపాదనపర మిదం వాక్యం—కింతు — విజ్ఞానమయస్య సుషుప్త్యవస్థాన జీవస్వరూపానువాదేన బ్రహ్మాభేద ప్రతిపాదనపర మేవేతి నిర్ణీయతే—కుతః ? 'సుషుప్త్యుత్క్రాన్త్యోః—భేదేన' 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద నాన్తరం' ఇతి సుషుప్తౌ

పరమాత్మన శ్శారీరా ద్భేదేన వ్యపదేశాత్ — తథా ' ప్రాజ్ఞే నాత్మ నాన్వారూఢ ఉత్సర్జన్ యాతి' ఇత్యుత్క్రాన్తౌ చ శారీరా ద్భేదేన పరమాత్మనః ప్రాజ్ఞశబ్దేన వ్యపదేశా చ్చేత్యర్థః. అస్యవాక్య జాతస్య మధ్యే అత ఊర్ధ్వం విమోక్షా యైవ బ్రూహీతి—పదేపదే ప్రశ్నః– తత్సమాధానతయా " అనన్వాగత స్తేన భవతి - అసంగోహ్యయం పురుషః" ఇత్యాది ప్రతివచనం చ దృశ్యతే-ఏతాదృశ ప్రశ్న ప్రతివచన - ఉపక్రమోపసంహారాదిభ్యః - పరమాత్మ పరత్వ మస్య వాక్యస్య స్పష్ట మవగమ్యతే.

వివరణము :- బృహదారణ్యకోపనిషత్తునందలి షష్ఠాధ్యాయములో " కతమ ఆత్మేతి " అహం—అహం — (నేను—నేను) అని వ్యవహరింపబడుచున్న ప్రాణబుద్ధ్యాదులలో నేది ఆత్మ యని జనకుడు ప్రశ్నింప యాజ్ఞవల్క్యు డిట్లు చెప్పెను. ' యోయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్త ర్జ్యోతిః పురుషః' అని. ఈవాక్యములో—ప్రాణములలో (ప్రాణ శబ్దముచేత ఉచ్ఛ్వాస నిశ్శ్వాసరూపమగు ముఖ్యప్రాణము. ఇంద్రియములు గూడ చెప్పబడును. వానిలో) బుద్ధిమయమైన పరిపూర్ణమైన హృదయాన్తర్గత జ్యోతిస్సు ఆత్మ యని చెప్పెను. (ప్రాణములలో అని, బుద్ధిమయుడు అని చెప్పుటతో ఆత్మవస్తువు బుద్ధి ప్రాణభిన్నము అని తెలియబడుచున్నది.) ఈ వాక్యము సంసారి యగు జీవాత్మయొక్క స్వరూపమును ప్రతిపాదింప బూనినదా ? లేక సంసారి స్వరూపము ననువదించి అసంసారియగు బ్రహ్మ యొక్క స్వరూపమును ప్రతిపాదింప బూనినదా అని సందేహము రాగా జీవస్వరూపమును ప్రతిపాదించుటకై ఈ వాక్యము ప్రవర్తించలేదు, సుషుప్త్యాద్యవస్థలతో గూడికొనియుండు జీవాత్మ స్వరూపము ననువదించి యాతనికి బ్రహ్మాభేదమును బోధించుట యందే ఈ వాక్యమునకు తాత్పర్యము అని యిచట నిర్ణయింపబడుచున్నది. ఏల యన ? ఆ ప్రకరణములోని ' ప్రాజ్ఞే నాత్మనా సంపరిష్వక్తో ...నాంతరం' ఈ వాక్యము సుషుప్తియందు జీవుడు

పరమాత్మతో నేకీభావమును పొందినవాడై బాహ్యమగు విశేష విజ్ఞానము గాని, అంతరమగు విశేష విజ్ఞానము గాని లేనివాడై యుండునని చెప్పుచు జీవాత్మను పరమాత్మకంటె వేరైన వానినిగ ప్రతిపాదించుచున్నది. ఇట్లే "ప్రాజ్ఞే నాత్మనాఽన్వారూఢ ఉత్సర్జన్ యాతి" ఈ వాక్యమును ఉత్క్రాంతి సమయమున (మరణ సమయమున) శరీరస్వామియగు జీవుడు పరమాత్మ నధిష్ఠించి (పరమాత్మతో నేకీ భావము నొంది) తత్కాల సంబంధమగు వేదనలకు కుందుచు ఘోరమగు శబ్దములను చేయుచు పయనించునని చెప్పుచు జీవాత్మను పరమాత్మకంటె వేరైన వానినిగ ప్రతిపాదించుచున్నది. ఈ వాక్య సందర్భమున మధ్యలో "అత ఊర్ధ్వం విమోక్షాయైవ బ్రూహి" ఈపైన మోక్షోపయోగి యగు విషయమును చెప్పుము అనుచు మాటిమాటికి ప్రశ్నించుచుండుటయు, దానికి సమాధానముగా "అనన్వాగత స్తేన భవతి-అసంగో హ్యయం పురుషః" ఈ ఆత్మ వస్తువు పూర్వావస్థను గడచి ఉత్తరావస్థను పొందగా పూర్వావస్థాగత పుణ్యపాపాదులతో నను బంధించక యుండును, ఈ పరిపూర్ణుడగు పరమాత్మ అసంగ స్వభావుడు గదా అని చెప్పుచున్న ప్రతివచనములును కాన్పించుచున్నవి. ఇట్టి ప్రశ్న ప్రతివచనములను, ఈ ప్రకరణముయొక్క ఉపక్రమోప సంహారాదులనుబట్టి విచారింప ఈ వాక్యమునకు పరమాత్మయందే తాత్పర్యమని స్పష్టముగా తెలియబడుచున్నది.

## 43. సూ : పత్యాదిశబ్దేభ్యః

**వివృతిః :-** పత్యాదిశబ్దేభ్యః—"సర్వస్య వశీ — సర్వస్యేశానః — సర్వస్యాధిపతిః" ఇత్యసంసారిత్వ ప్రతిపాదకేభ్యః పత్యాది శబ్దేభ్యః—"స న సాధునా కర్మణా భూయాన్—నో ఏవాసాధునా కనీయాన్" ఇత్యాదిభ్యశ్చ అసంసారిత్వ విశేషణేభ్యః శబ్దేభ్యశ్చ అసంసారి పరమాత్మ అతఏవ వేదాంత వాక్య [illegible]

ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితాయాం బ్రహ్మసూత్రవివృతౌ ప్రథమధ్యాయస్య తృతీయః పాదః

వివరణము :- మరియు నీ ప్రకరణములోని "సర్వస్య వశీ - సర్వస్యేశానస్సర్వస్యాధిపతిః" సర్వమును స్వాయత్త పరచుకొనినవాడు—(పరాధీనుడు కానివాడు) సర్వమునకు నియంత—సర్వమునకు పరిపాలకుడు అను నిట్టి అసంసారియగు పరమాత్మను బోధించు పతి, ఈశాన మొదలగు పదములను బట్టియు—"స న సాధునా కర్మణా భూయాన్. నో ఏ వాసాధునా కనీయాన్" అతడు పుణ్యకర్మలచే వృద్ధినిగాని—పాపకర్మలచే హీనమును గాని పొందువాడు కాదు అని ఆ వస్తువు పరమాత్మయే గాని జీవాత్మ కాదని బోధించు ఇట్టి శబ్దములను బట్టియు— అసంసారియగు పరమాత్మ తత్త్వమునందే యీ వాక్యమునకు తాత్పర్యమని యనుట యుక్తము.

ఇట్లు శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితమగు బ్రహ్మసూత్రార్థ వివరణమున ప్రథమాధ్యాయమున తృతీయ పాదము ముగిసెను.

## ప్రథమాధ్యాయస్య - చతుర్థః పాదః

బ్రహ్మజిజ్ఞాసాం ప్రతిజ్ఞాయ జన్మాద్యస్య యత ఇతి బ్రహ్మణో లక్షణ ముక్తం. తల్లక్షణం ప్రధానేఽతివ్యాప్త మిత్యాశంక్య "ఈక్షతే ర్నాఽశబ్దం" ఇత్యశబ్దత్వేన తా మాశంకా మపోద్య గతిసామాన్యం చ వేదాన్తానాం బ్రహ్మకారణవాదం ప్రతి విద్యతే న ప్రధానకారణ వాదం ప్రతీతి ప్రపంచితం గతేన గ్రంథేన. ఇదానీం తు ప్రధానస్య యదశబ్దత్వం పూర్వముక్తం తన్నోప పద్యతే, కాసు చిచ్ఛాఖాసు ప్రధాన ప్రతిపాదకానాం

శబ్దానాం శ్రూయమాణత్వా దిత్యాక్షేపే సమాపన్నే తేషాం శబ్దానా (పదానా) మన్యపరత్వం ప్రతిపాదయితు మయం పాద ఆరభ్యతే.

## అనుమానికాధికరణమ్ - 1

## 1. సూ : ఆనుమానిక మప్యేకేషా మితి చేన్న శరీర రూపక విన్యస్త గృహీతే ర్దర్శయతి చ

**వివృతిః :-** ఏకేషాం=ఏకేషాం శాఖినాం=కఠానా ముపనిషది "మహతః పర మవ్యక్త మవ్యక్తా త్పురుషః పరః" ఇతి వాక్యే అవ్యక్త శబ్దేన – అనుమానికం – అపి=అను మానైకవేద్యం సాంఖ్య స్మృత్యుక్తం ప్రధాన మప్యుక్తం—అత స్తస్య ప్రధాన స్యేక్షత్యధి కరణోక్తం యదశబ్దత్వం తదసిద్ధం – ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్ – న=ప్రధానం శబ్దప్రతిపాద్యం న భవేదేవ – కుతః ? రూపకవిన్యస్త గృహీతేః = 'ఆత్మానం రథినం విద్ధి శరీరం రథ మేవ చ' ఇత్యాది పూర్వవాక్యే రథరూపకేణ విన్యస్తస్య=కల్పితస్య శరీర స్యాత్రావ్యక్త శబ్దేన గ్రహణాత్, కథం తదవ్యక్త శబ్దగ్రాహ్యం శరీరం భవతీ త్యతఆహ—దర్శయతి—చ = "ఆత్మానం రథినం విద్ధి" ఇత్యా ద్యనంతరాతీతో గ్రంథోఽము మేవార్థం దర్శయతి చ—ఇత్యేవం ప్రధానస్యా ప్యేతద్వా క్యావలంబనేన వేదశబ్ద సమధిగమ్యత్వ మస్త్విత్యేషా శంకా నిరాకృతా.

తత్రైవం రూపక కల్పనాదిప్రకారః

| విష్ణుపదం | రథరూపకకల్పనా |
| --- | --- |
| 1) ఆత్మా | 1) ఆత్మా రథీ |
| 2) అవ్యక్తం | 2) శరీరం రథః |
| 3) మహత్ (బుద్ధిః) | 3) బుద్ధిః సారథిః |
| 4) మనః | 4) మనః ప్రగ్రహః |
| 5) ఇంద్రియాణి | 5) ఇంద్రియాణి హయాః |
| 6) విషయాః | 6) విషయాః గోచరాః |

యద్యప్యత్రోభయత్రాత్మాదయః పదార్థా స్తత్తత్ స్థానే సమానాను పూర్వ్యై వోక్తాః తథా ప్యేకత్ర ద్వితీయస్థానే—అవ్యక్త మిత్యస్య నిర్దేశః కృతః—అన్యత్ర తు తస్మిన్నేవ స్థానే శరీర మిత్యస్య నిర్దేశః కృతః—తతశ్చ ప్రథమశ్రేణ్యాం ముక్తా ఏవ పదార్థా ద్వితీయశ్రేణ్యా మపి ప్రాయః పరిగృహ్యన్త ఇతి ద్వితీయ స్థానే ప్రథమశ్రేణ్యాం ముక్త్వా శరీరశబ్దేన ద్వితీయస్థానే ద్వితీయశ్రేణ్యాం ముక్తశరీర స్యైవ పరిగ్రహోయుక్తో న ప్రధానస్య—అవ్యక్తశబ్దేన ప్రధానస్య పరిగ్రహే అప్రకృత ప్రక్రియా ప్రసక్తి ర్భవేత్ప్రధాన స్యాత్రా ప్రకృతత్వాత్—తస్మా న్న ప్రధానస్య వైదిక శబ్ద విషయత్వం.

బ్రహ్మ విచార శాస్త్రము నారంభించుచున్నామని ప్రతిజ్ఞచేసి విచార్యమగు బ్రహ్మ వస్తువుయొక్క లక్షణము "జన్మా ద్యస్య యతః" అని వివరింపబడినది. ఆ లక్షణము అనగా జగజ్జన్మ స్థితి లయ కారణత్వము సాంఖ్యశాస్త్ర ప్రసిద్ధమైన ప్రధాన తత్త్వము నందును వర్తించుచున్నది గాన అతి వ్యాప్తి దోషగ్రస్తమగుచున్నది యని ఆశంకించుకొని "ఈక్షతే ర్నాఽశబ్దం" అను సూత్రములో శ్రుతులయందు జగత్కారణముగా వర్ణింపబడిన వస్తువు ఆ ప్రధానము కాదని నిరూపించి అతివ్యాప్తి దోష శంకను పరిహరించి సమస్త వేదాంతములకును బ్రహ్మకారణ వాదము (సర్వజ్ఞమగు బ్రహ్మ వస్తువే జగజ్జన్మ స్థితి లయ కారణము అను అంశము) నందే తాత్పర్య మనియు—ప్రధాన కారణ వాదము (జడమగు ప్రధానము జగ త్కారణము అను అంశము) నందు తాత్పర్యము కాదనియు—గడచిన గ్రంథములో వివరింపబడినది. ఇప్పుడు ప్రధానము అశబ్దము=వేదశబ్ద ప్రతిపాద్యము కాదు అని వెనుక చెప్పిన విషయ మును గూర్చి మరల విచారము జరుపబడుచున్నది.

ప్రధానము అశబ్దము అని యనుట యుక్తము కాదు. కొన్ని వేదశాఖలలో ప్రధానమును వర్ణించు శబ్దము లుపలభ్య మానము లగుచున్నవి గనుక. అను ఆశంక రాగా ఆ శబ్దములు (అట్టి పదములు) ప్రధానపరములు కావనియు—ప్రధానేతర పరములనియు ప్రతిపా దించుటకై యీ పాద మారంభింపబడుచున్నది.

వివరణము :- కఠోపనిషత్తులోని "మహతః పర మవ్యక్త మవ్యక్తా త్పురుషః పరః" మహత్తు కంటె ఉత్కృష్టమైనది అవ్యక్తము. అవ్యక్తము కంటె ఉత్కృష్టమైనవాడు పురుషుడు అని చెప్పు ఈ వాక్యములోని అవ్యక్త శబ్దముచేత ఆనుమానికమైన= సాంఖ్యస్మృతి ప్రతిపాదితమైన ప్రధానము చెప్పబడుచున్నది. కాన ఈక్షత్యధికరణములో ప్రధానము వేదశబ్ద ప్రతిపాదితము కాదు అని చేసిన ప్రతిపాదనము యుక్తము కాదు. అని సాంఖ్య పక్షము వారందురు. కాని యట్లనుట తగదు. ప్రధానము వేదశబ్ద ప్రతిపాద్యము కానేరదు. ఏల యన? ఈ ప్రకరణములోని " ఆత్మానం రథినం విద్ధి శరీరం రథ మేవ తు " ఆత్మను రథికునిగా (రథస్వామియై గన్తవ్యదేశమును గూర్చి ప్రయాణించు వానినిగా) తెలిసికొనుము - శరీరమును రథమునుగా తెలిసికొనుము—అని చెప్పు పూర్వవాక్యములో రథరూపకముతో విన్యస్తమైన=ప్రతిపాదింపబడిన శరీర మిచట అవ్యక్త శబ్దముతో గ్రహింపబడుచున్నది గాని ప్రధానము గ్రహింపబడుట లేదు. ఈ యంశమును " ఆత్మానం రథినం విద్ధి " ఇత్యాది గ్రంథము స్ఫుటముగ ప్రదర్శించుచున్నది. కాన నీ వాక్యముల వలన ప్రధానమునకు వేదశబ్ద ప్రతిపాద్యత్వము సిద్ధించుననుట తగదు.

( రూపక కల్పనా ప్రకారమిచట ప్రదర్శింపబడుచున్నది. )

| విష్ణుపదము | రూపక కల్పనము |
| --- | --- |
| 1. ఆత్మా | 1. ఆత్మా—రథీ (గన్తవ్యమైన విష్ణుపదమును (మోక్షమును) గూర్చి ప్రయాణించు రథస్వామి) |
| 2. అవ్యక్తం | 2. శరీరం—రథః (ప్రయాణ సాధనమగు రథము) |

3. మహత్ —(బుద్ధిః) 3. బుద్ధిః — సారథిః (రథమును నడిపించువాడు)

4. మనః 4. మనః—ప్రగ్రహః (రథమున పూన్చబడిన గుఱ్ఱములను నియమించు పలుపు)

5. ఇంద్రియాణి 5. ఇంద్రియాణి—హయాః (రథమున పూన్చబడిన గుఱ్ఱములు)

6. విషయాః 6. విషయాః—గోచరాః (మార్గములు)

ఈ ప్రదర్శింపబడిన రెండు వరుసలలోను ఆత్మ మొదలగు పదార్థములు ఆ యా స్థానములలో వ్యత్యయము లేకుండ సమానమగు క్రమముతో వర్ణింపబడియున్నవి. విశేషమేమి యన ? ఒక వరుసలో రెండవ స్థానమున "అవ్యక్తం" అను పదార్థము నిర్దేశింపబడినది. మరియొక వరుసలోని రెండవ స్థానములో మాత్రము "శరీరం" అను పదార్థము నిర్దేశింపబడియుండెను. మొదటి వరుసలో నిర్దేశింపబడిన పదార్థములే రెండవ వరుసలో గూడ చాలా భాగము గ్రహింపబడియున్నవి గనుక మొదటి వరుసలో రెండవ స్థానమున నిర్దేశింపబడిన అవ్యక్త శబ్దముచేత రెండవ వరుసలో రెండవ స్థానమున నిర్దేశింపబడిన శరీరము చెప్పబడుచున్నది యనుట యుక్తము కాని ప్రధానము చెప్పబడుచున్నది యని యనుట యుక్తము కాదు. ఆ అవ్యక్త శబ్దముచే ప్రధానమును పరిగ్రహించుచో అప్రకృత ప్రసంగము కాగలదు. ఇది ప్రధానమునకు సంబంధించిన ప్రకరణము కాదు గనుక. కాన ప్రధానము వేదశబ్ద ప్రతిపాద్యము కానేరదు.

**2. సూ : సూక్ష్మం తు తదర్హత్వాత్**

**వివృతిః :**— శరీరస్య స్థూలత్వాత్ వ్యక్తశబ్దవిషయత్వైవ వక్తవ్యా—కథ మవ్యక్తశబ్దవిషయత్వం తస్యేత్యత ఆహ—సూక్ష్మం—

తు—స్థూల శరీరారంభకం-(స్థూలశరీర కారణం) యత్ భూతసూక్ష్మం తదిహావ్యక్త శబ్దేన పరిగృహ్యతే—కుతః ? తదర్హత్వాత్—తస్యైవావ్యక్త శబ్దార్హత్వాత్—తేన చ స్థూలం లక్ష్యతే— " గోభి శ్రీణీత మత్సరం " ఇత్యాది ప్రయోగేషు కారణవాచీ శబ్దః కార్యే ప్రయుజ్యమానో దృశ్యతే—అతో శ్రుత్యావ్యవ్యక్త శబ్దస్య స్థూలశరీరపర త్వేపి న దోషః—ఇతి.

వివరణము :- పూర్వ సూత్రములో అవ్యక్త శబ్దముచే శరీరము చెప్పబడుచున్నది యని నిరూపింపబడినది. శరీరము స్థూలము (వ్యక్తమగు వస్తువు) కాన నది " వ్యక్త " శబ్దముతో చెప్పదగినది యగును గాని అవ్యక్త శబ్దముతో నెట్లు చెప్పబడగలదు అను ఆశంకరాగా చెప్పుచున్నారు. ఇచట వాడబడిన అవ్యక్త శబ్దము స్థూల శరీరమునకు కారణమగు భూత సూక్ష్మావస్థను నిర్దేశించుచున్నదని చెప్పవలయును. ఏల యన ? ఆ భూత సూక్ష్మ స్థితియే అవ్యక్త శబ్దముతో నిర్దేశించుటకు అర్హమైనది గనుక. అట్టి అవ్యక్త శబ్దముచేత స్థూల శరీరము సూచింపబడును. ' గోభిశ్రీణీత మత్సరం ' మత్సరమనునది ఒక వస్తువు. దానిని ఆవుపాలతో మిశ్రణము చేయుదు (కలుపుదు) అని ఈ వాక్యమునకు అర్థము. ఇది ప్రసిద్ధ వాక్యము. ఇచటనున్న గోభిః అను శబ్దమునకు ఆవులచేత అనునది ముఖ్యార్థము. ప్రస్తుతము ఆ పదమునకు ఆవుపాలతో అను అర్థము స్వీకరింపబడినది. ఆవులనుండి పాలు ఏర్పడును గనుక ఆవులు పాలను గూర్చి కారణము అని చెప్పబడును. కారణమును చెప్పు "గోభిః" అను శబ్దముచేత తత్కార్యమగు పాలు ఇచట వర్ణింపబడుచున్నవి. ఇట్లు కారణవస్తు వాచక శబ్దమును కార్య వస్తువును బోధింపదలచి ప్రయోగించుట లోక సిద్ధమైన విషయయే—కనుక స్థూలమగు (వ్యక్తశబ్దముచే చెప్పదగినదియునగు) శరీరము తత్కారణ వాచకమగు అవ్యక్త శబ్దముతో వ్యవహరించుట దోషావహము కాదు.

## 3. సూ : తదధీనత్వా దర్థవత్

వివృతిః :- పూర్వసూత్రే అవ్యక్తశబ్దేన స్థూలాంరభక భూత సూక్ష్మావస్థా పరిగృహ్యత ఇత్యుక్తం. తతః తాదృశ్యాః భూత సూక్ష్మావస్థాయా ఏవ ప్రధానత్వేన సాంఖ్యై రంగీకృతత్వాత్, శ్రుత్యా చ తద్వాదోఽభ్యుపగత ఇత్యపసిద్ధాంత స్స్యా దిత్యత ఆహ—తదధీనత్వాత్=యచ్ఛరీర కారణ మవ్యక్త శబ్దార్థం జగతః ప్రాగవస్థారూపం, తస్య — తదధీనత్వాత్=పరమేశ్వరాధీన త్వాభ్యుప గమా స్మాస్మాకం స్వతంత్ర ప్రధానకారణ వాదాభ్యుపగమదోషః ప్రసజ్యతే-(సాంఖ్యాస్తు స్వతంత్ర మనన్యాధీనం ప్రధానం జగతః కారణం మన్యన్తే, నాస్వత న్త్రం) అవ్యక్త స్యేశ్వరాధీనత్వే ఈశ్వరా దేవాస్తు జగదుత్పత్తిః, కిం తేన ప్రధానే నేత్యత ఆహ. అర్థవత్= “మాయాం తు ప్రకృతిం విద్యా న్మాయినం తు మహేశ్వరం” ఇతి శ్రుతా వవ్యక్త స్యేశ్వరసహకారి త్వావగమా దవ్యక్తం=జగతః ప్రాగవస్థారూపం ప్రధాన మర్థవ ద్భవతీత్యర్థః.

వివరణము :- పై సూత్రములో అవ్యక్తశబ్దముచేత స్థూలమునకు కారణమైన భూత సూక్ష్మావస్థ పరిగ్రహింపబడునని చెప్పబడినది. కారణమగు భూత సూక్ష్మావస్థయే ప్రధానము అని సాంఖ్యులచే నంగీకరింపబడియుండుట వలన శ్రుతచేతను ఈ వాదము అంగీకరింపబడినచో అపసిద్ధాంతము చేసినట్లగును గదా! అను ఆశంకరాగా చెప్పుచున్నారు. అవ్యక్త శబ్దముతో వ్యవహరింపదగిన శరీర కారణమగు జగత్తునకు పూర్వావస్థయైన ఆ వస్తువు పరమేశ్వరునికి అధీనమైన వస్తువు గాని స్వతంత్రమైన వస్తువు కాదు. సాంఖ్యులు స్వతంత్రమైన దానినిగా ప్రధానమును వర్ణింతురు. కాన మాకు సాంఖ్యులకువలె స్వతంత్ర ప్రధాన కారణ వాదము నంగీకరించిన దోషము వాటిల్లదు. (సాంఖ్యులు జగత్తునుగూర్చి స్వతంత్రమైన=అనన్యాధీనమైన ప్రధానతత్త్వమను వస్తువు కారణమని చెప్పుదురు గాని ఈశ్వ రాయత్తమైన అస్వతంత్రమైన వస్తువును కాదు.) అట్లగుచో

ఆ యీశ్వరుడే జగత్కారణమని చెప్పవచ్చును గదా ఇట్టి అవ్యక్తమును జగత్కారణముగా నంగీకరింపవలసిన పనియేమి, వ్యర్థము కదా అను ఆక్షేపము రాగా సమాధానము చెప్పుచున్నారు. "మాయాంతు....మహేశ్వరం" మాయయను వస్తువును ప్రకృతిని (జగత్కారణమును) గాను, మహేశ్వరుని మాయ కలవానినిగాను (మాయా నియామకునిగాను) తెలిసికొనుము. అని చెప్పు ఈ శ్రుతియందు అవ్యక్తము (మాయ) పరమేశ్వరునకు జగన్నిర్మాణ కార్యక్రమమునందు సహకారిగా తెలియపరచబడినది. కాన జగత్తునకు పూర్వ రూపమగు (కారణమగు) ప్రధానము=అవ్యక్త శబ్దముచేత చెప్పబడుచున్న వస్తువు జగత్సృష్టికర్త యగు పరమేశ్వరునకు సహకారి గనుక దానిని గూడ కారణముగా నంగీకరించుట వ్యర్థము కాదు.

## 4. సూ : జ్ఞేయత్వావచనాచ్చ

వివృతిః :- అవ్యక్తశబ్దేన సాంఖ్యాభిమత ప్రధాన విషయక ఇత్యత్ర హేత్వంతర ముచ్యతే - చ=కించ జ్ఞేయత్వావచనాత్= ప్రధాన పురుష వివేకవిజ్ఞానేన కైవల్యం వదద్భి స్సాంఖ్యైః పురుష వత్ ప్రధాన మపి జ్ఞేయత్వే నాభిహితం—అత్ర తు అవ్యక్త శబ్ద మాత్రం దృశ్యతే - అవ్యక్తం జ్ఞాతవ్య మితి వచనం తు న దృశ్యతే—అతః అవ్యక్తే జ్ఞేయత్వస్య అవచనాత్=అనభిధానా న్నావ్యక్తం ప్రధానం.

వివరణము :- శ్రుతియందు వినవచ్చుచున్న అవ్యక్త శబ్దము సాంఖ్యులచే నంగీకరింపబడిన ప్రధానమును బోధించునది కాదనుటలో మరియొక హేతువును చెప్పుచున్నారు. సాంఖ్యులు ప్రధానతత్త్వ పురుష తత్త్వములయొక్క వివేక విజ్ఞానము వలన కైవల్యము (మోక్షము) లభించునని చెప్పుచు పురుషతత్త్వము వలె ప్రధానతత్త్వము గూడ తెలిసికొనదగినది యని నిర్ణయించి యుండిరి. ఇచట అవ్యక్త శబ్దము మాత్రము కానవచ్చుచున్నది

కాని ఆ అవ్యక్తము తెలిసికొనదగినది యని చెప్పబడియుండలేదు. కాన ఈ శ్రుతి వాక్యమునందలి అవ్యక్తశబ్దము సాంఖ్యాభిమత ప్రధాన ప్రతిపాదకము కానేరదు.

## 5. సూ : వదతీతి చే న్న ప్రాజ్ఞో హి ప్రకరణాత్

వివృతిః :- వదతి = " అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథా రసం నిత్య మగంధవచ్చ యత్ । అనాద్య నన్తం మహతః పరం ధ్రువం నిచాయ్య తం మృత్యుముఖా త్ప్రముచ్యతే " ఇతి – ఉత్తరత్ర తద్గ్రన్థే శ్రూయమాణం వాక్య మవ్యక్తశబ్దితం ప్రధానం జ్ఞేయత్వేన వదతి – ఇతి–చేత్=ఇత్యుక్తం చేత్–న=అత్ర ప్రధానం జ్ఞేయత్వే నోచ్యత ఇతి న వక్తవ్యం. కుతః ? హి=యస్మాత్ ప్రాజ్ఞః= పరమాత్మా—సోఽత్ర నిచాయ్యత్వేన నిర్దిష్టః—న ప్రధానం – కుత ఏత దవగమ్యతే ? ప్రకరణాత్ = " పురుషా న్న పరం కించి త్సా కాష్ఠా సా పరాగతిః"—ఇతి—అన్యత్ర ధర్మా దన్యత్రాధర్మా దన్య త్రాస్మాత్ కృతాకృతాత్" ఇత్యాదిగ్రంథే పూర్వం పరమాత్మన ఏవ ప్రకృతత్వాత్.

వివరణము :- కఠోపనిషత్తులోని ఆ పై గ్రంథములో " అశబ్ద మస్పర్శ....ముఖాత్ప్రముచ్యతే " శబ్ద స్పర్శరూప రసగంధాదులు లేని, ఆద్యన్త రహితమగు ధ్రువమగు మహత్తు కంటె నుత్కృష్టమగు వస్తువును తెలిసికొని మానవుడు మృత్యు ముఖము (సంసారము) నుండి సంపూర్ణముగా ముక్తుడగు చున్నాడు, అని వర్ణింపబడియున్నది. వెనుకటి గ్రంథములో " మహతః పర మవ్యక్తం " అని మహత్తు కంటె ఉత్కృష్టమైనది అవ్యక్తము అని ప్రతిపాదింపబడియున్నది. ఈ వాక్యములో మహత్తుకంటె పరమైన వస్తువు తెలిసికొనదగినదిగ=జ్ఞేయముగ చెప్పబడినది. మహత్తుకంటె ఉత్కృష్టమైనది అవ్యక్త శబ్దముచే ప్రతిపాదింపబడునది ప్రధానము. ఆ వస్తువునకిచట జ్ఞేయత్వము వర్ణింపబడినది గాన అవ్యక్త శబ్దము సాంఖ్యాభిమత ప్రధాన

తత్త్వపరమని చెప్పవచ్చును. అని యనుట తగదు, ఏల యన ? ఇచట ప్రధానము జ్ఞేయముగా చెప్పబడుట లేదు. " అశబ్దమ స్పర్శ...." అను వాక్యములో నిచాయ్యముగా (జ్ఞాతవ్యముగా) వర్ణింపబడిన వస్తువు పరమాత్మ వస్తువుగాని ప్రధానము కాదు. ఇది పరమాత్మ ప్రకరణముగాని ప్రధాన ప్రకరణము కాదు గనుక. దీనికి పూర్వపు గ్రంథములో " పురుషా న్న....గతిః " అవ్యక్తము కంటె ఉత్కృష్టమైనవాడు పురుషుడు. ఆ పురుషుడు= పరిపూర్ణ స్వరూపుడు=పరమాత్మ ఉత్కృష్టత్వమునకు పరమావధి. అతడే ముముక్షువులకు గన్తవ్యమగు లక్ష్యస్థాన మనియు— " అన్యత్ర ధర్మా....కృతాత్ " ధర్మాధర్మములకు—కార్య కారణములకు విలక్షణమైన వస్తువు అనియు—పరమాత్మయొక్క ప్రసంగము చేయబడి యున్నది కాన నిచట జ్ఞాతవ్యముగా వర్ణింపబడినది పరమాత్మయే అని చెప్పవలయును. ప్రధాన మనినచో నది యప్రకృత ప్రసంగము కాగలదు.

**6. సూ : త్రయాణా మేవ చైవ ముపన్యాసః ప్రశ్నశ్చ**

**వివృతిః :-** చ=కించ-త్రయాణాం-ఏవ=అస్యాం కఠవల్ల్యాం వరదానసామర్థ్యా దగ్ని జీవ పరమాత్మనాం త్రయాణా మేవ— ఉపన్యాసః=వక్తవ్యత యోపన్యాసః-ప్రతివచనోపన్యాసః-ప్రశ్నః- చ = ప్రశ్నోపి తద్విషయక ఏవ దృశ్యతే—అతోఽన్యస్య ప్రశ్నో వా ప్రతివచనోపన్యాసో వా నాస్తి— అతో నావ్యక్తశబ్దః ప్రధానం వక్తీతి సిద్ధం.

వివరణము :- మరియు నీ కఠవల్లియందు బాలుడగు నచికేతస్సునకు యమధర్మరాజు తానిచ్చిన వరదానము ననుసరించి అగ్ని—జీవ — పరమాత్మలనెడి మూడు విషయముల గూర్చియే ప్రతి వచనోపన్యాసములను గావించెను. ఆ బాలుడు చేసిన ప్రశ్నయును ఈ మూడు విషయములను గూర్చియే — మరియొక వస్తువుమ గూర్చిన ప్రశ్నగాని ప్రతివచనముగాని

ఆ గ్రంథములో కానుపించదు. అందువలన పూర్వోదాహృత వాక్యములలోని అవ్యక్త శబ్దము ప్రధానమును ప్రతిపాదించ నేరదని తేలుచున్నది.

## 7. సూ : మహ ద్వచ్చ

వివృతిః :- చ = కించ మహద్వత్ = యథా సాంఖ్యతన్త్రే మహదితి శబ్దో మహత్తత్త్వే ప్రయుక్తోపి "మహాన్తం విభు మాత్మానం"- వేదాహ మేతం పురుషం మహాన్తం" ఇత్యాదిషు వైదికేషు ప్రయోగేషు తదేవ మహచ్ఛబ్ద స్తదేవ మహత్తత్త్వం నాభిధత్తే—తద్వ దవ్యక్త శబ్దోప్యత్ర ప్రధానం న వక్తీతి, ప్రకృతం శరీరమే వావ్యక్తశబ్దిత మితి చ సిద్ధమ్.

వివరణము :- మరియు "మహత్" అను శబ్దము సాంఖ్య శాస్త్రములో మహత్తత్త్వమును బోధించుటకై ప్రయోగింపబడు చున్నది యైనను " మహాన్తం విభు మాత్మానం " — " వేదాహ మేతం పురుషం మహాన్తం " ఇత్యాది వైదిక వాక్యములలో వాడబడిన ఆ ' మహత్ ' అను శబ్దము సాంఖ్యోక్త మహత్తత్త్వ మును ప్రతిపాదించ నేరదు. అట్లే ఈ మంత్రములో ప్రయోగింప బడిన అవ్యక్త శబ్దము గూడ ప్రధానమును ప్రతిపాదింప జాలదు. తత్ప్రకరణములో పఠింపబడియున్న శరీరమును మాత్రమే ప్రతిపాదింపగలదని యేర్పడుచున్నది.

## 8. సూ : చమసవ దవిశేషాత్

వివృతిః :- శ్వేతాశ్వతరోపనిషది శ్రూయతే — "అజా మేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీః ప్రజా స్సృజమానాం సరూపాం" ఇతి- అత్రాజాశబ్దేనాపి ప్రధానం నోచ్యతే—కుతః? అవిశేషాత్ = అజా శబ్దస్య మాయాదావపి సాధారణత్వాత్ = ప్రధానస్యైవ బోధక మిద మజాపద మితి జ్ఞాపకస్య విశేషావధారణకారణ స్యాభావాత్ — తత్ర దృష్టాన్తః చమసవత్ = " అర్వాగ్బిల శ్చమస ఊర్ధ్వబుధ్నః " ఇత్యస్మి న్మంత్రే, అత్రోక్త శ్చమసః అయం నామాసౌ చమస ఇతి

యథా నియంతుం న శక్యతే అన్యత్రా ప్యర్వాగ్బిలత్వాదే స్సాధార ణత్వాత్—ఏవ మజామన్త్రేఽపి అజాత్వాదే రవిశేషా న్న ప్రధానస్య నిర్ణయ ఇతి—అతో న వైదిక శబ్దగ్రాహ్యతా ప్రధాన స్యేత్యర్థః.

వివరణము :- శ్వేతాశ్వతరోపనిషత్తునందు "అజామేకాం.. సరూపాం" అను మన్త్రములో సరూపులగు బహువిధ ప్రాణి వర్గము నుత్పాదనము గావించు ఒక వస్తువుయొక్క ప్రస్తావము చేయబడినది. ఆ వస్తు విచట "అజా" శబ్దముచే చెప్పబడినది. అజా అనగా న జాయత ఇత్యజా అను వ్యుత్పత్తి ననుసరించి పుట్టుకలేనిది యని యర్థము. సాంఖ్యశాస్త్ర ప్రసిద్ధ ప్రధానము (జగత్కారణ వస్తువు) గూడ పుట్టుకలేనిదియే. కనుక అజా శబ్దముచేత ప్రధానము చెప్పబడరాదా అను సాంఖ్యుల అశంకకు సమాధానము చెప్పబడుచున్నది. ఇచటి ఈ అజా శబ్దము సాంఖ్యోక్త ప్రధాన వాచకము కానేరదు. ఏల యన ? అజా శబ్దము పూర్వోక్తవ్యుత్పత్తి ననుసరించి మాయ మొదలగు అనాది పదార్థముల కన్నిటికిని సాధారణ శబ్దము గనుకన్నూ—ఇచటి యీ అజా శబ్దము ప్రధానమును ప్రతిపాదించునదియే యని చెప్పుటకు తగిన నియామకమగు విశేషణ మిచట కానవచ్చుట లేదు గనుకనున్నూ. ఎట్లనిన ? " అర్వాగ్బిల శ్చమస ఊర్ధ్వ బుధ్నః " అను కర్మకాండ గతమగు ఒక మన్త్రములో యాగ ములో నుపయోగింపబడు (చమసము) పాత్రము యొక్క లక్షణము చెప్పబడినది. అంతమాత్రముచేత నిచట వర్ణింపబడిన చమసము ఈ చమసమే యగును అని విశేషముగ నిర్ధారణము చేయుటకు తగిన నియామకమగు విశేషము లేదు. అర్వాగ్బి లత్వాదికము సర్వచమసములకును సాధారణ లక్షణమే గనుక. ఇట్లు అజామన్త్రములో గూడ అజాత్వాదులు (పుట్టుక లేకపోవుట మొదలగు ధర్మములు) మాయయందున్ను, ప్రధానము నందును ఉండునవియే గనుక ఇచట అజా శబ్దముచేత ప్రధానమే

ప్రతిపాదింపబడుచున్నదని నిర్ణయింప వీలులేదు. కాన సాంఖ్యోక్త ప్రధాన తత్త్వము వేదశబ్ద ప్రతిపాద్యము కానేరదు.

**9. సూ : జ్యోతిరుపక్రమా తు తథా హ్యధీయత ఏకే**

వివృతిః :– తర్హి కేయ మజా అజామన్త్ర ప్రతిపిపాదయిషితేత్యత ఆహ. జ్యోతిరుపక్రమా — తు — జ్యోతిరుపక్రమా — ఉపక్రమః = ముఖే = ఆదౌ, యస్యా స్తేజోబన్నరూపాయాః పరమేశ్వరా దుత్పన్నాయా అవాన్తర ప్రకృతే స్సా జ్యోతిరుపక్రమా — పరమేశ్వరా దుత్పన్నా సైవా త్రాజాశబ్దే నోచ్యతే, న గుణత్రయలక్షణా ప్రకృతిః = ప్రధానం – హి = యస్మాత్ — ఏకే = ఏకే శాఖినః = ఛన్దోగాః — యథా " యదగ్నే రోహితగ్ం రూపం తేజస స్తద్రూపం — యచ్ఛుక్లం తదపాం — యత్కృష్ణం తదన్నస్య" ఇత్యాదినా తేజోబన్నానాం సృష్టి ముక్త్వా అవాన్తరప్రకృతి లక్షణానాం తేజోబన్నానాం తేషాం లోహితాది రూపవత్త్వం — అధీయతే = సమామనన్తి = పఠన్తి — తథా = తథైవ హేహాజా మన్త్రే లోహితాది శబ్దసామ్యా త్తాన్యేవ తేజోబన్నాని ప్రత్యభిజ్ఞాయన్త ఇతి, తేజోబన్నలక్షణాఽవాన్తరప్రకృతి ర్వ్యా సైవాత్రా ప్యజాశబ్ద విషయా న ప్రధానం — ఇతి.

వివరణము :– " అజామేకాం.... " అను మన్త్రములోని అజా శబ్దమున కర్థమేమియన నిచట చెప్పబడుచున్నది. జ్యోతిరుపక్రమా అనగా తేజస్సు మొదలుగా గల తేజోబన్నరూపమగు (తేజస్సు – ఉదకము — పృథివియను భూతత్రయాత్మకమగు) – స్వరూపుడగు పరమాత్మనుండి ఉత్పన్నమై భౌతికమగు సర్వ ప్రపంచమునకును కారణమైన అవాంతర ప్రకృతియగు వస్తువే యిచట అజా శబ్దముచే చెప్పబడును గాని సత్త్వరజస్తమో గుణాత్మకమగు సాంఖ్య తంత్రోక్త ప్రధానము చెప్పబడదు. కారణమేమియన ? కొన్ని శాఖలవారు అనగా ఛాందోగ్య శాఖ వారు — " యదగ్నే రోహితగ్ం....తదన్నస్య" సమస్త జగత్తునకును తేజస్సు — అప్పు = ఉదకము — అన్నము = పృథివి — ఇవి కారణము లనియు — కార్యమగు వస్తువు నిరూపించి చూడ

కారణము కంటె వేరుగ నుండనిది యనియు నిరూపించి చెప్పుచు అగ్నియను పదార్థమునకు సంబంధించిన రోహిత రూప (ఎరుపు రంగు) మేది కలదో అది తత్కారణమగు తేజోబన్న రూపమగు అవాంతర ప్రకృతిలోని తేజస్సుయొక్క రూపమనియు—అట్లే—ఆ అగ్నియందలి శుక్ల రూపము (తెల్లుపు రంగు) అవాంతర ప్రకృతిలోని అప్పుల (ఉదకముల) యొక్క రూపమనియు — అట్లే ఆ అగ్నియందలి కృష్ణ రూపము (నల్లుపు రంగు) అవాంతర ప్రకృతిలోని అన్నము (పృథివి) యొక్క రూపమనియు—నిట్లు సృష్టియంతయు తేజోబన్నములకు సంబంధించినదియే, అని (కార్యము కారణానన్యమని ప్రతిపాదించు సందర్భములో) వర్ణించి ఆ అవాంతర ప్రకృతి రూపములగు తేజోబన్నములకు రోహితాది రూపములను పఠించుచున్నారు. అట్లే యిచట అజా మన్త్రములో గూడ "లోహిత శుక్ల కృష్ణాం" అని ఆ తేజో బన్నములయొక్క రూపములే వర్ణింపబడుచున్నట్లు తెలియబడు చున్నది గనుక ఆ పూర్వోక్త తేజోబన్న రూపావాంతర ప్రకృతియే యిచట అజా శబ్దముతో చెప్పబడుచున్నది యనియు-ప్రధానము చెప్పబడుట లేదనియు తెలిసికొనదగును.

## 10. సూ : కల్పనోపదేశాచ్చ మధ్వాదివ దవిరోధః

వివృతిః :- తేజోబన్నానా ముత్పత్తిశ్రవణాత్-అజాశబ్దస్య ఛాగేరూఢత్వా చ్చ యోగరూఢ్యో స్తత్రాసంభవా త్కథం తస్య శబ్దస్య తేజోబన్నరూపా ఽవాన్తర ప్రకృతిపరత్వ మిత్యత ఆహ " చ-చశబ్దో ఽత్ర శంకానిరాసార్థః- తథా చ-తేజోబన్నాత్మక ప్రకృతౌ నాజాత్వానుపపత్తిః-కుతః? కల్పనోపదేశాత్ = యథా లోకే ప్రసిద్ధా మజాం భుక్తభోగాం ఏకః అజ స్త్యజతి అన్య స్తా మనువర్తతే-ఏవం త్యాగభోగయోః కార్యకారణ సంఘాతా ద్యుపాదాన- తేజోబన్నాత్మక ప్రకృతేః స్తాద్భుత్యేన్యార్థం, కల్పనయోపదేశః మప్యదృశ్యతే— కథమితి చేత్ ? మధ్వాదివత్-యథా, మధువిద్యాయాం ఆదిత్యే "అసౌ

వా ఆదిత్యో దేవమధు " ఇతి మధుత్వోపదేశః క్రియతే, తథా— అవిరోధః — తద్వ దజాభిన్నాయాః ప్రకృతేరజాత్వోపదేశే కృతేపి న కశ్చి ద్విరోధః— తస్మా న్నాత్ర ప్రధాన స్యావకాశ ఇత్యతోఽజ శబ్దం ప్రధాన మితి సిద్ధ్యతి.

వివరణము :- **అవాంతర ప్రకృతి** రూపమగు తేజో బన్నములు సద్రూప **పరమాత్మనుండి** ఉత్పన్నములైనవి యని ఛాన్దోగ్యములో వర్ణింపబడినది. అజా శబ్దము " న జాయతే " అను వ్యుత్పత్తి ననుసరించి పుట్టుకలేని వస్తువును—లోక రూఢి ననుసరించి ఛాగము (మేక) ను బోధింపగలదు. తేజోబన్న ములు పుటుక కలవి కనుక అజాశబ్దము వ్యుత్పత్తినిబట్టిగాని, రూఢినిబట్టిగాని తేజోబన్నములను ప్రతిపాదింపజాలదను ఆక్షేప మునకు సమాధానముగా ఈ సూత్రము చెప్పబడుచున్నది. అజా మంత్రములో లోహిత శుక్ల కృష్ణ రూపముగల బహు సరూప సంతతి నుత్పాదన చేయుచున్న అజను ఒక అజము (ఒక మేకపోతు) సేవించుచు ననుసరించి యుండును. భుక్తభోగయగు ఆ అజను (మేకను) మరియొక అజ (మరియొక మేకపోతు) పరిత్యజించి యుండునని చెప్పుచు తేజోబన్నాత్మకమైన, రోహితాది వర్ణత్రయోపేతమైన ప్రకృతిని అవివేకియగు జీవుడు అనుసరించునని, వివేకి పరిత్యజించునని సూచించుచు త్యాగ భోగములపట్ల ప్రకృతియందు సమత్వమే గాని వైషమ్యముండదని బోధించుటకొరకై అవాంతర ప్రకృతియందు అజాత్వము కల్పించి వర్ణింపబడినది. [ ప్రకృతి యనగా కారణము— సర్వ ప్రపంచమునకు అద్వైత వేదాంత సిద్ధాంతము ననుసరించి సద్రూపమగు పరమాత్మ మాయద్వారా మూలకారణము. దాని నుండి ఉత్పన్నమై తనకు తరువాతిదియగు భౌతిక ప్రపంచము నకు కారణమైన వస్తువు అవాంతర ప్రకృతియని వ్యవహరింప బడును. ] అది యెట్లనిన ? " అసౌ వా ఆదిత్యోదేవమధు "

ఈ వాక్యములో ఈ ఆదిత్యుడు దేవతలచే నాస్వాదింపదగిన మధువు=తేనె యని వర్ణింపబడినది. ఇందు ఉపాసనకొఱకై మధువు కాని ఆదిత్యునియందు మధుత్వము కల్పించి యెట్లు ఉపదేశింపబడినదో అట్లే మేక కాని అవాంతర ప్రకృతియందు అజాత్వ ముపదేశింపబడినది. కాన అజాశబ్దము అవాంతర ప్రకృతిని బోధించుననుటలో దోషమేమియు లేదు. ఇచటి అజా శబ్దము ప్రధాన బోధకమని యనుట కవకాశము లేదు. కాన ప్రధానము వేదశబ్ద ప్రతిపాద్యము కానేరదని తేలుచున్నది.

### సంఖ్యోపసంగ్రహాధి కరణమ్ - 3

## 11. సూ : న సంఖ్యోపసంగ్రహా దపి నానాభావా దతిరేకా చ్చ

**వివృతిః :-** బృహదారణ్యకే శ్రూయతే "యస్మిన్ పంచ పంచజనా ఆకాశ శ్చ ప్రతిష్ఠితః" ఇతి — సంఖ్యోపసంగ్రహాత్ — అపి=తత్ర మన్త్రే పంచపంచశబ్దేన పంచవింశతి సంఖ్యాభ్యుపగమా దపి — న=సాంఖ్య తంత్రోక్తాని మూలప్రకృతి రిత్యాదీని న తత్సాంఖ్య యోచ్యంతే. కస్మాత్ ! నానాభావాత్=పంచవింశతి సంఖ్యాకానాం తత్త్వానా మపి పరస్పర విలక్షణ ధర్మోపేతత్వా త్పంచ పంచకానీతి విభజ్యాభిధానహేతో స్సాధారణ ధర్మపంచక స్యాభావా దిత్యర్థః — అతిరేకాత్=కథంచి త్సాధారణ ధర్మపంచక స్యాంగికారేపి — తన్మంత్రోక్తాభ్యా మాత్మాకాశాభ్యాం పంచవింశతి సంఖ్యాతోఽధికసంఖ్యా కాని తత్త్వాని భవన్తి — అతోఽత్ర సంఖ్యయా న సాంఖ్యోక్తతత్త్వానాం గ్రహణం యుజ్యతే — సూత్రస్థ "అపి" శబ్దేన మన్త్రస్థ పంచ పంచజనశబ్దేన సంఖ్యాప్రతీతి రేవ నాస్తి — పంచజనశబ్దస్య సంజ్ఞాత్వా దితి ద్యోత్యతే.

వివరణము :- బృహదారణ్యకోపనిషత్తులో "యస్మిన్ పంచ పంచజనా ఆకాశ శ్చ ప్రతిష్ఠితః" అని ఒక మన్త్రము కలదు. అందలి "పంచ పంచ" అను శబ్దముచేత (పంచ=

అనగా ఐదు. పంచ × పంచ అనగా ఐదైదులు) ఇరువదియైదు అను సంఖ్య తెలియజేయబడుచున్నది గనుక సాంఖ్యశాస్త్రము నందు ప్రతిపాదింపబడిన మూలప్రకృతి—మహత్తు మొదలుగా గల ఇరువదియైదు తత్త్వములను ఆ పంచ పంచ శబ్దము ప్రతిపాదించుచున్నది యని యనుటయును తగదు. ఏల యన ? ఆ తత్త్వములయందు నానాభావము కలదు. ఆ ఇరువదియైదు తత్త్వములును పరస్పర విలక్షణ ధర్మములతో గూడియున్నవి. పంచ పంచ అను పదమునకు ఐదు ఐదులు అను అర్థము స్వీకరించిన ఐదు పంచకములు అను అర్థ మేర్పడును. పంచక మనగా ఐదు వస్తువులతోగూడిన ఒక గణమని యర్థము. ఇట్లు ప్రతి పంచకమునందలి ఐదు వస్తువులకును సమానమగు ధర్మ సంబంధమొకటి యున్ననే అవియన్నియు గలసి యొక గణమని నిర్ధారించుటయు వానిని విభజించి ఇట్టివి ఐదు వర్గము లున్నవని చెప్పుటయు కుదురును గాని అట్లు కాకున్న కుదురదు. సాంఖ్య తంత్రోక్త తత్త్వము లన్నియు పరస్పర విలక్షణ ధర్మములు కలవియే గాని యే ఐదింటికి సమాన ధర్మ తత్త్వము లేదు. కాన నిచట సాంఖ్యతత్త్వములకు ప్రసక్తి కలదనుట యుక్తము కాదు. మరియు నేదో ఒక విధముగ ఐదు పంచకములుగ=పంచవర్గము లుగ విభజించుటకు అర్హమగు ఐదైదు తత్త్వముల యందుండు సాధారణ ధర్మములు వేరువేరుగ నంగీకరించినను పై మంత్ర ములో ప్రతిపాదింపబడిన ఆత్మ — ఆకాశము — అను రెండు పదార్థములతో కలసి తత్త్వములు ఇరువదియైదు. కంటె అధిక సంఖ్యకలవి కాగలవు. కాన నీ మంత్రములో " పంచ పంచ " శబ్ద మిరువదియైదు అను సంఖ్యను బోధించుననియు—ఆ శబ్దము సాంఖ్యోక్త పంచవింశతి తత్త్వములను ప్రతిపాదించుచున్నది యనియు చెప్పుట యుక్తము కాదు. మరియిట్లు సూత్రములోని " అపి " అను పదము మన్త్రములోని పంచజన శబ్దము సంజ్ఞా

వాచకము గాని సంఖ్యావాచకము కానేరదను భావమును సూచించుచున్నది.

## 12. సూ : ప్రాణాదయో వాక్యశేషాత్

వివృతిః :- పంచజనశబ్ద నిర్దేశ్యాః కే ఇతి నిరూప్యతే— ప్రాణాదయః=ప్రాణచక్షుః శ్రోత్రాన్నమనాంసి పంచజన శబ్ద నిర్దేశ్యాః—కుత ఏవ మవగమ్యతే ? వాక్యశేషాత్ = " ప్రాణస్య ప్రాణ ముత చక్షుష శ్చక్షు రుత శ్రోత్రస్య శ్రోత్ర మన్న స్యాన్నం మనసోమనో యే విదుః " ఇత్యుత్తరస్మాద్వాక్యశేషా దవగమ్యతే.

వివరణము :- పంచజన శబ్దముచేత నిర్దేశింపబడుచున్న పదార్థము లెవ్వియో వాని నిచట నిరూపించుచున్నారు. ప్రాణము—చక్షుస్సు-శ్రోత్రము - అన్నము—మనస్సు అను పదార్థములను పంచజన శబ్దము నిర్దేశించుచున్నది యని " ప్రాణస్య ప్రాణ....యే విదుః " అను నీ ప్రకరణములోని పై వాక్యమునుబట్టి తెలియవచ్చుచున్నది.

## 13. సూ : జ్యోతి షైకేషా మసత్యన్నే

వివృతిః :- ఏకేషాం=కాణ్వశాఖినా మామ్నాయే ఏతత్ప్రకరణస్థ వాక్యశేషే మాధ్యందిన శాఖాయా మివ ప్రాణాదిభి స్సాకమన్న స్యానామ్నాతత్వా త్కథం పంచసంఖ్యా పూరణీయే త్యాకాంక్షాయాం—అన్నే —అసతి=తద్వాక్యశేషే అన్న స్యానామ్నాతత్వే జ్యోతిషా=" తద్దేవా జ్యోతిషాం జ్యోతిః...." ఇత్యాది పూర్వవాక్యస్థ జ్యోతిషా=బ్రహ్మణా పంచజనానాం పంచత్వసంఖ్యా పూరణీయా భవతి - తస్మాన్నాత్ర సాంఖ్యతత్త్వానా మవగమ ఇతి.

వివరణము :- మాధ్యందిన శాఖయందున్నట్లు కాక కాణ్వశాఖీయుల పాఠమునందు ఇదే ప్రకరణమున నున్న వాక్యములలో ప్రాణాది పదార్థములు మరియొక విధముగ పఠింపబడియున్నవి. అందు అన్నము అను పదార్థము పఠింపబడి యుండలేదు. ఇట్లుండ నేయే పదార్థములో నిచట గ్రహింపవలసి

యుండును అను ఆశంకరాగా ఆ వాక్యమున అన్నము పఠింప బడకున్నను " తద్దేవా జ్యోతిషాం జ్యోతిః " జ్యోతిస్సులకు జ్యోతి స్సైన ఆ బ్రహ్మతత్త్వమును దేవత ఉపాసింతురు అను తద్గ్రంథస్థ పూర్వవాక్యమున పఠింపబడిన బ్రహ్మరూప జ్యోతిస్సును కలుపుకొని ఆ పదార్థములను గ్రహింపవలయును. అంతేగాని యిచట సాంఖ్య శాస్త్రోక్త తత్త్వములకు ప్రసక్తి యేమాత్రమును లేదని తెలియదగును.

### కారణత్వాధి కరణమ్ - 4

**14. సూ : కారణత్వే న చాకాశాదిషు యథా వ్యపదిష్టోక్తేః**

**వివృతిః :-** ప్రతిపాదితం బ్రహ్మణో లక్షణం-ప్రతిపాదితం చ బ్రహ్మవిషయం గతిసామాన్యం వేదాన్త వాక్యానాం - ప్రధాన స్యాశబ్దత్వం చైతావతా - జగజ్జన్మాది కారణత్వ రూపం బ్రహ్మణో యల్లక్షణ ముక్తం, గతి సామాన్యం చ వేదాన్తవాక్యానాం బ్రహ్మణి యత్ప్రదర్శితం తన్నోపపద్యతే - వేదాన్తవాక్యేషు బహుశో విగాన దర్శనా దిత్యాక్షేపే తత్సమాధానా యోత్తరో గ్రన్థ ఆరభ్యతే - ఆకాశాదిషు=ఆకాశాది సర్వజగత్స్రష్టా కారణత్వే=బ్రహ్మణః కారణ త్వాభిధానే - న = నైవ కశ్చి ద్విరోధోఽస్తి - ప్రతివేదాన్తం సృజ్య మానే ష్వాకాశాదిషు క్రమాది ద్వారకే విగానే సత్యపి స్రష్టరి బ్రహ్మణి తు న కించి ద్విగాన మస్తి - కథ మేత దవగమ్యత ఇతి చేత్-యథావ్యపదిష్టోక్తేః = యథాభూతో హ్యేకస్మి న్వేదాన్తే సర్వజ్ఞ స్సర్వేశ్వర స్సర్వాత్మకోఽ ద్వితీయః కారణత్వేన వ్యపదిష్ట స్తథా భూతస్యైవ వేదాన్తాన్తరే ష్వప్యుక్తత్వాత్-అస్తునామ సృష్టివాక్యేషు విగానం సృష్టౌ సృష్టివాక్యానాం తాత్పర్యా భావాత్ - వేదాన్తా నాం తాత్పర్యభూతే జగత్కారణత్వేన ప్రతిపన్నే బ్రహ్మణి తు నహ్యస్తి క్వచిదపి విగానం-

**వివరణము :-** బ్రహ్మయొక్క లక్షణము ప్రతిపాదింప బడినది. సమస్త వేదాన్త వాక్యములకు సర్వజ్ఞ బ్రహ్మతత్త్వము

నందే తాత్పర్యము కలదనియు, సాంఖ్యోక్త ప్రధాన తత్త్వము వేదశబ్ద ప్రతిపాద్యము కాదనియును గడచిన గ్రంథములో వర్ణింపబడినది. జగజ్జన్మస్థితి భంగకారణత్వము బ్రహ్మ లక్షణ మనుటగాని, సమస్త వేదాన్తవాక్యములకును బ్రహ్మయందు తాత్పర్యమనుట గాని ఉపపన్నము=యుక్తము కాదు. ఏల యన ? వేదాన్త వాక్యములలో పలువిధములగు విరోధములు గానవచ్చు చున్నవి గనుక, అను నిట్టి ఆక్షేపము రాగా దానికి సమాధానముగా నీ పై గ్రంథమారంభింపబడుచున్నది.

ఆకాశాదికమగు సర్వజగత్సృష్టిని గూర్చి బ్రహ్మ కారణ మని చెప్పు విషయములో నేకొంచెమైనను విరోధము లేదు. సమస్తోపనిషత్తులలోను సృజింపబడుచున్న ఆకాశాది పదార్థము లకు సంబంధించిన క్రమము (ఆనుపూర్వి-వరుస) విషయములో విరోధములున్నను సృష్టికర్తయగు బ్రహ్మ విషయములో ఏవిధమైన విరోధమును లేదు. అది యెట్లు తెలియవచ్చుచున్నది యనిన ? ఒక వేదాంతములో (ఒక ఉపనిషత్తులో) సర్వజ్ఞుడు_ సర్వేశ్వరుడు_సర్వాత్మకుడు_అద్వితీయుడు_నగు పరమాత్మయే సర్వ జగత్కారణమని యెట్లు ప్రతిపాదింపబడెనో అట్లే సర్వ వేదాంతములయందును సర్వజ్ఞాద్వితీయ పరమాత్మయే జగత్కారణ ముగ వర్ణింపబడియున్నది గనుక. వేదాంతములయందు కానుపించు సృష్టి ప్రతిపాదక గ్రంథములలో పరస్పర విరోధము కానవచ్చినను నది దోషావహము కానేరదు. సృష్టిని ప్రతిపా దించుటలో ఆ వాక్యములకు తాత్పర్యము లేదు కనుక. సర్వ వేదాంత తాత్పర్య భూమియగు సర్వ జగత్కారణముగ నంగీక రింపబడియున్న బ్రహ్మ వస్తువు విషయములో ఏ కొంచెము విరోధమును లేదని తెలియదగును.

## 15. సూ : సమాకర్షాత్

వివృతిః :- యద్యపి "అసద్వా ఇద మగ్ర ఆసీత్" "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్" ఇత్యాది కారణవాక్యేషు విప్రతిపత్తి రస్తీవ ప్రతీయతే - తథాపి అసద్వా ఇతివాక్యేన "సన్త మేనం తతో విదు రితి" "తత్సత్య మిత్యాచక్షతే" ఇత్యాది పూర్వవాక్యస్థ సదాత్మనః- సమాకర్షాత్-సమాకర్షణ స్యావశ్యకర్తవ్యత్వా న్నాసతః కారణత్వ శంకావకాశః-అసచ్ఛబ్ద స్యానభివ్యక్త నామరూప కారణ వాచిత్వాచిత్యా న్నాస్త్యేవ విరోధః - కారణ వాక్యాన్తరేషు విరోధపరిహారః పూర్వోత్తర గ్రన్థ పర్యాలోచన ద్వైవ మేవ కర్తవ్య ఇతి.

వివరణము :- " అసద్వా ఇద మగ్ర ఆసీత్" సృష్టికి వెనుకటి కాలమున నీ పరిదృశ్యమాన సర్వప్రపంచమును అసత్తై యుండెను. అనియును— "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్" సృష్టికి పూర్వకాలమున నీ ప్రపంచము సద్రూప బ్రహ్మవస్తువే అయి యుండెను అనియు—నిట్లు జగత్కారణ వస్తువును ప్రతిపాదించు వాక్యములలో పరస్పర విరోధ మున్నట్లు తెలియవచ్చుచున్నది. ఐనను " అసద్వా...." అను వాక్యముచేత " సన్త మేనం తతో విదు రితి" - "తత్సత్య మిత్యాచక్షతే" ఇత్యాది పూర్వవాక్యము లందలి సద్వస్తువుయొక్క ఆకర్షణము చేయుట ఆవశ్యకమై యుండుటవలన ఆసద్వస్తువే జగత్కారణమని చెప్పదగును గాని అసద్వస్తువు జగత్కారణమని యనుట యుక్తము గాదు. అసచ్ఛబ్దము అనభివ్యక్త నామరూపాత్మక కారణవస్తువును బోధించునది. కాన జగత్కారణ వస్తు బోధక వాక్యములలో నేమాత్రము విరోధము లేదు. జగత్కారణ వస్తుబోధక వాక్యాంత రములలో భాసించు విరోధములనిట్లు పూర్వోత్తర గ్రంథ పర్యాలోచనముద్వారా పరిహరించుకొనుచుండవలయును.

## బాలాక్యధికరణమ్ - 5

## 16. సూ : జగద్వాచిత్వాత్

వివృతిః :- కౌషీతకి బ్రాహ్మణే శ్రూయతే—"యోవై బాలాక ఏతేషాం పురుషాణాం కర్తా యస్య వై తత్కర్మ స వై వేదితవ్యః" ఇతి. అత్ర వేదితవ్యత్వే నోక్తః కర్తా పరమాత్మైవ—న తు జీవః—న వా ముఖ్యః ప్రాణః—కుతః ? జగద్వాచిత్వాత్—అత్రస్థ కర్మ శబ్దస్య చరాచర జగద్వాచిత్వా. త్తత్కర్తృత్వం పరమాత్మన ఏవేతి వక్తవ్యం—కించ ? "బ్రహ్మ తే బ్రవాణి" ఇతి బ్రహ్మణ ఏవ తత్రోపక్రాంతత్వాచ్చ.

వివరణము :- కౌషతికి బ్రాహ్మణములో "యో వై బాలాక.... వేదితవ్యః" అను నొక వాక్యము కలదు. అందు బాలాకి యనువానితో అజాతశత్రు విట్లనెను. ఓ బాలాకి ! ఆదిత్యాదుల నధిష్ఠించియుండు పురుషుల కందరకును కర్త యెవ్వడో—ఈ చరాచరమగు జగత్తంతయు ఎవ్వని కర్మయై (ఎవ్వనిచే చేయబడినదియై) యుండెనో ఆతడు తెలిసికొనదగిన వాడు అని. ఈ వాక్యములో వేదితవ్యుడుగ (తెలిసికొనదగిన వాడుగ) చెప్పబడిన కర్తయగువాడు పరమాత్మయే అని చెప్ప వలయును. కాని జీవుడనిగాని, ముఖ్యప్రాణమనిగాని చెప్పుటకు వీలులేదు. ఏల యన ? ఆ వాక్యములోనున్న "కర్మ" అను, శబ్దమునకు చరాచరమగు నిఖిల ప్రపంచమని యర్థము. చరాచర జగత్కర్తృత్వమనునది పరమాత్మకు సంభవించునదిగాని యన్యులకు సంభవించునది కాదు కదా! మరియు, నీ ప్రకరణా రంభములో "బ్రహ్మ తే బ్రవాణి" అని నేను నీకు బ్రహ్మను బోధింతునని బ్రహ్మవస్తువునుగూర్చి ప్రస్తావనము చేయబడినది. కాన నీ వాక్యము పరమాత్మపరమే అని నిర్ణయింపదగును.

## 17. సూ : జీవ ముఖ్యప్రాణ లింగా న్నేతిచే త్తద్వ్యాఖ్యాతం

వివృతిః :- జీవ ముఖ్య ప్రాణలింగాత్="తద్యథా శ్రేష్ఠీ స్వైః ర్భుంక్తే" ఇత్యత్ర భోక్తృత్వరూపస్య జీవలింగస్య దర్శనాత్. తథా 'అథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి' ఇత్యత్ర ముఖ్యప్రాణలింగస్య చ దర్శనాత్. న=పూర్వత్ర వేదితవ్యత్వే నోక్తః పరమాత్మైవేతి నియన్తుం న శక్యతే. ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్. తద్వ్యాఖ్యాతం= ప్రతర్దనాధికరణే '....నోపాసా త్త్రైవిధ్యా దాశ్రితత్వా దిహ తద్యోగాచ్చ' ఇత్యత్ర స్పష్టమయ మంశో విచార్య నిర్ధారిత ఇత్యర్థః.

వివరణము :- ఈ ప్రకరణములో "యథా వై శ్రేష్ఠీ స్వైర్భుంక్తే" ప్రధానుడగువాడు తాను తన జ్ఞాతిబంధు పరిజనులతో సమకూర్చబడిన దాని ననుభవించుచుండునో— అను నిట్టి ఒక ప్రసంగము చేయబడి యుండెను. ఇచట భోగము వర్ణింపబడినది. భోగమనునది జీవలింగము. 'అథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి' అను వాక్యములో ప్రాణశబ్దము కానవచ్చుచున్నది. ఇది ముఖ్య ప్రాణలింగము. ఇట్లు జీవలింగ ప్రాణలింగములీప్రకరణములో నుపలభ్యమానములగుటచేత ఈ ప్రకరణములోని ఆ వాక్యములో వేదితవ్యముగ వర్ణింపబడినది పరమాత్మయే అని నిశ్చయించుటకు వీలులేదని యనుట తగదు. ఏల యన? ప్రతర్దనాధికరణములో 'నోపాసాత్త్రైవిధ్యా దాశ్రితత్వా దిహ తద్యోగాచ్చ' అను సూత్రభాగములో స్పష్టముగా నీయంశము విచారింపబడి నిర్ధరింపబడియున్నది గనుక.

## 18. సూ : అన్యార్థం తు జైమినిః ప్రశ్నవ్యాఖ్యానాభ్యా మపి చైవ మేకే

వివృతిః :- అన్యార్థం — తు=బ్రహ్మవాక్యే వ్యస్మిన్ జీవ పరామర్శ అన్యార్థం=బ్రహ్మప్రతిపత్త్యర్థ మితి. జైమినిః=జైమిని

రాచార్యో మన్యతే — కుతః ? ప్రశ్నవ్యాఖ్యానాభ్యాం—" క్వైష ఏతద్బాలాకే పురుషోఽశయిష్ట — క్వవా ఏత దభూత్ —" ఇత్యాదేర్జీవ సుషుప్త్యాధా రాత్మవిషయాత్ప్రశ్నాత్ —" యదా సుప్త స్స్వప్నం న కించన పశ్యత్య థాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి " " ఇత్యాదేః పరమాత్మ న్యేకీభావ ప్రతిపాదకాత్ప్రతివచనాచ్చ. అపి—చ=కించ. ఏవం—ఏకే=వాజసనేయిశాఖిన ఏతస్మిన్నేవ ప్రకరణే " య ఏష విజ్ఞానమయః పురుషః క్వైతదభూత్ —" "య ఏషోఽన్తర్హృదయ ఆకాశః " ఇత్యాది ప్రశ్నప్రతివచనయో ర్విజ్ఞానమయశబ్దేన జీవ మభిధాయ తద్వ్యతిరిక్తం పరమాత్మాన మామనన్తి — యదుక్తవం వత్త్యా సుషుప్తౌ జీవస్య విశేషవిజ్ఞాన శూన్యత్వ—విక్షేపమలాభావౌ భవతః—యత్ర చ ముక్తిదశాయాం సకలభేదనివృత్తి పూర్వక మైక్యం సంభవతి తద్బ్రహ్మేతి ప్రతిపాదయితుం బ్రహ్మవాక్యే జీవపరామర్శః కృత ఇత్యర్థః.

వివరణము :- పూర్వోదాహృత వాక్యము బ్రహ్మ ప్రతిపాదన పరమని నిర్ణయింపబడగా ఆ ప్రకరణములో జీవ పరామర్శము కానవచ్చుచున్నది గదా దానికి ప్రయోజనమేమి యన ? బ్రహ్మతత్త్వ ప్రతిపత్తి కొరకే ఆ పరామర్శమిచట చేయబడుచున్నదని ఆచార్యుడగు జైమిని మహర్షి ఆ ప్రకరణమున గల ప్రశ్న ప్రతివచనములనుబట్టి తలంచుచున్నారు. "క్వైష ఏతద్బాలాకే పురుషోఽశయిష్ట క్వ వా ఏతదభూత్" ఓ బాలాకి ! ఈ పురుషుడు (జీవుడు) విశేషః జ్ఞానము లేమియు లేని యట్లుగ నెచట శయనించెను ? ఈ యేతిభావరూపమగు స్థితి యేర్పడునట్లు ఈ పురుషుడెచట నిద్రించిన వాడాయెను ? అను జీవసుషుప్త్యాధార భూతమగు ఆత్మను గురించిన ప్రశ్నను బట్టియు—"యదా సుప్తస్స్వప్నం న కించన పశ్యత్యథాఽస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి" జీవు డెపుడు ఏ విధమైన స్వప్నమును కాంచకయుండునో అప్పుడు పరబ్రహ్మతో నేకీభవించుచున్నాడు. అను పరమాత్మయం దేకీభావమును ప్రతిపాదించునట్టి ప్రతివచనమును బట్టియు నిట్లు

నిర్ణయింపబడుచున్నది. ఇట్లే వాజసనేయి శాఖవారిదే ప్రకరణములో "య ఏష విజ్ఞానమయః పురుషః క్వ వై తదభూత్"— "య ఏషోఽన్తర్హృదయ ఆకాశః" ఇట్టి ప్రతివచనములలో విజ్ఞానమయ శబ్దముతో జీవుని చెప్పి తద్వ్యతిరిక్తమగు పరమాత్మను వర్ణించుచున్నారు. ఏవవిత్తో నేకీభావము లభింప జీవునకు సుషుప్తి దశయందు విశేష విజ్ఞానములు తెలియందుటియు—విక్షేప శూన్యత్వమును — కామాదిమలాభావమును — సంపన్నములగుచున్నవో — ముక్తిదశయందు సకలభేద నివృత్తిపూర్వకముగ ఏవస్తువునం దైక్యము సంభవించుచున్నదో అది బ్రహ్మతత్త్వమని ప్రతిపాదించుటకై — బ్రహ్మ వాక్యమునందు జీవపరామర్శము కావింపబడినది యని యర్థము.

### వాక్యాన్వయాధి కరణమ్ - 6

## 19. సూ : వాక్యాన్వయాత్

వివృతిః :- బృహదారణ్యకే మైత్రేయీబ్రాహ్మణే శ్రూయతే "ఆత్మా వారే ద్రష్టవ్యః" ఇత్యస్మిన్ వాక్యే ద్రష్టవ్యత్వాది రూపేణోపదిష్ట ఆత్మా బ్రహ్మైవ—న జీవః — కుతః ? వాక్యాన్వయాత్—మోక్షసాధన ప్రశ్నః — తత్సాధనత యాత్మదర్శనోపదేశః—ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానోపపాదన మిత్యాది పూర్వోత్తరార్థ పర్యాలోచనయాఽస్య వాక్యస్య పరమాత్మన్యే వాన్వితత్వాగమాత్.

వివరణము :- బృహదారణ్యకోపనిషత్తులోని మైత్రేయీ బ్రాహ్మణములో "ఆత్మా వాఽరే! ద్రష్టవ్యః...." యాజ్ఞవల్క్య మహర్షి తన భార్యయగు మైత్రేయితో నిట్లనెను. అమృతత్వమును పొందగోరువారిచే నాత్మతత్త్వ సాక్షాత్కారము సంపాదింపదగినది యని. ఈ వాక్యములో ద్రష్టవ్యముగా చెప్పబడిన ఆత్మ పరబ్రహ్మయే. కాని జీవాత్మ కాదు — ఏల యన? ఈ ప్రకరణములో కానవచ్చుచున్న మైత్రేయి తన భర్తతో ప్రసంగించుచు మోక్షసాధన మెద్దియని చేసిన ప్రశ్నయు—తత్సాధనము ఆత్మ

దర్శనమే అను యాజ్ఞవల్క్యుని యుపదేశమున్ను—ఏకవిజ్ఞానముతో సర్వవిజ్ఞానము సంభవించునని నిరూపించుచు చేసిన ప్రతిపాదనమును—ఇట్టి పూర్వోత్తరార్థములయొక్క పర్యాలోచనమును బాగుగ జరిపి చూడ పైన నుదాహరించిన వాక్యమునకు పరమాత్మయందే తాత్పర్యమని తెలియవచ్చుచున్నది. గనుక.

## 20. సూ : ప్రతిజ్ఞాసిద్ధే ర్లింగ మాశ్మరథ్యః

వివృతిః :- ప్రతిజ్ఞాసిద్ధేః = " ఆత్మని విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి" ఇతి యా ప్రతిజ్ఞా కృతా తస్యాస్సిద్ధేః లింగం = జీవాత్మ నోపక్రమ ఇతీదం లింగ మితి. ఆశ్మరథ్యః=ఆశ్మరథ్య ఆచార్యో మన్యతే—జీవబ్రహ్మణోర్హి భేదాభేదౌ స్తఇతి, అత్రాభేదాంశ మాదాయ జీవధర్మై రుపక్రమః ప్రతిజ్ఞాసిద్ధయే కృత ఇత్యాశ్మరథ్య స్యాచార్య స్యాశయః–తథా చ జీవబ్రహ్మణోః కార్యకారణభావోఽస్తీతి చ తదాశయః.

వివరణము :- " ఆత్మని విజ్ఞాతే....భవతి" ఆత్మ తెలియబడగా నీ సృశ్యజాతమంతయు తెలియబడుచున్నది యనుచు (ఒక వస్తువు తెలియబడగా సమస్తమును తెలియబడుననెడి (ఏక విజ్ఞానేన సర్వవిజ్ఞానము లభించు నను) ఒక ప్రతిజ్ఞ ఈ బ్రాహ్మణమున కానవచ్చుచున్నది. ఇచట "ఆత్మని...." అని జీవాత్మను బోధించు శబ్దముతో నుపక్రమించుట=ఆరంభించుట యనునది జీవాత్మకు పరమాత్మతో సంపూర్ణాభేద మున్నప్పుడే, ఈ ఏక విజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞయు — " ఇదగ్ంం సర్వ యదయ మాత్మా " ఈ నిఖిలప్రపంచమును ఈ యాత్మకంటె వేఱైనది కాదు అని చేయబడిన జీవాత్మకు సంబంధించిన సార్వాత్మ్య ప్రతిజ్ఞయు సిద్ధించగలవు అను అంశమును సూచించు లింగము= చిహ్నమని అశ్మరథ్యాచార్యులు తలంచుచున్నారు.

జీవబ్రహ్మలకు సంపూర్ణాభేదము నెఱుంగజేయు యుక్తులు గూడ కలదనియు—అందు. అభేదాంశమును స్వీకరించి ఏకవిజ్ఞానేన

సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞను సాధించుటకై జీవధర్మములతో నీ ప్రకరణ ముపక్రాంతమైనది యనియు—మరియు జీవబ్రహ్మల కిరువురకు కార్యకారణ భావము కూడ కలదనియు ఆశ్మరథ్యుల యాశయము.

**21. సూ : ఉత్క్రమిష్యత ఏవంభావా దిత్యౌడులోమిః**

**వివృతిః :— ఉత్క్రమిష్యతః—జీవాత్మన ఏవావిద్యాకలుషితస్య జ్ఞానధ్యానాదిసాధనానుష్ఠానాత్సంప్రసన్నస్య దేహాదిసంఘాతా దుత్క్రమిష్యతః—ఏవం భావాత్=బ్రహ్మణైకీభావాత్—భవిష్య దభేద మాదాయ జీవధర్మై రుపక్రమ ఇత్యౌడులోమి రాచార్యో మన్యతే—**

సంసారదశాయాం జీవబ్రహ్మణో ర్భేద ఏవేతి, ముక్తిదశాయాం త్వభేద ఇత్యౌడులోమే రాశయః—

వివరణము :— సంసారదశయందు అవిద్యా కామ కర్మాదులతో కలుషితుడైయుండి జ్ఞాన ధ్యాన యోగాభ్యాసముల చేత మిక్కిలి ప్రసన్నుడై దేహేంద్రియాది సంఘాతమునుండి ఉత్క్రాంతి పొందబోవుచున్న జీవాత్మకు పరబ్రహ్మతో నేకత్వము నొందుట సంభవించును గాన ముక్తిదశయందు రాబోవుచున్న అభేదము=ఏకత్వమును పురస్కరించుకొని జీవధర్మములతో నీ ప్రకరణ ముపక్రాంతమైనది యని ఔడులోమ్యాచార్యులు తలంచుచున్నారు. సంసార దశయందు జీవబ్రహ్మలకు భేదమే ఉండుననియు — ముక్తిదశయందు మాత్రము అభేద మేర్పడు ననియు వీరి యాశయము.

**22. సూ : అవస్థితే రితి కాశకృత్స్నః**

**వివృతిః :—** అవస్థితేః=పరమాత్మన ఏవా విద్యాకల్పితేన జీవరూపే ణావస్థానాత్—ఇతి—కాశకృత్స్నః=ఏవం కాశకృత్స్న ఆచార్య శ్రుతితాత్పర్యజ్ఞో మన్యతే—అతః పూర్వోదాహృతం మైత్రేయీబ్రాహ్మణవాక్యం పరబ్రహ్మణి సమన్వితం ఇతి సిద్ధమ్.

అయమేవ హి సూత్రకార స్యాభిప్రాయః — తత్త్వమస్యాది శ్రుత్యనుసారిత్వాత్—

వివరణము :- పరమాత్మయే అవిద్యాకల్పితమైన భేదము వలన జీవరూపముతో నుండుట సంభవించుచున్నదిగాని జీవాత్మ పరమాత్మలకు వాస్తవభేదములేదు గనుక వాస్తవాభేదము ననుసరించియే ఇట్టి ఉపక్రమణము చేయబడినదని శ్రుతి తాత్పర్యజ్ఞుడగు కాశకృత్స్నాచార్యులు తలంచుచున్నారు. కాన పూర్వముదహరించిన మైత్రేయీబ్రాహ్మణ వాక్యము పరబ్రహ్మతత్త్వమునందు సమన్వయము పొందుచున్నది యని సిద్ధమగుచున్నది.

ఈ పక్షమే " తత్త్వమసి " మొదలగు మహావాక్యానుసారియగుట వలన సూత్రకారాభిమతమని తెలియదగును.

## ప్రకృత్యధి కరణమ్ - 7

## 23. సూ : ప్రకృతి శ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్

వివృతిః :- నిశ్శ్రేయసనసిద్ధయే బ్రహ్మ జిజ్ఞాస్య మిత్యుక్త్వా తస్య " జన్మాద్యస్య యతః " ఇతి జగజ్జన్మాదికారణత్వం లక్షణ ముక్తం — తచ్చ కారణత్వం ఉపాదానకారణే, నిమిత్తకారణే చ సమాన మితి తద్విశేష నిర్ధారణాయ విచారోఽత్ర క్రియతే. ప్రకృతిః— చ—జిజ్ఞాస్యం పరంబ్రహ్మ జగత్ప్రతి ఉపాదానకారణం, నిమిత్త కారణం చ భవతి. న కేవలం నిమిత్తకారణ మేవ. కుతః ? ప్రతిజ్ఞా దృష్టాన్తానుపరోధాత్—"యేనాశ్రుతం శ్రుతంభవతి" ఇత్యాది శ్రుత్యుక్తా ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞా—" యథా సౌమ్యైకేన మృత్పిండేన సర్వం మృన్మయం విజ్ఞాతం స్యాద్వాచారంభణం వికారోనామధేయం." ఇత్యాది శ్రుత్యుక్తో దృష్టాన్త శ్చ—తయో రుపరోధాభావాత్— తదనుసారా దుక్తార్థే— బ్రహ్మణః కేవలనిమిత్తత్వే బ్రహ్మజ్ఞానేన సకలకార్య విజ్ఞానోక్తిః — మృదాది దృష్టాన్త శ్చ నోపపద్యతే.

వివరణము :- నిశ్శ్రేయసమనగా మోక్షము తత్సిద్ధి కొఱకు బ్రహ్మతత్త్వవిచార మావశ్యకమని చెప్పి ఆ విచార్యమగు బ్రహ్మకు "జన్మాద్యస్య యతః" అను సూత్రములో జగజ్జన్మ స్థితిభంగ కారణత్వము లక్షణమని పూర్వము ప్రతిపాదింపబడినది. ఆ చెప్పబడిన కారణత్వము బ్రహ్మ జగత్తునుగూర్చి ఉపాదాన కారణమని చెప్పినను, నిమిత్తకారణమని చెప్పినను సమానమే యగును. అట్లగుటచే నిచట ఆ విశేషమును నిర్ధారణచేయుటకై విచారము చేయబడుచున్నది.

జగత్తునుగూర్చి పరబ్రహ్మ ఉపాదానకారణమును, నిమిత్త కారణమును గూడ నగును. కేవలము నిమిత్తకారణము మాత్రమే కాదు. ఏల యన ? ప్రతిజ్ఞాదృష్టాన్తముల ననుసరించి యిట్లు నిర్ధారణ చేయబడుచున్నది. "యేనాఽశ్రుతం శ్రుతం భవతి" ఏ ఒక్క వస్తువు విచారింపబడగ—విచారింపబడని సర్వమును గూడ విచారింపబడినది యగునో, ఏ వస్తువు తెలియబడగ పూర్వము తెలియబడని సర్వమును తెలియబడినది యగునో అట్టి వస్తువే సర్వకారణమగు సద్రూప పరబ్రహ్మవస్తువు అని ఛాన్దోగ్యోపనిషత్తులో వర్ణింపబడినది. ఇదియే ఏకవిజ్ఞానేన సర్వ విజ్ఞాన ప్రతిజ్ఞ యనబడును. ఇట్టి ప్రతిజ్ఞయు—"యథా సౌమ్యైకేన మృత్పిండేన....నామధేయం" అని పూర్వోక్త ప్రతిజ్ఞను సమర్థించుటకు ప్రదర్శింపబడిన మృదాది దృష్టాంతమున్నూ— వీని ననుసరించి యిట్లు నిర్ణయింపబడినది. బ్రహ్మ జగత్తును గూర్చి నిమిత్తకారణము మాత్రమే యనుచో బ్రహ్మవిజ్ఞానము వలన సకలకార్య ప్రపంచ విజ్ఞానము కలుగుననుటయు— మృత్తు=మట్టి మొదలగు వానిని దృష్టాన్తములుగ నిచ్చుటయు నుపపన్నములు కానేరవు.

### 24. సూ॥ అభిధ్యోపదేశాచ్చ

**వివృతిః :-** చ—[illegible]

అభిధ్యోపదేశాత్—"సోఽకామయత—బహు స్యాం ప్రజాయే యేతి...." ఇతి—"తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి...." ఇతి తత్ర తత్ర అభిధ్యా=సంకల్ప స్తత్పూర్వికాయాః స్వతంత్ర ప్రవృత్తేర్దర్శితత్వా త్కర్తృత్వం=నిమిత్తకారణత్వం-'బహుస్యాం..' ఇత్యత్ర సృష్టి సంకల్పస్య ఆత్మకర్మకత్వోక్త్యోపాదానకారణత్వం చావగమ్యతే-అతో బ్రహ్మణ ఉభయవిధకారణత్వ మప్యంగీక్రియతే-

వివరణము :- అభిధ్యయనగ సంకల్పము—"సోకామయత బహు స్యాం ప్రజాయే యేతి"—"తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి"—అని అచ్చటచ్చట తైత్తిరీయచ్ఛాన్దోగ్యోపనిషత్తులలో—ఆ పరమాత్మ నేను బహుధా అగుదును అని సంకల్పము చేసి స్వతంత్రముగ సృష్టియందు ప్రవర్తించెనని వర్ణించియుండుటచేత పరమాత్మ కర్తయనియు=నిమిత్త కారణమనియు "నేను బహువిధములుగ నగుదును" అను పరమాత్మయొక్క సృష్టిసంకల్పములో ఆత్మయే కర్మగ వర్ణింపబడియుండుటచేత ఉపాదానకారణమనియును తెలియబడుచున్నది. కాన పరబ్రహ్మకు జగత్తను కార్యమును గురించి ఉభయవిధకారణత్వమును అంగీకరింపబడుచున్నది.

## 25. సూ : సాక్షాచ్చోభయామ్నానాత్

వివృతిః :- "సర్వాణి హ వా ఇమాని భూతా న్యాకాశా దేవ సముత్పద్యన్తే—ఆకాశం ప్రత్యస్తం యన్తి" ఇత్యత్ర సాక్షాత్—ఆకాశపదేన సాక్షాత్ బ్రహ్మ గృహీత్వా ఉభయామ్నానాత్=జగదుత్పత్తి ప్రళయయోరామ్నానా ద్బ్రహ్మణ ఉభయవిధ కారణత్వ మప్యస్తీత్యత్ర న కోపి విరోధః.

వివరణము :- "సర్వాణి హ వా ఇమాని భూతా న్యాకాశా దేవ సముత్పద్యన్తే—ఆకాశం ప్రత్యస్తం యన్తి" ఈ సమస్తమైన భూతములును ఆకాశమునుండియే పుట్టుచున్నవి. ఆకాశమునందే లయించుచున్నవి అను శ్రుతి వాక్యములో ఆకాశ

పదముతో సాక్షాత్తుగ బ్రహ్మను గ్రహించి జగత్తుయొక్క ఉత్పత్తి ప్రళయములను రెంటిని వర్ణించియుండుటవలన బ్రహ్మకు నిమిత్తకారణత్వము—ఉపాదాన కారణత్వమును కలదనుటలో విరోధమేమియు లేదు.

## 26. సూ : ఆత్మకృతేః పరిణామాత్

వివృతిః :- 'తదాత్మానగ్గ్ స్వయ మకురుత—' ఇత్యత్ర 'ఆత్మానం' ఇత్యనేన కర్మవాచి ద్వితీయావిభక్త్యన్తపదేన కృతివిషయత్వరూపం కర్మత్వం స్వయమకురుత ఇత్యనేన కృతిమత్త్వరూపకర్తృత్వం చామ్నాయతే—తతశ్చ బ్రహ్మణ ఉపదానత్వం నిమిత్తత్వం చావిరుద్ధం—కుతః ? ఆత్మకృతేః = ఆత్మసంబన్ధినీ కృతిః=ఆత్మకృతిః తతః=కర్తృత్వ కర్మత్వ సాధారణ్యే నాత్మకృతేః శ్రవణాత్. కథ మేత ద్ఘటతే ? కర్తృత్వేన పూర్వసిద్ధస్య బ్రహ్మణః కృతికర్మత్వం సాధ్యత్వరూప మిత్యత ఆహ-పరిణామాత్= పరిణామో నామాత్ర వివర్తః—సిద్ధస్యాపి వివర్తాత్మనా సాధ్యత్వాత్కర్మత్వోపపత్తి రిత్యర్థః — యద్వా — 'పరిణామాత్' ఇతి సూత్రాన్తరం—తస్యాయ మర్థః—పరిణామాత్=" సచ్చ త్యచ్చాభవత్—" ఇతి సర్వవికారాత్మనా బ్రహ్మణ ఏవ పరిణామోక్త్యా బ్రహ్మ ప్రకృతి శ్చ = ఉపాదాన మపి భవతీతి నిశ్చీయతే.

వివరణము :- "తదాత్మానగ్గ్ స్వయ మకరుత" ఆ బ్రహ్మ తనను స్వయముగ తాను జగదాకారముగ చేసెను అని చెప్పు ఈ వాక్యములోని "ఆత్మానం" అను కర్మను బోధించు ద్వితియావిభక్తి అంతమునందు గల పదముచేత కృతివిషయత్వరూపమగు కర్మత్వమున్నూ — "స్వయ మకురత" అను భాగముచేత కృతిమత్వరూపమగు కర్తృత్వమున్నూ వర్ణింపబడియున్నది. కాన బ్రహ్మవస్తువునకు ఉపాదాన కారణత్వమున్నూ—నిమిత్తకారణత్వమున్నూ — రెండును కలవనుటలో విరోధమేమియు లేదు—ఏల యన ? ఆత్మకృతేః=అనగా ఆత్మకు సంబంధించిన

కృతివలన అని యర్థము. పైవాక్యములో "స్వయం" అని ఆత్మకు కర్తృత్వము - 'ఆత్మానం' అని ఆత్మకు కర్మత్వము ఈ రెండును వర్ణింపబడినవి. కర్మత్వము చెప్పుటతో ఉపాదాన కారణత్వము సిద్ధించును-కర్తృత్వముచేత నిమిత్తకారణత్వమును సిద్ధించును. ప్రయత్నములతో సాధింపదగినది అనగా సిద్ధమై యుండనిది కర్మ—సిద్ధమైయుండి తగు ప్రయత్నములతో కార్యమును సాధింపబూనువాడు కర్త-ఇట్లుండ కర్తృత్వముచే పూర్వసిద్ధమైన బ్రహ్మకు సాధ్యస్వరూపమగు కర్మత్వమెట్లు సిద్ధించునను ఆశంక రాగా చెప్పుచున్నారు. పరిణామాత్ అని-పరిణామమనగా నిచట వివర్తము అని యర్థము—సిద్ధస్వరూపుడే ఐనను బ్రహ్మ. ఆతనికి వివర్తరూపముగ సాధ్య స్వరూపత్వము సంభవించును గాన కర్మత్వ ముపపన్నము కాగలదు. (వివర్తమనగా కారణమైన వస్తువు తన స్వరూపమును కోల్పోకనే అన్యథా=మరియొక విధముగ భాసించుట) ఈ సూత్రములోని "పరిణామాత్" అను సూత్ర భాగమును ఆ సూత్రమునుండి పృథక్కరించి ప్రత్యేక సూత్రముగజేసి యిప్పుడు వ్యాఖ్యానము చేయబడుచున్నది. "సచ్చ త్యచ్చాభవత్" ఆ బ్రహ్మ సర్వభూతాత్మకుడాయెనని సర్వకార్యాకారముగ పరిణామము బ్రహ్మకు వర్ణింపబడినది. కాన బ్రహ్మ ఉపాదానముకూడ నగుచున్నాడని నిశ్చయింపబడుచున్నది.

## 27. సూ : యోని శ్చ హి గీయతే

వివృతిః :- యోనిః—చ="కర్తార మీశం పురుషం బ్రహ్మయోనిం...." "య ద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః" ఇతి చ వేదాన్తేషు గీయతే=ఆమ్నాయతే-యోనిశబ్ద శ్చోపాదాన కారణవాచీ-తస్మాద్బ్రహ్మణః ప్రకృతిత్వరి నిమిత్తకారణత్వం చ సిద్ధం—

వివరణము :- "కర్తార మీశం పురుషం బ్రహ్మ యోనిం"—అనియు "యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః" అనియు వేదాన్తముల యందచ్చటచ్చట పఠింపబడుచున్నది. ఆ వాక్యములలో కానవచ్చుచున్న యోనిశబ్ద ముపాదానకారణమును బోధించునది. కాన బ్రహ్మకు ఉపాదానకారణత్వ నిమిత్త కారణత్వములు రెండును సిద్ధించును.

సర్వవ్యాఖ్యానాధికరణమ్ - 8

## 28. సూ : ఏతేన సర్వే వ్యాఖ్యాతా వ్యాఖ్యాతాః

వివృతిః :- ఈక్షతే ర్నాశబ్ద మిత్యారభ్య ప్రధానకారణ వాదః పునః పున రాశంక్య నిరాకృతః—ఇదానీం బ్రహ్మకారణవాద పక్షస్య ప్రతిపక్షభూతానాం అణ్వాది కారణవాదానాం నిరాసా యేద మారభ్యతే—ఏతేన=ప్రధాన కారణ వాద ప్రతిషేధక న్యాయ కలాపేన—[ప్రధానకారణవాద ప్రతిషేధే హేతవః—అశబ్దత్వ—అచేతనత్వ—ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానానుపపత్త్యాదయః] సర్వే= అణ్వాది కారణవాదా అపివ్యాఖ్యాతాః=నిరాకృతత్వేన వ్యాఖ్యాతా ఇతి వేదితవ్యాః ప్రధానమల్ల నిబర్హణన్యాయేన. వ్యాఖ్యాతాః= ఇత్యేవం పదస్యావృత్తి రధ్యాయ పరిసమాప్తిం ద్యోతయతి.

"అణ్వ్య ఇమే ధానా భవన్తి" ఇతి వాక్య మణుకారణ వాదస్య—"అసద్వా ఇద మగ్ర ఆసీత్" ఇతివాక్య మసత్కారణ వాదస్య "స్వభావ మేకే" ఇతివాక్యం స్వభావవాద స్యోపోద్బలకం భవతి. తతశ్చేమే వాదా శ్రుతిసంప్రతిపన్నా ఇతి కేషాంచన వ్యామోహ స్స్యాత్తదనేన నిరాకృతో వేదితవ్యః. తస్మా జ్జగత్కారణే సర్వజ్ఞే జిజ్ఞాస్యే బ్రహ్మణి వేదాన్తానాం సమన్వయో నాన్యత్రేతి సిద్ధమ్.

ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర
విరచితాయాం బ్రహ్మసూత్ర వివృతౌ
ప్రథమాధ్యాయస్య చతుర్థఃపాదః.
(సమన్వయాధ్యాయ స్సమాప్తః)

వివరణము :- "ఈక్షతేర్నాఽశబ్దం" అను సూత్రము మొదలు చేసికొని ప్రధానకారణవాదము మాటిమాటికి ఆశంకా సమాధానములతో నిరాకరింపబడినది. ఇప్పుడు బ్రహ్మకారణ వాదమునకు ప్రతిపక్షులగు అణుకారణ వాదము మొదలగు వాదములను నిరాకరించుటకై యీ అధికరణ మారంభింపబడు చున్నది - ప్రధానకారణ వాదమును నిరసించు పూర్వోక్త న్యాయసముదాయముచేత ( ప్రధానకారణ వాదమును ప్రతిషేధించు హేతువులు :- వేదశబ్దా ప్రతిపాద్యత్వము—అచేతనత్వము—ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానా నుపపత్తి మొదలగునవి. ఇయ్యవి అణ్వాది కారణ పక్షములను నిరసించుటయందును సమర్థములైనవియే-) అణ్వాది కారణ వాదములన్నియు నిరాకరింపబడినట్లుగా స్పష్టముగా తెలియజేయుబడినవి. ప్రధాన మల్లుని జయించిన ప్రభుసంస్థానమున నున్న మల్లుల నందర జయించినట్లే యగును. అట్లే ఇచట ప్రధానమల్ల స్థానీయమగు ప్రధానవాదము ఖండితముకాగా అణ్వాదికారణ వాదములన్నియు ఖండితములైనట్లే. "వ్యాఖ్యాతాః" అను పదముయొక్క ఆవృత్తి=పునః కథనము అధ్యాయ పరిసమాప్తిని ద్యోతన చేయుచున్నది.

"అణ్వ్య ఇమే ధానా భవన్తి" అను వాక్యము జగత్తును గూర్చి పరమాణువులు కారణమను అణుకారణవాదులకు— "అసద్వా ఇద మగ్ర ఆసీత్" అను వాక్యము అసత్కారణ వాదమునకు—"స్వభావమేకే" అను వాక్యము స్వభావ వాదమునకును ఉపోద్బలకము లగుచున్నవి గాన ఇవి యన్నియు శ్రుత్యంగీకారము కలవియే అను భ్రాంతి కొందరకు కలుగ

వచ్చును. ఆ వ్యామోహ మీ సూత్రముతో నిరాకరింపబడినది. కాన సర్వజగత్కారణమైన సర్వజ్ఞమైన పరబ్రహ్మయందే సమస్త వేదాంత వాక్యములకు తాత్పర్యము కాని అన్యత్రకాదని సిద్ధమగుచున్నది.

ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర
విరచితమగు బ్రహ్మసూత్రార్థ వివరణమున
ప్రథమాధ్యాయమున చతుర్థపాదము ముగిసెను.
( సమన్వయాధ్యాయము ముగిసెను )

# ద్వితీయాధ్యాయే ( అవిరోధాధ్యాయే )

## — ప్రథమః పాదః —

### బ్రహ్మ సూత్ర వివృతిః

ప్రథమేఽధ్యాయే సర్వజ్ఞ స్సర్వశక్తిః పరమేశ్వరో జగదుత్పత్తి స్థితిసంహారకారణం— స ఏవ చ సర్వేషా మాత్మా ఇతి— తత్రైవ సర్వేషాం వేదాన్తవాక్యానాం సమన్వయ ఇతి ప్రతిపాదితమ్— ప్రధానాది కారణవాదా శ్చాశబ్దత్వేన నిరాకృతాః. ఇదానీం స్వపక్షే స్మృతిన్యాయ విరోధః పరిహర్తవ్య ఇతి— ప్రధానాది కారణవాదానాం చ న్యాయాభాస మూలత్వ మేవేతి— సృష్ట్యాది ప్రక్రియాయా శ్చ సర్వవేదాన్తే ష్వైక రూప్య మస్తీతి చేత్యేత త్ప్రతిపాదనాయ ద్వితీయోఽధ్యాయ ఆరభ్యతే— అత్ర చ ప్రథమపాదే ప్రథమాధ్యాయ ప్రతిపాదితస్య సమన్వయస్య సాంఖ్యాది స్మృతిభి స్తదీయాభి ర్యుక్తిభి శ్చ విరోధః పరిహ్రియతే— ద్వితీయ పాదే సాంఖ్యాద్యాగమానాం భ్రాన్తిమూలత్వ మవిరోధాయ ప్రతిపాద్యతే— తృతీయపాదే ప్రతివేదాన్తం సృష్టిశ్రుతీనాం— జీవాత్మశ్రుతీనాం చ వ్యోమాది మహాభూతానాం జన్మలయక్రమాది కథనే నావిరోధః ప్రతిపాద్యతే. చతుర్థపాదే లింగశరీర శ్రుతీనా మవిరోధః ప్రతిపాద్యతే. అత శ్చాయ మధ్యాయ అవిరోధాధ్యాయ ఇతి వ్యవహ్రియతే ॥

వివరణము :— ప్రథమాధ్యాయమున సర్వజ్ఞుడు— సర్వశక్తి సంపన్నుడు నగు పరమాత్మ జగదుత్పత్తి లయకారణమనియు — ఆ పరమాత్మయే సర్వప్రాణులకు ఆత్మయనియు— ఆ పరమాత్మ తత్త్వమునందే సమస్త వేదాన్తములకును తాత్పర్యమనియు ప్రతిపాదింపబడినది ప్రధానాది కారణ వాదములును వేద ప్రతిపాద్యములు— వేదసమ్మతములు కావు గనుక నిరాకరింపబడినబడినవి. ఇక నీ యధ్యాయము శ్రుతిసిద్ధమగు స్వపక్షమునందలి స్మృతివిరోధములను— న్యాయ ( యుక్తి ) విరోధములను

పరిహరించవలయుననియు ప్రధానాదికారణవాదములు యుక్త్యాభాస మూలకములేగాని సద్యుక్తి సంపన్నములు కావనియు—సృష్ట్యాది ప్రక్రియలు సమస్త వేదాన్త భాగములయందును ఏకరూపముగనే ప్రతిపాదింపబడి యున్నవనియు—నీ యంశములను ప్రతిపాదించుటకై ఆరంభింపబడుచున్నది.

ఈ యధ్యాయమున – ప్రథమ పాదములో ప్రథమాధ్యాయములో నిరూపింపబడిన సమన్వయమునకు సాంఖ్యాది శాస్త్రములతోను—వారు ఉదహరించుచున్న యుక్తులతోను గల విరోధము పరిహరింపబడును. ద్వితీయపాదములో సాంఖ్యాది శాస్త్రములు భ్రాంతిమూలకములనియు—కనుక వానితో శ్రౌత సమన్వయమునకు విరోధములేదని (అవిరోధమే యని) యు ప్రతిపాదింపబడును. మూడవ పాదములో ఆ యా వేదాన్త భాగములలో గల సృష్టి ప్రతిపాదక శ్రుతులకును—జీవాత్మ స్వరూప బోధక శ్రుతులకును—ఆకాశాది పంచమహాభూతముల యొక్క జన్మల యక్రమాదుల నిరూపణముద్వారా విరోధాభావము (అవిరోధము) ప్రతిపాదింపబడును. నాల్గవపాదమున లింగ (సూక్ష్మ) శరీర ప్రతిపాదక శ్రుతివాక్యములలోని విరోధాభావము (అవిరోధము) ప్రతిపాదింపబడును. కాన నీ యధ్యాయము అవిరోధాధ్యాయమని వ్యవహరింపబడుచున్నది.

స్మృత్యధికరణమ్ – 1

## 1. సూ : స్మృత్యనవకాశదోష ప్రసంగ ఇతిచేన్నాన్య స్మృత్య నవకాశదోష ప్రసంగాత్

వివృతిః :– తత్రాదౌ తావ త్స్మృతివిరోధ ముపన్యస్య పరిహరతి. బ్రహ్మైవ జగతః కారణ మితి వేదాన్తతాత్పర్యే నిశ్చితే సతి స్మృత్యనవకాశ దోషప్రసఙ్గః–స్మృతేః–మహర్షికపిలప్రోక్తాయాస్తన్త్రాఖ్యాయాః ప్రధాన కారణత్వ ప్రతిపాదికాయాస్తత్వప్రతి

పాదనమాత్ర పరాయాః (తంత్ర్యతే ప్రతిపాద్యతే తత్త్వాని ప్రధానాదీన్యత్రేతి తన్త్రం=కాపిల పంచశిఖాదిముని ప్రణీతం శాస్త్రమ్) అనవకాశదోషస్య=అనవకాశరూప దోషస్య=అప్రామాణ్య లక్షణస్య దోషస్య ప్రసంగః=ప్రసక్తిః స్యాత్—(కాపిలస్మృతే స్తత్త్వ ప్రతిపాదనమాత్ర పరత్వా ద్విషయాంతర ప్రతిపాదనస్య తత్రా దృశ్య మానత్వా న్నిరవకాశత్వమ్—మన్వాది స్మృతీనాం తు ధర్మ ప్రతిపాదన పరత్వ మప్యస్తీతి తాసాం ధర్మవిషయే ప్రామాణ్య మవ్యాహత మేవ భవతీతి సావకాశత్వమ్. నిరవకాశం హి శాస్త్రం ప్రబల మితి శాస్త్రవిదాం మర్యాదా—అతో వేదానాం తాత్పర్యం ప్రబల సాంఖ్యస్మృత్యనుసారే ణైవ నేయమ్—ఇతి—చేత్=ఇత్యుక్తం చేత్—న=న తథా వక్తవ్యమ్—కుత ఇతి చేత్ ? అన్యస్మృత్య నవకాశదోష ప్రసంగాత్ = అన్యాసాం = సాంఖ్యస్మృతిభిన్నానాం వైదికాగ్రేసర పరమాప్త మహర్షి మన్వాది ప్రణీతానాం—బ్రహ్మ కారణత్వ ప్రతిపాదికానాం బహ్వీనాం స్మృతీనాం అనవకాశదోష ప్రసంగాత్=అప్రామాణ్యదోషస్య ప్రసంగాత్-బహ్వనురోధో న్యాయ్య ఇత్యభిజ్ఞ నిర్ణయః. అత స్తదనురోధేన బ్రహ్మకారణత్వవాద ఏవాదరః కర్తవ్య ఇతి సిద్ధ్యతి—అపిచ—వేదస్య హి నిరపేక్షం స్వార్థే ప్రామాణ్యం రవేరివ రూపవిషయే—పురుషవచసాం తు ప్రామాణ్యం మూలాంత రాపేక్షం, వక్తృస్మృతి వ్యవహితం చేతి విప్రకర్షః—తస్మాద్వేదవిరుద్ధే విషయే స్మృత్యనవకాశ దోషప్రసంగో న దోషాయ భవతి.

వివరణము :- ఈ పాదమున ముందుగ పూర్వోక్త బ్రహ్మకారణవాద పక్షమున స్మృతివిరోధమును ప్రదర్శించి పరిహరించుచున్నారు. వేదాంతముల కన్నిటికిని బ్రహ్మయే జగజ్జన్మాదికారణమని తాత్పర్యము అని నిశ్చయించినచో స్మృత్య నవకాశదోష ప్రసంగము వాటిల్లును. కపిల మహర్షి ప్రోక్తమైన—ప్రధానతత్త్వమే జగజ్జన్మాది కారణమని ప్రతిపాదించుచు ప్రధాన, మహదహంకారాది తత్త్వములను మాత్రము ప్రతిపాదించుట యందు పర్యవసించు సాంఖ్యస్మృతికి అనవకాశరూపదోషము

(అప్రామాణ్యము) ప్రసక్తము కాగలదు. కపిలమహర్షి ప్రణీత మగు సాంఖ్యస్మృతి ప్రధాన మహదహంకారాది తత్త్వములను మాత్రము ప్రతిపాదన చేయును. విషయాంతరములచట ప్రతిపాదింప (వర్ణింప) బడి యుండలేదు. కనుక నిరవకాశము-మన్వాది మహర్షి ప్రణీతములగు స్మృతులకు ధర్మ ప్రతిపాదన పరత్వము కలదు గాన నా స్మృతులకు ధర్మము విషయములో ప్రామాణ్య మప్రతిహతముగ లభించును. కాన నీ స్మృతులు సావకాశములు. నిరవకాశశాస్త్రము సావకాశశాస్త్రముకంటె ప్రబలమని శాస్త్రమర్మజ్ఞుల నిర్ణయము. కనుక వేదములయొక్క తాత్పర్యమును ప్రబలమగు సాంఖ్యస్మృత్యనుసారముగనే నిర్ణయించవలయును, తద్విరుద్ధముగ నిర్ణయింపరాదు, అని యన రాదు. ఏల యన ? అట్లనినచో సాంఖ్యస్మృతికంటె భిన్నమైనట్టి — వైదికాగ్రేసరులును పరమాప్తులనగు మనువు మొదలగు మహర్షులచే రచియింపబడినట్టి-సర్వజ్ఞుమగు బ్రహ్మయే జగజ్జన్మాది కారణమని ప్రతిపాదించుచున్నట్టి - బహు సంఖ్యాకములగు స్మృతుల కప్రామాణ్యము సంభవించును. బహు సంఖ్యాకముల ననుసరించుట యుక్తమని యభిజ్ఞుల నిర్ణయము. బ్రహ్మకారణ వాదము బహుస్మృత్యనుసారి గనుక ఆ పక్షమునం దాదరము నుంచుట ఉచితము. మరియు రూపములను తెలియజేయుటలో సూర్యభగవానునికి ఇతరాపేక్ష లేకుండగ స్వతస్సిద్ధముగ ప్రామాణ్యము కలదనుట యెట్లు సర్వసంప్రతిపన్నమో, అట్లే వేదములకును స్వప్రతిపాద్యార్థములపట్ల ఇతరానపేక్షమైన స్వతః సిద్ధ ప్రామాణ్యము కలదనుట యుక్తము. పురుష నిర్మితములైన స్మృత్యాదులకు గల ప్రామాణ్య మట్టిది కాదు. అది మూలభూతగ్రంథాంతరాపేక్ష గలది. గ్రంథకర్తయగు పురుషుడు తాను రచింపదలచిన గ్రంథార్థములను మూలగ్రంథములనుండి తాను ముందుగ గ్రహించి (తెలిసికొని) ఆ తరువాత ఆ విషయ

మునను స్మరించి ఆ అర్థములను ప్రతిపాదింపగల శబ్దజాలమును సేకరించి అటుపైని గ్రంథమును రచించును. కనుక మూల గ్రంథ ప్రామాణ్యముకంటె యీ పౌరుషేయములగు స్మృత్యాది గ్రంథముల ప్రామాణ్యము చాలా విప్రకృష్టమైనది యగుచున్నది. ఈ కారణములనుబట్టి పరిశీలింప వేదవిరుద్ధమగు విషయముల ప్రతిపాదించు సందర్భములలో స్మృతుల కప్రామాణ్య దోష ప్రసంగము వచ్చుననుట అయుక్తము కానేరదు.

## 2. సూ : ఇతరేషాం చానుపలబ్ధేః

వివృతిః :- సాంఖ్యస్మృతే రప్రమాణత్వే కారణాన్తర ముచ్యతే. ఇతరేషామ్=సాంఖ్యస్మృతి కల్పితానాం-మహదహంకార తన్మాత్రాణామ్ అనుపలబ్ధేః=లోకే, వేదే వా యత్ర క్వాప్యనుపలంభాత్—తన్మహత్త్వాది కల్పక స్మృతి రప్రమాణం—తద్వజ్జగత్కారణత్వేన ప్రతిపన్న స్వతంత్రప్రధాన కల్పకస్మృతే రప్య ప్రామాణ్య మేవేతి.

వివరణము :- సాంఖ్యస్మృతి యప్రమాణ మనుటలో మరియొక కారణము చెప్పబడుచున్నది. సాంఖ్యస్మృతియందు కల్పింపబడియున్న ప్రధానతత్త్వేతరములగు మహత్తత్త్వము — అహంకార తత్త్వము—పంచతన్మాత్రలు మొదలగు పదార్థములు వేదములయందుగాని — లౌకికములగు ఇతర గ్రంథములయందు గాని యెచ్చటను కానుపింపకుండుటవలన ఆ మహత్తత్త్వము మొదలగు పదార్థములను కల్పించు సాంఖ్యస్మృతి యప్రమాణమే యగును. అట్లే జగత్కారణము ప్రధానతత్త్వ మని కల్పించు స్మృతియు నప్రమాణమేగాని ప్రమాణము కానేరదు.

### యోగ ప్రత్యుక్త్యధికరణమ్ - 2

## 3. సూ : ఏతేన యోగః ప్రత్యుక్తః

వివృతిః :- ఏతేన=సాంఖ్యస్మృతి ప్రత్యాఖ్యానేన యోగః=యోగ స్మృతి రపి మహర్షి పతంజలి ప్రణీతా ప్రధానాది తత్త్వ

ప్రతిపాదికా ప్రత్యుక్తః=ప్రతిషిద్ధా వేదితవ్యా-శ్రుత్యవిరుద్ధాష్టాంగ యోగే తాత్పర్యవత్త్వేన తదంశేఽస్య శాస్త్రస్య ప్రామాణ్యేఽభ్యుప గతేఽపి శ్రుతివిరుద్ధ ప్రధానాదివిషయే త్వప్రామాణ్యమేవేతి భావః-

వివరణము :- ఇట్లు సాంఖ్యస్మృతిని నిరాకరించుటతో పతంజలి మహర్షి ప్రణీతమైనట్టి-ప్రధానాది తత్త్వముల ప్రతిపాదించుచున్నట్టి—యోగస్మృతి (యోగశాస్త్రమును) యు నిరాకరింపబడినట్లు తెలిసికొనదగును. ఈ శాస్త్రమునకు శ్రుతివిరుద్ధము కాని యమనియమాద్యష్టాంగ యోగమునందు తాత్పర్యము గాన నా యంశమునందు ప్రామాణ్యము నంగీకరించినను శ్రుతి విరుద్ధములగు ప్రధానాది తత్త్వముల విషయములో మాత్ర మప్రామాణ్యమే అని భావము.

విలక్షణాధికరణమ్ - 3

### 4. సూ : న విలక్షణత్వా దస్య తథాత్వం చ శబ్దాత్

వివృతిః :- పూర్వ త్రాధికరణద్వయే అస్య జగతో దృశ్యస్య బ్రహ్మైవ నిమిత్తకారణం ప్రకృతిశ్చేతి య శ్శ్మోతో నిర్ణయ స్తస్మిన్ సాంఖ్యాది స్మృతిప్రయుక్త ఆక్షేపః పరిహృతః—ఇదానీం తర్క నిమిత్త ఆక్షేప ఉదాహృత్య పరిహ్రియతే—న=బ్రహ్మ న జగత్కారణమ్-కుత ? విలక్షణత్వాత్-అస్య=కారణత్వే నాభిమతా ద్బ్రహ్మణః కార్య భూత స్యాస్య జగత ఆకాశాదే ర్విరుద్ధ ధర్మవత్త్వాత్ — బ్రహ్మ చేతనం—విశుద్ధం చ—జగత్తు అచేతనం—అశుద్ధం చేతి తయోః పరస్పర విరుద్ధ ధర్మవత్త్వం ప్రసిద్ధమ్. య ద్యద్విలక్షణం న తత్తత్ప్రకృతికం భవతి. తంతు విలక్షణో ఘటో న కథమపి తంతు ప్రకృతికో భవతి—అతో విలక్షణత్వాత్=విరుద్ధధర్మవత్త్వాత్ బ్రహ్మ న జగతః కారణం భవితు మర్హతి—తథాత్వమ్—చ=బ్రహ్మజగతో ర్వైలక్షణ్యం చ శబ్దాత్=" విజ్ఞానం చావిజ్ఞానం చ " ఇతి, జగతి కస్యచిదంశ స్యాచేతనత్వ ప్రతిపాదకా చ్ఛ్రుతివాక్యా దవగ న్తవ్యమ్-

వివరణము :- వెనుకటి రెండధికరణములలోను ఈ పరి దృశ్యమానమగు జగత్తునకు బ్రహ్మవస్తువే నిమిత్తకారణమును-

ఉపాదాన కారణమునకు ననిచేయబడిన శ్రుతి సమ్మతమగు నిర్ణయము వల్ల సాంఖ్యాది స్మృతులనుబట్టి యేర్పడిన ఆక్షేపము పరిహరింపబడినది. ఇప్పుడు తర్కశాస్త్రమునుబట్టి యేర్పడు ఆక్షేప మిచట పరిహరింపబడుచున్నది.

పరమాత్మ జగత్కారణమని యనుట యుక్తము కాదు. ఏల యన కారణమైన బ్రహ్మయు, కార్యమైన ప్రపంచమును పరస్పర విరుద్ధధర్మములు కలవి యగుటవలన బ్రహ్మచేతనము— పరిశుద్ధమునైన వస్తువు. జగత్తు—అచేతనము — అపరిశుద్ధము నని ప్రసిద్ధము. ఏయ్యది దేనికంటె విరుద్ధ స్వభావము కలది యగునో అయ్యది దానినుండి పుట్టినది యనుటకు వీలులేదు. తంతువుల (దారముల) కంటె విలక్షణ స్వభావముగల ఘటము= కుండ తంతువులనుండి పుట్టినవి యనుట యుక్తము కాదు గదా! కాన ప్రపంచవిరుద్ధ స్వభావముగల బ్రహ్మవస్తువు ప్రపంచ కారణము కాజాలదు—బ్రహ్మ జగత్తులకు వైలక్షణ్యము కలదను సంశయము—"విజ్ఞానం చావిజ్ఞానం చ" సత్యస్వరూపుడగు పరమాత్మ చేతనాచేతనాత్మక ప్రపంచముగ తానయ్యెను. అని జగత్తునందు కొంత భాగమునకు అచేతనత్వమును ప్రతిపాదించు శ్రుతివాక్యమువలన తెలిసికొనదగును.

## ౫. సూ : అభిమానివ్యపదేశ స్తు విశేషానుగతిభ్యామ్

వివృతిః :— "మృదబ్రవీత్—" "ఆపోబ్రువన్—" "తత్తేజ ఐక్షత—" "తేహేమే ప్రాణా అహం శ్రేయసే వివదమానాః—" ఇత్యాదికాభిః శ్రుతిభి ర్భూతేంద్రియాదే ర్జగత శ్చేతనత్వావగమా ద్బ్రహ్మజగతో రస్తి వైలక్షణ్య మిత్యేత న్నసిద్ధ్యతీ త్యాశంకాయా మిదం సూత్రం—తు=పూర్వోక్తా శంకా నోపపద్యతే—కుతః? పూర్వోక్తాభి శ్శ్రుతిభి ర్భూతేంద్రియాదే ర్జగత శ్చేతనత్వం న ప్రతిపాద్యతే ఇతి. అభిమానివ్యపదేశః=తాసు శ్రుతిషు మృదాదిపదై ర్న భూతేంద్రియాదీనాం వ్యపదేశః క్రియతే. కింతు తదభిమానినీనాం

దేవతానా మేవ వ్యపదేశః క్రియత ఇతి ప్రత్యేతవ్యమ్—కుతః ?
విశేషానుగతిభ్యాం = విశేషో = విశేషణం—అనుగతిః = ప్రవేశః—
తాభ్యాం—"ఏతా హవై దేవతా అహం శ్రేయసే వివదమానా"
ఇత్యాదిశ్రుత్యా అచేతనానాం ప్రాణానాం (ఇన్ద్రియాణాం) దేవతా
శబ్దేన విశేషితత్వాత్—"అగ్ని ర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్"—
ఇత్యాది మన్త్రార్థవాదాదిషు సర్వత్ర తత్తదభిమాని దేవతానా మను
గతేః (ప్రవేశస్య) శ్రవణాచ్చ—తస్మా చ్ఛ్రుతిషు శ్రూయమాణా
మృదాదిశబ్దా శ్చేతన దేవతాబోధనపరా ఇతి—మృదాదికం తు జగత్
స్వతః అచేతన మితి చ సిద్ధ్యతి—తత శ్చాచేతన మిదం జగ చ్చేతన
బ్రహ్మప్రకృతిక మిత్యేత న్నోపపద్యత ఇతి పూర్వః పక్షో వ్యవస్థితః—

వివరణము :— "మృదబ్రవీత్" మృత్తు=మట్టి పలికెను.
"ఆపోఽబ్రువన్" ఉదకములు పలికినవి. "తత్తేజ ఐక్షత"
ఆ తేజస్సు సంకల్పించెను—"తే హేమే ప్రాణా అహం శ్రేయసే
వివదమానాః" అవాక్చక్షు శ్శ్రోత్రప్రాణాదులు తమ తమ
శ్రైష్ఠ్యము విషయములో వివాదమును చేయుచున్నవి యగుచు—
అని యిట్లు మృదాదులకు మాటలాడుట మొదలగు చేతనోచిత
వ్యాపారముల వర్ణించు కొన్ని శ్రుతివాక్యములనుబట్టి భూతములు,
ఇంద్రియములు మొదలగు పదార్థములకు చేతనత్వమున్నట్లు
తెలియవచ్చుచున్నది గాన జగద్బ్రహ్మలకు వైలక్షణ్యము కలదని
యనుట—విలక్షణములు గనుక జగద్బ్రహ్మలకు కార్యకారణ
భావ ముపపన్నము కాదని యనుట-సిద్ధించదని ఆక్షేపమురాగా
సమాధానముగా నీ సూత్రము చెప్పుచున్నారు—ఈ చెప్పిన
ఆక్షేపము ఉపపన్నము కానేరదు—ఏల యన ? పూర్వోదాహృత
శ్రుతివాక్యములలో భూతేంద్రియాది రూపమగు జగత్తునకు చేత
నత్వము ప్రతిపాదింపబడుటలేదు ; ఆ శ్రుతులలో మృదాది
పదములతో భూతేంద్రియాది పదార్థములు వర్ణింపబడుటలేదని,
అచట ఆ మృదాది పదార్థముల కభిమాని దేవతలగు చేతన వ్యక్తులే
వర్ణింపబడుచున్నారని తెలిసికొనదగును—కారణమేమి యన ?

విశేషానుగతులచేత నట్లు నిర్ణయింపబడుచున్నది—"ఏతా హ వై దేవతా అహం శ్రేయసే వివదమానాః" ఈ ప్రాణేంద్రియాది దేవతలు స్వస్వశ్రైష్ఠ్యము కొఱకు వివాదము చేయుచున్న వారనుచు—అని వర్ణించుచున్న ఈ శ్రుతివాక్యములో ప్రాణాదులకు "దేవతాః" అని దేవతా శబ్దము విశేషణముగ వాడియుండుట వలనను—"అగ్ని ర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్" అగ్ని వాగింద్రియరూపుడై ముఖమును ప్రవేశించెను. అని యిట్లు వర్ణించు మన్త్రార్థ వాదాదులయందు సర్వపదార్థములయందును ఆ యా పదార్థాభిమాని దేవతలయొక్క అనుగతి=ప్రవేశము ప్రతిపాదింపబడియుండుటవల నను నట్లు నిర్ణయింపబడుచున్నది. కాన శ్రుతులలో కానవచ్చుచున్న మృదాది శబ్దములు చేతనులగు తదభిమాని దేవతలను బోధించునవి యనియు—మృదాది రూపమగు జగత్తంతయు స్వతః అచేతనమే అనియు సిద్ధించుచున్నది. అట్లు కాగా అచేతనమగు నీదృశ్యప్రపంచము చేతనుడగు బ్రహ్మ కారణముగా కలది యనుట ఉపపన్నము=యుక్తియుక్తము కానేరదు అని పూర్వపక్షము స్థిరపడుచున్నది.

## 6. సూ : దృశ్యతే తు

వివృతిః :- తు=చేతనం బ్రహ్మ అచేతనస్య జగతః కారణ మిత్యేత న్నోపపద్యత ఇతి యదుక్తం తన్నోపపద్యతే. కుతః ? దృశ్యతే=లోకే చేతనేభ్యః పురుషాదిభ్య స్తద్విలక్షణానాం (అచేతనానాం) కేశనఖాదీనా ముత్పత్తిః—తథా అచేతనేభ్యో గోమయాదిభ్య స్తద్విలక్షణానాం (చేతనానాం) వృశ్చికాదీనాం చోత్పత్తి ర్దృశ్యత ఏవ—అత శ్చేతనం బ్రహ్మ అచేతనస్య జగతః కారణం న భవతీ త్యుక్తి ర యుక్తైవ—

**వివరణము :-** చేతనమగు బ్రహ్మవస్తువు అచేతనమగు జగత్తును గూర్చి కారణమని యనుట యుక్తము కాదని చేసిన

వాదము యుక్తమైనది కాదు. ఏల యన ? లోకములో చేతనులగు పురుషులనుండి అచేతనములగు కేశనఖాదులు (వెంట్రుకలు- గోళ్ళు మొదలగునవి) పుట్టుచుండుటయు — అట్లే అచేతనములైన గోమయాదుల (ఆవు పేడ మొదలగువాని) నుండి చేతనములగు తేళ్ళు మొదలగునవి పుట్టుచుండుటయు ప్రత్యక్షముగ దృష్టమగుచున్నది. ఆ కారణమున చేతనమగు బ్రహ్మవస్తువు తద్విలక్షణమగు అచేతనమగు జగత్తునకు కారణము కాదని యనుట అయుక్తమే యగును.

## 7. సూ : అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్

వివృతిః :- చేతనా చ్ఛుద్ధా చ్ఛబ్దాదిహీనా ద్బ్రహ్మణ స్తద్విపరీత మచేతన మశుద్ధం శబ్దాదిమ జ్జగ దుత్పద్యత ఇతి యద్యుచ్యేత — తర్హి అసత్=కార్యం జగత్ప్రాగు త్పత్తే రసదేవ స్యాత్—తత శ్చాసత్కార్య వాద శ్చ ప్రసజ్యేత. తచ్చానిష్టం సత్కార్యవాదినాం వేదాన్తినామ్. కార్యం తూత్పత్తేః ప్రాక్కారణాత్మనా వతిష్ఠత ఇతి, తత శ్చ పున రావిర్భవతీతి సత్కార్యవాదినామాశయః. ఏవం చ శబ్దాదిహీన బ్రహ్మాత్మ నావస్థానం ప్రాగుత్పత్తే శ్శబ్దాదిమతో జగతో యద్యుచ్యతే—బ్రహ్మ కారణకత్వా జ్జగత— స్తర్హి జగ దస దేవేత్యుక్తం స్యాత్ — ఇతి—చేత్=ఇత్యుచ్యతే చేత్— న=న తథా వక్తుం యుక్తమ్. ప్రతిషేధమాత్రత్వాత్=అసత్ స్యాదితి యోఽయం ప్రతిషేధ ఉక్త స్తస్య తన్మాత్రత్వాత్ — ప్రతిషేధస్తు క్రియతే—నతు తస్య ప్రతిషేధస్య ప్రతిషేద్ధవ్య మస్తీతి. కార్యస్య జగతః స్వతో మిథ్యాత్వా త్కాలత్రయేపి కారణాత్మనా సత్త్వ స్యావిరుద్ధత్వా చ్చ ప్రాగుత్పత్తేః కార్య మసత్స్యాదితి నిషేధస్య నిరర్థకత్వ. మేవ—[కార్యస్య కారణసత్తాతిరిక్త సత్తాయా అభావా త్త్రిష్వతిదశాయా మివోత్పత్తేః పూర్వమపి బ్రహ్మాత్మక మేవేదం జగన్నాసదితి భావః]

వివరణము :- చేతనము—శుద్ధము—శబ్దాది విహీనమునగు బ్రహ్మనుండి తద్విలక్షణము — అచేతనము — అపరిశుద్ధము—

శబ్దాదులతో గూడుకొనియున్నదియగు జగత్తు ఉద్భవించుచున్నది అని చెప్పినచో — కార్యమైన ఈ జగత్తు ఉత్పత్తికి (పుట్టుకకు) పూర్వము అసత్తే (లేనిదే) అని చెప్పవలసి వచ్చును. అంత అసత్కార్యవాదము ప్రసక్తము కాగలదు. అసత్కార్యవాదాభ్యుపగమము సత్కార్యవాదులగు వేదాన్తుల కనిష్టమైన విషయము. కార్యమనునది తాను తన ఉత్పత్తికి పూర్వము కారణస్వరూపముగ నుండుననియు ఆ కారణమునుండి తిరిగి తా నావిర్భావము నొందుచున్నది యని సత్కార్యవాదుల యాశయము. శబ్దాది విశేషములతోగూడిన ఈ జగత్తు ఉత్పత్తికి వెనుకటికాలమున శబ్దాది విరహిత బ్రహ్మస్వరూపముగ నుండునని చెప్పినచో (బ్రహ్మ జగత్తునుగూర్చి కారణము గనుక) జగత్తు అసత్స్వరూపమే అని చెప్పినట్లు కాగలదు, అని యనుట పొసగునదికాదు. ఏల యన? "అసత్స్యాత్" జగత్తు అసత్తు (లేనిది) కాగలదు అని ఏ ప్రతిషేధము చేయబడెనో అది ప్రతిషేధమాత్రమే (అది మాట మాత్రమే అని యనుట) అనగా ఆ ప్రతిషేధమునకు ప్రతిషేధింపదగిన వస్తువు లేదని యర్థము. కార్యమగు జగత్తు స్వస్వరూపముతో మిథ్యయే గనుక ఆ జగత్తునకు సర్వకాలముల (భూత భవిష్యద్వర్తమాన కాలముల) యందును కారణస్వరూపముతో సత్త్వము (ఉండుట=ఉనికి) అవిరుద్ధము (అయుక్తము కాదు) గనుక ఉత్పత్తికి పూర్వపుకాలమున కార్యము "అసత్—స్యాత్" అసత్తు (లేనిది) కాగలదని కార్య ప్రపంచమును నిషేధించుట నిరర్థకమే యగును. (కార్యమునకు=పుట్టుక కలదానికి కారణ వస్తువునందు గల సత్త (ఉనికి) కంటె వేరైన సత్త (ఉనికి) ఎన్నడును ఉండదుగాన స్థితికాలమునందువలెనే ఉత్పత్తికి వెనుకటి కాలమునందును జగత్తంతయు బ్రహ్మాత్మకమే యగును కాని అసత్తుకాదని భావము.) కార్యమగు జగత్తు స్వయముగ సత్తాశూన్యము గనుక **అసత్ స్యాత్**— అని దానిని నిషేధించుట వ్యర్థమని తాత్పర్యము.

8. సూ : అపీతౌ తద్వత్ప్రసంగా దసమంజసమ్

**వివృతిః :-** పూర్వోక్తే జగద్బ్రహ్మణోః కార్యకారణభావే అస్వారస్య ముద్భావయతి—శుద్ధత్వాది గుణకం బ్రహ్మ, అశుద్ధత్వ స్థూలత్వాది గుణకస్య జగతః కార్యస్య కారణ మితి యదీష్యేత తర్హి— అపీతౌ=ప్రళయ కాలే కార్యస్య కారణా దవిభాగాపత్తేః కారణస్యాపి బ్రహ్మణః—తద్వత్ప్రసంగాత్=అశుద్ధత్వ స్థూలత్వాదిమత్త్వ ప్రసక్తి స్స్యాత్—ప్రళయసమయే అశుద్ధ్యాదిగుణకం జగద్బ్రహ్మణి లీయమానం సత్ స్వనిష్ఠాశుద్ధ్యాది ధర్మై ర్బ్రహ్మ దూషయే దితి భావః— అతో హేతోః—అసమంజసమ్=ఔపనిషదం దర్శన మయుక్తం స్యాదితి పూర్వపక్షవాదినా మాశయః—

వివరణము :- జగద్బ్రహ్మలకు కార్యకారణ భావము కలదను పక్షములో ఒక అస్వారస్యము కలదని ప్రతిపాదించుచున్నారు. శుద్ధము—శబ్దాది విహీనమునైన బ్రహ్మ అపరిశుద్ధము శబ్దాది విశేషములతో గూడియుండు ప్రపంచమునకు కారణమని యంగీకరించినచో - ప్రళయ కాలమునందు కార్యమగు జగత్తు కారణభావమును [ కారణముకంటె వేరుగ విభజింప నర్హముగాని స్థితిని ] పొందును గాన కారణమగు బ్రహ్మవస్తువునకు కూడ కార్యమునకువలె అపరిశుద్ధత్వము - స్థూలత్వము మొదలగు గుణములు గలిగియుండుట అను ప్రసక్తి యేర్పడగలదు. అనగా ప్రళయకాలమున అశుద్ధ్యాదిగుణములు గల జగత్తు స్వకారణమగు బ్రహ్మయందు లయమును పొందుచు తనయందుండు అపరిశుద్ధత్వము మొదలగు ధర్మములతో ఆ బ్రహ్మవస్తువును దోషయుక్తముగ=తన గుణములచే కారణమును గుణయుక్తముగ చేయునని భావము. అందువలన ఔపనిషదమగు=ఉపనిషత్తుల యందు ప్రతిపాదింపబడియున్న దర్శనము=తత్త్వము యుక్తమైనది కాదని పూర్వపక్షుల యాశయము.

## 9. సూ : న తు దృష్టాన్త భావాత్

వివృతిః :- అత్ర సిద్ధాన్త ఉచ్యతే—న — తు=అత్ర తు శబ్ద ఏవకారార్థకః—ఔపనిషదం దర్శనం జగదేత చ్చేతనబ్రహ్మ ప్రకృతికమితి య త్తదేత న్నైవాసమంజసం. కుతః? దృష్టాన్త భావాత్=కార్యస్య కారణేనసహైకత్వాపత్తి దశాయాం కారణస్య కార్య ధర్మవత్త్వాభావే (కారణే లీయమానం కార్యం కారణం నైవదూషయ తీత్యత్ర) ఘట శరావ హిమ కరకాదీని కార్యాణి ప్రళయే స్వకారణేషు లయంగతాని స న్తి స్వధర్మైః పృథుబుధ్నాదిరూపై స్స్వకారణే మృత్పిండ జలాదౌ తద్ధర్మవత్త్వరూపం దోషం నాపాదాయ న్తీత్యత్ర బహువిధానాం దృష్టాన్తానాం సద్భావాత్—

వివరణము :- ఇట సిద్ధాన్తము చెప్పబడుచున్నది. ఔప నిషదుల సిద్ధాన్తము ఈ దృశ్యమగు జగత్తు చేతనమగు బ్రహ్మ నుండి ఉత్పన్నమైనది యని. అందసామంజస్యము (అస్వా రస్యము) ఏమియు లేదు. ఏల యన ? కార్యము కారణముతో సహ ఏకత్వమును=అవిభాగమును పొందుదశయందు (ప్రళయ దశయందు) కారణమునకు కార్యమునందలి గుణముల సంబంధ ముతో తద్గుణవత్త్వము కలగనేరదనుటలో (కారణమునందు లయమును పొందుచున్న కార్యము కారణమును స్వగతగుణముల సంక్రమింపజేసి దోషము కలదానినిగ చేయజాలదనుటలో) బహు విధములగు దృష్టాంతములు కలవు గాన కుండ—చట్టి— వడగళ్ళు-మొదలగు కార్యవస్తువులు ప్రళయావస్థయందు (తాము నాశము పొందునప్పుడు) తమ తమ కారణస్వరూపమున లయ మును పొందుచున్నవి యగుచు తమకు కారణమగు ఆ మట్టి ముద్దయందును - నీటియందును తమ ఆకారములను—స్వభావ ములను సంక్రమింపజేసి వారికి తద్ధర్మవత్త్వరూప దోషము నాపాదించుటలేదు గదా !

## 10. సూ : స్వపక్షదోషాచ్చ

వివృతిః :- స్వపక్షే పరై రారోపితాన్ దోషాన్ పరిహృత్యేదానీం తాన్ దోషాన్ తత్పక్షఏవ యోజయతి. స్వపక్షదోషాత్—చ=అచేతనం జగత్ప్రతి చేతనం న కారణం విలక్షణత్వా దితి—ఉత్పత్తేః పూర్వం జగతోఽసత్త్వప్రసక్తిస్స్యా దితి—ప్రళయసమయే కారణస్య కార్యధర్మైస్తద్వత్త్వప్రసంగ ఇతి—సాంఖ్యై ర్యే దోషా ఔపనిషదే సిద్ధాన్తే సముద్భావితా స్తే సాంఖ్యపక్షేపి సమానాః. యత శ్శబ్దాదిరహితా త్ప్రధానా చ్ఛబ్దాది మతో జగతో విలక్షణస్య కార్యస్యోత్పత్తి స్తైర్నిరూపితా—అతః కార్య కారణయో ర్వైలక్షణ్య మపి స్యాత్—ప్రళయదశాయాం శబ్దాదిహీనస్య ప్రధానస్య శబ్దాదిమత్త్వ మపి స్యాత్—వస్తుతస్తు ప్రపంచసత్యత్వవాదినాం సాంఖ్యానా మేవ మతే తే దోషాః—అనిర్వచనీయవాదినా మౌపనిషదాంతు మతే న తే దోషా భవన్తీతి భావః.

వివరణము :- తమ సిద్ధాన్తపక్షమునందు ఇతరవాదులచే ఆరోపింపబడిన దోషములను పరిహరించి ఆ దోషములు ఆ పరపక్షములయందే కలవని నిరూపించుచున్నారు.

అచేతనమగు జగత్తునుగూర్చి చేతనమగు బ్రహ్మవస్తువు కారణమనుట యుక్తము కాదు. విలక్షణములు (చేతనత్వాచేతనత్వ రూపవిరుద్ధ ధర్మములు కలవి) గనుక అనియు—ఉత్పత్తికి పూర్వము జగత్తున కసత్త్వప్రసక్తి యేర్పడుననియు—ప్రళయ సమయమున కారణమునకు కార్యధర్మములతో తద్ధర్మవత్త్వప్రసంగము వచ్చుననియు – ఔపనిషదమగు సిద్ధాంతము నందు సాంఖ్యులచే నేదోషము లారోపింపబడినవో ఆ దోషములు సాంఖ్యుల పక్షమునందును సమానములే – ఎట్లన—శబ్దాది విరహితమగు ప్రధాన తత్త్వమునుండి శబ్దాది విశేషములతోగూడిన జగత్తుయొక్క అనగా కారణ విలక్షణమగు కార్యముయొక్క ఉత్పత్తిని వారంగీకరించిరి. అందువలన వారికి కార్యకారణము

లకు పరస్పర వైలక్షణ్యమను దోషమును సంభవించును. ప్రళయదశయందు శబ్దాది విశేష విధురమగు ప్రధానమునకు తనయందు లయించిన కార్యమగు ప్రపంచముద్వారా శబ్దాదిమత్త్వ ప్రసంగమను దోషమును సంభవించును. వస్తుస్థితినిబట్టిచూడ ప్రపంచము సత్యమని వాదించు సాంఖ్యులయొక్క మతమునందే ఆ దోషములు ప్రసక్తములు కాగలవు. దృశ్యజాతమంతయు అనిర్వచనీయము=మిథ్యాభూతము అని నిరూపించు ఔపనిషదమతమునందైతే ఆ దోషము లేవియును వర్తించనేరవని భావము.

## 11. సూ : తర్కాప్రతిష్ఠానా దప్యన్యథానుమేయ మితి చే దేవమ ప్యనిర్మోక్ష ప్రసంగః

వివృతిః :- తర్కాప్రతిష్ఠానాత్ — అపి = తర్కాణాం = పురుషోత్ప్రేక్షామాత్రనిబన్ధనానాం - అప్రతిష్ఠానాత్ = ఏకరూపతయా అవస్థానాభావాదపి — (ఏకేన తార్కికేణానుమితోఽప్యర్థోఽన్యేన శ్రేష్ఠతరేణాన్యథా నీయత ఇతి కేవలస్య తర్కస్యాప్రతిష్ఠితత్వదోషయుక్తత్వాదపి హేతోర్నిర్దోష శ్రుతిమూల వేదాన్తసమన్వయః సర్వజ్ఞం సర్వశక్తిమచ్చేతనం బ్రహ్మ జగత్కారణమిత్యాది స్తర్కమూల ప్రధానకారణవాదమాశ్రిత్య న దూషయితుం శక్యః అన్యథా-అనుమేయమ్ = కస్యచి త్తర్కస్యాప్రతిష్ఠితత్వేఽపి న సర్వ స్తర్కోఽప్రతిష్ఠిత ఏవేతి వక్తుం న యుక్తం — అతోఽస్మాభి రిదానీ మప్రతిష్ఠితత్వదోష స్తర్కస్య యథా న భవే త్తథానుమాతుం శక్యమ్ — తేన చ తర్కేణ వేదాన్తసమన్వయే విరోధాదిక మనుమేయమ్ — ఇతి-చేత్ = ఇత్యుక్తం చేత్ — ఏవం - అపి - ఏవ ముక్తేఽపి — అనిర్మోక్షప్రసంగః = ఇదానీం భవద్భి స్సంస్థాపితస్య తర్కస్య భవద్భ్యోఽపి బుద్ధిమత్తరాణాం దేశాన్తరే కాలాన్తరే వా సంభవా త్తదీయ తర్కేణాప్రతిష్ఠితత్వం భవే దేవేతి తర్కస్యాప్రతిష్ఠితత్వ దోషా దనిర్మోక్షః ప్రసజ్యత ఏవ- తస్మా దాగమానుసారేణ సర్వజ్ఞం బ్రహ్మైవ జగతః కారణ మితి నిర్ణయే న కోపి విరోధ ఇతి — [ సమ్యగ్జ్ఞానా న్మోక్ష ఇతి సర్వేషాం మోక్షవాదినాం సిద్ధాన్తః, లోకే తావ దైకరూప్యేణ హ్యవసితోయోఽర్థ

స్సి పరమార్థ ఇతి; తద్విషయం చ జ్ఞానం సమ్యగ్జ్ఞాన మితి—చ ప్రసిద్ధమ్-తథాసతి సమ్యగ్జ్ఞానే పురుషాణాం విప్రతిపత్తి రనుపపన్నా స్యాత్. ఏకరూపేణ హ్యవస్థితో యోర్థో నాసౌపరమార్థః—యత్ర చ జ్ఞానే విప్రతిపత్తి ర్న తత్ సమ్యగ్జ్ఞానం భవితుమర్హతి-కేవలతర్క మాత్రశరణైః కపిలకాణాద ప్రభృతిభి ర్మహాత్మభిః పరమార్థతయా వ్యవస్థాపితాః పదార్థా అప్యన్యథా న్యథా దృశ్యన్తే. తదీయాని చ దర్శనాని పరస్పరం విప్రతిపన్నాని భవన్తీతి న తద్జ్ఞానానాం సమ్యగ్జ్ఞానత్వమ్—తేషా మవ్యవస్థిత విషయత్వాత్—తాదృశావ్యవస్థిత విషయకేణ జ్ఞానేన కథంనామ మోక్ష స్స్యాత్. తస్మా దాగమ నిరపేక్ష తర్కమాత్రజన్య బ్రహ్మజ్ఞానా న్మోక్షో న సంభవతీతి—తాదృశ స్తర్కోఽప్రమాణ మితి చ సిద్ధమ్. ]

వివరణము :- తార్కికులగు పురుషులు తమ ఉత్ప్రేక్షలు=ఊహలు మాత్రమే అవలంబనము చేసికొని యేర్పరుచుకొను=నిర్ణయించుకొను యుక్తులు ఒకేరూపముగ నుండవు. కనుక—ఒక తార్కికునిచేత ఒకవిధముగ యుక్తిబలమున=అనుమాన ప్రమాణ మర్యాదతో ఊహించి నిర్ణయింపబడిన విషయము ఆతని కంటె శ్రేష్ఠతరులగు వారిచే మరియొక విధముగ మార్పుచేయబడుచున్నది. కాన కేవలతర్కము అప్రతిష్ఠితత్వదోష దూషితము. అందువలన దోషరహితమగు=నిర్దుష్టమగు శ్రుతిమూలకమగు=శ్రుతిప్రమాణ సమ్మతమగు వేదాన్తసిద్ధాంతము—సర్వజ్ఞము—సర్వశక్తిమత్తు—చేతనమునగు బ్రహ్మ సర్వజగత్కారణము అను పక్షము తర్కయుక్తి మూలకమగు ప్రధానకారణవాదము నాశ్రయించి దోషయుక్తమని దూషించుటకు శక్యమైనది కాదు.

ఏదో ఒక తర్కమునకు=యుక్తికి అప్రతిష్ఠితత్వదోషము సంభవించినంతమాత్రమున సర్వతర్కములును అప్రతిష్ఠితములే (నిలకడ లేనివే.) అని యనుట యుక్తము కాదు. కాన అప్రతిష్ఠితత్త్వదోషము తర్కమునకు=యుక్తికి యెట్లు సోకకుండునో ఆ విధముగ నట్టి తర్కమును మేమిపుడు హేతుదృష్టాంతాది

సాధనములతో = ననుమాన ప్రక్రియతో సాధింపగలము - అట్టి తర్కముచేత వేదాన్తసిద్ధ సమన్వయమున విరోధమును - దోష సంపన్నత్వమును అనుమాన ప్రక్రియతో ( యుక్తి బలముతో ) నిరూపింపగలమని యనినచో నట్లనినను తర్కమునకు అప్రతిష్ఠితత్వ దోషమునుండి విముక్తి కలుగజాలదు. ఇప్పుడు మీచేత బాగుగా ఆలోచించి స్థాపింపబడిన తర్కమునకు మీకంటెను అధికమగు బుద్ధిబలముకలవారు దేశాంతరమునగాని, కాలాంతరమునగాని సంభవించినప్పుడు వారియొక్క తర్కముచేత నప్రతిష్ఠితత్వము తప్పక సంభవించును. కనుక తర్కమునకు అప్రతిష్ఠితత్వదోషమునుండి అనిర్మోక్షము ప్రసక్తమై తీరును. ఆ కారణము వలన వేదాన్తసిద్ధాంతము ననుసరించి యేర్పడిన బ్రహ్మయే జగత్కారణమును నిర్ణయమునం దెట్టి విరోధమును లేదని తాత్పర్యము.

సమ్యగ్‌జ్ఞానము ( పరమార్థతత్త్వ జ్ఞానము ) వలన మోక్షము లభించునని మోక్షమునుగూర్చి విచారించువారందరిచేత సిద్ధాంతము చేయబడి యున్నది—ఏకరూపముగ నిలచియుండినట్టి అవ్యభిచరితమగు అర్థమే=విషయమే పరమార్థమని-అట్టి వస్తువును గూర్చిన జ్ఞానమే సమ్యగ్ జ్ఞానమని, అను నీయంశము సర్వలోక ప్రసిద్ధమైనది. అట్లుకాగా సమ్యగ్ జ్ఞానమునందు=పరమార్థ సత్యజ్ఞానమునందు పురుషులకు విప్రతిపత్తి=పరస్పర విరుద్ధాశయములు కలుగుట అనుపపన్నము. ఏ అర్థము ఏకరూపముగ అవ్యభిచరితముగ నుండనిదియో అది పరమార్థముకాదు. ఏ జ్ఞానమునందు విప్రతిపత్తి (అభిప్రాయభేదములు) ఉండునో అది సమ్యగ్‌జ్ఞానము=తత్త్వజ్ఞానము కానేరదు. శ్రుతిపరాయణత్వము లేక కేవల యుక్తి మాత్రమును శరణుపొందిన మహాత్ములగు కపిలుడు—కణాదుడు మొదలగు వారిచే పరమార్థముగా= యథార్థముగా సిద్ధాంతీకరింపబడిన పదార్థముకూడ ఏకరూపముగ

లేక వేరువేరు విధములుగ కానుపించుచున్నది. వారి వారి దర్శనములును=శాస్త్రములును పరస్పర విరుద్ధములుగా నున్నవి-కాన నా దర్శనములకు—తచ్ఛాస్త్రజన్యజ్ఞానములకు సమ్యగ్ జ్ఞానత్వము సంభవించదు. కారణమేమియన? ఆ దర్శనముల యందు నిర్ధరింపబడిన విషయములు తత్తచ్ఛాస్త్రసిద్ధ మర్యాదలతో పరాహతము లగుచు నవ్యవస్థితము లగుచున్నవి గనుక. అవ్యవస్థితవిషయకములగు ఆయాదర్శనజన్య జ్ఞానములచే మోక్షమెట్లు కలుగును—ఎన్నటికిని కలుగదని భావము. కాన ఆగమ నిరపేక్షమగు తర్కమాత్రమువలన నుత్పన్నమగు బ్రహ్మజ్ఞానము వలన ముక్తి సంభవించదని, అట్టి తర్కము ప్రమాణమే అని సిద్ధ[illegible].

శిష్టాపరిగ్రహాధికరణమ్ - 4

**12. సూ : ఏతేన శిష్టాపరిగ్రహా అపి వ్యాఖ్యాతాః**

వివృతిః :- ఏతేన=మనువ్యాస ప్రభృతిభి శ్శిష్టైః కైశ్చిత్సత్కార్యవా దాత్మాసంగత్వ స్వప్రకాశ త్వాద్యంశైః పరిగృహీత సాంఖ్యప్రధాన కారణవాద నిరాకరణప్రకారేణ శిష్టాపరిగ్రహాః—అపి=శిష్టా మనువ్యాస ప్రముఖాః—పరిగృహ్యన్త ఇతిపరిగ్రహాః-కేన చిదంశేనాపి శిష్టై రపరిగృహీతా అణ్వాదికారణవాదాః వ్యాఖ్యాతాః=ప్రతిషిద్ధతయా నిరస్తా ద్రష్టవ్యాః. అతో వేదాన్త సిద్ధస్య సమన్వయస్య తార్కికన్యాయేన న విరోధ ఇతి సిద్ధమ్.

వివరణము :- మనువు-వ్యాసుడు మొదలగు సర్వాత్మనా వేదప్రామాణ్యము నంగీకరించు శిష్టులగు మహాత్ములు సాంఖ్య శాస్త్రమునందలి సత్కార్యవాదమును, ఆత్మ అసంగము—స్వప్రకాశము అని చేసిన సిద్ధాంతములను అంగీకరించి ఈ అంశ ములయందు ఆ శాస్త్రము నంగీకరించి పరిగ్రహించిరి. ఆ సాంఖ్య దర్శన మీ వెనుకటి అధికరణములలో నిరాకరింపబడినది.

పరమాణువులు జగత్కారణము అని వాదించువారు అణుకారణ వాదులు — వీరి శాస్త్రములలోని ఏ ఒక్క అంశమును పూర్వోక్త శిష్ట సమ్మతముకాదు. ఇట్టి వాదములు శిష్టాపరిగృహీతములు. సాంఖ్యదర్శన నిరాకరణ విధానముచేతనే శిష్టాపరిగృహీతము లన్నియు నిరసింపబడినవని తెలిసికొనవలయును. కాన వేదాన్త సంసిద్ధమైన సమన్వయమునకు తార్కికన్యాయముచేత విరోధము సంభవించదని సిద్ధమగుచున్నది.

భోక్త్రాపత్త్యధికరణమ్ - 5

## 13. సూ : భోక్త్రాపత్తే రవిభాగశ్చే త్స్యా ల్లోకవత్

వివృతిః :- ఔపనిషద సమన్వయేఽద్వితీయం బ్రహ్మైవ జగత ఉపాదాన మితి నిర్ణయః—తత్రేదానీం ప్రత్యక్షవిరోధ మాశంక్య పరిహరతి — భోక్త్రాపత్తేః=య ద్యద్వితీయం బ్రహ్మ సర్వస్యాపి జగత ఉపాదానం తర్హి కార్యస్య జగతః కారణాత్మ నైకత్వా ద్భోక్తు ర్భోగ్యత్వా పత్తిః (భోగ్యం=శబ్దాదికం విషయజాతం—భోక్తా= చేతనో జీవః-) భోగ్యస్య భోక్తృత్వాపత్తి శ్చ స్యాత్-భోక్తృభోగ్య ప్రపంచస్య సర్వస్యాపి బ్రహ్మానన్యత్వా ద్ధేతోః-అవిభాగః — చేత్= న విభాగః=అవిభాగః—లోకప్రత్యక్షసిద్ధః భోక్తా — భోగ్య మితి యోవిభాగ స్త స్యాభావః ప్రసజ్యే తేత్యాశంకా కృతా చేదేవ మత్ర సమాధీయతే—స్యాత్ — లోకవత్=లోకే ఇవ=లోకవత్—యథా లోక ఏకసముద్రోత్పన్నానాం ఫేనబుద్బుద తరంగాదీనాం స్వకారణీభూత సముద్రాత్మ నైకత్వే పీదం ఫేన మయం బుద్బుదోఽయంతరంగ ఇత్యాద్యాత్మనా విభాగో న విరుద్ధ్యతే-యథా చ లోకే మృదాత్మనాఽ భిన్నానాం ఘటానాం పరస్పరం భేదః. ఏవం భోక్తృ భోగ్యయో ర్బ్రహ్మాత్మ నైకత్వే వ్యన్యోన్యాత్మనా విభాగ స్స్యాదేవ—తతశ్చ కల్పితభేదసత్త్వా న్న ప్రత్యక్షవిరోధోఽపి వేదాన్త సమన్వయే సంభవ తీతి భావః.

వివరణము :- ఉపనిషత్సిద్ధాంతమునం దద్వితీయమగు బ్రహ్మవస్తువే జగత్తునుగూర్చి ఉపాదానకారణమని నిర్ణయము.

ఈ సూత్రమునందు ఆ అంశము ప్రత్యక్షవిరుద్ధము అను ఆక్షేపము రాగా పరిహరించుచున్నారు.

ఈ సమస్తదృశ్య ప్రపంచమునకును నుపాదానకారణ మద్వితీయ బ్రహ్మవస్తువే యైనచో అప్పుడు కార్యమగు జగత్తునకు కారణస్వరూపముతో ఏకత్వమే కలదు గనుక భోక్తయగు వానికి భోగ్యత్వమును—భోగ్య పదార్థమునకు భోక్తృత్వమును—ఏర్పడవలసి వచ్చును. (భోగ్యమనగా శబ్దాదికమగు విషయ సముదాయము. భోక్తయనగా చేతనుడగు జీవుడు.) ఏల యన ? భోక్తయగు జీవుడు, భోగ్యమగు ప్రపంచము ఈ సమస్తమును వేదాన్త సిద్ధాంతములో బ్రహ్మవస్తువుకంటె అన్యముకాదు కనుక—అట్లగుచో అవిభాగః=విభాగాభావము అనగా సర్వలోక ప్రసిద్ధమగు భోక్తా-భోగ్యము (భోక్త యనగా అనుభవించువాడు-భోగ్యమనగా అనుభవింపబడునది) అను నిట్టి విభాగము లేదని చెప్పవలసి వచ్చును అని ఆశంక కలుగగా సమాధానము చెప్పుచున్నారు. "లోకవత్ స్యాత్" అని. లోకములో ఒక్క సముద్రము నుండియే ఉత్పన్నములైన నురుగ—బుడగ—తరంగము మొదలగునవి బాగుగా విచారించిచూడ సముద్ర స్వరూపము కంటె వేరుగాక సముద్రాత్మకములే యగుటచే ఏకత్వము = అభేదము కలివియే ఐనను ఇది నురగ-ఇది బుడగ—ఇది తరంగము అని యిట్లు పరస్పర విభాగము కలవిగ ఏవిధమైన విరోధము లేకయే గ్రహింపబడుచున్నవి—మృత్తునుండి సముత్పన్నములైన ఘటాదులు మృదాత్మకములే యగుటచే తదభిన్నములే ఐనను ఆ ఘటాదులలో పరస్పర భేదము స్పష్టముగ గ్రహింపబడు[illegible] అట్లే భోక్తృభోగ్యములు స్వకారణమగు బ్రహ్మస్వరూపముతో [illegible]లే ఐనను వానికి స్వస్వరూపములతో పరస్పరము వి[illegible]చ్చును ఇట్లు చెప్పుటచే వేదాన్త సిద్ధా[illegible]ములో [illegible] భో[illegible] ప్రపంచము[illegible]

వాస్తవముగ భేదము లేమియు లేకున్నను భ్రాంతి కల్పితమగు భేదమున్నను ప్రత్యక్ష విరోధమేమియు సంభవించదని భావము.

ఆరంభణాధికరణమ్ - 6

## 14. సూ : తదనన్యత్వ మారంభణ శబ్దాదిభ్యః

వివృతిః :- పూర్వసూత్రే పరిణామవాదినాం మత మవలంబ్య స్యాల్లోకవ దితి సమాధాన ముక్తమ్-అస్మిన్ సూత్రే వివర్తవాదినాం మత మవలంబ్య సమాధాన ముచ్యతే—తదనన్యత్వమ్=న అన్యత్-అనన్యత్ - అనన్యస్య భావః అనన్యత్వం—తస్మా దనన్యత్వం=తదనన్యత్వం=జగత్కారణా ద్బ్రహ్మణ స్సకాశా త్కార్యస్య జగతః అనన్యత్వం=వస్తుతః పృథక్సత్తా రాహిత్యమవగమ్యతే—కుత ఏవ మవగమ్యత ఇతిచేత్ - ఆరంభణ శబ్దాదిభ్యః=వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్య మిత్యాది శ్రుతివాక్యేభ్యోఽవ గమ్యతే - (వాచారంభణశ్రుతే రయమర్థః—వాచా కేవలమ స్తీత్యా రభ్యతే వికారో ఘట శ్శరావ ఉదంచనం చేతి—నతు వస్తువృత్తేన వికారోనామ కశ్చిదస్తి—నామధేయమాత్రం హ్యేత దనృతం మృత్తికేత్యేవ సత్యమితి.) ఏష బ్రహ్మణో దృష్టాన్త ఆమ్నాతః - తత్ర శ్రుతా ద్వాచారంభణ శబ్దా ద్దార్ష్టాంతికేపి బ్రహ్మవ్యతిరేకేణ కార్యజాత స్యాభావ ఏవేతి గమ్యతే—కించ యథా ఘటకరకాద్యాకాశానాం మహాకాశానన్యత్వం—యథా వామృగతృష్ణికోదకానా మూషరాదిభ్యోఽననత్వం దృష్ట నష్ట స్వరూపత్వాత్—స్వరూపేణ త్వనుపాఖ్యత్వాత్—ఏవ మస్య భోక్తృ భోగ్యాది ప్రపంచ జాతస్య బ్రహ్మవ్యతిరేకే ణాభావ ఇతి ద్రష్టవ్యమ్. తతశ్చ కార్యస్య భోక్తృ భోగ్యలక్షణస్య ప్రపంచస్య సర్వకారణ బ్రహ్మసత్త్వయైవ సత్త్వ మితి - న స్వతః కార్యస్య సత్త్వం విద్యత ఇతి-కార్యంతు మిథ్యైవేతి స్పష్ట మవగమ్యతే—అతోఽవిద్యాసముత్థేన మిథ్యాభూతేన భోక్తృ భోగ్యాది ప్రపంచేన - తద్విషయక ప్రత్యక్ష ప్రమాణేన చ శ్రౌతస్య సమన్వయస్య న కోపి విరోధ ఇతి సర్వ మనవద్యమ్—సగుణ బ్రహ్మోపాసనే షూపయోక్ష్యత ఇతి మత్వా పరిణామప్రక్రియా

మాశ్రిత్య నానాభేదభిన్నం ప్రపంచ ప్రత్యాఖ్యాయ వ్యవహార దృష్ట్యా స్యాల్లోకవదితి బ్రహ్మణో మహాసముద్రస్థానీయత్వ ముక్తం పూర్వసూత్రే-ఇదానీ మస్మిన్ సూత్రే పరమార్థదృష్ట్యా ప్రపంచస్య బ్రహ్మానన్యత్వ ముక్తమ్. బ్రహ్మానన్యత్వం నామ బ్రహ్మవ్యతిరేకేణ ప్రపంచస్యాసత్వమే వేత్యర్థః.

వివరణము :- వెనుకటి సూత్రమునందు పరిణామ వాదుల మతము ననుసరించి లోకమున ప్రత్యక్షముగ కానవచ్చు చున్న సముద్ర—తరంగ—ఫేన బుద్బుదాది దృష్టాంతముల నిచ్చి భోక్తృభోగ్య విభాగమునందలి ఆక్షేపమునకు సమాధానము చెప్పబడెను. ఈ సూత్రమునందు వివర్తవాదుల మతము ననుసరించి సమాధానము చెప్పబడుచున్నది. కార్యమగు జగత్తు నకు, తత్కారణమైన సదాత్మక బ్రహ్మవస్తువునకును అనన్యత్వమే అని తెలిసికొనవలయును. అనన్యత్వముగా కారణమగు బ్రహ్మ వస్తువు యొక్క సత్త (ఉనికి) కంటె పృథగ్భూతముగ=వేరుగ కార్యమునకు స్వతంత్రముగ సత్త=(ఉనికి) లేదు అని యర్థము.

[ సద్రూపమగు జగత్కారణమగు బ్రహ్మయందు వస్తుతః అసత్తైన=లేనిదియైన కార్యమగు జగజ్జాలము అవిద్యావిలాసము చేత సత్తకలది వలె=ఉన్నదివలె భాసించుచున్నది. కాన నీ ప్రపంచ వ్యవహారమంతయు మిథ్య యని వివర్తవాదుల యాశయము ] కారణానన్యము కార్యమను విశేషమెట్లు తెలియ వచ్చినది యనగా - చెప్పుచున్నారు. ఆరంభణ శబ్దాదిభ్యః = "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం" ఈ మొదలగు శ్రుతివాక్యముల వలన తెలియవచ్చుచున్నదని. వాచారంభణ శ్రుతివాక్యార్థము :- వికారము=కార్యజాతము- వాక్కుతో మాత్రమే ఆరంభింపబడుచున్నది=పలుకబడుచున్నది. కుండ అని, చట్టి అని - బొక్కెన అని. ఇంతియేకాని కార్య మనునది వస్తుతః లేనేలేదు. నామధేయము (పేరు) మాత్రమే.

యివి యంతయును=అనృతము = మిథ్య ఈ ఘటాది కార్యజాతము నకు కారణమగు మృత్తిక యనునది యొక్కటియే సత్యము— అని.) ఇది బ్రహ్మవస్తువునకు దృష్టాంతముగా వర్ణింపబడినది. ఆ వాక్యములో కానవచ్చుచున్న వాచారంభణ శబ్దమునుబట్టి దార్ష్టాంతికములోగూడ బ్రహ్మకంటె వేరుగ కార్యమగు ప్రపంచ మునకు సత్తలేదని, బ్రహ్మయే సత్యమని, జగత్తు నామమాత్రమే అని = అనృతమే అని = మిథ్యయే అని తెలియవచ్చుచున్నది. మరియు ఘటాకాశ—మఠాకాశాదులకు మహాకాశముకంటె ఎట్లు నన్యత్వమో (ఘటాకాశ_మఠాకాశములనునవి నామమాత్రములే కాని మహాకాశముకంటె వేరు పదార్థములు కావనుట) ఎండమావులలోని ఉదకములకు చవిటిభూములకంటె యెట్లు నన్యత్వమో—అదృష్ట—దృష్ట—నష్ట_స్వరూపములు కనుక_ స్వతఃసత్తాశూన్యములు కనుక—అట్లే యీ భోక్తృ భోగ్యాది భేదములతోగూడిన ప్రపంచము బ్రహ్మకంటె వేరుగ లేదని గ్రహింపవలయును. ఇట్లు చెప్పుటచే భోక్తృ భోగ్యరూపముగ గోచరించు కార్యమగు ప్రపంచమునకు సర్వకారణమగు బ్రహ్మ యొక్క సత్తచేతనే సత్త్వము=ఉనికి యనియు—కార్యమునకు స్వతః సత్త్వముండదనియు, కాన కార్యము మిథ్యయే అనియు స్పష్టముగ తెలియవచ్చుచున్నది. కాన అవిద్యా విజృంభణముచేత సముత్థితమైన _ మిథ్యాభూతమగు భోక్తృ భోగ్యాది భేదములతో గోచరించుచున్న ప్రపంచముచేతగాని, అట్టి ప్రపంచమును గ్రహించుచున్న=ప్రత్యక్ష ప్రమాణముచేతనుగాని శ్రుతిసమ్మత మగు సమన్వయమునకు ఏ కొంచెమైనను విరోధము వాటిల్లదు.

సగుణ బ్రహ్మోపాసనములందు నుపయోగింపగలదని తలచి పరిణామవాద ప్రక్రియ ననుసరించి నానాభేదములతో నొప్పుచున్న ప్రపంచమును ప్రత్యాఖ్యానముచేయక (లేనిదియని త్రోసిపుచ్చక) వ్యవహారదృష్టి నాశ్రయించి పూర్వసూత్రములో

" స్యా ల్లోకవత్ " అని బ్రహ్మవస్తువు మహాసముద్ర స్థానీయముగా వర్ణింపబడినది. ఇప్పు డీ సూత్రములో పరమార్థదృష్టి నాశ్రయించి కార్యప్రపంచమునకు కారణ బ్రహ్మానన్యత్వము చెప్పబడినది. బ్రహ్మానన్యమన ప్రపంచము బ్రహ్మవ్యతిరిక్తముగ లేనిదియే అని యర్థము.

## 15. సూ : భావే చోపలబ్ధేః

**వివృతిః :–** కార్యస్య కారణా ద్వ్యతిరేకేణ సత్త్వాభావే యుక్తిం దర్శయతి—భావే – చ=కారణస్య సత్త్వే ఏవ ఉపలబ్ధేః = కార్య స్యోపలంభా చ్చ—కార్యం కారణా దనన్యత్—మృది సత్త్యా మేవ ఘట ఉపలభ్యతే నానత్యామ్—కించ నహి ఘటోనామ మృద్వ్యతిరిక్తః కశ్చన వస్తువిశేష ఉపలభ్యతే—తతః కరణ వ్యతిరేకేణ కార్యం నామ నాస్తీతి నిశ్చితుం శక్యతే –

వివరణము :– కార్యము కారణానన్యమనుటలో యుక్తిని ప్రదర్శించుచున్నారు. కారణవస్తువున్నప్పుడే కార్యము కానవచ్చుచుండును గాని తాను ప్రత్యేకముగ చూడబడుటలేదు గనుక కార్యము కారణానన్యమే అని నిర్ణయింపబడుచున్నది— మృత్తు మట్టి ఉన్నప్పుడే తత్కార్యమగు ఘటము కానవచ్చు చుండును గాని మృత్తులేనప్పుడు కానరాదు గదా ! మరియు ఘటమను పేరుతో పిలువబడునది మృత్తుకంటె వేరైనదిగా మరియొక వస్తువుపలభ్యమాన మగుటలేదు. ఆ కారణము వలన కారణవస్తువుకంటె వేరుగ కార్యమనునది లేదని నిశ్చయింపదగును.

## 16. సూ : సత్త్వా చ్చాపరస్య

**వివృతిః :–** అవరస్య=కార్యస్య ప్రపంచ స్యోత్పత్తేః ప్రాక్ సత్త్వాత్—చ=కారణే కారణాత్మ నైవ సత్త్వాత్—"సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్" "బ్రహ్మవా ఇద మగ్ర ఆసీత్" ఇత్యాదౌ సృష్టేః పురా కార్యస్య కారణాత్మ నైవ సత్త్వశ్రవణాత్ ; ఉత్పత్త్యనంతర మపి కార్యస్య కారణా దనన్యత్వం సిద్ధ మిత్యర్థః–

వివరణము :- అవరమనగా కార్యము — కార్యమగు ప్రపంచము తనయొక్క ఉత్పత్తికి పూర్వము తాను కారణవస్తువునందు ఆ కారణ స్వరూపముగానే వుండెనని "సదేవ సౌమ్యేద మగ్ర ఆసీత్"—"బ్రహ్మ వా ఇద మగ్ర ఆసీత్" ఈ నామ రూపాత్మకదృశ్య ప్రపంచము సృష్టికి పూర్వము కారణమగు స్వరూపముగానే—బ్రహ్మరూపముగానే వుండెను అని చెప్పు శ్రుతులనుబట్టి నిర్ణయింపబడుచున్నది. కాన కార్యమగు ప్రపంచమునకు సృష్ట్యనంతరమున గూడ వెనుకటివలె కారణానన్యత్వము కలదని సిద్ధమగుచున్నది.

## 17. సూ : అసద్వ్యపదేశా న్నేతి చేన్న ధర్మాంతరేణ వాక్యశేషాత్

వివృతిః :- ప్రాగుత్పత్తేః కార్యస్య కారణాత్మనా సత్త్వం యత్ప్రతిపాదితం తదాక్షిప్య సమాధీయతే—అసద్వ్యపదేశాత్ = "అసద్వా ఇద మగ్ర ఆసీత్" ఇత్యాదౌ ప్రాగుత్పత్తేః కార్యస్య ప్రపంచ స్యాసచ్ఛబ్దేన వ్యపదేశస్య దృష్టత్వాత్—న—ఇతి - చేత్= ప్రాగుత్పత్తేః కార్యస్య కారణాత్మనా సత్త్వం యదుక్తం తన్నోపపద్యత ఇతి చేత్—న="అసద్వా ఇద మగ్ర ఆసీత్" ఇత్యాది శ్రుతిషు శ్రూయమాణ మసత్పదం కార్యస్య ప్రపంచస్య నాత్యంతాసత్త్వం ప్రతిపాదయితుం ప్రవృత్తమ్—కింతు ధర్మాంతరేణ = వ్యాకృతనామరూపత్వ ధర్మా దితరేణావ్యాకృత నామరూపత్వ ధర్మేణాసత్త్వం ప్రపంచస్య ప్రతిపాదయతి. కుత ఏవ మవగమ్యత ఇతిచేత్ - వాక్యశేషాత్="తత్సదాసీత్" ఇత్యసతస్సత్త్వనిశ్చాయకాద్వాక్యశేషా దవగమ్యతే—సందిగ్ధార్థం వాక్యం వాక్యశేషానురోధేన నిశ్చితార్థం కుర్వన్తి హి వాక్యమర్యాదాభిజ్ఞాః

వివరణము :- కార్యము తన ఉత్పత్తికి పూర్వము కారణ స్వరూపముతో నుండునని చేసిన ప్రతిపాదనము నాక్షేపించి సమాధానము చెప్పుచున్నారు.

" అసద్వా ఇద మగ్ర ఆసీత్ " ఈ ప్రపంచము సృష్టికి పూర్వమసత్తు అయియుండెను అను నిట్టివాక్యములలో ప్రపంచము సృష్టికి పూర్వము "అసత్" శబ్దముతో వర్ణింపబడియున్నది గాన సృష్టికి పూర్వము కార్యప్రపంచమునకు కారణస్వరూపముతో "సత్త్వం" = ఉండుట అనునది యుక్తము కాదు అను ఆక్షేపము చేయరాదు. ఏల యనగ? " అసద్వా...." ఇత్యాది శ్రుతులలోని అసత్పదము కార్యప్రపంచమునకు అత్యంతము అసత్త్వమును ప్రతిపాదించుటకై బయలుదేరలేదు. ఆ పదము ప్రపంచము సృష్టికి వెనుకటి కాలమునందు వ్యాకృత నామరూపముగ లేదు- అవ్యాకృత నామరూపముగ నుండె నని ప్రతిపాదించుచున్నది- ఇట్లు నిర్ణయించుటకు కారణమేమి యనిన ఈ వాక్యమునకు సంబంధించిన ఈ ప్రకరణములోని " తత్స దాసీత్ " ఆ అసత్తుగ నున్న వస్తువు సత్తుగా నాయెను అని అసత్తునకు సత్త్వమును ప్రతిపాదించుచున్న వాక్యభాగమునుబట్టి యిట్లు నిర్ణయింపబడు చున్నది. ఏ వాక్యముయొక్క అర్థము సందిగ్ధముగ నుండునో ఆ వాక్యమునకు సంబంధించిన వాక్యశేషము (వాక్యభాగము) చేత ఆ వాక్యార్థమును వాక్య మర్యాదలను గుర్తెరిగినవారు అసందిగ్ధముగ జేసి నిర్ణయ పరచుచుందురు గదా !

## 18. సూ : యుక్తే శ్శబ్దాన్తరా చ్చ

వివృతిః :- యుక్తేః=కారణేషు క్షీరమృదాదిషు తత్కార్య భూతానాం దధిఘటాదీనా మభావే దధిఘటాద్యర్థిభిః క్షీరమృదాది ద్రవ్యగ్రహణే నియమేన యా ప్రవృత్తి ర్లోకే దృశ్యతే సా నస్యా దిత్యాదికాయా యుక్తేః-శబ్దాంతరాత్-చ=పూర్వసూత్ర ఉదాహృతా దసద్వ్యపదేశిన శ్శబ్దా దన్యః " సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్ " ఇత్యత్ర శ్రూయమాణ స్సద్వ్యపదేశ శ్శబ్ద శ్శబ్దాంతరం—తస్మాచ్చ ప్రాగుత్పత్తేః కార్యం కారణేఽస్తీతి, తచ్చ కారణా దనన్య మితి చ గమ్యతే—

వివరణము :- పెరుగు కుండ మొదలగు కార్యవస్తువులు తత్కారణములగు పాలు, మట్టి మొదలగు వస్తువులయందు తమ యుత్పత్తికి పూర్వము లేక యున్నచో వానిని సంపాదింపగోరు వారికి తత్కారణములుగ ప్రసిద్ధములైన క్షీరము మట్టి మొదలగు వస్తువులనే సంపాదించుటకొరకై యేర్పడుచున్న నియతప్రవృత్తి సంభవింపనేరదు. అను నిట్టి యుక్తిని బట్టియు—"సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్" సృష్టికి పూర్వ మీ జగత్తు సన్మాత్రమే అయి యుండె నని జగత్తునకు సద్రూపత్వమును వర్ణించు శబ్దాంతరమును బట్టియు—ఉత్పత్తికి పూర్వము కార్యము కారణవస్తువునం దుండుననియు. ఆ కార్యము కారణానన్యమనియు—తెలియబడు చున్నది.

## 19. సూ : పటవచ్చ

వివృతిః :- కారణానన్యత్వే కార్యస్య మృదయం ఘటోయ మితి కారణ కార్యరూపయో ర్మృద్ఘటయో ర్విలక్షణ ప్రతీతివిషయత్వం కథ ముపపద్యత ఇతి చేత్ ? పటవత్ — చ=యథా సత్యపి విలక్షణ ప్రతీతి విషయత్వే ప్రసారితః పటః సంవేష్టితా త్పటా దన్యో న భవతి, తథా ఘటాదికం కార్య మపి కారణా దన్య న్న భవత్యేవ.

వివరణము :- కార్యము కారణానన్యమే యగుచో (కారణముకంటె వేరుగ వాస్తవముగ లేనిదే యగుచో) ఇది మట్టియని, ఇది కుండ అని యిట్లు కార్యకారణములగు మట్టి కుండలకు సంబంధించిన వేర్వేరు జ్ఞానము లెట్లేర్పడగలవు ఆ జ్ఞానములు వేరుగ నున్నవి గనుక కారణమగు మట్టియును. కార్యమగు కుండయును అన్యములే=భిన్నములే గాని యనన్యములు కానేరవు అను ఆక్షేపమునకు సమాధానము "పటవచ్చ" అని—వస్త్రము మడత వేయబడినప్పుడు – ఇది మడతయని— పరచబడియున్నప్పుడు ఇది చాపు అనియు వేరువేరుగ జ్ఞానము కలిగినను చాపు అనునది మడత అను దానికంటె వేరైన వస్తువు

కాదు. అట్లే ఘటాది రూపమగు కార్యము తత్కారణమగు మృదాదికముకంటె వేరుకాకున్నను ఇది కుండ – ఇది మట్టి యనుచు పరస్పర విలక్షణ జ్ఞానము కలుగవచ్చును. ఆ వస్తువులకు విలక్షణజ్ఞాన విషయత్వమును కలుగవచ్చును. దోషము లేదు.

## 20. సూ : యథా చ ప్రాణాది

**వివృతిః :–** కారణానన్యత్వే కార్యస్య తయోః కార్యకారణయో ర్విలక్షణ కార్యజనకత్వం కథముపపద్యత ఇతిచేదుచ్యతే యథా— చ—ప్రాణాది=యథా ప్రాణాపానాది రూపస్య వాయో రేకస్యాపి నిరోధ ప్రసారణావస్థయో ర్విలక్షణ కార్యజనకత్వ ముపపద్యతే— తథా కార్యకారణయో రనన్యత్వేఽపి విరుద్ధకార్యజనకత్వం న దోషా యేతి సిద్ధమ్. (నిరుద్ధః ప్రాణాది ర్జీవనమాత్రం కార్యం నిష్పాద యతి–అనిరుద్ధ స్సపి వాకుంచన ప్రసారణాదికం కార్యంనిష్పాదయ త్యేవంవిలక్షణకార్యజనకత్వమేకస్యైవ వాయో స్సిద్ధమ్.)

వివరణము :– కార్యము కారణానన్యమే (కారణా భిన్నమే) యగుచో ఆ కార్య కారణములు రెండును విలక్షణము లగు (వేర్వేరు) కార్యముల నెట్లు పుట్టించగలవని యనిన చో – ప్రాణాపానాది రూపమగు వాయువు ఒక్కటియే ఐనను నిరోధావస్థ యందును–ప్రసారణావస్థ యందును ఆ వాయువునకు విభిన్న కార్యములను పుట్టించుచుండుట సహజమే కదా. అట్లే కార్య కారణము లనన్యములే ఐనను కార్యావస్థ, కారణావస్థ యను అవస్థాభేదముతో విలక్షణ కార్యముల నుత్పాదనచేయుననుటలో విరోధమేమియు నుండదు. (ప్రాణవాయువు యోగాభ్యాస వశమున నిరోధింపబడిన యప్పుడు మానవునకు జీవనమాత్ర కార్యమును నిష్పాదన చేయును—ఆ ప్రాణవాయువు నిరోధింప బడక ప్రసారణావస్థను పొందియున్నప్పుడు అవయవముల యొక్క ఆకుంచన ప్రసారణాది (ముడుచుట — చాపుట మొదలగు) కార్యములను నిష్పాదనచేయును. ఇట్లు ఒకే

వాయువునకు విలక్షణ కార్యోత్పాదకత్వము అవస్థాభేదముచే సంభవించును.)

## ఇతర వ్యపదేశాధికరణమ్ - 7

## 21. సూ : ఇతరవ్యపదేశా ద్ధితాకరణాది దోషప్రసక్తిః

వివృతిః :- ఇతరవ్యపదేశాత్=ఇతరః=శారీరః. తస్య "స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో" "అయ మాత్మా బ్రహ్మ" ఇత్యాదినా బ్రహ్మరూపత్వ వర్ణనాత్—అథవా - ఇతరః=పరమాత్మా—తస్య "తత్సృష్ట్వా। తదేవాను ప్రావిశత్" ఇత్యాదినా శారీరత్వ వర్ణనాత్- తథాచ బ్రహ్మణః=పరమాత్మనః స్రష్టృత్వే శారీరస్య జీవస్యాపి స్రష్టృత్వాత్-హితాకరణాదిదోషప్రసక్తిః=తస్య స్రష్టు ర్హితాకరణాది దోషః ప్రసజ్యేత. అహితస్య జరామరణాది బహువిధానర్థస్య కరణం, యచ్చ స్వస్య హితం తదకరణం చేత్యేవమ్మాదిదోషస్య బ్రహ్మణి ప్రసక్తి స్స్యాత్-నహి క్వాపి స్వతన్త్రి శ్చేతన స్సర్వశక్తి సంపన్న స్స్వస్య హితం న సంపాదయతి, అహితం తు సంపాదయతీతి సాంప్రతమ్. అత శ్చేతనం భ్రాన్త్యాది సర్వదోషవిరహితం శుద్ధం బ్రహ్మైన జగతః కారణ మితి శ్రౌతో నిర్ణయో నోపపద్యేత ఇతి పూర్వపక్షః—

వివరణము :- ఇతరుడనగా నిచట శారీరుడు అని యర్థము — ఆతనికి "స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో" — అయ మాత్మా బ్రహ్మ" ఇత్యాది వాక్యములలో బ్రహ్మరూపత్వము వర్ణింపబడియున్నది. ఇతర శబ్దమునకు పరమాత్మయనియు నర్థము చెప్పవచ్చును. ఆ పక్షములో ఆ పరమాత్మకు "తత్సృష్ట్వా। తదేవాను ప్రావిశత్" ఆ పరమాత్మ జగత్తును సృజించి అందు జీవరూపముగ తాను ప్రవేశించెను అని చెప్పు ఈ వాక్యములో జీవభావము వర్ణింపబడియున్నది. ఇట్లు చెప్పుటతో జీవాత్మ పరమాత్మలకు అభేదము సిద్ధించుచున్నది. అటు కాగా పరమాత్మ సర్వ జగత్సృష్టికర్త గనుక శారీరుడగు జీవునకగూడ సృష్టి

కర్తృత్వము సిద్ధించును. అట్లగుచో అస్రష్ట (స్రష్టకర్త) యగు జీవునకు హితాకరణాది దోషము ప్రసక్తమగును. తనకు అహితములగు జరామరణాది బహువిధములగు అనర్థములను చేయుట—ఏది తనకు హితమో దానిని చేయకుండుట—ఈ మొదలగు దోషములు జీవాభిన్న బ్రహ్మయందు ప్రసక్తములు కాగలవు. స్వతంత్రుడై—చేతనుడై—సర్వశక్తి సంపన్నుడైన వాడెవడును తనకు హితమును సంపాదింపకయు—అహితమును సంపాదించుచును నుండడు. కాన చేతనము—భ్రాంత్యాది సర్వదోష విరహితము—శుద్ధమునగు బ్రహ్మయే జగత్కారణము అను శ్రౌతసిద్ధాంతము యుక్తి యుక్తము కానేరదని పూర్వ పక్షము.

## 22. సూ : అధికం తు భేదనిర్దేశాత్

**వివృతిః :-** తు=బ్రహ్మకారణవాదే య ఆక్షేపః కృత స్స నోపపద్యతే—అధికమ్=యత శ్శారీరా దధికం, సర్వజ్ఞం, సర్వశక్తి, బ్రహ్మైవ జగ దుపాదానత్వే నాస్మాభి ర్నిర్దిష్ట మతో హితాకరణాది దోషస్య ప్రసక్తి ర్న తత్ర సంభవతి—కుత ఏత దవగమ్యత ఇతి చేత్ ? భేదనిర్దేశాత్="ఆత్మా వారే ద్రష్టవ్య శ్శ్రోతవ్యో మన్తవ్యః" ఇత్యాదినా కల్పితభేద మంగీకృత్య ద్రష్టవ్యస్య బ్రహ్మణో భేదేన శారీరస్య వ్యపదేశాత్=ప్రతిపాదనా దవగమ్యతే—తదేత జ్జగత స్స్రష్టృ న శారీరాభిన్నమ్. తస్మా న్నోక్తదోషప్రసక్తి ర్భవతి—న హి పరమాత్మనో నిత్యముక్తస్య హిత మహితం వా కించి త్సం భవతి. జీవపరమాత్మనో రభేదనిర్దేశస్తు నిరుపాధిక స్వరూప వివక్షయే త్యదోషః—అత్ర భావ్యే—యదా తత్త్వమ సీత్యేవం జాతీయకే నాభేదనిర్దేశే నాభేదః ప్రతిబోధితో భవతి అపగతం తదా జీవస్య సంసారిత్వం బ్రహ్మణ శ్చ స్రష్టృత్వం—సమస్తస్య మిథ్యా జ్ఞాన విజృంభితస్య భేదవ్యవహారస్య సమ్యగ్జ్ఞానేన బాధితత్వాత్. తత్ర కుత ఏషా సృష్టిః—కుతో వా హితాకరణాదయో దోషా ఇతి—తస్మా న్నిత్యముక్తస్య బ్రహ్మణో న హితాకరణాది దోష ప్రసంగః—ఇతి.

వివరణము :- బ్రహ్మకారణ వాదపక్షమున చేయబడిన ఆక్షేపము యుక్తమైనది కాదు. ఏల యన ? శారీరునికంటె అధికమైన – సర్వజ్ఞమైన—సర్వశక్తి సంపన్నమైన—బ్రహ్మయే సర్వజగ దుపాదానకారణముగ మాచే నిర్ణయింపబడియున్నది. కాన నట్టి ఆ బ్రహ్మవస్తువునందు హితాకరణాది దోషములకు ప్రసక్తి సంభవించదు. ఇది యెట్లు తెలియబడుచున్నది యనగా- భేదనిర్దేశమువలన తెలియబడుచున్నది_బృహదారణ్యకములోని "ఆత్మా వారే ద్రష్టవ్య శ్రోతవ్యో మన్తవ్యో-" అమృతత్త్వమును కాంక్షించు ముముక్షువగు వానికి ఆత్మ ద్రష్టవ్యము - (సాక్షాత్కరించుకొన దగినది.) తత్సాక్షాత్కారార్థము ఆత్మతత్త్వము విచారింపదగినది, మననము చేయదగినది యని బోధించు వాక్యములో కల్పితమైన భేదము నంగీకరించి ద్రష్టవ్యమగు బ్రహ్మకంటె వేరుగ జీవుడు ఆత్మసాక్షాత్కారమునకై యత్నింప వలసినవాడుగ ప్రతిపాదింపబడి యుండుటవలన తెలియబడు చున్నది. ఆ జగత్కర్తగ వర్ణింపబడిన బ్రహ్మ శారీరాభిన్నము కాదు గాన పూర్వోక్తదోష ప్రసంగ మచట నుండదు. నిత్యముక్త స్వభావమగు పరమాత్మకు హితమిది యనిగాని అహిత మిది యనిగాని కొంచెమును నుండదు. మహావాక్యములయందు నిరుపాధికమగు కేవల స్వరూపమును బోధింపవలయునను కోరికతో జీవాత్మ పరమాత్మలకు అభేదము నిర్దేశింపబడు చుండును. కాన పూర్వోక్త దోషములకు ప్రసక్తియుండదు. ఈ సందర్భములోని భాష్యగ్రంథమిటున్నది. "తత్త్వమసి" మొదలుగాగల అభేదబోధకములగు మహావాక్యములచేత జీవ పరమాత్మలకు గల అభేదమెప్పుడు స్పష్టముగ తెలియబడినది యగునో అప్పుడు జీవాత్మకు సంసారిత్వమును - బ్రహ్మకు జగత్స్రష్టృత్వమున్నూ అవగతము కాగలవు. మిథ్యాజ్ఞాన (అవిద్యా) విజృంభణ మాత్రమే యగు సర్వవిధ భేదవ్యవహార

మున్నూ జీవపరైక్య లక్షణమగు యథార్థజ్ఞానముచేత బాధింపబడును గనుక అట్టి పరమార్థ స్వరూపమగు జీవాత్మ పరమాత్మైక్యస్థితియందు - ఈ సృష్టి యెక్కడిది - హితాకరణాది దోషముల ప్రసక్తి యెక్కడిది ? ఇవి యేవియు లేవనుట - కాన నిత్యముక్త స్వభావుడగు బ్రహ్మకు హితాకరణాది దోషప్రసంగము సంభవించదు, అని.

## 23. సూ ; అశ్మాదివచ్చ తదనుపపత్తిః

**వివృతిః :-** అఖండైకరూపే బ్రహ్మణి కథం జీవేశ్వరాదిభేదః, కథంవా కార్యవైచిత్ర్యం చోపపద్యేత ఇత్యాశంకాయా ముచ్యతే— అశ్మాదివత్ చ—వజ్ర వైడూర్య లోష్టాదీనా మశ్మనాం - చందన కింపాకాది బీజానాం చ పార్థివత్వావిశేషేపి యథోత్తమాధమాది భావః— గంధరసాది వైచిత్ర్యం చోపలభ్యతే—ఏవ మేకస్యాపి బ్రహ్మణో జీవేశ్వర భేదః—జగత్స్రష్ట్యాది కర్తృత్వ తదకర్తృత్వాది కార్య వైచిత్ర్యం చ తత్తత్కార్య సంస్కారరూపానాది శక్తిభేదా దుపపద్యతే-తదనుపపత్తిః—అఖండైకరసే బ్రహ్మణి కథం జీవేశ్వరాది విభేదః— కథం వా కార్య వైచిత్ర్య మిత్యాదీనాం పరికల్పిత దోషాణా మనుపపత్తి ర్ద్రష్టవ్యా—

వివరణము :- అఖండైకరసమగు, ఆనంద ఘనమగు బ్రహ్మయందు జీవేశ్వరాది విభేదము - కార్యవైచిత్ర్యమును ఎట్లుపపన్నము కాగలదను సాశంకగా చెప్పబడుచున్నది - శిలలన్నియు పార్థివములే ఐనను ( పృథివిని ఆశ్రయించి యేర్పడినవియే ఐనను) కొన్ని శిలలు వజ్రములు - కొన్ని వైడూర్యములు. కొన్ని పంగరాళ్ళు అగచు విభిన్నసామర్థ్యములతో ఉత్తమమధ్యమాధమభావములతో నెట్లు గోచరించుచున్నవో- పార్థివములైన చందనము (సుంచిగంధము) కింపాకము (వహాతాళము) మొదలగు బీజములు భిన్న భిన్న గంధరసాదులతో నెట్లు ఒప్పుచున్నవియో అట్లే ఒక్క బ్రహ్మవస్తువునకే జీవేశ్వర

భేదమున్నూ - జగత్సృష్టి స్థిత్యాది కర్తృత్వము, తదకర్తృత్వము మొదలగు కార్యవైచిత్ర్యమున్నూ ఆ యా కార్యములకు సంబంధించిన బీజావస్థయే స్వరూపముగాగల శక్తి విశేషమునుబట్టి ఉపపన్నము కాగలదు. కాన ఆ పూర్వోక్తములగు అఖండైకరసమగు బ్రహ్మయందు జీవేశ్వరభేదము లెట్లు కుదురును? కార్య వైచిత్ర్య మెట్లుపపన్న మగును? అను నిట్టి పరపరికల్పిత దోషముల ఆరోపణమున కిచట ఉపపత్తి లేదని (తావులేదని) గ్రహింపవలయును.

## ఉపసంహారదర్శనాధికరణమ్ - 8

## 24. సూ : ఉపసంహారదర్శనా న్నేతిచేన్న క్షీరవద్ధి

వివృతిః :- అద్వితీయం బ్రహ్మ జగతః కారణం భవితుం నార్హతి. కుతః ? ఉపసంహారదర్శనాత్=యతో లోకే కులాలాదీనాం ఘటాది కర్తౄణాం ఘటాద్యుత్పాదనాయ మృద్దండచక్రాదీనా మనేకేషాం స్వేతర కారకపదార్థానా ముపసంహారో దృశ్యతే— అద్వితీయస్య తు బ్రహ్మణ స్స్వేతర కారకపదార్థాసంభవాత్—న— ఇతి—చేత్=జగత్కారణత్వం న సంగచ్ఛత ఇతి చేత్ — న=నైష దోషః—క్షీరవత్—హి=యథా లోకే క్షీరస్య దధిభావావత్తియోగ్య శక్తియుక్తస్య బాహ్యాది సాధనాని స్వేతరా ణ్యనపేక్ష్యైవ దధ్యాద్యుత్పాదకత్వం దృష్టం తథా బ్రహ్మణోపి విచిత్ర శక్తియుక్తస్య బాహ్యస్వేతరసాధన నిరపేక్ష మేవ జగత్కారణత్వ ముపపద్యతే—

వివరణము :- అద్వితీయము బ్రహ్మ జగత్కారణము కాజాలదు. ఏల యన? లోకమునందు కులాలుడు (కుమ్మరి) మొదలగు ఘటాది పదార్థ నిర్మాతలకు ఆ యా పదార్థములను నిర్మాణము చేయుటకు స్వేతరములగు మట్టి—చక్రము— దండము—నీరు మొదలగు ననేకములగు సాధన సంభారముల యొక్క సంగ్రహణము కానవచ్చుచున్నది. బ్రహ్మవస్తువునకు మాత్ర మీ జగత్తులను నిర్మాణముచేయుటకు స్వేతరములగు

(తనకంటె వేరైన) పదార్థములు సాధన సంభారము లేమియు సంభవించవు. బ్రహ్మ అద్వితీయము గదా! కాన జగత్కారణత్వ మా బ్రహ్మవస్తువునకు సంగతము కాదని యనుటయు యుక్తము కాదు—పెరుగుగా కాదగిన శక్తిగలిగియున్న క్షీరము (పాలు) స్వేతరములు – బాహ్యములు నగు సాధనముల వేని నపేక్షింప కయే దధిని (పెరుగును) ఉత్పాదనము చేయుచుండుట లోకమున కానవచ్చుచున్నది. అట్లే విచిత్రశక్తిసంపన్నమైన బ్రహ్మ వస్తువునకు బాహ్యములు, స్వేతరములు నగు సాధన సంభారముల నపేక్షింపకయే జగత్కారణత్వము ఉపపన్నము కాగలదు.

## 25. సూ : దేవాదివ దపి లోకే

**వివృతిః :–** జడం క్షీరద్రవ్యం దృష్టాన్తీకృత్య జగత్కారణ తాం బ్రహ్మ ణ్యుపపాద్య చేతనాన్ దేవాదీన్ దృష్టాన్తీకృత్యాపి బ్రహ్మణి జగత్కారణత్వం సమర్థయతి – లోకే=మన్త్రార్థవాదేతిహాస పురాణాదిషు, వృద్ధవ్యవహారే చ దేవాదివత్—అపి=చేతనా దేవా మునయః పితరశ్చ యోగసిద్ధాస్స్వీయేన యోగమహిమ్నా కించిదపి బాహ్యం సాధనాంతర మనపేక్ష్యైవ నానావిధానాం నగరాదీనాం నానాసంస్థానానాం శరీరాదీనాం చ నిర్మాతృత్వేన ప్రతీయమానా భవన్తి. ఏవం పరమేశ్వరోఽపి నిత్యసిద్ధ స్స్వమహిమ్నా సాధ నాన్తరా ణ్యనపేక్ష్యైవ వివిధం విచిత్రం జగన్నిర్మాతీ త్యత్ర న కశ్చి ద్విరోధః –

**వివరణము :–** జడమగు క్షీరమును దృష్టాంతముగా ప్రదర్శించి అద్వితీయ బ్రహ్మవస్తువునకు జగత్కారణత్వమును సమర్థించి యిపుడు చేతనులగు దేవతలు మొదలగు వారిని దృష్టాంతములుగాజేసి జగత్కారణత్వము బ్రహ్మకు సంభవించు నని ఉపపాదనము చేయబడుచున్నది.

వేదములయందలి అర్థవాదముల యందును—మంత్రముల యందును, భారతాదీతిహాసముల యందును, బ్రహ్మాండాది

పురాణముల యందును, జ్ఞానవృద్ధుల వ్యవహారముల యందును చేతనులగు దేవతలు — మునులు — పితరులు — యోగసిద్ధులు మొదలగువారు తమ తమ యోగ మహిమచేత బాహ్యములు, స్వేతరములు నగు సాధనాంతరముల నేకొలదిగను గూడ నపేక్షింపకయే నానావిధములగు పట్టణములు, పల్లెలు మొదలగు వానిని, నానా ప్రకారములుగా గోచరించుచు భిన్న భిన్నములగు అవయవ సన్నివేశములు గలిగియున్న — పశు — పక్షి — మానవాది శరీరములు మొదలగువానిని — నిర్మించుచున్నట్లుగ తెలియవచ్చుచున్నది. అట్లే పరమేశ్వరుడున్నూ నిత్యసిద్ధమగు తన మహిమచేత సాధనాంతరముల నేమాత్రము నపేక్షింపకయే వివిధమగు — విచిత్రమగు జగజ్జాలమును నిర్మాణము చేయుచున్నాడని యనుటలో విరోధమేమియు లేదు.

## కృత్స్నప్రసక్త్యధికరణమ్ - 9

## 26. సూ : కృత్స్నప్రసక్తిర్నిరవయవత్వ శబ్దకోపో వా

వివృతిః :- క్షీరాది దృష్టాన్తోక్త్యా బ్రహ్మణః పరిణామిత్వ భ్రాన్తిః స్యాదితి తాదృశభ్రాన్తే ర్వ్యుదాసాయేద మధికరణ మారభ్యతే — జగదుపాదానం బ్రహ్మేత్యత్ర కిం నిరవయవం బ్రహ్మ జగత్కారణం కిం వా సావయవ మితి వికల్పేఽభయథాఽపి దోషో భవ తీత్యత్ర ప్రతిపాద్యతే — కృత్స్నప్రసక్తిః = నిరవయవస్య బ్రహ్మణో జగదుపాదానత్వేఽభ్యుపగతే కృత్స్నస్యాపి బ్రహ్మణో జగదాకారేణ పరిణామో వక్తవ్యస్స్యాత్ — తదా జగద్వ్యతిరేకేణ బ్రహ్మణోఽభావాత్ "ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యః...." ఇత్యాది శ్రుతిమ ద్రష్టవ్యత్వేన శ్రోతవ్యత్వే నోపదిష్ట స్యాత్మాభిన్నస్య బ్రహ్మణోఽభావా త్తాదృశ స్యోపదేశస్య వైయర్థ్యం స్యాత్ — యది సావయవ మేవ బ్రహ్మ జగదుపాదాన మిత్యంగీక్రియేత తదా సావయవస్య బ్రహ్మణః ఏకదేశే = ఏకస్మిన్ భాగే (కైశ్చిదవయవైః) జగదాకారతా భవతి — తతోన్యత్ర భాగాన్తరే తత్ స్వస్వరూపేణై వావతిష్ఠత ఇత్యుక్తే పూర్వోక్తదోషో యద్యపి న స్యాత్ — తథాపి —

నిరవయవత్వశబ్దకోపః—వా—“ నిష్కలం నిష్క్రియం శాన్తం....” ఇత్యాదీనాం బ్రహ్మణో నిరయవత్వ ప్రతిపాదికానాం శ్రుతీనాం బాధస్స్యాత్—తస్మా దుభయథాపి బ్రహ్మ జగత్కారణ మితి పక్షో న సమంజస ఇతి పూర్వః పక్షః.

వివరణము :- క్షీరదృష్టాంతమును చెప్పుటచేత బ్రహ్మ క్షీరమువలె పరిణమించు స్వభావము కలదె యను భ్రాంతి కలుగవచ్చును. అట్టి భ్రాంతిని తొలగించుటకై యీ అధికరణ మారంభింపబడుచున్నది.

జగదుపాదానకారణము బ్రహ్మ అని చెప్పగా నిరవయవ మగు బ్రహ్మ జగత్కారణమా—లేక సావయవ బ్రహ్మయా అని ఆలోచించి చూడ నీరెండు కల్పములయందును దోషము సంభవించు నని యిచట ప్రతిపాదింపబడుచున్నది.

నిరవయవమగు బ్రహ్మ జగదుపాదానమని యనుచో నా బ్రహ్మ వస్తువంతయు జగదాకారముగ పరిణమించెనని చెప్పవలసివచ్చును. అట్లు కాగా జగత్తుకంటె వేరుగ బ్రహ్మ వస్తువు మిగిలియుండదు గావున “ ఆత్మా వారే ద్రష్టవ్యః ” అను నిట్టి శ్రుతులలో ద్రష్టవ్యముగా (సాక్షాత్కర్తవ్యముగా). శ్రోతవ్య ముగా నుపదేశింపబడిన ఆత్మాభిన్నమగు బ్రహ్మవస్తువునకు అభావమేర్పడును. కాన నట్టి యుపదేశము వ్యర్థము కావలసి వచ్చును.

సావయవమగు బ్రహ్మ జగదుపాదానమని యంగీకరించుచో నప్పుడు సావయవమగు బ్రహ్మ ఒక భాగములోని తన కొన్ని యవయవములతో జగదాకారముగ పరిణమించునని – మరియొక భాగమున స్వస్వరూపముతోనే మార్పులు లేకనే తానుండు నని చెప్పవలసి వచ్చును. అటు చెప్పగా ఆ పక్షములో వెనుక చెప్పిన దోషముండదు కాని “ నిష్కలం నిష్క్రియం శాన్తం ” బ్రహ్మ

నిరవయవము—నిష్క్రియము—శాన్తము - అని యిట్లి బ్రహ్మకు నిరవయవత్వమును ప్రతిపాదించు శ్రుతులకు విరోధమేర్పడును. కాన సావయవ - నిరవయవ పక్షములలో రెండింటిలోను బ్రహ్మ జగత్కారణమను వాదము సమంజసము కాదని పూర్వ పక్షము.

## 27. సూ : శ్రుతేస్తు శబ్దమూలత్వాత్

వివృతిః :- శ్రుతేః—త ="ఏతావా నస్య మహిమా । అతో జ్యాయాగ్‌శ్చ పూరుషః" ఇత్యాది శ్రుతిషు బ్రహ్మణ స్స్వవికార ప్రపంచ వ్యతిరేకే ణావస్థానం శ్రూయతే-అతో న బ్రహ్మణి కృత్స్న ప్రసక్తి రితి యో దోష ఉద్భావిత స్స న భవతి—నాపి తావతా బ్రహ్మణ స్సావయత్వ ప్రసక్తిః- "నిష్కలం నిష్క్రియం...." ఇత్యాది నిరవయవత్వ ప్రతిపాదక శ్రుతిబలా దేవ. యద్యేవం తర్హి ఏకదేశపరిణామ నిరవయవత్వ ప్రతిపాదకయో శ్శ్రుత్యో ర్విరోధః ప్రసజ్యేత ఏవేతిచేత్—శబ్దమూలత్వాత్=బ్రహ్మస్వరూప స్వభావ ప్రతిపత్తే శ్శబ్దమాత్ర ప్రమాణకత్వాత్—శబ్దైక సమధిగమ్యేఽర్థే యథాశబ్ద మర్థోధిగన్తవ్యో న ప్రత్యక్షాది విరోధ స్తత్ర ప్రసంజనీయః- ప్రత్యక్షాది ప్రమాణావిషయత్వా త్తస్య—అపిచ "వాచారంభణం వికారో నామధేయ" మిత్యాది శ్రుత్యా బ్రహ్మవికారస్య జగతో మిథ్యాత్వావగమాత్ - వస్తుత స్సన్మాత్రస్య బ్రహ్మణ స్తాదృశ జగత్పరిణామోపాదానత్వాసంభవా ద్వివర్తోపాదానత్వ మేవ శ్రుతి మూపపాదిత మిత్యవగన్తవ్యమ్. తతశ్చ జగత్ప్రతి బ్రహ్మణో వివర్తోపాదానత్వేంఽగీకృతే కృత్స్నప్రసక్త్యాదీనాం దోషాణాం నాస్త్యే వాత్రావకాశ ఇతి సిద్ధమ్.

వివరణము :- "ఏతావా నస్య మహిమా । అతో జ్యాయాగ్‌శ్చ పూరుషః" ఈదృశ్యమానమగు ప్రపంచమంతయు నాపరమాత్మయొక్క మహిమయే. పరిపూర్ణుడగు నా పరమాత్మ ఇంతకంటె నెంతయూ గొప్పవాడు. అను నిట్టి శ్రుతివాక్యముల యందు తనవలన నేర్పడుచున్న స్వవికారమగు ప్రపంచము కంటె వేరుగ తానుండుట బ్రహ్మవస్తువునకు వర్ణింపబడుచున్నది.

అందువలన బ్రహ్మయందు కృత్స్నప్రసక్తిః=నిరవశేషముగ బ్రహ్మ తానంతయు జగదాకారముగ పరిణమించవలసివచ్చు నని యే దోషము బ్రహ్మకారణ వాదమున నుద్భావింపబడినదో అది తొలగిపోవును. అంతమాత్రముచేత బ్రహ్మకు సావయవత్వ దోషమును ప్రసక్తము కాజాలదు. ఏల యన ? "నిష్కలం నిష్క్రియం...." ఇత్యాది నిరవయత్వ ప్రతిపాదక శ్రుతి సామర్థ్యమువలన. ఇట్లగుచో ఒక భాగమున పరిణామమును ప్రతిపాదించుచున్న—నిరవయత్వమును ప్రతిపాదించుచున్న నీ యుభయ శ్రుతులకును పరస్పర విరోధము ఏర్పడును కదా అని ఆక్షేపమురాగా దానికి శబ్దమూలత్వాత్ అని సమాధానము చెప్పబడుచున్నది. బ్రహ్మస్వరూప స్వభావములను గూర్చిన జ్ఞానము శబ్దప్రమాణ లభ్యముగాని శబ్దేతరములగు ప్రత్యక్షాది ప్రమాణ లభ్యము కాదు. (శబ్దమనగా నిచట వేదమని యర్థము) శబ్దమాత్రముచేతనే గ్రహింపదగిన పదార్థము విషయములో నా శబ్ద మెట్లు ఆ అర్థమును వర్ణించుచున్నదో అట్లే ఆ అర్థమును గ్రహింపవలయును గాని దానిపై ప్రత్యక్షాది ప్రమాణ విరోధ మును ప్రసరింపజేయరాదు. ఏల యన ? ఆ వస్తువు ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరించనిది కనుక. మరియు—"వాచారంభణం వికారో...." ఇత్యాది శ్రుతి బ్రహ్మవికారమగు (బ్రహ్మనుండి ప్రభవించిన) జగత్తునకు మిథ్యాత్వమును తెలియజేయుచున్నది గనుక, సన్మాత్రమే యగు బ్రహ్మవస్తువునకు మిథ్యాభూతమగు ప్రపంచమునుగూర్చి పరమార్థముగ పరిణామోపాదానత్వము సంభవించదు గాన వివర్తోపాదానత్వమే శ్రుతులయందు ఉపపా దింపబడినది యని గ్రహింపవలయును, జగత్తునుగూర్చి బ్రహ్మ వస్తువునకు వివర్తోపాదానత్వ మంగీకరింపగా కృత్స్నప్రసక్త్యాదు లగు దోషముల కిచట అవకాశ మేమాత్రమును లేదని సిద్ధమగు చున్నది.

## 28. సూ : ఆత్మని చైవం విచిత్రాశ్చ హి

వివృతిః :- కథ మద్వితీయే సదేకస్వభావే బ్రహ్మణి స్వస్వరూపా నుపమర్దేన నానావిధా విచిత్రా సంభవన్తీతి మా విస్మేతవ్యమ్ — హి = యస్మాత్ — ఆత్మని — చ = ఏకస్మిన్నపి స్వప్నదృశ్యాత్మని విచిత్రాః = నానాకారా వివిధా స్సృష్టయః ప్రదుర్భవన్తి విస్తైవ స్వరూపోపమర్దమాత్మన ఇతి ప్రతిపాదయతి శ్రుతిః— " న తత్ర రథా న రథయోగా న పన్థానో భవన్తి, అథ రథాన్ రథయోగాన్ పథ స్సృజతే, సహి కర్తా" ఇత్యాదినా — లోకే చ మాయావిని స్వరూపానుపమర్దేనైవ హస్త్యశ్వాది విచిత్రా స్సృష్టయో దృశ్యన్తే-నహి తత్ర స్వప్నదృ శ్యాత్మని, మాయావిని చ కృత్స్నప్రసక్త్యాదయో దోషా భవన్తి. దృష్టవిరోధాత్ — ఏవం = ఏవం పరమాత్మ న్యపి మహామాయే విచిత్రాః పదార్థా జాయన్తే — న తత్రా ప్యుక్తా దోషా స్సంభవన్తి శ్రుతిప్రామాణ్యాత్ —

వివరణము :- అద్వితీయమైన — సన్మాత్రమైన బ్రహ్మయందు స్వస్వరూపమునకు ఉపమర్దము (ప్రచ్యుతి) ఏమాత్రము లేకుండగ నానావిధములగు నీ విచిత్రరూపమగు ప్రపంచము ఎట్లు సంభవించుచున్నది యని ఆశ్చర్యపడ నవసరము లేదు. ఎందువలన ననగా — స్వప్నద్రష్ట ఒక్కడే ఐనను అతనియందు విచిత్రములు — నానా కారములతో నొప్పు వివిధ పదార్థముల సృష్టులు ప్రాదుర్భవించుచున్నవి యని. అట్టియెడ ఆత్మకు స్వస్వరూపోపమర్ద ముండదని " న తత్ర రథా న రథయోగా.... స హి కర్తా" స్వప్న దర్శనసమయమున స్వప్నద్రష్టయగు నాతనియందు రథములుగాని, గుర్రములుగాని, రథసంచార యోగ్యమార్గములుగాని వుండవు గాని ఆ స్వప్నద్రష్ట నిద్ర యేర్పడిన తరువాత రథములను, గుర్రములను, మార్గములను ఇట్లు సమస్త ప్రపంచమును తాను సృజించును. అతడే ఆ పదార్థముల నిర్మించు కర్త అని ఈ శ్రుతివాక్యము ప్రతిపాదించుచున్నది. అట్లే లోకమున మాయావి (గారడీవాని) యందును

ఆతని స్వరూపములో ఏమియు మార్పు లేకుండగనే ఏనుగులు, గుర్రములు మొదలగు వివిధ పదార్థములయొక్క సృష్ట్యాదులు చూడబడుచున్నవి. ఆ స్వప్నద్రష్టయగు ఆత్మయందుగాని — ఆ మాయావియందుగాని పూర్వోదాహృతములగు కృత్స్నప్రసక్త్యాదులగు దోషమును సంభవించవు గదా! వారియందిట్టి దోషముల నారోపింపబూనుట అసంగతము: అనుభవ విరుద్ధము గనుక — ఇట్లే మహామాయావియగు పరమాత్మయందును విచిత్రములైన ఆకాశవాయ్వాది సమస్త పదార్థములును పుట్టుచున్నవి. ఆ ఆత్మయందును శ్రుతి ప్రామాణ్యము ననుసరించి పూర్వోక్త దోషములు సంభవించనేరవు.

## 29. సూ : స్వపక్షదోషా చ్చ

వివృతిః :- స్వపక్షదోషాత్ — చ=కృత్స్నప్రసక్తిప్రముఖా యే దోషా స్సాంఖ్యై శ్శ్రౌతే సమన్వయే చేతన బ్రహ్మకారణవాదే ఉద్భావితా స్తే సర్వేపి దోషాః స్వపక్షే=సాంఖ్యానాం పక్షేపి=ప్రధాన కారణవాదేపి సమానా ఏవ-యత స్తేపి జగత్కారణత్వేన తై రభిమతస్య ప్రధానస్య నిరవయత్వ మురరీచక్రుః. పరిహృతాశ్చ బ్రహ్మ కారణవాదిభి ర్మాయాశక్తిః పురస్కృత్య తే దోషాః — తథా సాంఖ్యైః ప్రధానకారణవాదే న తే దోషాః పరిహర్తుం శక్యాః-అత స్సమంజస తరో బ్రహ్మకారణవాదః—

వివరణము :- చేతనమైన=సర్వజ్ఞమైన బ్రహ్మవస్తువు జగత్కారణమనునది శ్రుతిసమ్మతమైన సమన్వయము. ఆ సమన్వయముపై సాంఖ్యులచేత కృత్స్నప్రసక్తి మొదలగు దోషములు సంభవించు నని ఆరోపణ చేయబడినది. కాని ఆ దోషములు వారి పక్షమైన ప్రధానకారణ వాదపక్షములోను సమానములే. కారణమేమి యన? వారును జగత్కారణముగ వారిచే నంగీకరింపబడిన ప్రధానతత్త్వమును నిరవయవము అని అంగీకరించిరి. బ్రహ్మకారణవాదులగు ఔపనిషదులు కృత్స్నప్రసక్త్యాదిదోషము

లను బ్రహ్మ నిరవయవమే ఐనను స్వగత మాయాశక్తి విశేషము లను పురస్కరించుకొని విచిత్ర జగత్కారణత్వ మా బ్రహ్మకు ఉపపన్నమగు నని చెప్పుచు పరిహరించిరి. సాంఖ్యులకుమాత్ర మా దోషములు పరిహరింప శక్యముకానివి యగుచున్నవి. కాన బ్రహ్మకారణవాదము నిర్దుష్టము సమంజసతరము నని తెలియ దగును.

## సర్వోపేతాధికరణమ్ - 10

## 30. సూ : సర్వోపేతా చ తద్దర్శనాత్

వివృతిః :- విచిత్ర మాయాశక్తియోగా ద్బ్రహ్మణో విచిత్ర జగదుత్పాదకత్వ ముపపాదేతం—తన్నోపపద్యతే - అశరీరస్య న మాయేతి న్యాయే నాశారీరస్య బ్రహ్మణో న మాయాయోగో వా న తచ్ఛక్తియోగో వా సంభవతీతిచేత్—ఉచ్యతే—సర్వోపేతా—చ= అశరీరాపి సా పరాదేవతా=పరమాత్మా సర్వశక్తియుక్తైవ కస్మాత్ - తద్దర్శనాత్="సర్వకర్మా సర్వకామ స్సర్వరసః" ఇత్యాదికాసు శ్రుతిషు తథా ప్రతిపాదనాత్—

వివరణము :- విచిత్ర మాయాశక్తి సంబంధమువలన బ్రహ్మకు విచిత్ర జగదుత్పాదకత్వ ముపపన్నమగునని ప్రతిపా దింపబడినది. ఆ వాదము యుక్తియుక్తమైనది కాదు. శరీరము లేనివానికి మాయ వుండదు. అశరీరస్య న మాయా అని లోక సిద్ధమగు నొక న్యాయము కలదు. ఆ న్యాయము ననుసరించి బ్రహ్మ అశరీరి గాన ఆ బ్రహ్మకు మాయా సంబంధముగాని, మాయాశక్తి సంబంధముగాని సంభవించ దని ఆక్షేపము రాగా ఈ సూత్రము చెప్పబడుచున్నది.

ఆ పరాదేవత=పరమాత్మ సర్వశక్తి సంపన్నమైనదే అని నిర్ణయింపదగును. కారణమేమి యన ? " సర్వకర్మా....రసః " ఆ పరమాత్మ సర్వకర్మ స్వరూపుడు—సర్వకామస్వరూపుడు. సర్వరస స్వరూపుడు - అని వర్ణించు శ్రుతులలో శరీరాదులు

లేకున్నను సర్వశక్తి సంపన్నత్వము ప్రతిపాదింపబడియున్నది గనుక ఆ ఆక్షేపము బ్రహ్మకారణ వాదమున ప్రసరించనేరదు.

## 31. సూ : వికరణత్వా న్నేతిచే త్తదుక్తమ్

వివృతిః :- "అచక్షుష్క మశ్రోత్రం".... "అప్రాణః—" "అమనాః" ఇత్యాది శ్రుతిషు కరణవిరహితత్వం బ్రహ్మణః ప్రతిపాదితం — సర్వశక్తి మత్తా మపి దేవాదీనాం చక్షుశ్శ్రోత్రదేహాదికరణ యుక్తానా మేవ విచిత్ర కార్యజనకత్వ మవగమ్యతే—ఏవం స్థితే— వికరణత్వాత్=దేహాదికరణానా మభావాత్ బ్రహ్మణ స్సర్వశక్తిమత్త్వేపి జగత్స్రష్టృత్వం నోపపద్యతే-ఇతి-చేత్=ఇత్యాశంకా కృతా చేత్- తత్=తత్ర యదుత్తరం వక్తవ్యం తత్—ఉక్తమ్=పూర్వమేవోక్తమ్ "శ్రుతేస్తు శబ్దమూలత్వా" దిత్యత్ర—శబ్దైకసమధిగమ్యేఽర్థే యథా శబ్ద మేవార్థోఽధిగన్తవ్య ఇత్యాదినా—శ్రుత్యవగాహ్య మేవేద మతి గంభీరం బ్రహ్మ న తర్కాద్యవ గాహ్యమ్. యద్వా—తత్=తత్ర వక్తవ్యం సమాధానం ఉక్తమ్ = "అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షు స్సశృణోత్యకర్ణః" ఇత్యాది శ్రుత్యా, అకరణస్యాపి బ్రహ్మణ స్సర్వకర్తృత్వం సంభవతీతి సమాధాన ముక్తమ్—అపిచ వికరణస్య జీవస్య కర్తృత్వాసంభవే పీశ్వరస్య సంభవతీతి 'దేవాదివ దపి లోకే' ఇత్యత్రోక్తమ్. యేన ప్రకారే ణైకస్య సామర్థ్యం దృష్టం భవతి తేనైవాన్యస్యాపి సామర్థ్యేన భవితవ్య మితి న హ్యస్తి నియమ ఇతి.

వివరణము :- "అచక్షుష్క మశ్రోత్రం...." "అప్రాణః"— "అమనాః...." ఆ బ్రహ్మవస్తువు చక్షురింద్రియము లేనిది — శ్రోత్రేంద్రియము లేనిది—ఆ పరమాత్మ ప్రాణము లేనివాడు— మనస్సు లేనివాడు—అని చెప్పనిట్టి శ్రుతులలో బ్రహ్మకు ఇంద్రియ ములు లేవని ప్రతిపాదింపబడుచున్నది. సర్వశక్తి సంపన్నులే ఐనను చక్షుస్సు—శ్రోత్రము ప్రాణము—మనస్సు - దేహము - మొదలగు సాధనములు గలిగియున్న దేవతలు—మునులు మొదలగువారే విచిత్రములగు కార్యముల నుత్పాదన చేయు

వారుగ గ్రహింపబడుచున్నారు. సర్వశక్తి సంపన్నమే ఐనను దేహేంద్రియాది కరణములు=సాధనములు లేవు గాన అట్టి బ్రహ్మ వస్తువునకు జగత్స్రష్టృత్వము సంభవించనేరదను ఆశంక యేర్పడుచున్నది. కాని ఆ ఆశంక విషయములో చెప్పదగిన సమాధానము "శ్రుతేస్తు శబ్దమూలత్వాత్" అనుచోట చెప్పబడి యున్నది. "బ్రహ్మస్వరూప స్వభావములను గూర్చిన జ్ఞానము శబ్ద ప్రమాణ లభ్యముగాని శబ్దేతరములగు ప్రత్యక్షాది ప్రమాణ లభ్యముకాదు. (శబ్దమనగా నిచట వేదమని యర్థము.) శబ్దము చేతనే గ్రహింపదగిన పదార్థముల విషయములో నా శబ్దమెట్లు ఆ పదార్థమును వర్ణించుచున్నదో అట్లే ఆ పదార్థమును గ్రహింప వలయును గాని దానిపై ప్రత్యక్షాది ప్రమాణ విరోధమును ప్రసరింపజేయరాదు. ఏల యన? ఆ వస్తువు ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరించనిది కనుక" అని. సూత్రములోని "తదుక్తం" అను భాగమునకు మరియొక వ్యాఖ్యానము. పూర్వోదాహృత శంకకు సమాధానము శ్రుతియందు చెప్పబడి యున్నది అని "అపాణి పాదో....కర్ణః" ఆ పరమాత్మ హస్తములు-పాదములు లేనివాడైనను, శీఘ్రగమనము కలవాడును-ఆ యా పదార్థములను స్వీకరింపగలవాడును అగుచున్నాడు. ఆయన నేత్రములు లేనివాడు. కాని సర్వమును చూచుచున్నాడు. శ్రోత్రము లేనివాడయ్యును వినుచున్నాడు, అని చెప్పు నిట్టి శ్రుతివాక్యముచేత కరణములు లేకున్నను సర్వకార్య కర్తృత్వము బ్రహ్మకు సంభవించునని సమాధానము చెప్పబడినది. మరియు-నాం ఆశంకకు "దేవాది న దపి లోకే" అను సూత్రమునందు సాధనములులేని జీవునకు కర్తృత్వము సంభవించకున్నను ఈశ్వరునకు సాధనాపేక్ష లేకయే కర్తృత్వము సంభవించునని సమాధానము చెప్పబడియున్నది-ఒకనికి ఏ విధముగు సామర్థ్యము కానవచ్చునో మరియొకని సామర్థ్యముకూడ నట్లే ఉండవలయు నను నియమము లేదుగదా!

ప్రయోజన వత్త్వాధికరణమ్ - 11

## 32. సూ : న ప్రయోజన వత్త్వాత్

**వివృతిః :-** న=పరమాత్మా జగన్నిర్మాతేతి యదుచ్యతే తన్నోపపద్యతే – కుతః ? ప్రయోజన వత్త్వాత్=లోకే చేతనవతాం ప్రవృత్తీనాం సర్వాసాం ప్రయోజనవత్త్వస్య నియమేన దృష్టత్వాత్ – నహ్యభ్రాన్తః కశ్చిదపి ప్రయోజన మనపేక్ష్య క్వాపి ప్రవర్తతే—పరమాత్మా తు చేతన—స్సర్వజ్ఞో – నిత్యతృప్తశ్చ – నిత్యతృప్తత్వా దేవ ప్రయోజనాభిసంధిపూర్వికా ప్రవృత్తి ర్బ్రహ్మణో న సంభవతీతి జగన్నిర్మాతృత్వం బ్రహ్మణో న సంగచ్ఛత ఇతి పూర్వః పక్షః –

**వివరణము :-** పరమాత్మ జగత్కర్త యనుట యుక్తము కాదు. ఏల యన ? లోకమున చేతనులగువారి సర్వవ్యాపారములను ప్రయాజనము కలవిగనే ఉండునుగదా ! భ్రాంతుడు కాని వాడెవడును ఏ ప్రయోజనమును కోరక ఏపనియందును ప్రవర్తించడు. ఇది సర్వలోక ప్రసిద్ధము-పరమాత్మ చేతనుడు-సర్వజ్ఞుడు—(భ్రాంతుడు కాదని యనుట) నిత్యతృప్తుడును. నిత్యతృప్తుడు కాననే ప్రయోజనము నొకదానిని కోరి తదభిసంధి పూర్వకముగ ప్రవృత్తి=వ్యాపారము పరమాత్మకు సంభవించదు. కాన జగన్నిర్మాణ కర్తృత్వము బ్రహ్మకు కలదనుట అసంగతము అని పూర్వపక్షము.

## 33. సూ : లోకవత్తు లీలాకైవల్యమ్

**వివృతిః :-** లోకవత్=లోకేఇవ లోకవత్—యథా లోకే రాజామాత్యాదీనాం వినైవ ప్రయోజనం మృగయాదిషు కేవలలీలారూపాః ప్రవృత్తయో దృశ్యన్తే-యథైవ చోచ్ఛ్వాసనిశ్వాసాదయ స్స్వభావే నోత్పద్యన్తే తథా బ్రహ్మణోపి జగన్నిర్మాణాది విచిత్రకార్యరచనా కేవలలీలామాత్రమేవ. న ప్రయోజనసాపేక్షమ్. కథంచిద్రాజామాత్యాదీనాం ప్రవృత్తౌ ప్రయోజనవత్తాయా స్సంభవేపి నిత్య

తృప్తే బ్రహ్మణి తు లీలామాత్రమేవ జగన్నిర్మాణాది ప్రవృత్తి రితి వక్తవ్యమ్.

వివరణము :- లోకమునందు ప్రయోజనాపేక్ష లేకయే సర్వసంపత్సమృద్ధులతో నొప్పుచున్న ప్రభువులు—మంత్రులు మొదలగు వారలకు వేటలాడుట మొదలగు వ్యాపారములయం దెట్లు కేవలలీలారూపములైన ప్రవృత్తులు=వర్తించుటలు కాన వచ్చుచున్నవో — ఉచ్ఛ్వాస నిశ్వాసాదు లెట్లు స్వభావముచేతనే పుట్టుచున్నవో-అట్లే పరబ్రహ్మవస్తువునకు కూడ జగన్నిర్మాణము మొదలగు విచిత్రకార్యరచన యనునది కేవల లీలారూపమే యగునుగాని ప్రయోజనాపేక్షతో చేయబడునదికాదు. ప్రభువులకు, మంత్రులకు సంబంధించిన వేట మొదలగు వ్యాపారములలో ఏ కొంచెమైనను ప్రయోజనము (వినోదాదికము) సంభవించినను నిత్యతృప్తుడౌ పరమాత్మయందు మాత్రము జగన్నిర్మాణాది ప్రవృత్తి లీలామాత్రమే అని చెప్పితీరవలయును.

## వైషమ్యనైర్ఘృణ్యాధికరణమ్ - 12

### 34. సూ : వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్తథాహి దర్శయతి

వివృతిః :- పరమాత్మనో జగత్కర్తృత్వాభ్యుపగమే — దేవాదయో హి జీవా స్సుఖభాజో దృశ్యన్తే, తిర్యగాదయస్తు దుఃఖభాజ స్తదుభయభిన్నా మనుష్యా మధ్యమాః—ఏతాదృశీం విషమాం సృష్టిం నిర్మిమాణస్య నిర్నిమిత్తం సర్వాః ప్రజా స్సంహరత స్తస్య పామరజనస్యేవ విషమత్వ నిర్దయత్వ రూపౌ దోషౌ సంభవతః— "నిరవద్యం నిరంజనం" ఇత్యాది శ్రుతిషు బ్రహ్మణో నిరవద్యత్వం=నిర్దోషత్వ ముపవర్ణితమ్-అతో నిరవద్యస్య బ్రహ్మణో జగత్కర్తృత్వం నోపపద్యత ఇత్యాక్షేపే సమాధాన ముచ్యతే — వైషమ్యనైర్ఘృణ్యే = విషమత్వ నిర్దయత్వరూపౌ దోషౌ-న=బ్రహ్మణి న ప్రసజ్యేయాతామ్-కుతః? సాపేక్షత్వాత్=తత్తత్ప్రాణికృత సాధ్వసాధు కర్మసాపేక్షత్వాత్

త్తత్సుఖాదివైచిత్ర్యస్య—కుత ఏత దవగమ్యతే బ్రహ్మణః ప్రాణి కర్మసాపేక్షమేవ విషమసృష్టి కర్తృత్వ మితిచేత్—తథా—హి—దర్శయతి="ఏషహ్యేవ సాధుకర్మ కారయతి తం........" ఇత్యాద్యా శ్రుతి స్తమర్థం స్పష్టం ప్రతిపాదయతి—తత్తత్పురుషకృత సాధ్వసాధు కర్మాపేక్ష్య నిగ్రహానుగ్ర హకర్తరి రాజ్ఞి వైషమ్యనైర్ఘృణ్యే న వ్యవహరన్తి లోకాః—అతో నిరవద్య బ్రహ్మకారణవాద స్సమంజస ఏవేతి సిద్ధమ్—

వివరణము :- పరమాత్మ జగత్కర్తయని యంగీకరించుచో "వైషమ్యనైర్ఘృణ్యము" లను దోషములు పరమాత్మకు సంభవించును—ఎట్లన ? ఈ జగత్తులో—దేవతలు అత్యంతము సుఖభోగములు కలవారుగ కానవచ్చుచున్నారు. పశుపక్ష్యాది తిర్యగ్జీవులు వాతాతపాదులచే నేర్పడు మహాదుఃఖముల ననుభవించువారుగ కానవచ్చుచున్నారు. మనుష్యజీవులు మాత్రము అత్యంత సుఖభోగులుకాక—మహాదుఃఖముల నొందువారునుగాక మధ్యమరీతి కలవారుగ కానవచ్చుచున్నారు ఇట్టి విషమసృష్టిని నిర్మాణము చేయుచున్నట్టి—నిర్నిమిత్తముగ సమస్త ప్రజలను సంహరించుచున్నట్టి — ఆ పరమేశ్వరునకు పామరుడగు=అజ్ఞుడగు జనునకువలె—వైషమ్యము=విషమత్వము — నైర్ఘృణ్యము =నిర్దయత్వము అను దోషములు సంభవించగలవు. "నిరవద్యం నిరంజనం" ఇత్యాది శ్రుతులలో బ్రహ్మ నిర్దోషము=దోషరహితము అని వర్ణింపబడియున్నది. బ్రహ్మ జగత్కర్త యనుచో దోషములు సంభవించును గనుక నిరవద్యనగు=నిర్దోషనగు బ్రహ్మకు జగత్కర్తృత్వము చెప్పుట యుక్తము కాదను ఆక్షేపము రాగా సమాధానము చెప్పబడుచున్నది.

బ్రహ్మ వస్తువునందు విషమత్వ—నిర్దయత్వరూప దోషములు ప్రసక్తములు కానేరవు. ఏలయన్న? ఆయాదేవ మనుష్య పశ్వాదిప్రాణుల యందలి సుఖదుఃఖాది తారతమ్యరూప వైచిత్ర్య

ములు ఆ యా ప్రాణులచే ననుష్ఠింపబడిన సాధ్వసాధు=పుణ్యా పుణ్య కర్మవైచిత్ర్యము నపేక్షించి యేర్పడుచున్నవి గనుక. ఇట్లు విషమమగు (తారతమ్యములతో గూడిన) సృష్టిని పరమేశ్వరుడు ఆ యా ప్రాణులచే చేయబడిన కర్మల నపేక్షించియే చేయు చున్నట్లు ఎట్లు తెలియవచ్చుచున్నది యనుచో చెప్పుచున్నారు. "ఏషహ్యేవ సాధు కర్మ కారయతి తం" ఈ పరమేశ్వరుడు ఏ ప్రాణిని యీ లోకమునుండి ఉన్నత లోకములనుగూర్చి పొందింపవలయునని తలంచునో ఆతనిచేత పుణ్యకర్మను చేయిం చును. అని యిట్లు చెప్పుచున్న ఈ శ్రుతి ఆ యర్థమును స్పష్టముగ ప్రతిపాదించుచున్నది. ఆ యా పురుషులచే చేయబడిన యోగ్యాయోగ్య కర్మలనుబట్టి నిగ్రహానుగ్రహములను (శిక్షను-సమ్మానమును) చేయుచున్నట్టి ప్రభువునందు వైషమ్యనైర్ఘృణ్య ములను దోషముల నాపాదించి యీ ప్రభువు విషమ స్వభావము కలవాడనిగాని, దయారహితుడనిగాని, లోకమున నెవరును వ్యవహరించరు. కావ నిరవద్య (నిర్దోష) బ్రహ్మకారణవాద మసమంజసము కాదని, సమంజసమే అని సిద్ధించుచున్నది.

## 35. సూ : న కర్మావిభాగా దితిచే న్నానాదిత్వాత్

వివృతిః :- అవిభాగాత్="సదేవ సోమ్యేద మగ్రఆసీ" దిత్యాది శ్రుతౌ సృష్టేః ప్రాక్ బ్రహ్మజగతో ర్విభాగాభావావధారణాత్- న-కర్మ=తదానీం కర్మ నాస్తి; యదపేక్ష్య విషమాం సృష్టి ముత్పాదయే త్పరమాత్మా-తతః కర్మాపేక్షయా పరమాత్మా విషమాం సృష్టిం జనయేదిత్యేత దసంగత మిత్యాక్షేపే సమాధాన ముచ్యతే-అనాదిత్వాత్ = అనాదిత్వా త్సంసారస్య-బీజాంకుర న్యాయేన పూర్వపూర్వసర్గానుష్ఠిత కర్మణా ముత్తరోత్తర సర్గహేతుత్వ సంభవాత్ బ్రహ్మకారణవాదే న కోపి దోష ఇతి-

వివరణము :- "సదేవ సోమ్యేద మగ్రఆసీత్" ఇత్యాది శ్రుతులలో సృష్టికి పూర్వపుకాలమున జగద్బ్రహ్మలకు విభాగా

భావము (జగత్తుకంటె వేరై బ్రహ్మవస్తువుగాని—బ్రహ్మకంటె వేరై జగత్తుగాని విభక్తమై లేకపోవుట) నిశ్చయింపబడుటవలన, నెట్టికర్మనుబట్టి విషమమగు ఈ విచిత్ర జగస్సృష్టిని పరమాత్మ నిర్మించునని వెనుక చెప్పబడినదో అట్టి కర్మ ఆ సమయములో లేదు కనుక కర్మ సపేక్షించి పరమేశ్వరుడు విషమమగు నీ దేవతాదిసృష్టిని చేయుచున్నాడనుట సంగతముకాదు అను ఆక్షేపము రాగా—సమాధానము చెప్పబడుచున్నది. "అనాదిత్వాత్" అని. అనగా అనాదియగు నీ సంసారమునకు బీజాంకుర న్యాయానుసారము పూర్వపూర్వకల్పములయందలి సృష్టికాలమున ననుష్ఠింపబడిన తత్తత్ప్రాణి కర్మలకు ఉత్తరోత్తరకల్పములయందలి సృష్టిని గూర్చి కారణత్వము సంభవించుచున్నది గాన బ్రహ్మకారణవాదమున ఏ ఒక్క దోషమును లేదని సిద్ధమగుచున్నది.

## 36. సూ : ఉపపద్యతే చాప్యుపలభ్యతే చ

వివృతిః :— ఉపపద్యతే—చ=యదుక్త మనాదిత్వం సంసారస్య తదుపపద్యత ఏవ—కుతః? సంసారస్యాదిమత్త్వే హ్యంగీకృతేఽకస్మా దేవ సృష్టి రిత్యంగీకృతా స్యాత్—తతశ్చ ముక్తస్యాపి పునర్జన్మ ప్రసంగః — అకృతాభ్యాగమ — కృతప్రణాశాది దోష ప్రసంగ శ్చ స్యాత్—తస్మాత్సంసార స్యానాదిత్వ మవశ్య మభ్యుపగన్తవ్యమ్. ఉపలభ్యతే—చ—అపి=సంసార స్యానాదిత్వం "సూర్యా చంద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్—" ఇత్యాది శ్రుతిష్వపి స్పష్ట మవగమ్యత ఏవ—

వివరణము :— పూర్వసూత్రమున సంసార మనాదియని సూచించిరి అది ఉపపన్నమేనా? అని ఆ శంకించువారినిగూర్చి చెప్పుచున్నారు.

సంసారమునకు అనాదిత్వము ఉపపన్నమేను. ఏలయన? సంసార మనాదియని యనక అది కలదియని యనినచో

సృష్టినిగూర్చి కారణము లేకపోవును. సృష్టి కారణాపేక్ష లేక (అకస్మాత్) పుట్టుచున్నది—యని యంగీకరించిన ముక్త పురుషులకు తిరిగి జన్మ ప్రసక్తము కావలసివచ్చును. అనుష్ఠింపబడని కర్మఫలములకు అగమప్రసంగము—పూర్వానుష్ఠిత కర్మలకు వినాశ ప్రసంగమును రాగలదు. కాన సంసారమునకు అనాదిత్వ మవశ్యముగ నంగీకరింపవలయును. మరియు సంసారమునకు అనాదిత్వము "సూర్యాచంద్ర....మకల్పయత్" సృష్టికర్తయగు ప్రజాపతి సూర్యచంద్రులు మొదలుగా గల సమస్త ప్రపంచమును పూర్వకల్పమునందు వలెనే నిర్మించెను అని చెప్పు నిట్టి శ్రుతులలో స్పష్టముగా తెలియవచ్చుచున్నది. కాన సంసార మనాదియనుట యుక్తిసమ్మతమును—శ్రుతి సమ్మతమును నని భావము.

## సర్వధర్మోప పత్త్యధికరణమ్ - 13

## 37. సూ : సర్వధర్మోపపత్తేశ్చ

వివృతిః :- సర్వధర్మోపపత్తేః-చ=సర్వజ్ఞే-సర్వశక్తౌ మహామాయే పరే బ్రహ్మణి కారణే పరిగృహ్యమాణే ప్రదర్శితేన ప్రకారేణ సర్వేషాం కారణధర్మాణా ముపపద్యమానత్వా దిద మనతిశంకనీయ మౌపనిషదం దర్శన మితి సిద్ధమ్.

ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీయతివర విరచితాయాం బ్రహ్మసూత్ర వివృతౌ ద్వితీయధ్యాయస్య —

ప్రథమః పాదః—

వివరణము :- ఇట్లు వెనుకటి యధికరణములలో విచారించిన రీతుల ననుసరించి చూడ కారణవస్తువునకు ఉండదగిన ధర్మములన్నియు సర్వజ్ఞము, సర్వశక్తి సంపన్నము- మహామాయాసముల్లసిము నౌ పరబ్రహ్మ వస్తువునందు సంభ

వించుచున్నవి గనుక నీ యుపనిషత్సమ్మతమగు దర్శనము ఏమాత్రము సందేహింప దగినది కాదని సిద్ధమగుచున్నది.

ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకరభారతీ యతివర
విరచితమగు బ్రహ్మసూత్రార్థ వివరణమున
ద్వితీయాధ్యాయమున — ప్రథమపాదము ముగిసెను.

## ద్వితీయాధ్యాయస్య — ద్వితీయః పాదః

పూర్వపాదే స్వపక్షే పరోద్భావిత దూషణనిరాకరణేన స్వపక్ష స్స్థాపితః. ఇదానీం పరపక్షం దూషయితుం ద్వితీయపాద ఆరభ్యతే సాంఖ్యా ఏవ మాహుః. సర్వత్రజగతి సుఖదుఃఖా ద్యన్వయ దర్శనా త్సుఖదుఃఖమోహాత్మకం ప్రధానం జగదుపా దానం నాన్య దితి. ఘటపటాదయో హి లభ్యమానా స్సుఖాయ భవన్తి జలాహరణ ప్రావరణాది కార్యకారిత్వాత్—త ఏవాన్యై రపహ్రియమాణా దుఃఖాయ మోహాయ చ భవన్తి, ఏవం సుఖ దుఃఖమోహానా మన్వయదర్శనా త్ప్రపంచస్య సుఖదుఃఖ మోహాత్మకతయా త్రిగుణాత్మక స్యాస్య జగత స్త్రిగుణాత్మకం ప్రధాన మేవోపాదానం భవితు మర్హతి నాన్య దితి—అత్రేద ముచ్యతే—

### రచనా నుపపత్త్యధికరణమ్ - 1

### 1. సూ : రచనానుపపత్తే శ్చ నానుమానమ్

**వివృతిః :-** అనుమానం=ప్రధానం న=జగత్కారణం భవితుం నార్హతి-కుతః? రచనానుపపత్తేః=అచేతనాత్=స్రష్టవ్యార్థజ్ఞానశూన్యా త్ప్రధానా-దనేక విధవిచిత్ర జగద్రచనాయా అనుపపత్తేః— లోకే విచిత్రప్రాసాదాది రచనాయా బుద్ధికుశలశిల్ప్యాది కార్యత్వ దర్శనా దితి భావః.

వివరణము :- వెనుకటి పాదములో తమ పక్షమునందు ఇతర పక్షముల వారిచే నారోపించబడిన దూషణములను=ఆక్షేపము లను నిరాకరించుటద్వారా స్వపక్షము నిర్దుష్టము, యుక్తి సంపన్నము, శ్రుతిసమ్మతము నని ప్రతిపాదింపబడినది. ఇపుడు పరుల పక్షములను దూషించుటకు-అవి ప్రమాణ యుక్తిసంపన్న ములు కావని నిరూపించుటకు రెండవపాద మారంభింపబడు చున్నది.

సాంఖ్యులిట్లు ప్రతిపాదించుచున్నారు. ఈ సమస్త ప్రపంచమును, అనగా సమస్త దృశ్యపదార్థములును సుఖదఃఖాదులతో ననుబద్ధములై యున్నట్లు కానుపించుచున్నవి గనుక, సుఖదుఃఖ మోహాత్మకమగు ప్రధానము సర్వజగదుపాదాన కారణము కాదగియున్నదిగాని తద్భిన్నము మాత్రము జగదుపాదానము కాజాలదు అని. ఘటపటాది పదార్థము లుపలబ్ధము లగుచు మానవులకు సుఖహేతువు లగుచున్నవి. ఘటము నీరు తీసికొని వచ్చుటకును, వస్త్రము కప్పుకొనుటకును ఉపయోగపడి సుఖసంపాదకము లగుచున్నవి. ఆ వస్తువులే ఇతరులచే నపహరింపబడినపుడు దుఃఖమును, మోహమును కలుగజేయునవి కాగలవు. (మోహమనగా విమనస్కత—చిత్తవైకల్యము దుఃఖాతిరేకమున తెలివి లోపించిపోవుట) ఇట్లు విచారించిచూడ సర్వప్రపంచమును సుఖదుఃఖమోహహేతు వగుచుండ టచేత సుఖదుఃఖ మోహములతో ననుబంధము గలదిగ (సుఖదుఃఖమోహాన్వితముగ) కానవచ్చుచున్నది. కనుక నీ ప్రపంచము సుఖదుఃఖమోహాత్మక మనియు కనుకనే సత్వరజస్తమో గుణాత్మకమనియు నిర్ణయింపబడుచున్నది. (సుఖము సత్వగుణమునకు—దుఃఖము మోహము రజస్తమో గుణములకును సూచకములు.) అట్టి జగత్తునకు త్రిగుణాత్మకమైన ప్రధానమే ఉపాదాన కారణము కాదగునుగాని యన్యము గానేరదు, అని—ఇట్టి సాంఖ్యపక్షము విషయములో ఈ సూత్రము చెప్పబడుచున్నది.

ప్రధానము జగత్కారణము కానేరదు ఏల యన? అచేతనమైన, కాననే స్రష్టవ్య (సృష్టింపబడదగిన) పదార్థములను గురించిన జ్ఞానములేని ప్రధానమువలన నానా ప్రకారములతో నొప్పుచు, విచిత్రమైన ఈ ప్రపంచముయొక్క రచన—నిర్మాణము జరుగుట అసంభవము గనుక. లోకమున బుద్ధికౌశలముగల్గి తాను సృజింపదలచిన పదార్థములయొక్క జ్ఞానము గల్గియున్న

శిల్పులచేతనే విచిత్రములగు ప్రాసాదములు మొదలగువాని యొక్క రచనము=నిర్మాణము చేయబడుచున్నట్లు కానవచ్చు చున్నదిగాని అచేతనములచే=జడపదార్థములచే చేయబడుట లేదు గదా.

## 2. సూ : ప్రవృత్తేశ్చ

వివృతిః :- సాంఖ్యా హి చేతనానధిష్ఠిత స్యైవ స్వతన్త్రస్య ప్రధానస్య జగత్కారణత్వం వర్ణయన్తి—తత్రేద ముచ్యతే— ప్రవృత్తేః — చ=ప్రధానస్య గుణత్రయ సామ్యావస్థారూపస్య యా సృష్ట్యర్థం ప్రవృత్తిః=సామ్యావస్థానా త్ప్రచ్యుతిః—తస్యా అపి ప్రవృత్తే శ్చేతనాధిష్ఠాన మన్తరేణానుపత్తేః = అసంభవా దపి ప్రధానం న జగత్కారణం భవతి. చేతనాధిష్ఠితస్య రథాదే రేవ లోకే ప్రవృత్తిదర్శనాత్.

వివరణము :- సాంఖ్యులు ప్రధానము స్వతంత్రముగ చేతను డొకడు ప్రేరణము చేయకుండగనే (చేతనా నధిష్ఠిత మగుచునే) తాను సర్వజగత్కారణ మగుచున్నది యని వర్ణించు చున్నారు. మరియు సత్వము - రజస్సు—తమస్సు—అను మూడు గుణములును వైషమ్యము (హెచ్చు తగ్గులు) లేక సమభావము పొంది యుండగ దానిని సామ్యావస్థ యందురు. అట్టి గుణత్రయ సామ్యావస్థయే ప్రధానమనగా, సామ్యస్థితినుండి ప్రధానమునకు సృష్ట్యారంభకాలమున సామ్యస్థితిని భంగింప జేయు నొక ప్రవృత్తి యేర్పడ నని. అంత గుణములయొక్క విషమభావముతో (హెచ్చుతగ్గు స్థితులతో) సృష్టి ఆరంభమగు ననియు వారందురు. ఇట్టి సాంఖ్యపక్షము విషయములో చెప్పబడుచున్నది.

గుణత్రయ సామ్యావస్థాస్వరూపమగు ప్రధానమునకు జగత్సృష్టి కొరకైన ప్రవృత్తి=(సామ్యావస్థాన ప్రచ్యుతి అనగా

సామ్యస్థితిని కోల్పోవుట) యేది కలదో ఆ ప్రవృత్తి ప్రవర్తకు డగు చేతనుని ప్రేరణము లేక సంభవించదు. కనుక స్వతంత్ర ముగ జడమగు ప్రధానము జగత్కారణము కాజాలదు. జడము లగు రథములు (బండ్లు) మొదలగువానికి చేతనులతో సంబంధ మున్నప్పుడే ప్రవృత్తి=కదలిక కానవచ్చుచున్నది గదా !

### 3. సూ : పయోంబువచ్చే త్తత్రాపి

**వివృతిః :–** పయోంబువత్ – చేత్=పయశ్చాంబు చ పయోం బునీ–పయోంబునీ ఇవ పయోంబువత్–యథా పయః=క్షీరం అచేతన మపి స్వత ఏవ వత్సవివృద్ధయే ప్రవర్తతే – యథా వా అంబు=జలం స్వయంమేవ స్యన్దతే–తథా అచేతనం ప్రధాన మపి స్వత ఏవ చేతనాధిష్ఠాన మన్తరేణైవ ప్రవర్తత ఇత్యుచ్యతే చేత్– తత్ర – అపి=పయోంబునో రపి చేతనాధిష్ఠితత్వ మస్త్యే వేతి "యోఽప్సు తిష్ఠ న్నప్సోఽన్తరో యమయతి." ఇత్యాది శ్రుతిబలా దస్మాభి రుపగతత్వాత్ – పయోంబుదృష్టాన్తేన ప్రధానస్య స్వతః= అన్తరా చేతనాధిష్ఠానం ప్రవృత్తి స్సమర్థ యితుం న శక్యా–

వివరణము :– క్షీరము=పాలు అచేతన మయినను=జడ మయినను, శిశువుల అభివృద్ధికొరకు తాను స్వయముగ నెట్లు ప్రవర్తించుచున్నదో–జలము జడమయ్యును తాను స్వయముగ నెట్లు ప్రవహించుచున్నదో – అట్లే ప్రధాన మచేతనమయ్యును ప్రవర్తక చేతన ప్రేరణము లేకనే తాను స్వయముగ జగత్సృష్టి కనుకూలముగ ప్రవర్తించునని సాంఖ్యులు చెప్పగా, "తత్రాపి" అను సూత్రభాగముతో నా సమాధానము సరిగాదని నిరూపించు చున్నారు. ఆ క్షీరజలాదుల యందును చేతనాధిష్ఠితత్వము (ప్రేరకుడగు చేతనుని సంబంధము) కలదని "యోఽప్సు తిష్ఠ న్నప్సోఽన్తరో యమయతి" ఉదకముల యందున్నవాడై ఆ ఉదకముల కాంతరుడై వానిని నియమించుచున్నవా డెవడో అత డన్తర్యామి అని యిట్లు చెప్పు అన్తర్యామి బ్రాహ్మణ

వాక్యముల సామర్థ్యము ననుసరించి మేము నిర్ణయించు చున్నాము. కాన నవి దృష్టాంతములు కానేరవు. కాన పయోంబు దృష్టాంతములతో ప్రధానమునకు చేతన సంబంధము లేకుండగనే స్వతంత్రముగ ప్రవృత్తి సంభవించు నని సమర్థింప శక్యము కాదు.

### 4. సూ : వ్యతిరేకానవస్థితేశ్చానపేక్షత్వాత్

వివృతిః :- సాంఖ్యమతే సామ్యే నావస్థితా గుణాః = ప్రధానం ఇతి - పురుష స్తూదాసీన ఇతి నిర్ణయః - ఏవం చ సతి - వ్యతిరేకానవస్థితేః - చ = ప్రధానవ్యతిరేకేణ సహకార్యన్తరస్య తత్ప్రవర్తకస్య నివర్తకస్య వా కస్యచిత్, అనవస్థితేః = అభావాత్ - పురుషస్య చోదాసీనత్వాత్ అనపేక్షత్వాత్ = ప్రవృత్తౌ వా నివృత్తౌ వా సాంఖ్యైః ప్రధాన స్యాన్యానపేక్షత్వం వక్తవ్యం స్యాత్. తన్మతే తాదృశ చేతనానపేక్షత్వాదేవ ప్రధానం కదాచి న్మహ దాద్యాకారేణ పరిణమతే - కదాచి న్నివర్తతే ఇతి న శక్యం వక్తుం - నియామకస్య చేతన స్యాభావాత్ - అతః ప్రధానకారణవాదో నోపపన్న ఇతి సిద్ధ్యతి - ఈశ్వరస్య తు సర్వజ్ఞత్వాత్ - సర్వశక్తిమత్త్వాత్ - మహా మాయిత్వా చ్చ ప్రవృత్తిర్నివృత్తి న విరుధ్యేతే -

వివరణము :- సాంఖ్యమతములో సామ్యస్థితినిపొందియున్న సత్త్వరజస్తమోగుణములే ప్రధానమనియు - పురుషుడుదాసీనుడనియు నిర్ణయము - ఈ నిర్ణయము యుక్తము కాదనుచున్నారు ప్రధాన వ్యతిరిక్తమైన (ప్రధానభిన్నమైన) ప్రధానముయొక్క ప్రవృత్తికిగాని నివృత్తికిగాని సహకారియైన వస్తువు మరియొకటి ఆ మతములో లేదు గనుకనున్నూ - పురుషుడుదాసీనుడు గనుకనున్నూ - ప్రధానముయొక్క ప్రవృత్తి నివృత్తులకు ఇతరాపేక్ష లేదని (అనపేక్షత్వము) చెప్పవలసి వచ్చును. అట్లు లనపేక్షత్వము ప్రధానమున కంగీకరించుట వలన నా మతములో ప్రధానము ఒకప్పుడు మహత్తత్త్వాది

రూపముగ పరిణమించుననీ, మరియొకప్పుడు తద్వ్యతిరిక్తముగ నివర్తించుననీ నిర్ణయించుట శక్యము కాదు. నియామకుడగు చేతనుడు లేడు గాన_కనుక ప్రధానకారణవాదము ఉపపన్నము కాదని సిద్ధమగుచున్నది. బ్రహ్మకారణ వాదములో నీశ్వరుడు సర్వజ్ఞుడు—సర్వశక్తి సంపన్నుడు_మహామాయా విలసితుడు గాన ప్రవృత్తి నివృత్తుల విషయములో విరోధముండదు.

## 5. సూ : అన్యత్రాభా వాచ్చ తృణాదివత్

వివృతిః :_ సహకారిణః అభావా త్ప్రదానస్య ప్రవృత్తి నివృత్తీ నోపపద్యేతే ఇత్యుక్తం _ ఇదానీం సహకార్యభావేపి ప్రధానస్య ప్రవృత్తి రుపపద్యతే దృష్టాన్తబలా దిత్యత ఆహ— తృణాదివత్ = తృణపల్లవాదీనాం ధేన్వా ద్యుపభుక్తానా మన్యనిరపేక్ష మేవ యథా క్షీరభావేన పరిణామః—తద్వ త్ప్రధాన స్యాపి సహకారి నిరపేక్ష మేవ జగదాకారేణ పరిణామో భవతు _ ఇతిచేత్ _ న = న తథా వక్తుం యుక్తం _ కుతః ? అన్యత్రాభా వాత్ = ధేన్వాదే రన్యత్ర అనడుహా ద్యుపభోగే గర్తప్రక్షేపే వా తృణాదేః క్షీరీభావాభావాత్ ; ధేన్వాది సాపేక్ష మేవ తృణాదికం క్షీరాకారతాం భజతే నాన్యధేతి వక్తవ్యం _ నిరపేక్షత్వే బలీవర్దాదా వపి తృణాదేః క్షీరప్రసంగ స్స్యాత్ _ అతః ప్రధానం స్వతః అన్యనిరపేక్షం ప్రవర్తత ఇత్యేత న్నోపపన్నమ్ _

వివరణము :_ సహకారి వస్తువు లేకపోవుటవలన ప్రధానమునకు ప్రవృత్తి నివృత్తులు సంభవించవని చెప్పబడినది ఇప్పుడు సహకారి వస్తువు లేకున్నను ప్రధానమునకు ప్రవృత్తి సంభవించగలదని దృష్టాంత బలముతో నిరూపించ దలచగా చెప్పుచున్నారు.

తృణములు=గరికె మొదలగునవి—పల్లవాదులు = చిగురుటాకులు మొదలగునవి ఆవులు మొదలగువానిచే భక్షింపబడినవియై ఇతరాపేక్ష ఏమి లేకుండగనే క్షీరాది రూపముగ నెట్లు పరిణమించు

న్నవియో అక్లే ప్రధానము కూడ సహకారి వస్తువుయొక్క అపేక్ష లేకుండగనే జగదాకారముగ పరిణమించవచ్చును అని యనుట యుక్తము కాదు. ఏల యన ? ఆవులు మొదలగు వానికంటె నన్యమైన = భిన్నమైన వృషభాదులచే భక్షింపబడి నప్పుడు అతృణాదులు క్షీరభావమును పొందుటలేదు. కాన ఆవులు మొదలగువానియొక్క సహకారము నపేక్షించియే తృణాదులు క్షీరభావమును పొందుచున్నవి గాని మరియొక విధముగ కాదని చెప్పవలయును. అన్యాపేక్ష అనావశ్యకమగుచో వృషభాదులయందును తృణాదులకు పాలుగా పరిణామము రావలసి వచ్చును. అందువలన ప్రధానము ఇతరాపేక్ష లేక స్వతంత్రముగ ప్రవర్తించుననుట అనుపపన్నము.

## 6. సూ : అభ్యుపగమే ప్యర్థాభావాత్

**వివృతిః :-** ఇదానీం ప్రధానస్య స్వతః ప్రవృత్తి మంగీకృత్యాపి ప్రధానవాదం దూషయతి-అభ్యుపగమే-అపి=ప్రధానస్య స్వతః ప్రవృత్తి రస్తీ త్యభ్యుపగమేపి తద్వాదస్య నిర్దుష్టత్వం న సంభవతి—కుతః ? అర్థాభావాత్ = ప్రధానప్రవృత్తేః—అర్థస్య = ప్రయోజనస్య—అభావాత్—సాంఖ్యైర్హి పురుషస్య=ఆత్మనో భోగాపవర్గార్థం ప్రధానే ప్రవృత్తి రంగీక్రియతే - ప్రధాన స్యాచేతనత్వేన పురుషస్యార్థం = ప్రయోజనం భోగరూపం - అపవర్గరూపం వా - సాధయామీతి ధియా ప్రవృత్తిర్న సంభవతి - నిర్మలస్య - అసంగస్య - ఉదాసీనస్య - పురుషస్య అనాధేయాతిశయత్వాత్, తత్ర భోగం వా - అపవర్గం వా న ప్రధానం సంగమయితుం సమర్థం భవేత్-తస్మాత్పురుషార్థా ప్రధానస్య ప్రవృత్తి రిత్యేత దయుక్తం-

వివరణము :- ఈ సూత్రములో ప్రధానమునకు స్వతః = స్వతంత్రమగు ప్రవృత్తి కలదని యంగీకరించియు ప్రధానవాదమును నిరసించుచున్నారు.

ప్రధానము స్వతంత్ర ప్రవృత్తి కలదని యంగికరించినను ఆవాదము నిర్దుష్టము కానేరదు. ఏల యన ? ఆ ప్రధానము యొక్క ప్రవృత్తికి ప్రయోజనము సంభవించదు గనుక. సాంఖ్యులు పురుషునియొక్క = ఆత్మయొక్క భోగాపవర్గార్థము ప్రధానమునందు ప్రవృత్తి నంగీకరించుచున్నారు. (భోగమనగా విషయానుభవము-అపవర్గమనగా మోక్షము) ప్రధాన మచేతనము గాన పురుషునకు=ఆత్మకు భోగరూప ప్రయోజనమును గాని, అపవర్గరూప ప్రయోజనమును గాని సంపాదింతునను బుద్ధితో ప్రవృత్తి దానికి సంభవించదు—మరియు వారి మతములో పురుషుడు నిర్మలుడు అసంగుడు_ఉదాసీనుడు_నని నిర్ణయము_ అతడు అనాధేయాతిశయ స్వరూపుడు, (అనగా సంపాదించి అతనియందు సంక్రమింపజేయదగిన విశేషము లేమియు లేని వాడని యర్థము.) అట్టి పురుషునియందు ప్రధానము భోగమును గాని అపవర్గమును ని సమకూర్ప సమర్థము కానేరదు. కాన ప్రధానముయొక్క ప్రవృత్తి పురుషునికొరకు అని యనుటయు యుక్తము కాదు.

## 7. సూ : పురుషాశ్మవ దితి చేత్తథాపి

వివృతిః :_ పురుషాశ్మవత్=పురుష శ్చాశ్మా చ పురుషాశ్మనీ_ పురుషాశ్మనీ ఇవ _పురుషాశ్మవత్—పురుషః=యథా లోకే దృక్ శక్తియుక్తః ప్రవృత్తిశక్తిహీనః పంగుః పురుషః — స్వయ మప్రవర్త మానోపి సన్నిధి మాత్రేణ దృక్శక్తిహీనం ప్రవృత్తి శక్తియుక్తం పురుష మధిష్ఠాయ తం ప్రవర్తయతి—అశ్మా=అయస్కాంతః స్వయ మప్రవర్తమానోపి సన్నిధి మాత్రేణాయః ప్రవర్తయతి—తద్వ త్పురుషః=ఆత్మా స్వయ మప్రవర్తమానోఽపి ప్రధానం ప్రవర్తయతి ఇతి — చేత్=ఇత్యుక్తం చేత్—తత్ర—అపి=తథోక్తేపి=తస్మిన్నపి పక్షే—ప్రధానస్య పురుష ప్రేర్యత్వే—సాంఖ్యైః స్వాతంత్ర్యం ప్రధానస్య యదభ్యుపగతం తస్య విరోధః_పురుషస్య ప్రధాన ప్రేరకత్వే సాంఖ్యైః కౌటస్థ్యం పురుషస్య యదభ్యుపగతం తస్య

విరోధః — ఇత్యాదయో దోషాః ప్రధానకారణవాదే తదవస్థా ఏవ భవేయుః — బ్రహ్మకారణవాదే తు బ్రహ్మణః ప్రవర్తకత్వా దయో హ్యవిద్యకా ఇతి న కౌటస్థ్యహానిః.

వివరణము :- దృక్శక్తి (చూచుశక్తి) కలిగి — ప్రవృత్తి శక్తి (కదలుశక్తి) లేని పంగుపురుషుడు డొకడు (ఒక కంటివాడు) స్వయముగ తానేమియు కదలనివాడయ్యును సాన్నిధ్యమాత్రము చేత దృక్శక్తిహీనుని — (చూచుశక్తిలేనివానిని) ప్రవృత్తి శక్తి యుక్తుని (కదలుశక్తితో కూడియున్నవానిని) (నడవగలవానిని) అధిష్ఠించి యాతనిని ప్రవర్తింపజేయును. అట్లే అయస్కాంత శిలయు స్వయముగ తానేమియు ప్రవర్తించక (కదలక) యుండియు సాన్నిధ్యమాత్రముచేత ఇనుమును ప్రవర్తింపజేయు చున్నది. అట్లే ఆత్మ స్వయముగ ప్రవృత్తి (కదలిక) లేనివా డయ్యును ప్రధానమును ప్రవర్తింపజేయును అని యన్నను ఆ పక్షములో విరోధము తప్పదు. ఎట్లన ? ప్రధానము పురుషునిచే ప్రవర్తింపచేయబడినది యనినచో — ప్రధానతత్త్వమునందు సాంఖ్యులచే నంగీకరింపబడిన స్వాతంత్ర్యమునకు భంగము వాటిల్లును — పురుషుడు ప్రధానమును ప్రేరేపించెను = ప్రవర్తింప జేసెనని యనినచో పురుషునకు సాంఖ్యులచే నంగీకరింపబడిన కూటస్థత్వము (వికారరహితత్వము)నకు భంగము వాటిల్లును. ఇట్టి దోషములు ప్రధానకారణవాదమున అసమాహితములై నిలచి యుండగలవు. బ్రహ్మకారణ వాదమునందు ప్రవర్తకత్వము మొదలగు ధర్మములు అవిద్యవలన నేర్పడినవని నిర్ణయింపబడి యుండుటతో బ్రహ్మవస్తువునకు చెప్పబడిన కూటస్థత్వము (నిర్వికారత్వము)నకు భంగము లేదు.

8. సూ : అంగిత్వానుపపత్తేశ్చ

**వివృతిః :- అత్రాపి ప్రధానస్య ప్రవృత్తి ర్నావకల్పత ఇత్యేవోచ్యతే — సత్వరజస్తమసాం త్రయాణాం గుణానాం పరస్పరం**

ప్రధానోపసర్జనభావం పరిత్యజ్య సామ్యేన స్వస్వరూపమాత్రే ణావస్థానం యత్ తత్ ప్రధానం=ప్రకృతి రితి సాంఖ్యా వదన్తి— తస్యాం సామ్యావస్థాయాం త్రిషు గుణేషు ఏకస్యగుణిత్వం= ప్రాధాన్యం ; అన్యస్యగుణత్వం అప్రధాన్య మితి విశేషో న సంభ వతి — సర్వేషా మపి అన్యనిరపేక్ష తయా సమప్రధానత్వాత్ — యది గుణగుణిభావోఽంగీకృత స్స్యాత్తర్హి సామ్యస్వరూపస్య నాశ ఏవ స్యాత్—తస్మా త్తేషాం గుణానా మంగాంగి భావ స్తదా న వక్తవ్యః— తథా చేత్—అంగిత్వానుపపత్తేః—చ=అంగాంగి భావానుపపత్తేః ప్రధానస్య ప్రవృత్తి ర్న స్యాత్. తతశ్చ మహదాది పారంపర్యేణ పరిణామరూపస్య కార్యస్య అనుదయః—తతశ్చ రచనానుపపత్తి శ్చ స్యాత్—

[ అయం భావః—సామ్యావస్థా గుణానాం ప్రధాన మిత్యుక్తం— సామ్యావస్థాతః ప్రచ్యుతే స్సర్గ స్సంపద్యతే—సా చ ప్రచ్యుతిః గుణ వైషమ్య రూపా గుణానాం సామ్యే నావస్థితానాం గుణప్రధాన భావసంపాదకే నాన్యేన క్షోభకేన వినా న సంభవతి—క్షోభక శ్చ తాదృశః అన్యో నాస్తి—పురుషస్య తూదాసీనత్వా న్న తత్క్షోభకత్వ ముపపద్యతే—తస్మా త్ప్రధానస్య మహదాది పారంపర్యేణ జగ దుత్పాదనానుకూల ప్రవృత్తి ర్న స్యాదితి ]

వివరణము :— ఈ సూత్రమునందును ప్రధానమునకు ప్రవృత్తి సంభవించదని చెప్పబడుచున్నది.

సత్త్వరజస్తమస్సులను గుణములు మూడును అన్యోన్యము ఇది ప్రధానము ఇది యప్రధానము అను భావము లేక సమస్థితితో స్వస్వరూపమాత్రము గానుండు స్థితి యేదిగలదో అదే ప్రధానము= ప్రకృతి యని సాంఖ్యులందురు. ఆ సామ్యావస్థయందు మూడు గుణములలో నొకదానికి ప్రాధాన్యము, మరియొకదానికి అప్రాధాన్యము అను విశేషము సంభవించదు. గుణములన్నియు నితరాపేక్ష లేనివే గనుక అన్నిటికిని సమప్రాధాన్య ముండును. గుణగుణిభావము=ప్రధానా ప్రధానభావము నంగీకరించినచో

సామ్యస్థితికి నాశమే యేర్పడగలదు. కాన నాగుణ సామ్యావస్థ యందు గుణములకు అంగాంగి భావము (ఇది అంగి=అవయవి- ఇది అంగము=దాని అవయవము అను భావము) చెప్పదగదు. అంగాంగి భావ మనుపపన్నము గనుక ప్రధానతత్త్వమునకు ప్రవృత్తి= కదలిక లేకపోవును. అంత మహదహంకారాది పరంపరగా పరిణామరూపమగు కార్యము పుట్టకుండుటయు— అంత జగద్రచనయు = జగన్నిర్మాణమును అనుపపన్నము కాగలదు.

[ గుణములయొక్క సామ్యావస్థ ప్రధానమని చెప్పబడు చున్నది. ఆ సామ్యావస్థ చ్యుతముకాగా సృష్టి అరంభమగును. సామ్యావస్థయొక్క ప్రచ్యుతి గుణవైషమ్యరూపము-సామ్యావస్థను పొందియున్న గుణములకు వైషమ్యము=ప్రధానా ప్రధాన భావము—తత్సంపాదకుడు మరియొకడు గుణములను సంక్షోభించ=సంచలింప చేయగలవాడు లేకున్న సంభవించదు. ఆ మతములో గుణసంక్షోభకుడు మరియొక డున్నట్లు చెప్పబడి యుండలేదు—పురుషుడు=ఆత్మ ఉదాసీనుడని నిర్ణయము. కాన నాతడు గుణములను సంక్షోభింపజేయువాడు=చలింపజేయువాడు అని యనుట చెల్లదు. కాన ప్రధానమునకు మహదాది పారంపర్యముతో జగత్తుల నుత్పాదన చేయుట కవసరమగు ప్రవృత్తి సంభవించ నేర దని భావము ]

## 9. సూ : అన్యథానుమితౌ చ జ్ఞశక్తివియోగాత్

వివృతిః :- గుణానాం ప్రధానావస్థాయాం పరస్పర నిరపేక్షత్వం, కూటస్థత్వం-అప్రచలితత్వం - పూర్వ ముపవర్ణితం- ఇదానీం—అన్యథా=తతోన్యథా కార్యవశేన గుణానాం స్వభావః= యథా యథా కార్యోత్పాద ఉపపద్యతే-తథా తథా తేషాం స్వభావః అభ్యుపగంతవ్య ఇతి అనుమితౌ=పరస్పర సాపేక్షత్వేన " చలం గుణ వృత్త మితి" నిత్య ప్రచలితత్వేన గుణానా మనుమానే కృతేఽపి—

జ్ఞశక్తివియోగాత్—గుణానాం జ్ఞానశక్తిరహితత్వాత్—అచేతనానాం గుణానాం సామ్యావస్థాయాం వైషమ్య యోగ్యానా మపి నిమిత్త మంతరేణ వైషమ్యే సర్వదా తత్ప్రసంగః—సామ్యే చ సర్వదా సామ్య ప్రసంగః—ఇత్యంగాంగిభావానుపపత్తి దోష స్తదవస్థ ఏవ—

వివరణము :— ప్రధానావస్థయందు గుణములు అన్యోన్య నిరపేక్షములు—కూటస్థములు=నిర్వికారములు—అప్రచలితములు= చలించు స్వభావము లేనివి యని గడచిన సూత్రములలో వర్ణింప బడినది. అన్యము=వెనుక వర్ణింపబడిన విధమునకు ఇప్పుడు మార్పుగ=మరియొక విధముగ—అనగా ఏవిధముగ నిర్ణయించిన కార్యముయొక్క ఉత్పత్తి నిర్దుష్టముగ సంభవించునో ఆ విధముగ గుణముల స్వభావమును అంగీకరింపవలయును గాన గుణములకు పరస్పర సాపేక్షత్వమున్ను—"చలం గుణవృత్తం" గుణములు చలించు స్వభావముకలవి యను నీ వాక్యము ననుసరించి నిత్య ప్రచలన స్వభావమున్ను కలదని అనుమానము=ఊహ జేసినను గుణములు జ్ఞాపకశక్తిరహితములు గనుక (గుణములు జడములు వానికి జ్ఞానశక్తి యుండదు గనుక.) పూర్వోక్తదోషములు నివర్తించవు.

గుణములచేతనములు. వానికి వైషమ్యముపొందు యోగ్యత కలదని యంగీకరించినను నిమిత్తమేమియు లేకుండగనే వానికి వైషమ్యమేర్పడునని చెప్పుచో ఎప్పుడును వైషమ్యము కలుగుచునే యుండవలసి వచ్చును. అట్లగుచో సదా సృష్టి జరుగుచునే యుండవలయునుగాని ఆ సృష్టికి నివృత్తి యేర్పడుట కవకాశ ముండదు—ఆ సామ్యావస్థయందు గుణములకు వైషమ్యమును కలుగజేయు నిమిత్తము లేదు గనుక వైషమ్యము (సామ్యావస్థకు భంగము) కలుగదన్నచో సదా సామ్యావస్థయే యుండవలసి వచ్చును. అట్లగుచో ఎన్నటికిని సృష్టి యేర్పడుట కవకాశ ముండదు. మరియు గుణములకు అంగాంగి భావము (ప్రధా

నాప్రధాన భావము) ఉపపన్నము కానేరదను దోషమును తొలగిపోదు.

## 10. సూ : విప్రతిషేధాచ్చాసమంజసం

వివృతిః :- సాంఖ్యా హి క్వచి న్మహతః పంచతన్మాత్ర సృష్టిం వర్ణయన్తి - క్వచి దహంకారా దితి వర్ణయన్తి - తథా క్వచి దేకాదశేంద్రియాణీతి - క్వచి ద్బాహ్యేంద్రియాణి త్వగిన్ద్రియేఽన్త ర్భావ్య సప్తేంద్రియాణీత్యేవం - విప్రతిషేధాత్ - చ=పరస్పర విరుద్ధార్థ ప్రతిపాదనా దపి అసమంజసం=సాంఖ్యానాం దర్శన మసమంజస మేవేతి -

వివరణము :- సాంఖ్యులు తమ శాస్త్రములో ఒకచోట మహతత్త్వమునుండి పంచతన్మాత్రలు పుట్టినవని వర్ణించిరి. మరియొకచోట అహంకారమునుండి యని వర్ణించిరి. అట్లే ఒకచోట ఇంద్రియము లేకా దశ సంఖ్యాకములని - మరియొక చోట బాహ్యేంద్రియముల నన్నిటిని త్వగింద్రియములోనికి చేర్చి యింద్రియము లేడే ననియు వర్ణించిరి. ఇట్లు పదార్థములు పరస్పర విరుద్ధముగ ప్రతిపాదింపబడియుండుటచే నీ సాంఖ్య దర్శనము సమంజసమైనది కాదని తెలియదగును -

### మహద్దీర్ఘాధికరణమ్ - 2

## 11. సూ : మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమండలాభ్యామ్

వివృతిః :- వైశేషికా హి—శుక్లేభ్య స్తన్తుభ్య స్సమవాయికారణేభ్య ఆరభ్యమాణః పటశ్శుక్ల ఏవ భవతీతి, ఏవం రక్తేభ్యో రక్త ఏవేతి కారణగుణ సమానగుణా న్యేవ కార్యాణి భవన్తి నాసదృశ గుణా నీత్యభ్యుపగమ్య చేతనా ద్బ్రహ్మణః అచేతనం జగ జ్జాయత ఇత్యేత దనుపపన్న మిత్యౌపనిషదం దర్శన మాక్షిపన్తి—తన్న సాంప్రత మిత్యత్ర నిరూప్యతే—

అత్ర సూత్రే ప్రథమం పదే హ్రస్వపరిమండలాభ్యా మిత్యస్య మహ ద్దీర్ఘ హ్రస్వవత్. ఇతి పఠనీయం—అత్రత్యో వాశబ్ద శ్చ కారార్థకః—

హ్రస్వపరిమండలాభ్యాం=హ్రస్వం చ పరిమండలం చ హ్రస్వపరిమండలే—తాభ్యాం—మహద్దీర్ఘ హ్రస్వవత్ = మహచ్చ దీర్ఘం చ మహద్దీర్ఘే—మహద్దీర్ఘే చ హ్రస్వం చ మహద్దీర్ఘహ్రస్వాని-తద్వ దితి సమాసః—హ్రస్వాత్=హ్రస్వత్వ పరిమాథ విశిష్టాత్ ద్వ్యణుకాత్—మహద్దీర్ఘవత్=స్వ (త్ర్యణుక) సమవాయి కారణీభూత ద్వ్యణుకగత హ్రస్వత్వ పరిమా ణాసమానజాతీయ మహత్త్వ పరిమాణ విశిష్టం త్ర్యణుకం జాయతే_స్వసమవాయికారణ ద్వ్యణుక వృత్తి హ్రస్వత్వ పరిమాణాసమానజాతీయ దీర్ఘత్వ పరిమాణయుక్తం చ త్ర్యణుకం జాయతే — [పరితోవస్థితై రవయవై ర్యదారభ్యతే త్ర్యణుకం తద్వర్తులం చతురస్రం వా భూత్వా మహదితి వ్యవహ్రియతే ; యత్తు దక్షిణోత్తర భాగసంయుక్తైః ప్రాక్పశ్చాద్భాగసంయుక్తై ర్వా అవయవై రారభ్యతే తద్దీర్ఘ మితి చ వ్యవహ్రియతే లోకే—] ఏవం, పరిమండలాత్=పారిమాండల్య పరిమాణవిశిష్టాత్ పరమాణోః స్వసమవాయికారణ పరమాణు వృత్తి పారిమాండల్య పరిమా ణాసమానజాతీయ హ్రస్వత్వ పరిమాణవిశిష్టం ద్వ్యణుకం జాయతే — ఇతి సృష్టిప్రక్రియాం ప్రదర్శయన్తోవదన్తి—తతశ్చ కారణగుణ సమానగుణా న్యేవ కార్యా ణీత్యేష స్వాభ్యుపగమ స్తై రేవ పరిత్యక్త ఇతి సావద్యో వైశేషికవాద ఇతి—తేన చౌపనిషదస్య దర్శనస్య న కాప్యనుపపన్నతేతి చ సిద్ధం భవతి.

వివరణము :- వైశేషికమతము వారిట్లనుచున్నారు. వస్త్రమను కార్యమునకు సమవాయి కారణము (ఉపాదాన = ముఖ్య కారణము) తంతువులు = దారములు. ఆ దారములు తెల్లనివైన వానినుండి తయారైన వస్త్రము తెల్లనిదియే యగును. ఇట్లే యెర్రని దారములనుండి తయారైనది యెర్రనిదియే యగును. ఈ న్యాయము ననుసరించి పర్యాలోచింప కారణపదార్థముల యందలి గుణములతో సదృశమగు గుణములు కలవిగనే కార్యములు పుట్టుచుండును గాని అసమానగుణములు కలవిగ పుట్టవు అని. ఇట్టి ఒక నిర్ణయమును వారు స్వీకరించి చేతనమగు

బ్రహ్మవస్తువునుండి అచేతమగు ప్రపంచము పుట్టుచున్నది యని యనుట యుక్తియుక్తము కాదని ఉపనిషత్సమ్మతమగు సిద్ధాంతము నాక్షేపించుచున్నారు. వారి యీ ఆక్షేపము సమంజసము కానేరదని యిచట నిరూపింపబడుచున్నది.

హ్రస్వపరిమండలాభ్యాం = హ్రస్వపరిమండలమునుండి— మహద్దీర్ఘ హ్రస్వవత్=మహద్దీర్ఘ హ్రస్వములు పుటుచున్నట్లు— చేతనమగు బ్రహ్మనుండి అచేతనమగు జగత్తు పుట్టవచ్చును. ఆ శాస్త్రమువారు జగత్సృష్టి ప్రక్రియను వివరించు సందర్భములో పరమాణువులు జగత్సృష్టికి మూలమనియు—పరమాణువులు ఒకటితో నొకటి కలసికొని=సంయుక్తమై ద్వ్యణుకము లేర్పడు ననియు, ద్వ్యణుకముల సంయోగముతో త్ర్యణుకము లేర్పడు ననియు—వానినుండి చతురణుకములును నిట్లు క్రమముగ పరస్పర సంయుక్తములగు బహుసంఖ్యాక అణుద్రవ్యములనుండి యీగిరినదీ సముద్రాది రూపమగు ప్రపంచమంతయు పుట్టుచున్న దనియు నందురు. ద్వ్యణుకరూపకార్యమునుగూర్చి పరమాణువులు సమవాయి కారణమనియు — త్ర్యణుకరూప కార్యమును గూర్చి ద్వ్యణుకములు సమవాయి కారణమనియును వారు సూచించిరి. మరియు పరమాణువు నందుండు పరిమాణము పారిమాండల్య పరిమాణమని చెప్పుచు ఆ పరమాణువునుండి పుట్టుచున్న ద్వ్యణుకములు తమకు (ద్వ్యణుకములకు) సమవాయి కారణమైన పరమాణువునందుండు పారిమాండల్య పరిమాణము కాక తద్విజాతీయమగు హ్రస్వత్వపరిమాణము కలవియగు ననియు—అట్లే హ్రస్వత్వ పరిమాణము కలిగియున్న ద్వ్యణుకములనుండి పుట్టుచున్న త్ర్యణుకములును తమకు (త్ర్యణుకములకు) సమవాయి కారణమైన ద్వ్యణుకములయందుండు పరిమాణముకాక తద్విజాతీయమగు మహత్త్వ-దీర్ఘత్వ పరిమాణము కలవియు నగుచున్నవనియును ప్రతిపాదించుచున్నారు [స్వావ

యవములగు అణువులు చుట్టువారుకొని గుండ్రముగ (వర్తులముగా) త్ర్యణుకమేర్పడినచో దానిని మహత్తు (మహత్పరిమాణము కలది) అని వ్యవహరింతురు. అట్లుగాక ఆ అవయవములు పొడవుగ పంక్తివల సంయుక్తములు కాగా ఏర్పడిన త్ర్యణుకమును దీర్ఘము (దీర్ఘత్వపరిమాణము కలది) అనియు వ్యవహరింతురు ] సృష్టి ప్రక్రియ నిట్లు నిర్వచించుచున్న ఆ శాస్త్రకారులు కారణము నందలి గుణములతో సమానమగు గుణములు కలపిగనే కార్యములు పుట్టుచుండవలయు నని వారు చేసికొనిన నియమమును వారే పరిత్యజించిన వారైరి. కాన నీ వైశేషిక వాదము దోషఘూయిష్ఠము. కాన నట్టి వైశేషిక వాదముచేత నుపనిషత్సమ్మతమగు నీ బ్రహ్మకారణవాదము అనుపపన్నమని యనుట అసమంజసమని సిద్ధమగుచున్నది.

పరమాణు జగదకారణత్వాధికరణమ్ — 3

## 12. సూ : ఉభయథాపి న కర్మాత స్తదభావః

వివృతిః :— జగత్కారణతా బ్రహ్మణో నోపపద్యతే — కారణీభూత బ్రహ్మగత చైతన్యస్య తత్కార్యే జగత్యననుగతత్వా దితి వైశేషికై ర్య ఆక్షేపో బ్రహ్మకారణవాదే ఉద్భావిత స్తం తత్ప్రక్రియానుగతేన నిదర్శనే నైవ పరిహృ త్యేదానీం వైశేషికాభిమతః పరమాణుకారణవాదో నిరాక్రియతే—పరమాణవో జగత్కారణ మితి వైశేషికాః. ఇయ మత్ర తేషాం ప్రక్రియా—పృథివ్యప్తేజో వాయ్వాకాశకాలదిగాత్మ మనాంసి నవ ద్రవ్యాణి—తేష్వాకాశాదయః పంచ నిత్యాని, నిరవయవాని చ—పృథివ్యాదీని చత్వారి నిత్యాన్యనిత్యాని చేతి ద్వివిధాని—తత్ర పృథివ్యప్తేజో వాయవీయాశ్చతుర్విధాః పరమాణవో నిత్యా నిరవయవా శ్చ—తే పరస్పరం సంయుజ్యమానా ద్వ్యణుక త్ర్యణుకాది క్రమేణ జగదుత్పాదయన్తి—సోయం ఘటపటాదే ర్జగత స్సర్గః—తచ్చోత్పన్నం ద్వ్యణుకాదికం జగదనిత్యం—త ఏవ పున ర్వియుజ్యమానా స్సన్తో జగ ద్వినాశయన్తి—తత్ర వినశ్యతాం పృథివ్యాదీనాం సావయవానాం పరమాణు

పర్యస్తో విభాగో భవతి—స ప్రళయ ఇత్యా ద్యాచక్షతే—ఏవం చ సతి సర్గం ప్రతి ప్రయోజక స్సంయోగ ఇతి – ప్రళయం ప్రతి ప్రయోజకో విభాగ ఇత్యాయాతి—తయో శ్చ సంయోగవిభాగయో ర్నిమిత్తం కించి త్క ర్మ త్యభ్యువగ న్తవ్యం—ఇదానీంతనయో స్సంయోగ విభాగయోః దృష్టాదృష్టాన్యంతర కర్మ నిమిత్తత్వస్య దృష్టత్వాత్-తథా చ యుగప దన న్తపరమాణూనాం సర్గ ప్రయోజకే సంయోగే వా, ప్రళయప్రయోజకే విభాగే వా దృష్టస్య నిమిత్త స్యాసత్త్వా ద్ధర్మాధర్మరూప మదృష్టం కర్మైవ తన్నిమిత్త మితి వ క్తవ్యం—తస్య కర్మణః ఆత్మసమవేతత్వే అణుషు సంయోగ ముత్పాదయితుం త స్నశక్నోతి – అణుసమవేతత్వే అభ్యుపగమ హానిః—[ధర్మాధర్మా వాత్మ గుణే ష్వ న్తర్భూతా వితి తేషా మభ్యువ గమః—తస్య హానిస్స్యాత్] అత స్తస్య కర్మణః సంయోగవిభాగ ప్రయోజకత్వం నోపపద్యతే—అపిచ ధర్మాధర్మయోః సుఖదుఃఖార్థ త్వాభ్యుపగమా—త్సంయోగవిభాగ ప్రయోజకత్వం, తద్ద్వారా సృష్టిప్రళయ ప్రయోజకత్వం చ న సంగచ్ఛతే – ఉభయథా – అపి=సంయోగార్థత్వేన విభాగార్థత్వేన చ న—కర్మ=ప్రయోజకం కర్మ నా స్తి—అతః = తస్మాత్ కర్మాభావాత్ – తదభావః = తయో స్సంయోగవిభాగ పూర్వకయో స్సర్గప్రళయయో రభావః—తస్మా త్పరమాణుకారణవాదో న సమంజస ఇతి –

వివరణము :- జగత్కారణము బ్రహ్మ యనువాదము యుక్తమైనది కాదు ; కారణమగు బ్రహ్మయందుండు చైతన్యము తత్కార్యమగు జగత్తునందు కానవచ్చుటలేదు గనుక అని వైశేషికు లచే చేయబడిన ఆక్షేపమును వైశేషికులు వర్ణించు సృష్టి ప్రక్రియ ననుసరించియే నిరాకరించి యీ సూత్రములో వారు చెప్పు పరమాణువులు జగత్కారణమను వాదము గూడ నిరాకరింపబడు చున్నది.

పరమాణువులు జగత్తునుగూర్చి మూలకారణమని వైశేషికుల యాశయము—వారి శాస్త్ర ప్రక్రియలో పృథివి – జలము—

తేజస్సు—వాయువు—ఆకాశము—కాలము – దిక్కు—ఆత్మ – మనస్సు, అని తొమ్మిది ద్రవ్యములని, అందు మొదటి నాలుగు ద్రవ్యములును నిత్యములని – అనిత్యములని రెండు విధములుగ నుండుననియు – మిగిలిన ఐదు ద్రవ్యములును నిత్యములు – నిరవయవములునునై యుండుననియు – పృథివ్యాది నాలుగు ద్రవ్యములకు సంబంధించిన పరమాణువులు మాత్రము నిత్యములు – నిరవయవములనియు – తద్భిన్నములు – (ద్వ్యణుకము మొదలు మిగిలిన ఘటాదికములగు కార్యములన్నియు) అనిత్యములు – సావయవములనియు – పరస్పర సంయుక్తములగు పరమాణువులు ద్వ్యణుక – త్ర్యణుకాది క్రమముగ ఘట–పటాది (పటమనగా వస్త్రము) జగత్తును పుట్టించుచున్నవనియు ఇదియే సృష్టిక్రమమనియు–ఈ ఉత్పన్నమగుచున్న ద్వ్యణుక–త్ర్యణుకాది జగత్తంతయు అనిత్యము కాన కారణములగు ఆ పరమాణువులు తిరిగి ఒకదానినుండి యొకటి విభక్తములగుచు–వియుక్తములగుచు–విడిపోవుచు ఘటపటాది రూపమగు కార్యమును నశింపజేయుననియు – నాశనము నొందుచున్న సావయవములగు పృథివి మొదలగు కార్యవస్తువులన్నియు తమకు మూలకారణమగు పరమాణువులవరకు సంయోగమునకు విరోధియగు విభాగమును పొందుననియు – ఇదియే ప్రళయక్రమమనియు – ప్రతిపాదించుచున్నారు. ఇట్లు చెప్పగా సృష్టినిగూర్చి సంయోగము ప్రయోజకమనియు–ప్రళయమునుగూర్చి విభాగము ప్రయోజకమనియును నిర్ణయింపబడి నట్లగుచున్నది. అట్లు కాగా సృష్టిహేతువగు సంయోగమునకు కారణమగు (నిమిత్త కారణమగు) కర్మ నొకదానిని, అట్లే ప్రళయహేతువగు విభాగమునకు కారణమగు కర్మ నొకదానిని అంగీకరించవలసివచ్చును. లోకమున సంయోగ విభాగములు (కర్మ) లేక పుట్టుచుండుట లేదుగదా! అంత సృష్ట్యారంభ సమయమున గిరి నదీ సముద్రాది కార్యారంభకము

లగు అనంత సంఖ్యాక పరమాణువులయందు ఒక్క పర్యాయము సృష్టి ప్రయోజకమగు సంయోగమును కలిగించు (సంయోగమునకు నిమిత్తకారణమగు) కర్మ - అట్లే ప్రళయారంభ సమయమున ప్రళయ ప్రయోజకమగు విభాగమును కలిగించు (విభాగ నిమిత్తకారణమగు) కర్మయు కలదని చెప్పవలయును గదా ? ఆ కర్మ దృష్టమగు కర్మయా ? లేక అదృష్ట కర్మయా అని విచారింప ఏవిధముగను నచటు కర్మను ప్రతిపాదింప శక్యము కాదు. ఆ కర్మ దృష్ట కర్మయనుట పొసగదు. సృష్ట్యారంభ సమయమున నట్టి కర్మను పుట్టించు వస్తువు మరియొకటి యేదియును లేదు గనుక—అది అదృష్టకర్మయనుటయు పొసగదు. అదృష్టకర్మయనగా ధర్మాధర్మరూపమగు కర్మ—అవి ఆత్మ గుణములుగా నిర్ణయింపబడినవి. ఆ కర్మ పరమాణువులయందు సంయోగమును ఘట్టించనేరదు ఏల యన ? కారణమొకచోట నుండ కార్యమొకచోట పుటుననుట యుక్తము కాదు గద ఆ కర్మ పరమాణువులయందే ఉండి పరమాణువులయందు సంయోగమును ఘట్టించుననుటయు యుక్తము కాదు. ఏల యన ? అట్లనినచో వారి శాస్త్ర ప్రక్రియా నిర్ణయమునకు భంగము వాటిల్లును. కాన కర్మ సంయోగ విభాగ కారణమనుట ఉపపన్నము కానేరదు మరియు ధర్మాధర్మములు సుఖదుఃఖ హేతువులుగ నిర్ణయింపబడినవి ఆ ధర్మాధర్మములు సంయోగ విభాగ ప్రయోజకములనుటయు - తద్ద్వారా అవి సృష్టి ప్రళయ ప్రయోజనములని యనుటయును సంగతము కాదు. ఈ యంశము సూత్రమున నిట్లు సూచింపబడుచున్నది

ఉభయథా—అపి=సృష్టిహేతువగు సంయోగము నుత్పాదన చేయుటకు గాని - ప్రళయహేతువగు విభాగము నుత్పాదన చేయుటకుగాని న—కర్మ=ప్రయోజకమగు (ఉపయోగపడు) కర్మ వారి శాస్త్ర ప్రక్రియననుసరించియైన సంభవించదు—అతః=

అకారణమువలన అట్టి కర్మ లేదు గాన—తదభావః=సంయోగ విభాగములవలన నేర్పడునని ప్రతిపాదింపబడిన సృష్టి ప్రళయములు సంభవించవు. కాన నా పరమాణు కారణవాదము సమంజసము కానేరదు.

## 13. సూ : సమవాయాభ్యుపగమాచ్చ సామ్యాదనవస్థితేః

వివృతిః :— సమవాయాభ్యుపగమాత్—చ=ద్వాభ్యాం పరమాణుభ్యా ముత్పద్యతే ద్వ్యణుకం—తచ్చోత్పాదకాభ్యాం పరమాణుభ్యాం భిన్నం సత్ తయో స్సమవాయసంబన్ధేన తిష్ఠతీతి వదన్తో వైశేషికా స్సమవాయ మభ్యుపగతవన్తః—తస్మా దేవ హేతోః పరమాణుకారణవాదః అనుపపన్నః—కుతః ? సామ్యాత్=యదా పరమాణ్వపేక్షయా ద్వ్యణుక మత్యన్తం భిన్నం—తథా సమవాయోపి భిన్నం—ఏవం పరమాణుభిన్నత్వ రూపస్య సామ్యస్య సత్వాత్—అనవస్థితేః = ద్వ్యణుకవ త్సమవాయోపి సమవాయాంతరేణ సంబన్ధ్యతాం—స చ తదన్యేన—సోపి తదన్యే నేత్య నవస్థాపాతాత్—ఏవం సమవాయాసిద్ధౌ సమవేత ద్వ్యణుకాది సృష్ట్యసిద్ధి రితి భావః—

వివరణము :— వైశేషికశాస్త్రమువారు సృష్టి ప్రక్రియను ప్రతిపాదించుచు రెండు పరమాణువులనుండి యొక ద్వ్యణుకము పుట్టుచున్నది యనియు—ఆ ద్వ్యణుకము తన కుత్పాదకములగు (కారణములగు) పరమాణుల నధిష్ఠించి యుండుననియు—కారణ వస్తువునందు కార్యవస్తు వుండునప్పుడు ఆ రెండు వస్తువులకు గల సంబంధము సమవాయ సంబంధమనియు—చెప్పుచు సమవాయ సంబంధమను నొక సంబంధరూప పదార్థాంతరము నంగీకరించిరి. ఇట్టీ సమవాయ సంబంధము నంగీకరించుటవలన గూడ నీ వైశేషిక వాదము అనుపపన్నమైనది యని తెలియవచ్చుచున్నది. ఎట్లన ? కారణమగు పరమాణువులకంటె తత్కార్యమగు ద్వ్యణుక మత్యంతభిన్న పదార్థము. కాన ఆ రెండు పదార్థములకు

గల అనుబంధము సమవాయ సంబంధరూపము అని వారు నిర్ణయించిరి. అట్లగుచో పరమాణువులకంటె ద్వ్యణుక మెట్లు భిన్నపదార్థమో, అట్లే సమవాయ సంబంధ మనునదియు నొక భిన్నపదార్థమే కాన ద్వ్యణుకమునకువలె సమవాయమునకు గూడ మరియొక సంబంధమును (పరమాణు ద్వ్యణుకములకు మధ్య సమవాయ సంబంధమును కల్పించినట్లు పరమాణు సమవాయ సంబంధములకు మధ్యను గూడ నొక సంబంధమును) కల్పించవలసివచ్చును. అట్లు కల్పించిన నదియును పరమాణువుల కంటె భిన్నపదార్థమే కాన నచటను మరియొక సంబంధమును దానికిని మరియొక సంబంధమును ఇట్లు అనవస్థ యేర్పడును. ఆ కారణమువలన సమవాయమను పదార్థాంతరము నంగీకరించుట యుక్తముకాదని తేలుచున్నది. ఇట్లు సమవాయము సిద్ధింపకున్న పరమాణువులయందు తత్కార్యమగు ద్వ్యణుకము సమవాయ సంబంధముతో ననుబంధించి సమవేతమై యుండునని- ఆ ద్వ్యణుకమునందు తత్కార్యమగు త్ర్యణుకము సమవేతమై యుండునని- ఇట్లు కారణములయందు తత్తత్కార్యములు సమవేతములగుచు క్రమవృద్ధినొందుచు స్థూలమగు నీ జగత్తంతయు సృష్టమగు చున్నది యని ప్రతిపాదింపబడు వారి సృష్టి ప్రక్రియ సిద్ధింప నేరదనియును స్పష్టపడుచున్నది.

## 14. సూ : నిత్య మేవ చ భావాత్

**వివృతిః :-** పరామాణూనాం ప్రవృత్తిస్వభావత్వే నిత్యం- ఏవ – చ – భావాత్=నిత్య మేవ ప్రవృత్తే ర్భావాత్—ప్రళయో న స్యాత్—ఏవం నివృత్తి స్వభావత్వే నిత్య మేవ నివృత్తే ర్భావా త్సర్గో న స్యాత్—తస్మా దనుపపన్నః పరమాణుకారణవాదః.

**వివరణము :-** మరియు — పరమాణువులు ప్రవృత్తి స్వభావము కలవియనుచో—స్వభావమునకు మార్పు వుండదు

గనుక ఎల్లప్పుడును పరమాణువులు ప్రవర్తించుచునే యుండునని చెప్పవలసివచ్చును. అట్లగుచో ప్రళయము సంభవించకపోవును. పరమాణువులు నివృత్తిస్వభావము కలవి యనుచో ఎల్లప్పుడును పరమాణువులకు నివృత్తియుండి తీరును గనుక సృష్టి సంభవించక పోవును కాన నిట్టి పరమాణుకారణవాదము యుక్తిసంపన్నము కానేరదు.

## 15. సూ : రూపాదిమత్త్వా చ్చ విపర్యయో దర్శనాత్

వివృతిః :- చ=కించ పృథివ్యప్తేజోవాయవీయా శ్చతు ర్విధాః పరమాణవో విద్యన్తే—తే చాణవః—నిత్యా, నిరవయవా శ్చేతి వైశేషికానా మభ్యుపగమ ఇతి పూర్వ ముక్తం—తే చ రూప రసాదిమన్త ఇతి చ తేషామాశయః—తతశ్చ రూపాదిమత్త్వాత్= యతః పరమాణుషు రూపరసాదయో గుణా విద్యన్తే ఘటపటాది ష్వివ. తతః— విపర్యయః=అణుత్వ, నిత్యత్వ, నిరవయవత్వ విపర్యయః=విపరీతతా ప్రసజ్యేత—కుతః ? దర్శనాత్=రూపాది గుణవత్సు ఘటపటాదిషు అణుత్వ – నిత్యత్వ—నిరవయవత్వ విపరీ తానాం స్థూలత్వ – అనిత్యత్వ – సావయవత్త్వానాం దర్శనాత్ –

వివరణము :- మరియు—పృథివీ—జల తేజో—వాయు ద్రవ్యములకు సంబంధించిన నాలుగువిధములగు పరమాణువులు కలవనియు—నవి అణువులు, నిత్యములు, నిరవయవములు ననియు వైశేషికుల యాశయమని వెనుక చెప్పబడినది మరియు నా పరమాణువులు రూపరసాదిగుణ యుక్తములనియును వారి యాశయము-ఇట్టి వీరి ఆశయము నాశ్రయించి యీ సూత్రము చెప్పబడుచున్నది. ఘట, పటాది పదార్థముల యందున్నట్లు రూపరసాది గుణములు పరమాణువులయందును కలవు గాన వైశేషికులు అణువులకు ప్రతిపాదించిన అణుత్వము—నిత్యత్వము - నిరవయవత్వమునను ధర్మములకు విపర్యయము=విపరీతత్వము ప్రసక్తము కాగలదు. ఎందువలన ననగా ? రూపాది గుణములతో

గూడికొనియున్న ఘటపటాది పదార్థములయందు అణుత్వమునకు విరుద్ధమగు స్థూలత్వము-నిత్యత్వమునకు విరుద్ధమగు అనిత్యత్వము-నిరవయవత్వమునకు విరుద్ధమగు సావయవత్వము అనునిట్టి ధర్మములు కానవచ్చుచున్నవి గనుక.

## 16. సూ : ఉభయథా చ దోషాత్

**వివృతిః :-** గంధ, రస, రూప, స్పర్శ, లక్షణ చతుర్గుణా పృథివీ—సా స్థూలా – రసాదిభి స్త్రిగుణా ఆపః – అత సూక్ష్మాః—రూప—స్పర్శోభయ గుణం తేజః—అత సూక్ష్మతరం – స్పర్శమాత్రగుణో వాయు స్స సూక్ష్మ తమః—ఏవ ముపచితాపచిత గుణాని పృథివ్యాదీని భూతాని స్థూల సూక్ష్మాది తారతమ్యోపేతాని లక్ష్యన్తే – తద్వ త్పరమాణవో ప్యుపచితాప చిత గుణా ఇతి కల్ప్యతే వా, నవా ? ఇతి వికల్ప్య పరమాణుకారణ వాదోఽత్ర నిరాక్రియతే-ఉభయథా—చ=పక్షద్వయేపి – ఉపచితాపచిత గుణవత్త్వకల్పనే, తదకల్పనే చ దోషాత్-తథా కల్పనే కృతేపరమాణూనా మపరమాణుత్వ ప్రసంగః-ఉపచితగుణానాం పృథివ్యాదీనాం స్థూలత్వాది దర్శనాత్—అకల్పనే సర్వేషాం పరమాణూనా మేకైకగుణవత్త్వ మేవేతి – తత్కార్యేషు పృథివ్యాదిషు గుణాన్తరోపలబ్ధి ర్న స్యాత్—తస్మా దుభయథా చ దోషా న్న పరమాణుకారణవాదో యుక్త—ఇతి.

వివరణము :- గంధ – రస—రూప — స్పర్శములను నాల్గు గుణములు కలసి పృథివి—అది స్థూలము – రస—రూప-స్పర్శములను మూడు గుణములతో నొప్పునవి జలముల—, అవి సూక్ష్మములు-రూప-స్పర్శములను రెండు గుణములు కలిగినది తేజస్సు—ఇది సూక్ష్మతరము—స్పర్శమను ఒక్క గుణమును మాత్రము కలిగియున్నది వాయువు. ఇది సూక్ష్మతమము. ఇట్లు న్యూనాధిక గుణములు గలవిగ తెలియబడుచున్న పృథివ్యాది భూతములు – తమయందుండు గుణముల సంఖ్య ననుసరించి స్థూలమని, సూక్ష్మమని, సూక్ష్మతరమని సూక్ష్మతమమని, తరతమ భావములు కలవిగ సర్వులచే గ్రహింపబడుచున్నవి. అట్లే

తత్పరమాణువులును న్యూనాధికగుణములు గలవి యని యందురా ? అట్లు కాదందురా ? అని రెండుగ వికల్పించి యీ సూత్రమున వైశేషికుల పరమాణుకారణవాదము నిరాకరింపబడు చున్నది.

పార్థివాది పరమాణువులు న్యూనాధిక గుణములు కలవి యని కల్పించినను—అట్లు కాదన్నను—ఆ వాదమున దోషము తప్పదు. న్యూనాధిక గుణవత్వ కల్పనపక్షములో పరమాణువులకు అణుత్వమే ఉపపన్నము కానేరదు—ఉపచిత (అధిక) గుణములగు పృథివ్యాదులకు న్యూన (తక్కువ) గుణములుగల తదితర భూతములకంటె స్థూలత్వము కానవచ్చుచున్నది గనుక—న్యూనాధిక గుణవత్వమును కల్పించని పక్షములో పార్థివాది పరమాణువు లన్నియు ఏకైక (ఒక్కొక్క) గుణము కలవియే యగును గాన పార్థివాది పరమాణుకార్యములగు (పార్థివాది పరమాణువులతో పుట్టుచుండు) పృథివ్యాదులయందు ఒక్క గుణము మాత్రము గోచరించవలయునే గాని మరియొక గుణము ఉపలబ్ధము కారాదు. పృథివ్యాదులయందు గుణాంతరము లుపలబ్ధము లగుచున్నవి. ప్రత్యక్షవిరుద్ధమగు కల్పనము యుక్తము కాదు గదా ! ఈ యుభయ పక్షములయందును దోషము తప్పుట లేదు. కనుక నీ పరమాణుకారణవాదము యుక్తము కానేరదు.

### 17. సూ : అపరిగ్రహా చ్చాత్యన్త మనపేక్షా

వివృతిః :- అపరిగ్రహాత్=వేదవిద్భి ర్మన్వాదిభిః కైశ్చిదపి శిష్టైః కేనచి దప్యంశే నాపరిగృహీతత్వా దస్మి న్వైశేషికదర్శనే అత్యన్తమ్=సుతరామ్—అనపేక్షా=అనపేక్షైవ కర్తవ్యా ముముక్షుభి రితి—

వివరణము :- వేదతత్త్వవేత్తలును శిష్టాగ్రేసరులును నగు మన్వాది మహాత్ములలో నెవరిచేతను నే ఒక్క అంశముగూడ సమ్మతించి పరిగ్రహింపబడి యుండలేదు గాన నీ వైశేషిక

దర్శనము ముముక్షువులగువారికి యే మాత్రము అపేక్షణీయము కాదు. ఈ పరమాణుకారణవాదము యుక్తిసమ్మతము ప్రమాణ సమ్మతమును కాదు. భ్రాంతిమూలకము. కాన నిట్టి పరమాణు కారణవాదముచేత వేదాన్తసిద్ధాంతమునకు విరోధము వాటిల్ల దని భావము.

సముదాయాధికరణమ్ - 4

## 18. సూ : సముదాయ ఉభయ హేతుకేఽపి తదప్రాప్తిః

**వివృతిః :-** వైశేషికానాం మతం నిరాకృ త్యేదానీం బౌద్ధం దర్శనం నిరాక్రియతే. బౌద్ధా శ్చతుర్విధాః—సౌత్రాంతికా—వైభాషికా—యోగాచారా—మాధ్యమికా శ్చేతి—తత్ర సౌత్రాంతిక వైభాషికా వేవం బ్రువతః—వస్తు ద్వివిధం—బాహ్య మాభ్యన్తరం చేతి—తత్ర బాహ్యం పున ర్ద్వివిధం—భూతం భౌతికం చేతి—ఏవ మాన్తర మపి ద్వివిధం-చిత్తం-చైత్తం చేతి—తత్ర భూతం పృథివ్యప్తేజోవాయవః-భౌతికం తు రూపరసాది విషయజాతం, తద్గ్రాహక మింద్రియజాతం చ—త ఏతే భూతభౌతికాః పదార్థాః పార్థివాది చతుర్విధ ఖర - స్నేహో - ష్ణే - రణ స్వభావ - పరమాణు సంఘాత రూపా ఏవ-న చ కార్యం నామ స్వావయవపుంజా దతిరిక్తం భవతి-అవయవ సంస్థానభేదా త్తద్గతసంఖ్యాభేదా చ్చ కార్య భేదసిద్ధిః - స్వావయవభూత తన్తుపుంజవ్యతిరేకేణ పటోనామ నాస్తి - ఏవం తత్తద్వ్యస్త్వవయవభూత పరమాణుసముదాయ ఏవ భూత భౌతిక లక్షణం బాహ్యం వస్తు - నాన్యత్ - అతో బాహ్యవస్తువో బాహ్య సముదాయ ఇతి వ్యవహారః - తథాచ పరమాణు హేతుకోయం సముదాయః - ఏవం చిత్త చైత్తాస్తు - రూప - విజ్ఞాన - వేదనా - సంజ్ఞా - సంస్కార - లక్షణ పంచస్కంధీ సముదాయరూపాః - ఇత శ్చిత్త చైత్తాత్మక స్యాన్తరస్య వస్తున ఆధ్యాత్మిక సముదాయ ఇతి వ్యవహారః - పంచస్కంధ హేతుక ఏష సముదాయః - సర్వేప్యేతే క్షణికా ఇత్యాది - తయో ర్మత మిదానీం ప్రతిక్షిప్యతే - ఉభయ హేతుకే - అణుపరమాణు హేతుకే స్కంధహేతుకే చ-సముదాయే-భూత-భౌతిక - చిత్త - చైత్తాత్మకే అభ్యుపేయమానే - తదప్రాప్తిః-

తస్య సముదాయద్వయ స్యాప్రాప్తి రేవ స్యాత్ - కుతః ? సముదాయినా మణ్వాదీనా మచేతనత్వాత్, అన్యస్య భోక్తుస్సం హంతు స్థిరస్య చేతనస్య తైరనభ్యుపగమాత్ - పరమాణూనా మన్యనిరపేక్ష ప్రవృత్తి స్వాభావ్యాభ్యుపగమే చ ప్రవృత్త్యను పరమ స్స్యాత్ - వినా చ సంహంతారం సముదాయ ఉత్పద్యమానో న క్వాపి ద్రష్టశ్శ్రుతో వా-సంహంతు స్థిరస్యాభావా త్సముదాయా సిద్ధౌ తదాశ్రయా లోకయాత్రా లుప్యేత -

వివరణము :- వైశేషికుల మతమును నిరాకరించి బౌద్ధ దర్శనము నిచట నిరాకరించుచున్నారు.

బౌద్ధులు నాల్గు తెగలుగ నున్నారు. సౌత్రాంతికులని, వైభాషికులని, యోగాచారులని, మాధ్యమికులు నని - అందు సౌత్రాంతిక - వైభాషికులు వారి మతము నిట్లు ప్రతిపాదించు చున్నారు.

లోకమునందలి పదార్థ జాతమంతయు బాహ్యమని - అభ్యంతరమని రెండు విధములు - అందు బాహ్యపదార్థజాతము భూతము - భౌతికము నని రెండు తెగలుగ నుండును. ఇట్లే అభ్యంతర పదార్థజాతమును చిత్తమని-చైత్తమని రెండు తెగలు - అందు భూతమనగా - పృథివీ - జలము - తేజస్సు - వాయువు-ననునవి - భౌతికమనగా రూప - రస - గంధాది విషయజాత మున్నూ - ఆ రూపరసాదుల గ్రహించుచుండు చక్షురాదీంద్రియ జాతమున్నూ - ఈ భూత భౌతికరూప పదార్థములన్నియు పూర్వోక్త చతుర్విధ భూతములకు సంబంధించన పరమాణు పుంజ రూపములే కాని తత్పరమాణు వ్యతిరిక్త స్వరూపములు కావు. ఇందు పార్థివపరమాణువులు ఖర (కఠిన) స్వభావము కలవిగను- జలీయపరమాణువులు స్నేహ స్వభావము కలవిగను (జిడ్డుగను-ద్రవత్వము కలవిగను) తైజస పరమాణువులు ఉష్ణస్వభావము కలవిగను - వాయవీయపరమాణువులు చలన స్వభావము కలవి

గను నుండును. ఇట్టి పరమాణు పుంజస్వరూపమే కార్యవస్తువు గాని తద్వ్యతిరిక్తవస్తువు కాదు. (వైశేషికులు - అవయవముల నుండి అవయవి అవయవములకంటె వేరైన వస్తువుగా పుట్టునని యందురు. వీరు అవయవ సముదాయముకంటె అవయవి వేరైన వస్తువు కాదందురు అవయవములు=కారణము - అవయవి=కార్యము.) కార్యములన్నియు కారణమగు అవయవ పుంజరూపమే ఐనను అవయవముల కూర్పులలో నుండు మార్పుల వలనను, అవయవముల సంఖ్యలలోని భేదములను బట్టియు కార్యములలో భేదము సిద్ధించుచుండును. వస్త్రము అనునది తదవయవములగు తంతు (దారముల) పుంజముకాక తాను వేరు వస్తువై లేదు కదా! కాన నిట్లు విచారించగా ఆ యా వస్తువులకు కారణమైన అవయవసముదాయమే భూత భౌతికరూపముగ వ్యవహరింపబడుచున్న బాహ్యపదార్థజాతము కాని అంతకంటె వేరు కాదు. బాహ్యవస్తుజాతమునకు బాహ్య సముదాయమని యీ శాస్త్రమున వ్యవహారము - ఈ బాహ్యసముదాయము పరమాణుహేతుకమని తెలియదగును. ఇట్లే అంతర పదార్థ జాతమగు చిత్త—చైత్తములు రూపస్కంధము విజ్ఞానస్కంధము- వేదనాస్కంధము—సంజ్ఞాస్కంధము - సంస్కారస్కంధము— అను పంచస్కంధ సముదాయరూపములు—ఇట్టి యీ చిత్త— చైత్తాత్మకమగు నాభ్యంతర పదార్థజాతమునకు ఆధ్యాత్మిక సముదాయమని వ్యవహారము. బాహ్యసముదాయము పరమాణు హేతుకమైనట్లే ఆధ్యాత్మిక సముదాయము పంచస్కంధహేతుక మని తెలియదగును. ఈ పదార్థములన్నియు క్షణికములేగాని, స్థిరములు కావు. అని యీ ప్రకారముగ తమ శాస్త్ర ప్రక్రియ లను వివరించుచుందురు. - ఇట్టివారి మతమిప్పుడు ప్రతిషేధింప బడుచున్నది.

బాహ్యసముదాయము అణుహేతుకమని — ఆధ్యాత్మిక సముదాయము స్కంధహేతుకమని వా రభిప్రాయపడినను ఈ సముదాయ ద్వయము వారికి ప్రాప్తించనేరదు. కారణమేమి యన? సముదాయమనగా ప్రత్యేక వస్తువులు కొన్నింటియొక్క కూటము— అందుగల సముదాయి వస్తువులు— అణ్వాదులన్నియు నచేతనములు— ఆ అచేతన వస్తువులను భిన్న భిన్న సన్నివేశము లతో సమకూర్చునట్టి చేతనుడగు సంహంత=సంధానముచేయు వాడు స్థిరస్వభావుడు కలడని సర్వక్షణికవాదులగు వీరిచే నంగీకరింపబడి యుండలేదు. కనుక పరమాణువు లితరాపేక్ష లేక తామంత తామే ఆ యా పదార్థరూపముగ ప్రవర్తించు స్వభావము కలిగియుండునని చెప్పుచో నెల్లప్పుడును పదార్థముల నుత్పాదనచేయుచు పరమాణువులు ప్రవర్తించుచుండవలయునే గాని ఆ ప్రవృత్తికి ఉపరతి=విశ్రాంతి లేకపోవలసివచ్చును. మరియు లోకమున నెచటను జడవస్తువుల సముదాయ మనునది సంధాయకుడగు చేతనుని సంబంధములేక ఏర్పడుట ఎవరిచేతను మాడబడియుండలేదు, వినబడియు నుండి యుండలేదు. అవయవ ములను సంధానము చేయు స్థిరుడగువాడు క్షణికవాదుల మతములో లేడు గనుక సముదాయము సిద్ధించదు. సముదాయము సిద్ధించకున్న (అవయవ సముదాయమే యీ మతములో ఘట పటాది కార్యజాతము గనుక) సముదాయము నాశ్రయించి ప్రవృత్తమగు లోకయాత్రయంతయు లోపించి పోవును.

## 19. సూ : ఇతరేతరప్రత్యయత్వా దితి చేన్నోత్పత్తి మాత్ర నిమిత్తత్వాత్

వివృతిః :— సంహంతు స్థ్సిర స్యాభావేన సముదాయస్య— తదధీన లోకయాత్రయా శ్చ లోపః స్యా దిత్యత్ర నోపపద్యతే— అవిద్యాదీనా మితరేతరకారణ త్వాంగీకారేణ సముదాయ స్యోపపత్తే దిత్యత్రాహ — బౌద్ధనయే — అవిద్యా — సంస్కారః—

విజ్ఞానం—నామ—రూపం ఇత్యాదయః పదార్థాః ప్రసిద్ధాః—తే చేతరేతరకారణీభూతా ఇతి తేషా మాశయః—తత శ్చ ఇతరేతర ప్రత్యయత్వాత్—అవిద్యాది హేతుకా జన్మాదయో జన్మాది హేతుకా అవిద్యాదయ ఇత్యేవం తేషాం మిథో హేతుహేతు మద్భావాత్— తేషు చ ఘటీయంత్రవ దనిశ మావర్త్యమానేషు - అర్థాక్షిప్త స్సము దాయ ఉత్పద్యతే—ఇతి—చేత్—ఇతి బౌద్ధా యది బ్రూయుః— న—త న్నోపపద్యతే—(సముదాయోత్పత్తి ర్న భవే దేవ) కుతః? ఉత్పత్తిమాత్ర నిమిత్తత్వాత్—తేషా మవిద్యాదీనా ముత్తరోత్తరోత్పత్తి మాత్రే ఏవ నిమిత్తత్వాభ్యుపగమాత్ సముదాయో నోత్పద్యత ఏవ- ఉత్పాదక నిమిత్తాభావా త్తస్య.

వివరణము :- అవయవములను ఆ యా కార్యాకారముగ సంధానముచేయు స్థిరుడగు చేతనుడు క్షణికవాది మతములో లేడుగనుక-కార్యరూప సముదాయమును, సముదాయరూపమగు నా యా కార్యవస్తువుల నాశ్రయించి ప్రవర్తించుచుండు లోక యాత్రయును లోపించునని యనుట యుక్తము కాదు ; అవిద్యా దులు ఇతరేతర కారణములై పుట్టుచుండునని యీ శాస్త్రములో నంగీకరింపబడియున్నది గనుక ఆ యా పదార్థములు పుట్టుచుండు ననుటతో అర్థాత్ కార్యరూపమగు సముదాయమును సిద్ధించును గాన అని చేయు బౌద్ధులవాద మిచట ఖండింపబడుచున్నది.

బౌద్ధశాస్త్రములో - అవిద్య—సంస్కారము-విజ్ఞానము - నామము—రూపము మొదలగు పదార్థములు కలవనియు—అవి పరస్పర కార్యకారణ రూపములుగా నుండుననియు - అనగా నొకదాని కొకటి కార్యము - కారణముగూడ నగుచు నుండు ననియు-వర్ణింపబడియున్నది. ఇట్లు నిర్ణయింపబడగా - అవిద్యా దులు జన్మాదులకును-జన్మాదుల అవిద్యాదులకను హేతువులని యేర్పడును - అంత పరస్పర హేతు హేతుమద్భావము సిద్ధింప నా అవిద్యాది పదార్థములు ఘటీయంత్రమువలె (గడియారము లోని ముల్లువలె) నిరంతరము కార్యకారణ భావముతో

ఆవృత్తము లగుచుండుటచేత సముదాయము అర్థాత్ సిద్ధము కాగలదు అని బౌద్ధులు చెప్పుదురు. ఆ వాదము యుక్తము కాదు. అనగా సముదాయము సిద్ధించదని (ఉత్పన్నము కానేరదని) యర్థము - ఏల యన ? వారు అవిద్యాదులు ఉత్తరోత్తర పదార్థముల ఉత్పత్తినిగూర్చి మాత్రమే కారణమని యంగీకరించిరి గనుక - అట్టి ఆ అవిద్యాదులనుండి సముదాయము ఉత్పన్నమగు ననుట యుక్తము కాదు. ఏల యన ? సముదాయము నుత్పాదన చేయు నిమిత్తము (కారణము) ఏదియు లేదు గనుక — సముదాయము సిద్ధింపకున్న తదాశ్రితమగు లోకయాత్రయు లోపించునని యాశయము.

## 20. సూ : ఉత్తరోత్పాదే చ పూర్వనిరోధాత్

వివృతిః :- అవిద్యాదినా ముత్తరోత్తరోత్పత్తి నిమిత్తత్వం పూర్వ మంగీకృతం—"సర్వం వస్తు క్షణికం" ఇతి వాదిభిస్తై రవిద్యాదీనాం క్షణిక త్వాభ్యుపగమాత్తదపి నోపపద్యేత ఇతీదానీం ప్రతిపాద్యతే — ఉత్తరోత్పాదే=అవిద్యా — సంస్కార — విజ్ఞాన — నామ-రూపాదిషు సంస్కారా ద్యుత్పత్తిదశాయాం పూర్వనిరోధాత్= పూర్వస్య తత్కారణ స్యావిద్యాదేః నిరోధాత్ = వినాశ స్యాంగీకృతత్వాత్ — నహి వినష్టం—అవిద్యమానం వస్తు అన్యస్య యస్య కస్యాపి కారణభావ ముపగచ్ఛతి—అతః కారణాధీనః కార్యోత్పాదోఽస్మిన్ మతే న సంభవతి.

వివరణము :- అవిద్యా సంస్కారాదులు తాము ఉత్తరోత్తర పదార్థములయొక్క ఉత్పత్తికి కారణములని బౌద్ధులు చెప్పిన యంశము పూర్వ సూత్రములో నంగీకరింపబడినది. "సర్వం క్షణికం" సర్వవస్తువులును క్షణికములే=ద్వితీయ క్షణములో నశించిపోవునవియే అని చెప్పు ఆ బౌద్ధులచే అవిద్యాదులు కూడ క్షణికములే అని నిర్ణయింపబడినది. ఈ నిర్ణయమునుబట్టి యాలోచింప వెనుక చెప్పినట్లు అవిద్యాదులకు ఉత్తరోత్తర

కారణత్వమును ఉపపన్నము కానేరదని యీ సూత్రములో ప్రతిపాదింపబడుచున్నది.

అవిద్య - సంస్కారము - విజ్ఞానము - నామము - రూపము — ఈ మొదలగు పదార్థములలో అవిద్యవలన సంస్కారము, సంస్కారము వలన విజ్ఞానము. విజ్ఞానమువలన నామము, నిట్లు పూర్వ పూర్వ పదార్థమువలన నుత్తరోత్తర పదార్థము పుట్టునలసివచ్చినప్పుడు— సంస్కారముయొక్క ఉత్పత్తిదశయందు తత్కారణమగు అవిద్య యును — విజ్ఞానముయొక్క ఉత్పత్తిదశయందు తత్కారణమగు సంస్కారమును — నిట్లు పూర్వ పూర్వ పదార్థములు నశించిపోయె నని వారి నిర్ణయము ప్రకారము చెప్పవలయును. నశించి పోయిన=వినష్టమైన=లేనిదియగు వస్తువు ద్వితీయ క్షణములో మరియొక వస్తువున కెట్లు కారణము కాగలదు? ఎన్నడును అట్లు కానేరదు. కాన నొక కారణవస్తువు వలన కార్యము పుట్టుట ( కారణాధీనకార్యోత్పత్తి ) యనునది యీ మతమున సంభవించదు.

## 21. సూ : అసతి ప్రతిజ్ఞోపరోధో యౌగపద్య మన్యథా

**వివృతిః :-** అసతి=అసత్యపి కారణే అవయవసముదాయాఖ్య (పుంజాఖ్య) స్వకార్య స్యోత్పత్తి ర్భవతీతి యద్యుచ్యేత — తర్హి — ప్రతిజ్ఞోపరోధః=చక్షుః — ఆలోకః — విషయః ఇత్యాదిషు హేతుషు సత్స్వేవ కార్యం నీలాదిజ్ఞానం జాయతే — ఇతి యా ప్రతిజ్ఞా తై స్తచ్ఛాస్త్రే పూర్వం కృతా తస్యా ఉపరోధః=హానిస్స్యాత్ అన్యథా= సత్యేవ కారణే కార్య ముత్పద్యతే ఇత్యంగీకృత్య — వినష్ట స్యాసతః కారణస్య కార్యోత్పాదకత్వ మనుపపన్న మితి కార్యోత్పత్తి పర్యన్తం హేతో స్స్థితిత్యంగీకారే — యౌగ పద్యమ్=హేతు ఫలయోః ( కార్య కారణయోః) ఏకస్మిన్ కాలే స్థితిస్స్యాత్ — పూర్వక్షణవృత్తినః హేతోః కార్యోత్పత్తిక్షణేపి వృత్తి రంగీకృతా స్యాత్ - ఏవం హేతోః క్షణద్వయ వృత్తిత్వే సర్వం క్షణిక మితి యా ప్రతిజ్ఞా తైః కృతా తస్యాః ఉపరోధః=హానిః స్యాత్ —

వివరణము :- ఒకవేళ కారణము లేకున్నను అవయవ పుంజ (అవయవ సముదాయ) రూపమగు కార్యము పుట్టునని వారు చెప్పినను అదియును యుక్తము కాబోదు. ఏల యన? అట్లు చెప్పిన—బౌద్ధులు వారి శాస్త్రములో ఇది నల్లనిది, ఇది యెఱ్ఱనిది యని యిట్టి నీల రక్తాది జ్ఞానరూపమగు కార్యములు పుట్టుటకు నేత్రము—వెలుగు—వస్తువు మొదలగునవి హేతువు లనియు, ఆ హేతువులున్నప్పుడే ఆ కార్యము పుట్టుననియు పూర్వమే ప్రతిజ్ఞను చేసియుండిరో ఆ ప్రతిజ్ఞకు భంగము వాటిల్లును. అట్లుగాక—కారణమున్నప్పుడే కార్యము పుట్టునని యంగీకరించి—నశించిపోయి, లేనిదియైన పూర్వక్షణమునందలి పదార్థమునకు మరియొక పదార్థమునుగూర్చి కారణమగుట అత్యంత మనుపపన్నము గనుక కార్యము పుట్టువరకు తత్కారణ మగు పూర్వక్షణమునందలి పదార్థముండునని హేతువునకు స్థితి నంగీకరించినచో నప్పుడు హేతుఫలములకు (కార్య కారణము లకు) ఏకకాలములో (ఒక క్షణములో) స్థితి (ఉనికి) యేర్పడ గలదు. అనగా పూర్వక్షణములోనుండెడి హేతువునకు (కారణము నకు) కార్యోత్పత్తిక్షణమునందుగూడ వృత్తి=స్థితి=యౌగపద్యము అంగీకరింపబడినది యగును. అట్లంగీకరించుచో హేతువు రెండు క్షణములలోను గూడ నున్నది యగును. అట్లగుచో "సర్వం క్షణికం" అను వారి ప్రతిజ్ఞకు భంగము వాటిల్లును.

## 22. సూ : ప్రతిసంఖ్యా ప్రతిసంఖ్యా నిరోధాప్రాప్తి రవిచ్ఛేదాత్

వివృతిః :- ఏతావతా బౌద్ధే శాస్త్రే పరికల్పితో య ఉభయ హేతుక స్సముదాయ ఇతి పక్షః సచ—తదుక్తకార్యకారణభావ ప్రకారః—సర్వక్షణికత్వవాద శ్చ నిరాకృతః—ఇదానీం తదభిమతం ద్వివిధం వినాశం దూషయతి—ప్రతిసంఖ్యా ప్రతిసంఖ్యా నిరో...

ప్రాప్తిః=ప్రతిసంఖ్యా—అప్రతిసంఖ్యా చ—ప్రతిసంఖ్యా ప్రతి సంఖ్యే. తయో ర్నిరోధౌ=ప్రతిసంఖ్యా ప్రతిసంఖ్యానిరోధౌ-తయోర ప్రాప్తిః — ప్రతిసంఖ్యా ప్రతిసంఖ్యానిరోధాప్రాప్తి రితిసమాసః— బౌద్ధాః—ప్రతిసంఖ్యానిరోధ ఇతి—అప్రతిసంఖ్యానిరోధ ఇతి ద్వైవిధ్యం వినాశస్య కల్పయన్తి-తయో రుభయో శ్చాభావమాత్రత్వం తై రభిహితం—తత్ర ప్రతిసంఖ్యానిరోధో నామ "ఏవం వినాశయామీద మితి బుద్ధిపూర్వకం ముసలపాతాదినా సంపాద్యమానః సర్వ లోకప్రసిద్ధః స్థూలో వినాశః-అప్రతిసంఖ్యానిరోధో నామ ప్రతిక్షణం సర్వం వస్తు వినశ్యతి, నవం చోత్పద్యతే—ఇతి వైనాశికై రభ్యుపగతత్వాత్-ప్రతిక్షణం ఘటాదీనాం భావానాం యుక్త్యా సాధ్యమానః అకుశలై రవగన్తు మశక్యః—తదీయ యుక్త్యభిజ్ఞై రేవావగన్తుం శక్య స్సూక్ష్మో వినాశః. తయో రప్రాప్తి రసంభవ ఏవ వైనాశికసమయే వక్తవ్యః—కుతః ? అవిచ్ఛేదాత్—సంతాని సంతాన విచ్ఛేద స్యాసంభవాత్—అత్ర శాస్త్రే సంతానో నామ హేతుఫలభావేన (కార్య కారణభావేన) భావానాం ప్రవాహః—సంతానినో నామ భావాః= ఘటపటాదయః పదార్థాః తేషాం క్షణికత్వేన బుద్ధిపూర్వకవినాశస్యాన తత్రావకాశః—అబుద్ధిపూర్వకోపి నాశ స్తత్ర నోపపద్యతే—కుత ఇత్యుక్తౌ ? తన్మతానుసారేణ ప్రతిక్షణం వినశ్యతాం ఘటాదీనాం భావానాం సమూలనాశం=ఘటాదీనాం తన్మూలకారణీభూత మృదాది నాశపర్యన్తం నాశో వక్తవ్యః—తథా నాశే పున రన్యస్య భావస్య ఘటాదే రుద్భవే-క్షణాంతరవృత్తి తద్ఘటాదౌ స ఏవా యంఘట ఇత్యాద్య బాధిత లోకప్రసిద్ధ ప్రత్యభిజ్ఞా నోపపద్యేత - తన్మూల మృదాదే రవినష్టత్వాత్ - సర్వత్ర ఘటాదిభావేషు తత్తన్మూలకారణ మృదాదీనా మన్వయో దృశ్యత ఏవ - అతః అబుద్ధిపూర్వకోపి వినాశ స్తత్ర నోపపద్యతే - కించ ఘటకపాలచూర్ణా ద్యవస్థాసు సేయం మృదితి ప్రత్యభిజ్ఞాయా స్సత్వాత్, మృదాదే ర్నాత్యంతిక వినాశ ఇత్యపి జ్ఞేయమ్. తథాసతి మృదాదేః బహు క్షణ స్థాయిత్వ స్యావశ్య మభ్యుపగన్తవ్యతయా సర్వం క్షణిక మితివాదో భగ్న స్స్యాత్ - తన్మతే - సంతాని వ్యతిరిక్తస్య సంతాన స్యాభావేన అన్త్యసంతాని నాశ ఏవ సంతాన నాశ ఇతి వక్తవ్యం - ఏవంచ సతి - అన్త్యస్య

సంతానినో భావాంతరాజనకతయా అసత్వం స్యాత్ - తన్మతే అర్థ క్రియాకారిణః = భావ జనకస్యైవభావస్య సత్వేనాభ్యుపగమాత్ - తథాచ అన్త్యస్య సంతానస్య అసత్త్వే తజ్జనకస్య ఉపాన్త్యస్యాపి సంతానినః అత్యన్తాసత్వం. ఏవం తత్పూర్వస్య తత్పూర్వస్యాపీతి సంతాన స్యాసత్వాన్న తస్య నాశః - నిరుపాఖ్యస్య నాశాసంభవాత్- అత స్సంతానస్యాపి వినాశో నోపపద్యతే - అంత్యస్య సంతానినః భావాంతరాజనకత్వేపి - సత్వాభ్యుపగమే సంతానస్య విచ్ఛేద ఏవ నాస్తీతి న తత్ర = సంతానే వినాశో నోపపద్యతే - తస్మాద్ద్వివిధ స్యాపి నిరోధస్య తదభ్యుపగతస్య అసంభవా న్నాదర్తవ్యోఽయం వైనాశిక సమయ ఇతి.

వివరణము :- ఈ వెనుకటి నాలుగు సూత్రములలో - బౌద్ధులు తమ శాస్త్రములో కల్పించిన "పరమాణు హేతుకము భూత, భౌతిక సముదాయము, స్కంధహేతుకము చిత్త చైత్తాత్మక సముదాయము" అను పక్షమును, వారు చెప్పిన కార్యకారణభావ స్వరూపమును, సర్వపదార్థమును క్షణికమే అను వాదమును, నిరాకరింపబడినవి. ఇక నీ సూత్రములో వారి శాస్త్రమునందు ప్రతిపాదింపబడియున్న పదార్థముయొక్క వినాశము రెండు విధము లను పక్షముగూడ దోషయుక్తమే అని నిరూపింపబడు చున్నది.

బౌద్ధులు ప్రతిసంఖ్యా నిరోధమని, అప్రతిసంఖ్యా నిరోధ మని, నిరోధము రెండు విధము లనిరి. నిరోధము అనగా వినాశము. ఈ ద్వివిధ నిరోధములును అభావమాత్రములే అనియును వారు చెప్పిరి. అందు ప్రతిసంఖ్యా నిరోధమనగా "ఇట్లు దీనిని నశింపజేయుదు నను బుద్ధితో = సంకల్పముతో దండ ప్రహారము వగైరాలు చేసి" సంపాదింపబడు ఘటాది పదార్థముల యొక్క లోకప్రసిద్ధమైన వినాశము. - దీనిని స్థూలవినాశమనియు వారందురు. అప్రతిసంఖ్యా నిరోధమనగా ప్రతి వస్తువును, ప్రతి క్షణము నశించుచున్నదని బౌద్ధులచే నంగీకరింపబడియున్నది

గనుక వారి నిర్ణయము ప్రకారము ఘటాది వస్తువులకు ఏర్పడు చున్న — శాస్త్రయుక్తి ప్రసిద్ధమైన—సామాన్య ప్రజల కగ్రాహ్యమైన వినాశము. బౌద్ధశాస్త్ర యుక్తి విజ్ఞానము కలవారిచేతనే గ్రహింప శక్యమైనది యగుటచే దీనిని వారు సూక్ష్మవినాశమని యందురు. ఇటు రెండు విధములైన వినాశములు (నిరోధములు) కలవని వైనాశికులు (బౌద్ధులు) కల్పించిరేగాని బాగుగా విచారించిన నివి సంభవించునవి కావని తెలగలదు—ఏల యన— సంతాని సంతాన విచ్ఛేదము సంభవించదు గనుక. [ ఈ శాస్త్రములో భావాః అనగా ఘటపటాది పదార్థములని యర్థము— వీనికి సంతానినః అని కూడా పేరు. వీనిని సత్ అను పదముతో, సత్వం అను పదముతో కూడా వ్యవహరింతురు. సమస్త పదార్థములును క్షణమాత్ర కాలస్థాయులు గనుక క్షణములని గూడ చెప్పబడును. ప్రతి భావమును భావాంతర జనకము (మరియొక భావమును పుట్టించు స్వభావము కలదియే) కనుకనే భావమునకు సత్యమని వ్యవహారమనియు వారందురు. సంతాన మనగా హేతుఫల = కార్యకారణ = జన్య జనక—భావముతో గూడిన భావముల ప్రవాహము అని యర్థము. ] భావములన్నియు క్షణికములు = ప్రతిక్షణమును నశించు స్వభావము కలవియే అని వారి నిర్ణయము గనుక అచట బుద్ధిపూర్వక వినాశమున (ప్రతిసంఖ్యా నిరోధమున) కవకాశము లేదు అబుద్ధిపూర్వక వినాశము (= ప్రతిసంఖ్యా నిరోధము) కలదనుటయు అనుపపన్నమే. ఏల యన ? వారి మత సిద్ధాంతము ననుసరించి ప్రతిక్షణము నశించుచుండు స్వభావము గల ఘటాదిపదార్థములకు సమూలనాశము అనగా తన్మూల కారణమగు మృత్తు=నట్టి మొదలగువానియొక్క నాశమువరకు నాశము నంగీకరింపవలయును. అట్లు నశించగా మరుక్షణమున తిరిగి మరియొక ఘటాది భావము పుట్టినదని యనవలయును. పూర్వక్షణమునందలి ఘటమునకంటె మరుక్షణ

మున పుట్టిన ఘటము వేరైనదియే యగుచో ఆ ఘటమే యిది (ఆ వస్తువే యిది) యను సర్వలోక ప్రసిద్ధమైన వస్త్వైకత్వ (పూర్వోత్తర కాలద్వయమునందున్న వస్తువు ఒక్కటియేగాని భిన్నముకాదని సూచించు) సూచకమగు అనుభవము అనుపపన్నము కావలసివచ్చును. ఆ ఘటాది వస్తు మూలకారణమగు మృదాదులు వినష్టము లయినవి గనుక. పరిశీలించిచూడ ఘటపటాది రూపభావములలో తన్మూలకారణములగు మృత్తుయొక్క తంతువుల (దారము) యొక్క అనుబంధము స్పష్టముగ కానవచ్చుచునే యున్నది. కాన అబుద్ధి పూర్వకవినాశము కలదనుట యును అనుపపన్నమే యగును. మరియు ఘటపూర్వావస్థయగు కపాలావస్థయందును, తత్పూర్వావస్థయగు చూర్ణావస్థయందును, తత్పూర్వావస్థయగు మృదవస్థయందును — బహు క్షణములు ఆ యా వస్తువులు కానవచ్చుచున్నప్పుడు ఆ కపాలమే యిది, ఆ చూర్ణమే యిది, ఆ మృద్వస్తువే యిది, యని యిట్లు ప్రత్యభిజ్ఞ (వస్త్వైకత్వ సూచకమగు ప్రత్యక్షజ్ఞానము) సర్వజన సాధారణముగ కలుగుచునే యున్నది గనుక మృదాది భావములకు సంపూర్ణ వినాశము నిరోధము కలిగినది యనుటయు యుక్తము కానేరదు. అట్లు కాగా మృదాదిపదార్థములు అనేక క్షణముల యందును నుండునవియే యని అవశ్యమంగీకరించవలసి వచ్చుచున్నది గనుక "సర్వం క్షణికం" అను వారి సిద్ధాంతము భగ్నము కాగలదు.

మరియు వారి మతములో సంతాని (భావ) వ్యతిరిక్తమైన సంతానము లేదు గనుక అన్త్యసంతానినాశమే సంతానము (భావములు కార్యకారణ భావముతో ప్రవహించుచుండుట) యొక్క నాశమని చెప్పవలయును. ఇట్లు చెప్పినచో అన్త్యసంతాని (చివరి భావము=ఏ క్షణము తరువాత భావమునకు సంపూర్ణ వినాశము సంభవించునో ఆక్షణములోనుండు భావము=పదార్థము)

భావాంతరమును పుట్టించదు గనుక అసత్తు అని చెప్పినట్లగను. కారణమేమి యన? వారి మతములో భావాంతరమును పుట్టించు చుండు భావమునకే వారు సత్త్వము నంగీకరించిరి. అన్త్యసంతాని= అన్త్యభావము భావాంతరాజనకము కనుక దానికి అసత్త్వ మేర్పడగా అట్టి=అసత్తైన అన్త్యసంతానికి పూర్వక్షణమందున్న ఉపాన్త్య సంతానియు అత్యంతాసత్తు కావలసివచ్చును. భావాంతర జనకము కాలేదు గనుక. ఇట్లే తత్పూర్వసంతానియు భావాంతర జనకము కాదు గనుకనే అసత్తే యగును. ఇట్లు పూర్వ పూర్వ సంతాని పదార్థములకు అసత్త్వము సిద్ధించగా తత్సంతానమునకును అసత్త్వము సిద్ధించును గాన దానికి నాశము=నిరోధము కలదని చెప్పుటయు అసంగతమే యగును — నిరుపాఖ్యమైన=స్వరూప శూన్యమైన = వంధ్యాపుత్రాదులవలె అత్యన్తా సత్తైన పదార్థము నకు వినాశమనునది సంభవించదు గదా! కాన సంతానమునకును నిరోధము= వినాశము సంభవించదు.

అన్త్యసంతాని భావాంతరము నుత్పాదన చేయకున్ననూ సత్త్వము నంగీకరించుచో సంతానమునకు విచ్ఛేదమే సంభవించదు గనుక ఆ పక్షములోను సంతానములో (కార్యకారణ భావాపన్న భావపదార్థ ప్రవాహములో) వినాశము ఉపపన్నము కానేరదు. కాన వైనాశికమతసిద్ధమగు ద్వివిధ నిరోధమును = నాశమును సంభవించునది కాదు గనుక వైనాశికపక్ష మేమాత్రమును ఆదరింప దగినది కాదని తెలియుదగును

## ౨౩. సూ : ఉభయథా చ దోషాత్

వివృతిః :- ఉభయథా — చ — దోషాత్=యోఽయ మవిద్యాది నిరోధః ప్రాగుక్త ప్రతిసంఖ్యానిరోధాంతర్భూతః బౌద్ధైన పరికల్పితః- స యది సమ్యగ్జ్ఞానేన యమనియమాదిసహితేన భవేత్-తర్హి బౌద్ధై స్త్వచ్ఛాస్త్రే కృత స్సర్వభావానాం నిర్హేతుకవినాశాభ్యుపగమో

హీయేత—యది స్వయమేవ స్యాత్ తర్హి "సర్వం క్షణిక మితి భావ యేత్" ఇత్యాచార్యకృత ఉపదేశో వ్యర్థః స్యాత్—ఇత్యుభయథా దోషసద్భావా ద్వైనాశికమత మసమంజసమ్—

వివరణము :- క్షణికమగు (దృశ్య) పదార్థములయందు స్థిరత్వ జ్ఞానము అవిద్య యనబడును. యమనియమాది పరికరములతో గూడిన సమ్యగ్జ్ఞానమువలన అవిద్యానిరోధ మేర్పడునని బౌద్ధమతము. ఈ యవిద్యానిరోధమునునది పూర్వోక్త ప్రతిసంఖ్యా నిరోధాంతర్భూతమని బౌద్ధులు కల్పించిరి_సపరికరమగు సమ్యగ్జ్ఞానముచేత అవిద్యా నిరోధమని చెప్పిన, సర్వభావములకు, ప్రతిక్షణము నిర్హేతుకముగనే నిరోధము = వినాశమేర్పడుచుండునను వారి సిద్ధాంతము భగ్నము కాగలదు. అట్లు గాక స్వయముగనే కారణాపేక్షలేకయే అవిద్యా నిరోధ మేర్పడునన్నచో "సర్వం క్షణికం" అని భావన చేయవలయునని బౌద్ధాచార్యులు చేసిన మార్గోపదేశము వ్యర్థమగును. ఇట్లు అవిద్యా నిరోధము నిర్హేతుక మన్నను, సహేతుక మన్నను, రెండు పక్షములయందును దోషము కలదు గనుక వైనాశికమత మసమంజసమని ప్రధవపడు చున్నది.

## 24. సూ : ఆకాశే చావిశేషాత్

**వివృతిః :-** ఆకాశ మపి నిరోధద్వయవ దభావమాత్ర మేవేతి తేషాం మతం–ఆకాశే–చ=ఆకాశేపి అభావమాత్రత్వోక్తి రయుక్తైవ–కుతః? అవిశేషాత్=ఆకాశేపి భూతలాది ష్వివ వస్తుత్వబుద్ధే రవిశిష్టత్వాత్–అత్ర ఘట ఇత్యాదౌ యథా భూతలస్య ఘటాధారత్వం ప్రతీయతే తథాత్ర శ్యేనః పత తీత్యాదా వాకాశ స్యాపి వస్తుత్వావగమా దభావత్వ మాకాశస్యేతి వచనం నోపపన్నం స్యాత్—అభావస్యాధారత్వాసంభవా దిత్యర్థః–"తస్మాద్వా ఏతస్మా దాత్మన ఆకాశస్సంభూతః" ఇతి శ్రుత్యాఽకాశ స్యోత్పత్తి శ్రవణాత్—శబ్దరూపగుణవత్త్వ ప్రసిద్ధేశ్చ పృథివ్యాదివత్ వస్తుత్వప్రతీత్యవిశేషాచ్చాకాశస్యాభావత్వోక్తి రయుక్తైవ.

వివరణము :- ఆకాశమును నిరోధద్వయమువలె అభావ మాత్రమే అసత్తే అని వారి మతము. అట్లనుట యుక్తము కానేరదు. ఏల యన ? భూమి మొదలగు పదార్థములయందును వలెనే ఆకాశమునందును ఇది వస్తువు అను అనుభూతి సర్వులకు కలుగుచునే యున్నది గనుక ఇచట ఘటము కలదను అనుభవము-జ్ఞానము కలిగినప్పుడు భూమి ఘటమునకు ఆధారము అని యెట్లు తెలియబడుచున్నదో అట్లే ఇచట శ్యేనము=డేగ ఎగురుచున్నది యని కలుగుచున్న అనుభవములో ఆకాశము నకును ఆధారత్వము గుర్తింపబడుచున్నది గనుక భూమివలె ఆకాశముగూడ సద్వస్తువే అని చెప్పవలయును గాని అభావ రూపమని యనుట యుక్తము కాదు. అభావము దేనికిని ఆధారము కాజాలదు గదా ! మరియు "తస్మాద్వా....స్సంభూతః" ఆ బ్రహ్మాభిన్నమగు ఆత్మవస్తువునుండి ఆకాశము పుట్టెనని చెప్పు శ్రుతి ఆకాశమునకు ఉత్పత్తిని బోధించుచున్నది గనుకనున్నూ- ఆకాశము శబ్దరూపగణము కలదియని శాస్త్ర - లోకప్రసిద్ధి కలదు గనుకనున్నూ పృథివి మొదలగు పదార్థములకు వలె ఆకాశమునకును వస్తుత్వానుభవము (ఇది భావపదార్థమను లోకానుభవము) కలదు గనుకనున్నూ ఆకాశము అభావరూపమని యనుట అత్యంతా నుపపన్నము.

## 25. సూ : అనుస్మృతేశ్చ

వివృతిః :- ఇదానీ మాత్మనః క్షణికత్వం నిరస్యతే - అను స్మృతేః—చ=అనుభవ మనూత్పద్యమానా స్మృతి రనుస్మృతిః— తద్బలాత్—అహ మద్రాక్ష మితి ప్రాగనుభూత స్యైవ విషయస్య కాలాన్తరే స్మర్యమాణత్వాత్—ప్రాక్కాలిక విషయానుభవయుక్తస్య స్మర్తు రాత్మన స్మరణ కాల పర్యన్తం స్థాయిత్వావశ్యం భావా త్తస్య క్షణిక త్వోక్తి రసంగ తైవ—

వివరణము :- ఆత్మయు క్షణికమే అని వారి మతము— ఈ సూత్రమున నా యంశము నిరసింపబడుచున్నది.

అనుస్మృతి యనగా ఆ యా పదార్థముల అనుభవము కలిగిన తరువాత కలుగుచున్న ఆ పదార్థములకు సంబంధించిన జ్ఞానము—అట్టి అనుస్మృతి బలమున అనగా నే నా పదార్థమును చూచితిని అని పూర్వము తెలిసికొనియున్న వస్తువునుగూర్చి కాలాంతరమున స్మృతి=స్మరణము కలుగుచున్నది గనుక— పూర్వకాలమున ఆ వస్తువును తెలిసికొని ఆ యనుభవముతో కూడుకొని తిరిగి యీ కాలమున ( మరియొక కాలమున ) ఆ వస్తువును స్మరించుచున్న ఆత్మ పూర్వోత్తర కాలములలో అనగా పదార్థానుభవకాలములోను—తిరిగి ఆ పదార్థమును స్మరించుకాలములోను కలడని ఆత్మకు పూర్వోత్తరకాల స్థాయిత్వ మవశ్య మంగీకరించవలసియున్నది గనుక ఆత్మయు క్షణికమే అని యనుట అత్యంతాసంగతము.

## 26. సూ : నాసతోదృష్టత్వాత్

వివృతిః :- "నానుపమృద్య ప్రాదుర్భావాత్" ఇత్యుదాహర్తః వినష్టాద్ధి బీజా దంకుర ఉత్పద్యతే–నానష్టాత్—ఏవం నష్టా క్షీరా ద్దధి ఇత్యాది వదన్తో వైనాశికాఅభావా ద్భావోత్పత్తి రితి మన్యన్తే. తత్రేదముచ్యతే—అసతః=అభావాత్ – న=భావోత్పత్తి ర్న సంభవతి—కుతః ? అదృష్టత్వాత్=అభావరూపతయాభిమతాత్ శశవిషాణాదే రంకురాద్యుత్పత్తే ర దర్శనాత్—

వివరణము :- "నానుపమృద్య ప్రాదుర్భావాత్" హేతువు వినష్టముకాక కార్యము పుట్టదు అను నొక న్యాయము నుదాహరించుచు బీజము నశించగా అంకురము పుట్టుచున్నదిగాని బీజము నశించకున్న పుట్టుట లేదు.; ఇట్లే క్షీరము నశించగా దధి=పెరుగు పుట్టుచున్నది యని దృష్టాంతముల చెప్పుచు వైనాశికులు అభావము

నుండి భావముయొక్క ఉత్పత్తి జరుగుచున్నదని తలంచుచున్నారు—ఆ యంశములో చెప్పబడుచున్నది.

అభావమునుండి భావ ముత్పన్నము కానేరదు. ఏలయన ? అభావ రూపములైన శశవిషాణము=కుందేటి కొమ్ము మొదలగు వానినుండి అంకురాది భావపదార్థములయొక్క ఉత్పత్తి ఎచటను లోకమున కానవచ్చుటలేదు గనుక.

## 27. సూ : ఉదాసీనా మపి చైవం సిద్ధిః

**వివృతిః :-** ఏవం=యద్యభావా ద్భావోత్పత్తి రంగీక్రియేత—తర్హి ఉదాసీనానాం-అపి=ప్రయత్నశూన్యానా మపి జనానాం సిద్ధిః=అభిమతార్థసిద్ధిః లభేతైవ—ఉద్యోగాభావస్య సులభత్వాత్—వినాపి కృష్యుద్యోగం సస్యాది సమీహితసిద్ధి స్స్యాత్—స్వర్గాపవర్గాద్యర్థం న కశ్చిత్కథంచిత్ సమీహేత—తస్మా దసంగత మిదం సౌత్రాంతిక వైభాషికయో ర్దర్శనమ్—

**వివరణము :-** అభావమునుండియు భావపదార్థములయొక్క ఉత్పత్తి యంగీకరింపబడినచో ఉదాసీనులకు (ప్రయత్నమేమియును చేయకనున్న వారికి) కూడ అభిలషిత సర్వార్థసిద్ధి కలుగవలసియుండును. ఉద్యోగము=ప్రయత్నము చేయక ఊరక నుండుట మిక్కిలి సులభము. అట్టివారికిని ధనధాన్య సంపత్తులు కోరబడినవన్నియు సిద్ధించవలసి యుండును. స్వర్గమోక్షములకై ఎవ్వరును ఎన్నడును ప్రయత్నించనవసర ముండదు. ఇట్టి అక్షేపముల కాలవాలము గనుక నీ సౌత్రాంతిక, వైభాషికుల దర్శన మత్యంతా సంగతము.

అభావాధికరణమ్ - 5

## 28. సూ : నాభావ ఉపలబ్ధేః

**వివృతిః :-** బాహ్యార్థాపలాపినో యోగాచారాః పునరేవం బ్రువతే—బాహ్యా అర్థా ఘటపటాదయో న సన్త్యేవ—విజ్ఞానస్కంధః

ఆధ్యాత్మిక సముదాయాన్తర్గతత్వేన పూర్వ ముక్తః, ఆన్తర ఏక ఏవాస్తి — సోపి క్షణికః — విజ్ఞానాకారా ఏవ నీలాదయో గుణా వా — ఘటపటాదయో వా పదార్థాః — యథా స్వప్నేవిహైవ బాహ్యం వస్తు విజ్ఞానాకారా ఏవ భవన్తి సర్వే గ్రాహ్యగ్రాహక భావే నావస్థితాః పదార్థా స్తద్వదితి — తన్మత మిదానీం నిరస్యతే — అభావః = బాహ్యానా మర్థానా మభావ ఇతి (బాహ్యార్థా న సన్తీతి) న = నిశ్చేతుం న శక్యమ్. ఉపలబ్ధేః = అయమ్ ఘటః, అయం పటః ఇత్యాది ప్రత్యక్షేణ ఘటపటాదీనాం బాహ్యానా మర్థానాం స్పష్టం ప్రతీయమానత్వాత్ — న హ్యుపలభ్యమానం వస్తు నాస్తీతి వక్తుం శక్యమ్.

వివరణము :– బాహ్యపదార్థము లసలే లేవు అని చెప్పు యోగాచారు లిట్లు చెప్పుదురు. బాహ్యములగు ఘటపటాది పదార్థములన్నియు అసత్తులే = లేనివియే — పూర్వము అధ్యాత్మిక సముదాయములోనివి చెప్పబడిన పంచస్కంధములలో జేరినది యగు విజ్ఞానస్కంధ మొక్కటి మాత్రము కలదు. అది అంతర పదార్థము, క్షణికమును — నీలపీతాది గుణములుగాని — ఘటపటాది పదార్థములుగాని యివి యన్నియు విజ్ఞానముయొక్క ఆకార విశేషములే కాని విజ్ఞానాతిరిక్త వస్తువులు కాదు. స్వప్నములో బాహ్యమగు వస్తు వేదియు లేకున్నను గ్రాహ్యగ్రాహక రూపముగ చూడబడునవిగ, చూచుచున్నవిగ నానావిధములుగ గోచరించు పదార్థము లన్నియు విజ్ఞానాకారవిశేషములేగాని తదతిరిక్తము లెట్లు కానేరవో అట్లే అను వారి మత మిప్పుడు నిరసింపబడుచున్నది.

ఇది ఘటము అని, ఇది పటము అని యిట్లు ప్రత్యక్షముగ బాహ్యపదార్థములు స్పష్టముగ భాసించుచున్నవి గనుక బాహ్య వస్తువులకు అభావము (అనగా బాహ్యవస్తువులు లేనే లేవు.) అని నిశ్చయింప శక్యము కాదు. ప్రత్యక్షముగ వస్తు ఉపలభ్యమానమగుచుండ ఇది లేనిది యని యపలపించుట యుక్తము కాదు.

కిం-

## 29. సూ : వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్

వివృతిః :- స్వప్నాదిబోధవత్ జాగరితగోచరా అపి ఘట పటాది బోధాః వినైవ బాహ్య మర్థం భవేయుః-ప్రత్యయత్వావిశేషా దిత్యాది వదన్తి విజ్ఞానవాదినః — ( విజ్ఞానమాత్రాస్తిత్వవాదినో యోగాచారాః) తన్మత మత్ర నిరాక్రియతే-స్వప్నాదివత్=స్వప్న, గంధర్వనగర, శుక్తిరజతాది, ప్రత్యయవత్—జాగ్రత్ప్రత్యయా అపి - న=బాహ్యార్థాలంబనా న భవన్తీతి వక్తుం న యుక్తం-కుతః? వైధర్మ్యాత్=స్వప్నజాగరితయో ర్బాధితవిషయత్వ—అబాధిత విషయత్వరూపస్య వైషమ్యస్య సత్వాత్—స్వప్నదృష్టం వస్తు బాధ్యతే ప్రబోధే జాతే సతి-నైవం జాగ్రద్దృష్టం వస్తు బాధ్యతే— దినాంతరే పురుషాన్తరే చాప్యుపలభ్యమానత్వాత్ — ఏవ మస్తి వైషమ్య మితి-వస్తుతస్తు-స్వాప్నికా అపి బోధా బాహ్యార్థాలంబనా ఇతి నాస్మాభి రంగీక్రియతే—తత్రాపి ప్రాతిభాసికానా మర్థానాం సత్వాంగీకారాత్-బాహ్యార్థానా మభావే ఘటజ్ఞానం పటజ్ఞాన మితి జ్ఞానవైచిత్ర్యం నోపపద్యేత ఇతి సూత్రద్వయస్యార్థః.

వివరణము :- విజ్ఞానమాత్రాస్తిత్వవాదులు యోగాచారులు. జాగ్రదవస్థయందలి తత్తద్జ్ఞానములు జ్ఞానవ్యతిరిక్త జ్ఞేయములు కలవి కావు, స్వప్నావస్థయందలి జ్ఞానములవలె నవియును జ్ఞానములే కనుక అను వారి మత మిచట నిరాకరింపబడుచున్నది

స్వప్న - గంధర్వనగర - శుక్తిరజతాది జ్ఞానములవలె జాగ్రదవస్థయందలి జ్ఞానములును బాహ్యమగు అర్థము=వస్తువు ఆలంబనముగా కలవి కావు అని యనుట యుక్తము కాదు. ఏల యన ? స్వప్నాదులకును—జాగ్రత్తునకును సాదృశ్యము లేదు. వైషమ్యము (వైధర్మ్యము) కలదు కనుక-స్వప్నములో గ్రహింపబడిన వస్తువు ప్రబోధము=జాగ్రతము రాగా బాధింపబడుచున్నది. అనగా ఇది అసత్యము=లేనిదియని నిశ్చయింపబడుచున్నది.

జాగరమున గ్రహింపబడిన వస్తు వట్లు బాధింపబడుటలేదు. ఆ వస్తువు దినాంతరము నను స్వేతరపురుషులకును ప్రత్యక్షముగ సత్తై గ్రహింపబడుచున్నది. ఇట్లు స్వప్న జాగ్రద్బోధలకు బాధితార్థకత్వా బాధితార్థకత్వ రూపవైధర్మ్యము స్పష్టముగ కానవచ్చుచున్నది. వస్తుతత్త్వమును విచారించిచూడ స్వాప్నిక జ్ఞానములును బాహ్యార్థ సంబంధములేనివి యని మే మంగీక రించము. స్వప్నములయందు ప్రాతి భాసిక పదార్థము లుండునని, అవి తద్జ్ఞానాలంబనము కాగలవనియును మే మంగీక రింతుము—బాహ్యపదార్థములే లేక యున్న ఘట జ్ఞానము అని-పటజ్ఞానము అని—యిట్లు జ్ఞానములయందు వైచిత్ర్యము వైవిధ్యము ఉపపన్నము కానేరదని పై రెండు సూత్రములు సారాంశము.

## 30. సూ : న భావోఽ నుపలబ్ధేః

వివృతిః :- అయం ఘటః—అయం పట ఇత్యాది వ్యవహారః న బాహ్య పదార్థ సద్భావనిబన్ధనః—కింతు జ్ఞానవైచిత్ర్యనిబన్ధన ఏవ—జ్ఞానవైచిత్ర్యం చ వాసనావైచిత్ర్యా దితి యోగాచారై రుచ్యతే—తన్మత మిదానీం నిరాక్రియతే-న-భావః = వాసనానాం భావ ఏవ నాస్తి - కుతః ? అనుపలబ్ధేః = తత్పక్షే బాహ్యార్థానా మను పలంభాత్ - వినానుభవం కథం వాసనా = సంస్కారః ఉత్పద్యేత - అర్థాభావేపి వాసనా భవన్తీ త్యనుపపన్నం - అనుపలబ్ధం చ - యద్వా - భావః = వాసనానాం సత్తా = స్థితిః - న = న సంభవతి- కుతః ? అనుపలబ్ధేః = వాసనాశ్రయస్య స్థిరస్య కస్యచిదపి, తన్మతే అనుపలంభాత్ -

వివరణము :- ఇది ఘటమని, ఇది పటమని యిట్లు చేయబడుచున్న వివిధ వ్యవహారముల వైచిత్ర్యమునుబట్టి బాహ్య పదార్థములు కలవని (అవి భావపదార్థములని) చెప్పనవసరము లేదు. ఆ వ్యవహార భేదము జ్ఞానవైచిత్ర్య ప్రయుక్తము. జ్ఞాన

వైచిత్ర్యమును వాసనా (సంస్కార) వైచిత్ర్యమును బట్టి యేర్పడు చుండునని యోగాచారులు సిద్ధయింతురు. ఆ మత మిచట నిరాకరింపబడుచున్నది.

వాసన లనునవి ఈ మతములో సంభవించనేరవు. ఏల యన? బాహ్యపదార్థములు లేనే లేవు గనుక, ఆ పదార్థములను గూర్చిన అనుభవము కలుగు నవకాశము లేదు అనుభవము కలుగకున్న వాసనలు = సంస్కారము లెట్లు పుట్టగలవు? వస్తువులు లేకున్నను తదనుభవములు గాని, తత్సంస్కారములు గాని యేర్పడగలవనునది—అనుపపన్నమును, అననుభూతచర మును. ఈ సూత్రమునకు మరియొక విధమగు వ్యాఖ్యానము :- వాసనలకు భావము=సత్త=ఉనికి సంభవించనేరదు. ఏల యన? ఆ వాసనలకు=సంస్కారములకు ఆశ్రయమగు స్థిరమగు వ్యక్తి (ఏ వస్తువైనను) వారి మతములో లేదు గాన—

## 31. సూ : క్షణికత్వా చ్చ

వివృతిః :- అహ మహ మితి సంతత మనువర్తమానా యా విజ్ఞాన పరంపరా సా ఆలయవిజ్ఞానశబ్దే నోచ్యతే. తదేవ వాసనాశ్రయ మితి తే పరికల్పయన్తి—అథాపి స పక్షో నోపపద్యత ఇత్యుచ్యతే— క్షణికత్వాత్ – చ=తస్యాలయ విజ్ఞాన స్యాపి క్షణికత్వాత్, స్థాయిత్వా నభ్యుపగమాత్, స న వాసనానా మాశ్రయో భవితు మర్హతి—ఏవం సౌత్రాంతిక, వైభాషిక, యోగాచారాణాది పక్షా నిరస్తాః—ఏతాభి రేవోపపత్తిభి ర్మాధ్యమికానాం పక్షోపి నిరస్త ఏవ—

వివరణము :- అహం — అహం = నేను—నేను అని సర్వజనులకును నిరంతరము ననువర్తించుచున్న జ్ఞాన పరంపర ఆలయ విజ్ఞానమని వీరి మతములో వ్యవహరింపబడుచుండును. అదియే వాసనల కాశ్రయమని వారందురు. అట్లున్నను ఆ పక్ష ముపపత్తి లేనిదియే అని యిచట చెప్పబడుచున్నది.

ఆలయ విజ్ఞానమును క్షణికమే అని వారనిరి. దానికిని స్థాయిత్వమును = స్థిరత నంగీకరించి యుండలేదు. కాన నా విజ్ఞాన పరంపర వాసనలకు = సంస్కారముల కాశ్రయము కాజాలదు. ఇట్లు సౌత్రాంతిక వైభాషిక, యోగాచారుల పక్షములు నిరసింపబడినవి. ఈ యుక్తులతోడనే మాధ్యమికుల పక్షమును నిరసింపబడినది కాగలదు.

## 32. సూ : సర్వథాఽనుపపత్తేః

**వివృతిః :–** సర్వథా=సర్వప్రకారే ణాప్యాలోచ్యమానే అను పపత్తేః=కస్యా అప్యుపపత్తే రత్రాభావాత్–బౌద్ధానా మిదం దర్శనం శ్రేయస్కామై ర్నాదరణీయ మితి—

**వివరణము :–** సర్వవిధములుగ పరిశీలించినను (ఎన్ని విధములుగ పరిశీలించినను) ఈ బౌద్ధుల దర్శనములో ఏ ఒక్క యుక్తియు నుచితమైనది లేదుగాన నీ దర్శనము శ్రేయస్సును వాంఛించువారిచే నాదరింపదగినది కాదని సారాంశము.

ఏకస్మి న్నసంభవాధికరణమ్ – 6

## 33. సూ : నైకస్మి న్నసంభవాత్

**వివృతిః :–** అర్హన్తం భగవన్తం యే మన్యన్తేత అర్హతాః– జైనా—ఇతి, దిగంబరా ఇతి చ తే వ్యవహ్రియన్తే–తే ఏవం కథయన్తి—జీవ—అజీవ–ఆస్రవ–సంవర—నిర్జర—బన్ధ–మోక్షా ఇతి పదార్థా స్సప్తేతి—తే హి సప్తాపి పదార్థాన్ స్యాదస్తి—స్యాన్నాస్తీత్యాది సప్తభంగీ నయేన యోజయిత్వా వ్యవస్థాపయన్తి–ఏవం సతి అస్తిత్వ నాస్తిత్వ రూప విరుద్ధ ధర్మసమావేశాత్సర్వేపి పదార్థా అనైకాంతికాః–అనిర్ధారితస్వరూపా ఏవ భవన్తి. ఇతి. తేషాం మత మిదానీం నిరాక్రియతే–న=అర్హతం మతం న యుక్తం–కుతః? ఏకస్మిన్=జీవాది పదార్థే ష్వేకస్మి న్నపి ధర్మిణి అసంభవాత్= సత్వాసత్వయో ర్విరుద్ధయో ర్ధర్మయో రసంభవాత్–

వివరణము :- "అర్హన్" అను నొక మహాత్ముడు గలడు. ఆతనిని భగవంతుడుగా తలంచువారు ఆర్హతులు- వారికి జైనులని, దిగంబరులనియు వ్యవహారము కలదు. వారిట్లు చెప్పుదురు. జీవ - అజీవ - ఆస్రవ — సంవర — నిర్జర — బన్ధ మోక్షములను సంజ్ఞలు కలిగి పదార్థము లేడు విధములుగ నున్నవని యందురు. వారు సద్వాదులు — అసద్వాదులు — సదసద్వాదులు మొదలగు తమకు ప్రతిపక్షులైన సప్తవిధములుగ నున్న ప్రతివాదులకు ప్రత్యుత్తరముల నిచ్చుచు తమ శాస్త్రములోని పదార్థములను "స్యాదస్తి-స్యాన్నాస్తి" ఈ మొదలగు సప్త భంగీ న్యాయమును యోజనముచేసి వ్యవస్థాపనము చేయుదురు. జీవాది సమస్త పదార్థములును స్యాదస్తి—స్యాన్నాస్తి (స్యాత్ అను పదమునకు ఈషత్ అని అర్థము — అనగా కొంచెమని. ఒకవిధముగ జూచిన అని దాని భావము — ఒకవిధముగ జూచిన ఇది కలదని స్యాదస్తి అను న్యాయమున కర్థము - ఒకవిధముగ జూచిన లేనిదియని స్యాన్నాస్తి యను న్యాయమున కర్థము-) మొదలగు సప్తభంగి న్యాయముతో యోజన చేయబడగా వానియందు అస్తిత్వ, నాస్తిత్వరూప విరుద్ధధర్మ సమావేశ మేర్పడుచున్నది. కాన జీవాజీవాది పదార్థము లన్నియు అనైకాంతికములు — అనిర్ధారిత స్వరూపము కలవియే అనియు వారి మతము. ఆ మత మిచట నిరాకరింపబడుచున్నది.

అర్హతమతము యుక్తిసంపన్నము కాదు. ఏల యన ? జీవాది పదార్థములలో నే ఒక్క ధర్మి=పదార్థము నందును పరస్పర విరుద్ధములగు సత్త్వాసత్త్వరూప ధర్మములు సంభవించవు గనుక —

## 34. సూ : ఏవం చాత్మా కార్త్స్న్యమ్

**వివృతిః :-** దేహపరిమాణ ఏవాత్మేత్యార్హతా మన్యన్తే — ఏవం — చ=యథా ఏకస్మిన్ ధర్మిణి విరుద్ధధర్మాసంభవో దోష-స్తద్వత్-

ఆత్మాకార్త్స్న్యం = జీవాత్మనః అకార్త్స్న్యం = శరీర సమాన పరిమాణత్వం=పరిచ్ఛిన్నత్వ మిత్యపరో దోష ఏతస్మిన్మతే భవతి. పరిచ్ఛిన్నత్వే చ ఘటాదివ దనిత్యత్వ మాత్మనః ప్రసజ్యేత-కించ శరీరాణా మవవస్థిత (అనియత) పరిమాణత్వాత్ మనుష్యశరీరే వర్తనదశాయాం మనుష్య శరీరపరిమాణో జీవః కేనచిత్కర్మణా గజశరీరం ప్రాప్తో న తచ్ఛరీరం కృత్స్నం వ్యాప్నుయాత్-పిపీలికా శరీరం ప్రాప్నువన్న తచ్ఛరీరే సంమీయేత-తస్మా జ్జీవస్య శరీర పరిమాణత్వ మయుక్తం—

వివరణము :- ఆర్హతులు దేహ పరిమాణ సమాన పరిమాణము కలది ఆత్మవస్తువు అని యందురు.

ఈ మతమున, ఒకే పదార్థమునందు సత్త్వాసత్త్వరూప విరుద్ధ ధర్మములయొక్క ప్రసంగము ఎట్లు దోషమో అట్లే జీవాత్మకు అకార్త్స్న్యము=శరీర సమాన పరిమాణత్వము అనగా పరిచ్ఛిన్నత్వమను మరియొక దోషమును సంభవించును. పరిచ్ఛిన్నత్వము నంగీకరించిన ఘటాది పదార్థములకు వలె ఆత్మకు ననిత్యము ప్రసక్తమగును. మరియు శరీరము లనియత పరిమాణములు కనుక మనుష్యశరీరములో నున్నప్పుడు జీవుడు మనుష్య శరీర సమాన పరిమాణము కలవాడై యుండి తిరిగి ఏదో ఒక కర్మవిశేషముచేత గజశరీరమును పొందగా నా శరీరము నా జీవుడు పూర్ణముగా వ్యాపించలేకపోవును. చీమ దేహమును పొందినచో నా శరీరమున నా జీవుడు ఇమిడియుండలేక పోవును. కాన జీవుడు శరీర సమాన పరిమాణము కలవాడని యనుట యుక్తము కాదు.

## 35. సూ : న చ పర్యాయా దప్యవిరోధో వికారాదిభ్యః

వివృతిః :- పర్యాయాత్-అపి=అవయవోపగమాపగమాత్మకా దపి న-చ అవిరోధః=జీవస్య తత్తచ్ఛరీర సమాన పరిమాణత్వే మవిరుద్ధ మితి వక్తుం న శక్యతే—పిపీలికాదేహం ప్రవిష్టస్య జీవస్య

కేషాంచి దవయవానాం ప్రాక్సతా మపగమా త్తచ్ఛరీర పరిమాణత్వం సంభవతి—హస్తిదేహం ప్రవిష్టస్య తు కేషాంచి దవయవానాం ప్రాగసతా ముపగమా త్తచ్ఛరీర పరిమాణత్వం సంభవతీతి న శక్యతే వక్తు మిత్యర్థః—కుతః ? వికారాదిభ్యః—అవయవోప గమాపగమాభ్యా మనిశ మాపూర్యమాణస్య అపక్షీయమాణస్య చ వికారాది దోష ప్రసంగాత్—విక్రియావత్త్వేచ చర్మాదివ దనిత్యత్వ ప్రసంగా చ్చ-కించ అనిత్యత్వే చాత్మనో బంధమోక్షాభ్యుపగమో బాధితో భవేత్— తస్మా చ్ఛరీరపరిమాణో జీవ ఇతి వచన మనుపపన్న మేవ—

వివరణము :- జీవునకు అల్పాధిక పరిమాణ దేహములను పొందుచున్నప్పుడు అవయవముల అపగమ, ఉపగమ రూప పర్యాయము వలన జీవునకు ఆ యా శరీరములతో సమాన పరిమాణత్వము సంభవించవచ్చును. విరోధము లేదు ; అని యనుటకును శక్యము కాదు. [చీమ దేహమును పొందిన జీవునకు పూర్వము తనకు గల అవయవములలోని కొన్ని అవయవములు లోపించిపోవుట వలన తచ్ఛరీర పరిమాణత్వము సంభవించును. గజదేహమును ప్రవేశించిన జీవునకు పూర్వము తనకు లేని అవయవములు వచ్చి చేరుటవలన తచ్ఛరీర పరిమాణత్వము సంభవించునని యనుటకు వీలులేదని యర్థము.] ఏల యన ? ఆ యా దేహములను పొందుచు నెల్లప్పు డిట్లు అవయవముల రాకపోకలతో పూరించబడుచు-కృశించుచు నుండుననుచో జీవునకు వికారాది దోషములు ప్రసక్తము కాగలవు. వికారము= మార్పులు పొందు స్వభావము కలదన్నచో సంకోచ వికాసాది వికారములుగల చర్మాదులకువలె నాత్మకు అనిత్యత్వమును ప్రసక్తమగును. అనిత్యత్వ మేర్పడినచో నాత్మకు బంధమోక్షోప దేశములు వ్యర్థములు కాగలవు. ఆత్మ నశించువాడగుచో మోక్ష పురుషార్థమున కాశ్రయ మెవడు కాగలడు ? కాన శరీర సమాన పరిమాణము కలవాడు జీవుడని యనుట అనుపపన్నము.

## 36. సూ : అన్త్యావస్థితే శ్చోభయనిత్యత్వా దవిశేషః

**వివృతిః :-** చ=అపి చ అన్త్యావస్థితేః = అన్త్యస్యావస్థితి రన్త్యావస్థితిః—అన్త్యస్య = మోక్షావస్థాభావినో జీవపరిమాణస్య అవ స్థితేః = జైనశాస్త్రేషు నిత్యత్వాభ్యుపగమాత్ – తద్వత్ ఉభయ నిత్యత్వాత్ = ఉభయో ర్నిత్యత్వ ముభయ నిత్యత్వం – ఉభయో రాద్యమధ్యమ మయో రపి జీవపరిమాణయో ర్నిత్యత్వప్రసంగాత్ – **అవిశేషః**=అవయవోపచయాపచయరూప విశేషాభావ ఏవ ప్రసజ్యతే- తత శ్చైక శరీరపరిమాణతైవ స్యాత్—తస్మా దార్హతం మత మప్యనాదరణీయ మేవ శ్రేయస్కామై రితి—

**వివరణము :-** మరియు—జైనులు తమ శాస్త్రములో మోక్షావస్థను పొందు జీవునియొక్క పరిమాణ మేది కలదో అది నిత్యమని యంగీకరించిరి. అట్లే ఆద్యమధ్యము జీవపరిమాణము లకును నిత్యత్వము ప్రసక్తము కాగలదు గాన ఆద్యమధ్యమాంత్య పరిమాణములకును **అవిశేషము** సామ్యము=అవయవాపచయోప చయ రూపవిశేషాభావము ప్రసక్తము కాగలదు. ఆ పరిమాణము మాత్రము నిత్యమనుటలో విశేష ప్రమాణ మేదియును లేదు గాన. అంత ఏక శరీర పరిమాణవత్త్వమే సార్వత్రికము గాన స్వల్పాధిక శరీరప్రాప్తి జీవునకు సంభవించనేరదు. కాన నార్హత మతమును ఉపపత్తి రహితమగుటచే శ్రేయస్కాముల కాదర ణీయము కాదు.

### పత్యధికరణమ్ – 7

## 37. సూ : పత్యు రసామంజస్యాత్

**వివృతిః :-** పూర్వాధ్యాయే ప్రకృతి శ్చ ప్రతిజ్ఞా దృష్టాన్తాను పరోధా దిత్యత్ర నిమిత్తకారణ ముపాదానకారణం చ పరమేశ్వర ఇత్యుపపాదితం శ్రుతిప్రమాణబలాత్. తదసహమానా స్సాంఖ్యయోగ వ్యపాశ్రయా మాహేశ్వరాదయః కేచి త్ప్రధానపురుషయో రధిష్ఠాతా కేవలం నిమిత్తకారణ మేవ పరమేశ్వరః—ఇతరేతర విలక్షణాః

ప్రధాన పురుషేశ్వరా ఇత్యాది మహేశ్వర ప్రోక్తాగమానుసారిణ స్సన్తి వదన్తి—తే చ మాహేశ్వరాః—శైవా ఇతి-పాశుపతా ఇతి—కారుణిక సిద్ధాన్తిన ఇతి—కాపాలికా ఇతి చతుర్విధాః— తే హి కార్య, కారణ, విధి, యోగ, దుఃఖాన్తా, ఇతి పంచ పదార్థాః పశు (జీవ) పాశమోచ నాయ పశుపతి నేశ్వరే ణోపదిష్టా ఇతి చ వదన్తి—తేషాం మత మిదానీం ప్రతిషిద్ధ్యతే. పత్యుః=ఈశ్వరస్య జగదుపాదాన ప్రధానాది ప్రేరకత్వేన జగత్ప్రతి నిమిత్తకారణ మాత్రత్వం నోపపద్యతే— కుతః ? అసామంజస్యాత్=అయుక్తత్వాత్=పాశుపతా అనుమానే నేశ్వరం ప్రసాధ్య ప్రధానపురుషయో రధిష్ఠాతృత్వేన జగత్కారణతా ముపవర్ణయన్తి—తదేత దయుక్తం. హీనమధ్యమోత్తమ భావేన ప్రాణిభేదాన్ విదధత ఈశ్వరస్య రాగద్వేషాదిదోషప్రసక్తే రస్మదాదివ దనీశ్వర త్వప్రసంగా దిత్యర్థః—అస్మాకం తు శ్రుత్యనుసారిత్వా దనిర్వచనీయవాదిత్వా చ్చ న దోష ఇతి భావః—

వివరణము :- పూర్వాధ్యాయపు చివరి భాగములో "ప్రకృతి శ్చ ప్రతిజ్ఞా...." అను సూత్రములో పరమాత్మ ప్రపంచమునుగూర్చి నిమిత్తకారణమును, ఉపాదానకారణమును అని శ్రుతి ప్రమాణ బలముతో ప్రతిపాదింపబడినది. ఈ యంశము నంగీకరింపనివారై సాంఖ్యదర్శన యోగదర్శనముల సహకార ముతో మాహేశ్వరులు మొదలగు వారు కొంద రిట్లనుచున్నారు. పరమాత్మ ప్రధాన పురుషతత్త్వములకు ప్రేరకుడు ప్రపంచమును గూర్చి నిమిత్తకారణమే గాని ఉపాదాన కారణము కాదు. ప్రధానము, పురుషుడు=ఆత్మ, పరమాత్మ=పరమేశ్వరుడు నను నీ ముగ్గురును పరస్పరము అత్యంత విలక్షణులు. మహేశ్వర ప్రోక్తాగమము ననుసరించినవారై యిట్లు ప్రతిపాదించుచున్నారు. ఈ మాహేశ్వరులు శైవులని-పాశుపతులని-కారుణిక సిద్ధాంతు లని—కాపాలికులని—నాలుగు విధములుగ నున్నారు వీరంద రును మాహేశ్వరాగమానుయాయులే గాన మాహేశ్వరులని చెప్పబడుదురు. వారు కార్యము-కారణము- విధి-యోగము—

దుఃఖాంతము అను ఐదు పదార్థములు పరమేశ్వరునిచేత పశు (జీవ) పాశవిమోచనముకొరకు ఉపదిష్టములైనవి యనియు చెప్పు చున్నారు. వారి మత మిచట నిరాకరింపబడుచున్నది.

పరమేశ్వరుడు ప్రధానాది తత్త్వములకు ప్రేరకుడు. కాన జగత్తులగూర్చి నిమిత్తకారణమే కాని ఉపాదాన కారణము కాదని యనుట ఉపపన్నము కాదు. ఏల యన ? అసమంజసము = అయుక్తము కనుక. పాశుపతులు అనుమాన ప్రమాణబలముతో పరమేశ్వరుడు కలడని సాధించి ఆ పరమేశ్వరునకు ప్రధాన పురుష ప్రేరకత్వము నంగీకరించి జగత్కారణత్వమును వర్ణించిరి. అట్లనుట యుక్తము కాదు. జీవులను కొందరను హీనులగను—మరికొందరను మధ్యములుగను—మరి కొందరను ఉత్తములుగను నిట్లు విషమముగ నిర్మాణము చేయుచున్నవాడు పరమేశ్వరుడన్నచో రాగద్వేషాది దోషములు కలవాడు పరమేశ్వరుడని యేర్పడును. అట్లగుచో పరమేశ్వరునకును జీవులకువలె అనీశ్వరత్వము ప్రసక్తము కాగలదని యర్థము. అద్వైతవాదులకైతే యీ దోషము ప్రసక్తము కాదు. వారి వాదము ప్రమాణ మూర్ధన్యమగు శ్రుత్యనుసారి గనుకనున్నూ—మరియు సృష్టి అనిర్వచనీయము మిథ్యా భూతము నని వీరి నిర్ణయము గాననూ—అని తెలియదగును—

## 38. సూ : సంబన్ధానుపపత్తేశ్చ

**వివృతిః :—** ప్రధానాది ప్రేరకత్వ మీశ్వర స్యోక్తం—తచ్చ ప్రేరకత్వం ప్రేర్యప్రేరకయో స్సత్యేవ సంబన్ధే ఉపపద్యతే—నా సంబద్ధస్య-సంబన్ధ స్తు తయో ర్నోపపద్యత ఇత్యుచ్యతే-సంబన్ధాను పపత్తేః—చ=తన్మతే ప్రధానపురుషయో రీశ్వరస్య చ త్రయాణా మప సర్వగతత్వాత్, నిరవయవత్వా చ్చ సంయోగసంబన్ధో నో పపద్యతే—ఏవం—కార్యకారణ రూపత్వాభావా త్తేషాం ధర్మధర్మి

భావోఽపి నాస్తీతి సమవాయసంబన్ధో వా నోపపద్యత ఇతి హేతో రసమంజస మేత ద్దర్శనం - అస్మాకం తు మతే అవిద్యాప్రేరక ప్ర మీశ్వరస్య కల్పితతాదాత్మ్యసంబన్ధే నోపపద్యత ఇత్య దోషః—

వివరణము :- పరమేశ్వరుడు ప్రధానాది ప్రేరకుడని చెప్పబడినది. ప్రేరకత్వమనునది ప్రేరక ప్రేర్యులకు సంబన్ధ మున్నప్పుడే ఉపపన్నము కాగలదు గాని సంబంధము లేకున్నచో ఉపపన్నము కానేరదు. ప్రధాన పరమేశ్వరుల కట్టి సంబంధము సంపన్నము కాదని యిచట ప్రతిపాదింపబడుచున్నది.

వారు ప్రధానము పురుషుడు=ఆత్మ—పరమేశ్వరుడు నను నీ మూడు తత్త్వములును సర్వగతములని, నిరవయవములని యందురు. కాన నచట సంయోగమను సంబంధము కుదరదు. సావయవ ద్రవ్యములకే సంయోగ సంబంధము సంభవించును. మరియు ఈ మూడును కార్యకారణ రూపములు కాదు గాన సమవాయ సంబంధమును నచట సంభవించదు. ధర్మ ధర్మి భావమున్నప్పుడును సమవాయ సంబంధము సంభవించును. ఇచట నట్టి భావము లేదు గదా. సంబంధము లేదు గనుక ప్రేర్యప్రేరక భావము ప్రధాన పురుషేశ్వరులకు సంభవించదు. కాన నీ దర్శన మసమంజసము. మా మతములో పరమేశ్వరునకు అవిద్యాకల్పిత తాదాత్మ్య సంబంధమును పురస్కరించుకొని అవిద్యా ప్రేరకత్వము ఉపపన్నమగును గాన దోషము లేదు.

## 39. సూ : అధిష్ఠానానుపపత్తేశ్చ

వివృతిః :- అధిష్ఠానానుపపత్తేః - చ= అధిష్ఠానస్య =ప్రేర ణాయాః - అనుపపత్తేః - రూపాదిరహితత్వా దప్రత్యక్షస్య ప్రధాన స్యేశ్వర ప్రేర్యత్వం నోపపద్యతే - లోకే కులాలాదిః రూపాదిరహితం వస్తు న క్వాపి ప్రేరయన్ దృష్టః - అతోపీదం దర్శన మసమంజసం- అస్మాకం తు నాస్తి దృష్టాన్తాపేక్షా. శ్రుత్యేకశరణత్వా దితి భావః -

**వివరణము :_** అధిష్ఠానమనగా ప్రేరణము ప్రధానము రూప రహితము గాన ప్రత్యక్షగమ్యము=ఇంద్రియగ్రాహ్యము కాని పదార్థము. అట్టి ప్రధానము సృష్ట్యర్థ మీశ్వరునిచే ప్రేరేపింపబడుచున్నది యనుట యుక్తము కాదు. లోకమున నెవ్వడు=కుమ్మరి గాని మరి యే వ్యక్తిగాని రూపరహితమైన ప్రత్యక్షాగోచరమగు పదార్థమును కార్యార్థము ప్రేరణచేయుట కానవచ్చుటలేదు. కావున ఈ దర్శన మసమంజసమని తెలియ దగును. మా సిద్ధాంతములో మాకు దృష్టాంతాపేక్ష లేదు. మేము శ్రుతిమాత్ర శరణ్యులము గాన నని భావము.

## 40. సూ : కరణవచ్చే న్న భోగాదిభ్యః

**వివృతిః :_** కరణవత్ _ చేత్=యథా చక్షురాదికం కరణ గ్రామం రూపాదిహీన మపి పురుషేణ=జీవేన ప్రేర్యమాణం దృష్టం_ తథా ప్రధాన మపీతి చేత్ _ న=తథా ఈశ్వరస్య ప్రధానప్రేరకత్వం నోపపద్యతే_కుతః? భోగాదిభ్యః=సుఖదుఃఖానుభవాదిభ్యో హేతుభ్యః పురుషస్య=జీవస్య చక్షురాదికరణాధిష్ఠితత్వం సంభవతి. ఈశ్వరస్య త్వాప్తకామత్వా న్నిత్యతృప్తత్వా ద్భోగాద్యభావేన ప్రధానాద్యధిష్ఠితత్వం న సంభవతి _ ఈశ్వరస్యాపి భోగా ద్యభ్యుపగమే అనీశ్వరత్వ ప్రసంగః _

**వివరణము :_** చక్షురాదీంద్రియ సముదాయము రూపాది రహిత మైననూ—ప్రత్యక్షయోగ్యము కాకున్ననూ—జీవులచే దర్శనాది వ్యాపారములయందు ప్రేరేపింపబడినదియై కానవచ్చు చున్నది అట్లే ప్రధానమును ఈశ్వరప్రేరితము కారాదా అనుచో అట్లు ఈశ్వరునకు ప్రధాన ప్రేరకత్వము సంభవించనేరదు. ఏల యన? సుఖదుఃఖానుభవాది హేతువులను బట్టి జీవునకు ఇంద్రియప్రేరకత్వము సంభవించవచ్చును. అనగా ఇంద్రియాదులు తదధిష్ఠాతయగు జీవునకు భోగసాధనములు గాన తత్ప్రేర్యత్వము చక్షురాదుల కంగీకరింపబడుచున్నది ఇట్లే

ప్రధానమునకు ఈశ్వర ప్రేర్యత్వ మంగీకరించుచో నది ఈశ్వర భోగసాధనమని చెప్పి నట్లగును. ఈశ్వరుడు నిత్యతృప్తుడు, అప్తకాముడు గాన భోగప్రసక్తి ఈశ్వరునకు లేదు. కాన ప్రధానమునకు తత్ప్రేర్యత్వముగాని, ఈశ్వరునకు తత్ప్రేరకత్వముగాని సంభవించదు. ఈశ్వరునకును జీవులకువలె భోగము నంగీకరించిన ఈశ్వరత్వమే లుప్తము కాగలదు.

## 41. సూ : అంతవత్త్వ మసర్వజ్ఞతా వా

వివృతిః :- మాహేశ్వరా హీశ్వరస్య సర్వజ్ఞత్వం ప్రధాన పురుషేశ్వరాణా మనన్తత్వం చాభ్యుపగచ్ఛన్తి - తత్ర ప్రధాన పురుషయో రాత్మన శ్చేయత్తా ఈశ్వరేణ జ్ఞాయతే న వేతి వికల్ప్య తన్మతే అసామంజస్యం నిరూప్యతే - అంతవత్త్వం = ఈశ్వర స్తా మియత్తాం జానాతీత్యుక్తే తేషాం ప్రధాన పురుషేశ్వరాణా మన్తవత్త్వం స్యాత్ - అసర్వజ్ఞతా - వా=ఈశ్వరో న జానాతీత్యుక్తే తస్య అసర్వజ్ఞత్వం వా స్యాత్ - తస్మా న్మాహేశ్వరం మత మసమంజస మేవేతి -

వివరణము :- మాహేశ్వరులు పరమేశ్వరుడు సర్వజ్ఞుడని, ప్రధాన పురుషేశ్వరులు అనంత స్వరూపులని (ఇయత్తా రహితు లని) అంగీకరించి యుండిరి. ప్రధాన—పురుషుల యొక్కయు తనయొక్కయు ఇయత్తను = పరిమితిని ఈశ్వరుడు గుర్తించుచున్నాడా ? లేదా అని రెండుగ వికల్పించి ఆ మతములోని అసామంజస్య మిచట నిరూపింపబడుచున్నది.

ఈశ్వరుడు ప్రధాన పురుషేశ్వరులకు సంబంధించిన ఇయత్తను=పరిమితిని గ్రహించుచున్నాడని యన్నచో వారికి అంతవత్త్వము—పరిచ్ఛిన్నత్వమును, గ్రహించుటలేదు అని యన్నచో నీశ్వరునకు అసర్వజ్ఞత్వము సంభవించగలదు. కాన నీ మాహేశ్వరమత మసమంజసమైనది యని తెలియదగును.

## ఉత్పత్త్యధికరణమ్ - 8

### 42. సూ : ఉత్పత్త్యసంభవాత్

వివృతిః :- ఉత్పత్త్య సంభవాత్ = పాంచరాత్రాగమాను సారిణాం భాగవతానాం మత మిదానీం నిరాక్రియతే - ఇత్థం పాంచ రాత్రికా మన్యన్తే - భగవా నేకో వాసుదేవో నిరంజనో జ్ఞానరూపః పరమార్థత త్త్వం - స జగత ఉపాదానం, నిమిత్తం చ - తస్మా చ్చ వాసుదేవా త్సంకర్షణాఖ్యో జీవో జాయతే-తస్మా త్ప్రద్యుమ్నాఖ్యం మనో జాయతే - తస్మా దనిరుద్ధాఖ్యోఽహంకారో జాయతే ఇతి - సంకర్షణాదీనాం భగవాన్ వాసుదేవః పరాప్రకృతి రితి చ - త మిత్థం భూతం భగవన్త మభిగమనోపాదా నేజ్యాస్వాధ్యాయయోగై ర్వర్షశత మిష్ట్వా క్షీణక్లేశా భగవన్త మేవ ప్రతిపద్యన్తే ఇతి చైవ మాగ. యదత్ర భగవా నేవ జగత ఉపాదాన కారణం నిమిత్త కారణం చేత్యుక్తం తన్న నిరాక్రియతే; శ్రుతిసమ్మతత్వా త్తదంశస్య. ఏవ మేవ తస్య భగవతోఽభిగమనాదిలక్షణ మారాధన మజస్ర మనన్య చిత్తతయాఽభిప్రేయతే - తదపి న ప్రతిషిద్ధ్యతే - శ్రుతిస్మృత్యో రీశ్వర ప్రణిధానస్య ప్రసిద్ధత్వాత్ - యత్తు వాసుదేవా త్సంకర్షణో నామ జీవో జాయత్తే ఇత్యుక్తం తదయుక్త మితీదానీం ప్రత్యుచ్యతే - ఉత్పత్త్య సంభవాత్=జీవస్య నిత్యత్వే నోత్పత్తే రసంబవాత్ - ఉత్పత్తిమత్త్వే జీవస్య అనిత్యత్వం స్యాత్ - అనిత్యత్వే తస్య భగవత్ప్రాప్తిలక్షణో మోక్షః కస్య స్యాత్ ?

వివరణము :- పాంచరాత్రాగమము ననుసరించు భాగవతుల మత మిపుడు నిరాకరింపబడుచున్నది.

పాంచరాత్రాగమము వారిట్లు తలంచుచున్నారు. జ్ఞాన స్వరూపుడు. నిరంజనుడు-భగవంతుడు నగు వాసుదేవు డొక్కడే పరమార్థతత్త్వము—అతడు జగములగూర్చి ఉపాదానకారణము-నిమిత్తకారణముగూడనై యున్నాడు. ఆ వాసుదేవుని నుండి సంకర్షణాఖ్య వ్యూహరూపుడగు జీవు డుదయించుచున్నాడు. ఆతనినుండి ప్రద్యుమ్నాఖ్య వ్యూహరూపమగు మనస్సు పుట్టు

చున్నది. ప్రద్యుమ్నునినుండి అనిరుద్ధాఖ్య వ్యూహ రూపమగు అహంకారము పుట్టుచున్నది అని. సంకర్షణాదుల కందరకు భగవానుడగు వాసుదేవుడు పరాప్రకృతి యనియును - ఇట్టి ఆ భగవానుని అభిగమన - ఉపాదాన - ఇజ్యా - స్వాధ్యాయ యోగములతో బహుకాల మారాధించి సమస్త క్లేశములును ప్రక్షీణములు కాగా భక్తులగు పురుషులా భగవానునే పొందుదురు అనియును ప్రతిపాదించుచున్నారు. ఈ దర్శనము వారు ప్రతిపాదించు భగవానుడు ప్రపంచమునుగూర్చి నిమిత్తకారణమును, ఉపాదాన కారణమును అగునను నంశ మిచట నిరాకరింపబడుటలేదు ఆ యంశము శ్రుతిసమ్మతము కనుక - అట్లే అభిగమనాది రూపముగ ఆ భగవదారాధనము నిరంతరము ననన్య చిత్తముతో చేయదగినది యని చెప్పబడిన అంశమును నిరాకరింపబడుటలేదు. శ్రుతి స్మృత్యాది గ్రంథములలో ఈశ్వరప్రణిధానము కర్తవ్యముగా స్పష్టముగా ప్రతిపాదింపబడియున్నది గనుక - వాసుదేవుని నుండి సంకర్షణాఖ్య జీవుడు పుట్టుచున్నాడని చెప్పబడిన యంశము అయుక్తము గాన నిచట నా అంశము నిరాకరింపబడుచున్నది.

జీవుడు నిత్యుడు గాన అతనికి ఉత్పత్తి సంభవించదు. ఉత్పత్తి కలదన్నచో జీవున కనిత్యత్వము ప్రసక్తమగును - జీవుడనిత్యుడగుచో భగవత్ప్రాప్తిరూపమగు మోక్షము ఎవరికి కలుగగలదు ?

## 43. సూ : న చ కర్తుః కరణం

వివృతిః :- చ = అపిచ కర్తుః = జీవాత్ - సంకర్షణాఖ్యాత్ కరణం = ప్రద్యుమ్నాఖ్యం కరణ రూపం మనోపి న = నోత్పద్యతే - లోకే తథాఽ దర్శనాత్ - శ్రుత్యభావాచ్చ -

**వివరణము :-** కర్తృరూపమగు సంకర్షణాఖ్య జీవును నుండి కరణస్వరూపమగు ప్రద్యుమ్నాఖ్యమగు మనస్సు పుట్టునను

టయి సంభవించదు. కర్తనుండి కరణము = సాధనము పుట్టుట లోకములో నెచటను కానవచ్చుట లేదు. దృష్టాంతము లేదు గనుకను - అట్టి శ్రుతివాక్యము లేదు గనుకనున్నూ ఇట్లు నిశ్చయింపబడుచున్నది.

## 44. సూ : విజ్ఞానాదిభావే వా తదప్రతిషేధః

వివృతిః :- విజ్ఞానాదిభావే—వా=సంకర్షణాదీనా మపి వాసుదేవవద్విజ్ఞానైశ్వర్యతేజోబలవీర్యాదిగుణాదిభి రన్వితత్వాభ్యుపగమే-సర్వేషాం పరమాత్మత్వాభ్యుపగమే పీతి యావత్ తదప్రతిషేధః= తస్య ఉత్పత్త్యసంభవస్య పాంచరాత్రాగమాప్రామాణ్యసాధకస్య అప్రతిషేధ ఏవ ప్రాప్నోతి—సంకర్షణాదీనాం తుల్యధర్మత్వే నేశ్వరత్వావిశేషాత్ ఏకస్మాదన్యస్యోత్పత్త్యసంభవాత్ - అనేకేశ్వరత్వప్రసక్తిశ్చ స్యాత్—కించ సంకర్షణాదీనాం త్రయాణా మపి వాసుదేవతుల్యత్వే భగవా నేకఏవ వాసుదేవ ఇతి యస్తేషాం సిద్ధాన్తస్తస్య హానిః—ఇత్యాదయో దోషా ఏతన్మతే ప్రాదుర్భవన్తి—

వివరణము :- సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులను ముగ్గురును వాసుదేవుని వలె జ్ఞానైశ్వర్యశక్తి బలవీర్య తేజః ప్రభృతి ధర్మములతో నొప్పువారనియు, నిర్దోష నిరవద్య స్వరూపులనియు నంగీకరించినను=అందరు పరమాత్మ స్వరూపులే నని యంగీకరించినను వాసుదేవునినుండి సంకర్షణుడు - అతనినుండి ప్రద్యుమ్నుడు - అతనినుండి అనిరుద్ధుడు నుత్పన్నమయ్యెనని పాంచరాత్రాగమములో వర్ణింపబడిన ఉత్పత్తి సంభవించనదియే యగును. అనుపపన్నమగు నుత్పత్తని ప్రతిపాదించుటచే తదాగమము అప్రమాణము కాగలదు. మరియు సంకర్షణాదులందరు తుల్యజ్ఞాన తుల్యధర్మ తుల్యైశ్వర్యాదులు గలవారు గనుక నందరకు నీశ్వరత్వము సమానమే యగును. కాన వారిలో ఒకరినుండి మరియొకరు పుట్టుట సంభవించదు. అనేకేశరత్వ ప్రసక్తియు నేర్పడును. మరియు సంకర్షణాదులు

ముగ్గురును వాసుదేవ తుల్యులే యగుచో వాసుదేవుడొక్కడే భగవంతుడను వారి సిద్ధాంతమునకు హానియు కలుగును. ఇత్యాది దోషము లీ మతమున ప్రాదుర్భవించగలవు.

## 45. సూ : విప్రతిషేధాచ్చ

**వివృతిః :-** విప్రతిషేధాత్-చ-ఏతస్మిం ఛ్ఛాస్త్రే జ్ఞానైశ్వర్య శక్తి బలవీర్యతేజాంసి గుణాః—ఆత్మాన ఏవైతే భగవన్తో వాసుదేవా ఇత్యాది దర్శనాత్ గుణగుణిత్వాదికల్పనాదిరూపో విప్రతిషేధో బహుధోపలభ్యతే — ఏవం వేదవిప్రతిషేధ శ్చాత్రోపలభ్యతే — చతుర్షు వేదేష్వేవం శ్రేయః అలబ్ధ్వా శాండిల్య ఇదం శాస్త్ర మధీతవా నిత్యాది వేద నిందాదర్శనాత్ — తస్మా దసంగ తైషా కల్పనేతి సిద్ధమ్—

**ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితాయాం బ్రహ్మసూత్ర వివృతౌ ద్వితీయధ్యాయస్య - ద్వితీయః పాదః**

వివరణము :- ఈ శాస్త్రములో ఒకచోట జ్ఞానైశ్వర్య బలవీర్య తేజస్సులనునవి గుణములని—మరియొక స్థలమున ఆ పూర్వోక్త గుణములే వాసుదేవుడని యిట్లు ఒకనినే గుణత్వ గుణవత్వ కల్పనారూపమగు విరోధము బహువిధములుగ నుపలబ్ధ మగుచున్నది. ఇట్లే ఈ పాంచరాత్రాగమమున వేదవిప్రతిషేధ మును సంభవించుచున్నది. ఎట్లన నాలుగు వేదములయందు పరమ శ్రేయస్సును సాధింపగల్గు సాధనమును పొందలేక శాండిల్యు డీశాస్త్రము నధ్యయనము చేసెను అనియు_ఈ పాంచ రాత్ర తంత్రమునందలి ఒక్క అక్షరమును మాత్ర మధ్యయ నించినను అతడు నాల్గువేదముల నధ్యయనించినవానికంటె నధికుడు కాగలడు అనియు నిట్లు వేదనింద కానవచ్చుచున్నది_

కాన నీ పాంచరాత్రాగమ సిద్ధ భాగవత మతకల్పన మసంగత మని సిద్ధమగుచున్నది.

ఇట్లు శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర
విరచితమగు బ్రహ్మసూత్రార్థ వివరణమున
ద్వితీయాధ్యాయమున - ద్వితీయ పాదము ముగిసెను.

# ద్వితీయాధ్యాయస్య - తృతీయః పాదః

ఇతఃపరం పాదద్వయేన నానాశాఖాగతోత్పత్తివాక్యానాం, బ్రహ్మోపాదానత్వస్య చ విరోధః పరిహ్రియతే—తత్ర ప్రథమం ఆకాశస్యోత్పత్తి రస్తి నాస్తీతి చిన్త్యతే—

## వియ దధికరణమ్ - 1

### 1. సూ : న వియ దశ్రుతేః

**వివృతిః :-** వియత్ = ఆకాశం న = నోత్పద్యతే—కుతః ? అశ్రుతేః=ఛాన్దోగ్యే సృష్టిప్రతిపాదక ప్రకరణే ఆకాశస్యోత్పత్తే రశ్రవణాత్—

వివరణము :- ఇక మిగిలిన రెండు పాదములలో ఆ యా వేదశాఖలలో గోచరించుచున్న ఆకాశాది పదార్థముల ఉత్పత్తిని బోధించు వాక్యములకు సంబంధించిన విరోధమును, బ్రహ్మ ఉపాదాన కారణమను నంశమునకు సంబంధించిన విరోధమును పరిహరింపబడును. అందు ప్రథమమున ఆకాశమున కుత్పత్తి కలదా ? లేదా ? అని విచారింపబడుచున్నది.

ఆకాశమున కుత్పత్తి కలదనుట యుక్తము కాదు. ఏల యన ? ఛాందోగ్యోపనిషత్తులోని సృష్టి ప్రతిపాదక ప్రకరణములో ఆకాశమున కుత్పత్తి వర్ణింపబడియుండలేదు గనుక—

### 2. సూ : అస్తి తు

**వివృతిః :-** అస్తి—తు=ఆకాశ స్యోత్పత్తిప్రతిపాదికా శ్రుతి స్తు తైత్తిరీయశాఖాయా మస్త్యేవ— "తస్మా ద్వా ఏతస్మా దాత్మన ఆకాశ స్సంభూతః" ఇత్యేవంరూపా—ఏవం శ్రుత్యోర్ద్వయో ర్విరుద్ధార్థ ప్రతిపాదకత్వా దప్రామాణ్యమ్.

వివరణము :- తైత్తిరీయశాఖయందంతు "తస్మా ద్వా ఏతస్మా దాత్మన ఆకాశ స్సంభూతః" బ్రహ్మాభిన్నమగు నాత్మవస్తువు

నుండి ఆకాశ ముద్భవించెను అని ఆకాశమున కుత్పత్తిని వర్ణించు వాక్యము కలదు. ఇట్లు శ్రుతులు రెండును పరస్పర విరుద్ధముగ నుండుటచే ఈ శ్రుతివాక్యముల కప్రామాణ్యమును సిద్ధించును.

## 3. సూ : గౌణ్యసంభవాత్

**వివృతిః :—** ఆకాశస్య నిత్యత్వవాదినో వదన్తి — గౌణీ=ఆకాశ స్యోత్పత్తిప్రతిపాదికా శ్రుతిః—న ముఖ్యా—కింతు గౌణీ భవితు మర్హతి—కుతః ? అసంభవాత్=నిరవయవస్య హ్యాకాశస్య ఉత్పత్తి కారణసామగ్ర్యా స్సమవాయకారణాదే రభావాత్—ఉత్పత్తిమతాం హి పృథివ్యాదీనాం కార్యాణాం పూర్వోత్తరయోః కాలయో ర్విశేష స్సంభావ్యతే-పూర్వం మృత్పిండోఽభూ దిదదామినీం ఘట ఇత్యాది-అకాశస్య తు న పూర్వోత్తర కాలయో ర్విశేష స్సంభావ్యతే — పూర్వ మనవకాశ మచ్ఛిద్రం బభూవ—ఇదానీం సచ్ఛిద్రం—సావకాశం ఇతి—అత స్తదుత్పత్తిప్రతిపాదికా శ్రుతిర్గౌణ్యేవ ఇతి—

**వివరణము :—** ఆకాశము నిత్యమనువారు చెప్పుచున్నారు. ఆకాశమున కుత్పత్తిని వర్ణించు శ్రుతి ముఖ్యను కాదు. గౌణము కాదగును. [ అనగా "........ఆకాశ స్సంభూతః" అను శ్రుతిలోగల "సంభూతః" అను పదమునకు ముఖ్యార్థము ఉత్పత్తి అనియే ఐనను ఆ అర్థము నిచట చెప్పగూడదని. అభివ్యక్తమయ్యె అముఖ్యార్థమును బోధించుటయందే ఆ వాక్యమునకు తాత్పర్యమని భావము ] ఏల యన ? పుటుకగల పృథివి మొదలగు కార్యవస్తువులకు ఉత్పత్తికి ముందు వెనుకటి కాలముల యందు విశేషము గుర్తింపబడుచున్నది ఉత్పత్తికి=పుట్టుకకు పూర్వము ఇది మట్టిముద్దయే అయి యుండెను. ఇప్పుడు ఉత్పత్తి యైన తరువాత నిది ఘటమయ్యెను అని ఆకాశమునకు ముందు వెనుకటి కాలములలో నట్లు విశేష మేవిధముగను గ్రహింపబడుట లేదు. పూర్వమిది అవకాశరహితము, ఛిద్రరహితమునునై యుండెను. ఇప్పుడు అవకాశము కలది—ఛిద్రము కలదియని

యిట్లు విశేషమేమియు గోచరించుటలేదు. కాన ఆకాశమున కుత్పత్తిని ప్రతిపాదించు శ్రుతి గౌణమే యని యనదగును.

## 4. సూ : శబ్దాచ్చ

**వివృతిః :-** శబ్దాత్—చ = "వాయు శ్చాన్తరిక్షం చైత దమృతం" ఇత్యాకాశ స్యామృతత్వవాచిశబ్దా దప్యాకాశ స్యోత్పత్తి ర్నాస్తీతి, ఉత్పత్తి ప్రతిపాదికా శ్రుతి ర్గౌణీతి చ ప్రతిపత్తవ్యమ్— న హ్యుత్పన్న స్యా మృతత్వ ముపపద్యతే—

వివరణము :- "వాయుశ్చాన్తరిక్షం చైత దమృతం" వాయువు-అంతరిక్షము నను నీ ద్వంద్వము అమృతస్వరూపము= నాశరహితము అని ఆకాశమునకు అమృతత్వమును ప్రతిపాదించు శ్రుతినిబట్టియు ఆకాశమున కుత్పత్తి లేదనియు—ఉత్పత్తి బోధక శ్రుతి గౌణమనియు గ్రహింపదగును. ఉత్పత్తికల పదార్థమునకు అమృతత్వ ముపపన్నము కాదు గదా !

## 5. సూ : స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్

**వివృతిః :-** "తస్మాద్వా ఏతస్మా దాత్మన ఆకాశ స్సంభూతః" ఇతి శ్రుతౌ శ్రూయమాణ స్సంభూతశబ్దః "ఆకాశా ద్వాయుః, వాయో రగ్నిః"—ఇత్యాద్యుత్తరవాక్యే ష్వనువర్తమానో వాయ్వాదీనాం ముఖ్యం సంభవం ప్రతిపాదయన్ ఆకాశవిషయే కథం గౌణో భవేత్- ఏకస్యైవ శబ్దస్య ముఖ్యత్వం గౌణత్వం చేత్యేత ద్విప్రతిపన్న మిత్యత ఆహ. స్యాత్—చ—ఏకస్య = "....ఆకాశ స్సంభూతః। ఆకాశా ద్వాయుః" ఇత్యత్రైకస్యాపి సంభూత శబ్దస్య ఆకాశే గౌణత్వం—వాయ్వాదిషు ముఖ్యత్వం చ స్యాదేవ-కథం ? బ్రహ్మ శబ్దవత్ = "తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ-తపో బ్రహ్మేతి" ఇత్యత్ర ఏక స్యాపి బ్రహ్మశబ్దస్య జిజ్ఞాసా కర్మణి ముఖ్యత్వం-తపసి గౌణత్వం చ తద్వత్—తస్మా న్నాస్తి శ్రుత్యో ర్విప్రతిషేధో, వియత శ్చోత్పత్తి రపి.

వివరణము :- "తస్మాద్వా....సంభూతః" అను నీ శ్రుతియందలి సంభూతశబ్దము — "ఆకాశా ద్వాయుః । వాయో రగ్నిః" ఈ మొదలగు పై వాక్యములలోనికి అనువర్తించి ఆకాశము నుండి వాయువు పుట్టెను—వాయువునుండి అగ్ని పుట్టెను. అని వాయ్వాదులకు ముఖ్యమైన ఉత్పత్తిని బోధించుచు ఆకాశము విషయములో మాత్రము గౌణార్థమును బోధించుననుట యెట్లు పొసగును. ఒకే శబ్దమునకు ముఖ్యార్థత్వము, గౌణార్థత్వము అని రెండు విధములుగ చెప్పుట విప్రతిపన్నము కాదా? అనగా చెప్పుచున్నారు.

ఒక్కటియే యగు సంభూతశబ్దమునకు ఆకాశము విషయములో గౌణత్వమును, వాయ్వాదులయందు ముఖ్యత్వమును నంగీకరింపవచ్చును. అది దోషావహము కాదు. "తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి" అను నీ వాక్యములలో ఒకే బ్రహ్మశబ్దము మొదటి వాక్యములో విచారింపదగిన బ్రహ్మవస్తువును (ముఖ్యార్థమును) బోధించుటకై ప్రయోగింపబడెను. రెండవ వాక్యములో బ్రహ్మావబోధ సాధనమగు తపస్సును = అముఖ్య (గౌణా)ర్థమును బోధించుటకై ప్రయోగింపబడెను. అట్లే సంభూత శబ్దమునకును గౌణత్వ—ముఖ్యత్వములు రెండును సంభవించవచ్చును. కాన శ్రుతివాక్యములకు పరస్పర విప్రతిపత్తియును ఆకాశమున కుత్పత్తియును లేదని తెలియదగును.

### 6. సూ : ప్రతిజ్ఞాహాని రవ్యతిరేకా చ్ఛబ్దేభ్యః

**వివృతిః** :- ఏవ ముపపాదితం వియదనుత్పత్తిపక్షం దూషయన్ ప్రకారాన్తరేణ శ్రుత్యో ర్విరోధం పరిహరతి — ప్రతిజ్ఞాహానిః = ప్రతిజ్ఞాయా అహానిః ప్రతిజ్ఞాహానిః — ఆకాశ స్యోత్పత్తా వభ్యుపగమ్యమానాయా మేవ "యేనాశ్రుతం శ్రుతం భవ త్యమతం మతం" ఇత్యాదిశ్రుతివాక్యేభ్యః ప్రతిజ్ఞాతాయా ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞాయాః—అహానిః=అబాధః స్యాత్—కుతః ? అవ్యతిరేకాత్=

ఆకాశస్యాపి బ్రహ్మకార్యత్వే ఏవ బ్రహ్మణః అవ్యతిరిక్తత్వాద్బ్రహ్మ జ్ఞానేన జ్ఞాతత్వం సంభవతి. కుత ఏవ మవగమ్యత ఇతి చేత్— శబ్దేభ్యః = "యథా సోమ్యైకేన మృత్పిండేన...." ఇత్యాదిభ్యః కార్యకారణాభేదప్రతిపాదన పరేభ్యః — ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞాయా స్సమర్థితత్వాత్ — తస్మా దాకాశ మప్యుత్పద్యత ఇత్యవగన్తవ్యం — ఛాందోగ్యే ప్యాకాశోత్పత్తి రనుమతైవ — అప్రతిషిద్ధత్వాత్ — అతశ్ఛాన్దోగ్యతైత్తిరీయయో రేకవాక్యతయా విరోధాభావాత్, శ్రుత్యోర్నాస్తి విరోధ ఇతి — న చాకాశోత్పత్తౌ సామగ్ర్యభావః, బ్రహ్మణ ఏవ తత్సామగ్రీత్వాత్ — అస్తి వియత ఉత్పత్తి రితి — అమృతత్వోక్తి రాకాశస్యాపేక్షికామృతత్వవిషయేతి చ ద్రష్టవ్యమ్ — ఇతి —

వివరణము :- ఆకాశమున కుత్పత్తిలేదని ప్రతిపాదింపబడిన పక్షమును దూషించుచు మరియొక విధముగ నిచట శ్రుతి వాక్యములలోని విప్రతిపత్తిని పరిహరించుచున్నారు.

ఆకాశమున కుత్పత్తి యంగీకరించిననే "యేనాశ్రుతం శ్రుతం భవ త్యమతం మతం" ఏ వస్తువు విచారింపబడగా పూర్వము విచారింపబడని వస్తుజాతమంతయు నిశ్శేషముగ విచారింపబడినదియే యగునో-యే వస్తువు మననము చేయబడగ సర్వమును మననము చేయబడినదియే యగునో-అని సర్వాత్మకమగు నద్వితీయైకరసవస్తువు నిచట ప్రతిపాదించు శ్రుతివాక్యములలో చేయబడిన ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞ బాధింపబడకుండ నుండగలదు. ఏల యన ? ఆకాశము గూడ బ్రహ్మకార్యము ( బ్రహ్మనుండి పుట్టిన వస్తువే ) కాన బ్రహ్మకంటె వేరుకానిది కాగలదు. అంత బ్రహ్మ జ్ఞాతముకాగా తదవ్యతిరిక్తమగు ఆకాశమును తెలయబడగలదు. ఈ యంశ మెట్లు తెలియబడుచున్నది యనిన-"యథా సౌమ్యైకేన మృత్పిండేన" కారణమగు ఒక మృత్పిండము (మట్టిముద్ద) తెలియబడగా తత్కార్యములగు ఘట-కుండ, శరావము-మూకుడు మొదలగు పదార్థములన్నియు నెట్లు తెలియబడునో అట్లే సర్వకారణమగు సద్రూప బ్రహ్మవస్తువు

తెలియబడగా తత్కార్యమగు ఆకాశాది సమస్తదృశ్య ప్రపంచ మును తెలియబడును అని సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞా సమర్థన సందర్భ ములోని కార్యకారణాభేద ప్రతిపాదన పరవాక్యముల వలన తెలియబడుచున్నది. కాన ఆకాశమును ఉత్పత్తి కలదియనియే తెలిసికొనవలయును. ఛాన్దోగ్యోపనిషత్తులో గూడ ఆకాశము యొక్క ఉత్పత్తి అనుమతింపబడిన యట్లే అగును. ప్రతిషేధింప బడియుండలేదు గనుక. ఇట్లు చాన్దోగ్య తైత్తిరీయ శ్రుతులకు ఏకవాక్యత సంభవించును. విరోధము లేదు. కాన శ్రుతి వాక్యములను పరస్పర విప్రతిపత్తి=విరోధములేదని భావము. ఆకాశముయొక్క ఉత్పత్తికి కారణ సామగ్రి లేదని శంకించ నవసరములేదు. ఆ సామగ్రి బ్రహ్మవస్తువే. కాన ఆకాశము నకు పుట్టుక కలదని—ఆకాశ వాయువులకు చెప్పబడిన అమృతత్వము సాపేక్షికామృతత్వము గాని ముఖ్యామృతత్వము కాదనియు నిశ్చయింపదగును.

## 7. సూ : యావద్వికారం తు విభాగో లోకవత్

**వివృతిః :–** అనుమానేన ఆకాశే కార్యత్వం=ఉత్పత్తిమత్త్వం సాధ్యతే – విభాగః=విభేదః – యావద్వికారం=వికారశబ్దః కార్యవాచీ– యావచ్ఛబ్దస్య వ్యాప్తి రర్థః—తతశ్చ యత్ర యత్ర విభాగ స్తత్ర తత్ర కార్యత్వ మితి పర్యవసితోఽర్థః—తథా చాకాశే పృథివ్యాదిభ్యో విభాగోఽస్తీతి తత్ర కార్యత్వ మభ్యుపగన్తవ్యం—లోకవత్= ఘటాదివత్=యథా ఘటాదిషు పటాదిభ్యో విభాగః తత ఏవ కార్యత్వ మప్యస్తి—తద్వదితి – అత ఆకాశస్య బ్రహ్మకార్యత్వం సిద్ధమ్ –

వివరణము :– ఆకాశ ముత్పత్తి కలదియని అనుమాన ప్రక్రియతో సాధించుచున్నారు. విభాగమనగా భేదము—ఏ పదార్థమునందు పదార్థాంతర భేదముండునో ఆ పదార్థము వికారము=కార్యము=పుట్టుక కలది యని యీ సూత్రముయొక్క సారాంశము. ఆకాశము కార్యము=ఉత్పత్తి కలది—ఏల యన ?

పృథివ్యాది పదార్థములకంటె ఆకాశము భిన్నము గనుక. లోకమునందు ఘటాది పదార్థములు పటాది పదార్థములకంటె భిన్నములు కాననవి వికార రూపములు = కార్యములు. అట్లే ఆకాశమును కార్యరూపము=ఉత్పత్తికలది యని నిశ్చయింప దగును. మరియు నాకాశము బ్రహ్మకార్యము=బ్రహ్మనుండి యుత్పన్నమగునది యనియును తెలియదగును.

మాతరిశ్వాధికరణమ్ - 2

## 8. సూ : ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః

**వివృతిః :-** ఏతేన=వియదుత్పత్తి వ్యాఖ్యానేన-మాతరిశ్వా= వాయు రప్యుత్పన్న ఏవేతి—ఆకాశావచ్ఛిన్న బ్రహ్మజన్య ఇతి వ్యాఖ్యాతః=స్పష్టం ప్రతిపాదిత ఇత్యవగన్తవ్యమ్—

**వివరణము :-** ఆకాశముయొక్క ఉత్పత్తిని గురించిన వ్యాఖ్యాన ప్రక్రియతో వాయువును ఉత్పత్తి కదియే అని—ఆ వాయువు ఆకాశభావమును పొందిన బ్రహ్మవస్తువునుండి పుట్టునది యని స్పష్టముగా ప్రతిపాదింపబడినది యని తెలియదగును.

అసంభవాధికరణమ్ - 3

## 9. సూ : అసంభవ స్తు సతోఽనుపపత్తేః

**వివృతిః :-** వియత్పవనయో రసంభావ్యమానజన్మనో రప్యుత్పత్తి ముపశ్రుత్య స్యాత్కస్యచి దేవంమతిః, బ్రహ్మణోపి కుతశ్చిత్కారణా దుత్పత్తి స్స్యాదితి—తా మాశంకా మపనేతు మిదం సూత్రం-సతః తు=సద్రూపస్య బ్రహ్మణ స్తు-అసంభవః=ఉత్పత్త్యభావ ఏవ నిశ్చేతవ్యః—కుతః ? అనుపపత్తేః=సతో వా—అసతోవా సద్రూపస్య బ్రహ్మణ ఉత్పత్త్యసంభవాత్—తథాహి—సతః— సదన్తరా దుత్పత్తౌ తయోః కార్యకారణభావా నుపపత్తిః-అసత శ్సత ఉత్పత్తౌ అస్య-సత్త్వం న స్యాత్—"కథ మసత స్సజ్జాయేత" "ఇత్యాదినా-[illegible] స్సజ్జన్మ శ్రుత్యా ప్రతిషిద్ధం — తస్మా దనుత్పన్నం బ్రహ్మేతి సిద్ధం—

వివరణము :- సామాన్య జనులచే గ్రహింపశక్యముగాని ఉత్పత్తి గల వాయ్వాకాశములకును జన్మ కలదని చేయబడిన నిర్ణయమును విని బ్రహ్మకును ఏదో ఒక కారణమువలన ఉత్పత్తి ఉండవచ్చు నను ఆశంక ఒకనికి కలుగవచ్చును. అట్టి ఆశంకను తొలగించుటకు ఈ సూత్రము చెప్పబడుచున్నది.

సద్రూపమగు బ్రహ్మవస్తువునకు ఉత్పత్తి అసంభవమని నిశ్చయింపదగును. ఏల యన ? బ్రహ్మకు జన్మ చెప్పవలసి వచ్చిన సత్తునుండియో ? అసత్తునుండియో జన్మ చెప్పవలయును. ఈ రెండు విధములను బ్రహ్మకు జన్మ పొసగదు. ఎట్లన— బ్రహ్మ సద్రూపము గాన దానికి మరియొక సద్వస్తువునుండి ఉత్పత్తి సంభవించదు. సమాన స్వరూప స్వభావములు గల రెండు వస్తువులకు కార్యకారణ భావ ముపపన్నము కానేరదు. అసత్తునుండి ఉత్పత్తియు పొసగదు. అసత్తునుండి పుట్టినదన్నచో బ్రహ్మ సద్రూపము కాకపోవలసివచ్చును. మరియు "కథ మసత స్సజ్జాయేత" అను శ్రుతి అసత్తునుండి సద్వస్తువునకు జన్మను ప్రతిషేధించినది. కాన బ్రహ్మ ఉత్పత్తి లేనిదే అని సిద్ధముగుచున్నది.

తేజోఽధికరణమ్ - 4

## 10. సూ : తేజోఽత స్తథా హ్యాహ

వివృతిః :- ఛాన్దోగ్యే—"తత్తేజోఽసృజత—" ఇతి తేజసో బ్రహ్మోపాదాన మితి—తైత్తిరీయకే "వాయో రగ్నిః" ఇతి వాయు రుపాదాన మితి చ శ్రూయతే-తతశ్చ తేజస ఉపాదానం కిమిత్యత్ర విప్రతిపత్తౌ సత్యా మిద ముచ్యతే—తేజః=తేజోభూతం తు అతః= వాయోరేవ జాయతే—న తు సాక్షా ద్బ్రహ్మణః-కుతః? తథా=తథా "వాయో రగ్నిః" ఇతి ఆహ—హి=శ్రుతిః ప్రతిపాదయతి హి— న చ తర్హి ఛాన్దోగ్యశ్రుత్యా విరోధ స్తదవస్థ ఏవేతి వాచ్యమ్—వాయో బ్రహ్మ జన్యత్వేన వాయుభావాపన్న బ్రహ్మ జన్యత్వస్య ఛాన్దోగ్య

శ్రుత్యర్థ స్యైవ వాయో రగ్ని రితి శ్రుతే రప్యర్థత్వేన ఏకార్థత్వా న్న విరోధ ఇతి—

వివరణము :- ఛాన్దోగ్యములో "తత్తేజోఽసృజత" ఆ సద్రూపమగు బ్రహ్మ తేజస్సును సృజించెను, అని—తైత్తిరీయములో "వాయో రగ్నిః" వాయువునుండి అగ్ని = తేజస్సు ఉత్పన్నమైనది యనియు వర్ణించు వాక్యములలో ఒక వాక్యములో తేజస్సను భూతమునకు బ్రహ్మ ఉపాదాన కారణమనియు— మరియొక వాక్యములో వాయు వుపాదాన కారణమనియు వర్ణింపబడియుండుటచే తేజస్సున కుపాదాన మెద్ది యని సందేహము రాగా చెప్పబడుచున్నది.

తేజోభూతము వాయూపాదానకమే, గాని సాక్షాద్బ్రహ్మోపాదానకము కాదు. "వాయో రగ్నిః" అని తైత్తిరీయ శ్రుతి ప్రతిపాదించుచున్నది గనుక — అట్లనుచో ఛాన్దోగ్య శ్రుతితో విరోధము రాదా అని శంకింప నవసరము లేదు. వాయువును బ్రహ్మజన్యము గాన వాయు భావాపన్నమైన బ్రహ్మనుండి తేజస్సు పుట్టెననియే ఛాన్దోగ్య శ్రుతి కర్థము. అదియే తైత్తిరీయ శ్రుతికిని అర్థము గనుక విరోధమేమియు లేదని యర్థము.

అబధికరణమ్ - 5

## 11. సూ : ఆపః

వివృతిః :- ఛాన్దోగ్యే "తదపోఽసృజత" ఇత్యపాం బ్రహ్మ జన్యత్వం—తైత్తిరీయకే "అగ్నే రాపః" ఇత్యపా మగ్నిజన్యత్వం చ శ్రూయతే—తత శ్చాంబూపాదానవిషయే విప్రతిపత్తౌ సత్యా ముచ్యతే—ఆపః = జలభూతం—(పూర్వస్మా త్సూత్రాత్ అత స్తథా హ్యాహ—ఇత్యనువర్తతే—) అతః = అగ్నే రేవ జాయతే—న తు సాక్షాద్బ్రహ్మణః—కుతః ? తథా = తథా - "అగ్నే రాపః" ఇతి, ఆహ = హి = శ్రుతిః ప్రతిపాదయతి హి - అతః పూర్వవ త్తేజో భావాపన్న బ్రహ్మజన్యత్వే నానయో శ్శ్రుత్యో రేకార్థత్వా న్న విరోధః - ఇతి -

వివరణము :- ఛాందోగ్యములో " తదపోఽసృజత " బ్రహ్మ జలమును సృజించెను అని జలములకు బ్రహ్మ జన్యత్వము—తైత్తిరీయములో " అగ్నే రాపః " అని అగ్ని జన్యత్వము వర్ణింపబడగా జలముల కుపాదాన కారణము విషయములో విప్రతిపత్తి యేర్పడుచున్నది. ఆ విషయములో నీ సూత్రము చెప్పబడుచున్నది.

జల మను భూతము అగ్నినుండియే పుట్టుచున్నది గాని సాక్షాత్తుగ బ్రహ్మనుండి పుట్టుటలేదు. " అగ్నే రాపః " అను శ్రుతి యిట్లు వర్ణించుచున్నది గనుక. ఇచటను వాక్యద్వయము నకు విరోధము లేకుండుటకు తేజోభావాపన్న బ్రహ్మము జలము లకు ఉపాదానమని చెప్పవలయును. అట్లు చెప్పుటతో వాక్య ద్వయమున కేకవాక్యత లభించును. విరోధమును పరిహృత మగును.

పృథివ్యధికా రాధికరణమ్ - 6

## 12. సూ : పృథివ్యధికార రూప శబ్దాంతరేభ్యః

వివృతిః :- " తా ఆప ఐక్షన్త బహ్వ్యః స్యామ ప్రజాయేమ హీతి తా అన్న మసృజన్త " ఇతి శ్రూయతే - అత్రాన్నశబ్దేన పృథి వ్యేవాభి ధీయతే - న తు వ్రీహియవా ద్యభ్యవహార్యం - కుతః ? అధికార, రూప, శబ్దాంతరేభ్యః=ఏతేభ్యో హేతుభ్యః - అధికారః = ప్రకరణం - స హి ' తత్తేజోఽసృజత ' ఇత్యాదినా మహాభూతవిషయో దృశ్యతే - రూపమ్=తద్వాక్యశేషే ' యత్కృష్ణం తదన్నస్య ' ఇతి పృథివ్యనుగుణం దృశ్యతే - పృథివ్యా రూపం కృష్ణ మితి పౌరాణికా జ్యోతిర్విద శ్చోపదిశంతి. శబ్దాన్తరం=సమాన ప్రకరణం - తత్ర ' అద్భ్యః పృథివీ ' ఇతి తైత్తిరీయ శ్రుతా వుపలభ్యతే - తస్మా దేతేభ్యో హేతుభ్యః అన్నశబ్దేన పృథివ్యేవోచ్యత ఇతి నిశ్చీయతే -

వివరణము :- " తా అప ఐక్షన్త బహ్వ్యస్స్యామ ప్రజా యేమ హీతి తా అన్న మసృజన్త " ఆ ఉదకములు (ఉద్దిష్టభాషా

పన్నమైన (బహ్మ) బహువిధములుగా అగుదము. (ప్రకృష్టముగా పుట్టుదము అని సంకల్పించి అన్నమును సృజించినవి అని చెప్పు శ్రుతివాక్యములోని అన్నశబ్దమునకు పృథివి యని యర్థము గాని వ్రీహియ వాదిరూపమగు భుజింపదగిన అన్నమని యర్థము కాదు. ఏల యన? అధికార — రూప — శబ్దాంతరములను హేతువులవలన నట్లు నిర్ణయింపబడుచున్నది. అధికార మనగా ప్రకరణము. పై నుదహరింపబడిన వాక్యము "తత్తేజోఽసృజత" అను మహాభూతముల సృష్టిని వర్ణించు వాక్యములతో గూడిన ప్రకరణము లోనిది రూపము :- పై వాక్యమునకు తరువాతి గ్రంథములో "యత్కృష్ణం తదన్నస్య" అని అన్నమనుదానియొక్క రూపము కృష్ణము అని పృథివికి అనుగుణమైన రూపమే వర్ణింపబడినది. పృథివీభూతముయొక్క రూపము కృష్ణమని పౌరాణికులు, జ్యోతిశ్శాస్త్రజ్ఞులు నుపదేశించుచున్నారు. శబ్దాంతరమనగా గ్రంథాంతరములోనున్న సమానప్రకరణము. తైత్తిరీయోపనిషత్తునందు వియదాది భూతముల సృష్టిని వర్ణించు ప్రకరణములో "అద్భ్యః పృథివీ" అని ఉదకములనుండి పృథివీ భూతము ఉపయించెనని వర్ణింపబడియుండెను. కాన నీ హేతువులనుబట్టి పై వాక్యములోని అన్నశబ్దముచేత పృథివియే చెప్పబడుచున్నదని నిశ్చయింపబడుచున్నది.

## తదభిధ్యానాధికరణమ్ - 7

### 13. సూ : తదభిధ్యానా దేవ తు తల్లింగా త్సః

వివృతిః :- ఇదానీం వియదాదీని భూతాని స్వయమేవ స్వవికారాన్ సృజన్తి, ఉత పరమేశ్వర ఏవ తేన తేనాత్మనాఽవతిష్ఠమానోఽభిధ్యాయన్ తం తం వికారం సృజతీతి సందేహే ఉచ్యతే— తదభిధ్యానాత్ — ఏవ — తు = తస్య = పరమేశ్వరస్య, అభిధ్యానం = తత్తత్కార్యవిషయక మీక్షణం — కామనాదిరూపం — తస్మా దభిధ్యానా దేవ తత్తత్కార్యం జాయతే — పరమేశ్వర ఏవ తత్తద్భూతా న్యధిష్ఠాయ

ఈక్షణాద్యాత్మకాభిధ్యానా త్తత్తత్కార్యం సృజతీత్యర్థః—అతః సః— పరమేశ్వర ఏవ సాక్షాత్కర్తా—నతు వియదాదీని స్వస్వకార్యాణాం వాయ్వాదీనాం కర్తౄణి—కస్మాత్ ? తల్లింగాత్—"యః పృథివ్యాం తిష్ఠన్—యః పృథివ్యా అన్తరః—యం పృథివీ న వేద—యస్య పృథివీ శరీరం—యః పృథివీ మన్తరో యమయతి" ఇత్యాద్యన్తర్యామి బ్రాహ్మణాదిషు పరమేశ్వరస్యైవ వియదాది ప్రవర్తకత్వ లింగదర్శనా దితి—

వివరణము :— ఇప్పుడు ఆకాశము మొదలగు మహా భూతములు స్వయముగ స్వకార్యములగు భౌతికపదార్థములను (గిరి—నదీ—సముద్ర—ఘటపటాదికములను) సృజించుచున్నవా ? లేక ఆ యా స్వరూపముతో నుండి పరమేశ్వరుడే సంకల్పపూర్వకముగ నా యా వికారములను (కార్యములను) సృజించుచున్నాడా అను సందేహము రాగా చెప్పబడుచున్నది.

ఆ పరమేశ్వరునియొక్క ఆ యా కార్యములను గురించిన సంకల్పేచ్ఛాది రూపమగు ఈక్షణము=అభిధ్యానమువలన ఆ యా కార్యము లుత్పన్నమగుచున్నవి. అనగా పరమేశ్వరుడే ఆ యా ఆకాశ వాయ్వాదిభూతముల నధిష్ఠించి ఈక్షణాది రూపాభిధ్యానము చేసి ఆ యా భౌతికరూప కార్యములను సృజించుచున్నాడని యర్థము. కనుక నా పరమేశ్వరుడే సర్వకార్యములను గురించి సాక్షాత్తుగ కర్తగాని ఆకాశాదులు మాత్రము తమ కార్యములగు భౌతికములనుగూర్చి కర్తలు కాదు. కారణమేమి యన ? "యః పృథివ్యాం తిష్ఠన్....యమయతి" ఎవడు పృథివియందున్నవాడై-పృథివికి అంతరుడై యుండెనో—ఎవనికి పృథివి శరీరమో— ఎవనిని పృథివి తెలిసికొనలేనిదియై యున్నదో—ఎవ్వడు పృథివికి అంతరుడైయుండి పృథివిని నియమించుచున్నవాడో ఆతడే అన్తర్యామి. ఆతడే నీ ఆత్మ. అమృతస్వరూపుడు అని వర్ణించు అంతర్యామి బ్రాహ్మణము మొదలగు శ్రుతులయందు పరమేశ్వరునకే

వియదాది సమస్త ప్రవర్తకత్వము కలదని సూచించు ప్రమాణములు కానవచ్చుచున్నవి కనుక నని తెలియదగును.

## విపర్యయాధికరణమ్ - 8

## 14. సూ : విపర్యయేణతు క్రమోత ఉపపద్యతే చ

**వివృతిః :-** భూతానా ముత్పత్తిక్రమం నిరూ ప్యేదానీం లయక్రమం నిరూపయన్తి—ఉత్పత్తౌ యః క్రమ స్స ఏవ క్రమః లయేపి యోజనీయ స్సిద్ధత్వాత్తస్య—నవ్యస్య కల్పనే గౌరవాచ్చేత్యత ఉచ్యతే—క్రమః—తు=కార్యజాతస్య లయే క్రమస్తు అతః="ఆత్మన ఆకాశ స్సంభూతః" ఇత్యాది శ్రుత్యుక్తా దుత్పత్తిక్రమాత్ **విపర్యయేణ**=వైపరీత్యే వైవేత్యధ్యేయః—యేన క్రమేణ సోపానపంక్తి మారూఢ స్తతో విపరీతక్రమే ణావరోహ తీతి ప్రసిద్ధం లోకే—తస్మాత్—పృథివీరూపం కార్యం స్వకారణే అప్సు లీయతే—తథా ఆపశ్చ స్వకారణే తేజసి లీయన్తే—ఇత్యేవం తత్తత్కార్యం తత్తత్కారణే లీయతే—ఏవంభూతో లయక్రమ ఇతి నిశ్చీయతే—కారణే స్థితే ఏవ కార్యవినాశస్య లోకే దృశ్యమానత్వాత్-కారణనాశాత్కార్యనాశ ఇతి నోపపద్యత ఏవ—

వివరణము :- భూతములయొక్క ఉత్పత్తి క్రమమును నిరూపించి యిప్పుడు లయక్రమమును నిరూపించుచున్నారు. ఉత్పత్తికి సంబంధించిన క్రమమునే లయమునందును యోజన చేయవచ్చును నూతనమగు క్రమమును కల్పించుట గౌరవము (అధిక శ్రమావహము) కాదా ? అని యనగా చెప్పబడుచున్నది.

సమస్త కార్యజాతముయొక్క లయమునకు సంబంధించిన క్రమము "ఆత్మన ఆకాశ స్సంభూతః" ఇత్యాది శ్రుతివాక్యోక్తమగు ఉత్పత్తి క్రమమునకు విపరీతమైనది యని తెలియదగును. సౌధోపరితలము నధిష్ఠించుటకు ఏ క్రమముతో మెట్లను ఎక్కి పోవునో అటనుండి అవరోహించుటను వెనుకటి క్రమమునకు విపరీతమగు క్రమముతో ఆ మెట్లనుండి దిగవలయు నననది

లోకమున ప్రసిద్ధమే కదా ! కాన పృథివీ రూపమగు కార్యము స్వకారణమగు జలములయందు లయించును. జలములును తత్కారణమగు తేజస్సునందు లయించును, ఇట్లు తత్తత్కార్యములు స్వస్వకారణములయందు లయించుచుండును. ఇట్టిది లయక్రమ మని నిశ్చయింపబడుచున్నది. ఇంతియేగాని కారణనాశమువలన కార్యనాశము అని కొందరు నిర్ణయించు లయ విధానము యుక్తము కాదు. కారణము స్వస్వరూపముతో నిలబడి యుండగనే తత్కార్యము స్వకారణమునందు లయించిపోవు చుండుట లోకమున చూడబడుచున్నది గనుక—

అంతరా విజ్ఞానాధికరణమ్ - 9

## 15. సూ : అంతరా విజ్ఞానమనసీ క్రమేణ తల్లింగా దితి చే న్నావిశేషాత్

వివృతిః :- భూతానా ముత్పత్తి ప్రళయౌ క్రమవ్యుత్క్రమాభ్యాం భవత ఇతి నిరూపితం. తత స్సర్వస్య కార్యస్యోత్పత్తి ర్వా ప్రళయో వా ఆత్మావధి రితి సిద్ధం. అథేదానీం బుద్ధిమనసో రుత్పత్తి శ్చిన్త్యతే—విజ్ఞానమనసీ=విజ్ఞానం మన శ్చ విజ్ఞానమనసీ= విజ్ఞానశబ్దేన బుద్ధిరింద్రియాణి చ కరణవృత్తిత్వాత్ గృహ్యన్తే— యద్వా జహల్లక్షణ యాన్తః కరణాశ్రయః ప్రాణో గృహ్యతే— మనశ్శబ్దేన సంశయవృత్తిక మన్తః కరణం గృహ్యతే—యద్వాఽ జహల్లక్షణయా సేంద్రియం మనోగృహ్యతే—(తాని బుద్ధీంద్రియ మనాంసి) తే విజ్ఞానమనసీ ద్వే అపి అంతరా=ఆత్మాకాశయో రన్తరాళే - క్రమేణ=క్రమా జ్జాయేతే ఇతి వక్తవ్యం—కుతః? తల్లింగాత్=తాదృశార్థప్రతిపాదకాత్ - "ఏతస్మా జ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ। ఖం వాయుః" ఇత్యాది పాఠక్రమరూపా ల్లింగాత్ - ఇతి - చేత్ - ఇతి యద్యుచ్యేత - తర్హి న=తన్నోపపద్యతే - కుతః? అవిశేషాత్ = అన్నమయగ్ హి సోమ్య మనః- ఇత్యాది శ్రుత్యా మన ఆదీనా మిన్ద్రియాణాం భౌతికత్వప్రతీతే ర్భూతోత్పత్త్యైవ తేషా ముత్పన్నత్వేన విశిష్య కథనాయోగాత్

యేన క్రమేణ భూతనా ముత్పత్తి స్తేనైవ క్రమేణ భౌతికానా మప్యుత్పత్తి రితి ప్రతిపత్తవ్యం - ("అన్నమయగ్ం హి సోమ్య మనః...." ఇత్యాదినా మన ఆదీనాం భౌతికత్వావగమాత్ భూతే ష్వేవా న్తర్భావా న్న పృథక్క్రమాపేక్షా తత్రాన్వేషణీయా) "ఏతస్మా జ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి...." ఇత్యాది శ్రుతిస్తు సర్వేషా మాత్మన స్సకాశా దుత్పత్తిం పరం ప్రతిపాదయతి, న క్రమం - తత్ర మనః ప్రాణాదీనాం పృథగామ్నానం తు బ్రాహ్మణ పరివ్రాజకన్యాయే నేత్యేవ మవగన్తవ్యం -

వివరణము :- ఆకాశాది భూతములయొక్క ఉత్పత్తి క్రమస్వరూపమును, దానికి విపరీతమైన ప్రళయ క్రమమును నిరూపింపబడినది. ఇట్లు నిరూపించుటతో కార్యజాతముయొక్క ఉత్పత్తియు - ప్రళయమును ఆత్మావధికమే అని సిద్ధించినది. ఇప్పుడు బుద్ధి, మనస్సులయొక్క ఉత్పత్తి విచారింపబడుచున్నది.

విజ్ఞానశబ్దమునకు బుద్ధియు, ఇంద్రియములును—అథవా— ప్రాణములు అని యర్థము. మనశ్శబ్దమునకు సంశయాత్మక వృత్తితోగూడిన అంతఃకరణము — అథవా ఇంద్రియసహితమైన మనస్సు అని యర్థము. ఈ విజ్ఞాన మనస్సులు (బుద్ధి— ఇంద్రియములు—మనస్సు) అను రెండును ఆత్మాకాశముల యొక్క అంతరాళమున (నడుమను) క్రమముగా పుట్టుచున్నవి, యని చెప్పవలయును. ఏల యన ? అట్టి అర్థమును ప్రతిపా దించు "ఏతస్మా జ్జాయతే ప్రాణో మన స్సర్వేంద్రియాణి చ। ఖం వాయుః" ఈ బ్రహ్మభిన్నమగు ఆత్మతత్త్వమునుండి ప్రాణము — మనస్సు — సర్వేంద్రియములు—ఆకాశము— వాయువు. ఇత్యాదులన్నియు పుట్టుచున్నవి యని సృష్టి ప్రతిపాదక వాక్యములో గోచరించుచున్న పాఠక్రమ మను లింగమునుబట్టి యిట్లు చెప్పవలయును, అని యనుట తగదు. ఏల యన ? "అన్నమయగ్ం హి సోమ్య మనః" ఇత్యాది

శ్రుతులలో మనస్సు మొదలగు ఇంద్రియములకు భౌతికత్వము ప్రతిపాదింపబడియుండుట వలన భూతములయొక్క ఉత్పత్తి చేతనే భౌతికములైన ఇంద్రియాదుల ఉత్పత్తియు సిద్ధమగుటచేత వానియొక్క ఉత్పత్తిక్రమమునుగూర్చి విశేషించి చెప్పనవసర ముండదు. భూతములయొక్క ఉత్పత్తియే క్రమము కలదియో భౌతికములయొక్క ఉత్పత్తి క్రమమును నదియే అని తెలియ దగును — "ఏతస్మాజ్జాయతే...." అను నీ శ్రుతివాక్యము సమస్త పదార్థములును ఆత్మనుండియే పుట్టుచున్నవని బోధించుటకై ప్రవృత్తమైనది గాని యీ పదార్థముల ఉత్పత్తి క్రమమును బోధించుటకు గాదు. మనః ప్రాణాదులు భౌతికములే యగుచో "ఏతస్మాత్........" అను శ్రుతివాక్యములో భూతములకంటె వేరుగ నవియేల పఠింపబడినవి యనిన ప్రాధాన్యమును సూచించుటకై బ్రాహ్మణ పరివ్రాజక న్యాయము ననుసరించి యట్లు పఠింపబడినవి యని గుర్తింపవలయును.

చరాచరవ్యపాశ్రయాధికరణమ్ - 10

**16. సూ : చరాచరవ్యపాశ్రయ స్తు స్యా త్తద్వ్యప దేశో భాక్త స్తద్భావభావిత్వాత్**

వివృతిః :- భూతానాం భౌతికానాం చోత్పత్తిప్రళయా వేతావతా సప్రపంచం నిరూపితౌ—ఇత ఉత్తరం యదవధికౌ తౌ త్వస్యాత్మన ఉత్పత్తిప్రళయౌ స్తో నవేతి విచార్యతే, త్వం పదార్థ శోధనాయ తద్వ్యపదేశః—తు=తయో ర్జన్మమరణయో స్తస్మిన్ జీవే వ్యపదేశః=నిర్దేశః, దేవదత్తో జాతో — యజ్ఞదత్తో మృత ఇత్యాది వ్యవహారసిద్ధః చరాచరవ్యపాశ్రయః — స్యాత్=స్థావరజంగమ శరీర విషయక ఏవ భవేత్ — న జీవ స్వరూపవిషయకః. అత ఏవ— భాక్తః=స నిర్దేశః జీవే గౌణ ఇత్యేవ ప్రతిపత్తవ్యః—కుతః ? తద్భావ భావిత్వాత్=తస్య=శరీరస్య—భావే=ప్రాదుర్భావే, తిరోభావే చ జన్మ మరణశబ్దయోః భావిత్వాత్=ప్రవృత్తత్వాత్. న హి దేహసంబన్ధ మన్తరా జీవః కేనచిదపి గృహ్యమాణో భవన్తి—

వివరణము :- భూతభౌతికములయొక్క ఉత్పత్తి ప్రళయములు గడచిన గ్రంథములో విచారింపబడినవి. ఇప్పుడు ఉత్పత్తి ప్రళయములకు అవధిభూతమగు ఆత్మకు ఉత్పత్తి ప్రళయములు కలవా? లేవా? అని విచారణ చేయబడుచున్నది. (మహావాక్యాంతర్గతమగు త్వం పదమునకు అర్థమైన జీవాత్మ తత్త్వమును శోధనము చేయుటకు ఈ విచార ముపయోగ పడగలదు.)

దేవదత్తుడు పుట్టెను—యజ్ఞదత్తుడు మరణించెను—అను లోకవ్యవహారములలోని జీవాత్మకు సంబంధించినవిగా జేయబడు జన్మమరణములయొక్క నిర్దేశములు—స్థావర జంగమాత్మకములగు శరీరములకు సంబంధించినవియే గాని జీవాత్మకు సంబంధించినవి కావు. కాననే ఆ నిర్దేశములు జీవునియందు గౌణములని గుర్తింపవలయును. అనగా ఆ నిర్దేశ సిద్ధములగు జనన మరణములు జీవాత్మకు ఉపాధియగు శరీరమునకు సంబంధించినవియై యుండగా శరీరోపహితుడగు ఆత్మకు సంబంధించినవిగా వ్యవహరింపబడుచున్నవి యని అర్థము. ఏల యన? ఆ శరీరము ప్రాదుర్భవించినప్పుడును—తిరోహితమైనప్పుడును జన్మమరణ శబ్దములు ప్రవృత్తము లగుచున్నవి—వాడబడుచున్నవి గనుక—శరీర సంబంధములేక ఎవ్వనిచేతను ఆత్మ ఎన్నడును గ్రహింపబడుటలేదు గదా!

## ఆత్మాధికరణమ్ - 11

## 17. సూ : నాత్మాఽశ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః

వివృతిః :- జీవస్యోత్పత్తివినాశౌ ముఖ్యావేవ భవేతాం—న గౌణౌ—"యథాఽగ్నే ర్విస్ఫులింగా వ్యుచ్చరన్త్యేవ మే వైతస్మాదాత్మన స్సర్వే ప్రాణా స్సర్వేలోకా స్సర్వేదేవా స్సర్వాణి భూతాని సర్వ ఏతే ఆత్మానో వ్యుచ్చరన్తి" "యథా సుదీప్తాత్ పావకాద్విస్ఫులింగా స్సహస్రశః ప్రభవన్తే సరూపాః। తథాక్షరా ద్వివిధాస్సోమ్య భావాః ప్రజాయంతే తత్ర చైవాపియన్తి" ఇత్యాది శ్రుతిషు

జీవాత్మనాం ఉత్పత్తిప్రళయయోః ప్రతిపాదితత్వాత్-అత్రోచ్యతే-ఆత్మా=జీవః న=నోత్పద్యతే—కుతః ? అశ్రుతేః=శ్రుతౌ ఉత్పత్తి ప్రకరణేషు క్వాపి జీవోత్పత్తే రశ్రూయమాణత్వాత్—కించ తాభ్యః " అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణః " " న జాయతే మ్రియతే వా విపశ్చిత్ " ఇత్యాది నిత్యత్వప్రతిపాదక శ్రుతిభ్యః నిత్యత్వాత్—చ=నిత్యత్వావగమా చ్చ-పూర్వోదాహృత శ్రుతయ స్తు జీవాత్మనా మౌపాధిక జన్మలయౌ ప్రతిపాదయన్తీతి న శ్రుతీనాం పరస్పర విరోధః—ఆత్మనాం ముఖ్యజన్మ నాశాంగీకారే కృతహానా కృతా భ్యాగమ దోషౌ ప్రసజ్యేయాతాం—

వివరణము :- జీవునికి ఉత్పత్తి వినాశములు ముఖ్యములే యగును. గౌణములు కావు—ఏల యన ? " యథాగ్నే ర్విస్ఫులింగా....వ్యుచ్చరన్తి " అగ్నినుండి మిణుగురు లెట్లుత్పన్నము లగుచున్నవో అట్లే పరమాత్మనుండి సమస్తములగు ప్రాణములు - లోకములు - దేవతలు - భూతములు - ఈ జీవాత్మలును ఉద్భవించుచున్నారు అను వాక్యములోను - అట్లే " యథా సుదీప్తా త్పావకా ద్విస్ఫులింగా స్సహస్రశః ప్రభవన్తే సరూపా స్తథాక్షరా ద్వివిధా సౌమ్య భావాః ప్రజాయన్తే తత్ర చైవాపి యన్తి " బాగుగా జ్వలించుచున్న అగ్నినుండి నేలసంఖ్యలతో తదగ్ని సమానరూపములగు మిణుగురులు పుట్టుచున్నట్లు అక్షర స్వరూపమగు పరమాత్మనుండి చైతన్య స్వభావముతో తత్స్వరూపులును శరీర సంబంధమున వివిధ స్వరూపులును నగు జీవులు పుట్టుచున్నారు. తిరిగి అచటనే లయమునుగూడ పొందుచున్నారు అను వాక్యము మొదలగు వాక్యములలో జీవాత్మలకు ఉత్పత్తి ప్రళయములు ప్రతిపాదింపబడుచున్నవి గనుక. ఇట్టి వాదముపై చెప్పబడుచున్నది.

జీవాత్మ ఉత్పత్తిని పొందుటలేదు. ఏల యన ? శ్రుతుల యందలి ఉత్పత్తిని వర్ణించు ప్రకరణములలో ఎచటను జీవోత్పత్తి వర్ణింపబడలేదు గనుక - మరియు " అజో నిత్య శ్శాశ్వతోఽయం

పురాణః "- ఈ ఆత్మ పుట్టుకలేనివాడు - నిత్యుడు - ఎల్లప్పుడు నుండువాడు. ప్రాచీనమైనవాడు - " న జాయతే మ్రియతే వా విపశ్చిత్" ఆత్మ పుట్టుటలేదు - మరణించుటలేదు - సర్వజ్ఞుడు. ఈ మొదలగు నిత్యత్వమును ప్రతిపాదించు శ్రుతులనుబట్టి జీవాత్మకు నిత్యత్వ మవగతమగుచున్నది గనుకనున్నూ - పూర్వ ముదహరింపబడిన జీవోత్పత్తి ప్రళయ ప్రతిపాదకమైన శ్రుతులు జీవులయొక్క జన్మ లయములను ప్రతిపాదించుచున్నవి కావనియు జీవోపాధులగు దేహాదులకు సంబంధించిన జన్మ లయములను ప్రతిపాదించుచున్నవనియును తెలియదగును. ఇటు చెప్పుటచే శ్రుతివాక్యములకు పరస్పర విరోధమును తొలగిపోగలదు. ఇట్లు గాక జీవాత్మలకే జన్మలయములు ముఖ్యముగ కలవని చెప్పిన కృతహానా కృతాభ్యాగమ దోషములును ప్రసక్తములు కాగలవు-

[ జీవుడు అనిత్యుడు. మరణించువాడని యన్నచో అతడు జీవించియుండగా జేసిన కర్మలయొక్క ఫలముల కాశ్రయము (అనుభవించువాడు) లేడు గాన నాతనిచే కృతమైన అనుష్ఠింప బడిన కర్మలకు హానము=వైయర్థ్యము వచ్చును. ఇది కృత హానము అను దోషము _ జీవుడు నూతనముగ పుట్టునని చెప్పుచో తనచే అకృతములైన=అనుష్ఠింపబడని కర్మలకు సంబంధించిన ఫలములయొక్క అభ్యాగమము=ఆగమము అనగా అనుభవము సంక్రమించవలసివచ్చును. ఇది అకృతాభ్యాగమము అను దోషము ]

## జ్ఞాధికరణమ్ - 12

## 18. సూ : జ్ఞోఽత ఏవ

**వివృతిః :-** ఆత్మనో నిత్యత్వ మభిధాయ చిద్రూపత్వం నిర్ధారయితు మిద ముచ్యతే — జ్ఞః = అయం జీవాత్మా జ్ఞానస్వరూప ఏవ — కుతః ? అతః — ఏవ — " ప్రజ్ఞానఘన ఏవ —" " నహి ద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో విద్యతే " ఇత్యాది శ్రుతిబలా దేవ

వివరణము :- ఆత్మ నిత్యము అని నిరూపించి చిద్రూపము అనియు నిర్ధారణ చేయబడుచున్నది—ఈ జీవాత్మ చిద్రూపుడు= జ్ఞానస్వరూపుడు. ఏల యన ? "ప్రజ్ఞానఘన ఏవ" ఆత్మ ప్రజ్ఞానఘనుడు. "నహి ద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో విద్యతే" ద్రష్టయగు జీవాత్మకు స్వరూపమగు దృష్టికి=జ్ఞానమునకు నాశ ముండదు. ఇత్యాది శ్రుతులు ఆత్మకు చిద్రూపత్వమును స్పష్టముగ ప్రతిపాదించుచున్నవి గనుక.

ఉత్క్రాన్త్యధికరణమ్ - 13

## 19. సూ : ఉత్క్రాన్తి గత్యాగతీనాం

**వివృతిః** :- జీవస్య నిత్యత్వ — చిద్రూపత్వే ప్రసాధ్య పరిమాణం విచారయతి-ఉత్క్రాన్తిగత్యాగతీనాం=ఉత్క్రాన్త్యాదీనాం శ్రవణాత్ — "స యదా అస్మా చ్ఛరీరా దుత్క్రామతి" ఇతి శ్రుతా వుత్క్రాన్తి శ్రుతా — "చంద్రమస మేవ తే సర్వే గచ్ఛన్తి" ఇతి శ్రుతౌ గతి శ్శ్రుతా—"తస్మా ల్లోకా త్పున రేత్యస్మై లోకాయ కర్మణే" ఇతి శ్రుతౌ ఆగతి శ్శ్రుతా. ఏవం శ్రుతిషు జీవ స్యోత్క్రాన్తే ర్గతే రాగతే శ్చోపలభ్యమానత్వాత్, జీవోఽణుపరిమాణ ఏవేతి ప్రతి పత్తవ్యం—విభుత్వే తు ఉత్క్రాన్త్యాదే రసంభవః — మధ్యమ పరిమాణత్వే అనిత్యత్వ ప్రసంగః — ఇతి—

వివరణము :- జీవుడు నిత్యుడు, జ్ఞానమే స్వరూపముగా కలవాడు అని నిర్ధరించి అతని పరిమాణమునుగూర్చి చర్చించు చున్నారు. "స యదా అస్మాచ్ఛరీరాదుత్క్రామతి" ఆ జీవుడీ దేహమునుండి యెప్పుడుత్క్రాంతి పొందనో అని చెప్పుచు ఈ శ్రుతి జీవున కుత్క్రాంతిని వర్ణించినది. ఉత్క్రాంతి యనగా దేహమును వీడిపోవుట. "చంద్రమస మేవ తే సర్వేగచ్ఛన్తి" ఆ జీవులందరు చంద్రలోకమునుగూర్చి వెళ్ళుచున్నారు అని చెప్పుచు ఈ శ్రుతి జీవాత్మకు గతిని=గమనమును వర్ణించినది. "తస్మా ల్లోకా త్పున రేత్యస్మై లోకాయ కర్మణే" కర్మఫల భూతమగు నా లోకమునుండి తిరిగి కర్మానుష్ఠానముకొరకు

యీ లోకమునకు జీవుడు వచ్చుచున్నాడు అని చెప్పుచు ఈ శ్రుతి జీవాత్మకు ఆగతిని=అగమనమును వర్ణించినది. ఇట్లు శ్రుతులలో ఉత్క్రాంతి గత్యాగతులు వర్ణింపబడియుండుటచే జీవు డణు పరిమాణము కలవాడని నిర్ణయించవలయును. జీవుడు విభువు (సర్వవ్యాపకుడు—పరమమహత్పరిమాణము కలవాడు) అని యనుచో అట్టి ఆత్మకు విభువులగు ఆకాశాదులకువలె చలన రూపములగు ఉత్క్రాంత్యాదులు సంభవించనేరవు. అణుపరిమాణము కాక, మహః పరిమాణముకాక మధ్యమ పరిమాణము కలవాడన్నచో మధ్యమ పరిమాణముగల ఘటాదులకువలె అనిత్యత్వము సిద్ధించును. కాన జీవుడణుపరిమాణము కలవాడే అని నిర్ణయింప దగును.

## 20. సూ : స్వాత్మనా చోత్తరయోః

వివృతిః :- యద్య ప్యుత్క్రాన్తిశబ్దస్య దేహస్వామ్యనివృత్తి రర్థ ఇతి ; అచలత్యపి జీవే—తస్య విభుత్వేపి దేహస్వామ్యనివృత్యా ఉత్క్రాన్తి వ్యవహార ఉపపద్యేత ఏవేతి వక్తుం శక్యతే—అథాపి ఉత్తరయోః = గత్యాగత్యోః—గమనక్రియాకర్తు రుత్తరపూర్వదేశ సంయోగవాచినో రచలతి కర్తర్యసంభవత్యోః—స్వాత్మనా – చ = జీవాత్మనైవ సంబంధా దణు రేవ జీవ ఇతి –

వివరణము :- ఉత్క్రాంతి శబ్దమునకు దేహమునందు గల స్వామిత్వము యాజమాన్యము వదిలిపోవుట అను అర్థమును స్వీకరించి జీవాత్మ చలింపకున్నను అట్టి ఉత్క్రాంతి సంభవించ వచ్చునన్ననూ — గతి. ఆ గతులు రెండును అట్లు కానేరవు. ఈ రెండు శబ్దములును ఒక స్థానమున నున్నవానికి తదుత్తర పూర్వదేశ సంయోగమును కలిగించు చలన రూప క్రియలను బోధించు స్వభావము కలవి. వానికి జీవాత్మతోడ సంబంధము పూర్వోక్త శ్రుతులలో కానవచ్చుచుండుటచేత ఆత్మ చలించువా డనియు, కాననే అణుస్వరూపుడనియును గ్రహింపదగును.

## 21. సూ : నాణురతచ్ఛ్రుతేరితి చేన్నేతరాధికారాత్

వివృతిః :_ అతచ్ఛ్రుతేః=తచ్ఛబ్దోఽత్ర అణుత్వవాచీ—న— తత్ = అణుత్వవిపరీతం మహత్వం=అతత్—తస్య శ్రుతిః = మహత్వ ప్రతిపాదికా శ్రుతిః=అతచ్ఛ్రుతిః "సవా ఏష మహా నజ ఆత్మా...." ఇత్యాదిః—తస్యాః శ్రుతేః ఆత్మనః అణుత్వవిపరీత మహత్పరిమాణ శ్రవణాత్—న—అణుః=ఆత్మా అణుపరిమాణో న భవతి—ఇతి— చేత్=ఇత్యుచ్యతే చేత్—న=న తథా వక్తుం శక్యతే—కుతః ? ఇతరాధికారాత్=తస్యాః శ్రుతే రితరస్య జీవాత్మాపేక్షయాఽన్యస్య పరమాత్మనః ప్రకరణే పరిపఠితత్వాత్—తస్మా జ్జీవాత్మా అణు రిత్యస్య న కాపి క్షతిః –

వివరణము :_ "స వా ఏష మహా నజ ఆత్మా" ఆ ఆత్మ ఉత్పత్తి లేనివాడు_మహత్పరిమాణము కలవాడు_అని వర్ణించు చున్న ఈ శ్రుతినిబట్టి ఆత్మ అణు పరిమాణము కలవాడు కాదు, తద్విపరీతమగు మహత్పరిమాణము కలవాడని యనుటయు తగదు. ఏల యన_ఈ శ్రుతివాక్యము జీవాత్మ ప్రకరణములో కాక పరమాత్మ ప్రకరణములో పఠింపబడినది గనుక. కాన జీవాత్మ అణుపరిమాణము కలవాడే అని అనుటలో దోషమేమియును లేదు.

## 22. సూ : స్వశబ్దోన్మానాభ్యాం చ

వివృతిః :_ చ = కించ – స్వశబ్దోన్మానాభ్యాం = స్వశబ్దః= "ఏషోఽణు రాత్మా చేతసా వేదితవ్యః" ఇతి ఆత్మన స్సాక్షా దణుత్వ ప్రతిపాదికా శ్రుతిః – ఉన్మానం=ఉద్ధృత్యమానం అత్యల్పత్వం "ఆరాగ్రమాత్రో హ్యవరోఽపి దృష్టః" ఇత్యున్మాన ప్రతిపాదికా శ్రుతిః – తాభ్యాం జీవాత్మా అణు రేవే త్యవగమ్యతే –

వివరణము :_ "ఏషోఽణు రాత్మా చేతసా వేదితవ్యః" ఈ యాత్మ అణుస్వరూపుడు – సంస్కరింపబడిన సూక్ష్మార్థగ్రాహి యగు చిత్తముతో తెలిసికొనదగినవాడు అని వర్ణించు ఈ శ్రుతి సాక్షాత్తుగ ఆత్మకు అణుత్వమును ప్రతిపాదించుచున్నది.

ఈ శ్రుతిని సూత్రములోని స్వశబ్దము బోధించుచున్నది. ఉన్మాన మనగా అత్యన్తాల్పత్వము — "ఆరాగ్రమాత్రో హ్యవరోపి దృష్టః" ఆత్మ ముల్లుకర్రయొక్క చిగురుభాగమున గల ముల్లు కొనకంటె సూక్ష్మమైనవాడు-అని=అత్యంతాపకృష్ట పరిమాణము కలవాడని వర్ణించు శ్రుతి ఉన్మానశ్రుతి—ఈ స్వశబ్ద—ఉన్మాన శ్రుతులనుబట్టి జీవాత్మ అణుపరిమాణము కలవాడనియే స్పష్టమగు చున్నది.

## 23. సూ : అవిరోధ శ్చందనవత్

వివృతి :- చందనవత్=యథా హరిచందనబిందో రేహైకదేశ స్థితస్యాపి సకలదేహవ్యాపి హ్లాదకారిత్వ మేవం అవిరోధః=అణో రపి జీవస్య దేహైకదేశ స్థితస్యాపి సకలదేహగత సుఖాద్యనుభవే విరోధాభావః-

వివరణము :- ఆత్మ అణువైనచో సకల శరీరమును వ్యాపించి సుఖదుఃఖాద్యనుభూతి (సుఖదుఃఖాది జ్ఞానము) ఎట్లు కలుగునను ఆశంకకు సమాధానము—మంచి గంధపుచుక్క శరీరమున నొక్కచోటనే ఉన్ననూ శరీరమున కంతకును ఆహ్లాదమును కలిగించుటలేదా అట్లే అణువైన జీవుడు శరీరమున నేదో ఒక భాగములో నున్నను సకల శరీరగత సుఖాది జ్ఞానమును కలిగించవచ్చును. విరోధమేమియును నుండదు.

## 24. సూ : అవస్థితి వైశేష్యా దితిచే న్నాభ్యుపగమా ద్ధృది హి

వివృతిః :- పూర్వం చందనబిందు దృష్టాన్తే నాణోరపి సతో జీవస్య సకలదేహవ్యాపి సుఖదుఃఖానుభూతి రవిరుద్ధేతి ప్రతిపాదితం- అత్ర తద్దృష్టాన్తే వైషమ్య మాశంక్య ప్రతిక్షిపతి-అవస్థితివైశేష్యాత్= చందనబిందో ర్దేహైకదేశావస్థానస్య విశేషతో దృష్టత్వాత్ సర్వాంగీణాహ్లాదకారిత్వే కల్పనా యుక్తా—జీవస్య తు దేహైకదేశావస్థానస్యాప్రత్యక్షత్వాత్ తత్సర్వ శరీరగత సుఖాదిజ్ఞానకల్పనా న యుక్తా—

ఇతి—చేత్=ఇత్యుచ్యతే చేత్ – న=తథా వక్తుం న శక్యతే—కుతః ? హృది—హి=“ హృది హ్యేష ఆత్మా ” ఇత్యాది శ్రుతిభ్యః జీవస్యాపి దేహైకదేశభూత హృదయ పుండరీక వర్తిత్వస్య—అభ్యుపగమాత్= అంగీకృతత్వాత్—న దృష్టాన్త, దార్ష్టాంతికయో ర్వైషమ్యం–తస్మా దణు రేవ జీవః—

వివరణము :– చందనబిందువు=మంచిగంధపు చుక్కను దృష్టాంతముగా నిచ్చి జీవు డణు రూపుడే ఐనను సకలదేహవ్యాపి సుఖదుఃఖానుభవమును కలిగించు నన్నుటలో విరోధము లేదని ప్రతిపాదింపబడినది. కాని యీ దృష్టాంతము సరియైనది కాదు ; విషమము అని ఆక్షేపించి సమాధాన మిటు చెప్పబడుచున్నది.— చందనబిందువు దేహమున నొక స్థానముననే కలదు ; అంతటు లేదు అని విశేషముగు—స్పష్టముగ – ప్రత్యక్షముగ చూడబడు చున్నది గాన తదనుగుణముగ సర్వాంగవ్యాపి, ఆహ్లాదకారిత్వము కల్పింపబడుట అచట యుక్తమే–కాని జీవుడు దేహైక దేశములో– దేహమున నొక భాగములోనే ఉన్నాడు కాని సర్వత్ర–దేహము నందంతటు లేడని విశేష ప్రత్యక్షము లేదు కాన నా అణురూపుడగు జీవునకు సర్వదేహవ్యాపి సుఖాదిజ్ఞాన కల్పనము యుక్తము కాదు అని యనుట పొసగదు. ఏల యన ? “హృది హ్యేష ఆత్మా” ఈ జీవాత్మ హృదయమునం దుండెను అని వర్ణించుచున్న ఇట్టి శ్రుతి వాక్యములవలన దేహైక దేశమగు హృదయపుండరీకమున జీవుని యునికి అంగీకరింపబడినది. కనుక దృష్టాంత దార్ష్టాంతి కములకు వైషమ్యము లేదు. కాన జీవు డణు పరిమాణము కలవాడే యని నిర్ణయము.

## 25. సూ : గుణాద్వా లోకవత్

వివృతిః :– వా=యద్వా – గుణాత్=అణోరపి సతో జీవస్య వ్యాపకా త్సంకోచవికాసశీలా చ్చైతన్యగుణాత్ – సకలశరీరవ్యాపి

కార్య ముత్పద్యత ఇత్యత్ర న కోపి విరోధః — కథం ? లోకవత్— యథాలోకే మణిప్రదీపాదీనాం గేహైకదేశావస్థితానా మల్పత్వేపి స్వప్రభాత్మక గుణవశా త్సకలగేహం వ్యాప్య ప్రకాశకరణం దృశ్యతే — తద్వదితి.

వివరణము :- జీవు డణు పరిమాణము కలవాడే ఐనను వ్యాపకమగు సంకోచ వికాస స్వభావము కలిగిన చైతన్య గుణమునుబట్టి సమస్త దేహమును వ్యాపించిన సుఖాద్యనుభవ రూపమగు కార్యము పుట్టు ననుటలో విరోధమేమియు నుండదు. ఎట్లనిన—లోకమునందు మణి—దీపము—మొదలగునవి గృహము యొక్క ఒక ప్రదేశములో నున్నవియు- అల్పమైనవియు నైనను వానియొక్క ప్రభ యనుగుణమునుబట్టి గృహమునంతను వ్యాపించిన ప్రకాశమును కలిగించుచుండుట ఎట్లు కానవచ్చు చున్నదో అట్లే అని తెలియదగును.

## 26. సూ : వ్యతిరేకో గన్ధవత్

**వివృతిః** :- పటాదే ర్గుణి నోన్యత్ర గుణస్య శుక్లత్వాదే ర్వృత్తి ర్యథాఽనుపపన్నా తథా దేహైకదేశస్థ స్యాణో ర్జీవస్య యో జ్ఞానగుణః=చైతన్యగుణ స్తస్య సకలశరీరవృత్తిత్వం నోపపద్యతే- దీపప్రభా తు ద్రవ్య మే వేత్యత్ర నోదాహరణతా ముపగచ్ఛ తీత్యత్రోచ్యతే—గంధవత్ = యథా గంధస్య గుణస్యాపి సతో గంధ వద్ద్రవ్యా దన్యత్ర వ్యాప్తి రుపలభ్యతే. ఏవం వ్యతిరేకః = ఆత్మ సంబన్ధి చైతన్యగుణ స్యాప్యాత్మనః అన్యత్ర వ్యాప్తి రుపపద్యత ఏవేతి —

వివరణము :- వస్త్రములు మొదలుగాగల ద్రవ్యముల యందలి శుక్లత్వ పీతత్వాది (తెలుపు — పసుపు మొదలగు) గుణములకు ఆ ద్రవ్యములను వదలి మరియొక స్థానమున నునికి యెట్లు ఉపపన్నము కాదో అట్లే దేహముయొక్క ఒక భాగములో నుండు అణురూపుడగు జీవునియొక్క చైతన్యగుణము శరీరమునం

దంతటను వర్తించుననుటయును ఉపపన్నము కానేరదు. దీప ప్రభ యనునది ద్రవ్యముగాని గుణముకాదు గనుక నీ సందర్భ ములో నది దృష్టాంతము కాజాలదని యనగా చెప్పబడుచున్నది- గంధమనున• గుణమే ఐనను గంధవద్ద్రవ్యమగు పుష్పాదులను వదలి స్థానాంతరముననను దానికి వ్యాప్తి యె ట్లుపలభ్యమానమగు చున్నదో అట్లే ఆత్మసంబంధియగు చైతన్యగుణమునకును ఆత్మ వున్నచోటుననేగాక సర్వదేహ ప్రదేశములయందును వ్యాప్తి కలదని యనుట యుక్తమే కాగలదు.

## 27. సూ : తథా చ ధర్శయతి

వివృతిః :- తథా—చ=ఆత్మన శ్చైతన్యగుణేన సకలశరీర వ్యాపిత్వం దర్శయతి = శ్రుతి రాత్మనో హృదయాశ్రయత్వ మణు పరిమాణత్వం చాభిధాయ "ఆలోమభ్యః-ఆనఖాగ్రేభ్యః" ఇత్యాదినా దర్శయతి—అతః అణుత్వ మాత్మన ఉపపన్న మేవేతి—

వివరణము :- ఆత్మ హృదయము నాశ్రయించి (హృదయమున) ఉండుననియు-అణుపరిమాణము కలదియనియు వర్ణించి "ఆలోమభ్యః—ఆనఖాగ్రేభ్యః" రోమముల వరకు — గోళ్ళ చిగురులవరకు వ్యాపించెను అని చెప్పుచు శ్రుతివాక్యము చైతన్యగుణముతో ఆత్మకు సకల శరీర వ్యాపిత్వము సంభవించు నని ప్రతిపాదించుచున్నది. కాన ఆత్మ అణుపరిమాణము కలవా డని యనుట యుక్తమే.—

## 28. సూ : పృథగుపదేశాత్

వివృతిః :- పృథగుపదేశాత్ = "ప్రజ్ఞయా శరీరం సమా రుహ్య" ఇత్యాది శ్రుతౌ—ఆత్మన శ్శరీరసమారోహణే ప్రజ్ఞాశబ్దితస్య చైతన్యస్య కరణత్వేన, ఆత్మనః కర్తృత్వేన చ పృథగుపదేశాత్ ఆత్మనో జ్ఞానాఖ్యః కశ్చిద్గుణః కరణీభూతో ఽస్తీతి తేనైవ చ సర్వ శరీరవ్యాప్తి రాత్మన స్సంభవతీతి చావగమ్యతే — తస్మాదణు రేవాత్మేతి పూర్వః పక్షః—

వివరణము :- "ప్రజ్ఞయా శరీరం సమారుహ్య" అను నీ శ్రుతియందు ఆత్మ శరీరము నారోహించుటలో ప్రజ్ఞాశబ్దార్థ మగు చైతన్యమును కరణము—సాధనముగాను—ఆత్మను కర్తను గాను ఇట్లు ఆత్మ—చైతన్యములను వేరుగ వర్ణించి యుండుటచేత ఆత్మకు జ్ఞానమను = చైతన్యమను గుణము సర్వశరీరవ్యాప్తిలో సాధనముగా కలదని—తద్వారా ఆత్మకు సర్వశరీరవ్యాప్తి యేర్పడుననియు తెలియబడుచున్నది కాన జీవుడణుపరిమాణము కలవాడని యనుట యుక్తము అని పూర్వపక్షుల యాశయము.

## 29. సూ : తద్గుణసారత్వా త్తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్

వివృతిః :- తద్గుణసారత్వాత్ = తస్యాః = బుద్ధేః గుణాః= తద్గుణాః=ఇచ్ఛా ద్వేష సుఖదుఃఖ పరిచ్ఛిన్నత్వాదయః—తే ఏవ సారః=ప్రధానం యస్య జీవస్య స తద్గుణసారః—తస్య భావః= తద్గుణసారత్వం తస్మాత్—తద్గుణసారత్వాత్ = తద్గుణప్రధానత్వా దాత్మనః—తద్వ్యపదేశః = బుద్ధిగత పరిచ్ఛిన్నత్వాది వ్యపదేశః "వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ—ఇత్యాది శ్రుత్యా కల్పితః—న త్వయం వ్యపదేశ స్స్వాభావికః—ప్రాజ్ఞవత్=యథా ప్రాజ్ఞస్య పరమేశ్వరస్య సగుణోపాసనేషు దహరద్యుపాధి గుణ సారత్వాత్ (దహరాద్యుపాధివశాత్) అణీయస్త్వాదికం వ్యపదిశ్యతే తద్వత్—ఆత్మ న్యల్పత్వాది (అణుత్వాది) వ్యపదేశః అనాద్య విద్యాకృత బుద్ధితాదాత్మ్యాధ్యాస నిబంధనః—ఇత్యేతత్ "బుద్ధే ర్గుణేనాత్మ గుణేన చైవ హ్యారాగ్రమాత్రో హ్యవరోపి దృష్టః" ఇత్యాది శ్రుత్యై వావగమ్యతే—తతశ్చ తత్త్వమసీత్యాది శ్రుతిభ్యో జీవస్య బ్రహ్మాభేదావగమా ద్వ్యావత్పరం బ్రహ్మ తావానేవ జీవో భవితు మర్హతి నాణుత్వ మాత్మన ఇతి సిద్ధాన్తః—

వివరణము :- తద్గుణములనగా ఆ బుద్ధియొక్క గుణము లని అర్థము—ఆ గుణములే ప్రధానముగా కలవాడు తద్గుణసారః అని చెప్పబడును. తద్గుణసారః అనగా జీవుడని యర్థము—

ఆ బుద్ధియొక్క గుణములే ప్రధానముగా కలవాడగుటవలన ఆ గుణములతో అనగా పరిచ్ఛిన్నత్వము=స్వల్పపరిమాణము — మొదలగు గుణములతో "వాలాగ్ర శతభాగస్య శతధా కల్పితస్య చ" వెంట్రుక కొనలోని నూరవ వంతును నూరు భాగములుగా కల్పించగా నెంత స్వల్పపరిమాణ మేర్పడునో అట్లు అత్యంత సూక్ష్మపరిమాణము కలవాడు ఆత్మయని కల్పించి శ్రుతి వర్ణించు చున్నది. అంతియేకాని యిట్టి వర్ణనములు (ఆత్మకు గుణ సంబంధ వర్ణనములు) స్వాభావికములు కావు. ఎట్లన ? ప్రాజ్ఞు డనగా పరమేశ్వరుడు పరమేశ్వరునియొక్క సగుణోపాసనముల యందు దహరము మొదలగు ఉపాధులయొక్క గుణములనుబట్టి అణీయస్త్వము—అత్యంత సూక్ష్మత్వము మొదలగు గుణములెట్లు పరమేశ్వరునకు వర్ణింపబడుచున్నవో అట్లే ఆత్మకును అల్పత్వాది (అణుత్వాది) వర్ణనము అనాదికాల ప్రవృత్తమగు అవిద్యా ప్రభావముచేతనైన బుద్ధితాదాత్మ్య భ్రమమును పురస్కరించుకొని జరుగుచున్నది. ఈ యంశము "బుద్ధేర్గుణే నాత్మగుణేనచైవ హ్యారాగ్రమాత్రో హ్యవరోపి దృష్టః" ఆత్మ బుద్ధ్యుపాధికుడు గాన బుద్ధిగతమగు గుణవిశేషము నిమిత్తము కాగా ఆ గుణము ఆత్మకు సంబంధించిన గుణమే అని భ్రాంతి యేర్పడును. భ్రాంతి కల్పితమగు ఆ గుణముచేతనే ఆరాగ్రమాత్రుడుగా (అపకృష్ట పరిమాణము కలవాడుగా) జీవుడు గ్రహింపబడుచున్నాడు; శ్రుతులయందు వర్ణింపబడుచును నున్నాడు అంతియేగాని ఆత్మ స్వయముగ అనంతుడు ; ఏ విధమైన పరిచ్ఛేదము లేనివాడు అని యర్థము ; ఇట్లు కాగా "తత్త్వమసి" మొదలగు శ్రుతులలో జీవాత్మకు బ్రహ్మాభేదము బోధింపబడుచుండుటవలన పరబ్రహ్మ వస్తువెంత పరిమాణము కలదియో జీవుడును అంత పరిమాణము కలవాడనుట యుక్తమగును. కాని ఆత్మ అణుపరిమాణము కలవాడనుట యుక్తము కాదు అని సిద్ధాంతము.

## 30. సూ : యావదాత్మభావిత్వాచ్చ న దోష స్తద్దర్శనాత్

వివృతిః :- ఆత్మ న్యణుత్వాది సంసారస్య బుద్ధ్యాద్యుపాధి ప్రయుక్తత్వే కదాచి ద్బుద్ధ్యా వియోగే సంసారో న స్యా దిత్యాక్షేపే- ఉచ్యతే—దోషః-"సంయోగా విప్రయోగాన్తా" ఇతి న్యాయేన— తత్తాదాత్మ్య తద్ధర్మాధ్యాసహేతో ర్బుద్ధిసంయోగస్య వినాపి యత్నం వియోగావశ్యం భావాత్—బుద్ధివియోగే స త్యాత్మనః అసంసారిత్వ మకస్మా దేవ స్యా దిత్యయం దోషః—న = అస్మాకం మతే నైవ ప్రసరతి-కుతః? యావదాత్మభావిత్వాత్ = బుద్ధిసంయోగస్య యావ దాత్మన స్సంసారిత్వం భవతి. (సమ్యగ్దర్శనేన యావ దావిద్యకం సంసారిత్వమస్యన నివర్తతే) తావ ద్భావిత్వాత్ = బుద్ధిసంయోగస్య యావత్సంసారిత్వం మనువృత్తే స్సద్భావాత్-కుత ఏత దవగమ్యత ఇతి చేత్-తద్దర్శనాత్ = "స సమాన స్సన్నుభౌ లోకా వనుసంచరతి ధ్యాయతీవ లేలాయతీవ" ఇత్యాది శ్రుతి దర్శనా దవగమ్యత ఇతి- (సమాన స్సన్నిత్యస్య బుద్ధితాదాత్మ్యమాపన్న ఇత్యర్థః—)

వివరణము :- ఆత్మకు అణుత్వాది పరిమాణము మొదలగు గుణాది సంబంధరూపమైనది సంసారము - అది బుద్ధ్యాద్యుపాధి ప్రయుక్తము. కాన నా బుద్ధితో ఆత్మకు వియోగము సంభవించగా సంసారము తొలగిపోయినది యగును గదా! అని ఆక్షేపమురాగా చెప్పబడుచున్నది—"సంయోగా విప్రయోగాంతాః" అను లోక సిద్ధన్యాయము ననుసరించి ఆత్మకు బుద్ధితోగల తాదాత్మ్యాధ్యాస కును, బుద్ధిధర్మములగు గుణాదులతో గల సంబంధాధ్యాసకును మూలకారణనగు అవిద్యాప్రయుక్తమైన బుద్ధి సంయోగమునకు ప్రయత్నమేమియు లేకుండగనే వియోగ మవశ్యము సంభ వించును గాన నట్లు బుద్ధివియోగ మేర్పడగా ఆత్మకు అసంసా రిత్వము—సంసార నివృత్తి యే ప్రయత్నమును లేకుండగనే సంభవించవలసివచ్చును. అట్లగుచో మోక్షోపాయోపదేశము

వ్యర్థము కాదా ? అనః నీ దోషము మా మతములో ప్రసరించదు. ఏల యన ? బుద్ధిసంయోగ మనునది ఆత్మ కెంతవరకు సంసార ముండునో అనగా సమ్యగ్ జ్ఞానమువలన అవిద్యా ప్రయుక్తమైన సంసార మెంతవరకు తొలగిపోదో — అంతవరకును నుండును గాన—అనగా నెంతవరకు సంసారమనునది యుండునో అంత వరకును బుద్ధిసంయోగ మనువర్తించుచునే యుండును గనుక అని అర్థము—ఈ యంశమెటు తెలియబడుచున్నది యనినచో— " స సమాన స్సన్నుభౌలోకా వనుసంచరతి ధ్యాయతీవ లేలాయ తీవ " ఆ ఆత్మ సమానస్సన్ అనగా బుద్ధితాదాత్మ్యమును పొందిన వాడగుచు కర్మఫలభూతమగు ఉభయ లోకములయందును క్రమముగ సంచరించుచున్నాడు. తనకు ఉపాధియగు బుద్ధితో తాదాత్మ్యధ్యాసను పొందియున్న కారణమున నా బుద్ధి ధ్యానము చేయుచు నున్నప్పుడు అనగా ఏకాగ్రవృత్తిని పొందియున్నప్పుడు ఆత్మ ధ్యానించుచున్నవాడు వలె నుండును. అట్లే ఆ బుద్ధి చలన స్వభావము కలిగియున్నప్పుడు చలించుచున్నవాడు వలె నుండును. అని యిట్లు వర్ణించు శ్రుతులవలన తెలియబడు చున్నది.

## 31. సూ : పుంస్త్వాదివత్త్వస్య సతోఽభివ్యక్తియోగాత్

వివృతిః :— సుషుప్తిప్రళయయో రాత్మనో బుద్ధిసంయోగోఽస్తీతి వక్తుం న శక్యతే—తదాత్వే బుద్ధ్యాది సర్వకార్యప్రళయస్యాభ్యుపగతత్వాత్ — అతో యావదాత్మభావిత్వం బుద్ధిసంయోగస్య కథ ముపపద్యేత ఇత్యత్రోచ్యతే—పుంస్త్వాదివత్=బాల్యే శక్త్యాత్మనా విద్యమానస్యైవ పుంస్త్వస్య శ్మశ్ర్వాదే ర్యథా యౌవనే—అభివ్యక్తిః— సతః=ఏవ మస్య సుషుప్తిప్రళయయో శ్శక్త్యాత్మనా విద్యమానస్యైవ బుద్ధిసంయోగస్య అభివ్యక్తిః=పునః ప్రబోధసర్గయో రభివ్యక్తే స్సంభవా ద్యావదాత్మభావిత్వ మస్యోపపద్యత ఏవ—ఇతి.

వివరణము :- సుషుప్తియందును - ప్రళయమునందును ఆత్మకు బుద్ధితో సంయోగము కలదనుట కవకాశము లేదు. ఆ సమయమున బుద్ధ్యాదికమగు సర్వకార్య ప్రపంచముయొక్క ప్రళయ మంగీకరింపబడి యుండెను గదా! కాన ఆత్మకు సంసార మున్నంతవరకును బుద్ధి సంయోగ ముండుననుట ఎట్లుపపన్నము కాగలదు. అను నీ ఆ శంకకు సమాధానము చెప్పబడుచున్నది.

బాల్యమున బీజరూపముగా నుండియున్న పుంస్త్వము నకును-తచ్చిహ్నములగు మీసకట్టు వగైరాలకును యౌవనము ప్రాదుర్భవింప నెట్లభివ్యక్తి యేర్పడునో—అట్లే సుషుప్తి, ప్రళయ ములయందు బీజరూపముగానుండి యున్న బుద్ధిసంయోగమునకు తిరిగి ప్రబోధము—సృష్టి యేర్పడగా అభివ్యక్తి—ప్రకటభావ మేర్పడును. కాన బుద్ధిసంయోగమునకు యావదాత్మ భావిత్వము=ఆత్మ కెంతవరకు సంసారముండునో అంతవరకును నుండుట యనునది ఉపపన్నమే యగును.

32. సూ : నిత్యోపలబ్ధ్యనుపలబ్ధి ప్రసంగోఽన్యతర నియమో వాఽన్యథా

వివృతిః :- బుద్ధ్యుపాధి ప్రయుక్త మాత్మన స్సంసారిత్వ మిత్యుపపాదితం - తత్తథాస్తు - బుద్ధిసద్భావే కిం మాన మిత్యత ఆహ - బుద్ధ్యాఖ్య మన్తఃకరణం ఆత్మోపాధిః—తదస్తిత్వ మవశ్య మభ్యుపగన్తవ్యం అన్యథా=అనభ్యుపగతే తస్మిన్ నిత్యోపలబ్ధ్యను పలబ్ధిప్రసంగః=నిత్యోపలబ్ధిప్రసంగోవా-నిత్యానుపలబ్ధిప్రసంగో వా స్యాత్, ఆత్మేంద్రియవిషయాణా ముపలబ్ధి సాధనానాం సన్నిధానే నిత్యముపలబ్ధి ర్వా-సత్స్వపి తేషు సాధనేషు తేషామ కించిత్కరత్వే నిత్య మనుపలబ్ధి ర్వా ప్రసజ్యేతేత్యర్థః—అతః కదా చిత్కోపలబ్ధి సిద్ధ్యర్థం - అన్యతరనియమః - వా=అన్యతరస్య=ఆత్మనః - ఇంద్రి యాణాం వా—నియమః=శక్తిప్రతిబన్ధః వక్తవ్యః స్యాత్—స చ న

సంభవతి—ఆత్మనః అవిక్రియత్వాత్ – నిర్ధర్మకే ఆత్మని శక్తేరభావా దిత్యర్థః—ఇంద్రియాణా మకస్మాత్తదయోగాచ్చ -తస్మా ద్యస్యావ ధానేన ఉపలబ్ధిః—యస్యానవధానేన అనుపలబ్ధి శ్చ భవతః – తత్ బుద్ధ్యపరపర్యాయ మంతఃకరణ మవశ్య మస్తీత్యభ్యుపగన్తవ్యం— తతశ్చ సిద్ధ మన్తఃకరణం—తత్ర్పయుక్తమాత్మన స్సంసారిత్వ మితి చ సిద్ధమ్—

వివరణము :- బుద్ధ్యాదిరూపమగు ఉపాధి సంబంధము వలన నాత్మకు సంసార మేర్పడునని ఉపపాదింపబడినది. ఆ సంగతి నట్లుండ నిండు. బుద్ధి యనునది కలదనుటలో ప్రమాణమేమి ? అని యనువారికి సమాధానమును చెప్పు చున్నారు. బుద్ధి యనగా అంతఃకరణము– అది ఆత్మకు ఉపాధి– దానియొక్క అస్తిత్వము (అది కలదని) అవశ్య మంగీకరింప వలయును–అట్లంగీకరింపక యున్నచో– నిత్యోపలబ్ధి ప్రసంగము కాని, నిత్యానుపలబ్ధి ప్రసంగము కాని యేర్పడగలదు. ఉపలబ్ధి యనగా సాక్షాత్కారము—ప్రత్యక్షజ్ఞానము అని యర్థము – అది కలుగవలయునన్న దీనికి సాధనములు ద్రష్టయగు ఆత్మవస్తువు- ఇంద్రియములు—విషయము (దర్శింపదగిన వస్తువు)న్నూ – ఇవియే ఉపలబ్ధి సాధనములని యన్నచో వీనికి సన్నిధాన మేర్పడిన ఎల్లప్పుడునూ ఉపలబ్ధి కలుగుచునే యుండవలయును. ఇవి యున్ననూ ఇవి కార్యకారులు కాదన్నచో ఎల్లప్పుడునూ ఉపలబ్ధి లేకపోవుటయే తటస్థించవలసివచ్చును. ఇవి ఉన్నను నొకప్పుడు ఉపలబ్ధి కలుగుటయు—ఒకప్పుడు కలుగకుండుటయు నిట్లు ఉపలబ్ధి కాదా చిత్కముగా లోకానుభవమువలన తెలియవచ్చు చున్నది. ఇట్టి కాదా చిత్కోపలబ్ధిని సమర్థించుటకు అన్యతర నియమము చెప్పవలసి వచ్చును. అనగా పదార్థముయొక్క సాక్షాత్కారమునకు సాధనములుగా స్వీకరింపబడిన – ఆత్మ— ఇంద్రియములు అను నీ రెండింటిలో నేదో ఒక దానికి సామర్థ్యము

ఒకప్పుడు ప్రతిబద్ధమైపోవును అని చెప్పవలయును. అది కుదరదు—ఏల యన ? ఆత్మ వికార రహితము=నిర్ధర్మకము గాన నచట శక్తి కలదనుటయే అనుపపన్నము—కాన నాత్మకు శక్తి ప్రతిబంధము చెప్ప వలనుపడదు. ఇంద్రియములకు శక్తి ప్రతిబంధము చెప్పవలయునన్న—వానికిగల శక్తి ఒకప్పుడు ప్రతిబంధింపబడును. ఒకప్పుడు కార్యకారి యగునని చెప్పుటకు తగు హేతువును నిరూపించవలయును. అట్లుకాక అకస్మాత్తుగ శక్తి ప్రతిబద్ధమగు ననుట యుక్తము కాదు. అందువలన ఏ వస్తువుయొక్క అవధానము=ఏకాగ్రత వలన అనగా ఏ వస్తువు సన్నిహితముకాగా ఆ యా ఇంద్రియములద్వారా తత్తత్పదార్థము లకు సంబంధించిన ఉపలబ్ధి కలుగుచున్నదో—ఏ వస్తువుయొక్క అనవధానముచేత ఉపలబ్ధి కలుగక పోవుచున్నదో ఆ వస్తువు నొకదానిని కాదా చిత్కోపలబ్ధిని సమర్థించుటకై యంగీకరించ వలయును. ఆ వస్తువును బుద్ధి యని, అంతఃకరణ మని వ్యవహరింతురు. ఈ హేతువుల వలన నంతఃకరణము=బుద్ధి యనునది కలదనియు—ఆత్మకు తద్యుక్తముగ సంసార మేర్పడుననియు సిద్ధమగుచున్నది.

## కర్త్రధికరణమ్ - 14

## 33. సూ : కర్తా శాస్త్రార్థ వత్త్వాత్

వివృతిః :- ఏవం బుద్ధే స్సద్భావం ప్రసాధ్య కర్తృత్వ మాత్మనో బుద్ధే ర్వేత్యేత దత్ర విచార్యతే—కర్తా=జీవాత్మైవ కర్తా— న బుద్ధిః—కస్మాత్ ? శాస్త్రార్థవత్త్వాత్=యజేత-దద్యాత్-ఇత్యాదేః ప్రవర్తకస్య కర్తుః ఫలప్రతిపాదకస్య శాస్త్రస్య ప్రయోజనవత్త్వాత్- అన్యథా తదనర్థకం స్యాత్—తద్ధి కర్తు స్సతః కర్తవ్యవిశేష ముప దిశతి—న చానతి కర్తరి తదుపపద్యేత—బుద్ధే స్తు న కర్తృత్వం— బుద్ధే రచేతనత్వేనా ప్రవర్త్యత్వాత్=న క్వాపి లోకే ఽథాది రచేతనః ఫలాయ ప్రేరకేన వాక్యేన ప్రేర్యమాణో దృష్టః, శ్రుతో వా—అత శ్చేతనో జీవాత్మైవ కర్తేతి—

వివరణము :- ఇట్లు బుద్ధిని సాధించి కర్తృత్వము ఆత్మకు సంబంధించినదియా, లేక బుద్ధికి సంబంధించినదియా యని యిచట విచారింపబడుచున్నది—కర్త జీవాత్మయే - కాని బుద్ధి కాదు - కారణ మేమియన, వేదములలోని యజేత-(యాగము ననుష్ఠింపుము-దేవుని పూజింపుము) దద్యాత్-(దానము చేయుము) ఈ మొదలుగాగల పురుషులను కర్తవ్యార్థములయందు ప్రవర్తింప జేయు-తత్కర్తలకు ఫలమును బోధించు విధి (శాసక) వాక్యములకు సార్థకత కలుగవలయునన్న చేతనుడగు ఒక కర్త వుండి తీరవలయును. లేకున్న నా విధివాక్యము లనర్థకములు కాగలవు. శాస్త్రము (విధివాక్యము) కర్త యొక డున్నప్పుడే ఆతనికి ఫల సాధకమగు కర్మ నుపదేశించి యాతని నా కర్మయందు ప్రవర్తింపజేయును. కర్తయే లేకున్న నా శాస్త్రోపదేశ ముపపన్నము కానేరదు. బుద్ధి కర్త యనుట యుక్తము కాదు. అచేతనము గాన నది శాస్త్రవాక్యములచే ప్రవర్తింపజేయబడదు. లోకమున నెచటను అచేతనములగు బండ్లు మొదలగునవి ఫలార్థము విహితకర్మలయందు శాస్త్రవాక్యోపదేశములచే ప్రవర్తింపజేయబడినట్లు కానవచ్చుట లేదు. వినబడుటయును లేదు. కాన చేతనుడగు జీవాత్మయే కర్త యని నిశ్చయింపదగును.

## 34. సూ : విహారోపదేశాత్

వివృతిః :- విహారోపదేశాత్ = “స్వే శరీరే యథా కామం పరివర్తతే ”—ఇతి శ్రుతౌ జీవప్రకరణే స్వప్నావస్థాయాం విహారస్య=స్వేచ్ఛాసంచారస్య ఉపదిష్టత్వాత్—జీవ ఏవ కర్తా - న హ్యకర్తుస్సంచరణ ముపపద్యతే—

వివరణము :- “ స్వే శరీరే యథాకామం పరివర్తతే ” జీవప్రకరణమునందలి యీ శ్రుతివాక్యములో స్వప్నావస్థయందు విహారము = స్వేచ్ఛాసంచారము ఉపదేశింపబడినది. ప్రకరణమునుబట్టి యీ విహారము జీవాత్మకు సంబంధించినది యని

నిశ్చయింపదగును. కాన జీవాత్మయే కర్త—కర్త కాకున్న నతనికి విహారము ఉపపన్నము కానేరదు గదా !

## 35. సూ : ఉపాదానాత్

**వివృతిః :**— **ఉపాదానాత్**—“ తదేషాం ప్రాణానాం విజ్ఞానేన విజ్ఞాన మాదాయ” ఇత్యాదినా శ్రుతౌ జీవప్రకరణే జీవస్య కరణానాం—ప్రాణానా ముపాదానస్య—స్వీకారస్య వర్ణనా దపి జీవ ఏవ కర్తా—నాన్యః—నహ్య కర్తుః కరణోపాదానం సంభవతి—

వివరణము :— “ తదేషాం ప్రాణానాం విజ్ఞానేన విజ్ఞాన మాదాయ ” జీవప్రకరణములోని యీ శ్రుతివాక్యములో జీవునకు జ్ఞానాదికరణములైన ప్రాణములను = ఇంద్రియములను గ్రహించుట వర్ణింపబడినది. కాన జీవుడే కర్త కాదగును. కర్త కానివాడు కరణములను—సాధనములను స్వీకరింపడు గదా !

## 36. సూ : వ్యపదేశాచ్చ క్రియాయాం న చే న్నిర్దేశవిపర్యయః

**వివృతిః :**— క్రియాయాం—లౌకిక వైదిక క్రియాసామాన్యే—వ్యపదేశాత్—చ—“ విజ్ఞానం యజ్ఞం తనుతే—కర్మాణి తనుతేఽపిచ—” ఇతి శ్రుతౌ—జీవస్య కర్తృత్వ వర్ణనా దపి—జీవః కర్తా ఇత్యభ్యుపగన్తవ్యం—న—చేత్—విజ్ఞాన మితి శబ్దేన జీవో న నిర్దిష్టః, బుద్ధిరేవ నిర్దిష్టా—ఇతి యద్యుచ్యేత—తర్హి నిర్దేశవిపర్యయః—కర్తృత్వనిర్దేశ విపర్యయః కరణత్వ నిర్దేశః “ విజ్ఞానేన ” ఇతి కృత స్స్యాత్—కర్మసు బుద్ధేః కరణత్వాత్—

వివరణము :— “ విజ్ఞానం యజ్ఞం తనుతే—కర్మాణి తనుతేఽపిచ ” అను నీ శ్రుతి వాక్యములో విజ్ఞాన శబ్దముతో జీవాత్మను నిర్దేశించి యాతనికి లౌకికములును, వైదికములును నగు సమస్త క్రియలయందును కర్తృత్వము వర్ణింపబడియున్నది గాన జీవుడే కర్తయని యంగీకరింపవలయును. విజ్ఞానశబ్దముచేత

జీవుడు నిర్దేశింపబడుటలేదు, బుద్ధియే యిచట నిర్దేశింపబడు చున్నది యనుచో శ్రుతిలో "విజ్ఞానం" అనుచోట దానికి విపర్యయముగ "విజ్ఞానేన" అని పఠింపబడియుండెడిది. కర్మల యందు బుద్ధికరణమని సుప్రసిద్ధమైన విషయము. తృతీయా విభక్తి కరణత్వమును నిర్దేశించును. అట్టి విభక్తి యిచట వాడబడ లేదు గనుక బుద్ధి యిచట నిర్దేశింపబడుటలేదని, కర్తృత్వబోధక ప్రథమావిభక్తి వాడబడియుండుటచే కర్తయగు జీవుడే యిచట నిర్దేశింపబడుచున్నాడనియు గ్రహింపవలయును.

## 37. సూ : ఉపలబ్ధివ దనియమః

వివృతిః :- జీవస్యైవ కర్తృత్వ మితి యదుచ్యేత తర్హి "స్వతంత్రః కర్తా" ఇతి న్యాయేన తస్య స్వాతంత్ర్యం వక్తవ్యం- తథాచ జీవ స్స్వతన్త్రశ్చే త్స స్వాభిమత మేవ కుర్యాత్ – అనభి మతంచ న కుర్యాత్-అస్వతన్త్రశ్చే త్కర్తృత్వ మేవ తస్య న స్యా దిత్యాశంకాయా ముచ్యతే—అనియమః=సత్యపి స్వాతంత్ర్యే జీవస్య కారకవైచిత్ర్యా దిష్టానిష్టయోః కరణే అనియమః=నియమో నాస్తీతి వక్తవ్యం—కథ మితి చేత్ ? ఉపలబ్ధివత్=యథా ఉపలబ్ధింప్రతి స్వాత్మనః స్వాతంత్ర్యే సత్యప్యనియమే నేష్ట మనిష్టం చోపలభతే- స్రక్చందనవనితా దీష్టవిషయోపలబ్ధౌ-విషకంటకా ద్యనిష్టవిషయోప లబ్ధౌ చానియమ స్తద్వత్ –

వివరణము :- "స్వతంత్రః కర్తా" అను నొక నియమము కలదు. దాని ననుసరించి జీవుడు కర్తయనుచో నాతనికి స్వాతంత్ర్యమును కలదని చెప్పవలయును. జీవుడు స్వతంత్రుడగుచో అభిమతమునే అతడు చేయవలయును. అనభి మతమును చేయకుండ నుండవలయును. లోకమున నట్టి నియమము కానవచ్చుటలేదు. జీవు డస్వతంత్రుడన్నచో నాతనికి కర్తృత్వమే లేకపోవల్లసివచ్చు నను నిట్టి యాశంక కలుగగా సమాధానము చెప్పబడుచున్నది.

జీవునకు స్వాతంత్ర్యమున్నను సాధన వైచిత్ర్యమునుబట్టి యిష్టానిష్టములను చేయుట విషయములో అనియమము=నియమా భావము=అనగా నియమము లేదని చెప్పవలయును. ఎట్లన ? [ ఉపలబ్ధియనగా ప్రత్యక్ష జ్ఞానము - సాక్షాత్కారము.] విషయ సాక్షాత్కారములో అనగా విషయ గ్రహణములో ఆత్మకు స్వాతంత్ర్యమున్నను నాతడు ఇష్టవిషయమును—అనిష్టవిషయ మును గూడ ననియతముగ గ్రహించుచున్నాడు. అనగా స్వచ్ఛందనాదిష్ట వస్తువులనే గ్రహించును—సాక్షాత్కరింపజేసి కొనును, విషకంటకాదులను గ్రహించకుండు నను నియమము లేదని యర్థము. ఇట్లే ఇష్టానిష్టకరణమునందును ఆత్మకు నియమాభావ ముపపన్నమే యగునని భావము.

## 38. సూ : శక్తివిపర్యయాత్

**వివృతిః :-** శక్తివిపర్యయాత్ - బుద్ధేః కర్తృత్వాంగీకారే కరణశక్తి ర్హీయేత—కర్తృత్వశక్తి శ్చాపద్యేత-బుద్ధేః కర్తృత్వశక్తౌ సత్యాం—తస్యా ఏవాహంప్రత్యయవిషయత్వ మభ్యుపగన్తవ్యం— కించ బుద్ధేః కర్తృత్వే కర్తుః కరణసాపేక్షత్వా త్కరణాంతర మపేక్షితం స్యాత్—తతశ్చ బుద్ధి రితి కర్తేతి నామమాత్రే వివాదః - న వస్తు భేదః కశ్చిత్—కరణవ్యతిరిక్తస్య కర్తృత్వాంగికారాత్—తస్మా త్కర్తా జీవో న బుద్ధిరితి—

వివరణము :- బుద్ధికి కర్తృత్వము నంగీకరించిన బుద్ధి యందలి కరణశక్తి=సాధనశక్తి లోపించినదగును. కర్తృత్వశక్తి నూతనముగ రావలసివచ్చును. బుద్ధికి కర్తృత్వశక్తి సంభవించిన దన్నచో "అహం—అహం" నేను—నేను అను వ్యవహారము లలో జీవాత్మ విషయముగాక బుద్ధియే విషయమని యంగీకరింప వలసివచ్చును—మరియు బుద్ధి కర్తయగుచో కర్తకు కరణము- సాధనముయొక్క అపేక్షయుండును గాన కర్తయైన ఆ బుద్ధికి మరియొక కరణమును సంపాదింపవలసివచ్చును. అట్లగుచో

నా కరణముకంటె వేరైన బుద్ధి కర్త యనగా నీ వివాదము నామమాత్రమునందే పర్యవసించుచున్నది. ఇందు వస్తుభేద మేమియును లేదు. ఏల యన? కరణముకంటె వేరైన వస్తువునే కర్తగ మీరును నంగీకరించిరి గాన. [ మేమును కరణమగు బుద్ధికంటె వేరైన చేతనుడగు జీవాత్మను కర్తగ నిర్ణయించి యుంటిమి ] కాన జీవుడే కర్తయగును, బుద్ధి కాదు.

## 39. సూ : సమాధ్యభావాచ్చ

**వివృతిః :–** సమాధ్యభావాత్ – చ = ఆత్మనః కర్తృత్వా నభ్యుపగమే " శ్రోతవ్యో—మన్తవ్యో—నిదిధ్యాసితవ్యః—ఇత్యాదౌ విహితాయా బుద్ధే స్సమ్యగాధానరూపాయా స్సమాధే రభావ ప్రసంగః – తస్మా దప్యాత్మైవ కర్తేతి సిద్ధ్యతి.

వివరణము :– ఆత్మకు కర్తృత్వము నంగీకరింపకున్న " శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః " అను నిట్టి శ్రుతులలో విధింపబడిన ఆత్మ తత్త్వమునం దనన్యభావముతో బుద్ధిని సమాధానపరచుటయే స్వరూపముగా గల సమాధికి అభావప్రసక్తి రాగలదు. అనగా సమాధియే లేకపోవలసి వచ్చును. కానను ఆత్మయే కర్తయని నిర్ణయము.

తక్షాధికరణమ్

## 40. సూ : యథాచ తక్షోభయథా

**వివృతిః :–** యథా తక్షా = యథా లోకే తక్షా వాస్యాది కరణ సంయోగదశాయాం కర్తా, సన్, దుఃఖీ చ భవతి, తద్వియోగదశాయా మకర్తాసన్ సుఖీ భవతి – ఏవ మాత్మాపి ఉభయథా – చ = అవిద్యా ప్రత్యుప స్థాపిత బుద్ధ్యాది కరణసంయోగదశాయాం కర్తాసన్ దుఃఖీ చ, తద్వియోగదశాయా మకర్తాసన్ సుఖీ చేత్యుభయథా భవతి–తస్మా దాత్మనః ప్రాగుక్తం కర్తృత్వం బుద్ధ్యాద్యుపాధిసంయోగ జనిత మేవ – న పారమార్థిక మితి.

వివరణము :- తక్ష యనగా కొయ్యలను చెక్కునతడు= వడ్రంగి—అతడు వాస్యాది=ఉలి, బాడిత మొదలగు సాధనములతో కూడుకొనియున్నప్పుడు కర్తయగుచు దుఃఖిగూడ నగుచునున్నాడు. వానిని వదలియున్నప్పుడట్లు కర్త కాక (చెక్కుడు పనులు చేయు కర్తకాక) సుఖి యగుచున్నాడు. ఇట్లు ఆత్మయు అవిద్యా మాహాత్మ్యమువలన సంభవించిన బుద్ధి మొదలగు సాధనములతో సంయుక్తుడైనప్పుడు కర్తయగుచు దుఃఖి గూడ నగుచు, ఆ బుద్ధి మొదలగువానితో వియోగము సంభవించిన తాను కర్తకాక (అకర్తయై) సుఖియుగూడ నగుచు, రెండువిధములుగను నగుచున్నాడు. కాన పూర్వము ప్రతిపాదింపబడిన ఆత్మయొక్క కర్తృత్వము బుద్ధ్యాద్యుపాధుల సంబంధమువలన నేర్పడునదియే కాని వాస్తవమైనది కాదని నిశ్చయింపదగును.

## పరాయత్తాధికరణమ్

## 41. సూ : - పరాత్తు తచ్ఛ్రుతేః

వివృతిః :- తత్-తు=బుద్ధ్యాది సంయోగదశాయాం జీవస్య కర్తృత్వం యత్ప్రతిపాదితం తత్తు పరాత్=పరస్మాత్=పరమేశ్వరాదేవ సంభవతి—పరమేశ్వరాయత్త మిత్యర్థః—కుతః ? శ్రుతేః= "ఏష హ్యేవ సాధు కర్మ కారయతి తం, యమేషఏభ్యో లోకేభ్య ఉన్నినీషతే " ఇత్యాది శ్రుత్యా జీవనిష్ఠస్య కర్తృత్వస్య పరమేశ్వరాయత్తత్వ శ్రవణాత్—

వివరణము :- బుద్ధ్యాదులతో సంయోగము కలిగినప్పుడాత్మకు కర్తృత్వము సంభవించునని చెప్పబడినది గదా! ఆ కర్తృత్వము పరమేశ్వరుని వలననే జీవునకు సంభవించుచున్నది యని తెలియదగును. కారణమేమి యన ? "ఏష హ్యేవ.... ఉన్నినీషతే " ఆ పరమాత్మ ఎవనికి ఉత్తమ లోకములను (ఉత్తమ ఫలములను) సమకూర్పదలచునో అతనిచేత పుణ్య కర్మల చేయించును అని చెప్పు ఇట్టి శ్రుతులయందు జీవాత్మ

యందుఁడు కర్తృత్వము పరమేశ్వరాయత్త మని స్పష్టముగ ప్రతిపాదింపబడుచున్నది గనుక నని తెలియదగును.

## 42. సూ : కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః

వివృతిః :- ఈశ్వరస్య జీవాత్మ ప్రవర్తకత్వే తస్య వైషమ్య నైర్ఘృణ్య దోషప్రసంగః-జీవస్య అకృతాభ్యాగమరూపస్య దోషస్య ప్రసంగశ్చ స్యా-దిత్యాక్షేపే ఇదముచ్యతే-కృతప్రయత్నాపేక్షః- తు=కృతశ్చాసౌ ప్రయత్నశ్చ—కృతప్రయత్న స్తస్మి న్నపేక్షా యస్య సః కృతప్రయత్నాపేక్షః—కృతః = జీవేనానుష్ఠితో యః ప్రయత్నో ధర్మాధర్మాదిలక్షణః పూర్వః పూర్వ స్తదపేక్ష ఏవ పరమేశ్వర ఉత్తరోత్తరం కర్మ కార యతి—అత ఏవ తస్మిన్ వైషమ్యాదిదోషా న ప్రసజ్యన్తే-సాపేక్ష ఏవ పరమేశ్వరః కారయతీతి కుతో నిశ్చీయత ఇతి చేత్ ? విహితప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః = యజేత — దద్యాత్ — జుహుయాత్—సత్యంవద—ధర్మంచర ఇత్యాద్యనుష్ఠేయార్థవిధాయకం విధిశాస్త్రం — న సురాం పిబేత్—నానృతం వదేదిత్యాది నిషేధశాస్త్రం—తయో రవైయర్థ్యం-సార్థకత్వం—ఏవం పురుష ప్రయత్నస్య చ అవైయర్థ్యం అకృతాభ్యాగమాది దోషజాత స్యా ప్రసక్తి రిత్యాదిభ్యో హేతుభ్యో నిశ్చీయత ఇత్యర్థః—అన్యథా విధినిషేధ శాస్త్ర మనర్థక మేవ స్యాత్ —విహితాతిక్రమణేన నిషిద్ధాను ష్ఠానేన చ జీవస్య దుఃఖభాక్త్వం చ న స్యాత్ —తస్మా త్కర్మసాపేక్ష ఏవేశ్వరః జీవం ప్రవర్తయతీతి సిద్ధమ్.

వివరణము :- ఈశ్వరునివలన జీవాత్మకు కర్తృత్వ మేర్పడునని చెప్పుటతో జీవుని ఈశ్వరుడు సాధ్వసాధు కర్మల యందు తానై ప్రవర్తింపజేయుచున్నాడని యేర్పడినది గదా ! అట్లగుచో ఈశ్వరునకు వైషమ్య నైర్ఘృణ్యాదోషములు ప్రసక్తము లగును. జీవునకు అకృతాభ్యాగమదోషమును ప్రసక్తమగును అను నిట్టి ఆక్షేపము రాగా చెప్పబడుచున్నది.

ఈశ్వరుడు జీవునిచేత ననుష్ఠింపబడిన ధర్మాధర్మ (సాధ్వసాధు కర్మ) రూపమగు ప్రయత్నము నపేక్షించి అనగా ఆ యా జీవులచే పూర్వ మనుష్ఠింపబడిన పుణ్య పాప కర్మల ననుసరించియే ఉత్తరోత్తర కర్మలను చేయించుచుండును. కాన పూర్వోక్త దోషములకు ప్రసక్తి యుండదు. జీవకర్మల నపేక్షించియే పరమేశ్వరుడు జీవులచే తిరిగి ఆ యా కర్మల చేయించుచున్నాడని నిశ్చయించు టెట్లనగా— "విహిత ప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః" అని సమాధానము—

ఈశ్వరుడు వారి వారి కర్మల ననుసరించిగాక జీవులకు పుణ్య పాప కర్మలయందు స్వేచ్ఛానుసారము కర్తృత్వమును కలుగజేయుచున్నాడని చెప్పుచో యజేత (యాగము చేయుము-దేవుని పూజింపుము) దద్యాత్ (దానము చేయుము) సత్యంవద (యథార్థమును పలుకుము) ధర్మంచర (ధర్మము ననుష్ఠింపుము) ఇట్లనుష్ఠేయార్థముల బోధించు విధిశాస్త్రములకును — న సురాం పిబేత్ (మద్యమును త్రాగవద్దు) నానృతం వదేత్ (అసత్యమును పలుకవద్దు) ఇట్లు వర్జింపదగిన అర్థముల బోధించు నిషేధ శాస్త్రములకును సార్థకత లేకపోవును. వైయర్థ్యము సంభవించును. అట్లు విధినిషేధ శాస్త్రములకు వైయర్థ్యము రాకుండుటయు—అట్లే జీవులయొక్క ప్రయత్నములకు=ధర్మాధర్మానుష్ఠానములకు వైయర్థ్యము రాకుండుటయు—అకృతాభ్యాగమాది దోషప్రసంగము రాకుండుటయు — మొదలగు హేతువులనుబట్టి యిట్లు నిశ్చయింపబడుచున్నది యని యర్థము-ఇట్లు చెప్పకున్న విధినిషేధశాస్త్రము లనర్థకము లగును—విహిత కర్మ ననుష్ఠింపక విధుల నతిక్రమించినను-నిషిద్ధముల పాపముల ననుష్ఠించినను జీవులు దుఃఖములను పొందువారు కాకపోవలసి వచ్చును. కాన పరమేశ్వరుడు జీవులను వారి వారి కర్మల

ననుసరించియే తిరిగి పుణ్య పాప కర్మలయందు ప్రవర్తింపజేయు చున్నాడు గాని నిరపేక్షముగ కాదని నిశ్చయింపదగును.

అంశాధికరణమ్ - 17

## 43. సూ : అంశో నానావ్యపదేశా దన్యథా చాపి దాశకితవాదిత్వ మధీయత ఏకే

**వివృతిః :-** జీవస్య కర్తృత్వ మీశ్వరాధీన మిత్యుపపాదితం- తత శ్చేశ్వరో నియంతా=ప్రవర్తకః - జీవో నియమ్యః=ప్రవర్త్య ఇత్యాయాతి—నియన్తృనియమ్యభావ శ్చ సత్యేవ తయో ర్భేదే సంభవతి—సచ భేదః కిం స్వాభావిక ఉతౌపాధిక ఇత్యా ద్యత్ర విచార్యతే - అంశః=జీవః పరస్య బ్రహ్మణః అంశ ఇవ అంశః - న స్వాభావికః అంశః=ఏక దేశః=భాగః, కింతు ఘటాకాశోమహాకాశ స్యేవ ఉపాధిపరిచ్ఛిన్నో భాగః—"నిష్కలం నిష్క్రియం...." ఇత్యాదినా తస్య పరమేశ్వరస్య నిరంశత్వ ప్రతిపాదనాత్—అతః కల్పితాంశ ఏవ జీవః పరమేశ్వరస్య-కుతః పునఃకారణాత్ జీవేశ్వరయో రంశాంశిభావోఽస్తీతి నిశ్చీయతే-ఇతి చేదుచ్యతే : నానావ్యపదేశాత్= "య ఆత్మని తిష్ఠ న్నాత్మాన మంతరో యమయతి" ఇత్యాదినా తయో ర్జీవేశ్వరయో ర్నియమ్యనియామకభావేన నానాత్వేన భిన్నతయా వ్యపదేశాత్=నిర్దేశాత్—ఇతి—తర్హి రాజభృత్యయో రివ తయో రత్యన్తం భేద ఏవాస్తు—కుత స్తద్భేదస్య ఔపాధికత్వ ముచ్యత ఇతి చేత్—అన్యథా - చ - అపి = "తత్త్వమసీత్యాదినా అనానాత్వస్య=అత్యన్తాభేదస్య చ. వ్యపదేశాత్=నిర్దేశాత్-(వర్ణితత్వా దితి-) తథా చ అనానాత్వం=అత్యన్తాభేదో జీవేన పరమేశ్వరస్య నిశ్చేతవ్యః - కించ ఏకే=ఏకే ఆథర్వణశాఖినః దాశకితవాదిత్వం - అధీయతే = "బ్రహ్మదాశా బ్రహ్మదాసా బ్రహ్మైవేమే కితవాః" ఇతి దాశకితవాదిభావం బ్రహ్మణః అధీయతే=పఠన్తి. ఏవం నానాత్వ స్యానానాత్వస్య=బ్రహ్మణో జీవాభేదస్య చ వర్ణితత్వాత్-జీవేశ్వరయో ర్భేదో న స్వాభావిక ఇతి, ఘటాకాశ మహాకాశయో రివౌపాధిక ఏవేతి చ నిశ్చీయతే-తత్ర భేదవాది శ్రుతిజాతస్య ప్రత్యక్షసిద్ధ జీవానువాదే

నాభేదపరత్వా త్కల్పితభేదవానంశ ఇవాంశో జీవః పరమాత్మన ఇతి భావః –

వివరణము :– జీవునకు కర్తృత్వ మీశ్వరాయత్త మని ఉపపాదింపబడినది. అట్లు చెప్పుటతో ఈశ్వరుడు నియంత = ప్రవర్తకుడు – జీవుడు నియమ్యుడు = ప్రవర్తింపజేయబడువాడు అని తెలినది—ఈ నియమ్య నియామకభావము = ప్రవర్త్య ప్రవర్తకభావము జీవేశ్వరులకు భేదమున్నప్పుడు సంభవించును గాని యన్యథా సంభవించదు. ఆ భేదమనునది స్వాభావికమా, లేక ఔపాధికమా అని యిచట విచారింపబడుచున్నది

జీవుడు పరమాత్మయొక్క అంశమని కొందరందురు. అంశ మనగా ఏకదేశము. ఒక భాగము అని అర్థము. అట్టి అర్థమును జీవేశ్వరుల సందర్భములో చెప్పరాదు. జీవుడు పరమాత్మకు అంశము వంటివాడు గాని యథార్థముగ అంశము=ఒక భాగము కాదు. ఎట్లన ? ఘటాకాశము మహాకాశమున కెట్లు ఉపాధి ప్రయుక్తమైన భాగమే గాని సహజమగు భాగము కాదో అట్లు. " నిష్కలం నిష్క్రియం...." బ్రహ్మ అవయవములు లేనిది= భాగములు లేనిది. క్రియలు లేనిది యని యిట్లు పరమాత్మ అంశములు లేనివాడని శ్రుతులలో ప్రతిపాదింపబడియుండుటచే నిట్లు నిర్ణయింపబడుచున్నది. అట్లగుచో జీవేశ్వరులకేల అంశాంశి భావము—అవయవావయవి భావము కలదని చెప్పబడుచున్నది యనగా " య ఆత్మని తిష్ఠన్నాత్మాన మంతరో యమయతి " ఎవడు ఆత్మయందున్నవాడై ఆత్మను నియమించుచున్నాడో ఆతడు పరమాత్మ అంతర్యామి యని వర్ణించు శ్రుతిలో జీవేశ్వరులకు నియమ్యనియామక భావము – నానాత్వము — అనగా భేదము వర్ణింపబడుచున్నది గనుక అని సమాధానము. అట్లగుచో నియమ్యనియామక భావము గల రాజభృత్యులకు వలె అత్యంత భేద మేల చెప్పరాదు అని యనుచో చెప్పుచున్నారు. తత్త్వమసి–

ఇత్యాది శ్రుతులలో నానాత్వమునకు వ్యతిరేకముగ అత్యంతా భేదము గూడ వర్ణింపబడియున్నది గనుక—జీవేశ్వరుల కత్యంతా భేదము నిశ్చయింపదగియున్నది గనుక యని. ఇట్లు జీవేశ్వరులకు గల అనానాత్వము—అభేదము. " బ్రహ్మదాశాః—బ్రహ్మదాసాః—బ్రహ్మైవేమే కితవాః" దాశకితవాది భేదములతో గోచరించు సర్వజీవులును బ్రహ్మభిన్నులే = బ్రహ్మరూపులే అని అథర్వ వేద శాఖలోని వాక్యములలో పఠింపబడియున్నది [దాశ శబ్దమునకు చేపలనుపట్టి జీవించువారిని—కితవశబ్దమునకు జూదరులని—దాసశబ్దమునకు యావజ్జీవదాస్యమునకు అమ్ముడుపోయిన వారనియు అర్థము. వీరందరును బ్రహ్మస్వరూపులే అని ఆ శ్రుతి వర్ణించుచున్నది.] ఇట్లు శ్రుతులలో-నిరంశత్వము-నానాత్వము-అనానాత్వమును గూడ వర్ణింపబడియుండుటచే జీవు డీశ్వరుని యంశమువంటి వాడనియు — జీవేశ్వరులకు గల భేదము వాస్తవికము కాదనియు - ఘటాకాశ మహాకాశములకు వలె ఔపాధికమే అనియు - నిశ్చయింపదగును. భేదమును ప్రతిపాదించు శ్రుతులు ప్రత్యక్ష ప్రమాణ సిద్ధమగు - జీవస్వరూపమును ననువదించుచు జీవేశ్వరాభేదమును బోధించుటయందు తాత్పర్యము కలవియనియు, ఉపాధిభేదముచే కల్పింపబడిన — అధ్యస్తమైన భేదముగలవాడై జీవుడు పరమాత్మయొక్క అంశము వలె నున్నాడనియు దీని భావము -

## 44. సూ : మన్త్రవర్ణాచ్చ

వివృతిః :— మన్త్రవర్ణాత్-చ = "పాదోఽస్య విశ్వా భూతాని" ఇతి మన్త్రవరాత్ - జీవప్రధానానాం స్థావరజంగమ భూతానాం బ్రహ్మాంశత్వబోధకా దపి ఏవో బ్రహ్మణః అంశ ఇతి వ్యవహారః -

వివరణము :— " పాదోఽస్య విశ్వాభూతాని " జీవ ప్రధానమైన ఈ చరాచరాత్మక నిఖిలభూతములును ఆ పరమాత్మ

యొక్క ఒక పాదము – అనగా చేతనా చేతనాత్మక సర్వ దృశ్యమును నా బ్రహ్మవస్తువుయొక్క అంశమే అని బోధించు మన్త్రభాగము ననుసరించియు జీవాత్మ బ్రహ్మయొక్క అంశమని వ్యవహారము చేయబడుచున్నది.

## 45. సూ : అపి చ స్మర్యతే

వివృతిః :- అపి - చ - స్మర్యతే – "మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనః" ఇతి శ్రీమద్భగవద్గీతా స్వపి చ జీవస్య బ్రహ్మాంశత్వం స్మర్యతే –

వివరణము :- "మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనః" అని శ్రీమద్భగవద్గీతా గ్రంథమునను జీవుడు బ్రహ్మాంశమని వ్యవహారము చేయబడియున్నది.

## 46. సూ : ప్రకాశాదివ న్నైవం పరః

వివృతిః :- శ్రుతిస్మృతి షూపలభ్యతే అంశాంశిభావ ఇతి - సచ న వాస్తవభేద ముపజీవ్య భవతి - కిం త్వౌపాధికభేదోపజీవన ఏవేత్యాద్యర్థస్య ప్రతిపాదితత్వా జ్జీవేశ్వరయో రత్యన్తాభేన స్సూత్రాక్తో భవతి. తథాత్వే జీవస్య దుఃఖేనేశ్వరస్యాపి దుఃఖిత్వం స్యా దిత్యత ఆహ. ఏవం–యథా జీవః అవిద్యావేశవశాత్ దేహాద్యాత్మభావ మివ గత స్తత్కృతేన దుఃఖేన దుఃఖ్యహ మిత్యభిమన్యతే - న - పరః–న తథా పరమేశ్వరో దుఃఖభా గ్భవతి. అవిద్యకస్య దేహాద్యాత్మభావ స్యాభావాత్ - అత్ర దృష్టాన్తః - ప్రకాశాదివత్–యథా సౌరశ్చాన్ద్రమసో వా ప్రకాశః వియద్వ్యాప్యావతిష్ఠమానః అంగుల్యాద్యుపాధి సంబన్ధా దృజువక్రాదిభావం ప్రతిపద్యమానోఽపి న పరమార్థత స్తద్భావం ప్రతిపద్యతే - యథా చాకాశో ఘటాదిషు గచ్ఛత్సు గచ్ఛన్నివ దృశ్యమానోఽపి పరమార్థతో న గచ్ఛతి - యథా వా జలాదిగత ప్రతిబింబే కంపమానేపి సూర్యాదిబింబం న కంపతే - తద్వత్ - తథాచ అవిద్యానిమిత్తక జీవభావ వ్యుదాసేన బ్రహ్మభావ మేవ ప్రతిపాదయన్తి వేదాన్తా " తత్త్వమసి - అహం బ్రహ్మాస్మి "

త్యాదయః - తస్మా న్నాస్తి జీవసంబన్ధినా దుఃఖేన పరమాత్మనో దుఃఖిత్వ ప్రసంగః.

వివరణము :- శ్రుతి స్మృతులయందు జీవేశ్వరులకు అంశాంశి భావ వర్ణనము కానవచ్చుచున్నది. అంశాంశిభావము భేదనిబంధనము. పూర్వపు సూత్రములో జీవేశ్వరుల యంశాంశి భావము వాస్తవభేదము నాశ్రయించినది కాదనియు - ఔపాధిక భేదము నాశ్రయించి వ్యవహరింపబడునది యనియు-జీవేశ్వరుల కత్యన్తాభేదము సిద్ధమనియు-బాగుగా నిరూపింపబడినది. అట్లగుచో జీవునియొక్క దుఃఖాదులచే నీశ్వరునకు గూడ దుఃఖాదిమత్త్వము ప్రసక్తమగును గదా అను ఆశంకకు సమాధానము నిటు చెప్పుచున్నారు.

జీవు డవిద్యావేశమువలన దేహాద్యుపాధులయందు ఆత్మ భావమును "దేహమే నేనను భావమును పొందినవాడగుచు నేను జన్మజరాది దుఃఖములను పొందుచున్నానని యెట్లు తలంచు చున్నాడో పరమాత్మ అట్లు తలంచుట లేదు. అవిద్యా ప్రయుక్త మైన దేహాదులయందలి ఆత్మత్వాధ్యాస పరమేశ్వరునకు లేదు గనుక - సూర్యునియొక్క గాని, చంద్రునియొక్క గాని, ప్రకాశము = కాంతి ఆకాశమునంతను వ్యాపించి యుండియు వేలువ చి ఆ భాగమునుండి చూడబడినది యగుచు ఋజువక్రాది భావమును పొందుచున్నను (సాఫీగాను - వంకరగాను - నానా విధములుగ గోచరించుచున్నను) యథార్థముగ నా ఋజువక్రాది భావములు లేనిదియే అయి యుండునట్లును-మరియు-ఘటాదులు కదలుచున్నప్పుడు తద్గతమగు ఆకాశము = ఘటాకాశము కదలు చున్నట్లు చూడబడుచున్నది యగ్గుచున్నను - యథార్థముగ, గమనము - చలనము లేనిదియే అయి యుండునట్లును, మరియు జలాదులయందుగల ప్రతిబింబము కంపించుచున్నను సూర్యాది

బింబములు కంపించకనే యుండునట్లును - జీవులు దుఃఖాదులు కలిగిన వారైనను పరమాత్మకు ఆ దుఃఖాదులతో సంబంధము కలుగనేరదు. కాననే అవిద్యా నిమిత్తకమైన జీవత్వమును తొలగింపజేసి ఆత్మకు సహజమైన బ్రహ్మభావమునే "తత్త్వమసి- అహం బ్రహ్మాస్మి - " ఇత్యాది వేదాంత వాక్యములు ప్రతిపాదించుచున్నవి. కాన జీవసంబంధ దుఃఖములవలన పరమాత్మకు దుఃఖప్రసక్తి సంభవించనేరదు -

## 47. సూ : స్మరన్తి చ

వివృతిః :- స్మరన్తి-చ=వ్యాసాదయో మహాత్మానోపి "తత్ర యః పరమాత్మా హి సనిత్యో నిర్గుణస్స్మృతః। న లిప్యతే ఫలైశ్చాపి పద్మపత్ర మివాంభసా ॥ కర్మాత్మా త్వపరో యోసౌ మోక్షబన్ధైస్సయుజ్యతే। న సప్తదశకే నాపి రాశినా యుజ్యతే పునః" ఇత్యాదినా మహాభారతే పరమాత్మనో౽విద్యానుపహిత స్యాదుఃఖిత్వం, జీవస్య తు తదుపహితస్య దుఃఖిత్వ మితి స్మరన్తి చ—

వివరణము :- వ్యాసాదులగు మహాత్ములు మహాభారత గ్రంథములో "తత్ర యః పరమాత్మాహి.... యుజ్యతే పునః" జీవాత్మ, పరమాత్మ యను నిద్దరిలో పరమాత్మ నిత్యుడు, నిర్గుణుడని విజ్ఞులచే నిశ్చయింపబడుచున్నాడు. మరియు నాతడు తామరపాకు నీటితో లిప్తముకానట్లు కర్మ ఫలములతో లిప్తుడు కాక అసంగస్వభావుడై యుండును. కర్మఫలభోక్త యగు జీవాత్మయను నాతడు—బంధమోక్షములను, జన్మ పరంపరలను పొందుచు నుండును అని చెప్పుచు అవిద్యానుబంధ రహితుడగు పరమాత్మకు దుఃఖాభావమును—అవిద్యానుబంధము గల జీవునకు దుఃఖ సంబంధమును ప్రతిపాదించుచున్నారు.

## 48. సూ : అనుజ్ఞాపరిహారౌ దేహసంబన్ధాజ్జ్యోతిరాదివత్

వివృతిః :- యద్యేక ఏవ సర్వేషాం భూతానా మన్తరాత్మా స్యాత్తర్హి కథ మనుజ్ఞాపరిహారౌ లౌకికౌ వైదికౌ వోపపన్నౌ భవత

ఇత్యత ఆహ అనుజ్ఞాపరిహారౌ — అనుజ్ఞా = విధిః — "ఋతౌ భార్యా ముపేయాత్" — ఇత్యాది వైదికః — "మిత్రం సేవ్యం" ఇత్యాది లౌకికః — పరిహారః = ప్రతిషేధః — "న పరదారాన్ గచ్ఛే" దిత్యాది వైదికః — "శత్రవః పరిహర్తవ్యా" ఇత్యాది లౌకికః — ఏతాదృశౌ సర్వావపి — సర్వత్రాత్మన ఏకత్వేఽపి సంభవత ఏవ — కస్మాత్? దేహసంబంధాత్ = దేహైస్సంబన్ధో — దేహసంబంధః — దేహసంబంధశ్చ — తత్రాహ మిత్యభిమానః — తస్యైవ — సంసారనిదానత్వాత్ — తస్మాత్తావుపపద్యేతే ఏవ — కథం జ్యోతిరాదివత్ = యథా జ్యోతిషః = అగ్నేరేకత్వేపి శ్మశానసంబన్ధ్యగ్నిః పరిహార్యః — శ్రోత్రియాగారస్థ ఉపాదేయ ఇతి భవతి తద్వత్ —

వివరణము :— అనుజ్ఞ — యనగా విధి. ఇది వైదికమని లౌకికమని రెండు విధములు — ఋతౌ భార్యా ముపేయాత్ " ఋతుకాలముల యందవశ్యముగ భార్యను పొందుము. అనునది — వైదికము — "మిత్ర ముపసేవ్యం" మిత్రుని సేవించవలయును — అనునది లౌకికము — పరిహారమనగా ప్రతిషేధము. ఇదియును రెండు విధములు. "న పరదారాన్ గచ్ఛేత్" పరభార్యల పొందకుము — అనునది వైదికము. "శత్రవః పరిహర్తవ్యాః" శత్రువులు దూరముగ పరిత్యజింపదగినవారు — అనునది లౌకికము — ఇట్టి విధినిషేధములు సర్వభూతములయందు నుండు ఆత్మ ఒక్కటియేనన్న ఎట్లు సంభవించునని శంకింప నవసరము లేదు. వివిధ కర్మఫలములగు వివిధ దేహముల సంబంధములవలన నవి సంభవించగలవు. దేహసంబంధమనగా దేహములయందలి తాదాత్మ్యాభిమానము. అదియే సంసార మూలకారణము. దేహతాదాత్మ్యరూప దేహసంబంధమువలన నవి ఉపపన్నములు కాగలవు. ఎట్లన — అగ్నియను పదార్థము ఒక్కటియే ఐనను శ్మశానస్థమగు అగ్ని పరిహర్తవ్యమును — శ్రోత్రియుల అగ్నిహోత్రశాలల యందలి అగ్ని స్వీకరింపదగినదియునైన యట్లని గ్రహింపవలయును.

## 49. సూ : అసంతతే శ్చావ్యతికరః

వివృతిః :_ అసంతతేః _ చ=ఉపాధీనాం అజ్ఞానాంతఃకరణా దీనాం భిన్నభిన్నతయా తదుపహితానాం జీవానాం సర్వేషా మపి పరస్పరం భిన్నత్వేన సర్వశరీరేషు తత్తదంతఃకరణోపాధికానాం తత్తత్ జీవానాం అసంతతేః=అసంబంధాత్ = వ్యాప్త్యభావాత్— జీవధర్మాణా మపి సుఖదుఃఖ పుణ్యపాపాదీనాం అవ్యతికరః = అసాంకర్య మప్యుపపద్యతే—

వివరణము :_ ఆత్మైకత్వపక్షములో జీవులకు పరస్పర సుఖదుఃఖ సాంకర్య మేర్పడదా అను నాశంకకు సమాధానము_ ఉపాధిభూతములగు అవిద్యాంతఃకరణములు భిన్నభిన్నములు గాన తదుపహితులగు జీవులకును తద్ద్వారా భేదము సిద్ధించును గాన ఆ యా శరీరములయందు తత్తదంతఃకరణోపహితులగు జీవులకు సంబంధము=పరస్పరవ్యాప్తి సంభవించదు గాన జీవ ధర్మములగు ధర్మాధర్మ_సుఖదుఃఖాదులకును_సాంకర్యాభావము సిద్ధించగలదు. కాన ఆత్మైకత్వపక్షము యుక్తతరము.

## 50. సూ : ఆభాస ఏవ చ

వివృతిః :_ ఆభాసః—ఏవ _ చ = అయంజీవః పరమాత్మన ఆభాస ఏవ=ప్రతిబింబ ఏవ—జలసూర్యకాదివత్_" రూపం రూపం ప్రతిరూపో బభూవ " ఇతి శ్రుతేః—తతశ్చ జీవేశ్వరయో రంశాంశి భావః ప్రాగుక్తః బింబప్రతిబింబరూప ఏవేతి — ప్రతిబింబానా మన్యోన్య ధర్మ సాంకర్యాభావవత్ జీవానా మన్యోన్య సాంకర్యా భావోపి యుక్తతర ఇతి నిశ్చీయతే—

వివరణము :_ ఈ జీవుడు నీటియందు గోచరించు సూర్యునియొక్క ప్రతిబింబమువలె పరమాత్మయొక్క ప్రతిబింబ రూపుడే అని " రూపం రూపం ప్రతి రూపో బభూవ " ఇత్యాది శ్రుతులనుబట్టి నిశ్చయింపదగును. కాన పూర్వోక్తమగు జీవేశ్వరులయొక్క అంశాంశిభావమున్ను—బింబ ప్రతిబింబ

రూపమే అనియు—ప్రతిబింబములకు అన్యోన్య—తద్ధర్మ సాంకర్యములు లేనట్లు జీవులకును అన్యోన్య—తద్ధర్మ సాంకర్యములు సంభవించనేరవనుట యుక్తతరమనియు నిశ్చయింపదగును. [ ఒక ప్రతిబింబము కంపమును పొందుచుండ — మరియొక ప్రతిబింబము చలింపకయె యుండును గదా! అట్లు ఒక జీవుడు ఒక కర్మఫలము ననుభవించుచుండ—జీవాంతరునకు ఆ కర్మఫల సంబంధ ముండదు. ఇట్లిచట ఆత్మైకత్వ పక్షములో కర్మఫల సాంకర్యదోషము ప్రతిబింబవాదము నాశ్రయించి పరిహరింపబడినది. ]

## 51. సూ : అదృష్టా నియమాత్

వివృతిః :— ఆత్మైకత్వపక్షే కర్మఫలసాంకర్యాభావ ముపపాద్య — కర్మఫలసాంకర్యాది దోషపరిహారాయ జీవనానాత్వం యైరభ్యుపగతం తత్పక్షే ఏవ ఏతే దోషా భవన్తీతి నిరూప్యతే—జీవా బహవ శ్చిద్రూపా స్సర్వగతా శ్చేతి సాంఖ్యాః కథయన్తి— వైయాయికా అపి జీవా బహవః—విభవః = సర్వగతా ఏవ—అపితు తే జడా మనస్సంయోగో ద్భూత చైతన్యా ఇతిచ కథయన్తి. ఏతాదృశానాం మతే సర్వేషాం జీవానాం విభుత్వేన సర్వేష్వపి శరీరేష్వంతర్భావా త్సుఖదుఃఖాది సాంకర్య మపరిహార్యం భవతి. తత్రాదృష్టం నియామకం భవత్వితిచే త్తదపి నోపపద్యత ఇత్యుచ్యతే అదృష్టానియమాత్ = సుఖదుఃఖాదిహేతో రదృష్టస్య సర్వాత్మసన్నిధానే ఉత్పన్నస్య అనియమాత్=అస్యాత్మన ఇదం — అస్యాద ఇతి నియామక స్యాభావా త్తత్పక్షే సాంకర్యం తదవస్థ మేవ భవేత్.

వివరణము :— ఆత్మైకత్వపక్షములో సుఖదుఃఖాది కర్మఫలా సాంకర్యము నుపపాదించి—కర్మఫల సాంకర్యదోష పరిహారము కొరకు ఆత్మ నానాత్వము నంగీకరించువారి పక్షముననే ఆ దోషములు సంభవించునని నిరూపింపబడుచున్నది. సాంఖ్యమతమువారు జీవు లనంత సంఖ్యాకులని-చిద్రూపులని —

సర్వగతులనియు చెప్పుచున్నారు. నైయాయికులును జీవు లనంత సంఖ్యాకులు_విభువులు_(సర్వమూర్త ద్రవ్యములతో సంయుక్తులై యుండువారు) సర్వగతులు ననియు—స్వతః జడులనియు— మనస్సంయోగమువలన సముద్భూతమైన చైతన్యము కలవా రనియు చెప్పుచున్నారు. ఇట్టివారి మతములయందు—సర్వ జీవులును సర్వగతులు గాన సమస్త శరీరములయందును సర్వ జీవులకును నంతర్భావము సంభవించును గాన సుఖదుఃఖాది కర్మఫల సాంకర్యము పరిహరింప శక్యముకానిది కాగలదు. సుఖదుఃఖాది హేతువగు అదృష్టమును (పుణ్యాపుణ్య స్వరూప మైనది) నియామకమనుగా నంగీకరింతు మన్నచో_నదియును కుదురదు. సర్వాత్మలకు సర్వశరీరములయందును సన్నివేశము కలదు గాన ఏ ఒక్క ఆత్మయందు సుఖదుఃఖాది హేతువగు అదృష్ట ముత్పన్నమైనను నది సర్వాత్మలయొక్క సాన్నిధ్యమును కలిగియే యుండును గాన ఈ అదృష్టము ఈ ఆత్మకు సంబం ధించినది యని—అది ఆ ఆత్మకు సంబంధించినది యని యిట్లు అదృష్టమునకు నియామకమగు సామగ్రి యిచట లేదు గాన నా పక్షములలో ఫలసాంకర్యదోషము పరిహృతము కాక మిగిలి పోయినదియే కాగలదు.

## 52. సూ : అభిసంధ్యాది ష్వపి చైవం

**వివృతిః**:_ అభిసంధ్యాదయో హ్యదృష్టస్యనియామకా భవన్తి, తేనజీవానాం సుఖదుఃఖాదిసాంకర్యం న ప్రసజ్యత ఇతి చేత్_తథాపి స దోషో న పరిహృతో భవే దిత్యుచ్యతే_అభిసంధ్యాదిషు — అపి చ_ అహమిదం ఫలం ప్రాప్నవాని—ఇదం పరిహరాణి—ఇత్థ మహం ప్రయతే — ఇత్థం కరవా ణీత్యేవం మనోవ్యాపారవిశేషా అభిసంధ్యా దయః—తేషు అదృష్ట నియామకత్వే నాంగీకృతేషుసత్స్వపి ఏవం_ తేపి అదృష్టస్య నియామకా భవితుం నార్హన్తి ? అదృష్టస్య యథా సర్వాత్మసాన్నిధ్యం దుర్వారం తథా అదృష్టజనక కర్మోపయోగి

పూర్వోక్త ఫలేచ్ఛా చికీర్షాదీనా మపి సర్వాత్మసన్నిధానే ఉత్పద్యమానత్వాత్ సర్వాత్మసాన్నిధ్యం దుర్వార మేవ–తేషామపి అస్యాత్మన ఇమే–అస్యేమే ఇతి నియామకస్య కస్యాప్యభావాత్—తతశ్చ సాంకర్య దోషః—అపరిహార్య ఏవ భవతి.

వివరణము :– అదృష్టమునకు అభిసంధి మొదలగునవి నియామకమును కాగలవు. అంత సుఖదుఃఖాది సాంకర్యదోషము ప్రసక్తము కాదని యన్నను—ఆ దోషము పరిహృతము కానేరదని నిరూపించుచున్నారు. అభిసంధ్యాదులనగా నే నీ ఫలము ననుభవింతును–ఈ దుఃఖమును పరిహరింతు నను సంకల్పము–( ఫలేచ్ఛ ) తదర్థమై యిట్లు యత్నింతును అను ప్రయత్నము. ఈ పనిని యిట్లు చేయుదును అనెడి నిశ్చయము. ఈ మొదలగు మనోవ్యాపారములు. వానిని అదృష్టమునకు నియామకములుగా అంగీకరించినను—అవి అదృష్ట నియామకములు కాజాలవు—అదృష్టమున కెట్లు సర్వాత్మ సాన్నిధ్యము వారింప శక్యము కానిదో అట్లే అదృష్టోత్పాదకమగు ఫలేచ్ఛాదులును సర్వాత్మ సాన్నిధ్యముననే ఉత్పన్నము లగుచున్నవి గనుక వానికిని సర్వాత్మసాన్నిధ్యము వారింప శక్యముకానిదియే యగును. ఆ ఫలేచ్ఛాదులకును—ఇవి యీ ఆత్మకు సంబంధించినవి–ఇవి ఆ ఆత్మకు సంబంధించినవి యని నియామకమగు సామగ్రి యేదియు నచట లేదు గనుక — ఆ కారణమున సాంకర్యదోషము వారింపరానిదే యగుచున్నది.

## 53. సూ : ప్రదేశా దితిచే న్నాంతర్భావాత్

వివృతిః :– ప్రదేశాత్=నియమేన శరీరాంత రేవావస్థితాత్–మనస్సంయుక్తాత్మ ప్రదేశాత్ – జ్ఞానేచ్ఛా — కృతి—చికీర్షాదీనాం జన్మస్థానా త్తత్తదాత్మసంబన్ధితయా పృథక్త్వే నావగమ్యమానాత్ సుఖదుఃఖాది సాంకర్యాభావ ముపపాదయితుం శక్యతే–ఇతి — చేత్= ఇతి యదుచ్యేత—న=తదపి నోపపద్యతే—కుతః ? అన్తర్భావాత్=

సర్వేషామాత్మనాం, విభుత్వాత్—సర్వశరీరాన్తఃకరణేషు సర్వత్ర సర్వదా అన్తర్భావస్య=అన్తరవస్థానస్య పరిహర్తు మశక్యత్వాత్, మనస్సంయోగప్రదేశ స్యాపి అస్యాత్మనోఽయం ప్రదేశోఽస్యాయ మితి నియామకస్య కస్య చనాప్యభావాత్ సుఖాదిసాంకర్యం తన్మతే సర్వథాఽనతిోద్య మేవేతి—యుక్తిబాధా గోచర ప్రతిబింబవాద మాశ్రిత్యైవ సుఖదుఃఖవ్యవ స్థోపపాదనీయా ఇత్యవగన్తవ్యం—

**ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితాయాం బ్రహ్మసూత్ర వివృతౌ ద్వితీయధ్యాయస్య— తృతీయః పాదః—**

వివరణము :- జ్ఞానేచ్ఛాకృతులకు జన్మకారణమగు మనస్సంయుక్తమగు నాత్మప్రదేశము ఆ యా జీవులకు సంబంధించినదియై నియతముగ శరీరాంతర్భాగముననే సంపన్నమగుచు ఆ యా ఆత్మకు సంబంధించి వేరుగ=సంకీర్ణముగ గోచరించు చుండునది యేది గలదో అట్టి ప్రదేశ విశేషమున బట్టి ఆ ఆత్మ ప్రదేశమున నుత్పన్నమైన జ్ఞానేచ్ఛాదులతో జేయబడిన కర్మల యొక్క ఫలములు ఆ ఆత్మవియగు ననుచు నిట్లసాంకర్యమును సంపాదింపగలమనుటయు యుక్తము కానేరదు. ఏల యన ? జీవులందరును విభువులే గనుక సర్వశరీరములయందును - సమస్తాంతఃకరణముల యందును సర్వప్రదేశములయందును సమస్త జీవులకును అంతరవస్థానము పరిహరింప నలవికానిది యగుటవలన నీ మనస్సంయుక్తాత్మ ప్రదేశమనునదియు— ఈ ప్రదేశ మీ యాత్మకు సంబంధించినది యనియు— ఆ ప్రదేశము ఆ యాత్మకు సంబంధించినది యనియు నిట్లు నియామకమగు సామగ్రి యేదియును లేదు గాన సుఖదుఃఖాది సాంకర్యదోష మా మతములలో తొలగింప శక్యముకానిదియే

యని తేలుచున్నది. కాన యుక్తి విరుద్ధముకాని — ప్రమాణ సమ్మతమగు ప్రతిబింబవాదము నాశ్రయించియే సుఖదుఃఖ వ్యవస్థ — సాంకర్యాభావ ముపపాదన చేయదగినది యని తెలిసికొనదగును.

ఇట్లు శ్రీ గాయత్రి పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర
విరచితమగు బ్రహ్మసూత్రార్థ వివరణమున
ద్వితీయాధ్యాయమున—తృతీయ పాదము ముగిసెను.

# ద్వితీయాధ్యాయస్య – చతుర్థః పాదః

## ప్రాణోత్పత్త్యధికరణమ్ - 1

### 1. సూ : తథా ప్రాణాః

వివృతిః :- తథా=యథా వియదాదయ ఉత్పన్నా స్తథా ప్రాణాః=ఇంద్రియాఖ్యాః (గౌణాః) ప్రాణా అప్యుత్పన్నా ఏవ— కుతః ? "ఏతస్మా జ్జాయతే ప్రాణో మన స్సర్వేంద్రియాణి చ— ఖం వాయు ర్జ్యోతి రాపః పృథివీ విశ్వస్య ధారిణీ–" ఇత్యత్రాఽకాశాదీనా మివ ప్రాణానా మప్యుత్పత్తేః శ్రూయమాణత్వాత్—

వివరణము :- వెనుకటి పాదములో ఆకాశాదులకు ఉత్పత్తి కలదని నిరూపింపబడినది. ఆకాశాదులు వలె ప్రాణములును ఉత్పత్తి కలవియే అని గ్రహింపవలయును. కారణమేమి యన ? "ఏతస్మా జ్జాయతే........ధారిణీ" ఈ పరమాత్మ నుండియే ప్రాణము—మనస్సు—సమస్తేంద్రియములు – పంచ భూతములును పుట్టుచున్నవి అని చెప్పు ఈ శ్రుతిలో ఆకాశాది భూతములకు వలె ప్రాణములకును ఉత్పత్తి వర్ణింపబడినది గనుక –( ప్రాణమనగా నిచట ఇంద్రియము లని యర్థము.)

### 2. సూ : గౌణ్యసంభవాత్

వివృతిః :- గౌణ్యసంభవాత్=గౌణ్యా ఉత్పత్తిశ్రుతే రసంభవః—తస్మాత్ – ( శ్రుతౌ శ్రూయమాణాయాః ప్రాణానా ముత్పత్తే ర్గౌణీత్వాసంభవా దిత్యర్థః–) "ఏతస్మా జ్జాయతే ప్రాణో మన...." ఇత్యాది శ్రుతిః గౌణీ న భవతి—తత్ర ప్రతిపాద్యమానా ప్రాణానా ముత్పత్తి ర్న గౌణీ—కింతు ముఖ్యైవ—కుతః ? కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వ మిదం విజ్ఞానం భవతీతి—ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం ప్రతిజ్ఞాయ తత్సాధన త యేద మామ్నాతం–"ఏతస్మా జ్జాయతే...." ఇత్యాది. గౌణ్యాం తూత్పత్తిశ్రుతా వభ్యుపగతాయాం సా ప్రతిజ్ఞా హీయేత—అతో వియదాదీనా మివ ప్రాణానా ముత్పత్తి ర్ముఖ్యై వేతి –

వివరణము :- ప్రాణముల కుత్పత్తిని ప్రతిపాదించు శ్రుతి గౌణము ( ఉత్పత్తిని ముఖ్యముగ ప్రతిపాదన చేయునది కాదు) అని యనుటకు అవకాశముండదు. ఈ శ్రుతిలో ప్రతిపాదింపబడిన ప్రాణములయొక్క ఉత్పత్తి ముఖ్యమైన ఉత్పత్తియే గాని గౌణము కాదు గనుక ఆ శ్రుతి గౌణము కానేరదు. ఏల యన ? "కస్మిన్ను....భవతి" ఓ భగవత్స్వరూప ! ఆచార్య ! ఏ వస్తువు తెలియబడగా ఈ సమస్త దృశ్యమును తెలియబడ గలదు ? అని ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానముయొక్క ప్రసక్తినిజేసి ఆ ప్రతిజ్ఞను సమర్థించుటకు సాధనముగా "ఏతస్మా జ్జాయతే...." అని యీ శ్రుతి పఠింపబడినది. ఇచట ప్రతిపాదింపబడిన ఉత్పత్తి గౌణమని, అట్టి ఉత్పత్తిని ప్రతిపాదించుచున్నది గాన నా శ్రుతి గౌణమని యంగీకరించుచో పూర్వము చేయబడిన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞ భగ్నము కాగలదు. సర్వమును బ్రహ్మకార్యము= బ్రహ్మనుండి ఉత్పన్న మగునది యని నిరూపింపబడినప్పుడే గదా కారణ విజ్ఞానముద్వారా సర్వకార్య విజ్ఞానము సంభవించునది. ఆ కారణమువలన ఆకాశాదులకు వలె ప్రాణములకును ఉత్పత్తి కలదనియు—ఆ ఉత్పత్తి ముఖ్యమే అనియు గ్రహింపదగును.

## 3. సూ : తత్ప్రాక్ శ్రుతే శ్చ

వివృతిః :- తత్ప్రాక్ శ్రుతేః — చ = ప్రాక్షు = ప్రాచీనేషు శ్రుతిః=ప్రాక్ శ్రుతిః—తస్య ప్రాక్ శ్రుతిః=తత్ప్రాక్ శ్రుతిః—తతః= తత్ప్రాక్ శ్రుతేః—తస్య=పూర్వోదాహృత శ్రుతౌ శ్రూయమాణస్య— జన్మవాచినః ఆకాశాదిషు ముఖ్యోత్పత్తి ప్రతిపాదకస్య జాయత ఇతి పదస్య ప్రాక్షు = ఆకాశాద్యపేక్షయా తచ్ఛ్రుతౌ పూర్వం పఠితేషు ప్రాణేష్వపి శ్రుతేః= శ్రవణాత్—(అన్వయాదిత్యర్థః-) ప్రాణానా మపి జన్మ ముఖ్యమేవ—తస్మా త్సా శ్రుతి ర్న గౌణీ—కింతు ముఖ్యైవ—

వివరణము :- మరియు — "ఏతస్మా జ్జాయతే...." ఈ శ్రుతిలోని ఉత్పత్తిని బోధించు జాయతే అను పదము ఆ శ్రుతి

వాక్యముయొక్క చివరి భాగములో పఠింపబడిన ఆకాశాదులగు పంచభూతములకు ముఖ్యమైన ఉత్పత్తినే బోధించుచు—తత్పూర్వ భాగముననే పఠింపబడిన ప్రాణాదులయందు గూడ నన్వయించు చున్నదియై ప్రాణాదులకును ముఖ్యమైన జన్మను ( ఉత్పత్తిని ) ప్రతిపాదించగలదు. కాన ఆ శ్రుతి గౌణము కానేరదు, ముఖ్యమే.

## 4. సూ : తత్పూర్వకత్వా ద్వాచః

వివృతిః :- కించ వాచః = ( వాచ ఇతి పదం వాక్ప్రాణ మనసా ముపలక్షణం.) వాక్ప్రాణాదీనాం తత్పూర్వకత్వాత్ = " అన్నమయగ్ం హి సోమ్య మనః—ఆపోమయః ప్రాణః—తేజోమయీ వాక్ — " ఇత్యాదినా— తేజోబన్నపూర్వకత్వాభిధానాత్ — వికారార్థక మయట్ శబ్దేన వాక్ప్రాణ మనసాం తేజోబన్న వికారత్వావగమా చ్చ— సర్వేషాం ప్రాణానా ముత్పత్తి ర్ముఖ్యై వేత్యవగన్తవ్యం—

వివరణము :- మరియు—ఈ సూత్రములోని వాచః అను పదము ప్రాణమునకును—మనస్సునకును ఉపలక్షణము అనగా బోధకమని యర్థము. ఛాందోగ్యోపనిషత్తులోని " అన్న మయగ్ం హి సౌమ్య మనః—ఆపోమయః ప్రాణః—తేజోమయీ వాక్ " అను నీ వాక్యములలో వాక్ప్రాణ మనస్సులకు తత్పూర్వ కత్వము — తేజోబన్న పూర్వకత్వము వర్ణింపబడినది. పై వాక్య ములలోని వికారార్థక = కార్యత్వమును బోధించు మయట్ శబ్దములు వాక్ప్రాణ మనస్సులకు తేజోబన్న కార్యత్వమును స్పష్టపరచుచున్నవి. కాన సర్వప్రాణములకును ముఖ్యమగు ఉత్పత్తి కలదనియే నిర్ణయింపదగును.

సప్తగ త్యధికరణమ్ - 2

## 5. సూ : సప్తగతే ర్విశేషితత్వాచ్చ

వివృతిః :- సప్త=ఇమే ప్రాణాస్సప్తైవ—కుతః ? గతేః= " సప్త ప్రాణాః ప్రభవన్తి తస్మాత్ " ఇతి శ్రుత్యా ప్రాణానాం

సప్తత్వావగమాత్—విశేషితత్వాత్—చ=సప్త వై శీర్షణ్యాః ప్రాణా ఇతి విశిష్యాభిధానా చ్చ—ఇతి పూర్వః పక్షః—

వివరణము :- ఈ ప్రాణములు సప్తసంఖ్యాకములే. ఏల యన? సప్త ప్రాణాః ప్రభవన్తి తస్మాత్" అను శ్రుతిలో ప్రాణములు సప్తసంఖ్యాకములని తెలియజేయబడుచున్నది కనుక. మరియు "సప్త వై శీర్షణ్యాః ప్రాణాః" అని విశేషముగ సప్తత్వము ప్రాణములకు నిర్దేశింపబడియున్నది గనుకనున్నూ ప్రాణములు సప్తసంఖ్యాకములే అని పూర్వపక్షము.

## 6. సూ : హస్తాదయ స్తు స్థితేఽతో నైవం

**వివృతిః :-** హస్తాదయః—తు=ప్రాణా స్సప్త భ్యో వ్యతిరిక్తాః హస్తప్రముఖాః కేచనప్రాణాః "హస్తో వై గ్రహః—స కర్మణా అతి గ్రహేణ గృహీతః" ఇత్యాది శ్రుతిభ్యోఽవగమ్యతే—అతః=అతో హేతోః స్థితే=ప్రాణానాం సప్తత్వాతిరేకే స్థితే సతి—ఏవం—న=ప్రాణా స్సప్తైవేతి నియంతుం న శక్యతే—అపితు యుక్తి, వచనబలా త్తే ప్రాణా ఏకాదశేతి నిశ్చీయతే—తథా హి—దర్శన—శ్రవణ—ఆఘ్రాణన—ఆస్వాదన—స్పర్శన—వదన—ఆదాన—గమన—ఆనంద—విసర్గ—ధ్యానానాం పరస్పర విలక్షణానాం కార్యాణా మేకాదశానా ముపలంభాత్—తత్సాధనానా మింద్రియాణా మప్యేకాదశత్వ మవసీయతే—ఏవం శ్రుతిరపి—"దశేమే పురుషే ప్రాణాః—ఆత్మైకాదశ స్తే యదాఽస్మా చ్ఛరీరా న్మర్త్యా దుత్క్రామ న్తి—అథ రోదయ న్తి" ఇత్యేకాదశానా మింద్రియాణా ముత్క్రాంతిం దర్శయతి—అతః ప్రాణా ఏకాదశేతి నిర్ణీయతే.

వివరణము :- ప్రాణములు సప్తసంఖ్యాకములే యని యనుట యుక్తము కాదు. తదతిరిక్తముగ హస్తములు మొదలుగా గల ప్రాణములు కొన్ని కలవని "హస్తో వై గ్రహః—స చ కర్మణా అతి గ్రహేణ గృహీతః" ఇత్యాది శ్రుతులలో తెలియజేయబడుచున్నవి గనుక. ఆ కారణము వలన (శ్రుతివాక్యానుసారము) ప్రాణములు సప్తాధికములని తెలియబడగా సప్తసంఖ్యాకములే

ప్రాణము లని నియమము చేయ శక్యము కాదు. యుక్తి బలముచేతను—వచన ప్రాబల్యము ననుసా ప్రాణములు ఏకాదశ సంఖ్యాకములని నిశ్చయింపబడుచున్నవి. దర్శనము — శ్రవణము — ఆఘ్రాణనము —ఆస్వాదనము—స్పర్శనము— వదనము —( మాట్లాడుట ) – ఆదానము – ( స్వీకరించుట ) గమనము—ఆనందము — విసర్గము — (మలాదుల నిస్సరింప జేయుట) ధ్యానము – అను నిట్టి పరస్పర విలక్షణములగు కార్యములు లోకమున నేకాదశ సంఖ్యాకములు (పదునొకండు) కానవచ్చుచున్నవి గనుక ఆ యా విలక్షణ కార్యములకు సాధనము లగు నేకాదశ సంఖ్యాకములని నిశ్చయింపబడుచున్నది. మరియు "దశేమే....దుత్క్రామన్తి" పురుషునియందు ఈ జ్ఞానేంద్రియ ములు కర్మేంద్రియములు కలసి పదియు-ఏతన్నియంతయగు ఆత్మ=బుద్ధి పదకొండవది. ఇవి మరణ శీలమగు నీ శరీరమునుండి యెప్పు డుత్క్రమించునో అప్పుడు తత్సంబంధులను రోదింపజేయుచున్నవి యని వర్ణించు ఈ శ్రుతివాక్యములో ఏకాదశేంద్రియములకు ఉత్క్రాంతి వర్ణింపబడినది. కానను ప్రాణము లేకాదశ సంఖ్యా కములని నిర్ణయింపబడుచున్నది.

## ప్రాణాణుత్వాధికరణమ్ - 3

## 7. సూ : అణవశ్చ

వివృతిః :- సాంఖ్యాదయశ్చక్షుః శ్రోత్రాదీనాం ప్రాణానాం సర్వగతత్వం వర్ణయన్తి—తన్నిరాసా యోచ్యతే-అణవః – చ=ఏతే ప్రకృతాః ప్రాణాః పరిచ్ఛిన్నాః సూక్ష్మాశ్చ—కృత్స్నదేహవ్యాపి కార్యోత్పాదకత్వాత్, మరణకాలే శరీరా న్నిర్గచ్ఛతాం తేషా ముపలం భాభావాచ్చ—ఏవం నిశ్చీయతే—న హి సర్వగతత్వ మేషాం సంభవతి. ఉత్క్రాన్తి గత్యాగతీనాం శ్రుత్యుక్తానా మనుపపత్తేః-

వివరణము :- సాంఖ్యులు మొదలగువారు శ్రోత్రాది రూప ప్రాణములకు సర్వగతత్వమును వర్ణించుచున్నారు.

ఆ పక్షమును నిరసించుటకై చెప్పబడుచున్నది—ఈ శ్రోత్రాది ప్రాణములు సర్వగతములు (సర్వవ్యాపకములు) కానేరవు. సర్వశరీరమునందును కార్యోత్పాదనము చేయుచున్నవి కనుక నున్నూ — మరణసమయమున శరీరమునుండి నిర్గమించు చున్నప్పుడు పార్శ్వస్థులగువారి కెవ్వరికిని గోచరించుచుండుట లేదు గాననున్నూ — ప్రాణములు పరిచ్ఛిన్నము లనిన్నీ — సూక్ష్మము లనిన్నీ నిశ్చయింపబడుచున్నవి. మరియు నివి సర్వగతము లనుట యుక్తము కాదు. ఏల యన ? శ్రుతులలో వర్ణింపబడిన ఉత్క్రాంతి గత్యాగతు లుపపన్నములు కానేరవు గనుక ననియు తెలియదగును.

### ప్రాణ శ్రైష్ఠ్యాధికరణమ్ - 4

## 8. సూ : శ్రేష్ఠశ్చ

**వివృతిః :—** శ్రేష్ఠః — చ = ముఖబిలే సంచరన్ ఉచ్ఛ్వాస నిశ్వాసకారీ ప్రాణాపానాది భేదేన పంచధా వర్తమానో యో ముఖ్యః ప్రాణ స్సోఽపి జాయత ఏవ — "ఏతస్మా జ్జాయతే ప్రాణో...." ఇతి శ్రుతౌ తస్యా వ్యుత్పత్తి శ్రవణాత్—

**వివరణము :—** ఉచ్ఛ్వాస నిశ్వాసములను కలుగజేయుచు ముఖబిలము లోపల సంచరించు ప్రాణాపానాది వృత్తిభేదములతో నైదు విధములుగ వ్యవహరింపబడుచున్న ముఖ్య ప్రాణమున పుట్టుక కలదియే. "ఏతస్మా జ్జాయతే...." ఈ శ్రుతివాక్యములో ఆ ముఖ్యప్రాణమునకును ఉత్పత్తి వర్ణింపపడియున్నది గనుక నని తెలియదగును.

### వాయుక్రియాధికరణమ్ - 5

## 9. సూ : న వాయుక్రియే పృథగుపదేశాత్

**వివృతిః :—** ఏవం సర్వేషాం ప్రాణానాం ముఖ్యప్రాణస్య చోత్పత్తి రస్తీతి నిరూపితం—తతశ్చ తేషాం సర్వకారణ బ్రహ్మ

వికారత్వ మపి స్థాపితం_ఇదానీం ముఖ్యప్రాణస్య స్వరూప మధికృత్య చిన్తా క్రియతే-వాయుక్రియే=వాయు శ్చ క్రియా చ=వాయుక్రియే-వాయుః=అయం ముఖ్యః ప్రాణః వేణురంధ్రవ న్ముఖఛిద్రే ప్రవిశ్యావస్థితో బాహ్యో వాయు రేవ—అథవా క్రియా=సర్వేంద్రియ సాధారణ వ్యాపార రూపావా—న=న భవేత్-కింతు తత్త్వాన్తర మేవ-కుతః ? పృథగుపదేశాత్="ప్రాణ ఏవ బ్రహ్మణ శ్చతుర్థః పాదః-స వాయునైవ జ్యోతిషా భాతి" ఇత్యత్ర—ప్రాణసంవాదే చ వాయోః, వాగాదికరణేభ్యశ్చ ప్రాణస్య భేద నిర్దేశాత్—న హి కరణ వ్యాపార ఏవ సన్ కరణేభ్యః పృథగుపదేశ మర్హతి – తస్మా త్ప్రాణ స్తత్త్వాంతర మేవ.

వివరణము :- ఇంద్రియరూప ప్రాణములకును_ముఖ్య ప్రాణమునకును ఉత్పత్తి కలదని నిరూపింపబడెను. మరియు నింద్రియన్నియు సర్వకారణమగు బ్రహ్మమునుండియే పుట్టుచున్నవనియు నిర్ధారణ చేయబడినది. ఇప్పుడు ముఖ్యప్రాణముయొక్క స్వరూపమునుగూర్చి విచారము చేయబడుచున్నది.

ఈ ముఖ్యప్రాణము అనునది వేణురంధ్రమునందున్న వాయువు వలె ముఖబిలమధ్యమును ప్రవేశించియున్న బాహ్య వాయు ద్రవ్యమే అని గాని - లేదా సర్వేంద్రియములకు సంబంధించిన సర్వసాధారణ (సమష్టి) వ్యాపార రూపమగు క్రియాస్వరూపమైనది యని గాని నిర్ణయింప వలను పడదు. అది బాహ్యవాయువుకంటెను - వ్యాపారముకంటెను వేరైన పదార్థాంతరమే యగును. ఏల యన ? "ప్రాణ ఏవ బ్రహ్మణ.... భాతి" మనోరూప బ్రహ్మమును వర్ణించుచు వాగాదులను పాదములుగా ప్రతిపాదించు సందర్భములో ఆ మనోరూప బ్రహ్మమునకు ప్రాణము నాల్గవ పాదము-అది ఆధిదైవికమగు వాయువుచే నభివ్యక్తమగుచున్నది యని చెప్పు ఈ శ్రుతి వాక్యములోనున్నూ - ప్రాణసంవాద గ్రంథమునను వాయువు కంటెను_వాగాదీంద్రియములకంటెను ప్రాణము పృథక్కుగ

(వేరుగ) నిర్దేశింపబడియున్నది గనుక-సర్వేంద్రియ సాధారణ వ్యాపారమే యగుచో నింద్రియములకంటె వేరుగ ప్రాణమున కుపదేశముండదు గదా! ఈ కారణములనుబట్టి విచారింప ప్రాణము వాయు క్రియలకంటె వేరైన పదార్థాంతరమే అని సిద్ధమగుచున్నది.

## 10. సూ : చక్షురాదివ త్తు తత్సహశిష్ట్యాదిభ్యః

**వివృతిః :-** చక్షురాదివత్—తు = చక్షురాదికరణాని యథా జీవస్యోపకరణాని తథాయం ముఖ్యప్రాణోఽపి జీవ స్యోపకరణ మేవ-న స్వతంత్రః-కుతః? తత్సహశిష్ట్యాదిభ్యః = తైశ్చక్షురాదిభి స్సహ తుల్యతయా ప్రాణస్యాపి శాసనాత్—వర్ణనాత్—ఆదిశబ్దేన చక్షురాదివ దచేత నత్వాత్ - సంహతత్వాచ్చ న స్వతంత్రః ప్రాణ ఇత్యపి విశేషాంశో గ్రాహ్యః—

**వివరణము :-** చక్షురాదీంద్రియములు జీవుని కుపకరణము లైనట్లు ఈ ముఖ్యప్రాణమును జీవాత్మయొక్క ఉపకరణమేగాని స్వతంత్ర పదార్థము కాదు. ఏల యన ? చక్షురాదీంద్రియము లతో సహ వానితో తుల్యముగ ప్రాణము శ్రుతులలో వర్ణింపబడినది గనుక-మరియు అచేతనము గనుకను-సంహతము గనుకను గూడ నీ ముఖ్యప్రాణము చక్షురాదీంద్రియములవలె నస్వతంత్రమైనది యనియును గ్రహింపదగును.

## 11. సూ : అకరణత్వాచ్చ న దోష స్తథాహి దర్శయతి

**వివృతిః :-** ముఖ్యప్రాణస్య జీవోపకరణత్వం న సంభవతి-తథాత్వాభ్యుపగమే చక్షురాదివ త్సవిషయత్వం వక్తవ్యం—తచ్చ న సంభవతి — రూపాలోచ నాద్యేకాదశ విషయాతిరిక్తస్య విషయ స్యాసంభవాత్—ఇత్యత ఆహ - దోషః- = స విషయ త్వాసంభవ రూపో దోషః న = ముఖ్య ప్రాణస్య న సంభవతి. కుతః? అకరణ త్వాత్ = తస్య చక్షురాదివత్ జ్ఞానకరణత్వా భావాత్ - న చైతావతా

తస్య నిర్విషయత్వ మిత్యాశఙ్కేయం-తథా-హి-దర్శయతి-" తాన్ వరిష్ఠః ప్రాణ ఉవాచ మామోహ మాపద్యథాహమే వైతత్పంచధాత్మానం ప్రవిభ జ్యైతద్బాణ మవష్టభ్య విధారయామి" ఇతి శ్రుతి రింద్రి యాన్తరే ష్వసంభావ్యమానం అసాధారణం దేహాదిధారణాఖ్యం వ్యాపారం ముఖ్యః ప్రాణో నిర్వహతీతి ప్రతిపాదయతి-అతః ప్రాణస్య జీవోపకరణత్వే న కాచి దనుపపత్తిః-

వివరణము :- ముఖ్యప్రాణము జీవాత్మ కుపకరణమని యనుట యుక్తము కానేరదు. దానికి ఉపకరణత్వము నంగీక రించుచో చక్షుః శ్రోత్రాది తత్త దింద్రియములకు దర్శన, శ్రవణాదిరూపమగు అసాధారణ వ్యాపారములును-రూప-శబ్దాది అసాధారణ విషయములు నున్నట్లు దానికిని ఒక అసాధారణ విషయము చెప్పవలసి వచ్చును. అట్టి విషయము ప్రాణమునకు సంభవించదు. రూపము మొదలుకొని ఆలోచనము వరకు గల పదునొకండు విషయములును చక్షురాది-మనోంత కరణములకు అసాధారణ విషయములుగ నిర్ణయింపబడినవి. తదతిరిక్త విషయాంతరము లేదు గాన చక్షురాదులవలె ముఖ్య ప్రాణము జీవోపకరణమని యనుట యుక్తము కాదని ఆక్షేపము రాగా చెప్పుచున్నారు.

విషయము సంభవించకపోవుట యను దోషము ముఖ్య ప్రాణమునకు సంభవించదు. అది చక్షురాదులవలె జ్ఞానకరణము కాదు గదా! ఇట్లు చెప్పినంతమాత్రమున జీవోపకరణముగా నిర్ణయింపబడిన ముఖ్య ప్రాణమునకు అసాధారణ విషయము లేకపోలేదు-"తాన్ వరిష్ఠః....విధారయామీతి" ప్రాణసంవాదము లోని యీ వాక్యములో ముఖ్యప్రాణము చక్షురాదీంద్రియ రూపములగు అముఖ్యప్రాణములతో నిట్లను చున్నది, మీరజ్ఞాన మును పొందకుడు, నాశ్రేష్ఠ్యమును గుర్తింపుడు, మీరందరు మీ మీ వ్యాపారముల నుపసంహరించుకొన్నను, ఈ శరీరము

నకు భంగము లేదు. నేను ఐదు విధములుగ నా ఆత్మను విభజించుకొని యీ దేహమును ధరించుతును అని చెప్పు ఈ శ్రుతి వాక్యము ఇంద్రియాంతరములకు సంబంధించని దేహధారణ రూపమగు అసాధారణ వ్యాపారమును ముఖ్యప్రాణము నిర్వహించు చున్నది యని ప్రతిపాదించుచున్నది. కాన ముఖ్యప్రాణము జీవోపకరణము అని యనుటలో అనుపపత్తి యేదియును లేదు.

## 12. సూ : పంచవృత్తిర్మనోవ ద్వ్యపదిశ్యతే

వివృతిః :– అపిచ పంచవృత్తిః = అయం ప్రాణః ప్రాణాపానాది పంచావస్థ ఉచ్ఛ్వాసాది వ్యాపారవానితి వ్యపదేశాత్ = శ్రుతిషు ప్రతిపాద్యతే—మనోవత్ = యథా మనః యోగశాస్త్రే ప్రసిద్ధ—ప్రమాణ—విపర్యయ—వికల్ప—నిద్రా–స్మృతిరూప పంచవృత్తిమత్త్వేన వ్యపదిశ్యతే తద్వత్—తస్మా ద్విశిష్టకార్యోపేతత్వాత్ ప్రాణోపి జీవస్యోపకరణ మేవేతి.

వివరణము :– మరియు నీ ముఖ్యప్రాణము శ్రుతులలో ప్రాణాపానాది పంచవృత్తులు కలదియు—ఉచ్ఛ్వాస నిశ్వాసాది వ్యాపారములు కలదియు నని వర్ణింపబడుచున్నది. యోగశాస్త్రములయందు మనస్సెట్లు ప్రమాణ—విపర్యయ – వికల్ప—నిద్రా—స్మృతులను పంచవృత్తులు కలదిగ వర్ణింపబడుచున్నదో అట్లు. కానను – సర్వశరీర ధారణమను విశిష్టకార్యము కలది గానను ముఖ్యప్రాణము జీవాత్మ కుపకరణము కాగలదు.

### శ్రేష్ఠాణుత్వాధికరణమ్ – 6

## 13. సూ : అణుశ్చ

వివృతిః :– అణుః—చ = ఇతర ప్రాణవ దయమపి ముఖ్యః ప్రాణః అణురేవ – న విభుః—పరిచ్ఛిన్నః—సూక్ష్మ శ్చేత్యర్థః – కుతః ? ఉత్క్రాన్త్యాదిషు పార్శ్వస్థై రనుపలభ్యమానత్వాత్—ఇతి.

వివరణము :- ఇంద్రియరూప ప్రాణములవలెనీ ముఖ్య ప్రాణమును అణువే - విభువు కాదు (అనగా—పరిచ్ఛిన్నము- సూక్ష్మమును నని యర్థము) ఏల యన? ఉత్క్రాంత్యాదుల యందు పార్శ్వస్థులచే గ్రహింపబడుటలేదు గనుక—

### జ్యోతిరా ద్యధి కరణమ్ - 7

## 14. సూ : జ్యోతిరా ద్యధిష్ఠానం తు తదామననాత్

విపృతిః :- ఇదానీం వాగాదీనాం తేషాం ప్రాణానాం స్వస్వ కార్యే కరణే స్వాతంత్ర్య మస్తి నవేతి విచార్యతే-జ్యోతిరాద్యధిష్ఠానం- తు-జ్యోతిరాదిభి రగ్న్యాదిభి రభిమానిదేవతాభి రధిష్ఠితా న్యేవ వాగాదీని సర్వాణి కరణాని వదనాది స్వస్వవ్యాపారా న్నిర్వర్తయన్తి- నతు స్వయమేవ-కుత ఏవం నిశ్చీయతే- తదామననాత్-తస్య జ్యోతి రాద్యధిష్ఠానత్వస్య—ఆమననాత్-శ్రుతౌ ప్రతిపాదనాత్—"అగ్ని ర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్-" ఇత్యాదినా కరణానాం దేవతాధిష్ఠా నత్వ మభిహితం-తస్మా దధిష్ఠాతృ దేవతాధీ నైవేంద్రియాణాం ప్రవృత్తి రితి సిద్ధ్యతి-

వివరణము :- ఇచట వాగాదీంద్రియములను తమ తమ వ్యాపారములయందు స్వాతంత్ర్యము కలదా? లేదా? అని విచారింపబడుచున్నది—అభిమాని దేవతలగు అగ్న్యాదులచే నధిష్ఠింపబడినవియై వాగాది సర్వకరణములును స్వవ్యాపారములగు వదనాదులను (మాటలాడుట మొదలగు వానిని) నిర్వర్తించుచున్నవి. కాని స్వయముగ కాదు. ఎందు కిట్లు నిశ్చయింపబడుచున్నది యనగా? "అగ్ని ర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్" ఇత్యాది శ్రుతులలో కరణములయందు దేవత లధిష్ఠించి యుండుట వర్ణింపబడియున్నది గాన నట్లు నిశ్చయింపబడుచున్నది కాన ఇంద్రియముల ప్రవృత్తి యంతయు తదధిష్ఠిత దేవతాధీనమైనదియే అని సిద్ధించుచున్నది.

## 15. సూ : ప్రాణవతా శబ్దాత్

**వివృతిః :–** దేవతానా మగ్న్యాదీనాం వాగాది కరణాధిష్ఠాతృత్వే తాసా మేవ భోక్తృత్వ ప్రసంగో న శారీర స్యేత్యాక్షేపే ఉచ్యతే—ప్రాణవతా—కార్యకరణ సంఘాతస్వామినా జీవే నైవైషాం ప్రాణానాం భోక్తృభోగ్యభావ స్సంబంధః – నత్వగ్న్యాదిభిః కరణాధిష్ఠాతృ దేవతాభిః – కుత ఏవ మవగమ్యత ఇత్ చేత—శబ్దాత్ = "అథయో వేదేదం జిఘ్రాణీతి—సఆత్మా గంధాయ ఘ్రాణం" ఇత్యాది శ్రుతేః—తస్మా దస్మిన్ శరీరే జీవ ఏవ భోక్తా న తు కరణాదిష్ఠాత్ర్యో దేవతా శ్శరీరే వర్తమానా అపి –

వివరణము :– వాగాదికరణముల నధిష్ఠించియుండు అగ్న్యాది దేవతలే తత్తద్వర్తకులుగాని కరణములకు స్వతంత్రముగ ప్రవృత్తి యుండదని నిరూపింపబడినది. అట్లు కరణాధిష్ఠాతృత్వము—(ఇంద్రియ ప్రవర్తకత్వము) తదధిష్ఠిత దేవతలకే కలదన్న వారికే సుఖదుఃఖాది కర్మఫల భోక్తృత్వము చెప్పవచ్చును. శారీరు (జీవు)నకు చెప్పనవసరము లేదు గదా అను ఆక్షేపమురాగా చెప్ప చెప్పుచున్నారు—

ఈ దేహేంద్రియాది సంఘాతమునకు స్వామియైన ఈ జీవాత్మ తోడనే ప్రాణములకు భోక్తృభోగ్యభావ రూపమగు సంబంధముగాని అగ్న్యాది దేవతలతో కాదు....ఏల యన ? "అథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా గంధాయ ఘ్రాణం" దేహమునందు ప్రాణము ప్రవేశించిన తరువాత నెవడు దీని నాఘ్రాణింతునని సంకల్పించుచున్నాడో అట్టి చిద్రూపుడగువాడు ఆత్మ–అతడు గంధజ్ఞానముకొరకు దేవతాధిష్ఠితమగు ఘ్రాణమును స్వీకరించును – అని చెప్పుచున్న ఇట్టి శ్రుతులనుబట్టి యిట్లు నిర్ణయింపబడుచున్నది. దేవతాధిష్ఠిత ఇంద్రియ వర్గముచే కల్పింపబడిన గంధాదివిషయక భోక్తృత్వము జీవాత్మకు సంబంధించినదియే యగును. శరీరమున నిరంతర ముందువారైనను

దేవతల కిట్టి భోక్తృత్వము సంభవించదు. వారు కరణాధిష్ఠితులై కరణోపకారకులు మాత్ర మగుచున్నారని తెలియదగును.

## 16. సూ : తస్య చ నిత్యత్వాత్

**వివృతిః :—** కించ—తస్య—చ=జీవస్య—అస్మిన్ శరీరే నిత్యత్వాత్=నిత్యసన్నిహితత్వాత్ భోక్తృత్వం, న దేవానాం. తేషాం తత్ర పుణ్యపాపలేపాభావాత్—తాహి దేవతాః పరస్మి న్నైశ్వర్యపదే అవతిష్ఠమానాః క్షుద్రే మనుష్య దేహే భోగం న ప్రతిలభన్తే.

వివరణము :— మరియు — నా జీవునకు ఈ మానవాది దేహమునందు స్వకృత పుణ్యపాపలేపము సంభవించును గనుక— తత్ప్రయుక్త సుఖదుఃఖ భోగము సంభవించును గనుకనున్నూ— నిత్య సన్నిహితత్వము కలదు గానను ఆ జీవాత్మకే భోక్తృత్వము చెప్పదగును గాని దేవతల కట్లు చెప్ప తగదు. ఆ దేవతలు విశిష్ట పుణ్యకర్మఫలమగు పరమైశ్వర్య స్థానమున నుండువారు గనుక నీ క్షుద్రమగు మానుష దేహమునందు భోగమును పొందబోరు. కాన భోక్తృత్వము జీవునకే అని నిశ్చయింపదగును.

### ఇంద్రియాధికరణమ్ - 8

## 17. సూ : తఇంద్రియాణి తద్వ్యపదేశా దన్యత్ర శ్రేష్ఠాత్

**వివృతిః :—** ముఖ్యః ప్రాణ ఏకః—అన్యే చైకాదశ ప్రాణాః— ఇతి ప్రాగుక్తం—అథేదానీం వాగాదయో యే ప్రాణా స్తే ముఖ్యస్యైవ ప్రాణస్య అపానాదివత్ వృత్తిభేదా ఏవ వా ? ఉత తత్త్వాంతరాణి వా ? ఇతి విచార్యతే—ఇంద్రియాణి=ఇంద్రియశబ్దవాచ్యాః తే= ప్రకృతా వాగాదయః ఏకాదశ ప్రాణాః శ్రేష్ఠాత్=ముఖ్యప్రాణాత్— అన్యత్ర=భిన్నా ఏవ—నతు ముఖ్యప్రాణస్య వృత్తిభేదాః—కుతః ? తద్వ్యపదేశాత్=“ఏతస్మా జ్జాయతే ప్రాణో” ఇతి శ్రుతౌ ముఖ్యస్య ప్రాణస్య—ఇంద్రియాణాం చ భేదేన వ్యపదేశస్య సత్వాత్—

వివరణము :— ముఖ్యప్రాణము ఒక్కటియని, ఇంద్రియ రూప ప్రాణములు పదునొకండనియు వెనుక చెప్పబడినది. వాగాదీంద్రియ రూప ప్రాణములు ముఖ్యప్రాణముయొక్క అపానాదివృత్తి విశేషములవలె వృత్తివిశేష రూపములా, లేక పదార్థాన్తరములా ? అని యిచట విచారింపబడుచున్నది.

ఇంద్రియ శబ్దముతో వ్యవహరింపబడు ప్రాణములు ముఖ్య ప్రాణముకంటె వేరైన పదార్థములే—"ఏతస్మా జ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ—" అను నీ శ్రుతిలో ముఖ్యప్రాణము కంటె వేరుగ ఇంద్రియములయొక్క ఉత్పత్తి వర్ణింపబడియున్నది గనుక—

## 18. సూ : భేదశ్రుతేః

వివృతిః :— భేదశ్రుతేః—"మనో వాచం ప్రాణం తాన్యాత్మనే కురుత" ఇత్యాదిషు శ్రుతిషు వాగాదిభ్యః ప్రాణస్య భేదశ్రవణాత్— అత ప్తత్త్వాంతరాణ్యేవ ప్రాణా దింద్రియాణీతి—

వివరణము :— మరియు—"మనో వాచం ప్రాణం తాన్యాత్మనే౽ కురుత" మనస్సు—వాక్కు—ప్రాణము—అను వీనిని ఆత్మకు భోగోపకరణములుగ జేసెను అని చెప్పు ఈ శ్రుతిలో ఇంద్రియములకు ప్రాణమునకు భేదము వర్ణింపబడియున్నది గనుక ప్రాణముకంటె ఇంద్రియములు భిన్నములే యగును.

## 19. సూ : వైలక్షణ్యాచ్చ

వివృతిః :— వైలక్షణ్యాత్—చ—వాగాదీనాం—ముఖ్యప్రాణస్య చ—సుప్తత్వ—అసుప్తత్వ—దేహధారణ హేతుత్వ—తదహేతుత్వాది విలక్షణ—విరుద్ధ ధర్మవత్త్వాచ్చ ముఖ్యప్రాణా దితరే వాగాదయ ఇతి—

వివరణము :— వాగాదీంద్రియములు ముఖ్యప్రాణము కంటె వేరైనవియే యగును. ఏలయనగ ? వైలక్షణ్యము కలదు గాన—వైలక్షణ్యమనగా విరుద్ధ ధర్మములు కలిగియుండుట యని

యర్థము. నిద్రాకాలమున నింద్రియములు విద్రించుచుండును. ముఖ్యప్రాణమట్లు కాక జాగరూకమై యుండును. అట్లే ముఖ్య ప్రాణము దేహధారణ హేతువగుచున్నది. ఇంద్రియములట్లు కాదు. ఇట్టి వైలక్షణ్యము ఇంద్రియ ముఖ్యప్రాణములకు కలదుగాన నవి ముఖ్య ప్రాణముకంటె వేరైన పదార్థములే యని నిర్ణయింపదగును.

## సంజ్ఞామూర్తి క్లృప్త్యధికరణమ్ - 9

## 20. సూ : సంజ్ఞామూర్తి క్లృప్తిస్తుత్రివృత్కుర్వత ఉపదేశాత్

వివృతిః :- సంజ్ఞా-మూర్తి-క్లృప్తిః - తు-సంజ్ఞా = నామ-మూర్తిః = రూపం — తయోః క్లృప్తిః = వ్యాకరణం = నామరూప నిష్పాదన మితి యావత్—" అనేన జీవే నాత్మ నాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" ఇతి శ్రుత్యుక్తం నామరూపయో ర్వ్యాకరణం తు త్రివృత్కుర్వతః = త్రివృత్కరణకర్తుః పరమేశ్వరస్యైవ కర్మ-నతు జీవస్య - కుతః—ఉపదేశాత్ —" సేయం దేవ తైక్షత " ఇత్యుప క్రమ్య వ్యాకరవాణీత్యుత్తమ పురుష ప్రయోగేణ పరబ్రహ్మణ ఏవ వ్యాకర్తృత్వోపదేశాత్.

వివరణము :- సంజ్ఞ యనగా నామము-మూర్తి యనగా రూపము. క్లృప్తి యనగా వ్యాకరణము - సంజ్ఞామూర్తి క్లృప్తి యనగా నామరూపములయొక్క (సమస్త ప్రపంచముయొక్క) నిష్పాదనము. అది త్రివృత్కరణ కర్తయగు పరమేశ్వరునిచే చేయబడునదియే—కాన నామరూప వ్యాకరణ కర్త ఈశ్వరుడే గాని జీవుడు కాదని తెలిసికొనవలయును. ఏల యన ? " సేయం దేవ తైక్షత" అని సదాఖ్య పరమాత్మతో ఉపక్రమముచేసి-

చివర "వ్యాకరణవాణీతి" నిష్పాదనము చేయుదును అనుచు ఉత్తమ పురుష పద ప్రయోగముతో పరబ్రహ్మయే నామరూప వ్యాకరణ కర్తగా శ్రుతిలో నుపదేశింపబడియున్నది గనుక నని తెలియదగును—

## 21. సూ : మాంసాది భౌమం యథాశబ్ద మితరయో శ్చ

**వివృతిః :-** బాహ్యం త్రివృత్కరణ మభిధాయ ఆధ్యాత్మికం పరం త్రివృత్కరణ మభిదధాతి—భౌమం = త్రివృత్కృతాయా భూమే రన్నాది రూపాయాః పురుషే ణోపభుజ్యమానాయాః కార్యం. మాంసాది=మాంస లోహితాదికం శరీరాన్త రవస్థితం—యథాశబ్దం= "అన్న మశితం త్రేధా విధీయతే" ఇత్యాది శ్రుత్యుక్త ప్రకారేణ నిష్పద్యతే—అశిత మన్నం పురీష—మాంస—మనోరూపేణ త్రేధా భవతి—ఇతరయోః—చ=అప్తే జసో రపి కార్యం యథాశబ్దం త్రేధా భవతి—అపాం కార్యం-మూత్ర లోహిత-ప్రాణ-రూపం భవతి-తేజః కార్యం తు—అస్థి—మజ్జా-వాగ్రూపం భవతీత్యర్థః—

వివరణము :- బాహ్యమగు త్రివృత్కరణమునుగూర్చి చెప్పి-ఆధ్యాత్మికమగు శరీరాంతర్గతమగు త్రివృత్కరణము ఇచట చెప్పబడుచున్నది—త్రివృత్కృతమైన పురుషులచే భుజింపబడిన అన్నాదిరూపమైన భూమ్యంశముయొక్క కార్యమే శరీరాంత రవస్థితమైన మాంస లోహితాదికము—తద్విశేషములు. "అన్న మశితం త్రేధా విధీయతే" భుజింపబడిన అన్నము మూడు విధములుగ నగుచున్నది యని యిట్లు తద్విశేషములను ప్రతిపాదించు శ్రుతి ననుసరించి యేర్పడుచుండును. భుజింపబడిన యన్నము పురీష—మాంస—మనోరూపముగ నిట్లు మూడు విధములుగ నగును—ఇట్లే అప్తేజస్సులకు సంబంధించిన విశేషములును యథాశబ్ద మేర్పడుచుండు నని గ్రహింపవలయును. ఉపభుక్తములైన జలములు మూత్ర—లోహిత—ప్రాణరూపముగ నిట్లు మూడు విధములుగ నగును-అట్లే ఉపభుక్తమగు తేజస్సు -

( తైల-ఘృతాదికము ) అస్థి-మజ్జా-వాగ్రూపములుగ నిట్లు మూడు విధములుగ నగు ననియు గుర్తింపదగును.

## 22. సూ : వైశేష్యాత్తు తద్వాద స్తద్వాదః-

వివృతిః :- తద్వాదః - తు - సర్వేషాం భూతభౌతికానాం త్రివృత్కరణావిశేషేఽపీయం పృథివీ మా ఆప ఇదం తేజః - ఇతి పృథివీత్వాది వ్యవహార స్తు-వైశేష్యాత్-విశేషస్య భావో వైశేష్యం-భూయస్త్వ మిత్యర్థః. పృథివ్యాద్యంశానాం భూయసాం సద్భావా ద్భవతీతి జ్ఞేయమ్ తద్వాదఇతి పద స్యాభ్యాసః = ద్విరుక్తి రధ్యాయ పరిసమాప్తిం ద్యోతయతి -

ఇతి శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితాయాం బ్రహ్మసూత్ర వివృతౌ ద్వితీయాధ్యాయస్య - చతుర్థః పాదః

( అవిరోధాధ్యాయ స్సమాప్తః )

వివరణము :- భూతభౌతిక పదార్థములన్నియు త్రివృత్కృతములే యగుచో ఇది పృథివియనియు - ఇవి జలములని - ఇది తేజస్సని - యిట్లు చేయబడు లోకవ్యవహార మెట్లుపపన్నము కాగలదనినచో చెప్పుచున్నారు. వైశేష్యాత్ అని. అనగా పృథివ్యంశములకు బహుళ్యమున్న పృథివి యని - జలాంశములకు బహుళ్యమున్న జలమని - అట్లే తేజోంశ బాహుళ్యముచే తేజస్సనియు వ్యవహారము యుక్తము కాగలదు, అని.

తద్వాదః అను పదముయొక్క అభ్యాసము = ద్విరుక్తి అధ్యాయ పరిసమాప్తిని సూచించును.

ఇట్లు శ్రీ గాయత్రీ పీఠాధీశ్వర శ్రీ విద్యాశంకర భారతీ యతివర విరచితమగు బ్రహ్మసూత్రార్థ వివరణమున ద్వితీయాధ్యాయమున చతుర్థ పాదము ముగిసెను.

( అవిరోధాధ్యాయము ముగిసెను )

NKATES... CEN TIR